Andhra University Series: No. 30

ద్విపద భారతము

సంపుటము ౧

(ఆదిసభాపర్వములు)

గ్రంథకర్తలు:

ఆదిపర్వము — తిమ్మయ

సభాపర్వము — బాలసరస్వతి

పరిష్కర్త:

పింగళి లక్ష్మీకాంతం

ఆంధ్రవిశ్వకళాపరిషత్తుచే ప్రచురితము

రాజమహేంద్రవరము: సరస్వతీ పవర్ ప్రెస్ నందు
శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడు గారిచే ముద్రితము

1943

Price Rs. 10.] [వెల 10 రూ.

ఉపోద్ఘాతము

వ్యాసప్రోక్తమగు సంస్కృతమహాభారతము మాతృకగాఁ గవిత్రయకృతమైన ఆంధ్రమహాభారతమునకుఁ బిదప, కాలాంతరమున, ఆకవిత్రయభారతము మాతృకగా నిర్మింపఁబడిన భారతము ఇది యపరకవిత్రయకర్తృకము.

తిమ్మయ, సోమన, బాలసరస్వతి యనెడి యపరకవిత్రయభారతకర్తలు మువ్వురిలో తిమ్మయ సన్నయభట్టునంటి వాఁడు. ఈతఁడు మహాభారతము భాగములు ద్విపదీకరించవలెనని సంకల్పించి ఆదిపర్వము మొదలు ద్రోణపర్వాంతము వఱకుఁగల యేడుపర్వములలో సభాపర్వము దక్కఁగా మిగిలినవి నిర్వహించి కొంతవఱకు సిద్ధసంకల్పుఁడయ్యెను. కర్ణపర్వము మొదలుగా మిగిలినపర్వములను రచించి గ్రంథమును పూర్తిచేసినవాఁడు సోమన. మధ్య మిగిలిపోయిన సభాపర్వమును వ్రాసినవాఁడు బాలసరస్వతీశ్వరుఁడు. ఈసభాపర్వకర్త, ఈమహాకావ్యనిర్మాణములో నీకొంచెపుపాలు దక్కఁగొనుటకు తిమ్మనార్యానుగ్రహమే కారణమని తోఁచుచున్నది. తనకు శిష్యప్రాయుఁడో మిత్రుఁడో అయిన బాలసరస్వతిప్రార్థన నంగీకరించి తిమ్మనార్యుఁ డీచిన్నపర్వమును అతనిపరము చేసియుండును. లేనిచో దీనితరువాత మఱియైదుపర్వములు కొనసాగించిన ఆదిపర్వకర్త, రెండవపర్వమును స్పృశింపక వదలుటకు హేతువు కానరాదు. ఆదిపర్వరచనలోనే యాతఁ డస్తమించియున్నచోఁ బరిశిష్టభాగమును బూరించుభారము బాలసరస్వతి తానై వహించెననవచ్చును గాని, అది యట్టిదిగాక యాపై నైదుపర్వములు తిమ్మయకృతములుగాఁ గానవచ్చుటచే, ఈసభాపర్వము పరిశిష్టభాగమనుటకు వలనుపడదు. పూర్వకాలమున రామాయణరచన కుపక్రమించిన భాస్కరుఁడు తనపుత్త్రునెడను శిష్యునెడను ఇట్టియనుగ్రహమునే చూపి కొన్నికాండములు వారిపరము చేయుటయు, ఈకాలమున శ్రీతిరుపతి వేంకటేశ్వరకవులు దేవీభాగవతమున రెండుస్కంధములు తమకవిమిత్రులచే వ్రాయించుటయు ఈసంప్రదాయమునకే దృష్టాంతములుగాఁ జేర్కొనవచ్చును. భాగవతమున వెలిగందలనారయాదులపేరఁ గొన్నిస్కంధములు కానవచ్చుటయు నీయాచారమునుబట్టియనియే నాయూహ.

తిమ్మయకవి వల్లభనూరికుమారుఁడు ; కాశ్యపసగోత్రుఁడు. అన్ని యాశ్వాసములతుదిని గద్యస్థానీయములైన ఈక్రిందిద్విపదపంక్తులు పైవిషయముల కాధారము :

"ఇది సదాశివభక్త హితగుణాసక్త-సదయస్వరూప కాశ్యపగోత్రదీప
శ్రుతిపాత్ర వల్లభనూరిసత్పుత్త్రి-మతిమద్విధేయ తిమ్మయనామధేయ
రచిత...పర్వ నిర్మలకథయందు-సుచితమై యాశ్వాస......మయ్యె"

ఈకవినివాసస్థలము నెల్లూరుమండలములోని బట్టేపాడుగ్రామమనియు, ఇంటిపేరు బట్టేపాటివారనియు నూహించుటకుఁ గొంతయాధారము దొరకినది. పుష్పగిరి తిమ్మయకు సమకాలికుఁడును సహశ్రోత్రియునగు తేకుమళ్లరంగశాయియనుకవి తన ద్విపదభాగవతములో (అముద్రితము) పూర్వకవిస్తుతి యొనర్చుసందర్భమున, ఈద్విపదభారతకర్తయెడ సంస్మరణరూపమగు భక్తి ప్రకటించియున్నాఁడు. ఆస్తుతి వాక్యములో, ఈకవిపేరు తిరుమలభట్టనియు, ఇంటిపేరు బట్టేపాటివారనియుఁ గలదు :

"రామాయణంబు భారతమును ద్విపదలై మీరఁజేసిన యారంగనాథు
ధీరు బట్టేపాటి తిరుమలభట్టు గారి ప్రౌఢోక్తులు గలుగస్మరించి,
సునయుండు మత్సహశ్రోత్రియుండైన ....
గిరిధైర్యనిధి పుష్పగిర్యప్పనార్య-వరుని సుపుత్త్రి)................
సారజ్ఞ తిమ్మనసత్కవిఁ బిలిచి-యతనిసహాయత నతులోక్తియుక్తి
...............భాగవతపు.......స్కంధముల్ పదియును రెండు
రచియించితి.................."

(తేకుమళ్ల రంగశాయి, ద్విపదభాగవతము)

మఱియు, ఈకవికాశ్రయమిచ్చి విరాటపర్వము కృతిగొన్న జంగాలముమ్మయరెడ్డియను పంటవంశ్యుఁడు బట్టేపాడు గ్రామవాస్తవ్యుఁడు :

"శ్రీరాజితాకార, శివభక్తిపూర-గౌరవాకార, జంగలముమ్మధీర!" విరా. ప. ద్వి. ఆ.

"డిండీరకీర్తి బట్టేపాటినిలయ !" విరా. ప. తృ. ఆ.

కవినివాసస్థలముకూడ ఈబట్టెపాడే యగును, నూరిపేరునుబట్టి యింటిపేరును అదియే యైనదనియు విశ్వసింపవచ్చును. కాని భారతమంతటను 'తిమ్మయ'— 'తిమ్మన'గా గోచరించు ఈకవియేనా రంగశాయిచే తిరుమలభట్టుగాఁ బేర్కొనఁబడినవాఁడు? అను సందేహము కలుగవచ్చును. బట్టెపాటిసంబంధముకలిగి, ద్విపద భారతము రచించిన వేఱొకతిరుమలభట్టు కానవచ్చునంతవఱకు, ఈతిమ్మయయే ఆతిరుమలభట్టని విశ్వసించుటకు ఏవిధమగువెనుకాటును ఉండనక్కఱలేదు. బట్టెపాడు—ద్విపద భారతకర్తృత్వము—నామధేయము—అను మూఁడువిశేషములలో ఒక్కనామధేయమునమాత్రము కొంత వ్యత్యాసమున్నదిగాని, తక్కినరెండును సమానములై యున్నవి. పేరులైనను పొత్తుకుదురనంత దూరముగాఁగాక ఐక్యమును సాధించుటకనువుగనే యున్నవి. తిరుమలయ్య తిమ్మయగా, తిమ్మయ తిరుమలయ్యగా లోకమున వ్యవహరింపఁబడుటలో వింతయేమియు నుండదు. ఇప్పటి కితని పేరు 'బట్టెపాటి తిమ్మయ' అనియే యనుకొందము.

ఈభారతమును అర్ధాధికముగా రచించినవాఁడు ఆతుకూరి సోమన. ఇతని తండ్రిపేరు తిమ్మయ:

> "ఇది వేంకటాచలాధీశ్వర దివ్య-పదపద్మ మకరంద పానద్విరేఫ
> మగు నాతుకూరి తిమ్మామాత్య తనూజ-సుగుణాఢ్య సోమనసుకవీంద్రవర్య
> రచితమైన కర్ణపర్వమున నాశ్వాస-ముచితార్థయుతముగా నొక్కటియయ్యె."

ఈతని భారతభాగములో నన్నిపర్వముల యన్నియాశ్వాసములతుదిని ఈపంక్తులే యుండును. ఆతుకూరనెడి యీయింటిపేరునుబట్టి యీతనినివాసస్థలము నెల్లూరుమండలములోని 'ఆత్మకూరై' యుండుననని యూహింపవచ్చును. లేదా, ఈగృహనామము గ్రామనామమునుబట్టి వచ్చినదే కాదేమో! కాని బట్టెపాటి తిమ్మయభారతమునందుకొని పూర్తిచేసినయీతఁడు, బట్టెపాటికి సమీపగ్రామమగు ఆత్మకూరువాస్తవ్యుఁడై యుండుననియెంచుటయు దోసఁగుగాదు. 'ఆత్మకూరు' 'ఆతుకూ' రనియు వాడుకలోనున్నదఁట. ఈజంటగ్రామములు (బట్టెపాడు —

ఆత్మకూరు) ఒకకాలమున ఉదయగిరిరాజ్యలక్ష్మికిఁ బాదపద్మములుగాఁ బరిఢవిల్లినవఁట :

"ఉదయగిరిరాజ్యలక్ష్మికి-సదనము నెల్లూరు ; అట్టిసాధ్వీమణికిన్
గదనంబు కందుకూరగు ;--పదయుగళంబాత్మకూరు పట్టెపాడున్." చాటువు.

కావున నీద్విపదభారతజన్మస్థానము, ఇప్పటి నెల్లూరుమండలము.

స్థూలదృష్టికి, ఈసోమన యారణ్యపర్వకర్తయగు తిమ్మనకుఁ గుమారుఁడేమో యని భ్రమ కలుగును. కాని తఱచిచూచినమీఁద ఈకవులిద్దఱకు నట్టిసంబంధము కానరాదు. అట్లకైనచో, భట్టబాణునిపుత్త్రుఁడు కాదంబరియుత్తరభాగ ప్రారంభమందువలె, కాచవిభు విట్ఠలరాజులు రంగనాథరామాయణోత్తరకాండమునవలె సోమనయుఁ గర్ణపర్వారంభవేళఁగాని, మఱి యేయితరాశ్వాసాంతములందుఁగాని తండ్రిరచనను గొనసాగించువాఁడుగాఁ దన్నుఁగూర్చి చెప్పుకొనక మిన్నకుండఁజాలఁడు. చెప్పుకొనుట, పితృపూజ్యతకును స్వీయగౌరవమునకును గారణమగును; చెప్పుకొనకుండుట, పితృతిరస్కారమునకును ఆత్మపాపమునకును హేతువగును. కవి యీధర్మాధర్మములను ఆలోచింపలేని యవివేకిగాఁడు.

అదియట్లుండ, ఆరణ్యపర్వమును తిమ్మయ సంగ్రహముగాఁ బెంపఁగా, సోమన మఱికొన్నియుపాఖ్యానములతో దానిని విపులీకరించి, అయిదాశ్వాసముల నేడాశ్వాసములుగాఁ బెంచి, ఆపెంపును దానే చేసినట్లాపర్వాంతమునఁ జెప్పికొన్నాఁడు :

"నిత్యర......గతి...గు విదియార్థంబు-.........రణ్యపర్వంబునందు
......తిమ్మనార్యుఁడు విడిచినకథలు-నవలయంబున నాతుకూరి......
..................................వేంకటాచలాధీశ్వర దివ్య
పదపద్మ మకరంద పానద్విరేఫ-మగు నాతుకూరి తిమ్మార్యతనూజ
నుగుణాఢ్య సోమనసుకవీంద్రవర్య-విరచితారణ్యాఖ్య విపులపర్వమున
నరుదుమీఱఁగ సప్తమాశ్వాసమయ్యె"

దురదృష్టవశమునఁ, బైపంక్తులు గొంతవఱకు క్రిమిదష్టములగుటచేఁ గొన్ని పంక్తులసమగ్రములుగా నున్నవి. నిల్చియున్నవైనను గొంతవఱకే మీమాంసకునక్కఱకువచ్చునవగుటచే సంతసింపవలసినదే. ఈపంక్తులలో నిరువురు తిమ్మనార్యుల పేర్లు కలవు ; ఒకఁడు ఆరణ్యపర్వమునఁ గథలు విడిచినవాఁడు ; అనఁగా ద్విపద భారతకర్త. రెండవవాఁడు సోమనసుకవీంద్రుని తండ్రి. ఈయిద్దఱు అభిన్నులేయైనచో, అనగా— సోమన ద్విపద భారతకర్తయగు తిమ్మయకొడుకే యైనచో, ఆత్మసంబంధవిహీనముగా, నిరుపపదముగా ఊరక 'తిమ్మనార్యుఁడు' అని వ్యవహరించుటకైనను అతఁడు వెనుకాడియుండునుగదా ! మఱియు, భారతకర్త తిమ్మనార్యుఁడు 'సదాశివభక్తుఁడు.' సోమనతండ్రి, తిమ్మనార్యుఁడు 'వేంకటాచలాధీశ్వర దివ్య పదపద్మ మకరంద పానద్విరేఫము.' అదిగాక, తిమ్మకవియింటిపేరు 'బట్టుపాటి' వారు. సోమనయింటిపేరు 'ఆకుకూరి' వారు. కావున నిప్పటికిలభించిన ఈయాధారములనుబట్టి తిమ్మన—సోమనకవులు తండ్రికొడుకులుకారని నిర్ధారించవచ్చును.

పైనిచూపఁబడినరీతిని ఈసోమన కర్ణపర్వాదిగా మిగిలినపదునొకండుపర్వములను రచించుటేగాక, తిమ్మకవిస్మృతమైన యారణ్యపర్వమును విపులీకరించి సమగ్రమొనర్చెను. ఈతనియారచనయంతయు బాలసరస్వతిరచనవలె తిమ్మయసమక్షమున సమకాలమునఁగాక, ఆతనిజీవితానంతరమున నేకొలఁదికాలమునకో జరిగియుండునని తోఁచుచున్నది. అట్లుకానిచో, నాతనియారణ్యపర్వమును దానై స్వతంత్రించి విపులీకరించుటయు, నొక్కపట్టునఁ బదునొకండుపర్వముల గ్రంథమునంతను దానే రచించుటయుఁబొసఁగదు. తిమ్మనయనుమతిపొందెనేని బాలసరస్వతివలెనే భారత కర్తృత్వభాగభాగ్యమాశించినవాఁడైనచో, ఆతనివలెనే తక్కొన్నపర్వములో నెడనెడవ్రాసియుండును గాని, అర్థాధికమైన యింతపెద్దభాగమును తిమ్మయయడుగు జాడలైనను గానరాకుండఁ దానే యరికట్టుకొనుట యసంభవము. తక్కినపర్వముల మాటయెట్లున్నను, ఆపత్తుమును, స్వర్గారోహణపర్వము తిమ్మయ యాతనిపరము చేయుటకే వలనుపడదు. కావ్యగోపుర నిర్మాణమున కారంభించినశిల్పి శిఖరారోపణ మహాభాగ్యము నితరులపరమొనర్చి తాను దూరముగాఁ దొలఁగియుండలేఁడు. నిర్వహణానందము ప్రారంభకుతూహలముకంటె నెన్నిమడుఁగులో గొప్పది. కావున బాలసరస్వతి తిమ్మయకవికి సమకాలికుఁడు ; సోమన యర్వాచీనుఁడు.

వీరెప్పటివారు ? అను సమస్యను నేను ఋజువుచేయలేను. దానికక్కఱయగు వచ్చు నాధారము లీగ్రంథమున సూచనామాత్రముగనైన లేవు. అయినను యథాశక్తి నొకస్థూలనిర్దేశము చేయఁబూనెదను ; పెద్దలు వివేచింతురుగాక.

తిమ్మకవియెడ భక్తినెఱపిన ద్విపదభాగవతకర్త — పూర్వోదాహృతుఁడైన తేకుమళ్లరంగశాయి—18 వ శతాబ్దిచరమభాగముననున్న పుష్పగిరితిమ్మనకు సమాశ్రోతగావున ఈబట్టెపాటి తిమ్మకవి యంతకుఁబూర్వుఁడని చెప్పనక్కఱలేదు. ఆతని కాలమునకు నిదియొకవైపు మేర.

మఱియు, తంజాపురీపుస్తకభాండాగారమునకై యీ ద్విపదభారతము ప్రతులువ్రాయించిన యుదారశీలుఁడు శాహాజీ యనెడి మహారాష్ట్రప్రభువు. ఈరాజు, ఆంధ్రనాయకవంశమును దొలఁగించి తంజాపురిని స్వాధీనమొనర్చుకొనిన ఏకోజీ కుమారుడు. అనఁగా, చోళమండలము నేలిన మహారాష్ట్రవంశములో రెండవ పురుషుఁడు. ఈతనిపరిపాలనాకాలము క్రీ. శ. 1684—1712. ఈరాజునానతిని సింబాజియనెడి రాజోద్యోగి కుప్పయమంత్రియనెడి వ్రాయసకానిచే ఈభారతము ప్రతివ్రాయించినట్లు విరాట—ఉద్యోగ—భీష్మ—అశ్వమేధపర్వాంతములను దాహరింపఁబడియున్నది. శాసనపంక్తులవలెఁ బరమచారిత్రకాధారములైన యీ ద్విపద లీక్రిందఁబొందుపఱుపఁబడినవి :

"భోసలాన్వయ సుధాంభోధి చంద్రుండు—భాసుర శౌర్యానుభావ సాంద్రుండు
భవసముత్కట జటాభరణాయమాన—ధవళకీర్తి మనోజ్ఞ (తర) గాంగభంగ
గాహనైక పవిత్ర గంధర్వగాన—మోహితామరవధూ ముఖ కాంతశ్రేణు
మనుజభావుండు రామామనోజుండు—వనఘసన్నుతుఁడు శాహావనీవిభుఁడు
ఒకనాఁడు తనమది నుల్లాస మొదవఁ—బ్రకటిత పద్మినీభామా ధవుండు
తొలిగట్టునుదయింపఁ దోడ మేల్కాంచి,—చెలఁగి పన్నీటను జలకంబులాడి,
వరవస్త్ర భూషణావళు లొప్పఁ దాల్చి,—సరసతఁ గస్తూరి చందనంబలఁది
కమనీయ సౌరభ కమల కల్హార—సుమదామ సౌగంధ శోభితుండగుచు
గరిమతోడుత నూడిగంబులు నొక్క—సరిగ హెచ్చరికని సందడింపంగ,
ప్రచుర నీలస్తంభ బాహుళ్యహేమ—ఖచిత నానారత్న కాంతులతోడ

విప్పిన యాస్థానవేదిక మీఁద నొప్పుగాఁ గూర్చుండి యున్నంతలోన,
దమ్ముల్ మ్రొక్కి వచ్చి తగుపీఠములను-నెమ్మిఁ గూర్చుండి కలిమితో : నపుడు
దశరథతనయుండు తమ్ములతోడ-విశదమతిఁ గొల్వుకు వేంచేసె ననఁగ
నొప్పినప్పుడు వేగ సుచిత్రులైన-దొరలును మంత్రులు దుర్గాధిపతులుఁ
బరువిడి సామంత భటసమూహంబులు,-హితులుఁ బురోహితు లెలమి సత్కవులుఁ
బాఠక గాయక ప్రతతి యేతెంచి-కొలువంగ, 'జోద్గారికువలయాధీశ,
విలసితనాగ్జాల, వీగ్రప్రతాప,-భూసురాశీర్వాద పుణ్యచారిత్ర,
వాసవజిత భోగ వైభవ నిలయా,-శారద డిండీర చంద్ర కర్పూర
తారాళి మల్లికా ధవళకీర్తి-ధామా !' యనుచు భట్లు తగి జయపెట్ట,
చెలఁగి యింద్రుని పురిచేడెల నవ్వఁ-గలిగిన యీపములఁ గల వారకాంత
లలవడఁ జేర నృత్యంబులు సేయ,-దీపింప భూలోక దేవేంద్రుఁ డనఁగ
భూపాలతిలకంబు పోలుపు దీపించి,-పంచమవేదమై పరఁగు భారతము
సంచితపాపముల్ చెడఁజేయుఁ గాన (?)-నింబాజిఁ గనుఁగొని : "నీవు వ్రాయింపు
మంబుజోదరులీలలన్నియు దానఁ-గనవచ్చు." నని చెప్పఁ గడువేడ్కతోడ
సరవితోడ మహాప్రసాదంబటంచు-నిగవొప్పఁగాఁ దనయింటి కేతెంచి,
యెలమి నన్ బిలిపించి యిట్లను : 'నిపుడు-భారతపర్వముల్ ప్రభువు శాహేంద్రుఁ
డారయ వ్రాయింపుమని పల్కెఁ గాన,-కుదురుగా నొరుఁగక కొదరక తప్పు
లాదవకుండఁగ వ్రాయు' మనుచు నావేళ-ఘనసార తాంబూల గంధమాల్యములు
చనవొప్పఁగా నిచ్చి చనుమన్న, నేను-ఘనతర సంతోష కలితుండనగుచు
మనమున నుప్పొంగి, మార్తాండవంశ-మహితాంబునిధి సుధామయ మూర్తిపేర
విహిత సదాచార విఖ్యాతుపేర-బ్రహ్మకల్పస్థాప్య బహుకీర్తిపేర
బ్రాహ్మణాశీర్వాద ఫలవర్తిపేర-మండిత శాత్రవ మత్తభూపాల
శుండాల నిర్జిత శుభమూర్తిపేర-విభవనిర్జిత దేవవిభుపేర శాహ
విభుపేర సకలప్రవీణునిపేర-వ్రాయింగఁబూనితి వరమతి యోగులు
మాయురేయని పలుమాఱును మెచ్చ-నిటలాక్ష పదపద్మ నిహితప్రసన్న
పటుచిత్తుఁడైన కుప్పయమంత్రివరుఁడ.-ఎందాఁక రవిచంద్రు లెందాఁక జలధు
లెందాఁక ధౌలిమిన్నుల్- లెందాఁక నలువ-యెందాఁక శైలజాధీశుసత్కీర్తి
యుందాఁక నిది పూజ్యమై యొప్పుఁగాక.

అశ్వమేధపర్వము చివర.

విరాట—ఉద్యోగ—భీష్మపర్వాంతములంగూడ సీయుష్టముగలవని కన్పట్టెడిని. దీనినిబట్టి సోమన శాహాజీప్రభువునకుఁబూర్వుఁడై యుండవలెను. ఎంతపూర్వుఁడు? అనునదియుఁ దేల్చరానిదయ్యెను. కాని, సోమన గ్రంథము ప్రతులు వ్రాయింపఁబడఁ దగినంత ప్రశస్తి సంపాదించిన ప్రాచీనరచన యైనపుడే తంజావూరువారికి దానియెడ నంతయపేక్ష కల్గుటకవకాశము. కావున సోమన శాహాజీకి సమకాలికుఁడును అవ్యవహితపూర్వుఁడును గాక, కొంత ప్రాచీనుఁడే కాఁదగును. అత్యుక్తి లేకుండుటకై ఆప్రాచీనతను ఏఁబదిసంవత్సరములవఱకు అంగీకరింతుమేని యితఁడు 17 శతాబ్ది పూర్వభాగముననో మధ్యభాగముననో యుండియుండవలెను, (1600-1650). ఇంక, యితనికిఁబూర్వుఁడైన తిమ్మన కాలము 16 వ శతాబ్ది తుదభాగమో, మధ్యభాగమో కావచ్చును, (1550-1600). ఈయిద్దరు సింహకంఠుఁ బ్రాచీనులైనచో తిమ్మయ యించుమించు కృష్ణరాయల కాలమువాఁడగును. ఆమహారాజు పరిపాలనా కాలమున కన్నడమున కుమారవ్యాసుఁడనుకవి భారతమును దేశీయచ్ఛందస్సున షట్పదులలో రచించెనంట. కాలప్రభావమున దేశీయతామహితములైన యీరెండు భారతములును ఒకయుగముననే పుట్టినవేమో!

ఈకవులకాలమునుగుఱించి నియతోపకారకములైన యితరాధారములు లభించునంతవఱకు నింతకుమించిన నిర్ణయము చేయఁజాలను. ఆభారము లోకమునకును భావికాలమునకును వదలితిని.

ఈముగ్గురిలో తిమ్మనార్యుఁడు, ఆదిపర్వమును నరసయాధిపకుమారుఁడైన చౌడామాత్యునకంకితమొసఁగెను. విరాటపర్వమును జంగాలమలిరెడ్డిపౌత్త్రుఁడును దేవయపుత్త్రుఁడును అయిన ముమ్మయ యనుపేరుగల పంటవంశప్రభువునకుఁగృతి నిచ్చెను. తక్కిన తనపర్వములన్నియు రామార్పితమే చేసెను.

'శ్రీసమాశ్రితనేత్ర, శృంగారగాత్ర—ధీసార నరసయాధిపుచౌడ, ధీర,
అసమానదానవిద్యా వినోదములు—చెసలవత్తిల్లుమంత్రీ! చిత్తగింపు' ఆది. ఆశ్వా. 4

'శ్రీరామవిఖ్యాత చిరతరోల్లాస—నారీనుతక్రీడ నరసయచౌడ,
తక్కక కర్ణావతారుండవనఁగ—దిక్కుల—జెలఁగుమంత్రీ! చిత్తగింపు' ఆశ్వా. 5

‘శ్రీయుతబాహార్గళ, సిద్ధనిధాన—న్యాయమార్గానుపాప, నరసయచౌడ,
పంచమవేదప్రబంధ సత్కీర్తి—విఖ్యాతించిన సత్యసన్మతీ! చిత్తగింపు’ అశ్వా. 6

‘శ్రీకర, శ్రితకల్పవృక్షవదాన—సారశాసనభోగ, ధీసాగర గంభీర,
నీలవర్ణునిమీఁద నిజమైనభక్తి—కీలుకొల్పుగుణపఙ్క్తి! చిత్తగింపు’ అశ్వా. 7

‘శ్రీకరరాజబాల, సితకీర్తిజాల—నాకేంద్ర వైభవ, నరసయచౌడ,
ప్రకటిత నిఖిల సౌభాగ్యవర్గల—నతలంకరించు సమాఖ్యా! చిత్తగింపు.’ అశ్వా. 8

‘శ్రీరమ్యగుణవార, శ్రితజనాధార,—సౌగంధ్యవ్యాపార, జంగలయమ్మధీర!’ విరా. ప్ర. ఆ. ఆది.

‘అర్థిమందార, సాహసవిక్రమార్క—పార్థివమాత్రశౌర్య, పరిటాలశైలేంద్ర!’ విరా. ప్ర. ఆ. తుది.

‘డిండీరకీర్తి, బట్టిపాటిసిరులకు—మదనసన్నిభగాత్ర, నుతిరెడ్డిపాణా!’ విరా. తృ. ఆ. తుది.

‘వాసవప్రతిమాన, వరజనాధీశ,—ధీశక్తినిజసాత్ర, దేవయపుత్ర!’ విరా. చ. ఆ. తుది.

‘మహితాయురారోగ్య మంగళైశ్వర్యయుక్తమగుచు బట్టిపాటిరామలింగంబు
క్రమముదప్పక యిచ్చుఁ గలకాలమెల్ల,—ఆవేల్పుఁగొల్చిన యనఘాత్ముఁ పేర
దేవయప్రభు వంశతిలకంబు పేర,—నరణిగాఁ బంటవంశప్రభు పేర
మఱియు జంగాలమున్మయధీరు పేర—సహజసజ్జను పేర సంప్రోక్తమైన
మహితకావ్యము ధాత్రి మను............’’ విరా. పం. ఆ. తుది.

ఈచౌడప్ప యేరాజునకు మంత్రియో, ఆతనితండ్రి నరసయాధిపుని యాధిపత్యమే సీమకో! ఏగ్రామమునకో! తెలియవచ్చుటలేదు. కొమ్మయరెడ్డివిషయము మాత్రమింతకంటెఁ గొంత మెఱుఁగు. ఆతనినివాసము బట్టిపాడుగ్రామమని స్పష్టీకరింపఁబడినది. కాని, యాతని ప్రభుత యెట్టిదో! ఏచక్రవర్తికి సామంతుఁడో! ఏరాజునకు దుర్గాధిపతియో! ఇంకే ప్రభువునకు దండనాథుఁడో! నిశ్చయముగాఁ జెప్పలేము గాని, అసాధారణగౌరవముగల యొకమేటిసామంతుఁడని మాత్రము సమర్థింపవచ్చును. ఈ మేటితనము కేవలసంపన్నగృహస్థతమాత్రమే కాదు. మఱి, “కర్ణాటతిలక—“చలమర్తిగండాది” బిరుదాంచితము; “పరిపాలనాధార ధౌరేయము; “లలిత చౌషష్టికళాప్రవీణాత్మకము” ఏవంవిధ గుణమహితుఁడైన యీకృతిపతి ఉదయగిరిరాజ్యాభ్యుదయకాలమున బట్టిపాడుప్రాంతసీమకు వంశపరంపరాగతమైన యాధిపత్యమువహించి చరిత్రప్రసిద్ధినందిన యొకమహాపురుషుఁడై యుండును.

దురదృష్టవశమున మన దేశచరిత్ర 'అతుకులమారిబొంత' గా నుండుటవలన నిటువంటిమహాపురుషులెందఱో 'ఊరుపేరు' లేకుండఁబోయిరి. అదే సమగ్రమైన నాఁడు ఇట్టివారిపేరఁగొన్ని ప్రకరణములు వేఱ్పాటుచేయవలసియుండును.

అయితే, ఈకృతిపతిత్వమీమాంసలో నొకచిన్నచిక్కున్నది. అది విడఁదీయరానంత చిక్కుమాత్రము గాదు. ఏమనఁగా—నేనుజూచిన విరాటపర్వప్రతులు నాలుగుగలవు:—తంజావూరిప్రతి, మద్రాసు ప్రాచ్యలిఖిత గ్రంథాలయ ప్రతి, వనపాకం శ్రీనివాసాచార్యులువారి ముద్రితప్రతి, ఆంధ్రవిశ్వవిద్యాలయప్రతి*. ఈనాల్గిటిలో నొక్కతంజావూరిప్రతిలోమాత్రముతప్పఁ దక్కినమూఁడిటను ఈపర్వము ముమ్మయాంకితముగానే ప్రస్ఫుటమైయున్నది. తంజావూరిప్రతిలో ముమ్మయస్థానమున శ్రీరాముఁడు ప్రతిష్ఠింపఁబడినాఁడు. ఈమార్పు తంజావూరివ్రాయసకాండ్రుచేసిరో లేక వారివ్రాఁతకు మాతృకమైనప్రతిలోనే కలదో! ఈమార్పుచేసినవారి యుద్దేశమేమైయుండునో యూహించుటకష్టము. దైవవశమున నేకవాక్యతగల మఱి మూఁడుప్రతులాంధ్రదేశమందలి నానాభాగముల లభింపకున్నచో, తంజావూరిప్రతివలన ముమ్మయరెడ్డియు మనమును వంచితులమేయయ్యెడివారము. ఇటు చెన్నపట్టణము మొదలు అటునైజామురాష్ట్రమువఱకు వ్యాపించిన ముమ్మయపేరు తంజావూరిలోలేనంతమాత్రమున శంకింపఁదగినదికాదు. ఉన్నపేరును ఒకచోటఁ దుడిచివేయవచ్చునుగాని, లేనిపేరును పలుచోట్లఁగల్పించుటకష్టము. విరాటపర్వము ముమ్మయాంకితమే. తంజావూరిప్రతిలోని వ్యత్యాసమునకును, తక్కినమూఁడుప్రతుల యేకవాక్యతకును ఈక్రిందిపంక్తులుచూడఁగోరెదను:—

ముద్రిత—ప్రాచ్యలిఖిత గ్రంథాలయ ప్రతులు.	తంజావూరి ప్రతి.
విరా. ప్ర. ఆ. ఆది.	
'శ్రీరమ్యగుణవార, శ్రితజనాధార, కారుణ్యపూర, జంగలముమ్మధీర!'	లేదు.

---

* సర్. కట్టమంచి రామలింగారెడ్డిగారిప్రేరణచే, శ్రీయుతులు శేషాద్రిరమణకవులు నైజాం ప్రాంతమునుండి ఆంధ్రవిశ్వవిద్యాలయమునకై సంపాదించిన ఆంధ్ర తాళపత్రగ్రంథ సముదాయములో నతిశిథిలముగా నున్నప్రతి.

మద్రాసు-ప్రాచ్యలిఖిత గ్రంథాలయ ప్రతులు.	తంజావూరి ప్రతి.
	తుడి.
‘ఆర్తిమందార, సాహసవిక్రమార్క, పార్థివసుతశౌర్య, పంటకులేంద్ర!’	‘నారదమునివంద్య, నగకార్ముకారి, వారిధిగర్వ నిర్వాపణకృత్య, కుంభజవర దత్త గురుచారు చాప, కుంభకర్ణవిదార, గురుకీర్తి ధార, సాకేతపురివాస, జయతరోల్లాస, నీకెను మ్రొక్కెద నిఖిలలోక నాథ!’
	విరా. ద్వి. ఆ. అగ.
‘శ్రీరాజితాకార, శివభక్తిపూర, గౌరవాకార, జంగిలముమ్మడి ధీర!’	‘శ్రీరఘునాథ, యాశ్రితనాథ, నాథ, వారిజనాథ, శ్రీవనితాసమేత!’
	తుడి.
‘అనఘాత్మ, పంటకులాంబుధి చంద్ర, జనసుత ప్రభురాజ, సాహిత్యభోజ!’	లేదు
	విరా. తృ. ఆ. అది.
‘శ్రీభవ్యదోర్దండ, చెలమర్తిగండ, వైభవోపేంద్ర, దేవయముమ్మడి ధీర!’	‘శ్రీసమంచితనేత్ర, శృంగార గాత్ర, ... సాకేతపురినున్న జనములందఱకు జేకొని ముక్తియిచ్చిన రామ, వినుము.’
	తుడి.
“డిండీరకీర్తి, బల్లిపాటినిలయ, చండశాత్రవశూర, సంచారధీర, మదనసన్నిభగాత్ర, మల్లిరెడ్డిపౌత్ర, విదితసత్కులచంద్ర, విభవదేవేంద్ర, లలిత చాతుష్షష్టికలా ప్రవీణాత్మ, కలితమహాభాగ్య కర్ణాటతిలక!”	లేదు
	విరా. చ. ఆ. అది.
‘శ్రీసముచితనేత్ర, చిరకృపాపాత్ర, వాసవాకార, దేవయముమ్మడిధీర!’	‘శ్రీకర, గుణధామ, శ్రీరఘురామ, పావనాతీత, సౌభాగ్యసమేత,’

ముద్రిత - ప్రాచ్యలిఖిత గ్రంథాలయ ప్రతి   ...తాళపత్ర ప్రతి

తుది

‘ వాసవప్రముఖమాన వరజనాధీశ,
ధీశక్తి నిజపాత్ర దేవయమాత్య!’

‘ ...పింగళభూపాల (?) ...సన్నుతకీర్తి,
కొనియాడించి నన్నేలు కౌతుకస్థగాను!’

పు. పం. అ. ఆది.

‘ శ్రీకరచారిత్ర, శృంగారగాత్ర,
ధీకల్పితోద్ధార, దేవయమాత్య!’

‘ శ్రీకరచారిత్ర, శృంగారగాత్ర,
....
అటు విభీషణుని లంకారాజ్యమునకుఁ
గావించి నిలిపిన ఘన, చిత్తగింపు.’

తుది

‘ పంచాక్షరీమంత్ర పరమతత్వజ్ఞ,
పంచమవేద ప్రపంచ నిర్వాహ,
....
ప్రథిత జంబూద్వీప భాగ ధారేయ,
పృథులసౌభాగ్య గంభీరసముద్ర,
అవియిట్లు నృపతికి నభివృద్ధి గాఁగ
వెనసిన వేదవ్యాసులే చెప్పినట్టి
యీ పుణ్యకథ విన్న నెలమి వ్రాసినను
....
మహితాయురారోగ్య మంగళంబులును
రమణ బట్టేపాటి రామలింగంబు
క్రమముదప్పక యిచ్చుఁ గలకాలమెల్ల
అవేల్పుఁగొల్చిన యనఘాత్ముఁడైన
దేవయప్రభు వంశతిలకంబు పేరు.
సరణిగాఁ బంటువంశప్రభు పేర

“ మఱియు జంగాలమున్నయ ధీరు పేర
సహజసజ్జను పేర సంప్రోక్తమైన
మహితకావ్యము ధాత్రి మను...
....

‘ దశరథరాముఁ, సీతారమణుఁ,
శశికళాంకగ సేవ్య సన్నుత నివహ్య,
....
భోసలాన్వయ సుధాంభోధి చంద్రుడనగు
భాసుర శాహ్యాసుభావ సాంద్రునకు
....
అనఘుఁడు ...క శాహావనీపునక
నింట జేర్చ ...చే నిఖిలార్థసిద్ధి
...కంభోధియుగ మందు నట్టి భారతము
నిటలాక్ష పదపద్మ నిహితప్రసన్న
సకలచిత్తుఁడైన సప్పుమామంత్రి చేత
ఈ పుణ్యకథ విన్న నెలమి వ్రాసినను
రూపించి చదివినఁ గుచిర పుణ్యులకు
....
మహితాయురారోగ్య మంగళంబులును
రమణమైనిచ్చు శ్రీరామ వేల్పుగఁడు.
“ ఈ మహాకృతి మహి యెంతకాలంబు
హేమాద్రి శిఖరంబు లెంతకాలంబు
....
పాలుపొండ వెలయును భువనంబు లెఱుఁగ

ముద్రిత-ప్రాచ్యలిఖిత గ్రంథాలయ ప్రతులు.	తంజావూరి ప్రతి.
	తుది
ఇదిసదాశివభక్త.............	ననుపమస్థితి నొప్పు నంతకాలంబు.
.........తిమ్మయ నామధేయ	ఇది సదాశివభక్త............
రచితవిరాటపర్వము........ ”	.........తిమ్మయ నామధేయ
	రచితవిరాటపర్వము........”

ఆంధ్రవిశ్వవిద్యాలయప్రతి :—

“ చారుయశఃపూర, సుగుణగంభీర ! –భయహారి త్రాణ బిరుదప్రతాప !
తాపసకృత సౌఖ్య, ధర్మస్వరూప ! –రూపమనోజాత రుచిభానుబింబ !
.......................డింభ–డింభకులాచార ద్విజ...లంబ,
లంబకర్ణోద్ధార లలితసంచారి ! చారణస్తుతభాగ్య, సద్గుణోద్ధార !
ధారాధరోద్ధారధర, సుభావాస: –వాసవప్రతిమాన పరజనాధీశ,
ధీశక్తినిజపాత్ర, దేవయపుత్ర ! ఇది సదాశివభక్త హితజనాసక్త
సదయస్వరూప కాశ్యపగోత్రదీప–శ్రుతిపాత్ర వల్లభసూరిసత్పుత్త్ర
మతిమద్విధేయ తిమ్మయనామధేయ–రచితవిరాటపర్వమున నాశ్వాస
ముచితార్థయుతముగా నొప్పె నాలవది.”

నరసయచోడునివిషయమునను తంజావూరిప్రతి కొంతవంచనకే దొరకొనెను గాని, అది తుదముట్టలేదు. ఆదిపర్వములో మొదటి మూఁడాశ్వాసములలోను నరసయచోడునిపేరు తొలఁగింపబడి యాస్థానమున శ్రీరాముని పేరు నెలకొల్పఁబడినది. తక్కిన యయిదాశ్వాసములును ఆమంత్రి పేరనే చెల్లుచున్నవి. ఈపర్వమునకు లోకమున మఱెచ్చటను ప్రత్యంతరము లభింపకపోవుటచే మొదటిమూఁడాశ్వాసముల యథార్థస్థితి గనిపట్టి వివరించుటకు వీలుకాకపోయెను. అయిననుఁ ఉన్న యాధారమునుబట్టి యాదిపర్వము చోడామాత్యాంకితమనుకొనుటలో సందియముండనక్కఱలేదు.

ఈవాదమునకుఁ బక్షాంతరమాలోచించి యీక్రిందివిధముగా ఆశంక చేయవచ్చును : ‘తిమ్మయ తనపర్వములనన్నిటిని రామనామాంకితముగనే రచిం

పగాఁ, గాలాంతరమున చౌడామాత్యుఁడు ఆదిపర్వమునను ముమ్మయరెడ్డి విరాటపర్వమందును శ్రీరాముని దొలఁగించి యాచోటఁ దమ పేర్లు చొప్పించుకొనఁగూడదా!' యను. కూడదనుగాని యిందు సంభావ్యతలేదు. ఈకృతిపతులట్టి దొంగతనమునకే పాల్పడినచో స్తోత్రమును అపహరింతురు గాని, కొంచెముతోఁ దృప్తిపడి యొక్కొక పాలు వదలిపెట్టిపోరు. వదలిన ఆయొక్కొక పాలు తమదొంగతనమును బట్టిచూపునని భయమునకైనను లోనగుదురు. అదిగాక, ఈవంచన ప్రారంభించిన నరసయచౌడుఁడు గాసిని తానే తుదముట్టించియుండునుగాని, స్థలాంతరమందలి ముమ్మయరెడ్డికిఁ గొంతపాలు వదలిపెట్టఁడు. మఱియు, ఈపురుషులిరువురును ఇట్టినికృష్టకార్యమునకు లోఁబడవలసిన నీచులునుగారు. వారు సంఘమున నున్నతపదస్థులు. 'కర్ణాటరాయఁ' డను దిక్కులవెలసిన మంత్రియొకఁడు; 'కర్ణాటతిలకుఁ' డని పేరువొసిన జనాధీశుఁడొకఁడు. కృతిపతిత్వకాంక్ష తీర్చుకొనుటకై యీయిరువురు 'ఈశ్వరార్పణ' మన్నవస్తువు నపహరించుకక్కురితికిఁ బాల్పడక స్వతంత్రించి తామే యనేకగ్రంథములను వ్రాయించుకొనఁగల సమర్థులు. కావున వీరికృతిపతిత్వమును సవ్యాజమొనర్చుటకు నామనసొల్లకున్నది.

'మఱి, తిమ్మయకవి గ్రంథమునంతను ఈయిర్వురికో వీరిలోనొకరికో అంకితమొనర్పక, కొంతయాతనికిఁ గొంతయీతనికి మఱికొంత రామునకు నేలసమర్పింపవలెను?' అనుప్రశ్నయు రావచ్చును. ఈప్రశ్నవలెనే సమాధానమును సులభమే. ఆకవి యొక్కొక్కపర్వము నొక్కొక్కకృతిగా నూహించి, ఆయాకృతులను దొరకినపుడు దానకర్ణులైనపతులకు నర్పించి, దొరకనపుడు 'బ్రహ్మార్పణ' మని రామునకు ధారవోసియుండును. భాస్కరరామాయణముప్రతి నిర్దుష్టమును సమగ్రమునుఅయినది లభించినపుడు, ఈద్విపదభారతమునవలెనే కొన్నికాండములీశ్వరార్పితములుగా మఱికొన్ని సాహిణిమారాంకితములుగా వేర్వేఱ కనుపట్టునని నాయూహ. ఇప్పుడచ్చయియున్న యీరామాయణములో ఈకృతిపతిత్వము చాల తాఱుమాఱుగా ననిర్దేశ్యముగా నున్నది.

సభాపర్వము ఆదిని రామాంకితముగను, అంతమున రంగయామాత్యపుత్రుఁడగు అనంతామాత్యునకంకితముగను ఉన్నది. బాలసరస్వతీశ్వరుఁడు ఈయిరువురను గృతిపతులఁగా భావించెనో? లేక రామునే కృతిపతినిఁ జేసి, తనపోషకుఁడగు ననంతామాత్యుని గౌరవార్థము సంబోధించెనో?

"శ్రీసముంచితనేత్ర, శృంగారగాత్ర!-కోసలావనినాథ, గుణశోభిరామ!"
సభా. ప్ర. అ. ఆది.

"భానుకులాంభోధి పావన చంద్ర!-భానుకోటిప్రభా భాభాసమాన!
అంజనాత్మజలోల, యతికృపాశీల!-మంజీరయుతపాద, మధురప్రసాద!
...." తుది.

"శ్రీభోగసంపన్న, శివచాపభిన్న!-సౌభాగ్యసుత్రామ, సాకేతరామ!" ద్వి. అ. ఆది.

"పంచఘంటానాద, పాండవాహ్లాద!-పంచాస్త్రసమశౌర్య, భర్మాద్రిధైర్య!
శ్రీగంగయామాత్యశేఖర పుత్త్రి!-శౌర్యనిధి, దానకర్ణావతార!
శ్రీయనంతామాత్యశేఖరోత్తంస!-కోయజనమవర్తి, కమనీయకీర్తి!
ధర్మసమగ్రంబు తలకొన్నయదియుఁ-జేర్చిఁ బుణ్యంబులఁ బెనుపొందునదియు
ననమసాహిత్యవిద్యా చతుర్ముఖుఁడు-రసికుండు బాలసరస్వతీశ్వరుఁడు
పసనొనర్చిన సభాపర్వంబునందు-నసదృశంబుగ ద్వితీయాశ్వాసమయ్యె." ద్వి. అ. తుది.

రాఘవపాండవీయ కృతిప్రదానముకూడ నిట్లే ఆకువీటి పెదవేంకటాద్రికా! వియాపాత్మునకా! అని సందేహింపఁదగినట్లుండును.

సోమన తనపదునొకండుపర్వములను శ్రీ తిరుపతి వేంకటేశ్వరునకే సమర్పించెను. తిమ్మయ క్లుప్తముగావ్రాసివిడిచిన యారణ్యపర్వమున నీతఁడు పెంచి తిరుగ వ్రాసిన గ్రంథభాగమునుగూడ ఆదేవునిపరమే చేసెను. ఇది ఈద్విపద భారతచరిత్ర స్వరూపము.

ప్రకృతిదేవతోత్సంగమున నోలలాడిన ప్రాక్తనమానవుఁడు చిత్రవిచిత్ర కార్య కమనీయమైన ఆమెచిద్విలాసమును జూచి యానందపరవశుఁడై చిందులుత్రొక్కుచుఁ బాడినపాటయే మానవలోకకవితావిర్భావమునకు శ్రీకారము. ఆకవిత్వము ఆడుచుఁ బాడినదిగనుక దానికి 'ఆట-పాట' లేక 'నృత్తగీతము' (Ballad dance) అని పేరు. ఈ 'యాట—పాట' లో మూఁడు భిన్నకళాంశములు గలవు:—అడుగువేయుట, రాగముతీయుట, మాటపలుకుట. శాస్త్రపరిభాషలో ఈమూఁడును క్రమముగా నృత్తము—గీతము—శబ్దము—అయినవి. ఈమూఁటిలో శబ్దమే కవితాద్రవ్యము; తక్కిన రెండును ఉపస్కారకములు. కాలాంతరమున ఈమూఁడంశలును క్రమముగా

మూఁడుభిన్నశాఖలై నాట్యము—సంగీతము—పద్యము గాఁ బరిణమించినవి. తొలి నాటకకవిత్వమునకు సామాచరిత్ర నెఱపిన నృత్తగీతములలో నృత్తమునుబూర్తిగను గీతినిఁ గొంతవఱకును దొలఁగించి, కావ్యమునకుఁ బ్రధానాంగమగు శబ్దమును తనరాజ్యమును దానే యేలుకొనఁజొచ్చినది. అదియే పద్యకవిత. ఈరాజ్యములో నృత్తమునకుఁ బ్రవేశమే లేదనుట యెల్లరకును విశదమే. గీతికి మాత్రము అప్రత్యక్షమైన యధికారము కొంతకలదు. గీతిగతమైన యేలుబడి గలదో అదే పద్యగతమైన ఛందస్సు. ఈఛందస్సుకతముననే పద్యమునకు వేఱ మధురమైన యొకగీతివిశేషము వచనపరసమునకంటె భిన్నమైనది వ్యక్తమగుచుండును. పాటగాఁబుట్టినకవిత్వము పద్యముగాఁ బరిణమించుటలో నృత్తమునువలె గీతమును కేవలము విసర్జింపలేక పోయినది. దానినిపైతము విసర్జింపవచ్చునని ఋజువుచేయుటకుఁ బుట్టినదే గద్యకావ్యము. ఛందోవిసర్జనమువలన గద్యము కవిత్వమనిపించుకొనునా లేదా ? అనునది వివాదాంశము. అది మైకుయుఁ దేల్చఁదగినది కాదు. కాని, తనరాజ్యమైన కవిత్వమునఁ దానే సర్వాధికారము నెఱపుటకై శబ్దముచేయుకృషి యెంత దూరముపోవునో చూపుటకుమాత్రమే ఈయంశమును స్మరించివిడిచితిని.

గీతికి అప్రత్యక్షసంబంధముకాక ప్రత్యక్షాధికారమే యొసగినకవిత్వము పద కవిత్వము. పదజాతికిని బద్యజాతికిని ప్రధానమైనభేదమిదియే. ఈపదజాతిలో నింకొకయుపశాఖ కవిత్వాంశకంటె గానాంశకే యెక్కువప్రాధాన్యమిచ్చి గేయ కవిత్వమనెడి వ్యపదేశము తాల్చినది. గీతినంగీకరించియుఁ గవిత్వాంశకే యెక్కువ ప్రాధాన్యమిచ్చిన రెండవయుపశాఖ, జాతివాచకమైన పదకవిత్వము పేరనే నిలిచి యున్నది. వీనిలో మొదటిదాని సంచారము రాగతాళప్రధానమైన సంగీతకళా జగత్తున ; రెండవదానిప్రవర్తన భావనాప్రధానమైన సారస్వతశిల్పలోకమున. ఈరెండు శాఖలనుండియు మరల పెక్కు చిలవలుపలవలు పుట్టినవి. వానిసూక్ష్మ వివరణమియ్యెడ నపేక్షణీయము కాదు. కావున గేయశాఖ—పదశాఖ—యనెడి వర్గీకరణముతో నిలిపెదను.

ఏవాఙ్మయములోనైనను ఈపదకవిత్వమే పద్యకవిత్వముకంటె ముందు పుట్టి పెరుగును. కాని, ఛందోవ్యాకరణాది నియమనిష్కర్షతయు, శైలీప్రౌఢియు, ఇతి వృత్తోదారతయు, విజ్ఞానాధాయకతయు లోనగు నితరకవితామహాంగముల సంత రించుకొని, నాగరకమై, పద్యకవిత్వము ప్రౌఢసాహిత్యమనుపేర విద్వల్లోకమున స్థిర

ప్రతిష్ఠ సంపాదించును. పదకవిత్వము, ఎంతనిసర్గమధురమును నిరాడంబరమును అయినను ప్రౌఢవాఙ్మయముగ స్థానమునొందక, గాలిలోనే పుట్టి గాలిలోనే సంచరించును, బుట్టిన దారిద్ర్యమును బట్టి యంతకాలము నుండిన స్థితియందుండును. ఇదియే మనలో శుద్ధదేశికవిత్వము నవలంబించు శాఖ. దీనికి సారస్వతప్రతిష్ఠ సంపాదించి స్థిరత్వము నెలకొల్పుటకై పలువిధముల శ్రమపడిన సంస్కర్తలే ద్విపదకావ్యకర్తలు. పాడఁదగిన పదకవిత్వమునకు నొక కంటెనిచ్చి, పఠనయోగ్యమైన పద్యకవిత్వమునకు రెండవ కంటెనిచ్చి పెట్టి, యుభయగుణములను ఏకముచేసి ఆ సాహిత్యఫలములు పచనముచేసిన రసాయనమే ద్విపదకవిత్వము. ఇది గేయమును అగును, పాఠ్యమును అగును. ఈ వాఙ్మయశాఖ నిసర్గమాధుర్యముతోడి యుదాత్తతను, నిరాడంబరత్వముతోపాటు విజ్ఞానాధాయకతను, సౌలభ్యసహితమైన శైలీప్రౌఢికిఁ గూడ లిపియై, దేశీయమైన శుద్ధపదకవిత్వమునకును సాంస్కృతికమైన ప్రౌఢసాహిత్యమునకును సామరస్యము గలిగించి యుభయతారకమైన కావ్యపథమును తీర్చిదిద్దినది.

ఈ వాఙ్మయమునకు మూలపురుషుఁడు పాల్కురికి సోమనాథుఁడు. పద్యకావ్యపథము తీర్చుటలో నన్నయ యెట్టి ప్రథమాచార్యుఁడో, ద్విపదకావ్యపథమును దీర్చుటలో సోమనాథుఁ డట్టి యాచార్యుఁడు.

ఈ మూలపురుషత్వమునుబట్టియు, గౌరనాదుల శైవమతమునుబట్టియుఁ గాబోలు, శైవులే ద్విపద వాఙ్మయకర్తలని దేశికవితాభిమానులని యొక అపప్రథ లోకమున వ్యాపించినది. ఇతరులమాట యటుండనిండు; సోమన యెంతవీరశైవుఁడో అంత వీరవైష్ణవులైన తాళ్లపాక వారికి నైతేను ఈ నిర్మాణములో నెక్కువ పాలేకలదు. మఱియును పాల్కురికి వారివలెనే పరమమాహేశ్వరులైన పిడుపర్తి వారియింట వారి మగపిల్లలతోపాటు ఆడుపిల్లలువలె ద్విపదకవితతోపాటు పద్యకవితయు నుదయించినది. ద్విపద సేవయే కవితావ్రతముగా నెగడిన గౌరనయింటనే ఆతనికొడుకు భైరవకవి "పితురాచారము" సృజించి శ్రీరంగేశ్వరునిఁ బద్యములతోనే పూజించెను. అంతదూరమేల! ప్రథమ ద్విపదాచార్యుఁడైన సోమనాథుఁడే వారియవతారపురుషుఁడగు బసవేశ్వరుని పాదములను జంపకోత్పలములతో నర్చించెను. కావున ద్విపదలు శైవులసొత్తనియుఁ, బద్యములు శైవేతరుల ధనమనియు నేర్పాటుచేయుట పొసగనిసంగతి. ద్విపదరచనలకును కులగోత్రములకును సంబంధమేమియులేదు. దానికిఁ గాలప్రభావముతోఁగూడఁ బొత్తులేదు. పోఁగా, ఆయా

కవులయుఁ గవిపోషకులయు అశ్వఘోషాభిగుప్తులే ఆయానాగార్జునులైతూ అలవాలము లనుకొనుట లెస్స.

సోమనాథుని ద్విపదలు ... నే సర్వజనసంసేవ్యములు కాక పోయెను. రామాయణరచనారూపమున ద్విపదకు సార్వజనీనత కల్గించినవాడు గోనబుద్ధారెడ్డి. ఈతని రామాయణము సకలదేశభాషలలో సమానమైన ప్రతిపత్తిని ఆర్జించుకొన్నది. ద్విపదకవిత్వమునకు ... ఈ సోమన బుద్ధనలిర్వురును ద్విపదకావ్యసృష్టిసిద్ధులు గాఁగలరు.

అర్వాచీనులగు కొందఱు కవులు ... ద్విపదకావ్యములను బట్టియో, పద్యప్రబంధములకున్న ప్రచారము ద్విపదకావ్యములకుఁ బండితలోకమున లేదని గ్రహించుటచేసియో, కృతిపతుల నిర్దేశము ననుసరించియో, వీరు పూర్వ ద్విపద కావ్యముల ననుకరించి పద్యకావ్యములను సృష్టించిరి. భాస్కరరామాయణము రంగనాథరామాయణమునకు ఈవిధమగు ననుకరణసృష్టి. సోమనాథుని బసవపురాణము పిడుపర్తి బసవనయు, పండితారాధ్యచరిత్రమును శ్రీనాథుఁడును ఆరీతిగనే రూపాంతరమును బొందించిరి. ఈయాచారమంతటితో నాగలేదు. భాషలోఁ బుట్టిన ప్రతిద్విపదకావ్యమునకును ఇంచుమించు ఈదశయే పట్టినది. శంకరకవి హరిశ్చంద్రయు, తిమ్మభూపతి పరమయోగివిలాసమును, ... మాహాత్మ్యసి గరుడోపాఖ్యానమును ద్విపదకావ్యములు పద్యప్రబంధములైన ప్రక్రియకు ముఖ్యోదాహరణములు.

ఈవింతమార్పు కన్నులయెదుట జరుగుచున్నను ద్విపదకవులు తమవాఙ్మయమును ఉత్తరోత్తరాభివృద్ధిగాఁ గొనసాగించుచునే యుండిరి. పద్యవాఙ్మయములో నెన్ని కావ్యజాతులు కలవో యించుమించు నన్ని జాతులను వీరుకూడ సృష్టించిరి. అంతమాత్రమే కాదు, వారిలోఁ గొందఱు సమర్థులు పద్యప్రబంధ రాజ్యముపై దండెత్తి యాభూములను గొన్నిటిని దమ ద్విపద రాజ్యమునకుఁ గలుపుకొనఁజొచ్చిరి. వారిసొత్తు వీరు, వీరిసొత్తును వారు నాత్మీయముగ నొనర్చుకొనుట యొకపరిపాటి యైనది. ద్విపద కావ్యమును ప్రబంధీకరించి యాశిథను నవీనమార్గకవితామండలమునకుఁ (Neo-classical field) గొంపోవలెనని ప్రబంధకర్తలు ప్రయత్నింపఁగాఁ బ్రబంధములను ద్విపదీకరించి ఆయితివృత్తమును దేశికవితాభూమికిఁ (Popular field) గొనిపోవలెనని ద్విపదకర్తలుద్యమించిరి. ఈ వినిమయములో నొండొరులమొద

వారికి స్పర్ధమాత్రమున లేదు. మూలగ్రంథముల ననుసరించి తమ రచనలను తల్లిచాటు పిల్లలుగా నిర్మించుకొని నిలచిన తమ మనువాదకులు ముచ్చటపడిరి. ఈజంటలో దేనిని పరిశీలించినను మూలగ్రంథముల ఛాయలు ప్రతిఫలించుచునే యుండును. ఛాయమాత్రమే కాదు, మూలములే నిండియుండును. ఒకరొకరికి నొండొరుల యెడఁగల యీ విధేయతయే యున్నచో వారికి స్పర్ధలేదనుట. స్పర్ధ లేకపోవుటయే కాదు; పరస్పరభక్తిగౌరవములు కలవు. లేనిచో నింతసంపూర్ణానుకరణము పొసఁగదు.

పద్యప్రబంధములుగా నున్న సద్గ్రంథములనపించుకొన్న పురాణేతిహాసములను ద్విపదీకరించిన పద్ధతులు ఈబట్టువానికవీశ్వరులలో ప్రారంభము మొదటివాఁడు. పురాణేతిహాసములలో ముఖ్యమైనవి భారత భాగవత రామాయణములుగదా! వానిలో రామాయణమును గోనబుద్ధారెడ్డి స్వాతంత్ర్యముగనె సంస్కృతమునుండి తెనుఁగునకు ద్విపదగా నవతరింపఁజేయఁగా, మిగిలిన రెండింటిలో భారతమును తిమ్మయయు, భాగవతమును తెనుఁగుపల్లి రంగశాయియును నాంధ్రపద్యగ్రంథములనుండి ద్విపదకు అవతరింపఁజేసిరి. ఈవిధముగ బుద్ధారెడ్డి తిమ్మయకును, తిమ్మయ రంగశాయికిని మార్గదర్శకులు.

భారతాదిమహాగ్రంథములలోని పరమార్థమును జనసామాన్యమునకు సుబోధము చేయవలెననెడి యాశతో దక్షిణాంధ్రయుగమునకుఁ జెందిన కొందఱుకవులు పద్యగ్రంథములను వచనములుగా ననువదించిరి. వారనువాదములు మూలమునకు కేవలదండాన్వయప్రాయమైన ప్రతిపదపరివర్తనములగుటచే, వారాశించిన ప్రయోజనసిద్ధి సంశయాస్పదమైనది. కాని, వారివలనఁ దెనుఁగునఁ బ్రత్యేకవచనరచనలు లేని లోటుమాత్రము తీరినది. కళువె వీరరాజు వచనభారతము, సముఖము వెంకటకృష్ణప్పనాయనివచనజైమినిభారతము ఈజాతిలోనివి.

ఈద్విపదభారతము వచనభారతమువలె అస్వతంత్రపరివర్తనముమాత్రము కాదు. వ్యాసభారతమునకుఁ గవిత్రయభారత మెంతవిధేయమో, వారిభారతమునకు నిదియు నంతేవిధేయము. అనఁగా, ఇదియు నితరముల మూలమునకు యథోచితానుసరణములేకాని యథామాతృకములుగావు. ఒక్కొక్కయెడ మూలానుసరణములో నన్నయకంటె తిమ్మయయే విశృంఖలముగా విహరించెనేమోయనియుఁ దోఁచును.

సంస్కృతపురాణకర్తలు, బహుప్రాచీనకాలమునుండియుఁ బరంపరాగతములై వారిచెవిసోకిన యనేకచరితములను, అర్థసహితముగ నిబద్ధాఖ్యానములనుగ వారికిఁ దోఁచినవానిని, భారతాదిమహాగ్రంథములలో నెట్లో సంపర్కము గలిగించి, పురాణేతిహాసములను జేరిఁ గథలో నిమిడ్చి సన్నివేశముల స్థిరపఱచినారు. చిన్నవియుఁ బెద్దవియునైన యీయుపాఖ్యానములన్నియు నిమిడి ప్రధానగ్రంథము, ఆవశ్యకతను మించిన విపులత దాల్చినది. వ్యాసుని భారతము కాలానంతరము విపులముగాఁ బెరిగినదే. అందును అవతారికాప్రాయమైన మొదటి రెండుపర్వములు ఉపపర్వముల గ్రంథము మహాగహనమువలె నీరంధ్రముగా నల్లుకొనినది. భారతకథారంభమునకును ఈభాగములలోని కొన్ని ప్రకరణములకును దూరబంధుత్వమే కాని దగ్గఱ చుట్టఱికము లేదు. మఱియు, బ్రహ్మాకోశమువలె లౌకికవాఙ్మయమునకు నెలవు క్రమముగానే నేర్పఁబడి శాశ్వతముగాఁ గాపాడఁబడిన యాకాలములలో, గ్రంథసందర్భమునకు విషయసూచిక కావలసిన యంశములు కూడ సంస్కృతభారతగ్రంథములో నంతర్భాగములే కావలసిన యావశ్యకత కల్గినది. పర్వసంగ్రహ పర్వానుక్రమణికాది కథనమంతయు ఆజాతిలోనిదే. ముద్రణసౌభాగ్యమును—ముద్రణముదనుగ నేల—వ్రాతనేర్పునే యెఱుఁగని మనపూర్వులు గ్రంథసంరక్షణార్థము పడినపాట్లకుఁ బన్నినయుపాయములకు నిదియొకదృష్టాంతము. భారతాదిపురాణేతిహాసములు దేశభాషలలోని కవతరించుకాలమునాఁటికి అవిషయసూచికాదుల యావశ్యకతగాని, అనేకోపాఖ్యానముల ప్రస్తుతత్వముగాని యంతగానుండదు. ఈధర్మమును గుర్తెఱిఁగియే నన్నయభట్టు వ్యాసునిగ్రంథావతారికాగహనమును జాలవఱకు ఛేదించి మార్గమును సుగమము చేసెను. ఈతిమ్మయ ఆమార్గము మఱింత చక్కఁజేసి రాచబాటనేర్పఱచెను.

ఈతఁడు, తనకప్రస్తుతములనితోఁచిన యుపపర్వాళమంత కాక్షోహిణీసంఖ్యాకథనము, దేవశునివృత్తాంతము, చ్యవనునిచరిత్ర, ప్రమద్వరాకథ మొదలగు ప్రకరణములను నామమాత్రముగనైనను స్మరింపక, సూచ్యార్థసూచనగా, భారతకథను బ్రస్తావించి, సాక్షాత్కథాప్రవర్తనకుఁ బూర్వరంగమైన యుదంకుని జనమేజయాస్థానప్రవేశముతో నుపక్రమణముగావించి, భారతకథాశ్రవణకుతూహలపరులైన సభాస్తారులకు దుస్సహకాలయాపన గలుగకుండ వీనులవిందొనర్చిన నిపుణసూత్రధారుఁడు.

కథాగమనసరళత్వక్రమమునకై తానేర్పఱచుకొనిన ప్రణాళికయే ఆది పర్వరచనకు నీతనికి సర్వప్రధానసూత్రమైనది. ఆసూత్రము ననుసరించిన యీతని భారతకథానదస్వాతి, దేవదానవులయుత్పత్తిక్రమము, పౌరవాదిరాజవంశచరిత్రలను దెలిసికొనవలెనని వారివంశవృక్షములను వెదకలేదు; పుష్పమిత్రశ్వేతకేతులకు, దీర్ఘతమునకు, దూరమునుండియే నమస్కారముచేసి తిరిగిపోయినది; సుందోపసుందమందపాలాదుల నొక్కమాటతో సూత్రమే సాగనంపినది; సార్వత్రికమైన శాస్త్రప్రసంగభారమును మోయవలసివచ్చినంతే సహించి తక్కినది విసర్జించినది.

ఈతఁడుచేసిన సంస్కారములలోఁ జాలవఱకు నాదరించినది రంగనాథ రామాయణము. బుద్ధారెడ్డి, ఆంధ్రపురాణేతిహాసములను దెనిఁగించినకవులలో నతిస్వతంత్రుఁడనియు, రామాయణములో నీతఁడుచొప్పించిన యమూలకగాథాకల్పనలవంటివానిని మఱియేయనువాదకుఁడును గల్పింపలేదనియు, ఆ రామాయణపీఠికలో నిదర్శనపూర్వకముగా నుగ్గడించియుంటిని. కొంతవఱకు ఆలక్షణమే యీద్విపద భారతమునకును బట్టినది. ఈతఁడుచేసిన మొదటి యమూలకల్పన దుర్వాసశ్శాప వృత్తాంతము. సముద్రమథనమునకు మూలకారణమైన ఈయితివృత్తమును వ్యాస భారతముగాని, నన్నయభారతముగాని చెప్పలేదు. అయ్యెడ సముద్రమథనోప క్రమము హఠాత్సంభవముగా నున్నది. విష్ణుపురాణాదిగ్రంథములలోఁ బ్రథితమై యున్న యీకథాంశమును గ్రహించి సముద్రమథనమునకుఁ బూర్వరంగముగాఁ బొందుపఱచి ఆయితివృత్తమును సోపపత్తికము చేసెను. ఈఘట్టములో దేవదానవులకుఁ బొత్తుకూర్చుటకై రాయబారము నడపిన బృహస్పతివాక్యనిపుణత, ఈకవి లోకజ్ఞతకును, ఈతనిశైలిలోని సంభాషణచాతుర్యమునకును బ్రబలనిదర్శనముగా నున్నది:

“ నావుడు నాదైత్యనాథులతోడ—నావిబుధాచార్యుఁడనిరి నేర్పునఁగ :
అమరవల్లభుఁడు మీయందఱతోడ—సముచితముగఁ గూడిచరియింపఁదలఁచి
పవిపాణి మీతోడఁ బలుకుమన్నట్టి—వివరంబు చెప్పెద వినుఁడు మీరెల్ల.
తాము నేమును నన్నదమ్ములమయ్యు—నీమాడ్కి—నన్యోన్య మీసు గానేల !
జగతి నేప్రొద్దు గోచారాన మనకు—జగడంబువచ్చినఁ జనునె పాయంగ !
నుభయవాదులముఁ గూడుండిన మనకుఁ—ద్రిభువనంబుల నెదిరింపఁగఁ గలరె!

సంస్కృతపురాణకర్తలు, బహుప్రాచీనకాలమునుండియుఁ బరంపరాగతములై వారిచెవిసోకినయనేకచరితములను, అర్థవాదోక్తులు నీతిబోధాత్మకములగునని వారికిఁ దోఁచినవానిని, భారతాగమమహాగ్రంథములలో నెట్లో సందర్భముగలిగించి, పురాతనేతిహాసములను పెరుఁగఁ గథలోనికి వానియునికికి స్థిరతఁ జేకూర్చిరి. చిన్నవియుఁ బెద్దవియునైన యీయుపాఖ్యానములమూలమునఁ బ్రధానగ్రంథము, ఆవశ్యకతకు మించినవిపులత తాల్చెను. వ్యాసునిభారతము చాలవఱకు నీవిధముగాఁ బెరిగినదే. అందును అవతారికాప్రాయమైన మొదటిరెండుమూఁడు ఉపపర్వముల గ్రంథము మహాగహనమువలె నీగంధ్రిముగా నల్లుకొనినది. భారతప్రారంభమునకును ఈభాగములలోని కొన్నిప్రకరణములకును దూరబంధుత్వమేకాని దగ్గఱచుట్టఱికము లేదు. మఱియు, బ్రహ్మకోశమువలె లౌకికవాఙ్మయమునకైతము శ్రుతముగానే నేర్వఁబడి శాశ్వతముగాఁ గాపాడఁబడిన యాకాలములలో, గ్రంథసందర్భమునకు విషయసూచిక కాఁదగిన యంశములుకూడ సంస్కృతభారతగ్రంథములో నంతర్భాగములే కావలసిన యావశ్యకతకల్గినది. పర్వసంగ్రహ పర్వానుక్రమణికాది కథనమంతయు ఆజాతిలోనిదే. ముద్రణసౌభాగ్యమును—ముద్రాముదనుకనేల—వ్రాతనేర్పునేయెఱుఁగని మనపూర్వులు గ్రంథసంరక్షణార్థము పడినపాట్లకుఁ బన్నినయుపాయములకు నిదియొకదృష్టాంతము. భారతాదిపురాణేతిహాసములు దేశభాషలలోనికవతరించుకాలమునాఁటికి ఆవిషయసూచికాదుల యావశ్యకతగాని, అనేకోపాఖ్యానములప్రస్తుతత్వముగాని యంతగానుండదు. ఈధర్మమును గుర్తెఱిఁగియే నన్నయభట్టు వ్యాసునిగ్రంథావతారికాగహనమును జాలవఱకుఛేదించి మార్గమును సుగమము చేసెను. ఈతిమ్మయ ఆమార్గము మఱింత చక్కఁజేసి రాచబాటనేర్పఱచెను.

ఈతఁడు, తనకప్రస్తుతములనితోఁచిన యుపపర్వాశమంతకాక్షౌహిణీసంఖ్యాకథనము, దేవశునివృత్తాంతము, చ్యవనునిచరిత్ర, ప్రమద్వరాకథ మొదలగు ప్రకరణములను నామమాత్రముగనైనను స్మరింపక, సూచ్యార్థసూచనగా, భారతకథను బ్రస్తావించి, సాక్షాత్కథాప్రవర్తనకుఁబూర్వరంగమైన యుదంకునిజనమేజయాస్థానప్రవేశముతో నుపక్రమణముగావించి, భారతకథాశ్రవణకుతూహలపరులైన సభాస్తారులకు దుస్సహకాలయాపన గలుగకుండ వీనులవిందొనర్చిన నిపుణసూత్రధారుఁడు.

కథాగమననిర్వహణకై యీతఁడు కల్పించుకొన్న యీ ప్రణాళికయే ఆది పర్వరచనకంతకును వ్యవస్థానసూత్రమైనది. ఆసూత్రమును బట్టియే యీతని భారతకథాసరస్వతి, దేవదానవులయుత్పత్తిక్రమమును, పురాణవాఙ్మయరాజవంశచరిత్రలను దెలిసికొనవలెనని వారివంశవృక్షములను వెదకలేదు; వ్యుషితాశ్వశ్వేతకేతులకు, దీర్ఘతమునకు, దూరమునుండియే నమస్కారమునర్పించి తరలిపోయినది; సుందోపసుందమందపాలాదుల నొక్కమాటతో మాత్రమే సాగనంపినది; దుర్వహమైన శాస్త్రప్రసంగభారమును తనకు వేసాయముగలిగినంతే సహించి తక్కినది విసర్జించినది.

ఈతఁడుచేసిన స్వైరవిహారములోఁ జాలవఱకు దారిచూపినది రంగనాథరామాయణము. బుద్ధారెడ్డి, ఆంధ్రపురాణేతిహాసములను దెనిఁగించినకవులలో నతిస్వతంత్రుఁడనియు, రామాయణములో నితఁడుచొప్పించిన యమూలకగాథాకల్పనలవంటివానిని మఱియేయనువాదకుఁడును గల్పింపలేదనియు, ఆరామాయణపీఠికలో నిదర్శనపూర్వకముగా నుగ్గడించియుంటిని. కొంతవఱకు ఆలక్షణమే యీద్విపదభారతమునకును బట్టినది. ఈతఁడుచేసిన మొదటి యమూలకల్పన దుర్వాసశ్శాపవృత్తాంతము. సముద్రమథనమునకు మూలకారణమైన యీయితివృత్తమును వ్యాసభారతముగాని, నన్నయభారతముగాని తడవలేదు. అయ్యెడ సముద్రమథనోపక్రమము హఠాత్సంభవముగానున్నది. విష్ణుపురాణాదిగ్రంథములలోఁ బ్రథితమై యున్న యీకథాంశమును ఇమ్ముగఁ సముద్రమథనమునకుఁ బూర్వరంగముగాఁ బొందుపఱచి ఆయితివృత్తమును సోపపత్తికముచేసెను. ఈఘట్టములో దేవదానవులకుఁ బొత్తుకూర్చుటకై రాయబారమునఁ బంపిన బృహస్పతివాక్యనిపుణత, ఈకవిలోకజ్ఞతకును, ఈతనిశైలిలోని సంభాషణచాతుర్యమునకును బ్రబలనిదర్శనముగా నున్నది:

" నావుడు నాదైత్యనాథులతోడ-నావిబుధాచార్యుఁడనియె నేర్పునగ :
అమరవల్లభుఁడు మీయందఱతోడ-సముచితముగఁ గూడి చరియింపఁదలఁచి
పవిపాణి మీతోడఁ బలుకుమన్నట్టి-వివరంబు చెప్పెద వినుఁడు మీరెల్ల.
తాము నేమును నన్నదమ్ములమయ్యు-నీమాడ్కి నన్యోన్య మీసుగానేల !
జగతి నేప్రొద్దొ గోచారాన మనకు-జగడంబువచ్చినఁ జనునె పాయంగ !
నుభయవాదులము గూడుండిన మనకుఁ-ద్రిభువనంబుల నెదిరింపఁగఁ గలరె!

యొనరంగ మనమెల్ల నొక్కటై దివిజ-దనుజభటాళిచేఁ దడయక యిపుడు
తోయధిమథియింప దొరకును నమృత:-మాయమృతముఁ ద్రావునంతనె మనకు
చావును దెవులును జరయును నెవ్వి-భావింపఁగా రాక భాసిల్లఁగలము.
మాయొగ్గులేమి పోవు మదిలోన నిడక-యీయెడ మీరెల్ల నీకార్యమునకు
....
కించిత్తు మేలును గీడును లేదు-పంచుక యనుభవింపఁగఁ గీర్తిగలుగు.
అనిచెప్పి పుత్తెంచె; నదియును గాక,-యొనయంగ మీరెల్ల నేకరూపమున
వినుఁడు నామాట; యీవిధమున నడవ-ననుకూలమైవచ్చు నన్నికార్యములు."
అని వారపల్కినమాటలకెల్ల-మొనసి ప్రత్యుత్తరంబులు చెప్పి తీర్చి. ద్వి. భా. 40. పు.

ఆజన్మవిరోధులతోఁ గార్యవశమున మైత్రినెఱపఁదలఁచిన కార్యవాది సమయజ్ఞుఁడై యెట్టిసల్లాపమాధుర్యమును గురిపించునో ఆవంచనాచమత్కారమునకు, దేవగురుని యీయుపన్యాసము మూర్తరూపము.

నిసర్గరమణీయమైన ఈసంవాదపొంకమే కావ్యశిల్పమునకుఁ బ్రాణము. అది వ్యక్తమైనఘట్టములనే యౌచిత్యసంపన్నములని, విమర్శకులు కొనియాడుదురు.

హేయమైన తల్లిదాసీత్వమును జూచి, తనదైన్యమును దలఁచి, రెంటికినివగచి, "అమ్మా! మనకీగతియేమి!" అని వినతను పృచ్ఛించుగరుడుని దీనవాక్యములలో నెట్టిసహజసల్లాపసుఖమున్నదో సహృదయులు గ్రహించి యానందింతురుగాక:

"అప్పుడు కద్రువ యతిరాజసమున-నెప్పటిపోల్కి నయ్యురువురచేతఁ
బనిగొనుచుండ, నాపన్నగాంతకుఁడు-జననికి నొకనాఁడు సద్భక్తి మ్రొక్కి:
తల్లి! నిన్నిదియేమి తవిలి మీవార-లిల్లాడిగా వీరికిచ్చిరో తెలుప!
కాదేని, నీకొండుకడ దిక్కు-లేమి-నీదెసపొంది నీవిడుమఁ బొందెదవో!
కాకున్న, ననదవై కడుపుఁగూటికిని-నీకద్రువకుఁ బను లిట్లు చేసెదవో!
అదిగాక, ప్రతినకునైపూని తగవు-వదలక యిట్లుండవలసెనో నీకు!
కులిశసన్నిభ పటుక్రూర తుండాగ్ర-దళిత నిష్ఠుర ధరాధరుఁడనై వీరిఁ
జేపట్టి కుచ్చితుచెలువున నేను-నీపాఁపకొదమల నిట్లు మోచుటకుఁ
బనియేమి? చెప్పుమేర్పడ నాకు!"-........................ ద్వి. భా. 69. పు.

ఈపంక్తులుచదువుచున్నపుడు గరుడుని యశ్రుప్లావితనేత్రములును గద్గదకంఠమును భావుకుని మనోనయనమునకును సూక్ష్మకర్ణేంద్రియమునకును గోచరించుననుటకు సందియము లేదు.

పేలవములైన సన్నివేశములనుసైతము ఈప్రజ్ఞాబలముచేతనే యాకవి చమత్కరించి రసవంతములనుగాఁ బెంచఁగలఁడు. పైత్రికమైనధనమంతయు దక్కఁగొని తానే యనుభవించుచున్న దుర్భావమును, సుప్రతీకుఁడనుతమ్ముఁడు తీవ్రముగా నిలబెట్టి యడిగినమాటలు ఎంతలోకస్వభావానుగుణముగా నన్నయ చిత్రగించెను.

> సుప్రతీకాఖ్యుఁ డచ్చోటికి వచ్చి—..............................
>
> ....—చేరియిట్లనియె: 'నొచ్చితి ; బేదనైతిఁ ;
>
> బిత్సపితామహులెల్లఁ బెంపారఁ దొల్లి—యతులధనాఢ్యులై యంచు నాఁగ
>
> బాఁచినయర్థమంతయు నొక్కరుండ పెంచి చేకొంటి, వచ్చుగ విభాగించి
>
> నాకు నీవలదె ధనంబులో సగము !—చేకొని తండ్రిచేసిన బుణంబున్న
>
> వడిఁబంచి నాకిచ్చువాఁడవు గావె !—గురుసరితనమేల ! కన్నవారెల్ల
>
> నగుదురు ; గాన నన్నకునన్న ధనము—సగమిమ్ము...............'   ఆది. ప. 75. వృ.

నేనియుదాహరణముల నిచ్చుటలోనియుద్దేశము నతనినాళ్స్వభావమిట్టిదని చూపుటకే కాని, యీపర్వమంతయు నిట్లేయుండునని పాఠకులను వంచించుటకు గాదు.

లోకములో జరిగిన యొకవృత్తాంతము పురాణేతిహాసనిబద్ధమగునపుడు ఆకథ తాలెఢ్చియాకారమునకును, అదియే ప్రబంధీకరింపఁబడినపుడు తాల్చుస్వరూపము నకును ఎంతో వ్యత్యాసముండును. పురాణేతిహాసములలోనికథ ఉన్మీలితము కాని యాకారరేఖ మాత్రమే. ఆకవి దానియున్మీలనార్థమై పరిశ్రమింపఁడు. అది యాగ్రంథ ధర్మమును గాదు. ఏధర్మనిదర్శనార్థమో, ఏరాజవంశచరిత్రాంగముగనో చెప్పఁబడిన ఆయుపాఖ్యానమును బురాణకర్త సర్వాంగసుందరముగా దిద్దవలెనని పాటుపడిన సాగడు. కాని, ఆయుపాఖ్యానమునే కైకొని ప్రత్యేకకావ్యనిబద్ధము చేయుకవి, ఆయస్థిపంజరమును సర్వావయవసౌష్ఠవముగల మాంసలాకృతిగా నలంకరించి ప్రదర్శించును. నేపథ్యరచనానిపుణుఁడైన యీకవియే ప్రబంధకర్త. ఆతనిచేతిలో శుష్కమైనపురాణోపాఖ్యానము సజీవమును రసస్యందియు నగును. ఆతనివర్ణనా ప్రజ్ఞకు ఫలితమే కథకుఁగలుగు ఈరూపాంతరలబ్ధి. ప్రబంధములోఁ గథాప్రవర్తనకు రంగమైన స్థలము, దానిపరిసరములు, కథాప్రవర్తకములైన పాత్రలు, వానియాకార చిత్తవృత్తులు, లోనగుసమస్తావయవములును యథాభావరసావస్థముగా వర్ణింపఁ

బడుటచేతనే యీసుందర రూపాంతర పరిణతి కలుగుచున్నది. ఈయర్థమునఁ ప్రబంధమనఁగా 'వర్ణనాత్మకమైనకావ్యము' అని చెప్పవచ్చును.

మన సాహిత్యమునఁ ఈకావ్యజాతి యొకస్వతంత్రశాఖగా 16 వ శతాబ్ది నుండి విస్తరించినది. దానికే ప్రబంధయుగమని పేరు. ఈతిమ్మఁడు ఆకాలము కవి యగుటచేతను, ప్రబంధాభిరుచి మరగినవాఁడగుటచేతను, ఈభారతమున ఆయా ఘట్టములను ప్రబంధోచితములైన వర్ణనలచే నలంకరించి కాలప్రభావమునకు లోఁగినవాఁడాయెను. ఇతఁడేకాదు, ప్రబంధయుగమునఁబుట్టిన యేపురాణకర్తయైనను తనరచనను ప్రబంధలక్షణముద్రితముగానే యొనర్చును. కంకంటిపాపరాజు నుత్తరరామాయణమీయర్థమునకుఁ ప్రబలదృష్టాంతము. ఏకవియైనను బుద్ధిపూర్వకముగాఁ గాని, అప్రతర్కితముగాఁగాని కాలప్రభావమునకు వశుఁడగుచునే యుండును.

ఈ మూలపర్వాంతర్గతములగు ననేకోపాఖ్యానములు సుందరప్రబంధవర్ణనలతో నతివిస్తృతములైన కావ్యములుగాఁ జమత్కరింపఁబడినవి. ఉపరిచరవసు వృత్తాంతములోని శుక్తిమతనదికి మానవనాయికాత్వమారోపించి యాతఁడు చిత్రించిన చిత్రణము వసుచరిత్రకారుని రూపకల్పనకుఁ బ్రతిద్వంద్విగా నున్నది. ఆసొగసుఁగత్తె సంచారవిలాసమునుజూచి యానందింతురుగాక :

'అరయ నొక్కయే తాతనిపురము—చేరువఁబాఱు విశేషసంపదల.
చూచు నొక్కొకమాఱు సుకుమారమీన—లోచన శుభగుణ లోలదృష్టులను ;
పలుకు నొక్కొకమాఱు బకచక్రవాక—కలహంస మధుకర క్రౌంచనాదముల ;
మెలఁగు నొక్కొకమాఱు మృదులమృణాల—వలన హస్తవిలాస వైభవం బొప్ప ;
నలయు నొక్కొక్కమాఱు వీచిసంక్షోభ—కలిత కైరవ ఫేన కమలహాసముల ;
వనవారణములు ప్రవాహమధ్యమున—మునుఁగఁ గుంభకుచాద్రులును గానవైన
భయపతిగతిఁ బద్మపత్రాంబరమున—నయమతిఁ గప్పు నున్నతి నొక్కమాఱు ;
నిగిడిన యిసుకతిన్నియపిఱుందునకుఁ—దగుమొలనూలని తజ్జ్ఞులెన్నంగ
దరి నోలి రాలిన తరుముకుళముల—యుడుపంక్తి శోభిల్లు నొక్కొకమాఱు ;
అరవిందములమీఁద నళిసమూహంబు—సరసవైఖరి ప్రాలి సందడించుటయు
రాజిత కల్హారరాజి హస్తముల—నోజతోఁ దొలఁగించు నొక్కొకమాఱు'. ఆ. ప. 102. పు.

యయాతిచరిత్రలోని దేవయానివసంతవనవిహారము ప్రబంధకర్తలందఱు ప్రోదిచేసిపెంచిన యుద్యానవనములలోని విహారమే :

‘అంత నాభార్గవి యట నొక్కనాఁడు—కొంత శర్మిష్ఠాదికాంతలు గొలువ
వనకేళి చేయుచో వలనొప్ప నపుడు—వనమున నొప్పెయ్యె వాసంతలక్ష్మి.
మాకంద మందార మధుక మాలూర—శాఖోట పాటల చంప కాశోక
సల్లకీ బిల్వాది సకలభూజములు—మొల్లంబుగాఁ బూచె ముదమొంద నళులు.
విరహులపై దండు వెడలంగ మదనుఁ—డిరవుతో మునుబంచు నెలగోలనంగ
మిండతుమ్మెదపిండు మించుఁబూఁదేనె—కండక్రొవ్వునఁ గ్రోలి కలగుండువెట్టె.
“మానినీమణులార, మానంబు మాని—మానుగాఁ గవియుఁడు మగల” నన్నట్లు
మావిలేఁజివురెల్ల మత్తిల్ల మెసవి—కోవిలకదుపులు గొణఁగంగఁ దొడఁగె.
ఫలరసధారలు బాగుగాఁ గ్రోలి—చిలుకమూఁకలు గూడి చెరలుగొట్టుచును
పంచబాణుని తేరి వార్వాలమనుచు—ముంచి పాంథులమీఁద మొగమెత్తఁజేసె,
విరహుల విరహాగ్ని విదితంబుసేయ—మరుఁడుపుత్తెంచిన మందిది యనఁగ
మలయాద్రిచలిగాలి మధురసౌరభము—వలనొప్పఁ బొలసె నవ్వనవీథులందు.
అప్పుడు భార్గవి యతిసంభ్రమమున—నుప్పొంగి చెలులతో నుద్యానవీథి
విహరించి....................................” అ. ప. 126—127. పు.

దుష్యంతునిమనస్సు చూఱఁగొన్న శకుంతలమనోహరరూపము పినవీరన సృష్టికిఁ బ్రతిబింబము :

“......కణ్వునిపర్ణశాలకేతెంచి—............ ....
నెమలిబర్హముకంటె నెఱిఁగల్మిగలిగి—యమరినకొప్పున నమరినదానిఁ,
ఒదియాఱుగాఁ జంద్రు భంగమొందించు—వదనపద్మమ్మున వలనొప్పుదాని,
దొండపంటికి సిగ్గు దొడరంగఁజేయు—పండికెంపులమోవిఁ దనరెడుదానిఁ,
చిలుకకొలకులకుఁ జెలఁగువీనులకుఁ—బలుకులఁ దళువంపుఁ బాటించుదాని,
మరుఁడు జయుంబంది మహిమఁబూరించు—కరశంఖగతినొప్పు కంఠంబుదానిఁ,
గవజక్కవలఁ గవకవ నవ్వఁజాలు—సవరనిచనుదోయిఁ జానొప్పుదాని,
నిగురించులతలతో నెకసక్కెమాడు—జిగిబిగిగల మేనిచెలువంబుదానిఁ,
గన్నియ లావణ్యగౌరవంబునను — వెన్నునవిహరించు విపులంపువేణి
యుదరంబుపైఁ దోచెనోయనఁజాలు — నొదవిన రోమాళి నొప్పారుదానిఁ,
బలుపైన చనుదోయిభారంబువలన — సరిఁ బేదమధ్యంబుజడియ, నానాభిఁ
బసిఁడిశలాకచే బంధించిరనఁగఁ — బస మూఁడువళులను భాసిల్లుదాని,
మరునిచైత్రరథంబు మార్కొనఁజాలు — వరజఘనంబున వాసైనదాని,

ననఁటికంబంబుల నదలించుతొడల—నొనరినపిక్కల నొఱపైనదాని,
రాయంచగములతో ఱంతుగావించు—ప్రాయంపునడపులఁ బరఁగినదానిఁ,
కుటిలకుంతలను శకుంతల నతఁడు—పలుమాఱు చూచుచు......
చెలువల నాబ్రహ్మ సృజియించుచోట—నలరు ఘుణాక్షరన్యాయాన దీని
సృజియింపఁబోలుఁ నీక్షితి; నట్లుగాక—యజునకు నీనేర్పు నందమౌనేని
యింక నొక్కతెఁ గాంత నీయింతిసవతుఁ—గొంకక మఱి యేలగూర్పంగ లేఁడు!
శృంగారరసమెల్లఁ జెన్నారఁ గూర్చి—యంగజుఁ డిచ్చోట యంత్రించెఁగాక
వితత వేదాభ్యాసవికలుఁడైనట్టి—చతురాననున కిట్టిచతురత గలదె!”

ఆది. ప. 147–149. పు.

పాండురాజుచరితములోని కిరాతాగమనము మృగయావినోదము, మనుచరిత్రశృంగారశాకుంతలములలోని వేటవర్ణనలకు సైదోడు:

“అంతఁ జంద్రునిలోని హరిణంబునైన—వింతగా నలయించి వెసఁబట్టనేర్చు,
నింగినైనను జొప్పనెమకంగనేర్చు—సింగమైనను వ్రేయఁజిక్కనేర్చు,
..........................—గలుగుకిరాతులొక్కట నొక్కనాఁడు
కోకతాలికతలల్ కోరచిందములు—వాఁకైనయురతిఁగె వట్టుబొంగులును
నెఱయఁ జొత్తిల్లిన నిడుఁదకన్నులును—గఱకులై మిడిసిన కావిమీసములు
నమలియాకెలునిల్వ నాటినతిలలుఁ—జూమచుమనైన నెత్తురుచుక్కబొట్లు
....
బీరనరంబులు బిగువుపిక్కలును—దోరవన్నియచెప్పుదోయిని గలిగి
....
యరుదెంచి పాండున కతిభక్తిమ్రొక్కి—కరముచక్కనితూపు కానుకయిచ్చి,
నాదారులెఱుకుల కాధారమైన—యాధారుణీపతి కప్పుడిట్లనిరి:
‘ఏమున్నయడవిలో నిభపురాధీశ!—భూమికివ్రేఁగైన భూరిజంతువులు
....
అందలిమృగములయదటుగర్వములు—పొందుగా నవధరింపుము; ధాత్రిఁ గొంత
త్రవ్వి, పాతాళవరాహంబుఁదెచ్చి—క్రొవ్వునఁ దమకదుపుఁ గూర్తుమన్నట్టు
లఱ్ఱులావెసఁగ మహోవరాహములు—మిఱ్ఱుపల్లముగాఁగ మేదిని గ్రుచ్చి
యెత్తినబిగువున నించుకతడవు—నెత్తిభారముమాన్చు నిజము శేషునకు
....
అశ్చేసెదమన్న నడఁగవు మాకు—మాశరమ్ములవాఁడి మాసె రమ్మనిన

పాండుభూపతి వేఁటపైనాసపుట్టి–పాండువచ్చెదననిబోయలఁబనిచి

.................................—.................................

గొల్లెనకంబాలు గొడుగులుఁ బడగ–లల్లికవలమోపు లమ్ములబండ్లు

.................................—.................................

పరిచారకులుఁ బాడిపసులు బియ్యములుఁ–బరిమళవస్తుసంపదలు నేతేర

.................................—.................................

దారుణ హిమశైల దక్షిణాటవుల–వీరప్రతాపుఁడై వేఁటలాడుచును

.................................—.................................

గంటవేఁటయు వేడ్క–గల కోలవేఁట–వెంటవేఁటయు నిడువేఁటయు నాడి,
యొఱపులై క్రొవ్వి మిన్నొరయుజంతువుల–నఱికిఁ వేసియు మఱి నాటనేసియును,

.................................—.................................

ఉంకించియెగసిన యుగ్రపుమృగము–కొంకులునఱికియు, గొందిలోనిఱికి
గవిలోనవెడలక గాఱించుమృగము–దవిలిపట్టించియుఁ దగులనేసియును"

ఆది. ప. 198–204. పు.

ద్రౌపదీస్వయంవరమండపము రఘువంశమునందలి యిందుమతీపరిణయమండపమును, నైషధమందలి దమయంతీస్వయంవర మండపమును జూచి నిర్మించినదే.

"అటమున్న ద్రుపదుండు నఖిలదిక్కు–లకుఁ–బటులీలఁ గల్యాణపత్రికల్ వ్రాసి
క్షత్త్రకోటికిఁజెప్పఁ జయ్యన వారు–యాత్రామహాభేరు లందంద మ్రోయఁ
దమతమగొడుగులుఁ దమతమపడగ–లమిత వైఖరి మెఱయ నాగ్రహోద్దకదలి
వచ్చుచో శల్యుండు వజ్రతుల్యుండు–నచ్చినభుజబలోన్నతిఁ బెచ్చుపెరిగి,
'విలుఁవంతు గుఱిఁద్రుంతు వెలఁదివరింతుఁ–బలుకులే!' లనివచ్చెఁ బాంచాలుపురికి
శిశుపాలుఁ డతిరథశ్రేష్ఠులతోడ–దశదిశలద్రువఁ బ్రతాపించి కదలి
తగినకోమలిగల్గెఁ దనకయ్యకనుచు–నగియెడివారిఁ గానక వచ్చెనటకు

.................................—.................................

అలివేణిఁ బొందాస నంగాధిరాజు–నలుఁగడఁ గవికీర్తనంబులు చెలఁగ
విజయుఁడుర్వరలేనివేళ నేఁడత్తు–గజయాన ననివచ్చెఁ గాంపిల్యపురికి.

.................................—.................................

అటమున్న ద్రుపదరా జాత్మసంభవను–బటుతరకల్యాణభాగ్యయోగ్యతలఁ
నైసేయఁబనిచినఁ గలికిజవ్వనులు–చేనూటి బోటిమెచ్చినపరిపాటిఁ

జంపకతైలంబు చారుధమ్మిల్ల-సంపద కింపుగా సకియకునంటి

.......................—.......................

తిలకంబు బాలికాతిలకంబునుదుట-నలికంబుగాఁబెట్టి నగవంకురింప

.......................—.......................

మృగనాభి కప్రము మేళనచేసి-మృగనేత్ర చెక్కిలిని మెయిదీఁగె నలఁది

.......................—.......................

బవిరె లుంగరములఁ బల్లేరుపువ్వు-లివియాదిగా సొమ్ము లింతికిఁదొడిగి
వాలికరైన నివ్వాళికయెత్తి-బాలికామణికి సౌభాగ్యదర్పణము
చూపిన.......................—.......................
రాజలోకముచూడ రాజబింబాస్య-కాజాడచూపుచు నగ్రజుండనియె :
మలయజగంధి, యీమనుజేశుఁ జూడు-మలవడ ముత్యాలహారముల్ పైచి
పన్నగపతివోలె బాహువిస్ఫూర్తి-నున్నవాఁడితఁడు పాండ్యుఁడు నీరజాక్షి !
కుంతలపతి వీఁడె కుటిలకుంతలుల-చింతాస్థలులఁగాని చేయఁడు విడిది ;
స్వారాజునకు నాత్మ చలియింపుచుండఁ-బారియాత్రాపురిఁ బాలించునితఁడు.
మాళవేశ్వరుఁ జూడు మదిరాయతాక్షి !-బాలార్కనిభహాళి భరియించువాఁడు ;
వీనియావనమున విహరింప రంభ-మేనక యూర్వశి మెఱసి కోరుదురు
తరుణి ! యీతఁడు పరంతపుఁడనువాఁడు-మరహాటకామినీ మదనమంత్రంబు
వీని శాత్రవగేహ విపినమధ్యమున-నీనినపులులుండు నెంచుసుబోక.

ఆది. ప. 378—384 పు.

అతివిస్తరభీతిచే నింతతోఁజాలించుచుంటినిగాని, లేనిచో నీతఁడుచేసిన సర్వ ప్రబంధసామాన్యములగు నానావిధవర్ణనలకు నెన్నేని యుదాహరణము లీయవచ్చును. ఇంకొకమాట, ముదురునారికేళపాకమునఁబడిన కొన్నిప్రబంధములలోని వర్ణనలవలె గహనములుగాక, యీకవివర్ణనలు సహజసుకుమారమైన తనద్విపదసరస్వతికనురూప మైన సౌకుమార్యముకలిగి యుండును. ఇది మిక్కిలిప్రశంసింపఁదగిన విషయము.

సాధారణముగాఁ గవులెల్లరుఁ బూర్వకాలికములగు గ్రంథములను బట్టియే కాక, తమనాఁటి లోకవ్యవహారము ననుసరించియుఁ దమకలవడినభాషనే గ్రంథములలో వాడుదురనుట సహజధర్మము. ఆగ్రంథములందలి ప్రయోగవిశేషములను బరిశీలించి, వానికొకయనుగతికల్పించుకొని, తమకుసమ్మతమగురీతిని వాని సాధుత్వాసాధుత్వములను నిరూపించుట లాక్షణికులపని. మన తెనుఁగులాక్షణికుల త్రోవలు

పరిశీలింప భిన్నభిన్నములుగాఁ గానవచ్చును. వీరిలో నొక్కరును ప్రాచీనగ్రంథములను సాకల్యముగఁబరిశీలించి లక్షణములను గల్పించినవారు కారు. అది యేయొక్కనికిని సాధ్యమైనపనియును గాదు. అదిగాక దేశములో వివిధప్రాంతములందు భిన్నభిన్న గతులతోఁ దాండవించుచు, నానావిధములగు పరిణామములనొందుచున్న దేశభాష లకు లక్షణమిదియని సూటిగా నేర్పఱచుట మిక్కిలియసాధ్యము. కావుననే యొక కాలమున నొకరుచెప్పినలక్షణము వేఱొకకాలమున నపలక్షణమగుటయు సంభవించు చుండును. దీనినిబట్టియే తెలుఁగులక్షణగ్రంథములాంధ్రభాషాస్వరూపమును సాకల్య ముగా నిరూపింపఁజాలవనియు, నసమగ్రములనియు మనమనుకొనుట.

సర్వజ్ఞులును మహర్షులును ననిపించుకొన్న పాణిన్యాదులకే సంపూర్ణ భాషాస్వ రూప నిరూపణము దుశ్శకమైయుండ, దేశభాషా లాక్షణికులకీవిషయమునఁ గొఱఁత నారోపింపనేల ? వారునిరూపించినసంగతములగునంశములను శిరసావహించి, కొఱ వడినభాషావిశేషములను బూర్వగ్రంథములనుండి గ్రహించుటయే మనకర్తవ్యము.

తెలుఁగువ్యాకరణములందుఁ, గానరాని ప్రయోగవిశేషములు మనగ్రంథము లందుఁ దండోపతండములుగాఁ గలవు. అట్టివానినిన్నైనను గ్రహించుట భాషాలక్షణ జిజ్ఞాసువులకావశ్యకము.

ఈద్విపదభారతమున జిజ్ఞాసాచోదకములగు నట్టిప్రయోగవిశేషములు చాలఁ గలవు.

వ్యాకరణముల యడుగుజాడలనుమాత్రమే యాశ్రయింపక, కొంతవఱకుఁ బదప్రయోగమునెడ స్వాతంత్ర్యమువహించిన యాంధ్రకవులెందఱో ప్రాచీనులుగలరు. అందును సోమనాథుఁడుమొదలగు ద్విపదకవులతిస్వతంత్రులు. ఈతిమ్మయయు ఆజాతికిఁ జెందినవాఁడే. ఈతనిరచనకుఁ బ్రాచీనద్విపదవాఙ్మయమే చాలవఱకు నొరవడియైనది. వ్యాకరణనియమములతోఁబాటు ఇతరద్విపదకావ్యకర్తలవలెనే ఛందోవిషయమున సైతము నీతఁడు స్వచ్ఛందుఁడుగా నగపడును. చూడఁజూడ నీద్విపదవాఙ్మయకర్తల త్రోవయే స్వచ్ఛందమని తేలును.

ఉదాహరణార్థ మాప్రయోగవిశేషములలోఁ గొన్నిటిని స్థాలీపులాకన్యాయ ముగాఁ దిలకింతము.

I. సంధి :—

(1) 'సరస సుభద్రుపచారముల్ సేయ'. 469. పు.

'చక్రిహింసిదిరయేల చక్రిభక్తుఁడవు. 198. పు.

'మానవనాథనుమానంబు లేదు'. 100. పు,

ఇందు స్త్రీవాచక తత్సమాకారసంధికి గ్రంథములందుఁ గొంత ప్రచారము లేకపోలేదుగాని, సంబోధనాంతసంధి మిక్కిలివిరళమనఁదగును. 'ఓడులారేటికి'. 'జైనులారెన్నఁడు' (బ. పు. 184. పు.) మొదలగుసంధులు సోమనాథాదులరచన లందుఁ గాననగును.

(2) 'అనియజ్ఞనుఁడు విప్రులనుమతి వడసి'. 395. పు.

'రూఢి నేకాదశరుద్రులంశమున'. 113. పు.

అనుసీరీతిని లడాగమాకారసంధులు భాషలో విరళములేయైనను, పెద్దనాది మహాకవులకు సమ్మతములే. 'తామరసనేత్రలిండ్లు'. మను. చ. 'మాభక్తులొద్ద', 'ఇతరులిండ్లు' (బ. పు. 240. 240. 155 పుటలు) మొదలగునవి బసవపురాణాదులలోఁ బెక్కులుగలవు. ఈసంధిని అధర్వణాహోబలులుకూడ సమ్మతించిరి.

(3) 'ఉభయవాదులము గూడుండిన. 41. పు.

'చనుదేరఁ జూచదృశ్యంబి.' 367. పు.

క్త్వార్థకసంధినిఁ గొందఱు నిరసించినను, ఆమోదించినలాక్షణికులును బ్రయోగించినకవులును గలరు. 'ఏవేళ వెఱచుండుము'. 31. పు. 'ఊచవోయున్న భావమున'. 76. పు. ఈమొదలగునవి బసవపురాణాదులలోఁ గలవు.

(4) 'నీయనుగ్రహము' అనుచోఁ ద్రికసంధికార్యమువంటి హ్రస్వద్విత్వములు గావించి 'నియ్యనుగ్రహము' అని ప్రాసస్థానమునఁ బ్రయోగించినాఁడు.

'అయ్య వేదవ్యాస, అగమావాస,
నియ్యనుగ్రహములు నిఖిలవేదములు'. 99. పు.

ఇట్టియెడ, 'ఈయనుగ్రహము'—'ఇయ్యనుగ్రహము' ఇత్యాదులందును, 'తీయము'—'తియ్యము' 'వీయము'—'వియ్యము' ఇత్యాదులందును బ్రసిద్ధములగు రూపాంతరములసామ్యము ప్రేరకమైయుండును.

సోమనాథుఁడును,

‘ అయ్యాయనఁగనేమి యయ్యాయనెడు త–దియ్యవాక్యంబు నజ్జియ్య యడంచి ’

బ. పు. 129. పు.

ఇత్యాదులు పెక్కులు ప్రయోగించినాఁడు.

(5) అయ్యున్న :—

..............................ఇంద్రుఁ

డయ్యున్న నింక రెండవయింద్రుఁడైనఁ–జయ్యనఁ ద్రైలోక్యజనులకు......’ ద్వి. భా. 18. పు.

అని ప్రాసస్థలమునఁ బ్రయోగించినాఁడు. అయి+ఉన్న, అయి+యున్న, ఇత్వలోపము కలిగినచో ‘అయ్యున్న’ అను రూపము కాఁగలదు. కాని యిచట ‘ఇ’ త్వలోపమును లాక్షణికులెవ్వరును విధించినట్లు కాన్పింపదు. ‘అయ్యున్’ (అయి+యున్) అనురూపము భారతాదులయందనేకస్థలములఁ బ్రయుక్తమై యున్నది. లాక్షణికులుపలువురు దీనినిఁ బ్రతిపదోక్తావ్యయముగా గ్రహించియుండిరే కాని, ఇత్వలోపమును సాధింపరైరి. ‘అయ్యున్’ ‘అయ్యున్న’ అను నీరెండును ఇత్వలోపవిషయమున సజాతీయములు. ‘అయ్యున్’ అనుదానిని సమ్మతించినమనము ‘అయ్యున్న’ యనుదానిసాధుత్వమును శంకింపఁబనిలేదు. నిదానించినచో నిచటి ‘ఇ’ త్వలోపమున కొకయుపపత్తియు గోచరించెడిని. ‘అయి’ అనుదానికి ‘ఐ’ అనునది రూపాంతరముగదా! ‘ఐయున్’ ‘ఐయున్న’ యనురూపము లెల్లరు నంగీకరింపవలసినవే గదా! ఈరెండింటియుచ్చారణమునందును ‘అయ్యున్’ ‘అయ్యున్న’ యనురీతిని ‘య’ కారద్విత్వము శ్రుతిగోచరము కాకతప్పదు. అట్టిశ్రుతినిబట్టియే వ్రాతలందును ‘అయ్యున్’ ‘అయ్యున్న’ యని ఇకారలోపరూపములేర్పడియుండును. ఇట్టిప్రయోగములు మఱికొన్నిగ్రంథములందును గలవు :

‘ అయ్యుండి రప్పు డయ్యసురేశుఁ జూచి–చయ్యన రణమున సైరింపలేక ’

రం. నా. రా. 552. పు.

(Andhra University edition.)

‘ చయ్యన బహువేద శాస్త్రపారీణు–లయ్యున్న సాశిష్యులందఱలోన ’

గౌరన : హరిశ్చంద్ర.

(6) సకారాంతశబ్దములను అదంతములుగ భావించి సంధిరూపములను గూర్చి నాఁడు.

'సిద్ధసాకేత, లక్ష్మీమనోపేత.' 2. పు.

'పరమతపోన్నతిఁ బ్రాభవశక్తి.' 16. పు.

సంస్కృతమున సాంతములుగఁ బ్రసిద్ధములగు కొన్నిశబ్దములకు 'అ' దంతములగు రూపాంతరములుండుట యరుదుగాఁ గలదు. ఆపద్ధతినూఁతగాఁగొని యీతఁ డిట్లు ప్రయోగించియుండవచ్చును. ఇట్లే సోమనాథుఁడుగూడఁ బండితారాధ్య చరిత్రలో 'దుర్వాసముఖ్యులు.' 25. పు. అని ప్రయోగించినాఁడు.

II. విసంధి :—

'కొడుకులఁ లేనట్టి గొడ్రాలిమనువు—అడివిఁగాచినవెన్నెలైపోవఁగలది.' 232. పు.

'పడఁతులతోఁ గూడ పాండుభూవిభుఁడు—అడవికి వేఁటమై నరిఁగఁ బోవుటయు.' 234. పు.

పాదమును వాక్యమును సమాప్తములైనతావున సంధిచేయఁబనిలేదని లాక్షణికులమతము. ప్రాచీనప్రయోగసరణియు నట్లే కాననగును. ఈతఁడు వాక్యపరిసమాప్తినిఁబాటింపక పాదావసానమునఁ బైరెండుతావులందును సంధిమానినాఁడు. ఇంతియగాక పాదమధ్యమునసైతము విసంధిగా విడిచివైచినతావులును గలవు :

'ఒకమహాగ్రాహంబు ఒడిసిపట్టుటయు'. 282. పు. (గ్రాహముకర్త)

ఇట్టివిసంధులు ద్విపదకావ్యములందుఁ బెక్కుచోట్లఁ జూపట్టును.

'వసుధేశసుతుఁడు—అచ్చుగా నెదురేఁగి'. నవనా. చ. 44. పు.

'భూకాంతుఁడీవె పోలుఁ బోలదు—అనక'. నవనా. చ. 64. పు.

'స్వాహైక—అసురాణీయాహ్వాయ', పండి. చ. 15. పు.

'ఖాండిక్య—అసురాణీయ', పండి. చ.

పైసోమనాథప్రయోగములందువలె నిందును సిద్ధసమాసమధ్యమునసైతము సంధిలేని తావులుగలవు.

'ముద్గరచక్ర—అసిశూల'. 290. పు.

'విదురాది అప్తులతోడ'. 196. పు.

'శశిరవి అగ్నిలోచనుఁడ'. 46. పు.

iii. రూపవిశేషములు :—

(1) ' దొండపంటికి సిగ్గు దోపఁజేయుచును '. ౧౪౮. పు.

పండుశబ్దమునకు ఔపవిభక్తికత్వము విరళము. కాని మఱికొన్ని గ్రంథము లందును ఈపదమున కిట్టిప్రయోగము చూపట్టుచున్నది.

' ఆసాసల నఖుచాచెదజె యందనిపంటికి'. పాం. రం. మా. 5. 230.

' అఱచేలోపలి నిమ్మపంటివలె'. సారం. చ. 2. 113.

(2) కల్హారము 'అర్హము' వీనిలోనిసంయుక్తవర్ణములను విడఁదీసి, 'కలహారము' 'అరహము' అనురీతి నీతఁడు ప్రయోగించినాఁడు :

' కలహారదళనేత్ర కడకంటిచూడ్కి—'
రొలసిముట్టినచిత్త ముత్తలంపడఁగ. 263. పు.
' ధరణీశ్వరులకు గాంధర్వవివాహ
మరహంబు ... ...' 463. పు.

ఇట్టిసంయోగశిథిలత ' మర్యాద '—' మరియాద ' మున్నగు పెక్కుతావులఁ గలదు. వీనిలో ' కల్హార ' శబ్దము సిద్ధసమాస మధ్యగతమగుటవలనను, ఇట్టిప్రాసములు మఱికొన్ని యాతనిరచనమునఁజూపట్టుటవలనను, ' కల్హార ' అనుసంయుక్తరూపమే ముద్రణమునఁ జేర్పఁబడినది. రూపుమాయకుండ మూలపాఠ మాఫుటయడుగునఁ జూపఁబడినది.

(3) వ్రయము :—' వ్రయముగాకుండ నేర్పడఁ బాతిధాఁచి'. 75. పు.

వ్యయమనుటకుమాఱుగా ' వ్రయము ' అనుపదము లోకవ్యవహారమున మిక్కిలిరూఢమై యున్నది. పైనఁజూపినయతిస్థానమున నీతఁడు రేఫసంయుక్తముగ దీనినిఁ బ్రయోగించినాఁడు. ' పవ ' లకు అభేదవర్గయతిని బ్రయోగించెనని తలంచుటకు వీలున్నను, మఱికొన్ని ప్రామాణికప్రయోగములగపడుచుండుటచే దీనిని రేఫయుక్తముగనే గ్రహించెననుకొనుట యుచితముగాఁ దోఁచెడిని. బ్రౌను తననిఘంటువులో రేఫయుక్తముగను గ్రహించినాఁడు. తిక్కనయు శాంతిపర్వములో ఈపదమును యతిస్థానమునఁ బ్రయోగించియున్నాఁడు :

'వ్రయమగుటెఱుఁగఁడు వితత జరా వ్యాధులచేన్'. శాం. ప. 4. 345. ఇట 'వ్యయమగుటెఱుఁగఁడు వితత జరాది వ్యథలన్.' అనుపాఠాంతరముకలదు గాని, ఏదికవిప్రయుక్తమో పరిశీలింపవలసియున్నది. భాస్కరరామాయణములోఁ గూడ 'విప్రా, సకలధనంబులు వ్రయమైపోవె.' అని గద్యలోఁగలదు.

(4) చనుమానము :—

'అనుమానమటుమాని యాలేమఁ గదిసి
చనుమానమున వేడ్క సలుపలేనైతి.' 354. పు.

'చనవు' అనునర్థమున ఈపదము వ్యవహారరూఢము. శబ్దార్థచంద్రికలో నీపదము గ్రహింపఁబడినది. కవులుకొందఱు వాడియున్నారు.

'చనుమా చనుమానములోడ నావుడున్' సారం. చ. 2. 62,

'ఏ-మానవుఁడైనఁగాని చనుమానమునన్ బహుమానమందు.' నానా. రా. సం.

శ్రీములుగు పాపయారాధ్యుల దేవీభాగవతమునఁగూడ నిట్టిప్రయోగము గలదు.

(5) ఆయివారము :—ఇది యాయావరశబ్దభవముగాను, 'య' కారఘటితము గాను శబ్దరత్నాకరాదులలోఁ గాననగును. కాని, 'యాయివారము' 'ఆయి వారము' అని 'యి' వర్ణఘటితముగా వ్యవహారరూఢి గలదు. దానినిబట్టి యీతఁడు,

'ఆయివారముల హీనాశయవృత్తి' 75. పు.

అనియే ప్రయోగించి యుండును.

(6) తరువాయి :—వ్యవహారములోనున్న 'సంప్రదాయము' 'సాటి' యను నర్థములలో నితఁ డీపదమును బ్రయోగించినాఁడు :

'తనకు భరద్వాజుతరువాయి వచ్చి' 263. పు.

(7) సంధాయి, ప్రదాయి :—

"నిర్వాణసంధాయి నిఖిలప్రదాయి
గౌరి మాహేశ్వరి............" 227. పు.

'అరుదుగాఁ బుత్త్రార్థిథియై యొకప్రుడు
తిరలుచు నవియించెఁ దెలిభ చేరమిని' 19. పు.

ఇట్లీతఁడు స్త్రీవాచకవిశేషణరూపములను బుంలింగములుగాఁ బ్రయోగించి యున్నాఁడు. ఇట్టివి సోమనాథుని రచనయందునుగలవు :

'కొడుకులు లేమికిఁ గడు దుఃఖియగుచు.' బ. పు. 13. పు.

'వనిత యపూర్వలాంఛనధారి గాఁగ.' „ 16. పు.

(8) పాండులు :—

'పారిఁబాండులకుఁ దోడువోయెడు శల్యుఁ
గురుపతి తా నెట్లుకొలిపించుకొనియె.' 7. పు.

ఇందు 'పాండులు' అనుపదమునకు 'రఘూణామన్వయంవక్ష్యే' ఈ మొదలగు కాళిదాసాది ప్రయోగములందు సంస్కృతశాబ్దికులు త్రొక్కిన మార్గమున 'పాండుపుత్త్రులు' అనునర్థమును లాక్షణికముగ గ్రహింపఁదగును.

(9) బ్రాహ్మలు :—

'ప్రకటించి యనిచూపి బ్రాహ్మలచేత
నొకకాసు మొదలుగా నొల్లరు నృపులు.' 33. పు.

బ్రాహ్మణులు అనునర్థమున 'బ్రాహ్మలు' అనురూపము సార్వత్రికవ్యవహారరూఢమై యున్నది. చతుర్ముఖవాచక 'బ్రహ్మన్' శబ్దమునకు సంబంధార్థమునఁగాని, విప్రవాచకమగు 'బ్రహ్మన్' శబ్దమునకు స్వార్థమునఁగాని 'అణ్' ప్రత్యయము చేసినయెడల 'బ్రాహ్మ' అను ప్రాతిపదికము (బ్రాహ్మణపర్యాయముగా) సిద్ధింపఁగలదు. కాని దీనితత్సమరూపములగు 'బ్రాహ్మఁడు' 'బ్రాహ్మలు' అనువానిలో ఉత్వము రాకుండుటకు వ్యాకరణరీతిచే మార్గముచింత్యము. 'రాయఁడు'—'రాయలు' ఇత్యాదులందలి ఉత్వాభావమే పైదానికాధారమనుకొనుట స్థితగతిచింతనమగునేమో !

(10) సర్పపేరు, కల్యాణపాట :—

'పేరురంబున సర్పపేరు నటింప.' 46. పు.

'భాసిల్లఁగల్యాణపాట పాడుచును.' 48. పు.

కేవలసంస్కృతపదములకు దెలుగుశబ్దములతో నిట్టిసమాసములను లాక్షణికులు సమ్మతింపరు గాని, 'ప్రాణగొడ్డము' 'జీవగఱ్ఱ' ఇత్యాదులగుప్రామాణికప్రయోగములను భంగ్యంతరముగా సంగీకరించియే యున్నారు. ఇట్టిసమాసములుకూర్చిన కవులును బెక్కురు గలరు :

'ముల్లోకవంద్య', 'నిత్యనేమము' బ. పు. 26. 44. పుటలు.

'క్రందు మహామంచిదనుచు గణుతించిరోగిన్.' భాస్క. రా. అయో. కా. 17. పు. 12. ప.

పైనఁ జూపఁబడినవేగాక మఱికొన్నివిలక్షణసమాసములను గూర్చినాఁడీ తిమ్మయ :

'అనురాగదయుఁడు.' 121. పు. (అనురాగము, దయ గలవాఁడు)

'నూనసాయకువేఁటకాఁడు.' 241. పు. (మన్మథుఁడనెడి వేఁటకాఁడు)

'వజ్రసూటిబాణములు.' (వజ్రమువలె వాడియగు బాణములు)

(11) తమసామరారి :—

'తమసామవారి యుద్ధముసేయఁ దివిటి
వాడిముల్కులతోడ వరబాణసమితి' 59, పు.

పైసమాసములోని తమశ్శబ్దమును అంధతమసశబ్దసామ్యమునుబట్టి బుద్ధిపూర్వకముగానే 'తమసామరారి' (చీఁకటియనురాక్షసుఁడు) అని కవి ప్రయోగించియుండునేమోయని దానిని సవరింపసాహసింపనైతిని. మార్పఁదలఁచినచో 'అంధతమసామరారి' అని సులువుగా మార్పవచ్చును.

పైనిచూపినవిగాక— 'ఎల్లేరువు', 'కఱత', 334. పు. 'ఎల్లగాఁడు' 593. పు. మొదలగుపదములు కోశములకెక్కనివి యిందుఁగలవు. అట్టివి ప్రకరణమునుబట్టి అర్థవంతములగుటచేతను, మాండలికములై యుండునని తోచుటవలనను అట్లెయుంచితిని.

(iv) ఛందస్సు :—

(1) గణములు :—

ద్విపదలలో లాక్షణికప్రోక్తములైన సూర్యేంద్రగణములస్వరూపముపైనే ప్రధానదృష్టి నిలుపక, తాళగతికిని గానఫణితికిని ఆనుగుణ్యముసంపాదించుటయే

ముఖ్యముగ నెంచి తిమ్మయ రచనమునొనరించినాఁడు. ఈరచనమునఁ గొన్నియింద్ర గణములతావులందు మాత్రాసంఖ్యసరిపడు చంద్రగణములు కానఁబడును.

'భూధరేంద్రము బుడబుడరవముతోడ'. 43. పు.

'తెల్లచంద్రిక దెగడు దేహంబుతోడ'. 57. పు.

'వినతికొడుకని కాద్రవేయులు గరుడు.' 68. పు.

ఇట్లే తాళగతికిని గానఘటితికిని అనుగుణముగారచించుటలో గొన్నిపట్ల హ్రస్వములను దీర్ఘముచేసి శబ్దస్వరూపము మార్చినాఁడు :

'అజుఁడంతఁ దనదు సత్యాలోకమునకు.' 55. పు. (Foot note)

"నకులసహాదేవ నామముల్ వారు." 246. పు.

'గౌతమాంగీరస కశ్యపనీల.' 45. పు.

శబ్దరత్నాకరాది కోశములలోఁ గొన్నిట 'ఆంగీరస' పదము 'ఈ' కారవంతముగానున్నది.

గణములతబ్బిబ్బును గణింపక తాళగతినే ప్రధానముగ నెంచి, యిట్లు ఛందస్స్వాతంత్ర్యముచూపుట ప్రాచీనులగు మఱికొందఱుద్విపదకవులందును గలదు.

'దాపటనన్నంబు తాఁగుడిచి యంతి.' నవనా. చ. 29. పు.

'మనసిజాదేవిడా మధ్యమొక జోక.' „ 55. పు.

మఱియొకచో, 'తలఁచికృష్ణచతుర్దశినాఁటి రాత్రి.' 313. పు. అని యొక పాదము గణభంగముతోఁగలదు. అదియుఁ బైరీతినే తలఁచి 'కృష్ణాచతుర్దశినాఁటి రాత్రి.' అని దీర్ఘయుక్తముగాఁ బ్రయోగించియుండునేమో !

(2) యతివిశేషములు :

(1) కొందఱుప్రాచీనద్విపదకవులవలె నితఁడును బ్రాసయతిప్రాయికముగా వాడియున్నాఁడు.

'అనయంబు శైవదూషణ మాని.' 34. పు.

'అని యింద్రుఁడుర్వికేఁగినను......' 37. పు.

'మిత్రావరుణ వార దాత్రి పౌవర్ణ.' 45. పు.

సోమనాథుఁడీయతిని ప్రయోగించినాఁడు. గౌరన నవనాథచరిత్రలోఁగూడఁ గలదు :

'విరులరేకులును జొంజురుకెంద్రుకలును.' నవ. నా. చ. 36. పు.
'సన్నపుఁగటిమీదఁ జెన్నొందువాని.' ,, 42. పు.

(2) అఖండయతులను బెక్కురీతుల నీతఁడు వాడియున్నాఁడు :

'నాఁడుదర్భలుఁ నాక నాసర్పములకు.' 90. పు.
'నీకాంతనయ్యెడ నెలమిఁ గైకొనుము.' 130. పు.
'రువ్వునవచ్చితి రత్తమొత్తములు.' 256. పు.

మఱియు నీతఁడు కొన్ని యతిస్థానములందు భ్రమప్రమాదములకు లోనైనట్లును గాననగును :—

'పయ్యెద — పయ్యద' ఇత్యాదులందలి ద్వైరూప్యమును బట్టియు, నుచ్చారణ సామ్యమునుబట్టియు 'అయ్యెడ' అనుదానిని 'అయ్యద' గా భావించి — 'అల్లియ దునిమి యయ్యెడ నొక్కకోల.' 215. పు. యని ప్రయోగించినాఁడు. ఇట్లే యుచ్చారణ సాదృశ్యమునుబట్టి 'చెదరక' యనుదానిని 'చదరక' యనియు, 'జటలు' అను దానిని 'జెటలు' అనియు గ్రహించి,

'చెదరక చంచలించక నిల్చుఁగాన.' 215.
'జటలెల్లఁ బెతికిన సింగమోయనఁగ.' 272. పు.

అని యతులుకూర్చియున్నాఁడు. ఈరీతినే గౌరనయు 'పొచ్చమును' 'పొచ్చెము' గఁ దలఁచి, 'చలికొండకూతు పొచ్చెములేని ప్రేమ.' (నవనా. చ) అని ప్రయోగించినాఁడు.

సాధారణముగఁ బదాదినున్న ఉ ఊ ఒ ఓ లు వకారాదులుగ శ్రుతిగోచరము లగుట సహజము. ఆసాదృశ్యముచే భ్రాంతిపడి :

'ఓజమై జరయుఁ జావును దవుల్ లేని.' 21. పు.
'ఊడిపికోఁబూని పోవుచునుండి.' 75. పు.

అని యతిస్థానములు కూర్చినాఁడు. ఇట్లే గౌరనయు 'వొక్కని' 'వుండఁగ' అనిభ్రమపడి

'ఒక్కని డించిపోవుటయు ఛీత్రిల్లి.' నవనా. చ. 92. పు.
ఉండంగఁదగినతావులను విశ్వాస్యు.' 177. పు.

అనిప్రయోగించినాఁడు. మఱియు, ఎవఁడు ఎప్పుడు ఇత్యాదులందుఁబదాదిని 'య' కారము వినఁబడుచుండుటయు, అట్టియుచ్చారణస్వభావమునుఁబట్టియే కొందఱు లాక్షణికులు పదాది 'య' కారమంగీకరించుటయు సంభవించినది. తిమ్మయ 'ఎనసిన' అనుదానిని 'యనసిన' యనిభావించి 'ఎనసినవేడ్కతో నమ్మునీశ్వరులు.' 99. పు. అని కూర్చియున్నాఁడు. ఇవిగాక యీతఁడు ప్రమాదవశమున యతిస్థానములు తప్పించినతావులును గలవు:

'పురుకుత్స సగర పురూరవులాది.' 198. పు.
'చుమచుమ సైనసెత్తురు చుక్కబొట్లు.' 199. పు.
'ఎన్న నాతరమేడ నీతరమేడ.' 268.

(2) ప్రాసవిశేషములు:—ఒకప్రాసస్థానమున రెండుమూఁడువ్యంజనములున్న చోటఁ దక్కినప్రాసములందు వానినన్నిటిని ఆవర్తింపఁబనిలేదనియు, వానిలో నేయొక వ్యంజనమైనను సరూపమై సరిపడినఁ జాలుననియుఁ బ్రాచీనద్విపదకవులు తలంచినట్లుగ పడును. ఆమతముననుసరించిన కొన్నిప్రయోగము లీతనివి గలవు:

'శూద్రుఁడవై పుట్టు—నుద్వృత్తకోపుఁడై.' 190. పు.
'నేర్చితిమతనిచే—రాచచిత్తంబులు.' 256. పు.
'హార్షాద్భుతాక్రాంతులై—శరగురు.' 260. పు.
'చంచరీకములు—నిల్చి...........'

పైతావులలోఁ గొన్నిట 'ఉద్రిక్త', 'నేచితిమి' ఇత్యాదిగా అల్పములగు మార్పులు ప్రాసస్థానముల నెట్టివిలక్షణతయులేకుండఁ గుదురుచున్నను, మూలపాఠములనుబట్టియు, నిట్టిప్రాసలు ప్రాచీను లనుమోదించుటఁబట్టియు వీనిసవరింప నొల్లక యట్లే విడిచితిని. క్రిందిప్రయోగములఁ దిలకింపుఁడు:—

సర్వజ్ఞ భక్తి విరహితు — డెవ్వఁడు నత్కృష్టజాతుఁ డేటికిఁగొఱయే.' శివతత్త్వసారము.
'అక్షణంబునఁ బంచభక్ష్యముల్ గుడిపి.' బ. పు,
'కర్జంబునావుడు బిజ్జలుండంత.' బ. పు.

ఈతఁడు 'షప' ప్రాసమును సమ్మతించినాఁడు :

'నాపుత్రికుదయించు నందనునంద
యువరాజభారంబు నున్పనో పుమజె' 173. పు.

కొన్ని తావులఁ బ్రాసపూర్వాక్షరగురుత్వలఘుత్వతౌల్యమును ఈతఁడు పాటించి నట్లగపడదు :

'అడర విప్రద్వేష మాచరించితిరో!
వేడినయర్థుల వృథగఁ బంపితిరో!' 31, పు.
'తాడెక్కమానిసిఁ దగఁ గ్రిందవట్టి
రొడగాఁగఁ ద్రోయంగ నెవ్వరితరము.' 121. పు.

* * * * * * * *

దక్షిణతీర్థములను సేవింపఁబోవునాంధ్రులు దర్శింపవలసినముఖ్యతీర్థము తంజావూరుసరస్వతీమహాలులోని పుస్తకభాండాగారము. ఆయాలయమునునిర్మించిన ఆంధ్ర నాయకరాజులు అందుప్రతిష్ఠచేసిన దేవి ఆంధ్రసరస్వతి. కాలక్రమమున ఆదేవికినిరు పార్శ్వముల నితరభాషామూర్తులును నెలకొల్పఁబడినవి. అయినను మూలపీఠమున దర్శనమిచ్చు దేవి ఆంధ్రసరస్వతియే. ఆతీర్థసంసేవనము ఆంధ్రులెల్లరును, విశేషించి సాహిత్యోపాసకులును ముఖ్యముగా ఆచరింపఁదగినది.

చోళమండలమును 140 సంవత్సరములు అవిచ్ఛిన్నముగాఁ బరిపాలించిన యాంధ్రనాయకరాజవంశములో మూఁడవపురుషుఁడును అపరకృష్ణరాయలునయిన రఘునాథరాయలే యీభాండాగారమును దొలుత నెలకొల్పినవాఁడని పెక్కుమంది యభిప్రాయము. ఆతని తాతతండ్రులైన చెవ్వప్పనాయకుఁడును, అచ్యుతనాయకుఁడును ఆతనివంటి కవితారసికులును గవిపోషకులును గారు. లక్ష్మీపూజతోఁబాటు సరస్వతీ పూజయుఁ బ్రారంభించిన మహారాజు రఘునాథరాయలే. కావున భాండాగారనిర్మాత ఆయనయే కావచ్చు. రఘునాథరాయనిపుత్త్రుఁడు విజయరాఘవుఁడు రాజ్యపాల నాదులయందెట్లున్నను సంగీత సాహిత్యలోలత్వమునఁ దండ్రివంటివాఁడే. ఆతనికాల మున ఆభాండారము మఱింతవృద్ధియైనది. 1673 వ సంవత్సరములో ఆరాజులపరి పాలనయంతమైనది. 1675 లో మహారాష్ట్రులు ఆకోటను స్వాధీనమొనర్చుకొనిరి. వారు అన్యరాష్ట్రీయులేయైనను బరజాతీయులుకారు గనుక ఆభాండాగారమునెడ పూర్వరాజులభక్తిగౌరవములనే చూపి, యథాశక్తి పోషించుటకును బెంపొందించుట

కను బాటుపడిరి. వారిలో రెండవమహారాష్ట్రప్రభువైన శాహరాజును (1684–1712), నాల్గవవాఁడైన తుకోజీయు (1729–1735), పిమ్మట ప్రతాపసింహరాజును (1740-1764), ఆపై రెండవశరభోజీయు (1800-1832), భాండాగారపోషణకర్తలలో ముఖ్యులు. నాయకరాజులవలెనే వీరును స్వయముగా నొక్కొ తెనుఁగుకావ్యములను వ్రాయుటయేకాక, తమయాస్థానకవులచే వ్రాయించి సత్కరించిన సాహిత్యరసజ్ఞులు. మఱియు, వారియనుగుఁజాడలనే నడచి నానాదేశలనుండి నానాభాషలలోని ప్రశస్త గ్రంథములకుఁ బ్రతులువ్రాయించి తెప్పించి గ్రంథాలయమును విస్తరింపఁజేసిన యుదార శీలురు. ఆసంప్రదాయములో శాహజీచే వ్రాయింపఁబడినదే యచ్చుపటు మాకలభించిన యీద్విపదభారతప్రతి.

ఈగ్రంథాలయప్రాశస్త్యమునుగూర్చి మొదట హిందూ పత్రికలలో వ్రాయుటయే కాక, ఆంధ్రవిశ్వవిద్యాలయమునఁ బ్రవేశించినవెంటనే నేను, సర్. రాధాకృష్ణన్ గారికి మనవిచేయఁగా, వారాగ్రంథసంపుటికి కేటలాగు తయారుచేయించి ప్రకటింపించిరి. తదుపరి సర్. డాక్టరు. కట్టమంచి రామలింగారెడ్డిగారు ఆగ్రంథసముదాయములో అముద్రితములైన, పదములు, ద్విపదలు, కీర్తనలు, యక్షగానములు, వచనములు మొదలగు నానావిధ గ్రంథజాతులకుఁ బ్రతులువ్రాయించి తెప్పించి ప్రకటింపఁబూనుకొనిరి. ఆమహాకార్యప్రారంభమే యీద్విపదభారతప్రచురణము. భారతకథయెడను అందలికర్మయోగమునెడను శ్రీరెడ్డిగారికిఁగల భక్తితాత్పర్యము లాంధ్రులెల్లరెఱిఁగినవే. దానంబట్టియే మొదటిప్రచురణముగా వీరు భారతమును వెల్వరింపఁబూనుట. ఈకార్యము తుదముట్టసాగించవలెనని వారికెంతోయుత్సాహము గలదు. దైవానుకూల్యముకలిమి నదిసఫలముకావలెననియు, నేనును యథాశక్తి నావంతుభారము నిర్వహింపవలెననియుఁ గోరుచున్నాను.

ఆంధ్రసహృదయులు నేను మనవిచేయు నొకసంగతిని చిత్తగింతురుగాక. ఈభారతమును కవిత్రయభారతముతోఁ బోల్చిచూచి యిందు 'అవివేకవివేక'ని యీసడింపకుందురుగాక. దానిస్వరూపమువేఱు — దీనిస్వరూపమువేఱు; దాని ప్రయోజనమొకటి — దీనిప్రయోజనమింకొకటి; అదిపుట్టినదొకజాతిపాఠకలోకమునకు — ఇదిపుట్టినదియింకొకజాతివారికి. కావున నొకజాతివాఙ్మయమునకుఁజెందిన యీగ్రంథమును వేఱొకజాతిదైన కవిత్రయభారతముతోఁ బోల్పయత్నింపక, దీని

గుణమును బట్టియే దీని నాదరింపఁజూచుసరసులకు, ఇదిమెచ్చుఁగొల్పునేగాని నిరసన భాజనముగాదు.

కంతిమ్మయవంటివారే భారతభాగవతాదులను పాటలుగా ఆటలుగాఁ బదములుగా శతకములుగా వెలయించి, వానిపరమార్థమును సంఘమున నెవరికిఁదగినట్టు వారికిఁ బంచిపెట్టిన నిష్కామయోగులు. ఆరచనలన్నియుఁ బామరములనియు నప్రౌఢములనియు దోషభూయిష్ఠములనియు, నిప్పుడువానిసంస్మరణముసైతము మఱచిపోయితిమి కావుననే మనవాఙ్మయశరీరమున నొకపార్శ్వము పక్షవాతపీడితమై చచ్చుపడినది. దానినిఁ బునరుజ్జీవింపజేయుట మనకు మానరానికర్తవ్యము.

ఇదిలోకమునకు పేరువడినగ్రంథమే యనియు, దీనిప్రతులు ఆంధ్రదేశమెల్లెడలఁ బ్రాకినవనియుఁ జెప్పుటకు సందియములేదు. కానిచో విరాటపర్వపుఁబ్రతి యొకటి తంజావూరిలో, నింకొకటి నైజామురాష్ట్రములో నెట్లులభింపఁగలవు! కావ్యజనమునకు వ్యాప్తియేకదా పరమప్రమాణము! ఇది యాంధ్రదేశమెల్లెడలను సంచరించుచు సజీవమైయున్నది. కవిత్రయభారతముముందుఁ దలయెత్తుకొని యిది నల్చియుండుటలోఁగలవిశేషమేమో సహృదయులే యూహింతురుగాక.

ప్రాచీనతాళపత్రగ్రంథములను సంస్కరించి ముద్రింపఁబూనుకొనువారికిఁ గావలసినసదుపాయములలో మొదటిది ప్రత్యంతరలబ్ధి. వివిధప్రతులసాహాయ్యమున్నచో వానియందలిపాఠాంతరములఁ బరిశీలించి, "యేది సాధువు—ఏది యసాధువు, ఏది కవిది—ఏది కాదు" అనువిషయములను నిర్ణయించుకొని, గ్రంథమునంతయుఁ గవిహృదయానుసారముగా నొకసూత్రమునకుఁ దెచ్చుటకు వీలగును. ఆసాయములేనినాఁడు సంపాదకుఁడుపడుక్లేశము ఆతనికేయెఱుక. ఈద్విపదభారతసంస్కరణమున నాబుద్ధికట్టిక్లేశమే కలిగినది.

ఒక్కతంజావూరిలోఁదప్ప నీయాదిసభాపర్వములకు వేఱొకప్రతి యెచ్చటను దొరకలేదు. దానికిఁదోడు ఉన్నయొక్కప్రతియు వివిధలేఖనప్రమాదములతో నిండియున్నది. అందుచే ననేకపదములస్వరూపము, వాక్యములయన్వయముఁ దాఱుమాఱైయున్నది. వానిని సాధ్యమైనంతవఱకు సుపాఠములుగను అన్వితములుగను జేసితిని. ఒక్కొకచోట ఆలేఖనప్రమాదము అగమ్యగోచరమైనపుడు విడదీయరాని గ్రంథులవలెఁ గొన్నిపదములు, వాక్యములు మిగిలినవి. అట్టివానిని సవరించుట నేను

సొంతకవిత్వముచెప్పుట. కవియెడ నట్టియపచారము చేయలేక పాఠకలోకమో, యేనాఁటికేని ప్రత్యంతరమో నిర్ణయింపవచ్చునని వానినట్లే విడిచితిని.

ఇవిగాక, లక్షణగ్రంథానుసారముగా సవరింపఁబూనినచో సంస్కరింపఁదగిన పదప్రయోగములెన్నియో కలవు. అవన్నియు సశబ్దములుగానే పండితులు భావింపవచ్చును. కాని, ఈద్విపదకవులభాష సర్వథా లక్షణగ్రంథవిధేయము కాకుండుటచేతఁ గవిసమ్మతములైన ఆయారూపములను నేనుబాడవడఁగించ సాహసింపక యధాతథముగా విడిచితిని.

ఒక్కొకచో మూలపదమునకు నేదోయొకయర్థమున్నను, ప్రకరణమునుబట్టి యది కవిప్రయుక్తమైయుండదనితోఁచియు, స్వారస్యమపేక్షించియు వేఱొకపదమును గ్రంథమునఁజేర్చి, మూలపదమును ఫుట్‌నోట్సులోఁ జూపితిని. నాసవరణకన్న మూలపదమేబాగున్నదనుకొనువారు దానినే గ్రహింపవచ్చును.

కొండఱకు, అక్కడక్కడ నేనుచూపనిసవరణలుత్తమము తోఁచవచ్చును. అది సహజమే. అచ్చుపూర్తియైనతరువాత మరలఁ జూచుటలో నాయూహకే కొన్ని తట్టినవి. చూచినకొలఁది అట్లే తోఁచుచుండునుగాఁబోలు! ప్రత్యంతరములభించువఱకు ఈవికల్పములకు నియతిచేకూరదు.

అనన్వితమును, అపరూపమునగుమూలపాఠమును సవరించుటలోఁ గొన్నిచోట్ల రెండుమూఁడుమంచిపాఠములు మొదట నూహించివ్రాసితిని. అందొకటి గ్రంథమునఁ గూర్పఁబడినది. రెండవది ఫుట్‌నోట్సులో, అసలుమూలపాఠముండఁదగినతావునఁ బ్రమాదవశమునఁ బడినది. ఈతబ్బిబ్బులో అసలుమూలపాఠము ఫుట్‌నోట్సులోఁ జేరనేలేదు. అట్టిపాఠములు తప్పొప్పులపట్టికతుదిని జూపితిని.

మూలమునకు దూరముతొలఁగిపోకుండ నత్యల్పసంస్కారముతో నుచితపదములనుసరిపెట్టుటలో, అక్కడక్కడ, కొన్నిపాదములలో యతిపోయినది. ఇది ప్రమాదముగాదు; బుద్ధిపూర్వకము. యతిభంగమీతనిసంప్రదాయము గనుక.

ప్రూఫులు నేనుజూడకపోవుట పొరపాటేయైనది. అక్షరవ్యత్యాసములు, అనవసరప్రశ్నార్థకచిహ్నములు, అర్థములేనిఆశ్చర్యార్థకచిహ్నములు, అక్కఱలేని అర్ధానుస్వారములు మొదలగు అనుకొననియచ్చుతప్పులక్కడక్కడ దొరలినవి. వానిని జాలవట్టు శుద్ధపత్రమున సవరించితిని. అందుఁజేరనివియు మఱికొన్ని యుండవచ్చును.

పాఠకులు మన్నింతురుగాక. ఈగ్రంథమునకు రెండవసారి యచ్చుపడు భాగ్యము పట్టునేని యాలోపములన్నియు నందు సవరింపఁబడును.

ఈసంపుటములోని బాలసరస్వతీశ్వరుని సభాపర్వమందలి రచన కేవలబాలకవిత్వముపలె నున్నది. గ్రంథసంపూర్ణతకు వెలితిలేకుండుటకై యీసభాపర్వము ప్రకటింపకతప్పినదికాదు. పైఁజూపినగుణవిశేషములన్నియు తిక్కయకవిత్వమునకు సంబంధించినవేకాని యీతనిరచనలోనివి గావు.

తంజాపూరినుండి యీప్రతి వ్రాసితెచ్చుటకై ఆంధ్రవిశ్వవిద్యాలయముచే నియుక్తులైనవారు శ్రీ. కొమ్మసమంచి జోగయ్యశర్మగారును, శ్రీ. టి. రామచంద్రాచారిగారును. ప్రతివ్రాయుటలో వారుచూపిన శ్రద్ధకు నే నెంతో సంతోషించితిని. ఊరక జీతముకొఱకే పనిచేయువా రట్టిశ్రద్ధ చూపలేరు.

ఈయిర్వురిలో జోగయ్యశర్మగారు ఇంచుమించు నేఁటివఱకు నాకు చేదోడు వాదోడుగా నుండి, యీకార్యనిర్వహణములో నాతోసమానమగునభినివేశమునే చూపిరి. ఈయనుచరునికతమునచే దుస్సహమైననాశ్రమ కొంతసహ్యముగనిపించినది.

ఆంధ్రవిశ్వకళాపరిషత్తు,
6 - 2 - 1943.

పింగళి లక్ష్మీకాంతం.

ఉపోద్ఘాతమునకు తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
9	5	రణజాల .	గుణజాల
17	3	సంచరించును	సంచరించుచు
17	27	నేర్పాటు	వేర్పాటు
~~19~~	5	~~తల్లిచాలు~~	~~తల్లిచాటు~~
23	16	తాలెడ్చి	తాల్చెడి
24	22	పదా్మ	పద్మ
25	23	దోయిఁ	దోయి
28	16	యూర్ధ్వసి	యూర్ధ్వశి
32	1	అదంతములగ	అదంతములుగ
36	13	దివిటి	దివిరి
,,	25	లాక్షణిత	లాక్షణిక
42	19	సూత్రముపకు	సూత్రమునకు
43	10	ఫుటక్	ఘుటక్

విషయసూచిక

ఆదిపర్వము — ప్రథమాశ్వాసము

	పుట
కృత్యవతరణిక	౧
ఉదంకుఁడు జనమేజయునియొద్దకేఁగుట	౧౪
కుండలాపహరణ కథనము	౧౬
కద్రూవినతలు పుత్త్రులఁబడయుట	౧౬
అనూరు జన్మవృత్తాంతము	౧౭
కల్పకుసుమ దామప్రదానము	౧౯
దుర్వాసుఁడింద్రుని శపించుట	౨౪
అమరలోక పతనము	౨౭
అమరులు బ్రహ్మయొద్దకేఁగుట	30
వైకుంఠపుర వర్ణనము	33
విష్ణుసందర్శనము	3౬
బృహస్పతి రాయబారము	౪0
సముద్రమథనము	౪౨
హాలాహలోత్పత్తి	౪౪
ఐరావతాద్యుత్పత్తి	౪౭
అమృతోత్పత్తి	౪౯
సురాసుర సమరము	౫౨
కద్రూవినతలుచ్చైశ్శ్రవముఁ జూచుట	౫౬
కద్రూకృత కపటప్రయత్నము	౬౧

ఆదిపర్వము — ద్వితీయాశ్వాసము

గరుడోత్పత్తి	౬౭
అమృతాహరణము	౭౧

	పుట
సుప్రతీక విభావసుల శాపవృత్తాంతము	౭౫
గరుడుఁడు గజకచ్ఛపములతోఁ గశ్యపునొద్ద కేఁగుట	౭౭
గరుడని మహిమ	౮౦
గరుడఁ డమృతరక్షకులతో యుద్ధమొనర్చుట	౮౨
విష్ణువు గరుడుననుగ్రహించుట	౮౪
గరుత్మ దింద్రులమైత్రి	౮౭
వినతా దాస్యవిమోచనము	౮౯
సర్పయాగ సంకల్పము	౯౧
తక్షకుఁ డింద్రుశరణుచొచ్చుట	౯౩
ఆస్తీకుఁడు సర్పయాగమును వారించుట	౯౫
ఆస్తీక జన్మవృత్తాంతము	౯౬
ఉపరిచరవసు వృత్తాంతము	౧౦౦
మత్స్యగంధి జననవృత్తాంతము	౧౦౩
వేదవ్యాసావతారము	౧౦౪
సురాసురుల యంశమున భీష్మాదివీరులు జనించుట	౧౧౩
యయాతి చరిత్ర	౧౧౬
కచుఁడు సంజీవనీ విద్యకై శుక్రునొద్ద కేఁగుట	౧౧౯
కచదేవయానుల పరస్పరశాపప్రదానము	౧౨౨
యయాతి నూతఁబడిన దేవయాని నుద్ధరించుట	౧౨౪
శర్మిష్ఠ దాసియై దేవయానిఁ గొలుచుట	౧౨౫
దేవయాని వసంత వనవిహారము	౧౨౬
యయాతి దేవయానిని వివాహమగుట	౧౨౮
యయాతి శర్మిష్ఠకుఁ బుత్రదానము సేయుట	౧౩౨
శుక్రుఁడు యయాతిని శపించుట	౧౩౫
యయాతి యదుప్రభృతుల శపించుట	౧౩౬
యయాతి స్వర్లోకభ్రష్టుఁడగుట	౩౮౧

ఆదిపర్వము — తృతీయాశ్వాసము

	పుట
దుష్యంత చరిత్ర	౧౪౨
శకుంతలా జన్మవృత్తాంతము	౧౫౧
భరతోత్పత్తి	౧౫౪
శకుంతలను హస్తినాపురి కనుపుట	౧౫౫
వసువులు గంగతో మొఱవెట్టుట	౧౬౨
గంగా శంతనుల సమయము	౧౬౫
శంతనుఁడు భీష్ముని బడయుట	౧౬౯
శంతనుఁడు సత్యవతిని మోహించుట	౧౭౧
భీష్మ ప్రతిజ్ఞ	౧౭౩
కాశిరాజకూఁతుల భీష్ముఁడు తోడ్తెచ్చుట	౧౭౭
చంద్రవంశోద్ధరణకై సత్యవతి ప్రయత్నము	౧౮౦
వ్యాసుఁడు తల్లికిఁ బొడసూపుట	౧౮౨
ధృతరాష్ట్ర పాండురాజుల జననము	౧౮౬
యముఁడు విదురుఁడై జనించుట	౧౮౮

ఆదిపర్వము — చతుర్థాశ్వాసము

ధృతరాష్ట్రుఁడు గాంధారి నుద్వాహమగుట	౧౯౨
పాండురాజు కుంతిని వివాహమగుట	౧౯౬
పాండురాజు దిగ్విజయము	౧౯౭
పాండురాజు శాపోపహతుఁడగుట	౧౯౮
పాండురాజు శతశృంగమందుఁ దపమొనర్చుట	౨౧౦
ధర్మజు జననము	౨౧౪
కుంతి సౌరమంత్రోపాసన	౨౧౬
కర్ణుఁడు సూతునకు దక్కుట	౨౧౭
కౌరవ జననము	౨౧౯
భీమ జననము	౨౨౫

	పుట
అర్జును జననము	౨౨౯
కవల జననము	౨౩౩
వసంతోదయము	౨౩౫
పాండుని మరణము	౨౩౮
పాండవుల హస్తిపురప్రవేశము	౨౪౩
బాల్యక్రీడలు - అసూయాంకురప్రాదుర్భావము	౨౪౯
దుర్యోధనుఁడు భీముని జంపఁదివుఱుట	౨౫౧
కృపాచార్యుల వృత్తాంతము	౨౫౪
ద్రోణుఁడు నూతఁబడిన కందుకమునుద్ధరించుట	౨౫౮
ద్రోణాచార్య వృత్తాంతము	౨౬౧
ద్రోణుఁడు ద్రుపదుచే నవమానితుఁడగుట	౨౬౬
ఏకలవ్యుని ధనుర్విద్యాభ్యాసము	౨౭౪
అస్త్రవిద్యాపరీక్షణము	౨౮౦

ఆదిపర్వము — పంచమాశ్వాసము

ధనుర్విద్యాప్రదర్శనము	౨౮౫
అర్జును నస్త్రవిద్యాకౌశలము	౨౯౦
కర్ణార్జునుల ద్వంద్వయుద్ధము	౨౯౩
కౌరవులు ద్రుపదు నెదిర్చి పరాభూతులగుట	౨౯౭
అర్జునుఁడు ద్రుపదుఁబట్టి తెచ్చుట	౨౯౯
కణికు నుపదేశము	౩౦౪
దుర్యోధనుఁడు తండ్రితో తనమనోదుఃఖము నెఱిఁగించుట	౩౦౫
పాండవుల వారణావతగమనము	౩౦౭
విదురుఁడు పాండవులయొద్దకు దూతనంపుట	౩౧౨
లక్కయిల్లు గాల్చుట	౩౧౪
హిడింబ భీముని మోహించుట	౩౧౯
భీముఁడు హిడింబాసురు మడియించుట	౩౨౦

ఆదిపర్వము — షష్ఠాశ్వాసము

	పుట
వ్యాసుఁడు పాండవులకు హితోపదేశముసేయుట	౩౧౭
ఏకచక్రపురావాసము	౩౧౯
బకాసుర వధ	౩౩౪
ద్రౌపదీ ధృష్టద్యుమ్నుల జననము	౩౩౮
పాండవులేకచక్రపురము విడుచుట	౩౪౩
అర్జునుఁ డంగారపర్ణుజయించుట	౩౪౬
తపతీసంవరణము	౩౫౧
వశిష్ఠుని మహిమ	౩౫౮
శక్తిమహాముని కల్మాషపాదుని శపించుట	౩౬౪
కల్మాషపాదుఁడు శాపవిముక్తుఁడగుట	౩౬౭
పితరు లౌర్వుని శాంతునిఁజేయుట	౩౭౦
పాండవులు ధౌమ్యునిఁ బురోహితుఁగా వరించుట	౩౭౪
ద్రౌపదీస్వయంవరోత్సవము	౩౭౮
ధృష్టద్యుమ్నుఁడు రాజులఁ బేర్వేర ద్రౌపదికిఁ జూపిచెప్పుట	౩౮౩
మత్స్యయంత్రమేయుటలో రాజులు పరాభూతులగుట	౩౮౬
అర్జునుఁడు మత్స్యయంత్రమేయుట	౩౮౮

ఆదిపర్వము — సప్తమాశ్వాసము

అసూయచే ద్రుపదుపై నెత్తివచ్చినరాజుల విజయుఁడు పరాజితులఁ జేయుట	౩౯౩
అర్జునుఁడు కర్ణునోడించుట	౩౯౯
అర్జునుఁడు ద్రౌపదినిఁ దల్లికి నివేదించుట	౪౦౩
కృష్ణుఁడు పాండవులఁ జూడవచ్చుట	౪౦౫
పాండవులు ద్రౌపదీసహితులై ద్రుపదునగరికేఁగుట	౪౧౦
వ్యాసుఁడు ద్రుపదుఁగానఁబోవుట	౪౧౩
పంచేంద్రోపాఖ్యానము	౪౧౪

	పుట
ద్రౌపదీకల్యాణము	౪౨౮
దుర్యోధనుఁడు తండ్రితో దుర్మంత్రణము సేయుట	౪౩౨
విదురుఁడు పాండవులఁ దోడ్తేర నేఁగుట	౪౩౪
పాండవుల హస్తిపుర ప్రవేశము	౪౩౬

ఆదిపర్వము — అష్టమాశ్వాసము

ధర్మజు యౌవరాజ్యాభిషేకము	౪౩౯
ఇంద్రప్రస్థ నిర్మాణము	౪౪౧
నారదుఁడు పాండవులకు హితోపదేశము సేయుట	౪౪౨
అర్జును తీర్థయాత్ర	౪౪౫
అర్జునుఁడు చిత్రాంగదను వివాహమగుట	౪౫౨
అర్జునుఁడు ద్వారకకేఁగుట	౪౫౬
సుభద్ర అర్జును నుపచరించుట	౪౬౧
సుభద్రార్జునుల వివాహము	౪౬౪
అర్జునుఁడు యాదవవీరుల జయించుట	౪౬౬
అర్జునుఁడు సుభద్రతో నింద్రప్రస్థము సేరుట	౪౬౮
ఉపపాండవోత్పత్తి	౪౭౦
ఖాండవదహనము	౪౭౪
శివుఁడు కృష్ణార్జునులఁ బ్రశంసించుట	౪౭౯
ఇంద్రుఁడర్జునునకు దివ్యాస్త్రము లొసగుట	౪౮౨

సభాపర్వము — ప్రథమాశ్వాసము

మయసభానిర్మాణము	౪౮౮
నారదుఁడు ధర్మజునిఁ బరిపాలనా విషయములడుగుట	౪౯౩
ఇంద్రసభావర్ణనము	౪౯౭
యమసభావర్ణనము	౪౯౮
వరుణసభావర్ణనము	౪౯౯

	పుట
కుబేరసభావర్ణనము	౧౦౦
బ్రహ్మసభావర్ణనము	౧౦౧
రాజసూయ సంకల్పము	౧౦౩
కృష్ణుఁ డింద్రప్రస్థమునకు వచ్చుట	౧౦౪
భీమార్జునులు ధర్మజునకుత్సాహము గలిగించుట	౧౦౯
జరాసంధు నుత్పత్తికథనము	౧౧౧
కృష్ణుఁడు భీమార్జునులతో జరాసంధుఁ జంపఁబోవుట	౧౧౮
భీమజరాసంధుల మల్లయుద్ధము	౧౨౩
విజయు నుత్తరదిగ్విజయము	౧౨౯
భీముని పూర్వదిగ్విజయము	౧౩౧
సహదేవుని దక్షిణ దిగ్విజయము	౧౩౩
నకులుని పశ్చిమ దిగ్విజయము	౧౩౭
రాజసూయాధ్వరప్రారంభము	౧౪౦

సభాపర్వము — ద్వితీయాశ్వాసము

ధర్మజుఁడు శ్రీకృష్ణునిఁ బూజించుట	౧౪౫
శిశుపాలుఁడు ధర్మజు నధిక్షేపించుట	౧౪౬
ధర్మజాదులు శిశుపాలు ననునయించుట	౧౪౮
శిశుపాలుఁడు శ్రీకృష్ణు నధిక్షేపించుట	౧౫౨
శిశుపాలుని జన్మవృత్తాంతము	౧౫౫
శిశుపాల వధ	౧౫౯
మయసభా సందర్శనమున దుర్యోధనుఁడు లజ్జితుఁడగుట	౧౬౨
దుర్యోధను దురాలోచనము	౧౬౪
పాండవాభ్యుదయమునకు దుర్యోధనుఁ డసూయవడుట	౧౬౭
జూదమాడఁదగదని విదురునుపదేశము	౧౭౪
విదురుఁడు ధర్మజుఁ దోడ్తెచ్చుట	౧౭౯
ధర్మజుఁడు శకునితో జూదమాడుట	౧౮౨

	పుట
విదురుఁడు దుర్యోధనుని దూషించుట	౫౮౬
ధర్మజుఁడు సర్వస్వమునోడుట	౫౮౯
ద్రౌపదినిఁ దోడ్తేర దుర్యోధనుఁడు ప్రాతికామినంపుట	౫౯౨
దుశ్శాసనుఁడు ద్రౌపదినిఁ దలవట్టి యీడ్చుకొనివచ్చుట	౫౯౪
వికర్ణు నార్యవచనములు	౫౯౮
కర్ణుఁడు వికర్ణుఁ గినియుట	౬౦౦
ద్రౌపదీమానసంరక్షణము	౬౦౧
విదురుని ధర్మప్రసంగము	౬౦౪
భీమ ప్రతిజ్ఞ	౬౦౮
ధృతరాష్ట్రుఁడు ద్రౌపదికి వరములొసగుట	౬౧౨
పునర్ద్యూతము ; అరణ్యగమనము	౬౧౫
పాండవుల ప్రతిజ్ఞలు	౬౨౦
పాండవులరణ్యమున కేఁగినవిధమును విదురుఁడు ధృతరాష్ట్రున కెఱిఁగించుట	౬౨౩

ద్విపద భారతము

౧

ఆదిపర్వము

(తిమ్మయ)

ప్రథమాశ్వాసము

కృత్యవతరణిక

శ్రీరామ, రఘురామ, సీతాభిరామ,
ధారుణీపతిరామ, దశరథరామ,
సౌమిత్రిసహాచార, జగదేకవీర,
శ్యామనిర్మలగాత్ర, సత్యచారిత్ర,
కౌశికయాగ రక్షాపుణ్యయోగ,
కౌశికకోదండ ఖండనోద్దండ,
జానకీకల్యాణ, శర్మధురీణ,
మానిభార్గవకోప మథనప్రతాప,
పాలితలక్ష్మణ భరతశత్రుఘ్న,
లాలిత [1] గురువాక్య, [2] లక్ష్మణాలోక్య,
గుహానుతవైదుష్య, కుహనామనుష్య,
విహితభరద్వాజ విపులవాక్పూజ,
చిత్రకూటవిహార, చిరకీర్తిహార,
పాత్రనుతాద్వంద్వ పాదుకాద్వంద్వ,
ఖచితపావన దండకావనభవన,
రచితాపరాధ విరాధవిరోధ,
శరభంగమునిసంగ, శరభంగభంగ,
శరభంగసంస్థాన, జాహ్నవీస్నాన,
కలశభవన్యస్త కార్ముకహస్త,
కలుషిత శూర్పణఖా [3] ముఖదర్ప,

1. గుణ. 2. లక్ష్మణాలోక్య. 3. ముఖ-(మూ)

ఖరదూషణాది రాక్షసమర్మభేది,
సురగణాశ్లేషిత తుంగ మాయాకురంగ,
సీతావియోగ, సుశీలప్రయోగ,
ఘాతకబంధ పాతక పంకబంధ,
సుగ్రీవకృతసఖ్య, సురదత్తసౌఖ్య,
ఉగ్రహాస్త్రయు వాలివిదళనశాలి,
పంపాసరస్తీర భవ్యవిహార,
సంపాతికృతమార్గ సైనికవర్గ,
సీతాశిరోరత్న శీలితయత్న,
ఆతతలంకా ప్రయాణనిశ్శంక,
సరసవిభీషణ స్థాపననిపుణ,
శరధినిర్మితబంధ, సాధుసంబంధ,
క్షపితరావణ కుంభకర్ణ సంరంభ,
కపిసైన్యజీవరక్షణ, గతదైన్య,
నిష్పాప మైథిలీ నియమితకోప,
పుష్పకారోహణ భోగనిర్వాహణ,
[1] యిద్ధవిభాగ్రామ, యినకులసోమ,
సిద్ధసాకేత లక్ష్మీమనోపేత,
జయ జయ గుణధామ, జయ రఘురామ,
జయ నిత్యకల్యాణ, చకితసంత్రాణ,
నీకు నేఁ జెప్పఁబూనిన కథాక్రమము
చేకొని విన్నవించెదఁ జిత్తగింపు.
అని నిర్మలధ్యాన మాత్మలోనిలిపి
కనుఁగొంటిఁ; దత్కథాక్రమమెట్టిదనిన;
భూమిలో సారమై పొలుపొందునట్టి
నైమిశారణ్య పుణ్యక్షేత్రమునను

1. ఇద్ధనభాగాము ఇనతలస్తోమ.(మూ)

శౌనకాదులు మున్ను సత్త్రయాగంబు
నూనినరతిఁ జేయుచున్న, నచ్చటికి
నొకనాఁడు వేడ్కతో నుగ్రశ్రవుండు
సకలపురాణార్థ పరసుఁడే తెంచి,
యనుపమభక్తి సాష్టాంగప్రణామ
మొనరించి, వారితో నోలి నందంద
నభినుతులొనరింప, నాశౌనకాదు
లభినవోత్సాహులై యతనిఁ బూజించి,
కుశలపీఠంబునఁ గూర్చుండఁ బెట్టి,
కుశలంబులడిగి, కోర్కులు దోపననిరి :
"ఇచ్ఛఁదలంచుచో సింతలో వేగ
వచ్చితివో సూత, వరకథాజాత.
ఆపరాశరసూతి కాత్మశిష్యుండు
చూపింప మీతండ్రి రోమహర్షణుఁడు.
కనుఁగొని నీ వెఱుంగని పుణ్యకథలు,
వినని యర్థము లేదు విశ్వంబులోన.
నవిరళమహిమ మహాభారతంబు
చెవులకుఁ జవులుగాఁ జెప్పవే మాకు.
అనఘ, గరుత్మంతుఁ డవనిఁ బుట్టుటయుఁ,
జెనకి తాఁ దల్లి దాసీత్వంబు దీర్పఁ
దలఁచి యాఘనుఁ డమృతంబు దెచ్చుటయుఁ,
గోలఁదిఁ దజ్జననిఁ దోడ్కొని పోవుటయును,
అమరదానవముఖ్యు లంబుధిఁ ద్రచ్చి
యమృతంబుఁ బడసినయట్టి హేతువును,
వైనతేయుఁడు విష్ణువాహనంబైన
యానిమిత్తంబును, నదిగాక మఱియు,
లలి నిట్టికథకు మూలస్తంభమగుచుఁ
బోలుచు వేదవ్యాసుపుట్టు వేలాగు ?

శంతనునకు గంగ సాధ్వియేలాగు?
శాంతి భీష్ముఁడు బ్రహ్మచారియెట్లయ్యె?
నతఁడు చిత్రాంగదుఁ డరిగిన పిదప,
క్షితి నెట్లునిలిపె విచిత్రవీర్యునిని?
ధృతరాష్ట్రపాండుల దేవరన్యాయ
గతిఁ బరాశరసూతి గన్నలాగెట్లు?
విదురజన్మము, పాండవేయకౌరవుల
యుదయప్రకారంబు నుర్వి నేలాగు?
ఆరాజసుతులకెట్లస్త్రంబులబ్బె?
నేరీతి దుర్మంత్ర మెన్నె రారాజు?
వారణావతమున వహ్నిలోఁ బడక
యేరీతి వెలువడి రెల్ల పాండవులు?
మొగి నెట్లుగాంచె భీముఁడు ఘటోత్కచునిఁ?
దగవొప్ప బకుని నాతిం డెట్లుచంపె?
శ్వేతాశ్వములు మఱి శ్వేతవాహనున
కాతతగతి నెట్లు లరయ సిద్ధించె?
నంచితగతి మత్స్యయంత్ర మేయించి
పాంచాలి యెవ్వరి భార్య యెట్లయ్యె?
ద్రౌపదిపెండ్లికిఁ [illegible] శౌరి
యా పాండుసుతుల నేమని యనుశాసించె?
నప్పుడు వారల నాంబికేయుండు
రప్పించి మఱి యర్ధరాజ్య మెట్లిచ్చె?
మానినిఁగవియుచో మఱి పాండవులకు
మౌని నారదుఁ డేమిమర్యాద చేసె?
నంత నర్జునుతీర్థయాత్ర యెట్లొదవెఁ?
గాంత సుభద్ర నాథునుఁ డెట్లుదెచ్చె?
ఖాండవ మగ్నిచేఁ గాల్పించి, క్రీడి
గాండీవమును దేరు గన్నలాగెట్లు?

ఆమహాగ్ని విడిపి యెటులఁ ఖాండవంబు
పామెట్లు కర్ణుఁ బౌఁగ్రమొ సల్పెగా ?
నలుగు పార్థుఁడు గావ నయ్యగ్నిశిఖలు
వెలువడి, సభ యెట్లుఁ గల్పించె మయుఁడు ?
ఆకొల్వులోపల యుధిష్ఠిరుతోడఁ
బ్రాకటలీల నారదుఁ డేమి చెప్పె ?
రాజసూయాధ్వర ప్రారంభ వేళ
నాజరాసంధుని హరి యేమిచేసె ?
శౌరికి నగ్రపూజలు చేయనీక
యేరీతి శిశుపాలుఁ డీల్గె గర్వమునఁ ?
గొలువులోనికి వచ్చు కురురాజుఁ జూచి,
యెలనవ్వుగా భీముఁ డేటికి నవ్వె ?
ద్యూతంబు తలపెట్టి, దుర్యోధనుండు
ఏ తెఱంగున గెల్చె నెల్ల పాండవుల ?
ద్రౌపదిఁ దోషలమీఁదకు రమ్మటంచుఁ
బాపాత్ముఁ డెట్లాడెఁ బతులసన్నిధిఁ ?
అతివఁ దోడ్కొని యంత నడవికేఁగుటను
బ్రతిన లేమేమని పట్టిరి వారు ?
అమ్మహావనములో ననిలజుచేతఁ
గిమ్మీరుఁ డేరీతిఁ గెడసెఁ బోరాడి ?
హరియును ద్రుపదుండు నంతఁ బాండవుల
నరయుదమని పోయి యచట నేమనిరి ?
పాశుపతాస్త్రంబుఁ బడయంగఁ గోరి,
యీశానుతోఁ గ్రీడి యెట్లు పోరాడె ?
నాతఁ డాపాశుపతాస్త్రంబుఁ బడసి
యే తెఱంగునఁ బోయె నింద్రునిఁ జూడ ?
రోమశువలనఁ బార్థుని సేమ మెఱిఁగి
యేమితీర్థములాడె నిట ధర్మరాజు ?

పూని యావేళ దుర్బుద్ధియై పవన
సూనునిచే జటాసురుఁ డెట్లుచచ్చె?
హనుమంతుతో భీముఁ డదియేల గూడె?
ధనదుసేనాపతిఁ దా నెట్లుచంపె?
నంత నాతఁడువోయి యక్షుల గెలిచి,
కాంతకై సౌగంధికము నెట్లుదెచ్చె?
నతనియుద్ధతిఁ జూచి యమసూతితోడ
హితమతి ధననాథుఁ డేబుద్ధిచెప్పె?
దివి నస్త్రములుగాంచి తివిఱి నివాత
కవచుల నేరీతి ఖండించెఁ గ్రీడి?
మఱి పాండవులు గంధమాదనంబరిగి
కొఱఁతగా కేవురుఁ గూడుటేలాగు?
పాముచేఁదగిలె, యుప్పవమానసూనుఁ
డేమియుఁగాక తా నెట్లువెల్వడెను?
హరి యంతఁ బార్థుల నరయఁబోవుటయు
హరిదేవి యేమాటలాడె ద్రౌపదిని?
రారాజు ఘోషయాత్రకు వచ్చి తగుల
నేరీతి విడిపించె నింద్రనందనుఁడు?
ప్రాయోపవేశంబు పన్నగధ్వజుఁడు
చేయఁ, గర్ణుం డేమిచెప్పెఁ బైనొత్తి?
ద్రౌపదిఁ గొనిపోవు దండిసైంధవుని
నేపునఁ బావని యెట్లు భంగించె?
ఘనులు పాండవు లంతఁ గ్రమ్మఱ ద్వైత
వనమున కేరీతి వచ్చిరందఱును?
దివిజదేవుండు భూదేవుఁడై పోయి
కవచకుండలములఁ గర్ణునెట్లడిగె?
యమధర్మరాజుతో నాధర్మరాజు
రమణ నేమని యంతరంబులు పలికె?

మెచ్చి యముఁ డంత మేదినీశులకు
నిచ్చినవరము లేమేమి యేవురకుఁ ?
బోయి పార్థులు మత్స్యపురిసమీపమున
నాయుధంబులు దాఁప నను వెట్లు గనిరి ?
ఏవేషములుదాల్చి యేవురు విరట
భూవరుఁ గొలిచిరి పూఁబోఁడితోడ ?
నందు భీముఁడు కీచకావళినెల్ల
నిందుబింబాస్యకై యెట్లు మర్దించె ?
బలిమిఁ ద్రిగర్తులు పశులఁబట్టుటయు,
నలిగి విరాటుఁ డెట్లాజికిఁ బోయె ?
మఱునాఁడు గోవుల మఱియుఁ గౌరవులు
తఱిమిపట్టినఁ గ్రీడి తా నెట్లువెడలె ?
గోవుల మరలించి, కురురాజు దొరల
నేవిధంబున గెల్చె నింద్రనందనుఁడు ?
ఆమత్స్యపతికూఁతు రభిమన్యు నెట్లు
తామరసాక్షి యుత్తర పెండ్లియాడె ?
నంత రణోద్యోగులై పాండుసుతులు
వింతగా నెచ్చోట విడిసిరి మెఱసి ?
కయ్యంబునకుఁ దోడుగా నిందునందు
నెయ్యులై కలిసిన నృపతులెవ్వారు ?
ఒక్కట హరిఁబిల్వ, నురగకేతనుఁడు
నక్కిరీటియుఁ బోవ, హరి యేమిచేసెఁ ?
బారి [1] ఁబాండులకుఁ దోడుపోయెడుశల్యుఁ
గురుపతి తా నెట్లుకొలిపించుకొనియె ?
దూతయైపోయి, పార్థులఁజూచి, మరలి
యేతెంచి సంజయుం డేమనిచెప్పె ?
నప్పుడు నీతిగా నాంబికేయునకుఁ
జెప్పిన విదురునిసిద్ధాంత మెట్లు ?

---

1. 'పాండవేయు'లను నర్థములో వాడియుండును.

హరి యంత దూతయై హస్తినాపురికి
నరుదేర, రాజరాజప్పుడేమిశీలంచె ?
రూపింపఁ దనవిశ్వరూపంబు చూపి
యాపద్మనాభుఁ డేమనియెఁ గౌరవుని ?
మాధవుచేత జన్మముఁ జక్కఁగవిని తాను
రాధేయుఁ డేల ధర్మజుఁ గూడఁ డయ్యెఁ ?
తను నర్ధరథులతోఁ దగుల నెన్నుటయుఁ,
గినిసి కర్ణుండు గాంగేయు నేమనియె ?
జానొప్ప 'భీష్ముండు సమసినదాఁక
రా' నని కర్ణుండు రణమొల్లమానె ?
నంత శిఖండిజన్మాఖ్యాన మెట్లు ?
చింతింప నెవ్వరు సేనాధిపతులు ?
ఏచి వారును వీరు నెదురువేలములు
వైచుట యెచ్చోట ? వరసేనలెన్ని ?
'వైరుల నెన్నాళ్లవధియింతు' రనిన
వీరు లేమాటలు విభులతో ననిరి ?
'ఇందు నిందఱువిందు ; లేఁ జంప' ; ననిన,
నిందిరాపతి క్రీడి కెట్లుబోధించెఁ ?
బడక గాంగేయుండు పదివాసరములు
నడపక రిపులతో నెట్లుపోరాడెఁ ?
దమకించి భీముఁ డాతఁడు గావఁగావ,
రమణ నెందఱుధార్తరాష్ట్రులఁ జంపెఁ ?
దనుజంప నంతయు ధర్మరాజునకుఁ
గినియక యెట్లు గాంగేయుండుచెప్పె ?
గాండీవి యంత శిఖండివెన్కనుక
నుండి యేగతి భీష్ము నుర్విపైఁ గూల్చె ?
నంత సేనకు ద్రోణునధిపతిఁ జేయఁ,
బంత మేమనియాడెఁ బతితోడ నతఁడు ?

భర్త తమ్మునిపినఁ, బ్రత్యేకసమర
కర్తలై నరునిఁ ద్రిగర్తు లేమనిరి ?
శూరుఁడై భగదత్తుసుప్రతీకమును
నేరీతి మర్దించె నింద్రనందనుఁడు ?
తొడరి పెక్కండ్రు యోధులు దొమ్మిసేసి
గెడపినవిధమెట్లు క్రీడినందనుని ?
శతమఖసూనుండు సైంధవుఁజంపఁ
బ్రతిన లేమనిపట్టె బహుశోకమునను ?
ప్రతిన తీర్చిననాఁటి బవరంబులోన
నతఁ డెట్లుగూల్చె నేడక్షోహిణులను ?
ద్రుపద ఘటోత్కచ ద్రోణ విరాటు,
లుపమన్యువును, శ్రుతాయువు, నలంబసుఁడు,
నెలకొని నారాయణీయ గోపాల
కల సోమదత్తులుఁ జచ్చుటేలాగు ?
ద్రౌణి నారాయణాస్త్రము పాండుసుతుల
ప్రాణంబునకు నల్గి పఱపుట యెట్లు ?
కడుదైన్యమున శల్యుఁ గర్ణునిరథముఁ
గడప నేమనిపిల్చెఁ గౌరవేశ్వరుఁడు ?
కర్ణుని శల్యుండు కదనమ్ములోనఁ
గర్ణశల్యమ్ములుగా నెట్లు పలికెఁ ?
దడయక గాండీవి ధర్మజుఁ జంపఁ
గడఁగినఁ, జూచి యేగతిఁబూన్చె శౌరి ?
జీర్ణసేనుని వృషసేనునిఁ దక్కు
కర్ణసూనుల నెట్లు గాండీవి చంపెఁ ?
జెచ్చెఱ మఱి దుస్ససేనువక్షంబు
వ్రచ్చి నెత్తురు నెట్లు వాయుజుండానె ?
మురవైరి నాగాస్త్రమునఁ గ్రీడిశిరము
దారుఁగకుండఁగ నెట్లు ద్రొక్కెను రథము ?

సుతులనుద్దేశించి, సూర్యదేవేంద్రు
లతిరోషభావ లేమనియాడుకొనిరి ?
అంతఁ గర్ణునిఁజంపి, యాసూతకులము
నెంతయు గాండీవి యెట్లుచెండాడె ?
రారాజు శల్యునిరణమహోదగ్ర
భారంబునకు నెట్లు పట్టంబుగట్టె ?
మహితాత్ముఁ డతని ధర్మజుఁ డెట్లుచంపె ?
సహదేవుఁ డేరీతి శకునివధించె ?
శకునిసూనులనెల్ల సహదేవుఁ డలిగి,
యొకనిఁబోనీక యెట్లుర్విపైఁ గూల్చె ?
మఱిపోయి రారాజు మడుఁగులోఁ డాఁగి,
చుఱుకుమాటల కెట్లు శూరుఁడై వెడలె ?
సమరంబులోన సంజయునిఁ బట్టించి
శమననందనుఁ డేలచంపకవిడిచె ?
నెడచూచి, గదవేసి, యిభపురాధిపుని
తొడ లెట్లుగూల్చె వాతూలనందనుఁడు ?
చొచ్చిపోయిన పాండుసుతులు, సాత్యకియు,
నచ్చుగా హరియు నెట్లగపడరైరి ?
ఉపపాండవులు చావ, నుడుకుడైఁ గృష్ణ
కుపితయై యేమని కూడుగ్గఁబట్టె ?
భాసిల్ల ద్రౌణిఁ 'యపాండవం' బనుచు
నేసినదివ్యాస్త్ర మేరీతిఁ దునిసె ?
డాకొని శౌరి పాండవకులక్షయము
గాకుండ నేరీతిఁ గరుణవారించె ?
వ్యాసులువచ్చి యశ్వత్థామఁ గినియు,
నీసున శాపంబు లేమిమిపుట్టెఁ ?
గర్ణునిజన్మంబు కౌంతేయుఁడెఱిఁగి,
ఘూర్ణాయమానుఁడై కోపించుటెట్లు ?

దార లవ్వానుపచ్చి, తేమాతను మగల
కేరితి శోకించి శిలసంచలింపఁ ?
బార్థులమీఁదఁ గోపప్రసాదమ్ము
లర్థి నేగతిఁజూపె నాంబికేయుండు ?
అనలసంస్కారాదు లఖిలవీరులకు
మనమార నెట్లు ధర్మజుఁ డాచరించెఁ ?
బట్టాభిషేకంబు పాండవాగ్రజున
కెట్టివైభవముల నిలచూడనమరె ?
రసికత నిభపుర రాజవేశ్మముల
వసుధేశుఁ డెవ్వారెవ్వారి విడియించెఁ ?
జుట్టాలఁజంపినశోకంబు మాన,
నెట్టిమాటలు భీష్ముఁ డెఱిఁగించెఁ బతికి ?
నంత సూర్యున కుత్తరాయణంబైన,
శంతనసుతుఁ డెట్లు స్వర్గస్థుఁడయ్యె ?
నాయెడ ధర్మజుం డశ్వమేధమున
కేయత్న మొనరించె నిలయెల్లఁబొగడఁ ?
దమ్ములుదెచ్చినధనము లానృపున
కిమ్ముల రాసులై యెట్లువర్థిల్లె ?
హరికృప జీవితుండై పరీక్షిత్తు
కరమర్థి నుత్తరాంగన కెట్లుపుట్టె ?
వెస బభ్రువాహన శ్వేతవాహనుల
కసమాన సంగ్రామమైనలాగెట్లు ?
అంత గాంధారియు, నాంబికేయుండు,
వింతగాఁ గుంతియు, విదురసంజయులు,
నాశ్రమవాసులై యురిగినపిదప,
నశ్రాంతసుఖ వ్యాసుఁ డచటికివచ్చి,
ధార్తరాష్ట్రులనెల్లఁ దనతపోమహిమ
మూర్తిమంతులఁజేసి యొగినెట్లుచూపెఁ ?

జూపుటయును, వారు శోకంబులుడిగి
యేపుణ్యగతులకు నేఁగిరి ప్రీతి?
మదిరామదాంధులై మౌసలకమున
యదురాజు లొక్కటహతులౌట యెట్లు?
అంత నారదుచేత నావార్త యెఱిఁగి,
యంతకసూనుఁ డేమనివిలపించె?
ధర నరాజకమైన ద్వారకాపురికి
నరిగి, పార్థుఁడు వారి నటుసంస్కరించి,
యాదవసతుల నొయ్యనఁ దెచ్చుచోట
నాదటఁ దను బోయలాక్రమించినను,
విలువంపలేక నిర్విణ్ణుఁడై యపుడు
తలకొని యుండుఁ గొందఱనెట్లుగాచె?
వరశక్తిదఱిఁగిన, వైరాగ్యమహిమ
నరుఁడంత నెట్లు సన్యాసంబు గొనియె?
కర్ణుండొకట నరకప్రాప్తుఁడయ్యుఁ
బూర్ణభోగస్వర్గమున కెట్లువోయెఁ?
గర్మవిపాకంబు కాలునిచేత
ధర్మజుఁ డేరీతిఁ దప్పకవినియె?
నమరలోకంబునకరిగి, పాండవులు
తమపూర్వతనువులు దాల్చుట యెట్లు?
అనఘాత్మ, మాకు మహాభారతంబు
విన వేడ్కయయ్యెడు; వివరింపవయ్య!
ఆదిపురాణ శాస్త్రార్థ రహస్య
వేదివి; నీకంటె విజ్ఞానిలేఁడు.
ఒనరంగఁ జెప్పవే! యుగ్రశ్రవుండ,
జననంబు మాకెల్ల సఫలత నొంద."
ననుచువాక్రుచ్చిన, నమ్మహాత్ముఁడు
వినయముతో వారి వీక్షించిపలికె:

"రసపూర్ణమైన భారతసముద్రంబు
వసమె [1] చెప్పఁగ నెంతవారలకైన!
ఐనను, మీరు నన్నడుగుటఁ జేసి
యేనువిన్నంత మీ కెఱుఁగఁ జేసెదను."
అనుచు, నా వ్యాసమహామునీశ్వరుని
మనమున నిలిపి, నిర్మలచిత్తుఁ డగుచు,
నా కథకుఁడు శౌనకాదిసన్మునుల
కా కథాసూత్ర మిట్లని చెప్పఁదొడఁగె:
"యతులార, వినుఁడు; మహాభారతంబు
శతపర్వరూపిణియై చాల నొప్పారు.
[2] నొదవ నూఱును నేను నొక్కటియయ్యెఁ,
బదునెనిమిదియయ్యెఁ బర్వంబు; లందు
వరుసతో నాదిపర్వము, సభాపర్వ,
మరుదార నారణ్య, మట విరాటంబు,
జగతినుద్యోగ భీష్మ ద్రోణములును,
మొగిఁ గనన్ శల్యాఖ్యమును, సౌప్తికంబు,
జానొప్ప స్త్రీపర్వ శాంతిపర్వంబు,
లానుశాసనికాఖ్య, మశ్వమేధంబు,
పటుమౌసలిక మహాప్రస్థానికములు,
నటు నాశ్రమాప్తి, స్వర్గారోహణంబు,
సరినిది యష్టాదశప్రబంధముల
సరహస్య వేదార్థ సారబంధంబు.
విన్నఁ బుణ్యము, దీనివినినయుత్తములఁ
గన్నఁ బుణ్యము పుణ్యకతమైనకతన.

---

1. 'చాటఁగ' అని యుండుట మేలు. 2. 'ఒదవనాఱును నేను నొక్కటియయ్యె' అని మూలము. అవాంతరపర్వములతోఁ గలిసి 106 అగుటచేఁ బైరీతిగా సవరింపఁ బడినది.

ఏ వేదములు పఠియించుటకంటె,
నేవెంటఁ దీర్థంబులేఁగుటకంటెఁ,
బాపహరంబైన పంచమవేద
మే పార వినిపించి యేఁ బుణ్యుఁడగుదు.

ఉదంకుఁడు జనమేజయునియొద్ద కేఁగుట.

వినుఁడు, భారతవంశ విఖ్యాతుఁడైన
జనమేజయుఁడు తొల్లి జగతియేలుచును,
అతిరాత్రమనుయాగ, మశ్వమేధంబు,
ధృతి వాజపేయంబు, దీర్ఘసత్రంబు
మొదలైన యధ్వరంబులు పెక్కుచేసి,
సదమలచిత్తుఁడై సద్గోష్ఠి నుండ,
నారాజుకడకు నుదంకుఁడన్నాని
యారాధనియతిఁ గార్యార్థియై వచ్చి,
యధిపుచేఁ బూజితుండై, యాతఁడిచ్చు
బుధయోగ్యపీఠకంబునఁ గూరుచుండి,
కన్నులఁ గోపాగ్ని గదుర నిట్లనియె :
"జన్నంబులిన్నియు జననాథ, యేల!
పగవగయైయుండ భండారమెల్ల
జగతీశ, తగనివెచ్చంబుచేసెదవు!
వ్రతధారివై చేయవలసినయట్టి
క్రతువుండ, వేఱొకక్రతువేల నీకు!
తరమెఱుంగక కొండ తప్పుఁగానేసి (?)
ధరణీశ, వెండ్రుకదాఁకనేసెదవు.
[1] నడికేదు కటకటా! ననువంటిమునివె!
వెడ నీకుఁ గోపంబు వెదకినలేదు!
తక్షకుండనుపాము తనవేఁడికోర
దక్షతఁగఱచి మీతండ్రినిఁజంపె.

1. నడిసేదు కలుకదీ ననువంటి మునిపె. (మూ)

మేలుచేయనుబోయి మొయిమొఱు నుంటి ;
మేలు నీశాంతంబు మేదినీనాథ !
శత్రుని సాధింపఁజాలని రాజు,
పుత్రసంతానంబుఁబోరయనిమనువు,
సురకీర్తిలాభంబు నోరయని ధనము,
చిరశౌర్య, వృథయనిచెప్పఁగావినవె !
[1] సోముండు రాజని శ్రుతులు ఘోషించు ;
నామేటి దిగ్విజయము తొల్లిచేసి,
రాహువుఁ బగవాని [2] రక్షోవిశేష
దేహంబుతోఁ బాపె దివ్యయత్నమున.
ఆసోమకులవార్ధి నధిప, జన్మించి
యీసుదలంప ; వీవెట్టిభూపతివి !
ఒంటికంబముమేడ లోగి మీఁదమీఁద
మింటితోఁ [3] జేరంగ మేదినిఁగట్టి,
యామేడలకుఁజుట్టు నగడత పన్ని,
యామయామవిబుధు, లౌషధకరులు,
శస్త్రవైద్యులు, మంత్రశాస్త్రసంపన్ను,
లస్త్రపాణులు నుండ నధిపునిఁదరిసి,
కపటభావంబునఁ గఱచి వధించి,
తపనుండుసాక్షిగాఁ దనపేరువాడి
పోయినపగవాఁడు భొందితోనుండ,
నీయున్కిచూడ నిన్నేమనఁగలదు !
ఎవ్వరు నిది నీకు నెఱిఁగింపకునికి
నివ్వెఱఁగయ్యెడు ! నీచిత్తమెట్లొ !
హితముచెప్పెదఁ ; గాని, యేను నీతోడ
నతిసాహసపుమాటలాడుటయెఱుఁగ.

---

1. సోముండు రాజనిశ్రుతుని పోషింప. 2. రక్షావిశేష. 3. జేయంగ. (మూ)

కుండలాపహరణకథనము

గురుసేవ యేఁజేయు, గురుపత్ని నన్ను
నురుతరప్రార్థన నొకనాఁడు చూచి:
" పుష్యరాగపుఁగర్ణపూరయుగంబు
పౌష్యమహారాజుపత్ని యెప్పుడును
ధరియించునది నాకుఁ దగయు, తె. " మ్మనిన
గురుపత్నితో నియ్యకొని, యేనుగదలి
పాతాళమున కేఁగి, పౌష్యునియింట
నాతిథ్యమొనరింప నతనిసన్నిధిని
గొనియుండి, మెప్పించి, కోమలిచేత
నొనరినతాటంకయుగ మందికొనుచు
వచ్చుచో, వెంటనేవచ్చి తక్షకుఁడు
ముచ్చిలి తివిసె నేర్పున నటత్రోవఁ.
బాము లీవిధమునఁ బరువులుపెట్టి
యేమైనఁజేసిన నెవ్వరుదిక్కు!
భూలోక [1] నాయకా, భోగులనెల్లఁ
గాలునిఁగూర్చవె! క్రతుముఖంబునను.
ఈరీతి నీయాగ మీవు సేయంగఁ
గారణమొక్కటి గల; దదివినుము.

కద్రూవినతలు పుత్త్రులఁబడయుట

పరమతపోన్నతి బ్రాభవశక్తిఁ
బరువడి కశ్యపబ్రహ్మనాఁ బరఁగి,
ప్రకట సురాసుర ప్రముఖ జంతువుల
నకలంకతేజుఁడై యవనిఁ బుట్టించి,

---

1. బాయుగా. (మూ)

దీప్తప్రభావుఁడై త్రిభువనంబులకుఁ
బ్రాప్తుఁడై నెగడె; నాపరమసంయమికి
దక్షుకాంతలు త్రయోదశసంఖ్య లెలమి
నక్షీణగతి భార్యలై విలసిల్లఁ,
గద్రువ వినతయుఁ గాంత లత్యంత
భద్రంపుసంపదఁ బడయుదమనుచుఁ
బతిఁగూర్చి నిష్ఠఁ దాత్పర్యంబుతోడ
వ్రతములు నోములు వరుసతో సలిపి,
యతివలు బహుసహస్రాబ్దంబులకును
బతిఁ బ్రసన్నునిఁ జేసి భక్తితో మ్రొక్కి
నిలిచిన, నతఁడు కన్నులఁ దలఁజూచి
పలికె నెంతయుఁ గృపాభరితుఁడై యపుడు:
"పడఁతుకలార, మీభక్తికి నేను
గడుఁబ్రసన్నుఁడనైతిఁ; గామితార్థంబు
లడుగుఁడు మీకిత్తు"; ననినఁ, బ్రేమంబు
జడిగొనఁ బాణికంజంబులు మోడ్చి,
వనిత యాకద్రువ వలనొప్పఁబలికె:
"ఘనదీర్ఘకాయులఁ గాంతిశోభితుల
వేవురఁదనయులఁ వెలయని" మ్మనియె.
నావినతయు నంత నంజలి మోడ్చి:
"ఘనసత్త్వులగు వారికంటెను శౌర్య
ధనులను నాకు నిద్దఱఁ గుమారకుల
ని" మ్మనివేఁడిన, నిద్దఱికోర్కె
యమ్మహాముని కృపాయుక్తుఁడై [1] పూఁడ్చి,
పడఁతులకపుడు గర్భములిచ్చి పలికె:
"కడుఁబ్రయత్నమ్మున గర్భముల్ రెండు
రక్షించుకొనుఁ". డని రమణులననిపి,
యాక్షణంబునఁ బోయె నమరాద్రికడకు.

---

1. తీడ్చి. (మూ)

తరుణులిద్దఱుఁ దమతమ నివాసముల
కరిగి వేడుకనుండ, నాసమయమున
నాహారములఁ గాంక్ష లల్పంబులయ్యె;
దేహవల్లులు పాండుదీధితులయ్యె;
నారులుపొదలె; మధ్యంబు లొయ్యొయ్యఁ
దోరంబులై యొప్పె; [1] దోరఁగొనెనలఁత;
వళులు జీర్ణంబయ్యె; వరముఖాబ్జములు
కళలేదె; [2] మనము లొక్కట బీతువాఱెఁ;
బొలుపుదీపింప నాభులు వికసించెఁ;
బులుసులపైఁ జాలఁ బుట్టెఁ బ్రేమంబు;
పలుమాఱు మృత్తికాభక్షణం బొదవెఁ;
దలకొని చిట్టముల్ దఱుచుగాఁ దొడఁగె.
నీరీతి నయ్యింతులిద్దఱు గర్భ
భారంబు దాల్చి, యొప్పగుసురక్షితము
గావించుచుండఁ, దద్గర్భమ్ములందు
భూవినుతంబుగాఁ బుట్టె నండములు;
పుట్టిన, నవి కుండములలోనఁ బ్రీతిఁ
బెట్టి రక్షింపంగఁ బెరిగె నొండొండ.
నరవియేర్పడఁ బంచశతవత్సరమ్ము
లరయంగఁ, గద్రువయండంబులెల్లఁ
దఱితోడ నందంద తము తామ యవిసి
సొరిదిమై శేష వాసుకి తక్షకాదు
లగుమహాభుజగంబు లందుఁ బుట్టుటయుఁ,

అనూరు జన్మవృత్తాంతము

దగ వేది వినతయుఁ దనదుగర్భమునఁ
బుట్టినయండము లొప్పిదలమిచూచి,
చిట్టాడువగపును సిగ్గును బెరయ,

---

1. తురగొనెనలంత. 2. బిసము. (మూ)

నరుడుగాఁ బుత్త్రార్థియై యొకగ్రుడ్డు
తెరలుచు నవియించెఁ దెఱవ నేరమిని.
అయ్యండమున నొక్కఁ డర్ధశరీరుఁ
డై యుదయించి, తా నతికోపుఁడగుచుఁ:
"గడుపూర్ణదేహునిఁ గాకుండ నన్ను
నడరుచు నడుమ నండము వ్రక్కలించి
వికలశరీరుఁ గావించితి; గాన,
సకలవిస్ఫూర్తి నీసవతికి నీవు
దాసివిగ;" మ్మని తనుగన్నతల్లి
నీసున శపియించి యిట్లనిపలికె:
"అమ్మ, యీరెండవయండంబునందుఁ
గ్రమ్మనఁబుట్టు నఖండవిక్రముఁడు;
చెలువొంద నీదుదాసీత్వంబుఁ బాపి
వలనొప్ప రక్షించు; వగవకుమింక;
నయ్యండ మదితాన యవియుని". మ్మనుచుఁ
జయ్యనఁజని, యర్కుసారథియగుచు
నెమ్మి ననూరుండు నిజశక్తినుండె.
[1] అమ్మగువయును నన్యాండంబు నంత
నతులయత్నమ్మున నరయుచు, మిగుల
జతనంబుగాఁగ నిచ్చలుఁ బ్రోచుచుండె.

కల్పకుసుమదామప్రదానము

ఉర్విలో నటమున్న, యుగ్రకోపనుఁడు
దుర్వాసుఁడనుముని దొరయనే తెంచి
చరియించుచును, నొకసమయంబునందుఁ
దరణితేజుఁడు తిలోత్తమయనుపేరి

1. అమ్మగువయు నంత నయ్యన్యయండ. (మా)

యప్సరోంగన భామినులఁ గ్రీడింప
లిప్పుమీరంగ నాళీనివహమ్ముఁ
దానును వచ్చుచోఁ, దరుణీలలామ
చేనున్న కల్పకక్షితిజప్రసూన
మంజరీ విమలదామమ్ము వ్రేల్మిడి,
సంజాత కౌతుకోత్సాహుండై చెప్పె :
" శుభమస్తు నీకు నోశుభకాంక్ష, మాకు
నభిమతమయ్యె నీయుపకారులఁదంగ.
పొసఁగంగ బ్రాహ్మణబుద్ధిగా మాకు
నొసఁగుము నీ." యన్న, యుగ్మలి యపుడు
పటుభక్తిమైఁ బాణిపద్మముల్ మొగిచి,
నిటలంబుపైఁ జేర్చి, నెఱిసన్నుతించి :
" ఓ మునినాథ, నీయుల్లంబులోన
నీమాడ్కిఁ బ్రియమైన నిదియెంత పెద్ద !
కో". మ్మనియొసఁగఁ, గైకొని మునీంద్రుండు
సమ్మదంబొదవ నచ్చరఁ బ్రస్తుతించి,
యాపుష్పదామకం బఱుత నుల్లాసుఁ
డై పూని విహరించు నాసమయమున,
నేమహాత్ముని [1] దొడ్డి నెల్లకాలంబుఁ
గామధుగ్ధేనువుల్ కదుపులై యుండుఁ,
బారిజాతంబు లేప్రభువు క్రీడించు
నారామమున గుంపులై కనుపట్టుఁ,
దలఁపుతాలెపుడు నేధన్యు గేహమున
నెలకట్టడంబులై నెలకొని వెలయు,
నచ్చర లేవేల్పు నాస్థానసీమ
నిచ్చలుఁ గాసించి నిలిచియుండెదరు,

1, తోడి. (మా)

ఓజమై జరయుం జావును దెప్పుల్ తేని
భోజనంబమరు నేప్పుడు భాగ్యశక్తి
నా నిత్యశుభ సాంద్రుండగు నను శేంద్రుం
డానందకందళితాత్మకుండగుచుం,
దన వేయుగన్నులం దనరు నీధిశోభలు
నినుసారి పగలు వెన్నెలలు గాపఁగను,
దనమహాలిరత్న సంతాన ప్రభాళి
యినకిరణాళితో నీడుజోడాడఁగ,
దనచేత విలసిల్లు దంభోళిధార
ఘనతర దుష్టశిక్షణజాలి నెఱపఁగ,
దనపాదములు దేవతాకోటి మకుట
వినుతరత్నప్రభా వితతి వెలుఁగఁగ,
దనరొప్పిదము దివ్యతరుణీ కటాక్ష
జనితతృష్ణలకు నుజ్జ్వలభుక్తి నొసఁగఁ,
దనయశోరమను గంధర్వకిన్నరులు
మునుకొని కైవారములు బిట్టుసేయ,
లాలితోజ్జ్వల చంచలాలతా కలిత
కైలాస భూధర క్రమమునఁ బొలుచు
సలలిత కనకభూషణ కాంతిజాల
విలసితంబై జగద్విఖ్యాతి నొప్పు
ధళధళమను [1] చతుర్దంతకాండములు
గలిగినయట్టి దిగ్గజముపై నెక్కి,
సముదీర్ణ కంకణ ఝణఝణారావ
కమనీయ సురవధూకర [2] వీజ్యమాన
బహుళచామర [3] జాతపవన సంచలిత
మహనీయకుండల మండితుండగుచు,
నతిసమున్నత మౌక్తికాతపత్త్రంబు
నతులితస్థితి నభంబంతయుం బొదువ,

1. చుదుర్దంత. 2 దీప్యమాన. 3. శాత. (మూ)

నన లార్క రాక్షసేంద్రాప్పతి వాయు
ధనద శంకరులు, ముదంబుతో మేష
కాసర మానవ ఘననక్ర వారణ
భాసురాశ్వోక్ష సంపదలెక్కి నడువ,
ననమానముగ సిద్ధ యక్ష గంధర్వ
వసు రుద్ర సాధ్య గీర్వాణ కింపురుష
కిన్నర మరు దశ్వి ఖేచ రాదిత్య
పన్నగ గుహ్యక ప్రవరులు గొలువ,
[1] వరవీరులగు చక్రవర్తులు, రాజ
వరులును సంప్రీతి వరుస సేవింప,
ననుపమి తోచ్చైశ్శ్రవాశ్వరత్నంబు
మునుకొని పడివాగె ముందఱ నడువఁ,
గదిసి నిర్జరలోక కంచుకిజనము
ముదముతో నోంకారముఖరులై కొలువ
నేతెంచు నమరేంద్రు నీక్షించి, యర్థి
నాతఱి దూర్వాసుఁ డట నెదురేఁగి,
పోలంగ నాననాంబుజము నిక్కించి,
లీలఁ జేతులుదోయిలిగఁబట్టి చాచి:
"దిగ్విజయోస్తు; తే దీర్ఘాయురస్తు;
ప్రాగ్వర, సంకల్పఫలసిద్ధిరస్తు".
అని యిట్లుదీవించి, యధిపుల గురులఁ
గని రిత్తకేల డగ్గఱరాదుగానఁ,
దనచేతనున్న మందారప్రసూన
ఘనతరదామంబు కాన్కగా నొసగ
'మునిలోకవర్య, నమోనమో' యనుచుఁ
గొనకొని చేతియంకుశ మొయ్యఁ జూచి,

1. వరతరు. (మా)

యామునీశ్వరుఁడిచ్చు నలరులదండ
ప్రేమతోనంది యాత్రిదశనాయకుఁడు
కడఁక నైరావతకంఠదేశమునఁ
దడయక వైవ, నాదండ తావులకుఁ
గలగొని చంచరీకములు ఝుంకార
ములతోడ నటచుట్టుముట్టి కాఱింప,
నడురాజబింబంబునుండి చలించి
కడుఁజుట్టుముట్టు చీఁకటిగుంపులట్లు
అలులతండము లసంఖ్యములుగా మూఁగి
పలుచందములఁ జెవుడ్పడఁగ మ్రోయఁగను,
దగ మును కటయుగ (దాన) ధారలకు
మిగులఁ గాఱించుతుమ్మెదలకుఁ దోడు
దండతావులకు నుద్దండతఁ బొలయు
గండుతుమ్మెదలచేఁ గాసిలి యలసి,
చయ్యన నాదిగ్గజము కరాగ్రమున
నయ్యలరులదండ నవలీల నొడిసి,
మొరయుచు [1] నెలతేఁటిమొత్తంబులెల్లఁ
బరచి దిక్కులఁ బటాపంచలై చెదర
బిట్టుగా నింగికి బిరబిరఁద్రిప్పి,
'యిట్టిచందమున సురేంద్రునిలక్ష్మి
భ్రమణంబుతో నేలపాలగు నేఁడు
కొమరువో' యన్నట్లు కుంభినివైచి,
మండి [2] గాఢత దంతమండలిఁ గ్రుమ్మి,
తొండంబుచే వెండి తోడన యెత్తి,
యొక్కకాలునఁద్రొక్కి యుద్ధతిఁ ద్రుంచి,
చిక్కగా నలినలి చిద్రుపలై దొరఁగఁ
బటుభంగి నిలఁబెట్టి పదములఁ బ్రామి,
చటులత రూపనాశంబు గావించి,

1. నెలదిండి. 2. గాదల. (మూ)

గమికొన్న మేఘసంఘముఁ జాఁచు మించు
[1] హిమశైలముఁ బోలి యిభనాథుఁ డమరె.

దూర్వాసుఁ డింద్రుని శపించుట

అప్పుడు దూర్వాసుఁ డయ్యమరేంద్రు
నిప్పులు చెదరంగ నిబిడరోషమునఁ
బృథులాజ్యధారలఁ బెల్లున నేఁయు
ప్రథితానలము భంగి భగ్గున మండి,
మోమున నెత్తు రిమ్మునఁ గ్రమ్ముదేర
మోమును సర్వాంగములుఁ జెమరింపఁ,
బ్రళయాగ్నిరుద్రుని ఫాలాక్షివహ్ని
లలిఁ బోల్చు బడబానలము నైక్య మొదవి
మునిరూపమున నిట్లు మొనసెనో యనఁగఁ
గినిసి, యయ్యింద్రు నీక్షించుచుఁ బలికె:
“ నోరిమదాంధ, నీయున్నతైశ్వర్య
కారణంబున నీకు గౌరవం బొదవ
నేను దీవించి నీ కిచ్చినయట్టి
మానిత పుష్పదామంబు గైకొనక,
కలిమిమై నిలఁ గల్పకంబులు పెక్కు-
గలవని మదిలోనికండగర్వమునఁ
గడు నల్లిదంబునఁ గరటికుంభమున
నిడితివి; యే నీకు నింతయుల్పుఁడనె!
ధరణిఁ జేయఁగరానితప్పొనర్చినను,
గరుణఁ గాచినయట్టి [2] గౌతమఋషినె!
అనుదివసంబుఁ బంచాంగంబు చెప్పి
పనులొనర్చెడు బృహస్పతిగఁ జూచితివె!

1. హేమశైలముంబోలి. 2. గౌతమీసతినె. (మూ)

ఏనల్లిమూచిన నీక్షణంబునను
బూని కులాద్రులు పొడిపొడైరాలు ;
రవి శశి తారకా గ్రహసమూహంబు
లవలీల నిర్ధూతమై నేలవ్రాలుఁ ;
గలఁగి గుల్లలు నిసుకయును శోషించి,
జలనిధులేడు శోషతనొంది యింకు ;
జగతియంతయు జీవజాలంబుతోడ
మొగిఁ దిర్గి పాతాళమునఁ గూడియణఁగుఁ ;
బరగ సర్గ స్థితి ప్రత్యవహార
కరులైనమూర్తులుఁ గలఁగి పాఱుదురు ;
పుడమిలోఁ గలిగిన భూరికోపంబు
వడఁగట్టి తెచ్చినవాఁడ నేననిన,
నీవెంతవాఁడవు ! నీబలంబెంత !
దేవతావలియెంత ! త్రిజగంబులెంత !
కొఱవిచేఁ దల గోఁకికొన్న చందమున
నెఱుఁగక నాకు నీ వెగ్గుచేసితివి ;
అహహా ! మే. ” లని, యట్టహాసంబు తీవ్ర
దహనకీలా కళాతతిఁ గీఱుపఱుపఁ :
“ కెడుక, నీయాచరించిన ఫలంబెల్లఁ
గుడుతువుగా ”. కని ఘోరవాక్యముల
శతమన్యు నీక్షించి, శాపోదకంబు
లతిభీకరగతి నేలనలికి యిట్లనియె :
“ నిలమీఁదఁబడినట్టి యాపూలదండ
నలఁగినగతి నీవు నలఁగు సొంపేది.
మాననీయుల నవమానంబొనర్పఁ
గా నీకు మహితమై కడుహెచ్చియున్న
భవదీయరాజ్యసంపదలు, నీభూరి
వివిధ పరిచ్ఛేద విభవంబు లెల్ల,

జడనిధిలోన నాశ్చర్యంబుగాఁగఁ
బడఁగాక". యనుచు శాపంబొనర్చుటయు,
జగము లల్లాడె; భూచక్రబంధంబు
డగియె; భూవలయంబు దద్దిరఁదిరిగెఁ;
కులగిరిశ్రేణి యూకులఁ గంపించె;
జలరాసులెల్లఁ జంచలమంది మ్రోసె;
భానుదీప్తులు మాఁగుబాఱె; నుల్కములు
సోనలై భువిరాలె; సురలు భీతిల్లిరి.
వెఱఁగును, శోకంబు, విహ్వలంబొదవ
సురపతి సురసురన్ స్రుక్కి యావేళ
కరిమీఁదనుండి గ్రక్కున నుర్వికుఱికి,
కరములు మొగిచి, గద్గదకంఠుఁడగుచు :
" నోసంయమీంద్ర, నీయుల్లంబులోన
నీసుపుట్టిన నెవ్వ రెదురంగఁగలరు !
తనయుఁడజ్ఞానియై తప్పొనర్చినను
గినియక తండ్రి శిక్షింపంగఁ దగదె !
పశుమతినైన నాభావంబులోన
వశమె నీదగు ప్రాభవంబునెఱుంగ !
తొలఁగక [1]సాపరాధులకైనఁ గీడు
తలఁపమిగా తపోధనులకువన్నె !
దేవర యొసగిన దివ్యదామంబు
శ్రీవరంబున వైసఁ గరిమస్తకమున;
బాహుళ్య లోలంబ బాధకై కాసి.
శ్రీహరిసాక్షి ; మీచిత్తమే నెఱుఁగ.
నమలాత్మ, నేఁజేసినట్టి యీతప్పు
క్షమియింపు క్షమియింపు క్షమియింపు". మనుచుఁ
గరములఁ బాదయుగ్మముఁ బట్టుకొనిన,
విరసమందుచు మౌని విరసించిపలికె :

1. సావధానులకైన. (మూ)

“ నెసవి క్రాలిన వహ్ని నెగఁదోయు భంగిఁ
బెనఁగొని చటచట ప్రియములు సేయకుము.
ఈ [1] వట్టిమాటలకెల్లను నిపుణ
యేవెంట నామది నేల జంకింపుఁ!
జాలుఁబోఁ చాలు! నిచ్చలుఁ బనిలేని
జోలిమాటలును మెచ్చులుగాఁగన్న మాకు.
ఇంక నొండాడిన నిప్పుడు గటకము
కొంకులుమాని [2] నిగుఱుతుమాయింతు ;
వలవదు తల ;” మఱిపటి మూర్ఖవృత్తిఁ
బలుకుచు నామరాధిపతి వేఁగెనరొ.

అమరలోకపతనము

అప్పుడు దేవేంద్రుఁ డాత్మలో శోక
ముప్పతిల్లఁగ, దైన్యమొదవనాస్యమున,
సకలనిర్జరసైన్యసమితియుఁ, దానుఁ
జకితమనస్కుఁడై చయ్యనమరుడి
యమరావతికి నేఁగుసప్పుడు, నగరము
శోభరేది దూర్వాసుశాపవాక్యముల
వరుసఁ జెప్పఁగఁ జూప వాక్రువ్వరాని
పరుసున నెంతయుఁ బాడొందెఁజూడ.
సురుచిర సురభూజ శూన్యంబులైన
పుర బాహ్యభాగ విస్ఫుటవనంబులును,
వర హేమ సన్మణి వజ్రముల్ లేని
గురునగర ద్వార గోపురంబులును,
సరవి నందంద రక్షకకోటి లేక
యరయుంగ [3] నాఅడియైన వాకిళులు,

1. వట్టి. 2. గుఱుత. 3. బారడి. (మా)

రహితూలఁ గానంగ రంగభోగముల
మహిమ వాసిన దేవమందిరంబులును,
రత్నదర్పణవిభా రహితంబులైన
[1] నూత్న సమగ్ర మందుర గోపురములు,
హారి దుకూలధ్వజావళి లేక
సారంబులెడలు ప్రాసాదపంక్తులును,
లాలిత నర్తకీ లాస్యంబు లుడిగి
డాలఱియున్న నాటకగేహములును,
ప్రచుర [2] వధూరత్న భాస్వద్విలాస
రుచిహీనమైన శిరోగృహంబులును,
లలనా కటాక్ష లీలావలోకముల
తలుకులు లేని వాతాయనంబులును,
మిడుకమానిసి లేమి మిగులఁ బాడొంది
యుడరి దయ్యాలుకొట్లాడు వీథులును
గలిగి, దగ్ధపటంబులై పడిఁ దోపఁ
బాలుపేదియున్న యాపురమువీక్షించి:
'కటకట! తపసి తెక్కలివిధి యగుచు
నిటుచేసెనే!' యని యెంతయుఁ బొగిలి,
కరిడిగ్గి, దివిజసంఘము నెల్లఁజూచి,
వరుసతో 'నిచ్చోట వసియింపుఁ' డనుచుఁ
బలుకుచు నగరిలోపలి కొయ్య నేఁగి,
కలయంగ నలుదెస ల్గనుఁగొనునపుడు,
పూని రథంబు లద్భుతముగాఁ బోదొ;
ధేనువు మొదలనె దీపింపదయ్యె;
నటుపోవ నెల్లచో నలవడియుండు
పటుదివ్యరత్నముల్ భాసిల్లవయ్యె;
మఱియును జనిచూడ మాయంబులైరి
మెఱయు రంభోర్వశీమేనకాదులును.

1. ధూత్న. 2. వధూతర భాసవిలాస. (మూ)

ఈచందమున సర్వహీనమౌ నగరు
చూచి, విస్మయమును శోకంబుఁగదురఁ
జిడిముడి వెలికివచ్చినయంతలోన,
సడికి నైరావతోచ్చైశ్శ్రవంబేఁగ.
ఈవిధి సంపదలెల్ల నొండొండ
పోవుటచూచి యప్పుడు చాలనలిగి,
దహనార్కి దనుజ యాదఃపతి గంధ
వహ యక్షపతి వృషధ్వజులును దానుఁ
దలపోసి, తమ కాపదలు పొందినప్డు
తలఁగించుకొనుని సత్కృతిఁ బిల్వఁబనిచె,
చనుదేర నందఱుఁ జయ్యన లేచి,
పనివడి భక్తిసంభ్రమమున నెఱఁగి,
యందఱు నొక్కచో నాసీనులైన
నందునురేంద్రుఁ డయ్యాచార్యుఁ జూచి
తారందఱును మహీస్థలికి నేఁగుటయు,
వారక యచట దుర్వాసుఁ గాంచుటయు,
నామునీంద్రుఁడు దామ మర్థినిచ్చుటయుఁ,
దా మది గజము మస్తమున వైచుటయు,
నఖులచేఁగాసిలి యలసి యాగజము
నలిరేఁగి యాదండ నలియమోఁదుటయుఁ,
బలుమాఱు విలపింప భావింపకతఁడు
చలమునఁ గోపించి శపియించుటయును,
దివిజాగములు వేల్పుదొఱవలు కామ
గవి దివ్యమణి సురగజతురంగములు
మాయమై చనినక్రమంబును, దెలుప
నామెడ వెఱఁగంది యాంగిరసుండు:
"విధినిర్మితంబు నేవిధమునఁ గడవ
నధికులై తలపోయ నధిపులెవ్వారు!

మనకెల్ల దిక్కు లాపన్నసాసమంచు ;
చని యమ్మహాత్ముని 'శరణు' నన్న, నతండు
వలనొప్ప నీదురవస్థలన్నియును
దలఁగించు; నటుగాన బోదము" అని కదలి,

అమరులు బ్రహ్మయొద్ద కేఁగుట

తడయక వారును దానును గూడి
కడువేగ బ్రహ్మలోకంబున కేఁగి,
ధర్మ తపో యజ్ఞ దాన దక్షిణలు,
నిర్మలశ్రుతి శీల నీతి సత్యములు,
పరమాత్ములగు సురబ్రహ్మర్షివరులు,
వరుసతోడంతఁ జక్రవర్తులు, నృపులు,
మునుకొని హస్తాబ్జములు ముకుళించి
వినయంబు మెఱయ సేవింపుచు నుండ,
వీణా [1] లసచ్ఛుకాన్విత పాణియైన
వాణీసమేతుఁడై వరసౌఖ్యలీలఁ
గమలభాసుర కర్ణికా విష్టరమున
రమణమైఁ గొలువున్న బ్రహ్మకు నెఱఁగి,
యతులితభక్తి హస్తాబ్జముల్ మొగిచి
వితతాగమోక్తుల వినుతించుటయును,
సారసభవుఁడు వత్సలత దీపింప
వారల వదనవైవర్ణ్య మీక్షించి :
"గురు శక్ర శిఖి యమ కోణప వరుణ
మరు దర్ధపతి శివుల్, మదిఁ జాలనలసి
వచ్చినయట్లున్నవారలె! యులఁత
యెచ్చోటినుండి మీ కిటు సంభవించె!

1. లసన్నుతాన్వితమైనపాణి. (మూ)

కడుకొని ధర్మమార్గంబు దప్పితిరో!
యెడపక గురునకు నెగ్గొనర్చితిరో!
అడర విప్రద్వేష మాచరించితిరో!
వేడినయర్థుల వ్యర్థగఁబంపితిరో!
తవిలి విశ్వాసఘాతక మొనర్చితిరో!
భువిలోనఁ బూజ్యులపూజ దప్పితిరో!
ఈలీల మీకేల యిటుచేస్నవోవ!
నాలోకమునను దైన్యము చేటు నగవు
దారిద్ర్య శోక సంతాప[1] వార్ధక్య
దారుణ మృత్యుబాధలు చెందకుండ
ఇందువచ్చియును మీరిందఱు నార్తి
ఖేదంబులో సందడింపఁ దూలుదురె!
వెఱవక చెప్పుఁడు; దేవిధముననైన
మొఱ మొఱమాన్పి మీమెచ్చు గావింతు".
నని కృపఁబల్కిన, నాబ్రహ్మపలుకు
విని, చిత్రవాక్యప్రవీణత మెఱయ
సరసమానవుఁడు వాచస్పతి యపుడు
కరములు మొగిచి వాక్పతిమ్రోలనిలిచి:
"నిఖిలాధినాయక, నీదుచిత్తమున
నఖిలలోకములవృత్తాంతంబులెల్ల
మడవక కరతలామలకము; దెలియఁ
బడయకయుండునె! లోకభర్త! వాణీశ!
ఐనను, దేవ! నీవడిగితిగాన
నేనెఱింగినదాని నిట విన్నవింతు".
నని యింద్రుఁ డుర్వి కత్యంతహర్షమునఁ
జనుటయు, దూర్వాసుశపియించుటయును,
అలవడ నాదిమధ్యావసానంబు
దెలుపంగ, విని భారతీయనాయకుండు:

1. వాధక. (మూ)

"కటకట! దూర్వాసు కడుమొక్కలీఁడు!
కుటిలుండు! నన్నుఁగైకొనఁడు చీరికిని!
ఆనిష్ఠురాత్ము[1] నిట్లుతకరింపుదురె!
నేను నిన్నే మననేర్తు నోయింద్ర!
ఎడపక క్రూరమృగేంద్రుని కోర
లడరునుద్ధతిఁ[2] జేతనాడించిరైన,
మదతరంగిత తీవ్రమాతంగవిభునిఁ
గదిసి తుండాగ్రంబుఁ గబళించిరైనఁ,
గలిత[3] క్షుధార్తబుభుక్షుంబుమీసముల
నలపడఁబొదివి యుయ్యాలలూఁగిరైన,
నుదిత కోలాహలాత్యుగ్ర కాలాహిఁ
బదమునఁ గ్రౌర్యమొప్పఁగఁ దన్నిరైన,
నలఘుకీలానికాయాభీలమైన
ప్రళయానలంబులోపలఁ జొచ్చిరైనఁ
గ్రమ్మఱఁజని బ్రదుకఁగాఁబోలుఁ; గాని,
యమ్మూర్ఖుఁజెనకి యెయ్యెడ బ్రదుకవశమె!
వఱలంగఁ బదవేలువచ్చెఁ! జాల్చాలు!
మఱియొండనాక యీమాత్రనవిడిచె!
ప్రాణంబలుండ సంపదలేమిదొడ్డు!
త్రాణయై మనకు నారాయణుండుండ.
ఆదేవుతోడ నీయాపదలెల్ల
నాదట వినుపింత మాటకుర." మ్మనుచుఁ
జతురాస్యుఁ డాసభాసదుల వీడ్కొల్పి,
హితబుద్ధి నమరులనల్లఁ దోడ్కొనుచు,
మాకాంతునకు నిత్యమందిరంబైన
వైకుంఠ పురవరద్వారంబు చొచ్చి,

---

1. నిట్లధికరింపుదురె. 2. చేరి యడరంగిరైన. 3. క్షుధాతవక్షంబు. (మా)

వైకుంఠపురవర్ణనము

పోవఁగా, నప్పుడు పుణ్యగేహమున
శ్రీవైష్ణవాస్పద శృంగారగరిమ
రతిమీఱు విష్ణుపురాణంబు భాగ
వతమును మొదలైనవైష్ణవకథలు
సారిదిఁబఠించు శిష్యులకు బోధించు
నురుపుణ్య భాగవతోత్తమ వ్రజము,
ననవరతంబు : " నారాయణ, కృష్ణ,
దనుజమర్దన, జనార్దన, వాసుదేవ,
శ్రీరామ, హరి, శార్ఙ్గి, శేషపర్యంక,
వారిజోదర, రమావక్ష, గోవింద "
యనుచును భువననాయకు విష్ణుదేవు
ఘన కృపాపాత్రులై కడుచెన్నుమీఱి,
కామ రోషాది వికారముల్మాని,
వ్యామోహకోటులు వదలించివైచి,
మొనసి పంచేంద్రియంబులు మూలకొత్తి,
మనమున హంకారమమతలు పాసి,
రాజస తామస ప్రబలంబు లుడిగి,
తేజిల్లు పరమసాత్త్వికమె చేపట్టి,
యరుదార నిజకృతంబగు క్రియలెల్లఁ
బరమాత్మునకు సమర్పణముగావించి,
సతతంబు శైవవైష్ణవసమర్చనలె
మతములుగా నప్రమత్తమార్గమున
సముచితోన్నతి మీఱ జరపువైష్ణవుల,
రమణ బ్రహ్మర్షి నారద పరాశరులఁ,
బ్రాకటంబుగ మంత్రపాఠక వైష్ణ
వైకాంతికులఁ, బరమైకాంతికులను

గనుఁగొని యేఁగుచోఁ, గమలసంభవుఁడు
నెనసిన వేడ్కతో నింద్రునకనియె :
" చూచితె యింద్ర, విష్ణునిమహామహిమ !
యీచందమని తెల్ప నెఱుఁగంగ రాదు.
అనయంబు విష్ణుదివ్యాలయంబులకుఁ
గనుకని నేఁగి కైంకర్యంబుచేసి,
దేహాభిమానముల్ దిరుగంగవిడిచి,
మోహతృష్ణాదులు మొదలంటఁబొడిచి
చరియించునట్టి సజ్జనుఁ డందుసుమ్ము
వరుసనెయున్న పావనశుభోన్నతులు.
దారిద్ర్య [1] శోక సంతాపంబు లోకటఁ
జేరిన నందుచేఁ జీకాకుపడక,
ధనధాన్యములు [2] సోఁకు దశలకుఁ బోక,
తనరెడు హరిభక్తిధనముగా వెలయు
ననమాన ధన్యాత్ములగువారు సుమ్ము
పొసఁగ నీయున్న సత్పూజ్యులు వజ్రి !
ఒలయ నేకాదశి నుపవాసముండి,
పొలుపుతో ద్వాదశిపొద్దు సాధించి,
భూసురారాధనంబులు చేసినట్టి
భాసురచరితు లీభవ్యాత్ములెల్ల.
జప తపస్ స్వాధ్యాయ సర్వధర్మాత్త
విపులకర్మంబుల విసువునవిడిచి,
యనయంబు శైవదూషణమాని, కీర్తి
లోనరంగ వెలసిన యుత్తముల్ వీరు.
[3] కుడువఁగూడును, గట్టఁగోకయు లేక
బడలిన హరిభక్తిపరులఁ జేపట్టి,

---

1. లోక. 2. లోకు. 3. కడుపెద్దలై గూడ కట్టకోకలును. (మూ) దీనిని "కడుపేదలై కూడుఁ గట్టగోకలును" అని సవరించుట మూలమునకు చాల సన్నిహితముగానుండును ; కాని, ఆసవరింపునైతము కొంత అనన్వితమగుటచే, మూల దూరమయ్యు దీనిని అంగీకరింపవలసివచ్చెను.

యన్నపానాంబరాద్యములఁ బోషించి,
సన్నుతిగన్న సజ్జనులు వీరింద్ర!
పరికింపఁ బదికోట్లు బ్రహ్మకల్పంబు
లరిగెడునప్పు డీయచ్యుతుపురము
గనుగంద; దేమియుఁగా దొకింతయును;
వినువదు; నొగులదు; వేదనపడదు;
గరిమతో ననివృత్తికైవల్య మొసగు;
వరశుభాకుంఠ మీవైకుంఠపురము.
మహిమతోఁ దద్దివ్యమందిరంబునకు
సహజసాహసులు, రక్షకులైనవారు,
దారుణ వికటాట్టదంష్ట్రులు, నతుల
సార తేజులు, చతుష్షష్టిదంతులును,
ఘనతరమస్తక కఠినోగ్రవక్షు,
లనుపమ చరణ శోభా సహస్రాఢ్యు
లరయంగ లక్ష కోట్లర్బుద పద్మ
వరశంఖసంఖ్య, లవార్యశోభితులు,
చండ [1] ప్రచండులు, చక్రికింకరుల
ఖండితు లేపొద్దుఁ గాచియుండుదురు."
అనియుని చెప్పుచు నాపద్మభవుఁడు
మునికొని వచ్చుచో, మొగి నొప్పమీర
మాండవ్య కపిల రోమశ భరద్వాజ
శాండిల్య భృగు పరాశర కుంభజన్మ
నారద వ్యాస శౌనక గౌత మాత్రి
వారిభుగ్జటిల పర్వత పైల సుబల
శుక మతం గాంగీరసులు మొదలైన
సకలమునీంద్రు లుత్సవలీలఁ గొలువఁ,

1. ప్రచండవిచక్ర. (మా)

బరమపుణ్యులు విష్ణుభాగవతులును
గరిమతో నంతంతఁ గదిసి సేవింప,
భోగికులాధీశు భోగపీఠమున
రాగిల్లు శ్రీ రమారమణితోఁగూడి

విష్ణు సందర్శనము

కొలువిచ్చియున్న యాకువలయశ్యాము,
సలలిత వికచాంబుజాతాయతాక్షు,
నిరుపమ మణివిభా నిబిడకిరీటు,
సురుచిర [1] కుండల స్ఫుటగండభాగుఁ,
గౌస్తుభ శ్రీవత్స కలితోరు వక్షు,
శస్త పీతాంబరోజ్జ్వల దివ్యదేహుఁ
బొడగని, సాష్టాంగములు భక్తిఁజేసి,
సడలనిభక్తి హస్తాబ్జముల్ మొగిచి:
"జయ జయ గోవింద, జయ చక్రహస్త,
జయ జయ లక్ష్మీశ, జయగదాపాణి,
నారాయ, ణాచ్యుత, నగధర, కృష్ణ,
వారిజోదర, భక్తవత్సల, శార్ఙ్గి,
వైకుంఠ, కేశవ, వరద, మురారి,
లోకేశ, హరి, కృపాలోల, ముకుంద,
యనిరుద్ధ, పాపసంహార, విష్ణుమూర్తి,
వనజాక్ష, కైవల్యపర, వాసుదేవ,
పన్నగశయన, యాపన్నుల మమ్ముఁ
బ్రన్నన రక్షించు కారుణ్యనిలయ!"
అని సన్నుతించు బ్రహ్మాదులఁ జూచి
వనజనాభుఁడు కృపావర్ధిష్ణుఁడగుచు,
చిఱునవ్వుఁ గృపయును జెలఁగుచూపులను
బెరయంగ జలదగంభీరనాదమునఁ:

---

1. గండల. (మూ)

“బరమేష్ఠి గురు శక్ర పావ[1]కార్క్య సుర
వరుణ మారుత యక్షవర రుద్రులార!
కడుదురవస్థయుఁ, గార్యదాహంబుఁ
బొడమెడు మీముఖంబుల నాకుఁజూడ;
వచ్చినపనియేమి వాక్రువ్వఁ? డిప్పు
డచ్చుగాఁదీర్చి మీయడలు వారింతు.”
నని యానతిచ్చినయా దేవుపలుకు
విని, యటు శారదావిభుఁడు కేల్మొగిచి:
“అధ్యాత్మవేద్య, నీయంతరంగమున
బోధ్యంబుగానిది భువిలోనఁగలదె!
శ్రీవర, యడుగంగఁ జిత్తగించితిరి;
గావున, వినుపింతుఁ గలతెఱంగెల్ల.”
నని యింద్రుఁడుర్వికేఁగినను దూర్వాసుఁ
జెనకి యాతనిచేతఁజేటొందినట్టి
విధమంతయును విన్నవించిన, నపుడు
మధుదైత్యమథనుఁ డామఘవునీక్షించి:
“ఏమి దేవేంద్ర, నీవెఱుఁగవే యకట!
యామూర్ఖు (నతి) క్రూరుఁడని జనుల్ వలుక.
పిన్నబిడ్డవె నీవు! పెరిమె వెన్నడచి
నిన్నింక బుద్ధులునేర్పెదమన్న!
నొకరొక వేళ మాయున్నెడకతఁడు
వికలుఁడై యున్మత్తవిధమునవచ్చు;
నప్పుడు నేమెల్ల ‘నాకుటిలాత్ముఁ
డెప్పుడుపోవునో యిట’ నని యాత్మ
జలదగింతుము; గాని, స్వస్థత మదికిఁ
గలుగ దాతపసి దిగ్గనఁ బోవుదాఁక.

1. నైకసుర. (మూ)

పట్టిచంపఁగరాని పగఁజెంపరాని
యట్టిచందంబున నతఁడుదుర్లభుఁడు.
పిడువుశ్లోకము ; 'బండివిఱిగినవాఁడె
కడువెఱ్ఱివాఁ' డనఁగాఁ బోలదింక.
సొమ్ము పోనాడినచోటికె యఱిగి
క్రమ్మఱ సాధించి కాంచినభంగి,
జడనిధిలో సమస్తముఁ గూలెఁగాన
మడవక యవ్వార్ధి మథియింపవలయు.
కవ్వంబు మంథనగంబుగా, దాని
కవ్వాసుకియె సూత్రమై యుండుటొప్పు.
నమరులు బలహీనులై యున్నవారు ;
తమకంబుతో నబ్ధిఁ దరువంగ లేరు.
సరవితో నొకప్రయోజనమైనయపుడు
బిరుదేది పగఱతోఁ బ్రియమాడియైనఁ
జేకూరఁ గార్యంబుసిద్ధించినపుడు
పైకొని వైరంబు పాటించుటురవు ;
కావున, నరిగి రాక్షసకోటితోడ
వేవేగ సంధిగావించుట యొప్పు.
వారు మీరునుగూడ వారిధిమథన
మారూఢిఁ గొనసాఁగు ; నగుఁబనులెల్ల."
ననిపల్కి, యాదేవుఁ డప్పుడు ధిషణు
దనుజనాయకులయొద్దకుఁ బోవఁబనిచి,
గొనకొన్నవేడ్కతోఁ గొలువుచాలించి,
[1] ....
సదమలాత్ముల మునీశ్వరుల నందఱను
ముదముతో నాశ్రమంబులకుఁ బోఁబనిచి,

1. ఇట్టిచోట్ల ప్రాసాక్షరమునుబట్టి 'పాదములేవేని లుప్తములైయుండునేమో' యను సందేహమునకువీలున్నను, పూర్వాపరార్థసందర్భములు సరిపోవుటచే, నొక ప్రాసమును కవి మఱచెననుటకును అవకాశమున్నది.

కరచతుష్టయమున ఘనశంఖ చక్ర
వరగదా నందక వ్రాతంబు వెలుఁగఁ,
బ్రాతరంభోజాప్తుభాతిఁ గిరీట
మాతతకాంతుల నమరి దీపింపఁ,
దొలఁగక రవియుఁ జంద్రుఁడు ప్రకాశమునఁ
దెలివొంది కనులనుద్దీప్తిఁ బొల్పెసగ,
నమలినపీతాంబరాంచలద్వయము
కమనీయగతి రెండుగడలఁ దూఁగాడ,
హార కిరీట హేమాంబ రాభరణ
చారుభూషణ విభాచ్ఛటలుశోభిల్ల,
ఫణికులేశ్వర యక్షపతులు సద్భక్తి
మణిమయచ్ఛత్రయుగ్మము ధరింప,
నెమ్మి నీశానుండు నిర్జరేశ్వరుఁడు
ప్రమ్మి ముందఱ బరాబరిసేసి నడువ,
వరుణదేవుఁడు గంధవహుఁడుఁ గా [1] లూఁది
వరుసతోడుత నాలవట్టముల్ వైవఁ,
బ్రకటించి యముఁడును రాక్షసేశ్వరుఁడు
[2] నకుటిలమతితో జయముపెట్టుచుండ,
నరవిందసంభవుం డర్థిమై వెనుక
గురుతరభక్తిమైఁ గొలిచి యేతేర,
నుగ్రతేజులు ప్రతాపోగ్రమానసులు
నిగ్రహానుగ్రహనిపుణులౌ మునులు,
ఘనయశులైన కింకరులసంఖ్యములు
నెనసినభక్తిమై నెనసి సేవింప,
బ్రహ్మాండచయములఁ బాలించునట్టి
జిహ్మగశాయి యాశ్రితరక్షకోటికి

1. కాలాది. 2. సకుటిలమతితోడ జయపెట్టుచుండ. (మా)

సంచితలీల దుగ్ధాంభోధికడకు
నేంచేయఁగాఁ, గాంచి వెస నబ్ధిరాజు
తడయక యాచక్రధరునకు నొసగ
వడి నర్ఘ్యపాద్యముల్ వరుసతోఁ గొనుచు
నెదురేఁగి పూజింప, నెలమి నాహరియు
ముదముతోఁగొని యాసముద్రమన్నించె.

బృహస్పతి రాయబారము

అయ్యవసరమున, నట బృహస్పతియుఁ
జయ్యన నేఁగి యుజ్జ్వలనీతిశాలి
బలి కాలకేయోగ్ర బాష్కల భీమ
[1] నల విప్రజిత్ శకంధర తీవ్ర నముచి
పనస బిడాల శంబర శతమాయు
లనువారు మొదలైనయసురనాయకులఁ
బొడగాంచుటయును, నప్పుడు వారలెల్ల
నుడుగనిభక్తిఁ బ్రత్యుత్థితులగుచు :
"నఘచరిత్ర, నీయరుదెంచినట్టి
పనియేమి? దయ మాకుఁ బస నానతీవె!"
నావుడు, నాదైత్యనాథులతోడ
నావిబుధాచార్యుఁ డనియె నేర్పసగ :
"అమరవల్లభుఁడు మీయందఱితోడ
సముచితముగఁ గూడి చరియింపఁదలఁచి,
పవిపాణి మీతోడఁ బలుకుమన్నట్టి
వివరంబు చెప్పెద ; వినుఁడు మీరెల్ల :
'తాము మేమును నన్నదమ్ములమయ్యు
నీమాడ్కి నన్యోన్య మీసుగానేల!
[2] జగతి నేప్రొద్దొ గోచారాన మనకు
జగడంబువచ్చినఁ జనునెపాయంగ!

---

1. నలివిప్రజిత్తశకంధర, 2. జగతిపై బ్రొద్దు గోచరమున మనకు. (మూ)

నుభయవాదులముఁ గూడియుండిన, మనకుఁ
ద్రిభువనంబుల నెదిరింపంగఁగలరె!
యొనరంగ మనమెల్ల నొక్కటై దివిజ
దనుజ భటాళిచేఁ దడయక యిపుడు
తోయధిమథియింప దొరకును నమృత;
మాయమృతముఁ ద్రావునంతనె మనము
చావును, దెవులును, జరయును, నెవ్వి
భావింపఁగా రాక భాసిల్లఁగలము.
మా యొగ్గులేమియు మదిలోన నిడక
యీయెడ మీరెల్ల నీకార్యమునకు
....
....
కించిత్తు మేలును గీడును లేదు!
పంచుక యనుభవింపఁగఁ గీర్తిగలుగు.'
నని చెప్పి పుత్తెంచె; నదియునుఁగాక,
యెనయంగ మీరెల్ల నేకరూపమున
వినుఁడు నా మాట; యీవిధమున నడున
ననుకూలమై వచ్చు నన్ని కార్యములు."
నని, వారు పల్కినయందులకెల్ల
మొనసి ప్రత్యుత్తరంబులు చెప్పి తీర్చి,
యొడఁబర్చి నా వేల్పుటొజ్జలపల్కు
కడు నిశ్చయించి, 'యౌఁగాక' ని, యపుడు
బహుదైత్యదానవపటలితోఁగూడి,
మహి పెల్లగిల్ల నమర్త్యారివరులు
నడిచిరి తమకు మున్నను వొందుచోటు
పొడగానక; ట్లపో భువనంబులోన!
ఈరీతి నాదానవేంద్రులసేన
దారుణగతి నబ్ధితటమునకరుగ,

నత్తఱి సురలు నయ్యసురులుఁ గదిసి,
క్రొత్తగాఁ బరిరంభ కుశలప్రసంగ
వందన ప్రియవచో వ్యాపారలీలఁ
గ్రందుగాఁ జెలఁగి యుక్కటహర్షులైరి.
అప్పుడు హరియు, బ్రహ్మయు, సురాసురులు
నొప్పుగా మంథాద్రియొద్దకు నడచి.

సముద్రమథనము.

రయ్యెడ విష్ణుండు నంబుజాసనుఁడుఁ
జయ్యన నమ్మహాచలము భేదించి,
శేషుననుగ్రహించిన నాతఁడలరి,
భీషణతరమైన పృథివీధరంబు
నతిసత్త్వయుతి దీర్ఘమైన పుచ్ఛమున
వితతంబుగాఁ జెల్లు వేష్టించి పట్టి,
పెకలించె; నప్పుడు ఫెళఫెళధ్వనుల
సకలజగంబులుఁ జలియించి చెదరె.
నప్పర్వతము పాఁతునందుఁ గన్పట్టి
తప్పక సప్తపాతాళంబు దోఁచె.
ఆరీతి శేషుఁ డయ్యచలము గొత్తుటయు,
నారూఢి దివిజులు నసురులుఁ గూడి
తడయక దాల్చుసత్త్వము గానకున్న
యెడ, వారిజవసత్త్వమెల్లఁ దూలుటయు,
వారలకపుడు సత్త్వంబును జవము
నారాయణుండు సన్మతిఁ గృప సేయుఁ,
బొలిచి వారతిరయంబున నద్రిఁ దెచ్చి
జలనిధిలోన భీషణభంగి వైవ,
గుభులుగుభుల్లను ఘోషంబుతోడ
రభసంబుమై శిఖరంబుల వ్రేళ్ల

వెసఁ బెక్కుఁ జనయించి[1] వివిధవృత్తములు
పసచూపి నాకాశభాగంబునందు.
అత్తఱి వాసుకి నన్నగంబునకుఁ
దత్తరంబునఁ దరిత్రాడుగాఁ జుట్టి,
యమరులు పుచ్ఛంబు, నసురనాయకులుఁ
సముదగ్రగతి ఫణాజాలంబుఁ బట్టి,
యుఱుగనిక్కడఁకతోఁ నొండొయఁగికొని
వడి సముత్సాహదుర్వారులై తరువ,
నాధారహీనమై యప్పుడామథన
భూధరేంద్రము బుడబుడరవముతోడ
నడఁకి పాతాళంబునకుఁ గ్రుంగిపోవ
నడరి విష్ణుఁడు కూర్మమై యదదాల్చె.
అతులప్రమోదులై యమరదానవులు
ధృతి నంబురాశి మథించునవ్వేళ,
శరనిధి మథనఘోషము నింగిముట్టి
యురుతరమగు భార మూర్వికిఁబుట్టె.
సురవిద్విషామర స్తోమహూర్భటములఁ
బరుస నాశామదావళములు [2] మ్రొగ్గె.
గరిమతోఁ మథనవేగంబున, నెగసి
యురవడి దట్టమై యుదకబిందువులు
నెఱసికప్పిన, రశ్మి నిగుడఁగ లేక
పరఁగ భానుఁడు మాఁగువడి మింట నిలిచె;
పొలుచు వాసుకి మొగంబునఁ బొగల్ వెడలె;
నిలువక మంటలునిగుడి మిన్నంటెఁ;
దగ జవంబులు మాని దనుజగీర్వాణు
లగణితవిషవహ్ని కతిభీతులైరి.

1. విశద. 2. మ్రోగె (మూ).

అప్పుడు గనుఁగొని యార్తసంరక్షుఁ
డప్పురుషోత్తముఁ డమరదైత్యులకు
నతిజవసత్వంబు లగ్గలఁబొసగ,

హాలాహలోత్పత్తి

ధృతిమీఱి యప్పుడు దేవసంఘంబు
లాదానవులకంటె నధికసత్వంబు
తోఁ ద్రచ్చుటయు, వారిదోర్బలాటోప
భీకరమథన సంభృత దివ్యమాన
లోకభయంకర రాలోల విశాల
తర విస్ఫులింగోగ్ర దర్పిత [1]జ్వాల
లురుతరంబుగ మండి యుడువీథినిండి
దొక్కట జగములాహుతిఁగొనఁజాలు
నక్కాలకూటమహాగరళంబు
బలువిడి ప్రభవించి పఱతేరఁ జూచి,
నలుఁగడ దేవదానవులెల్ల బ్రమసి
పాఱంగ, నప్పు డాపన్నగశాయి
వారలతో నొక్కవాక్యమిట్లనియె :
" వెఱవకుఁ, డిప్పు డీవిషవహ్ని భయము
కఱకంఠుచేఁగాని కడతేఱిపోదు ;
చని, యుమ్మహాదేవు శరణంబు వేఁడుఁ. "
డనిన, బ్రహ్మయును దేవాసురావలియుఁ
గడువేగ రజతనగంబున కేఁగ,
[2]..........................
....
గజకర్ణ శార్దూలకర్ణాశ్వకర్ణ
విజయ ఘంటాకర్ణ విమలగోకర్ణ

1. జ్ఞాన. (మూ) 2. గ్రంథపాతమైయుండును.

లాదిగా బలసి సద్దైశ్వర్యలీల
నాదిప్రమథగణేంద్రావలి గొలువ,
పీఠేశ షణ్ముఖ విఘ్నేశ్వరులును
జేం సన్నుతిసేయఁ, జెలువొప్ప మునులు
సనకసనందన సంయమీశ్వరులు
ననుఁగులై నిజహృదయాబ్జముల్ పూన్ప,
నుపమన్యు వామదేవ పవిత్రపాణి
కపిల కణ్వాగస్త్య కౌశిక సుబల
శ్వేత దధీచి వశిష్ఠ కణ్వాత్రి
గౌత మాంగీరస కశ్యప నీల
మాండవ్య హారీత మార్కండేయ పులహ
శాండిల్య వత్స కుత్స పులస్తి శక్తి
బాదరాయణ భృగు భగ దాల్భ్య సురశి
లాద మాద్గల్య పర్ణాద శాకల్య
గర్గ శౌనక చతుష్కర్ణ మృకండు
భార్గ వాంగిరస విభాండక శునక
మైత్రేయ బల్లకి మంకణ చ్యవన
మిత్రావరుణ నార దాత్రి సావర్ణ
పైల సుమంతు సుబ్రహ్మణ్య మంద
పాల సుమిత్ర రైభ్యక సత్య సుమహా
పర్వత జైమిని పౌలస్త్య గార్గ్య
[1] దుర్వాసుఁ డాదిగాఁ దొడరిసంయములు
వెలయు నాశీర్వాద వేదనాదముల
నలరుచు సంతంత నలిఁ గీర్తిసేయు,
సుర నర దనుజు లచ్చుగ సిద్ధ సాధ్య
గరుడ గంధ ర్వోరగప్రకరంబు,

---

1. పూర్వపుటలోని "గజకర్ణ" మొదలు ఇంతవఱకు బసవపురాణములోని గ్రంథము. గ్రంథకర్త దానిని అనువదించియుండును.

ద్వాదశాదిత్యులు, వసు రుద్ర [1]సంఘ,
మాదినవబ్రహ్మ, లష్టవసువులుఁ,
దుంబుర నారదాదులును గీతాప్ర
తంబుల నెయ్యంబుడసర నోలార్పఁ
గడువేగమునఁ జోయి, శిలజభవాదు
లడరు వేడుకఁ గొలువై యున్న శంభుఁ
గనుఁగొని, ప్రణమిల్లి, కరములు మొగిచి
వినుతించి : "శంకర, విశ్వ, లోకేశ,
అభయంబు గౌరీశ ! యభయంబు దేవ !
అభయంబు ఫాలాక్ష ! యభయంబు రుద్ర !
అభయంబు సురవరార్చిత పాదపీఠ !
అభయంబు [2]సూర్యచంద్రాగ్ని లోచనుఁడ !
కాలకూటోదగ్ర గరళాగ్నివలనఁ
జాలభీతిల్లి నీశరణుచొచ్చితిమి.
అమ్మహావిషవహ్ని నడఁగించి, కరుణ
మమ్ము రక్షింపుము మదనసంహార !"
అని యార్తులగు వారి కభయంబు లిచ్చి,
మనసిజారియు సభామధ్యంబు వెడలి,
క్రొన్నెల మకుటంబుకొనఁ జెన్ను మీఱ,
మిన్నేఱు జడలలో మేకొని తూలఁ,
బేరురంబున సర్పవేషు నర్తింప,
గారవంబున [3]సర్పకటకంబు లమరఁ,
బూసి భస్మంపుమైపూఁత రాగిల్ల,
మానిత సింహచర్మము కటినమర,
నతినమున్నత వృషభారూఢుఁడగుచుఁ,
దతధ్భంగిఁ బ్రమథులు తన్ జేరికొలువ

1. సంఖ్య-లా. 2. శశిరవి యగ్నిలోచనుఁడ. 3. సప్త. (మూ)

విచ్చేసి, యంబికావిభుఁ డుగ్రభంగి
వచ్చునాగరళంబువలను వీక్షించి,
నవ్వుచు నప్పుడు నతపాణిపద్మ
మవ్విషమునకెదురుగనట్లు చాఁపఁ,
బరికించి విరిదమ్మిపై వ్రాలు తేఁటి
కరణిఁ దద్విషము తత్కరముపై వ్రాలె.
అంగజాంతకుఁ డప్పు డవ్విషానలము
నంగదఁగబళించి యుడగిమ్రింగుటయు,
భువనంబులలరె; నప్పుడు వారలెల్ల
శివుఁ బ్రశంసించిరి చెలఁగి కల్మాఘు.
అవలీల వెండియు నసురులు సురలు
జవముదీపింప నాజలరాశిఁదరువ,

ఐరావతాద్యుత్పత్తి

సురపతిప్రముఖులు చూచి మోదింప,
గరిమతో నప్సరల్ గనుపట్టె; రంత
నైరావతము, దేవహయమును, గల్ప
భూరుహపంచకంబును, సుధాకరుఁడుఁ
ద్రిదశేంద్రధేనువు, దివిజరత్నంబు
ముదముతోఁ గౌస్తుభంబును దోడుతోడ
నుదయించె; హరికృపనొందినవారి
కొదవుసంపద లిప్పుడొదవినకరణి.
పొరిది శృంగారవిస్ఫురణ రెట్టించి,
కరమునఁ బూదండఁగడఁకఁ ధరించి,
కరుణారసం బర్థిఁ గనులధరించి,
. . . .
పాలిండ్లకొలుపుగాఁ బైఁట గీలించి,
లీలఁ జేదలమొరాలించి లాలించి,

నవనిధానములు నున్నతిఁగొల్వ మించి,
భువనంబులెల్ల నప్పుడు వెలిఁగించి,
లాలిత జఘనవిలాస సంపత్తి
నై లక్ష్మియుదయించి యబ్జాక్షుఁగాంచి,
మందస్మితోత్సాహమండలి వెలయ
నిందిర యవ్విష్ణు నెమ్మితోఁజేరి,
బింకంపుఁబ్రియమును బ్రేమయు నొలయ
నంకురింపఁగ రెప్పలల్లార్చి చేరి,
తనచేతి మందారదామ మాదటను
ననువార నద్దేవునఱుత వేయుటయుఁ,
జెలువారె నీలాద్రిశిఖరంబుఁజుట్టి
మలసిన తారకామాలికకరణి.
అంత వాణియు, గిరిజా, [1] శచి, దేవ
కాంతలు, దానవాంగన లటుచూచి
భాసిల్లఁ గళ్యాణపాటఁ బాడుచును
సేసలువెట్టి రూర్జితవైభవమున.
శూలియు నాత్మచూలియు నొక్క-
చో లీలఁ బంకజాక్షుని డాసియుండ,
నావరోధీశ్వరు [2] ఁ డమలోదకముల
నాపద్మనేత్రు పాదాబ్జముల్గడిగి,
యమరగురుఁడు కన్యావరణంబు
క్రమముతోఁ బఠియింపఁగా ధారవోసె.
అటమీఁద శోభనవ్యాపారమెల్లఁ
బటుభంగితోఁ గొదవడక సాగంగ,
గురులీల నాజగద్గురులవివాహ
మరుదార భువనత్రయాధారమయ్యె.
ఆమాధవునకుఁ దోయధివల్లభుండు
భామనోహర కౌస్తుభాభరణ మొసగె.

1. శచీదేవి. 2. నమరలోకముల. (మూ)

అచ్చరల్, సురధేను, నైరావతంబు,
నుచ్చైశ్శ్రవంబు, దివ్యోర్వీజములును,
చింతామణియు సురశేఖరుకొసగె.
[1]నంతఁ ద్రిమూర్తులు నబ్ధినిఁబొగడ,
నయ్యెడఁ బ్రమథు లొయ్యనరాఁగ, హరుఁడు
చయ్యన విష్ణుకంజాతసంభవుల
వీడ్కొని, సురలెల్ల వినుతించిమ్రొక్క
వేడ్కతో నేఁగె నవ్వెండికొండకును.

అమృతోత్పత్తి

వెండియుఁ దరువ, నవ్వుదధిమధ్యమున
నుండి ధన్వంతరి యురుకాంతిశాలి
ఘనతరంబగుసుధాకలశంబు చేతఁ
గొని రాఁగఁ, జూచి రక్షోనాథులెల్లఁ :
“ కలిగిన వస్తుసంఘములెల్లఁ దారె
బలువిడిఁ బాఱరె పాళ్లు గైకొనియు !
నిదియైన మనము గ్రహింత; ” మటంచుఁ
గుదిసి తత్కలశంబు గొనిరింపుతోడ.
అప్పుడు వెఱఁగు నత్యంతదైన్యంబు
గప్పి, నిశ్చేష్ట మొగంబులువాంచి
యున్న దివ్యుల వారి ‘ మోదకుం ’ డనుచుఁ,
గ్రన్నన మాయాప్రకారసంవేది
యొక్కకృత్రిమరూప మొనరు వధూటిఁ
దక్కకకల్పింపఁ[2] దలఁచి, తాఁ గాంతిఁ
[3]బొలుచు మోహనరూపమును, విభ్రమంబుఁ
దళుకొత్తఁ[4] జక్కఁ గాంతారూపుదాల్చి,

---

1. అంతఁ ద్రిమూర్తులు నబ్ధులు సురలు_నయ్యెడఁ బ్రమథు లెయ్యెడహరుండు,
2. తనరు తత్కాంతి. 3. గలిగి. 4. చక్రి. (మూ)

పయ్యెద వెడఁజారి పాలిండ్లుదోప,
నొయ్యారికచభార మొయ్యొయ్యఁగదలఁ,
జరణనూపురములు ఝణఝణమ్రోయ,
గరిమతో రత్నమేఖలమాల పొలయఁ,
దనుజూచి దివిజులు దనుజులు మతుల
నెనసిన భ్రమఁ జేష్ట [1] లేది యాత్రింప,
నల్లనల్లన దానవావలిఁజేరి
పల్లవాధర మృదుభాష నిట్లనియె:
"వీరదానవులార, వినుఁడు మీలోన
నీరీతి నపనమ్మికేటికి [2] విడుఁడు ;
తడయక, యీయమృతంబు నాచేత
నిడుఁడు ; నేఁబంచెద నెలమినేర్పొదవ.
నేనువడ్డించిన నెవరు మాటాడఁ
గా నోరులాడునె! కడఁకతో మీకు
వెడ్డుమీఱఁగ, మాఱువేడకయుండ,
వడ్డింతుఁ ; గరలాఘవంబు గన్గొనుఁడు ;
తెం." డన్న, నప్పుడు దేవతారాతి
మండలి యమ్మాయమగువమాటలకు :

....

"[3] జన నిరో, జవదాఁటఁజాలము నేము ;
వనిత, నీవేరీతి వడ్డించితేని
మనముల నదియెల్ల మాకుసమ్మతము
కొ." మ్మ ని యమృతంపుఁగుండ నిచ్చుటయుఁ,
గొమ్మ సంప్రీతిఁగైకొని చేతఁబూని :
"బంతిసాగుఁడు దేవపతులు దానవులు ;
వరుసతోఁ దరువాతవచ్చి వడ్డింతు".

1. లేది. 2. వినుఁడు. 3. జవరాని. (మూ)

ననుకాంతపలుకుల కమరులుఁ బుణ్య
జనులును బంతులై సాఁగికూర్చుండ,
నమరేంద్రుఁడాదిగా నమరదిక్పాల
సమితికి, సకల నిర్జర సంఘములకుఁ,
గడఁగి కుత్తుకబంటిగాఁగ నయ్యమృత
మొడవక యెంతయు నిడుచు నే తేరఁ,
గని రాహువనువాఁడు గ్రక్కున నమర
తనుయుక్తుఁడై దేవతాకోటిలోన
ననువారఁగూర్చుండి యమృతంబుఁద్రావఁ,
గని, సుధాకరుఁడును గమలమిత్రుఁడును
దానవారాతికిఁ దద్విధంబెల్లఁ
బూనిచెప్పుటయు, నప్పురుషోత్తముండు
గనుఁగొని సుధ కుత్తుకకుఁబోకమున్న
తనచక్రమున రాహుతలఁ ద్రుంచివైచె.
సోలవక యమృతంబు సోఁకుటఁజేసి
తల వృద్ధిపొంది తత్తనువుర్విఁబడియె.
అదియాదిగా, రాహు వర్కేందువులకు
వదలక శత్రువై వర్తించుచుండె.
అసురులు తమచేతియమృత మీభంగి
విసువక విష్ణుండు విబుధులకిడిన,
నలుకదీపింపంగ నతికోపులగుచు
బలియులై బలిముఖ్యబహుదైత్యపతులు :
"ఓసురలార, మమ్ముఱకరప్పించి
బాసదప్పఁగ మీకుఁ బాడియె తలఁప !
నన్నియులెస్సాయె ! నందుకేమాయెఁ !
బన్నుగా మావంక పాపంబులేదు.
బీరంబుగా నాజిఁ బ్రీతిఁ గాలూఁది
పోరాడుఁ ; డిట్టట్టు పోనీయమింక.

సురాసుర సమరము

ననుచుఁ గోపాటోప మందందపొలయ,
ఘనబాహుశౌర్య హుంకారంబు లడర,
రథ రథ్య సుభట వారణముఖ్య చటుల
పృథు [1] ల పదాహతిఁ బృథివి గంపింపఁ,
బణవ భేరీ దివ్యపటహాది వాద్య
రణనచే నాశాంతరంబులు వ్రయ్యఁ,
జండ [2] నిశాత భీషణ హేతిచయము
మండుచు భానుబింబముఁ గప్పివాఱి,
దారుణసింహనాదములచే నభము
బూరటిల్లఁగ, రయంబునఁ గిట్టి కినిసి,
శర శూల తోమర శక్తి శార్ఙ్గయు
పరశు గదాంకుశ ప్రాసాగ్ర ముసల
భిండివాలముల నాభీలసంరంభ
చండాంశులగుచు నిర్జరులఁ దాఁకుటయు,
వారును గడఁగి దుర్వారప్రతాప
సారులై పోరాడుసమయంబునందుఁ
గుదియక శరముల గుదులుగ్రుచ్చియును,
మదమున గదలచే మడియమోఁదియును,
జదియంగ గజములచేతఁ ద్రొక్కించి
బెదరిపాఱఁగఁ గడుబిట్టదల్చియును,
గడలచే గ్రుచ్చి యాకసమున కెత్తి
నడుములు దునియంగ నఱికివైచియును,
బిడికిటిపోట్లను [3] బిమ్మిటి గొలిపి
తడఁబడ ముసలఘాతముల నొంచియును,
అంకుశంబుల గుండె లగలఁదీసియును,
డొంకెనపోటుల డొల్లదీసియును,

1. రావశాహావ. 2. నిశాటహోషణ, 3. బిమ్మట. (మూ)

అతులితోజ్జ్వల శిలాహతులఁ జాపియును,
ధృతి శూలశక్తులఁ దొసరఁ గూల్చియును,
ప్రాసఘాతములచేఁ బ్రాణముల్ గొనియు,
నీసునఁ గుంతాల నెదిరి మోఁదియును,
భిండివాలములచే బీరుమాన్పియును,
దండితోమరముల ధరణిఁ గూల్చియును,
అదటుతో నుభయసైన్యంబులవారుఁ
గదనంబు మిగులభీకరముగాఁ జేయ,
సప్పుడు బలము ధైర్యంబు జవంబు
తప్పక పోదవిన దనుజయూథంబు
లరవాయిగొనక యమరయూథంబుఁ
దఱిమిన, వార లెంతయు బలంబెడలి,
కష్ట [1] దుష్టావస్థఁ గనుభీతిఁబొంది
యష్టదిక్కులకును నటు పాఱిపోవఁ,
బరవశంబున మీఱిపాఱెడు సేన
వెలువకుండని భేరివేయించి, కడఁకఁ
బురుహూత శిఖి యమ పుణ్యజనేశ
వరుణ మారుత ధనేశ్వర వృషధ్వజులు
చలముతోఁ గరి మేష సైరిభ మనుజ
జలచర మృగ హయోక్షములపై నెక్కి,
తనరంగ బలశక్తి దండ కౌక్షేయ
ఘనపాశ కేతు ముద్గర కుఠారములు
ధరియించి, దనుజయూథంబుపైఁ గదిసి
దురమున నొప్పంగఁ, దూలి దానవుల
వారెల్ల నెదురనిల్వఁగలేక భీతిఁ
బాఱంగ, నిజసైన్యపటలి నీక్షించి
బల భీమ శతమాయ జంభుల నముచి
నల కాలకేయ కంధరులుగ్రులగుచు

1. దురావస్థ. (మూ)

సురవడి ననిసేయుచున్న దిక్పతులఁ
యరదంబులెదురుగా నడరి తోలించి,
పఱచుసేనలఁ గూడఁబఱచి, [2] ధైర్యంబు
మెఱయఁ గొండలఁగప్పు మేఘంబులట్లు
లలితోగ్ర దృఢ ముష్టిలాఘవలక్ష్య
బలశౌర్యములు మీఱ బాణజాలములఁ
గప్పి, స్రుక్కించి, యఖండశౌర్యమ్ము
లుప్పతిల్లఁగ నింగియుదరఁ బెల్లార్చి,
యంతటఁబోవక యమరవల్లభుని
దంతితోఁగూడ మదంబుదక్కించి,
యనలుఁ బొట్టేటితో నదరంటఁదోలి,
యెనుబోఁతుతో యము నేఁపుదూలించి,
నరునితో నిరృతిమానము తూలపుచ్చి,
వరుణు నక్రంబుతో వడిఁబాఱఁదోలి,
పవమాను నిఱ్ఱితోఁ బట్టిభంగించి,
తవిలి యశ్వమ్ముతో ధనదునిఁబఱపి,
యెద్దుతో నీశాను నేపడఁగించి,
యద్దెసఁజిక్కిన యమరులఁజదుప
గర్వితులైన రాక్షసులతో ననికి
నోర్వక వెసఁ బాఱుచున్నయావేళ
నమరులఁజూచి, దయాగుణోల్లాస
మమర 'నోడకుఁ' డని యభయంబులిచ్చి,
చక్రంబు నురుదివ్య శర చాపములను
విక్రమంబునఁ బూని, విమతులు చెదర,
నతి [2] కుపితాత్ములై యసురవర్గంబు
[3] సంహార మొనరింప, సకలరాక్షసులు
విహ్వలులై పాఱి విమథిలోఁబడిరి.

---

1. సైన్యంబు. 2. కుటిలాత్ములై. (మూ). 3. "నరనారాయణులు" అను కర్తృపదము అధ్యాహారము.

ఆవేళ బ్రహ్మయు, నమరసంఘంబు,
నావీరవరుల నారాయణు నరునిఁ
బలుతెఱంగులఁ బ్రీతిఁ బ్రస్తుతిచేసి;
రెలమితో భువనంబు లెంతయు నలరె.
అమరు లప్పుడు ప్రమోదాత్ములై మించి.
రమర శేషుఁడు మంథరావనీధరముఁ
గొనిపోయి, తొల్లింటికుదురుపట్టునను
యనువార నిలిపె సత్వాన్వితుండగుచు.
అయ్యెడ, సురలెల్ల నాసుధారసము
చయ్యన మంథరాచలమున దాఁచి,
కడుజతనంబునఁ గావలిపెట్టి,
తడయక యా రమాధవుని సేవించి
నడవ, నద్దేవుఁ డున్నతవైభవమ్ము
పొడమఁగ వైకుంఠపురమునకేఁగి,
యరయ నబ్జజ సురేంద్రాదులనెల్లఁ
బురడించి నిజపురంబులకుఁ బోఁబనిచి,
మానుగా శ్రీవధూమణితోడఁ గూడి
పూని లోకంబు లింపుగనేలుచుండె.
అజుఁ డంతఁ దనదు [1] సత్యలోకమునకు (?)
నజితసౌఖ్యంబుతో నమరులుగొలువ,
విచ్చేసి, యమరులవీక్షించి, కరుణ
నచ్చుగా వేర్వేఱ నర్థి వీడ్కొలిపి,
శారదాసహితుఁడై సతతసౌఖ్యములు
మీఱ లోకములు నిర్మింపుచునుండె.
పరఁగ నింద్రుండు దిక్పతులెల్లఁగొలువఁ
దిరముగా నమరావతీపురికేఁగి,

1. సత్యా. (మా)

యకలంక శోభనాయతిఁ దొంటియట్లు
సకలసౌభాగ్యవిస్తారమై వెలయు
నమరావతీపురి నభిషిక్తుఁడగుచుఁ,
గమనీయ భోగసౌఖ్యంబులచేత
నలఘుసంతోషుఁడై యఖిలదిక్పతులఁ
బొలుపార నిజపురంబులకు వీడ్కొలిపి,
పౌలోమియును దాను భాసిల్లఁగూడి
లీలతో దివము పాలింపుచునుండె.

కద్రూవినత లుచ్చైశ్శ్రవముఁ జూచుట

ఆరీతిఁ గలశాబ్ధియందుద్భవించి
భూరివిఖ్యాతితోఁ బొలుపొందునట్టి
వాసవతురగంబు వనరాశిపొంత
భాసురగతిఁ జరింపఁగ, నొక్కనాఁడు
వినత కద్రువయు సద్వినుతచారిత్ర
మున యథేచ్ఛావిహారమునఁ జరియింపఁ
దలఁచి, వేడుకమదిఁ దరుణులయ్యెడను
వెలయంగ సఖులు సేవింప, నుత్ఫుల్ల
కుసుమపరాగ సంకులలసద్భ్రమర
[1] కిసలయాహార కోకిలశుకధ్వనుల
వలనొప్పుచున్న యవ్వనిఁ గేళి వేడ్క
సలుపుచు, నొండొండ జలజలోచనలు
చతురతదీపింపఁ జయ్యనసరిగి,
క్షితి [2] నతిచేలంబు, జితకిల్బిషంబు,
గ్రావాశ్రయంబు, గీర్వాణాశ్రయంబు,
శ్రీవరు శయన సుస్థితి నివాసంబు,

1. విసరకాసారకోకిల. 2. పతిచెల్వంబు, (మూ)

నవనవరత్నజన్మప్రదేశంబు,
భువనసంస్తుత పుణ్యభువనాకరంబు,
క్రూరకర్కటసంఘ కుగ్రాహకంబు,
ఘోరాహి మకర [1]కుర్కుర దర్దురాది
యాదోన్వితంబు, మర్యాదాన్వితంబు
నై [2]దట్టమైన బృహత్తరంగముల
నొదవి, పెల్లొదవునయ్యుదకబిందువులు
[3]చదునైన ముత్యాలసరములు గాఁగఁ,
కమలంబులకు మూఁగు కండుతుమ్మెదలు
సముచిత నీల కేశంబులు గాఁగఁ,
[4]కలఁకమైఁబొదలు చొక్కంబైన నురువు
పొలుపైన వెలిపట్టుపుట్టంబు గాఁగఁ,
కడఁకతో వాహినీకాంతలు దన్నుఁ
గడునెయ్యమునఁగొల్వ గంభీరయుక్తిఁ
దనరు నంభోరాశితటమున మెలఁగు
వననిధిజనిత గీర్వాణహయంబుఁ
గని, చోద్యమంది, యాకద్రువ వినతఁ
గనుఁగొని పల్కెను గర్వవాక్యముల:
"అల్లదె! చూచితె! యశ్వరత్నంబు;
తెల్లచంద్రికఁ దెగడు దేహంబుతోడ
లాలితంబైన వాలప్రదేశమున
నీలమైయున్నది నెఱిఁజూడు". మనినఁ
గనుఁగొని, నవ్వి, యాకద్రువతోడ
వినత యిట్లనియెఁ బ్రవీణతతోడ:
"ఏ తెఱంగునఁజూచితే తురంగంబు!
బ్రాఁతియైఁ దారహారంబులపొలుపు,

1. దుర్దురు. 2. దట్టమై ద్రుమాంతరంగములను. 3. చదురులై.
4. కదలమై. (మా)

హార పటీర నీహార మరాళ
శారదా నారద చంద్రికాకాంతిఁ
గైకొని, నిష్కళంకంబగు మేన
నేక్రియ నల్పు! నీవెక్కుడగంటి!”
వనవిని, కద్రువ యప్పు డావినతఁ
గనుఁగొని మఱియుఁ దక్కక యిట్టులనియెఁ:
“ తెలిఁగన్నుఁదోయిఁ జెందినయట్టి నలుపు
పోలుపున, శశి మేనఁబుట్టినకందు
లాగున, నీలవాలము శుభ్రతనువు
బాగుమీఱినయది పలుకులేమిటికి!
సొలవక నిజముగాఁ జూచి, వాలమున
నలుపులేదని నీవు నాతోడ నొక్క
పన్నిదం బాడుము పంతంబుతోడ;
నున్న మాటలునుగా వోడఁ బాటుమనకు ”.
ననవుడుఁ బ్రియమంది, యప్పుడవ్వినత
తనమాట గెలుపు తథ్యంబనికడఁగి:
‘పడఁతి, నీచెప్పిన పన్నిదంబునకు
నోడఁబడియెద ’. నన్న నుదరికద్రువయు:
‘లలితాంగి, హయము వాలము శుభ్రమైనఁ
దలఁగక యే నీకు దాసినౌదాన;
నలుపుగల్గిన యేని నాదాసివగుము;
తలకొంటి; నీమాటఁ దప్పకు ’. మనిన
నట్లకానోడఁబడి, యప్పుడావినత:
‘యట్లైన నచ్చోటికరిగి యాహయముఁ
గదిసి వీక్షింతముగాక ర. ’ మ్మనినఁ,
జెదరక దానివీక్షించి యిట్లనియె:
‘వేఁడిమిమందమై వెలుఁగుభానుండు
వాఁడి యస్తాద్రిపై వ్రాలుచున్నాఁడు;

గావున నిది వేళగాదు ; వే మఱఁడి
పోవుటమేల యీప్రొద్దున ; కింకఁ
బోదముర.' మ్మని పొలఁతుకఁ గూడె
యాదట నింటికినరిగె నవ్వినత.
అంతలో సూర్యుండు నస్తాద్రికరుగ,
సంతసంబునుదక్క జలజసంఘంబు,
తమవల్లభుఁడు లేమిఁదలఁచి, యుల్లమున
[1] రమణేది కందినక్రమము దీపింప,
మూఁగినషట్పదంబులు లోనఁజిక్క
నాఁగుచు ముకుళించె నమరఁజిత్రముగ ;
తమమీఁదఁ జంద్రుఁడు దాడివచ్చుటయుఁ,
దమసామరారి యుద్ధముసేయఁదివిటి
వాఁడిముల్కులతోడ వరబాణసమితి
పోఁడిగాఁగూర్చిన పొలుపుదీపింప.
'పగలెల్లఁదిరిగి మాపటి కస్తశిఖరిఁ
దగఁ బ్రవేశించెఁ బతంగుఁడు ; మనము
నతని పేరిటివార ; మటుగాన, దిరుగ
మతముగా ;' దని గూండ్ల మఱి పక్షులడఁగె.
'కద్రువకిష్టంబుగా వాలదీప్తి
ముద్రించి నాపెంపు మునుమిడిచూపి,
వినతనోడించెద వేవేగఁ బోయి'
అనివచ్చెనోయన, నంధకారంబు
కడుదట్టమై యుర్విగదిసి యేతెంచె.
'తడయక ద్విజరాజు తగఁ బూర్వశైల
శృంగసింహాసనస్థితుఁడగు' ననుచుఁ
....

1. క్రమమేది. (మూ)

జనుదెంచి పొల్చినచందంబు దోప
వినువీథిఁ జుక్కలు వెలుఁగుచునుండె.
'వినతగన్గొను వేళ విబుధహయంబు
గనుపట్టియుండె నీక్రమమునఁ' ననుచుఁ
బూర్వదిక్కాంత నేర్పున రచియించి
పర్వఁజూపిన మంచుపగిది, కళంకు
వెరసి చంద్రిక మింటఁ బేరి సొంపెక్కె.
విరహులహృదయంబు వేఁడెడిమంట,
యలచకోరంబుల యామనిపంట,
కొలఁది నొక్కటఁ గళల్ [1]గూర్చుచుదంట,
యీశుజూటంబుపై నేప్రొద్దు నుంట,
భాసిల్లు నలపంచబాణుని గంట
చంద్రుఁడు పొడిచె దిక్చక్రంబు వెలుఁగ
సాంద్ర నిర్మలతరజలధి యుప్పొంగ.
యామినీకాంత సాయంకాలవేళఁ
గామించి పొంచిన గాఢభూతంబు
విడుపింప వెన్నెలవిబూది మేనఁ
గడునొప్పఁగాఁ, గళంకపుఁదిలకంబు
నొనరంగఁ, బరివేషయోగపట్టియును
మునుమిడి నక్షత్రములసంకుపూస
లగణితంబుగఁ దాల్చి, యఖిలలోకములఁ
బొగడొందుచును జగత్పూజ్యుఁడై కళల
వృద్ధిఁబొందిన మంత్రవేదియై, భూప్ర-
సిద్ధుఁడై దగు మంత్రసిద్ధుఁడోయనఁగ,
బలువిడి నధికసంభ్రమ మగ్గలింపఁ
గలువలవిందు శీఘ్రంబున నెక్కె.

1. గూరడుతంట. (మూ)

కద్రూకృత కపటప్రయత్నము

అప్పుడు కద్రువ యాత్మసంభవులఁ
దప్పకపిలిచి యందఱితోడఁబలికె :
" తనయులుగల్గుట తల్లిదండ్రులకు
మును వారొనర్చినపుణ్యఫలంబు
లగు ; నైనఁ, దత్పుత్త్రు లతిబలశౌర్య
సుగుణగాంభీర్య విస్ఫురణరంజిల్లి
పితృమాతృభక్తిచేఁ బెంపొందిరేని,
సుతులని కొనియాడఁ జొప్పడు ; గాన,
వినుఁడు నే మిము వేఁడువిధము సర్వంబు
ఘనులు మీరందఱుఁ గడముట్ట నిపుడు.
నాతనూభవులార, నాగేంద్రులార,
మీతల్లి నేను నమ్మితి మిమ్మునొకటి ;
సకలరూపంబులఁ జరియింపనేర్తు ;
రొకచోట నల్లనై యుండరే పోయి !
అమరులు నసురులు నంభోధిఁద్రచ్చి,
యమితనిర్మలమైన హయముఁ బుట్టించి,
దాని నయ్యంభోధితటినుంచి పోవ,
నేనును, వినతయు, నిటప్రొద్దుపోక
సవతిపొత్తునఁగూడి చరియింపుచుండి,
రవిక్రుంకువేళ వారాశితీరమున
నట్టిశ్వేతాశ్వంబు నల్లంతఁజూచి,
యిట్టంటి వినతతో నే విచారించి :
' అల్లతెల్లని జవనాశ్వంబుతోఁక
[1] నల్లనై యుండెఁగా ! నవుఁగా లతాంగి !
యేఁగంటి ' ; ననిన, ' నిహీ ' యనినవ్వె :
' రాఁగదె పోదము రమణి, యచ్చటికి ;

1. నల్లనైయున్నది నవుగా లతాంగి. (మా)

నేకంటఁజూచితి ! వింటేదినలువు !
[1] నాకంటెనీకంటెనా ! కంటిఁదెలివి ’ !
అని పక్షిమాత నన్నాడినఁజూచి,
వినతతోఁ ‘ గల ’ దంటి, వినత ‘ లే ’ దనియె.
నంత : ‘ నేఁజూపెద ; నటు చూపకున్నఁ
బంతమాడెద ; నీకు బానిసనగుదు ;
చూపుము మఱి నీదుచుట్టఱికంబు
[2] జేపు ; వెన్డీయకు ; ప్రేయుముకరము ’.
అనిపన్నిదము వేసి, యటపోయిపోయి,
దినపతిక్రుంకుచోఁ దిరిగివచ్చితిమి.
అగునెల్లి జయమైన నపకీర్తియైన ;
నగుఁబాటు మాన్పరే ననుగటాక్షించి !
చని హయవాల మచ్చట నల్పుచేసి
చనుదెంతుమీరు ; వంచనచేయరేని
వినతకుదాసినై విహరింపవలయు ;
నెనయ నాకోర్కుల నీడేర్పరయ్య ! ”
అని వేఁడుకొనుటయు, [3] నాయకార్యంబు
నొనరింపనేరక యొఱగొడ్డమాడి,
తమకించి చూపులఁదమవక్రగతులఁ
దమరోషవిషములఁ దఱచుగాఁజూపి,
వెనుకొని యందఱువెఱఁగంది : ‘యిట్టి
పని యధర్మస్థితి భావించిచూడ ;
జామరో, యిటు నేయఁజనునె యెవ్వరికిఁ !
గ్రమమొప్ప నెచట ‘ ధర్మోజయం ’ బనుచుఁ
బలుకు వేదంబు లేర్పడ మున్నువినవె !
వలవదుతల్లి ! నీవాక్యంబు నేము

1. నాకంటెనీకంటె నాకంట దెలివి. 2. ప్రేపునేదీనియు ప్రేయుముకరము.
3. నభూర్వర్జశక్తి. (మా)

వలనేది చేయనివారము గాము.
తలపోయఁ గపటకృత్యంబులనేఁత
బలిమిమిక్కిలి యిహపరహానిసేయు '.
....
నని యధర్మంబున కందఱు నోడి
తనపంపుసేయక తగనూరకునికి
చూచి కద్రువ తనసుతులకిట్లనియె :
" నీచభావంబున నే నింక సవతి
దాసినై యుండుట తలపోయ మీకు
వాసితక్కువయు నెపంబునుగాదె!
అన్నదమ్ములు మీరలందఱు నిట్లు
మిన్నకుండిన నిటమీఁద నే నింక
నెవ్వరినడుగుదు! నెవ్వారుదీర్తు!
రెవ్వారు మీకంటె హితులు నాకెన్న.
నకట! వేవురఁగన్నయట్టినాకిప్పు
డొకఁడైన నీపని కొదవంగవలదె!
తొడఁబడ నొకకీడు దొడరినచోటఁ
దడవుసేయక దానిఁదప్పింపవలదె!
కైకొనిచేయుఁ డీకార్యమొక్కైన
నాకొఱ". కనుచు మానక వేఁడుకొనఁగ,
నప్పుడు తల్లితో ననిరి క్రమ్మఱను :
" దప్పులెన్నుటగాదు తల్లి, మాచిత్త
మొప్పదీపనిసేయ ; నుచితంబుగాదు ;
తప్పదు పాపంబు తలఁపంగమాకు.
నీకుఁబ్రియంబని నిజములుకల్ల
లేక్రియఁజేయుదు! మిది మాకుఁదగునె!"
అని యిట్లుపలుకుచు నందఱుఁగూడి
చనఁజనఁజూచి, యచ్చలమురెట్టింపఁ,

గరుణయించుక లేక కద్రువయలిగి:
" గురుకార్యవిముఖులు క్రూరులు మీరు
నాపుత్త్రులని నేను నమ్మితిఁగాక.
యీపొత్తు లేమెత్తునే మత్తులార!
జనమేజయుఁడు సేయు సర్పయాగమునఁ
బనివడి భస్మమై పడుదురుగాక ; "
అని శాపమిచ్చెఁ బాయక [1] పుత్త్రులకును.
ఘనతపఃఫలములు గడతేర, నపుడు
పెలుచ నీరీతి శపించిన, మదినిఁ
గలఁగి, యెంతయుభీతిఁ గర్కోటకుండు
శాపభయంబున సంప్రీతిదోప
నేపునఁ దల్లితో నిట్లనిపలికె:
'జనని, నీపంచినజాడ నేఁ బోయి
ఘనహయవాలభాగముఁ గప్పువాఁడఁ;
బెనఁగిచేసెద.' నన్నఁ బ్రియమంది యనుపఁ,
గొనకొని కర్కోటకుండేఁగి యపుడు
కామరూపమునఁ దురగమువాల మలమి,
రోమము ల్గడునీలరుచులఁ గావించి
కొనియుండె వేడ్కఁ గర్కోటకుం. డంతఁ,
గనుపట్టెఁ బూర్వదిక్కాంత భానునకు
మొనసి కానుక మొల్లమొగ్గలబంతి
ఘనముగాఁ జేసినగతి వేగుఁజుక్క.
పొడిచినశశికాంతిపొడుపు లోలోన
నడఁగంగఁ, గుముదంబు లంత ముడుంగ,
భీతిఁ జీఁకటి కకాపికలుగాఁ బాఱఁ,
బ్రీతి నిశాకాంత పెద్దకాలంబు

1. క్రూరులకును. (మా)

భోగింప రహిఁ జెడ్డ ముత్యంబులనఁగ
బాగైనమించులఁ బ్రబలక తార
లాగి నాకసమున నొండొండ యడఁగె.

. . . .

మొదలిగ్రహంబు, త్రిమూర్త్యాత్మకంబు,
చదువులముద్ద, శాస్త్రంబులపెద్ద,
కమలాప్తుఁ, డేకచక్రరథస్థితుండు,

. . . .

కాలచక్రం బవక్రతఁ ద్రిప్పుప్రోడ,

. . . .

పద్మరాగపుసానఁబట్టి కెంపెక్కె.

. . . .

అప్పుడు కద్రువ, యావినతయును,
నొప్పుగా గెలుపులొండొరులు [1] పేర్కొనుచుఁ
[2] దలరి, యాందోళచిత్తాకులత్వమున
జలనిధితీరభూస్థలికి వేవేగఁ
జని, డాసిచూడ, నుచ్చైశ్శ్రవంబపుడు
గొనకొని కర్కోటకునిమాయవలన
సితదేహమున మహాసితవాలమునను
సతులమైయుండెను ; అప్పుడావినత
లజ్జించి: "మిగులనేలా మాటలింక !
నొజ్జయై విధి నన్నునాగి నింతచేసె !
అలసి, యనూరుశాపాధిదైవతము
కొలఁది కద్రువకనుకూలమై మాయ
పన్ను టెనెఱుఁగక, పన్నిదంబాడి
విన్ననై పగలచే వేఁగంగవలసె."

1. వేడ్కొనుచు   2. తరలియాందోళచిత్తానుకూలమున. (మా)

నసితలవాంచి, తా నాకద్రువకును
గొనకొని సీతితోఁ గోరినపనులు
కాలూఁదనడలేక గైకొని మిగులఁ
దాలిమిఁజేయుచోఁ, [1] దరలెను బంచ
శతవత్సరములు. వేసటలేకయుండ,
మతిలోనఁ గౌతుకోన్మాదియై, యపుడు
పన్నగకులమాత పక్షీంద్రుమాత
నెన్నక పనిగొని యేలుచునుండె".
అని యిట్లు జనమేజయక్షితీశునకు
మునిచెప్పె నని చెప్ప మోదించి మునులు:
'అనఘాత్మ, తరువాతనైనవృత్తాంత
మనువొందఁజెప్పవే!' యని వేఁడుటయును,
సౌమిత్రినిక్షేప, సమరాంతచాప, (!)
రామ, గయాక్షేత్రరచనా విధిజ్ఞ,
శూద్రతపోవిఘ్న, సురకార్య [2] మగ్న,
యద్రీంద్ర రచిత మహాసేతుబంధ,
దశకంఠనాభి సుధాగ్రాహి విశిఖ,
దశరథ శాసనోత్సవ దత్తచిత్త,
ఇదినసదాశివభక్త హితగుణాసక్త
సదయస్వరూప కాశ్యపగోత్రదీప
శ్రుతిపాత్ర వల్లభసూరిసత్పుత్ర
మతిమద్విధేయ తిమ్మయనామధేయ
రచితాదిపర్వ నిర్మలకథయందు
నుచితమై యాశ్వాస మొక్కటియొప్పె.

1, దరలక. 2. నిఘ్న. (మా)

ద్వితీయాశ్వాసము

శ్రీలక్షితాకార, శ్రితజటాభార,
లాలితగుణధామ, లంకావిరామ,
శరణనితలఁచు సంసారభీతులకు
వరములీనేర్చు దేవా! చిత్తగింపు ;
అక్కథకుఁడు శౌనకాదిసన్మునుల
కక్కథాసూత్ర మిట్లనిచెప్పఁదొడఁగె :

గరుడోత్పత్తి

" అత్తఱి నొక్కనాఁ డతివిచిత్రముగ
నుత్తుంగ [1] తైజసయోగాప్రమేయ
మయ్యున్న యండంబు పవిసిన, నందుఁ
జయ్యన సూర్యతేజఃప్రకాశుండు,
వితత [2] పక్షాంచలావిర్భూతవాత-
హాతసప్తశైలసంహాతుఁడు ధీమంతుఁ
డుదితుఁడై, పవిచేత నూనంబుగాని
ఛదములుగల కులాచలమో యనంగ
దిగ్గననగసి, యేతెంచి వేగమున,
నగ్గరుడఁడు తల్లికందండమ్రొక్కి,
వినమితుండగు పక్షివిభు [3] సవతితల్లి
కనుఁగొని సంతోష [4] కలితయై పలికె :
"వినుము నీడోద్భవ, వినతకు నింటి
పనులందీర్పఁగవలెఁ ; బడుచులఁబట్టఁ
దీఱదు ; వీరినెత్తికొని చరింపు ;
సారెకు నీకు నిచ్చలుఁజెప్పవలదు.

1. తేజసంయోగప్రయోగ. 2. పక్షానిలా. 3. యాఁచితల్లి. 4. కలితుండై. (మూ)

అనిప్రభుత్వంబుగా నాతువాక్యములు
విని, యొండునాక యవ్వినతానుమతినిఁ
జరమభాగమున నాసర్ప[1]శాబకుల
నిరవుగానిడికొని యేఁగి, శైలములు
వనములుఁ బురములు వరుస దీవులును
వనధులు దిశలు భూవలయంబు నదులు
నొండొండ చూపుచునుండఁగా, బాఁప
తండంబు వేగ నుద్ధతకోపులగుచు
వినతకొడుకని కాద్రవేయులు గరుడుఁ
బనులువంపుచు, వీపుపై నెక్కికొనుచు,
నొకనాఁడు దమకు సూర్యునిఁజూపుమనఁగ,
వికటభోగులఁ బక్షి వీపునఁదాల్చి
సప్తమారుతజవసత్వుఁడై యెగసి
సప్తాశ్వమండల స్పర్శుఁడౌటయును,
బన్నగావలి చండభానువేఁడిమికి
నన్నియుఁ బెటపెటమని ప్రేలి ముణిఁగి
ధరమీఁదఁబడి మూర్ఛదగిలియుండుటయు,
గరుడనిఁగోపించి కద్రువవగచి :
“ యుసురుచాలనిపుత్త్రు లొకి పేవు రేల !
యసమశౌర్యుఁడు చాలఁడాయొక్కఁ !” డనుచు
వినతాత్మజునిలావు వినుతించి, యంతఁ
దనయులకెసకు నెంతయుఁ జిన్నవోయి,
యెసగిన యినరశ్మి నిందఱుఁ గమరి
వసుధపైఁ ద్రెళ్లిన వారలఁజూచి,
యింద్రునిఁబ్రార్థించి హితసుధావృష్టి
సాంద్రతఁగురియించి సమసినవారి

1. బత్తములు. (మూ)

నిర్యోడఁజాకుండ నేసడ్డి పేగఁ
జయ్యున బ్రదికింతుఁ జలముఁ౨." ననుచుఁ
దనరినభక్తి వృద్ధశ్రవుఁగూర్చి
వినయంబుతో నిట్లువినుతియొనర్చె :
"దేవతాధీశ, యతిస్తోత్రపాత్ర,
పావక ప్రభృతి దిక్పాలకసేవ్య,
శ్రీపతిసత్కృపాశ్రీయుత, వజ్రి,
పాపవిదూర, సౌభాగ్యసంపన్న,
మాపాలఁగృపగల్గి మమ్మురక్షింప
నీపాఁపకోదమల కిమ్ము ప్రాణంబు."
లనిన నింద్రుఁడు కృప నాశీవిషముల
తనువులు దడుపుసుధాధారవృష్టి
గురియింప, మూర్ఛగైకొనినసర్పములు
వరుసతోఁ బ్రతికె నవ్వాసవుకరుణ.
నప్పుడు కద్రువ యతిరాజసమున
నెప్పటిపోల్కి నయ్యురువురిచేతఁ
బనిగొనుచుండ, నాపన్నగాంతకుఁడు
జననికి నొకనాఁడు సద్భక్తిమ్రొక్కి :
"తల్లి, ని న్నిదియేమి! తవిలి మీవార
లిల్లాదిగా వీరికిచ్చిరో వెలకుఁ!
గాదేని, నీకొండుకడ దిక్కులేమి
నీదెసపొంది నీ విడుమఁబొందెదవా!
కాకున్న, [1] ననదవై కడుపుఁ గూటికిని
ఈకద్రువకుఁ బను లిట్లుచేసెదవా!
అదిగాక, ప్రతినకునై వూని తగవు
వదలక యిట్లుండవలసెనో నీకు!

---

1. నవతపైం. (మా)

కులిశసన్నిభ పటుక్రూర తుండాగ్ర
దళిత నిష్ఠురధరాధరుఁడనై వీఁకఁ
జేపట్టి, [1] కుచ్ఛితుచెలువున నేను
నీపాఁపగోదముల నిట్లునొచ్చుటకుఁ
బనియేమి! చెప్పుమేర్పడఁగాఁక." ననిన,
వినతయగ్గరుడనివీక్షించి పలికె:
"ఖగనాథ, వినుమయా! కద్రువ నన్నుఁ
బగగొని కపటంపుఁబన్నిదంబునను
గెలిచి యోడింప నీక్రియ దాసినైతిఁ;
దలకొని నాకు నీదాసీత్వముడిపి
కైకొని రక్షింపు; గలరె నీకంటె
నాకు దిక్కొరులు పన్నగవైరి!" యనిన,
మనమున మిగులనుమ్మలికంబుఁ బొంది:
"జనని, నీవింక విచారింపవలదు;
ఇప్పని చింతింప నెంతటిభార!
మిప్పు డేఁ దీర్చెద; నిదెచూడు!" మనుచు
నలవుమీఱఁగ మారుతాశనజననిఁ
బలికెఁబ్రియోక్తితోఁ బక్షినాయకుఁడు
దలపోసి: 'నీవు మాదాసీత్వముడుప
వలయు; మీమదిలోని వాంఛితంబేమి!
కోరుఁ; డట్టిది మీకుఁగొనివచ్చియిత్తు
వారిధిమున్న దేవతలచేనున్న'.
ననవుడుఁ బ్రియమంది, యహిరాజజనని
వినతాతనూజు భావించి, దీవించి,
యావైనతేయుకిట్లనియె: "నోగరుడ,
వేవేగఁబోయి తే వెస నమృతంబు.

1. కుచ్ఛంబు (మూ)

ఘనపరాక్రమము వేగంబును గలిగి
వినుతిఁ బెంపొందిన విహగముఖ్యుఁడవు ;
దాస్యంబుఁ బాపుకోఁ దలఁచెద వేని
హాస్యంబుపొందక యమృతంబు మాకుఁ
దెచ్చియి." మ్మనవుఁడుఁ దెచ్చెదననుచు
నచ్చుగా మైకొని, యటదల్లికడకుఁ
జనుదెంచి తత్ప్రయోజన మెఱిఁగించి :

అమృతాహరణము

'చని తెత్తు నమృత మీక్షణమున.' ననినఁ,
దనయుఁ గౌఁగిటఁ జేర్చి తగ నాదరించి,
తనరార నొండొకతడవు వీక్షించి :
"కలఁగక యట్టి దుర్ఘటమైనపనికిఁ
దడయక మైకొని తనయ, వచ్చితివి.
అమరులసాధింప నలవియె మనకు !
నమృతంబు సాధింప నలవియె నీకు !
నెలమి నేఁ బెక్కువేలేఁడులు తపము
నలయకచేయఁ, బుణ్యానుకూలమునఁ
గలిగిననాదైనగర్భంబునందుఁ
బొలుపార రెండండములు పుట్టుటయును,
దవిలినపుత్త్రివత్సలత నందొకటి
యవియింప నేరమి నయ్యండమునను
గొడుకొక్కరుఁడు [1] పిచ్చుకుంటయిపుట్టి,
పెడఁబాసిచనియెఁ గోపించి శపించి.
దానిచేసుమ్మి యీదాస్యంబునాకు
జానొప్పఁ దలఁగక సంభవించుటయు,

1. పిచ్చుగుంటయైపుట్టి. (మూ).

సిడుములఁగుడిచి, యేనిటనిన్ను గాంచి,
యిడుకాటి వగదప్పియుండితిఁ ; బిదప
నినుబాసి యేరీతి నిలువంగ నేర్తు !"
ననవుడు తల్లితో ననియె మోదమున :
"సమరలోకంబెంత ! యుస్వప్నమెంత !
యమృతంబుసాధించుటదియెంత నాకు !
నీకేల మదిలోన నేఁడింతచింత !
కైకొని యమృత మీక్షణమునఁదెత్తు.
ననవుడు ప్రియమంది, యప్పుడావినత
గొనకొని యాత్మలోపలఁ బలిఁదలఁచి,
తనయుసితనువు హస్తంబున నిమిరి,
తనరారు వేల్పులఁదలఁచి యిట్లనియె :
"అనిలుండు నీ రెక్కల, నలుండు శిరము,
తనువు సూర్యుఁడు, వీఁపు తారకావిభుఁడు
కాతురు ; వేల్పులు కరుణతోనిన్ను
బ్రోతురు ; విజయంబు పొందునీవనఘ !"
అనుచుదీవించినయమ్మకు మ్రొక్కి :
"జనని, యే నమృతంబు సాధించునపుడు
ఘనజవసత్వంబు గలుగంగవలయుఁ ;
గనుఁగొన క్షుత్తుచేఁ గాదు కార్యంబు ;
ఆహారమేది పద్మాక్షి, నా ?" కనిన :
"సాహసబలుఁడ, నీచనుత్రోవ జలధి-
లోఁ గిరాతాలి వాలుచునుండు ; వారు
లోఁగక జనుల సుశ్లోకుల నెపుడు
కారించి, యేపుచుఁ, గడుప్రావ్వి, గణన
మీఱి, దుర్వారులమేయప్రతాపు
లగ్గలమైయుండు ; రలకిరాతులను
భగ్గించి, యుందటిభక్షింపు ; మప్పు (?)

డందు విప్రుండు నీకనశనంబగును ;
ఎందు నీకను జయంబెసగు ఖగేంద్ర !"
అనుడు : 'నచ్చట విప్రుఁడనియెఱుంగుటకు
వినిపింపు గుఱుతైనవిధము.' నావుడును :
'పక్షీశ, బోయలభక్షించునపుడు
కుక్షిలోనికిఁబోక, కుత్తుకయందుఁ
జిక్కు గాలము క్రియఁ,[1] జిచ్చుచబోలె
మిక్కిలిమండుచు మెఱయుచునుండు.'
అని బ్రాహ్మణునిగుఱుతంతయుఁజెప్ప,
విని ముదమంది యవ్విహగవల్లభుఁడు
వినయంబుతోఁ దల్లివీడ్కొని, ధరణి
ననువొంద నిలిచి, యాయత పక్షయుగము
కొండొకయల్లార్చి, కుప్పించి, యమర
మండలియును మర్త్యమండలి పొగడ,
దిగిభముల్ చెదర, భీతిలి శేషుఁడదర,
జగములన్ని వణంక, శైలముల్ బెణఁక,
జవమున నెగసి నక్షత్రమార్గమునఁ
బవనవేగమున నిర్భరగతిఁబఱచి,
వారిధిలోన నెవ్వారి కభేద్య
శూరులై వాలి యస్తోక శౌర్యమున
మత్తులై త్రిదివసమాజంబునైన
నొత్తిగెల్వఁగఁజాలు నురుశక్తిగలుగు
శబరవే[2]షులఁగాంచి, చటులవేగమునఁ
బ్రబల గుహానిభ వక్త్రంబుఁ దెఱచి,
బలువిడిఁ బెక్కండ్రఁబట్టి యొండొండ
తలఁగకమ్రింగ, నత్తఱి గళబిలము

1. చిక్కు-వ. 2. వేషము. 3. మహాభవక్త్రంబటు. (మూ)

చొచ్చి లోనికిఁబోవ సుడిసి కార్చిచ్చు
నచ్చున నేర్చిన, నట వానిఁబ్రుఁ
డసి మదినెఱిఁగి విహంగపుంగవుఁడు
వినయవాక్యంబుల విప్రుతోఁబలికె:
'అనఘచరిత్ర, బ్రాహ్మణుఁడ, వెల్వడుము
నినువ్రింగ'; ననిన భూసురుఁడనియె:
"ద్విజకులోత్తమ, నేనుద్విజకులోత్తముఁడ;
సుజనమాన్యుండఁ; బ్రసూనాస్త్రుబారిఁ
బాఱి, నిషాది నాపత్నిగాఁజేసి,
వీరిలోపలఁగూడి విహరింతు; నన్ను
నీవెఱింగితి; ధర్మనియుత నీకంటె
భావించి కాంచ నేర్పరులెందుఁగలరు!
నాకూర్మిసతి కంఠనాళంబుచొచ్చి
నీకుక్షిలోపల నిలిచియున్నదియు;
ఆకాంత రాక నేనవలరాఁదగదు;
నీకృపకలిమి మన్నించి నాకిమ్ము
విహగేంద్ర!" యనవుడు, విప్రునివ్రింగ
విహితంబుగాదని వెలయు నిషాది
మగుడింపరామియు మదిలోనఁదలఁచి,
తగిలి భూసురునిప్రార్థనమును జూచి:
'అనఘాత్మ, ఓధరామరవర్య, వేగ
చనుదెంచు వెలువడి సతియునునీవు.'
అనవుడుఁ బ్రియమంది, యవనీసురేంద్రుఁ
డనురాగముప్పొంగ నపుడు నిషాది
సహితుఁడై వెలువడి సద్వృత్తినరిగె.
విహగాధిపతి బోయవీడ్లమ్రింగి,-
పోయి సురాచలంబున నిష్ఠతోడఁ
డాయక కశ్యపబ్రహ్మకు నెఱఁగి:

"కరుణావిధేయా, విజ్ఞాపన,
కరమొప్ప మాతల్లిఁ గద్రువ వినతను
మరియాదమాలి, సమ్మతి దాసిఁజేసి,
పరికింప నన్నును బంటుగా నేలి
కొనియుండ, నయ్యురగులు పనుప నమృతము
గొని తెచ్చియిచ్చి, మేకొనఁగ దాసీత్వ
ముడిపికొంబూని పోవుచుండితి, జలధి
నడుమనున్నట్టి కాననచరాళుల
ఘనబుభుక్షార్తిఁ బెక్కండ్ర మ్రింగినను
దనివి లేకున్నది ; తవిలి యాహార
మనఘాత్మ, దయచేసి యర్థి నన్ననుపు."
మనుడు నా కశ్యపుఁ డాత్మసంభవునిఁ
గనుఁగొని, యాతని కడఁకమెచ్చి:

సుప్రతీకవిభావసుల శాపవృత్తాంతము

"ముని విభావసుఁడను మునివరుఁడొక్కఁ
డపరిమితంబైన యర్థంబుఁ బడసి,
విపులలోభాత్ముఁడై, వీసంబు నందు
[1] వ్రయముగాకుండ నేర్పడఁ బాఁతి దాఁచి,
దయ లేక శిశువులు దగఁ గూటికేడ్వ,
[2] నాయివారముల హీనాశ్రయవృత్తిఁ
బోయినంతనె పొద్దుపుచ్చుచు, దినము
లోకరీతి గడుపుచు నున్నచో ; నంత,
నొకనాఁడు వానిసహోదరుండైన

1. 'వ్యయము'ని సవరింప వీలున్నను, తిక్కనప్రయోగము 'వ్రయము'ని యుండు టచే నట్లేయుంచఁబడినది. చూ. తిక్కన. శాంతి ప. 4 ఆ. 345 ప. 2. 'యాయావర'మను సంస్కృతపదమున కియ్యది వ్యావహారికరూపమై యుండును.

సుప్రతీకాఖ్యుఁ డచ్చోటికిని వచ్చి,
యప్రయాసంబున నతనికి విత్త
మేరాళముగఁ గల్గుటెఱిఁగి జ్యాయసునిఁ
జేరి యిట్లనియె: “నొచ్చితిఁ; బేదనైతిఁ;
బిత్రు [1]పితామహులెల్లఁ బెంపారఁ దొల్లి
యతులధనాఢ్యులై యుండఱు నేఁగ,
దాఁచిన యర్థమంతయు నొక్క రుఁడవె
చూచి చేకొంటి; వచ్చుగ విభాగించి
నాకు నీవలదె ధనంబులో సగము!
చేకొని తండ్రి చేసిన ఋణంబున్న
వడిఁబంచి నా కిచ్చువాఁడవు గావె!
గడుసరితనమేల! కన్నవారెల్ల
నగుదురు; గాన, సన్నకు సన్న ధనము
సగమి.” మ్మటంచు వేసరక వేడుటయు,
నలిగి, విభావసుం డర్థలోభమునఁ
బెలుచఁ దమ్ముని జూచి ‘పృథివిపై గజమ
వై యుండు’ మని శాపమర్థి నిచ్చుటయు,
నా యెడ సుప్రతీకాఖ్యుండుఁ గనలి,
శాపించె మఱలఁ గచ్ఛపముగా మిగులఁ
గోపించి మదిఁగొంకుఁ గొసరును లేక.
సరవి నట్లన్యోన్యశాపముల్ వార
లిరువురుఁ గాంచిరి; యేనుఁగౌ వాఁడు
‘మొగి నాఱు యోజనంబుల విస్తృతంబు,
తగనున్నతంబు ద్వాదశ యోజనములుఁ
గలిగి, యొక్కెడ నొక్క కానలో నుండఁ,
జలముతో నంతఁ గచ్ఛపమగువాఁడు

1. మాతా. (మా)

నలువారఁ బదియోజనంబులుఁ బిరివి,
పొలుపార యోజనంబులుమూఁటిపొడవు
ధరియించి, తొంటి క్రోధంబునఁ జేసి
సరిఁగలహింతు రచ్చలములతో ; నిపుడు
నారెండు నాహారమగు ; నట కేఁగ
సారయ జయసిద్ధియగు నీకుఁ బుత్ర !”
యనవుడుఁ బ్రణమిల్లి, యచ్చటి కేఁగి,
కనియె నాగరుఁడండు గజకచ్ఛపముల ;
గగనంబు నీలమేఘంబు నొక్కటనె
తెగి కలహించునట్లెలఁగున నుభయ
వనములలోని జీవంబులు బెగడఁ
గనలుచు నొండొంటిఁ గదిసి తాఁకియును,
డొక్కియుఁ, గఱచియు, దోఁగ నీడ్చియును,
నొక్కటనిగిడియు, నొరసియు, నిట్లు
వెక్కసంబుగఁ బోర వీక్షించి, వాని

గరుడఁడు గజకచ్ఛపములతోఁ గశ్యపునొద్ద కేఁగుట

ఱెక్కలనడఁచి, యారెంటిని గాళ్లఁ
బెనచి, నభోవీథి బిట్టులంఘించి
చనుచోట గాంచెభీషణగహనంబు ;
తనరు కైలాసభూధరమును బోలె
ననుపమలీల శివాన్వితంబగుచు,
రమణ ధనదునిమందిరంబును బోలె
నమలిన కాంచనాయుత పూర్ణమగుచు,
దండిమై మునిజనస్థానంబుఁ బోలె
శాండిల్య కౌశిక సంయుక్తమగుచు,
జలజమిత్రుని దినచక్రంబు పోలె
విలసిల్లు రాజార్క [1]విన్యాసమగుచుఁ,

1. విశ్వాస. (తా)

బురణింప ఘనరుద్రభూమియుఁ బోలె
నరుదారఁ బ్రబలభూతావాసమగుచు,
వేదప్రవర్తిత విప్రాళి పోలె
మోదమై గాయత్రిముఖ్యతఁ బొల్చి,
కనుఁగొనఁగా వర్షకాలంబు పోలె
మునుకొన్న జీమూతములఁ దేజరిల్లి,
గుఱుతైన దేవేంద్రుకొలువును బోలె
వరుస నొప్పగు పక్షివరుణములు గలిగి,
సలలితంబైన కాసారంబు పోలెఁ
బొలుపైనయట్టి యంబుజములు గలిగి
విలసిల్లుచున్న యవ్వాపిమధ్యమున
లలి నొప్పుచుండు సలంబతీర్థంబు.
అచ్చోట రోహిణాంబను వటభూజ
మత్యుచ్చమై విహాయసమెల్లఁ గప్పి
తేజరిల్లుచు నైనతేయునిఁ జూచి:
"యోజనగన్నుతశ్శీల, యొనర నాయందు
శతయోజనంబుల శాఖలుగలవు.
జతనమైయుండి కచ్ఛపమును గజము
నాహారముగఁగొని యరుగుము ; నీకు
నూహింప నిదిగాని యొండిమ్ము లేదు."
అనవుడు పక్షీంద్రుఁ 'డౌఁగాక' యనుచుఁ
దనపాదయుగళంబు తరుశాఖ నూఁద,
ఫెళఫెళధ్వనులఁ బెంపెక్క యొక్కింత
నిలువక విలయాభ్రనిర్ఘోషఘోష
ములఁ గొమ్మవిఱుగ, నప్పుడు ఖగేంద్రుండు
నెలవుగాఁ దగుశాఖ నిలిచి తపంబు
సతిసిద్ధఁ జేయుచు సపసశనస్థితులు
వ్రతములుగానున్న వాలఖిల్యాది

యతులకు నుపహతియగునని, శాఖ
త్రుటితమీఁదఁ బడకుండఁ జెలువొంద దానిఁ
గఱచిపట్టుక, గజకచ్ఛపంబులను
నిఱికిపట్టుక దివినేఁగుచో, నచట
నిలువనాధారంబు నెఱిఁ గానలేక
పలుశాఖతోడుతఁ బలువిడి తండ్రి-
కడకేఁగి మ్రొక్కినఁ, గశ్యపబ్రహ్మ
కొడుకులావునకు నెక్కుడు ముదంబంది,
యమ్మహాశాఖయుం దతినిష్ఠనున్న
యమ్మునీశ్వరులఁ బ్రియంబునఁజూచి:
"యలఘుబలోదాత్తుఁడగు నీసుపర్ణుఁ
డలమి యీశాఖ మీకగుబాధకులికి
విడువకయున్నాఁడు, వీనిమన్నించి
కడఁకమై మీరొండుకడ కేఁగవలయు."
ననుచుఁ బ్రార్థించిన యతనివాక్యములు
విని, యతుల్ తరుశాఖవిడిచి శీతాద్రి
కరిగిన, గరుడఁ డత్తఱిఁ దరుశాఖ
ధరణిపై విడువక తండ్రికిట్లనియె:
'ఈశాఖ విడిచిన నిందుచే జనులు
నాశమ్ముగాని కాననవమానతిమ్ము.'
అనవుడు విని: 'తుహినాద్రిప్రాంతమున
ఘనత నిష్పురుషనగంబున వైవు ;
చను మదిలక్ష యోజనములదూర.'
మనిన గరుత్మంతుఁ డతులవేగమునఁ
జని, తరుశాఖయచ్చట దిగవిడిచి,
ఘనుఁడు శీతాద్రిపై గజకచ్ఛపములఁ
దనివోవభక్షించి తగఁదృప్తిఁబొంది,
యునఘుండు మఱి తుహినావనీధరము

చలియింప నురవడిఁ జరణంబులూఁది,
బలువిడి గంపింపఁ బద్మజాండమ్ము
భల్లుననవియ భూభాగంబులద్రువఁ
దల్లడించుచు జీవతతియెల్లఁ దూల
నురవడి మింటికి నుప్పరంబెగసి,
కరువలికంటె వేగముపోవుచుండ,
నప్పుడాసురపురియందు నెల్లెడలఁ
దప్పక దుర్నిమిత్తంబులుదోప,
వెఱఁగంది ధిషణు రావించి యింద్రుండు:
'సరవి నుత్పాతసూచనకుఁ గారణము
నెఱిఁగింపుఁ.' డన మతినెఱిఁగి యాగురుఁడు
తెఱఁగొప్పఁబలికె నా దేవేంద్రుతోడ:
"శతమఖ, వినుము; కశ్యపువరంబునను
నుతకీర్తి వినతాతనూజాతుఁడగుచు
జలనిధిలోనున్న శబరుల నెల్లఁ
గలగొనిమ్రింగి, యాగజకచ్ఛపముల
నొక్కటమెసవి, మహోగ్రతేజమునఁ
జక్కనఁ దల్లిదాస్యంబెడఁబాపు-
కొఱకునై, యురగముఖ్యులకమృతంబు
తెఱఁగొప్పఁగొనిపోవఁ దివిఱి యిచ్చటికి
వచ్చుచున్నాఁడు వైనతేయుండు.

* * * * *

నీకు నసాధ్యుండు నిర్జరనాథ,
కైకొని నీవు నగ్గరుఁడనిమహిమ

గరుడనిమహిమ

యెఱుఁగుము; వెట్లన్న నెఱిఁగింతువినుము.
వఱలంగఁ దొల్లి భవన్ముఖ్యదేవ

గణములు దనకు నొక్కట సహాయముగ,
గణనమీఱినమునిగణములతోడఁ
బరమపుణ్యుఁడు కశ్యపబ్రహ్మ వేడ్క
పురణింప నరుదైన సపుత్త్రకామేష్టి
సలుపుచో, నీవు నిర్జరులతోఁగూడి
యెలమిరాఁ, [1] బాదము లిట్టట్టువడుచు
మానితాంగుష్ఠప్రమాణదేహములఁ
బూనిక ఫలమూలములు సమిధలును
వరుసతోఁ గొనివచ్చు వాలఖిల్యాది
పరమసంయముల నేర్పడఁజూచి నగినఁ,
గనుఁగొని, రోషించి, ఘనమునీశ్వరులు
చనుదెంచి, నీమీఁదిచలమున నప్పు
డతివీర్యవంతంబులైన మంత్రముల
నతినిష్ఠ ననలున కాహుతుల్ వ్రేల్చి :
‘ శతమఖుకంటెను శతగుణవీర్య
యుతుఁడు కశ్యపునకు సుతుఁడై, యాతఁ
డింద్రునకింద్రుఁడై యొసగుత.’ మనిన
నింద్ర, నీ వంతయునెఱిఁగి భీతిల్లి,
వాలఖిల్యులఁజేరి వరుసఁబ్రార్థింప,
నాలోనఁ గశ్యపుఁ డమ్మునివరులఁ
గనుఁగొని : “ మీరిట్లుగా నియమింపఁ
జనునె ! యాతఁడు బ్రహ్మసమ్మతి నింద్రుఁ
డయ్యున్న నింక రెండవయింద్రుఁడైనఁ,
జయ్యనఁ ద్రైలోక్యజనులకు బాధ
యగుఁ ; గాన, వేఁడ్కయనువున నతని
‘ ఖగములకింద్రుఁడౌఁగాక నకున్నఁ

1. దపములు. (పా)

గాదు; మీపలుక మోఘముగానఁ, బిదప
నాదినాకాధిపు నమరత్వముఁడుగు;
నడిగానఁ గరుణింపుఁ". డన మహామునులు
ముదమంది నీకు నిమ్ములఁగరుణించి,
యాపుత్త్రకామేష్టియందు జనించు
నాపుత్త్రకుసిఁ బతంగాధ్యక్షుఁజేసి.
రట్టి యామునుల మాహాత్త్మ్యంబువలనఁ
బుట్టిన తార్క్ష్యుఁ డిప్పుడు వచ్చుకతనఁ
బూని మహోత్పాతములు పుట్టె." ననిన
నానిర్జరాధీశుఁ డమృతరక్షకులఁ
దగఁబిల్చి: "కడుఁ బ్రయత్నమున మీరెల్ల
ఖగపతి యమృతంబు గైకొనకుండ
రక్షించుకొని, లావు ప్రకటించి నిలిచి,
పక్షి నాహవమునఁ బఱపుఁడు తక్షణము."

గరుడఁడమృతరక్షకులతో యుద్ధమొనర్చుట

యనవృందు నట్లకాకనుచు వారేఁగి,
మును నిశితాయుధంబులు పూని రేయుఁ
బవలును నమృతంబు పటుభంగిఁగావఁ,
బవమానవేగుఁడై పక్షీంద్రుఁ డపుడు
పెడిదంపు మ్రోఁతలఁ బిడుగును బోలెఁ
గడఁకమై విష్ణుచక్రంబును బోలె
ఱెక్కలుగల మహాద్రియుఁ బోలె రభస
మెక్కుడై వచ్చెఁ; బక్షీంద్రుని పక్ష
వాతూలగతి రెండు వ్రయ్యలుగాఁగ
నాతతలీల మహాభ్రముల్ దునిసి
తునుకలు నలుదెసఁ దూలి పాఱంగ,
వెనుఁబడి ఖేచరవితతి కలంగ,

వరుస మహావేగవాయువేగమునఁ
బరతేరఁ, దత్సుధాపాలురు భీతిఁ
గలఁగుచుఁ జాతిపోగమకించి, నిలిచి
బలపరాక్రముఁడై సపక్షీంద్రుఁగనిరి.
కని యనల్పక్రోధగర్వులై తాఁకి,
పనుగొని నిశితాస్త్రపంక్తులు దాల్చి
తడఁబడనేసియుఁ, దాఁకనేసియును,

* * * * *

మొత్తియు, నొత్తియు, ముసలఘాతముల
నొత్తియుఁ, దాఁచియు, సడిఁ తాఁకియును,
ధట్టించియును మహోద్ధతి నిట్లుపోరు
నట్టినిలింపుల నరవాయిగొనక,
పక్షవిక్షేపణ [1] ప్రసృతరేణువులఁ
జక్షులఁగప్పి, చంచలముందఁజేసి,
విదితకోపోద్రేక విస్ఫులింగములఁ
బదనఖ తుండాగ్రపక్షఘట్టనలఁ
గనుకని రక్త మంగంబులఁదొరుఁగఁ
దనువులుచించి, యుద్ధతివ్రక్కలింప,
నమరులు, వసువులు, యక్షకిన్నరులుఁ,
గమలబాంధవులు, నేకాదశరుద్రు
లందఱు నొక్కట నాజిచాలించి
యుందందపాఱిన, నటపక్షివిభుఁడు
సమరకేళీలోలచతురుఁడై యుప్పా
డమృతంబుకడకేఁగి, యచ్చట ఘోర-
తరసమీరణప్రేరితంబైన యగ్ని
దరికొని మిన్నులుదాఁకెడిశిఖలు

1. ప్రసవ. (మా)

గలిగి తన్నటుపోవఁగానీక యునికి
దెలిసి, దక్షిణవార్ధి దివ్యజలంబు
పుక్కిటఁగొనివచ్చి పోసి చిచ్చార్చి,
తక్కక చని, తీక్ష్ణ [1] ధారస్థు దేవ-
కల్పితంబైన చక్రంబురంధ్రమున
నల్పాంగుఁడై చొచ్చి, యట మహాఘోర-
గరళాగ్నికీలసంఘటితవిస్ఫురణా
నరుణారుణాక్షివిధాగ్నులఁ జూపు-
మాత్రనె పసుల భస్మముసేయు నుగ్ర-
గాత్రమై యతిభయంకరలీలనున్న
భుజగయుగంబును బొడగాంచి, తనదు
నిజపక్షయుగముచే నేత్రముల్ గప్పి,
నలిరేగి వానిఫణంబులు ద్రొక్కి,
చెలఁగుచు నమృతంబుచేకొని వెడలి,
దివికిలంఘించి యుద్దీప్తబలుండు
దివిజులనెల్లను దృణలీలగెలిచి

విష్ణువు గరుడు ననుగ్రహించుట

పోవుచో, నప్పు డంభోరుహనాభుఁ
డావైనతేయు పరాక్రమశక్తి
కెంతయుఁ బ్రియమంది, యిచ్చలో నతని
సంతతసత్కటాక్షంబున నునుపఁ
దలఁచి, సన్మనులు బృందారకానీక
ములు సందడింపుచు ముందఱనడువ,
వాణీశ్వరుండు గీర్వాణేశ్వరుండు
రాణింప నుభయపార్శ్వంబుల నడువఁ,

1. ధామస్థు తేగ. (మూ)

జల్లనిచూపుల సకలలోకములకుఁ
దల్లియై ప్రోచు పద్మాదేవి [illegible]
వక్షస్థలంబున వరశుభోన్నతుల
సాక్షాత్కరించి ప్రసన్నత నిలువ,
దివ్యరత్నోజ్జ్వల దీప్తులతోడ
భవ్యమై కౌస్తుభాభరణంబు వెలుఁగ,
నొసపరిలాఁగున నొఱపైనమించి
పసిఁడిచాయలచీర పసమీఱఁగట్టి,
మహితప్రభావ నిర్మలరత్నఖచిత
బహువిధాలంకార భాసుప్రకాశ
వరపుష్పకంబెక్కి, వైభవోత్సాహ
తరసమగతినొప్పు తనచిత్తమునకు
మెచ్చులువొదలంగ మెఱసి యక్షేశుఁ
డిచ్చమై : 'నవధారు హేమాద్రిధీర,
సకలలోకారాధ్య, సన్మునిస్తుత్య,
మకరాంకశతకోటిమహిత, పరాకు !
నందీప్తఘనచక్రసంహృతదనుజ,
యిందిరానాయక, హెచ్చరిక !' నఁగ,
దేవదేవుఁడు సర్వదేవతామయుఁడు
వేవేగ నేతెంచి, విహగవల్లభున
కావటఁ బ్రత్యక్షమై నిల్చినంత,
నా దేవదేవు శుభాకృతి భక్తి
భావించి పులకించి ప్రమదంబుతోడ :

. . . .

" పద్మాలయాపద్మ, పద్మపత్రాక్ష,
పద్మజవినుత, సద్భావనాతీత,
సత్యస్వరూప, నిశ్చలతత్త్వరూప,
నిత్యనిరాలంబ, నిర్వాణపూర్ణ,

భక్తలోకాధార, [1] ప్రణవస్వరూప,
నక్తంచరాంతక, నాగేంద్రవరద,
నీదయాదృష్టిచే నిఖిలలోకములు
ప్రోదిసై నుతికెక్కి పొదలుచున్నవియు.
లోకంబులకు నీవు లోనుగా నేర్తు ;
లోకంబులెల్ల నీలో నున్నవేర్తు ;
వాదిదేవుఁడవు ; సర్వాత్మైకపరుఁడ ;
వాదట బ్రహ్మములైన నీమూర్తి
కనఁగనెంతటివారు! కమలాధినాథ!"
అని సన్నుతించినయావైనతేయుఁ
గనుఁగొని మనమున గారవంబార :
"వినతాతనూజ, నీవిక్రమక్రమము
లావును జవముఁ జలంబు సద్భావ
మేవలనను మేల ; యెవ్వారు నిన్నుఁ
బోలరు మగఁటిమి బొంకుటగాదు ;
మేలువరంబిత్తు మెచ్చితి నడుగు."
మని ప్రసన్నాత్ముఁడై యానతిచ్చుటయు,
మనమునఁబొంగి, సామజవరదునకు
వినతుఁడై కరములు వెరవొప్ప మొగిచి
తనర నిట్లనియె : "నీదయ నాకు నెపుడు
నమృతంబుగోరక యజరామరంబు
సముచితంబుగనిచ్చి, సకలలోకముల
కగ్రణివైన నీయగ్రంబునందు-
దగ్రతేజత నిన్నుదయఁగొల్చియుండ
వరమిచ్చి కరుణింపు వరదయామూర్తి,
పరమకృపాలోల, భక్తవత్సలుఁడ!"

---

1. ప్రణవాఘకార. (మూ).

యనవుండు దయచేసి, హరి ఖగేశ్వరునిఁ :
'దనకు వాహనమై ధ్వజమై యుండు.'
మనుటయు, నతఁడు 'మహాప్రసాద' మని
వినతుఁడై లక్ష్మీశువీడ్కొని పోవ,

గరుత్మదింద్రుల మైత్రి

మగఁటిమి వాటించి మఱియు నింద్రుండు
ఖగపతిపై మదోత్కటవృత్తి వచ్చి
భిదురంబువైవ, నాభీలరవంబు
లొదవంగ మండుచు నురవడి వచ్చి
గరుడని వక్షముగ్రతఁ దాఁకుటయును :
* * * * *
"నీవెటు నను నొంప నేరవు ; వినుము,
వావిరి మునిసంభవంబవు, నింద్ర
కైదువవును గానఁ, గడుఁజిన్నబుచ్చఁ
గాదు ; కావున, నీవు కడఁగి మదేక
పర్ణంబుద్రుంపు ; దోర్బలశక్తి నే సు-
పర్ణుండఁగాఁగ నీబలిమి యీపాటి
గానిలే". దనిన, నక్కడిభూతసమితి
మానుగా ఖగపతిమగఁటిమి చూచి,
1..........................
చెందినఁజూచి, శచీపతి యప్పు
డచ్చెరువడి పల్కె : "ననఘ, నీతోడ
నచ్చినవేడ్క మానక చెల్మి సేయ
నిష్టమయ్యెడు నాకు ; నిట్టివిక్రమము,
శిష్టధీరత నీకుఁజెల్లెఁగా ; కెందు

1. "అచటిభూతములెల్ల గరుడని యక్కలబలిమికచ్చెరువడి, యాతని 'సుపర్ణుఁ'డని పిలిచిరి" అనువిషయము లుప్తమైయుండును.

నెవ్వారలకుఁ గల్గునిట్టిసామర్థ్య!
మెవ్వారలకుఁగల్గు నీశక్తిపెంపు!
అమరుండ, వజితుండ, వజరుఁడ, వెండు
నమరుఁడవైన నీ కమృతమ దేల!
అమృతసేవకుల నాహవమున గెలిచి
క్రమమున విజయంబుగైకొన్న నీకు
నమృతాభిలాషలే; దన్యులకొఱకుఁ
దమకించి గొనిపోవఁదగదు పక్షీంద్ర!
ఇతరుల కీసుధ యిచ్చిన, వార
లతిబలవంతులై యమరసంఘముల
కరయఁ బోర నసాధ్యులగుదురు; గాన,
దిరుగనిమ్మిది వైనతేయుఁడ, మాకు;
నీకు నిష్టావాప్తి నేటినిత్తు." ననిన,
నాకాశికునితోడ ననెఁ బక్షివిభుఁడు:
"అనఘ, మదీయాంబకైన దాసీత్వ
మనువుగా ననువుదునని పన్నగులకు
'నమృతంబుదెచ్చిత్తు' నని పూని నొడివి,
క్రమముతో నమృతంబుగైకొంటె; దీని
నయ్యురగులకిచ్చి యంబదాసీ[1]త్వ
మొయ్యనఁబాపిన, సురగముల్ దీని
సేవింపకుండ శచీనాథ, మఱల
నీ వెత్తుకొనిపొమ్ము నేర్పున." ననిన
గరుడనికడిమికిఁ గడుసంతసిల్లి,
పురుహూతుఁ డతని నింపుసఁ జూచి పలికె:
'గరుఁడ, నీబలపరాక్రమములు వినఁగఁ
బరితోషమయ్యెడుఁ; బక్షీశ, తెలుపు'.

1. దాసీత్వ—చయ్యనఁబాపిన సర్పముల్ దీని. (మూ)

మనవుండు నిట్లను : "నాత్మసంస్తుతియుఁ,
దనరంగ నితరనిందయును సత్పురుష
గుణములుగా ; వైనఁ, గొనకొని నాదు
గుణములగల తెఱంగును విన్నవింతు.
స్థావరజంగమతతులతో భూమి
లావునఁదాల్తు ; నలంఘ్యపయోధి
వారిరత్నాలతో వరుసఁ జల్లుదును ;
మీఱిన పక్షసమీర వేగమున
వరుస ముజ్జగములు వడిఁజుట్టివత్తు ;
నరయంగ మేరువునైన మత్పక్ష
హతి నుగ్గుసేయుదు." నన సంతసిల్లి :
'పతగాధిపతి, నాకుబద్ధసఖ్యుండ
వై యుండు ; మిగులనెయ్యంబార నిత్తు
నేయదినీకిష్టమొఱఁగింపు.' మనినఁ :
"పాకశాసన, భవత్పాలితంబైన
లోకంబులందుఁ బెల్లుగ భుజంగములు
తిరుగుచు జీవులఁదెగటార్చు ; నట్టి
యురగు లాహారమైయుండువరంబు

వినతాదాస్యవిమోచనము

నాకిమ్ము ;" నావుడు నాకేశుఁడొసగె.
ఆకశ్యపాత్మజుం, డమరనాయకుఁడు
విడువ కదృశ్యుఁడై వెంటనే తేరఁ,
దడయక కద్రువతనయులకడకు
బృందారకులకూటిబిందెను గొనుచు,
నెందునుగదలక యొప్పుమై ధరకుఁ
జనుదెంచి, సుధకలశము దర్భమీఁద
నునిచి యిట్లనియె నయ్యురగులతోడ :

"సమరనాయక భోజ్యమైనట్టి యమృత
మమరగులుసాక్షిగా నర్థితోఁ దెచ్చి
యిచ్చితి నిదె మీకు; నింక మాతల్లి
నచ్చుగా దాసీత్వమది పాసె నుష్ణ-
కరహిమాంశులు గుఱుగాఁగ; మీరిపుడు
కరమొప్ప స్నానాదికర్మముల్ దీర్చి
యొందవు వేడుక నుపయోగింపుఁడు." అనుచు
ముదముతోఁ దమతల్లి మూఁపున నునిచి,
వినతులు సేసి, దర్వీకరారాతి
వినతఁదోడ్కొని పోయె వినువీథి. నంతఁ,
గొనకొని యయ్యురగులు [1]దోసముడిగి,
[2]యనఘు లొక్క జలాశయమ్మున కేఁగి
స్నానంబుచేయ, నచ్చట మున్నదృశ్యుఁ
డై నిల్చియున్న యయ్యమరనాయకుఁడు
సుధయెత్తుకొనిపోయి, సురలలోఁ దొంటి-
విధమున నునిచి ప్రవీణుఁడై యుండె.
అంత నాయురగు లయ్యమృత మచ్చోట
నంతయు వెదకి తా రటుగాన లేక,
యమృతకుంభస్థితి నమరినదర్భ
లమృతంబు మాఱుగా నందఱుఁ దలఁచి
నాఁడు దర్భలు నాక, నాసర్పములకుఁ
[3]వాఁడిమై జిహ్వలు పాయగాఁ ద్రెవ్వి
చిరతరలీల ద్విజిహ్వలు నాఁగఁ
బరఁగి; రమృతస్థితిఁ బరమపవిత్ర
మయ్యె దర్భయు; విహగాధిపుఁడంత
నయ్యురగులఁ బాసి, యమృతాంబురాశి-

1. దోసగులుడిగి. 2. అనఘులు పన్నగులాయతంబు కేగి. 3. పోడిగా జిహ్వలు పోలిగాఁ ద్రెవ్వి. (మూ)

కడఁ దల్లినుసుచి, యాకశ్యపబ్రహ్మ
కడకేఁగి యతనికిఁ గడుభక్తి మ్రొక్కి,
వలనొప్పఁ దనపోయివచ్చిన తెఱఁగు
తెలియంగ వినిపించి దీవనలంది,
కమలాక్షుకృపఁ ద్రిజగంబులయందు
విమలవిఖ్యాతిచే వెలయుచునుండె.
గరుడని విజయంబు కడుభక్తి విన్న
నరులకు ఘనప్రసన్నత మహిమలలరు.
బహుళతీర్థస్నానఫలము, గోదాన
మహనీయఫలమును, మహితభూదాన
ఫలముఁ, గన్యాదానఫలమును గలుగు ;
వెలయుదు రాపూర్ణవిభవసంపదల.
నటుగాన జనమేజయక్ష్మారమణ,
పటుతర భక్తిసంపదతోడ వినుము.
కావక శాపాగ్నికలుగుపన్నగుల
దేవతాద్రోహులఁ దీర్పవే దేవ!
ఈరీతి క్రతువు మున్నెఱిఁగియొకాడె
చేరిరి హరి నీశు శేషవాసుకులు !
ఒకఁడు వంశముపెంచు ; నొకఁడు హరించు ;
నకట! తక్షకుచేత నణఁగునీకులము. ”

సర్పయాగ సంకల్పము

అనినఁ, గోపాటోప మాత్మ రెట్టింప
జనకునిఁదలచి, తక్షకుకీడుదలఁచి,
జనులెల్ల వలదనిచాటిన వినక,
జనమేజయుఁడు సేయ సర్పయాగమ్ము
నారీతిఁగోరి, యుదంకువీడ్కొలిపి,
దారుణయజ్ఞంబు దగఁ జేయఁ దలఁచి,

జాబాలి జమదగ్ని జహ్ను శాండిల్య
శాబిల మాండవ్య కణ్వ వశిష్ఠ
కపిల భరద్వాజ కశ్యపుల్ మొదలు
తపసుల నుత్తమోత్తముల రప్పించి,
పుణ్యాహవాచక పూర్వంబుగాఁగఁ
బుణ్యాంగనలఁగూడి పుణ్యులఁగూడి,
దురితవిదూర బంధురకురుక్షేత్ర
విరచితశాలా ప్రవేశంబుచేసి,
యాతంత్రమున బ్రహ్మ [1] యధ్వర్యుఁ డనఁగ
హోత యుపద్రష్ట యుద్గాత యనఁగ
వలయుతావుల విప్రవరుల వరించి,
కులకాంత [2] క్రేవలఁగూడి వర్తింప,
ఫలసూపములు, నెయ్యి, పాయసాన్నములుఁ,
గలపులు, శాకముల్, కపురవీడెములుఁ,
గార్పాస [3] రాజత కనకవస్త్రములుఁ,
గర్పూర కస్తూరికా కుంకుమలును,
గుశ కూర్చ సమిధలుఁ, గుసుమాక్షతలును,
వశు పాత్ర పూర్ణకుంభములాదిగాఁగ
యాగోపకరణంబులన్నియుఁ గూర్చి,
భోగిభీకర మంత్రముల వ్రేల్చునప్పు
డందంద యాగాగ్నియందంతమగుచు
దందశూకావలి తమదుచోప్పడలి
తోరఁగా దీర్ఘములైన తోఁకలతోడఁ,
దరణికన్నులుఁగని తనువులతోడ,
గుఱుతైన క్రొవ్వాఁడి కోఱలతోడ,
నెఱినిప్పు లురలెడు నేత్రాలతోడ,

1. అధ్వర్యులనఁగ. 2. కోకిల. 3. కాయత. (మూ)

మత్తిల్లు ఫణిఫణా మణిశిఖి దీప్తితోడ,
బిత్తరమ్ములు చిమ్ము పెటపులతోడ,
నక్కు నాకుసి దంటనాల్కలతోడ,
మక్కళించిన పొట్టమడతలతోడ,
మాయపుఁ బలువన్నె మచ్చలతోడఁ
బాయక చిగురుఁగుప్పసములతోడఁ.
దోఁగునప్పటి హోమధూ[1]మమ్ము తాఁకఁ
దిరమేది మూర్ఛిల్లె దేవలోకంబు ;
హోతలు శాలలోనుండలేరైరి ;
యాతాపమునఁ గ్రాఁగె సకలదిక్కులును ;
మడిసిరి కొందఱుమనుజులా వేళ ;
నడుమింట రానోడె నక్షత్రకులము.
వెలయు సద్వారవహ్ని విషవారిఁదోఁగి
మలినమై రాఁజి, క్రమ్మఁబ్రజ్వరిల్లఁ,
కుటిలఫణారత్నకోటులు చిటిలి
పెటపెటధ్వనిఁ బాఱెఁ బ్రిదిలి యువ్వలికిఁ.
జేలచేల నురియు మాంసములచప్పళ్లు
చలములుగొని కులాచలముఁబొడిచె.
చచ్చియు, నొకకొన్ని సామగానముల
పచ్చితీపుల నిల్చెఁ బ్రాణవాయువులు.
కాలకంఠుఁడు చూచెఁ గడియంబుమెట్టి ;
నీలకంఠముఁ బట్టె నెఱవైనభయము.

తక్షుఁ డింద్రు శరణుచొచ్చుట

అప్పుడు, తక్షకుం డార్తరావంబు
ముప్పిరిగొన దర్భముఖములుగఱచి,

1. ధూమ్రమమ్మ. (మా)

యింద్రుకొల్వునకేఁగి యిట్లనునని:
"యింద్ర, రక్షింపవె! యేను దక్షుండ;
నొడలుండఁబట్టక యురగవంశంబు
నుడియింపఁదలఁచిన మత్తాత్ముఁడైన
ఎరగొని యొక్కనాఁ డేఁ బరీక్షిత్తుఁ
గఱచితి మీఁదెఱుంగని పాపమునను.
[1] నోళ్లఁగలన మున్నను నక్కలుండ
పూళ్లనసుమాట వొనఁగూడెఁ గాకు (?)
దర్పించి యారాజుతనయుఁ డొక్కరుఁడు
సర్పయాగంబిప్డు జరపుచున్నాఁడు.
చచ్చినసర్పంబు సంయమిగ్రీవ
నచ్చలంబునవైచె నాపరీక్షిత్తు.
అతనిచే నట్లు మహాశాపమందె;
నితఁడదితలఁప కిట్లేఁపుచున్నాఁడు.
[2] ప్రోవుగా మహాసర్పములు గూలెనగ్ని;
నేవెరవునఁ దప్పు నీబారి నాకు!
దయమాలి మంత్రాధిదైవంబు నన్నుఁ
బయనమై యున్నది పట్టుకపోవ.
జీవరక్షార్థమై శేషవాసుకులు
శ్రీవిష్ణు నభవునిఁ జేరిరి మున్ను.
సకలలోకైకరక్షకుఁడవు గాన,
'నాకఁడ నేవచ్చితి [3] నోము న' న్ననుచుఁ
గోర, దేనికి మందుగోరని యమృత
ధార దాఁచితి; రది తగిలె మీచేతఁ;
బుడిసెఁ డాయమృతంబు పోయింపు నాకుఁ;
గడపెద నీ బారి కరుణావిధేయ!"

---

1. ఈద్విపద అనన్వితముగా నున్నది. ఇట్లు సవరించినఁ గొంతసరిపడునేమొ!
'తోళ్లునమలిన జిత్తులనక్కలుండ-నూళ్లఁగుక్కలపోఁడు టొనఁగూడె మాకు.'
2. పోనానా. 3. నోడకు మనుచుఁ గోరనేటికి. (మూ).

అనిచొచ్చిపోయి, దైన్యంబున నతఁడు
కనకమహాపీఠకముఁ బట్టి యుండె.
ఆవిధంబున సర్పయాగ మానృపతి
గావింప, నాగలోకమున నింటింట
బాలవృద్ధాంగనల్ బలసి వాపోవ,

ఆస్తీకుఁడు సర్పయాగమును వారించుట

నాలించి, యాస్తీకుఁడనుమహామౌని
యనఘు, జరత్కారుఁడనుమునీంద్రునకు
నెనయు జరత్కారువను నాగసతికి
జనియించినట్టి యాసంబంధమునను
వినయంబుతో సర్పవితతి ప్రార్థింప,
'మాతృవంశమువారి మరణభయంబు
నే తెఱంగుననైన నే మాన్తు' ననుచుఁ,
జలశాకపత్త్రులసంయమివరుఁడు
చెలులును శిష్యులు సేవింపఁ గదలి,
జనమేజయునియాగశాలకుఁ బోయి,
వినయసంపూర్ణుఁడై, వేగిరపడక,
మునుల నానాతంత్రములనున్నవారిఁ
గొనియాడి, తజ్ఞులఁ గోరికీర్తించి,
పాత్రంబులొడ్డినఫణితి నుతించి,
ధాత్రీశు నియతచిత్తమునకు నలరి,
మఱియుఁ బదార్థసామగ్రి నుతించి,
నలిఁ దొంటిక్రతువులనన్ని పోనాడి
మెచ్చించుటయుఁ, బల్కె మేదినీనాథుఁ:
"ఇచ్చెదనీకోర్కి యేమైన నడుగు;
నిక్క; మెవ్వఁడవయ్య! నీదేహకాంతి
పిక్కటిల్లఁగఁజొచ్చెఁ బృథివినల్లెడల.

యింద్రుకొల్వునకేఁగి యిట్లనఁ బలికి:
"సురేంద్ర, రక్షింపవే! యేను తక్షకుఁడ;
నాఁడలుకఁ బట్టెక్కి యురగవంశంబు
కుడిచియుఁ బడఁదలఁచిన మత్తాతఁ గడఁక
ఎకసాసి మొక్కినాఁ డేఁ బరీక్షిత్తుఁ
గఱచితి మాదెఱుంగని పాపమునను.
¹ నోళ్ల వలన మున్నను సక్కలుండ
పూళ్లన షసాల వానఁగూడె మాకు (?)
దర్పించి యారాజుతనయుఁ డొక్కరుఁడు
సర్పయాగంబిప్డు జరపుచున్నాఁడు.
చచ్చిన సర్పంబు సంయమిగ్రీవ
నచ్చలంబున వైచె నా పరీక్షిత్తు.
అతనిచే నట్లు మహాశాపమందె;
నితఁడది తలఁప కిట్లేఁపుచున్నాఁడు.
² ప్రోవుగా మాసర్పములఁ గూలెవగ్ని;
నేవెరవునఁ గప్పు నీబారి నాకు!
దయమాలి మంత్రాధిదైవంబు నన్నుఁ
బయనమై యున్నది పట్టుకపోవ.
జీవరక్షార్థమై శేషవాసుకులు
శ్రీవిష్ణు నభవునిఁ జేరిరి మున్ను.
సకలలోకైకరక్షకుఁడవు గాన,
'నాకుఁడ నేవచ్చితి ³ నోము న'న్ననుచుఁ
గోర, దేనికి మందుగోరని యమృత
ధార దాఁచితి; నది తగిలె మీచేతఁ;
బుడిసెఁ డాయమృతంబు పోయింపు నాకుఁ;
గడపెద నీ బారి కరుణావిధేయ!"

---

1. ఈద్విపద అనన్వితముగా నున్నది. ఇట్లు సవరించినఁ గొంతసరిపడునేమో!
'తోళ్లనమలిన జిత్తులనక్కలుండ_నూళ్లఁగుక్కలవోఁదు టోనఁగూడె మాకు.'
2. పోనానా. 3. నోడకు మనుచుఁ గోరనేటికి. (మూ).

అనిచొచ్చిపోయి, దైన్యంబున నతఁడు
కనకమహాపీఠకముఁజుట్టి యుండె.
ఆవిధంబున సర్పయాగ మానృపతి
గావింప, నాగలోకమున నింటింట
బాలవృద్ధాంగనల్ బలసి వాపోవ,

ఆస్తీకుఁడు సర్పయాగమును వారించుట

నాలించి, యాస్తీకుఁడను మహామౌని
యనఘు, జరత్కారుఁడను మునీంద్రునకు
నెనయు జరత్కారువను నాగసతికి
జనియించినట్టి యాసంబంధమునను
వినయంబుతో సర్పవితతి ప్రార్థింప,
‘ మాతృవంశమువారి మరణభయంబు
నే తెఱంగున నైన నే మాన్తు’ ననుచుఁ,
జలకాకపక్షులసంయమివరుఁడు
చెలులును శిష్యులు సేవింపఁ గదలి,
జనమేజయునియాగశాలకుఁ బోయి,
వినయసంపూర్ణుఁడై, వేగిరపడక,
మునుల నానాతంత్రములనున్నవారిఁ
గొనియాడి, తజ్జ్ఞులఁ గోరికీర్తించి,
పాత్రంబులొడ్డినఫణితి నుతించి,
ధాత్రీశు నియతచిత్తమునకు నలరి,
మఱియుఁ బదార్థసామగ్రి నుతించి,
నలిఁ దొంటిక్రతువులనన్ని పోనాడి
మెచ్చించుటయుఁ, బల్కె మేదినీనాథుఁ:
“ డిచ్చెదనీకోర్కి యేమైన నడుగు ;
నిక్క ; మెవ్వఁడవయ్య! నీదేహకాంతి
పిక్కటిల్లఁగఁజొచ్చెఁ బృథివినల్లెడల.

నీవయస్సులవారు నీతోడిమునులు
దేవతామూర్తులు దీప్తిసమ్మితులు.
....
నీవాక్యవిభవంబు నీచిత్తశాంతి
భావించి యాశ్చర్యభరితుండనైతి."
ననవిని, యాస్తీకుండనియె: "రాజేంద్ర,

ఆస్తీకజన్మవృత్తాంతము

తనయుండ నే జరత్కారుసంయమికి;
నాతండు బ్రహ్మచర్యంబు వేదంబు
ప్రీతివ్రతంబుగాఁ బెంపొందుచోటఁ,
బితరు లాతనిఁగాంచి పెంపారననిరి:
'ధృతిమంత, యిట్టిప్రతిజ్ఞలు గలవె!
ఉత్తమాంగములేని యొడలునుబోలె
సత్తనయుఁడులేని సంసారమేల!
నెఱి నిట్టినియమంబు నీవు చేకొనఁగ
నరయుచున్నారము నరకాననుండి ;
చేయంగదే! దారచింతనం.' బనిన,
నాయుత్తముఁడు వారియాజ్ఞకు వెఱచి:
'నాకిది [1] నేయు, మన్నామకకన్య
నాకునొఁగాని యున్నస్థితిఁగాదు.
కలుగునొకో జరత్కారు వెండైన!
నిలిపెదఁ గుల ;' మని నిఖిలంబు నరసి,
యట్టిది నాగకన్యక గల్గుటయును
నెట్టన నెఱిఁగి, పాణిగ్రహణంబు
చేసి.........................
....

1. నాయ. (మూ)

మానినికిట్లను : " మగువరో, యొకటి
నేనీకుఁజెప్పెద నిర్ణయంబిపుడు ;
ఎప్పుడు నీవు నాయిచ్చనొప్పింతు
వప్పుడు నినుడించి యరుగుదుఁజువ్వ ".
అనియొడంబఱచి, సంయమి జరత్కారు
నొసరఁ బెండిలియాడి యుండె. నంతటను
నొక్కనాఁడువిద సూర్యుఁడు గ్రుంకు వేళ
నాత్మకు వెఁద్రించు పతిని వీక్షించి :
" తెలుపకుండిననట్లో ! లేపిననట్లో !
యలర నివ్వేళఁగర్త మవ్వాలసుఖము !
ఏమిసేయుదునింక నా కేమయ్యెడినో !
పాముతోఁజెలిమయ్యెఁ బతితోడనాకుఁ !
గడచి సాయంతనకర్మంబు [1] దీర్ప
నిదె సర్వమునులు నేఁగెదరు గాతమికి ;
సలిగినసలిగెఁ ; గార్యముచూత. " మనుచుఁ
దెలిపిన, మాతండ్రి దృష్టిఁగెంపొదవ :
" నే నిద్రపోవుచో నిపుఁడెల్లుగ్రుంకుఁ !
బూని కార్యము దలపోయలేవైతి !
సుఖ మేలచెడిచితి ! సుప్తిఁబోలంగ
సుఖమొందుఁగలదు ! సుస్థిరమతి ; " ననుచుఁ,
' బతియిచ్చరోయుఁగని పడఁతి కాపురము
ధృతిఁ దోవతప్పిన తెరువరియాత్ర ;
గావున, నోడఁబాటుగల నిన్ను డించి
పోవనెతగు నాతపోవనంబునకు.
కలఁ దుదయింప నీగర్భగోళమునఁ
గులదీపకుండైన కొడుకు భీతిలకు '.

1. దప్ప. (మా).

అని చెప్పి ముని పోయె; నాతనిసుతుండ;
దినకరతేజ, యాస్తీకుండ నేను.
నన్ను మెచ్చితిరంటి; నామాతృకులము
మన్నింపవే! యిట్టిమఖ మింక వలదు.
ఘనుండ, నీచేయునాగప్రళయమున
*కనిలుండు, నీలుండు, నాశరభుండుఁ,
కర్కోటకుండును, గాలదంతుండుఁ,
దక్షుండుఁ బాణావతంబను పాము,
వక్రతుఁ, దశ్రుత్తుం, డాకక్షకుండు,
లక్షింప శంఖపాలుండు, ధనంజయుండు,
మణినాగ శబల వామన కిటింజయ శ-
రణ శశనులుఁ, బాండరము గనుఘణాలుఁ,
బాసర నేరక ప్రాతపుష్కరకంబు
లనునివి మొదలుగా నన్నియు వడలెఁ.
గద్రువ మేనెఱుంగక మూర్ఛపోయె.
రౌద్రమింకేటికి! కుర్వరమావవలయుఁ!
జక్రిహింసిరియేల! చక్రిభక్తుండవు!
విక్రమంబిదియేల! ద్విజులుపన్నగులు.
గుహచొచ్చి, పవనంబు గ్రోలుచుఁ జొక్కి,
తుహినాంశునిజకాంతి తూకొనఁగలిగి,
కంచుకమోక్షంబుగలుగు భోగీంద్ర
లించుక వెల్తి యోగీంద్రులుగారె!"
అనుటయు, జనమేజయక్షితీశ్వరుండు
కనికరం బెంతయుఁ [1]గలిగి నవ్వుచును
అక్షణంబున సర్పయాగంబు మానెఁ.
దక్షకుం డావేళఁ, దాను నింద్రుండు

---

* ఈ పాముల పేర్లపట్టిక, తుదిమొదలు లేక చీకాకుగానుండుటచేఁ, గొంతవఱకు నక్షరములపోలిక-నిబట్టి కవిత్రయభారతానుసారముగా సవరింపఁబడెను.

1. గవలి. (మూ).

నిట 'తక్షకాయ సహేంద్రాయ' యనెడు
కుటిలమంత్రంబుఁ జెప్పుచుండఁగ నదలి,
హాహారవంబుతో నంతరిక్షమున
నాహుతిదిరుగుచు నగ్నిలోపలికి
నేతేర, నాస్తీకుఁడెలుఁగెత్తి నిలిపి,
పాతాళమునకంపె భయమెల్ల మాన్పి.
ఎనయంగ నాస్తీకముని పుణ్యచరిత
వినినవారికి లేదు విషధరభీతి.
ఆస్తీకముని మాన్ప, నట్లు నాగంబు
ప్రస్తరింపుటమాని, పారీక్షితుండు
నిగమార్థవిదులకు నఖిలహోతలకుఁ
దగనొప్పు సంపూర్ణదక్షిణలిచ్చి,
యొనసిన వేడ్కతో నమ్మునీశ్వరుల (౧)
ననుపక తనయూరి కరుదెంచి, యందుఁ
బదివేల పసిఁడికంబముల కూటమున
మృదులతల్పంబున నొఱసికూర్చుండి,
యుచితాసనంబున నునిచి సన్మునుఁ
సుచిరతేజస్కు సాగిఁ బూజించి,
వ్యాసు నశేషభావనఁ బూజచేసి,
యాసంయమికి మ్రొక్కి యంజలిచేసి :
"అయ్య, వేదవ్యాస, ఆగమావాస,
నియ్యమగ్రహములు నిఖిలవేదములు ;
నీవాక్యసీమలు నిఖిలశాస్త్రములు ;
భావింప నూతనబ్రహ్మవు ; గాన,
బంచమవేదంబు భారతాఖ్యంబు
మించిన వేడ్క భావించినకవివి.
అది నాకు సర్వంబు నానతియీవె !
ముద మొప్ప వినియెద మునులసన్నిధిని.

నాకలోకంబున నాగలోకమునఁ
జేకొని చదువంబడిరి శిష్యులను ;
ఈలోకమున నాఁడు సేవింపఁ దయిఁ
దై త్రైలోక్యమునఁ దగ తనరినట్లుగను."
అనిన, వేదవ్యాసుఁ డనఘ ప్రార్థనకు
సంతోషచిత్తుఁడై యుండఁజూచి,
వారివారికి వేదవర్తిల్లుటఁజేసి,
యారాజవరున కిట్లని యానతిచ్చె:
"ఆనిన బ్రహ్మహత్యాది[1] పాపముల
కేను ప్రాయశ్చిత్త మిది చేసినాఁడ.
వినిమెడు వేదకాంక్షను నెవ్వరికి
జనియించు నాతండు జగతిని నాఁడు.
నీనిమిత్తంబున నిఖిలమానవులు
నానుకయున్న భవాంబుధి గడచి
శ్రీనిధిపదభక్తి చెందఁగలారు ;
మానవనాథా, యనుమానంబు లేదు.
కావున, నీపుణ్యకథ గడముట్ట
సావధానమున వైశంపాయనుండు
చతురుండు సకలశాస్త్రార్థకోవిదుండు
హితమతి నన్నియు నెఱిఁగించు నీకు."
నని వానిఁజూపి సంయమిపోవుటయును,
జనలోకపతి వేడ్కసంధిల్లనున్న,
వధలక యతనికా వ్యాసజన్మంబు
మొదలుగా నక్కథ ముని చెప్పఁదొడఁగె:

ఉపరిచరవసు వృత్తాంతము

"వసువనియెడు రాజు వనధిపర్యంత
వసుధ యేలుచు, నూఱువర్షముల్ తొల్లి

1. పాతకుల. (మా)

తపమున కగ్గి [illegible] చరింప,
విపులవంశుఁడైన యుక్సోలుప్రకృప
ననలభానుసమానసమాన విమానంబు
వినువీధి నెప్పుడైన విహరించుచుండ
గాంచి యాకాశమార్గమునఁ జరింపఁ,
గాంచనరుచులు లోకమునెల్ల నిండ
నుపరిచరుండయి, యుర్వీశ [illegible] రాజు
నపరిమితానందుఁడై యొప్పుమీరె.
ఆరయ నొక్కెడ [illegible]పురము
చేరువఁ బాఱు విశేషసంపదలఁ.
జూచు నొక్కొక్కమాఱు సుకుమారమీన
లోచన శుభగుణ లోలదృష్టులను;
బలుకు నొక్కొక్కమాఱు బక చక్రవాక
కలహంస మధుకర క్రౌంచనాదముల;
మెలఁగు నొక్కొక్కమాఱు మృదుల మృణాళ
వలనహస్తవిలాస వైభవంబొప్ప;
నెలయు నొక్కొక్కమాఱు వీచిసంక్షోభ
కలిత కైరవ ఫేన కపుల హాసముల;
వనవారణములు ప్రవాహమధ్యమున
మునుఁగఁ గుంభకుచాద్రులును గాననైన,
భయవతిగతిఁ బద్మపత్రాంబరమున
నయమతిఁ గప్పు నున్నతి నొక్కమాఱు;
నిగిడిన యిసుకతిన్నియ పిఱుందునకుఁ
దగుమొలనూలగు తజ్ఞలెన్నంగ.
దరి నోలిరాలిన తరుముకుళముల
యురుపంక్తి శోభిల్లు నొక్కొక్కమాఱు;
అరవిందములమీఁద నళిసమూహంబు
సరసవైఖరి వ్రాలి సందడించుటయును,

రాజిత కల్హారరాజీహస్తకంబు
రోజితోఁ దోఁచెఁ బెన్నొక్కొక్క వగలు ;
కీర్తింప నీరేజ కొలనిల్లు చేఱు
లక్షించి. కోలాహలంబుగా దిశ
రతిరాజవశత నేప్పుడుఁ బొంగిపొంగి,
'సుతభిక్షమిడఁగ! చేఁజాచెగ' ననుచు
నెడపక యయ్యోటి కెలమి నడ్డంబు
వడిగఁ, బ్రవాహంబు పాఱక నిలిచి,
'యుచితవాఘుసంగూడి యుబ్బెనో' యనఁగఁ
బ్రచురంబుగానుబ్బి పట్టణంబునకు
బెగడుపుట్టించినఁ, బృథివీశుఁ డలిఁగి
తుదికాల నగ్గొండఁ దొలఁగఁద్రోచినను,
అక్కొండనున్నవా రటనున్న పుట్టి
రొక్కకూఁతురుఁ బుత్త్రుఁ డుత్తమాకృతులు.
మగవాని రాజుగా మత్స్యరాజ్యమునఁ
దగనిల్పె నృపతి. యాతన్వికిఁ జొక్కి :
"గిరికినిబుట్ట నాగిరిజయుంబోలె
గిరికాభిధానంబు కృతమతిఁ దాల్చి,
నాధర్మపత్నివై, నవరత్నఖచిత
సౌధవీధులయందుఁ జరియించు కాంత!"
అని దానిఁ బెండ్లియై, యనమాత్రరతులఁ
దనియక, రెండు నాఁడు ధరణీశ్వరుండు
వేటలోనుండియు, విరహాభావంబు
గాటమైయుండ నక్కాంతనే తలఁచె.
తలఁచినతలఁపు ప్రత్యక్షంబుకంటె
నెలకొని నిజమైన నెటి నోర్వలేక,
మనసున రతిచేసి మదనాంబుధార
విసయంబుచాలక వెడలించి, దానిఁ

జయ్యన దొప్పలోఁ జవరించి, యంత
నయ్యెడ సకలభాషాభిజ్ఞుఁడగుట
నొక డేగ రప్పించి యుర్వీశుఁ డనియెఁ :
"ప్రకటితపురుషార్థపరుఁడ వో పక్షి,
విష్ణువాహన వంశ[1] విదితుఁడ వీవు ;
విష్ణుభక్తుఁడ నేను ; వినుమొక మాట.
చిత్తజుజలము నించితి మేనుమఱచి ;
యెత్తెఱంగొనరింతు ! నిదియమోఘంబు !
కట్టెద నీమెడఁ ; గను వేగఁ బోయి,
నెట్టన నీవయ్య నీ చెలియలికి.
ఘనతఁ బక్షంబులుగలిగినవాని
తనయుకు నీదు బాంధవమెందుఁ గలదు !"
అనుచు దగ్గఱఁబోయి యావీర్యపాత్ర
యనఘుండు మెడఁగట్ట, నది మీఁదికెగసి
పోవఁబోవఁగ, మాంసబుద్ధి నచ్చటికి
నావల నొకపక్షి యడ్డంబువచ్చి
యాలంబు సేయు, వీర్యంబు దొలంకి
కాళిందినదునీటఁ గాఱెఁ ; గాఱుటయు,
నదిమ్రింగి గర్భమై యుండొక మీను
చదురైనవిధియాజ్ఞఁ జరియింపుచున్న,

మత్స్యగంధి జనన వృత్తాంతము

నంబుధిలోన జాలంబులు వన్ని
పంబిన యామీనుఁ బల్లెవాఁడొకఁడు
వేఁటలాడుచుఁ బట్టి వేతెచ్చి యింట
వాటంపుఁగూరకు వాలుగఁదఱుగ,

1. విదుఁడవునీవు. (మా)

ముత్తెంపుఁజిప్పలో ముత్యమున్నట్లు
చిత్తజుఁడీమమై చెలువొంద యొకతె
కానవచ్చిన, [1]సిద్ధిగన్ననిర్వేద
పూసిన పాత్రలోఁబోలె, [2]ధీవరుఁడు
నబ్బాలికామణి నాశించినంగ,
గుబ్బుగుబ్బునఁ జన్నుగుబ్బలు చేప
పడఁతియిట్లనుఁ : " దీని భవుఁడిచ్చెఁగాక !
మనఁగెట్లు ! మానెట్లు ! మాటిబిడ్డయెట్లు !
అనపత్యతాదోష మణఁగెఁబో నేఁడు !
పోసరఁ బొందెడుసొమ్ము పోషింపుమన్న.
రక్షించి మన మొక రాజున కిత్తు ;
మత్రణంబునఁ దీఱు సక్కురతెల్లం.
మత్స్యమారణ మింక మానుము నీవు ;
మత్స్యగంధసునామ మలరు దీనికిని ;
పూని పెంతముగాక పూఁబోఁడి". ననుచు

. . . .

ఇరువురుఁ బ్రియమునతో నెత్తమ్మునను
నరయ, సత్యము నది యభివృద్ధిపొంది,
కరువునఁబోసిన కనకంపుఁబ్రతిమ
కరణి యౌవనవేళఁ గనుఁజూడనొప్పఁ,
కాళిందిలో నోడఁగడపు నయ్యాతివఁ
జాలించెఁ గైవర్తచక్ర[3]వర్తియును.

వేదవ్యాసావతారము

అంతట, నొకనాఁడు హరిపరాయణుఁడు
శాంతిశీలుఁడు పరాశరమునీశ్వరుఁడు,

1. నిదిగన్ననిర్వేద. 2. దేవలుండు. 3. వర్తులును. (మూ)

మాససహస్రంబు మఱి తీర్థయాత్ర
చేసి, యచ్చోటికిఁ జెలువొప్పవచ్చి,
లోలవీచుల నాకలోకంబు ప్రాఁకు
కాళిందిదాట నక్కడ త్రోవలేక
‘ యోడవారిచ్చోటనున్నారొ ’ ! యనినఁ,
జేడియవిని వచ్చి చేతులుమొగిచి :
“ యేతెంచి మునినాథ, యొక్క వేయోడ ;
చూతువుగాని నా [1] సూటి యీపనికి ;
వావిరి యమునాప్రవాహంబు దాటి
యావలనున్నాఁడవని విచారింపు.
దట్టపుభవవార్థి దాటెడునీకు
నిట్టికాలువలెంత ! యేతెంతుగాక. ”
యనిన నాయింతి నయంబుఁ బ్రియంబుఁ
దనుకాంతియును జూచి, తాపసోత్తముఁడు
కన్నులతళ్కులుఁ గల్కిమొగంబు
నన్నువనడుము ధైర్యముఁజుట్టికొనఁగ,
నతివలావణ్యప్రవాహంబునందుఁ
బతితుఁడై యాకాశపథము చూచుచును,
జాపలంబున బ్రహ్మచర్యధనంబు
తీవువిల్కాఁడను తెక్కలి గొనఁగ,
నేమియుననక, మునీంద్రుఁ డయ్యేట
భామినివలకేలు ప్రాపుగాఁబట్టి,
యుచితాసనంబుననుండి, యాయతివ
కుచములసొబగును, గురులతేటయును,
నయనవిభ్రమమును, నడుములేమియును,
బ్రియదర్శనంబైనపిఱుఁదుఁ, బిక్కలును,

1. మాలునావనికి. (మా)

ముంగొంగుతొలఁగఁద్రోచి మోఁకాళ్లంటుటయుఁ,
దొంగలించెడు మిసిమితోడఁ బ్రొమ్మించు,
దర్విచే నుదకంబు తప్పించునపుడు
పర్వికానఁగవచ్చు బాహుమూలములు,
బలువున మునివ్రేళ్లఁ బలకఁ ద్రొక్కుటయుఁ,
దలదిండులైన పాదముల పెంపులును,
గిన్నరశ్రుతినాడు కృష్ణాహిపోల
వెన్నున విహరించు వేణియుఁ జూచి,
కౌతుకంబున నోడఁగడపక యుండఁ
జేతులు ముని పట్టి చెలువకిట్లనియె :
" అంగజు[1] సాక్షిగా నబల, యిచ్చోట
సంగమమగుఁగాక సరి నీకు నాకు.
ఉత్తమసతితోడ యోగమానేని,
హత్తిన బ్రహ్మచర్యము చెర్గి[2] పోదు ;
చెరిగిపోయినఁబోవుఁ ; జెప్పెడిదేమి !
తెలివ, నీపొత్తుసంధిలవలె నాకు.
చూచితి శర్వాణిఁ ; జూచితి రతిని ;
జూచితి వారిరాణిఁ ; జూచితి రంభ ;
వింతపుట్టియెఱుంగ ; వేయేల ! నేఁడు
కాంత, నీయెడ నయ్యెఁగన్నుల మరులు."
అనిన, ధైర్యముఁబట్టి యబల యిట్లనియె :
" నను నేలపట్టెదు ! నాకుల మెంత !
యేముపల్లియవార ; మీవు సన్మునివి !
రాములు తేర ! పరాశర బ్రహ్మ !
[3] చెలువుదైవమెఱుంగుఁ ! జెఱుమీనుపొలసు
వలచు నా దేహంబు పతి కయోగ్యంబు.

---

1. కాంతిగా 2. చిర్వవోదు. 3. చిలువదైవ మెఱుంగు చిఱుమీనుపొలసు. (మూ)

[1] అట్టులెగాదె, మత్స్యగర్భమునఁ
బుట్టితి ; మానసుబుద్ధి సంస్కృతము.
గుణదోషములలోన గుణములల్పములు ;
గణుతింప నేను నీ శాంతిఁ గలనె!
అతివలయెడఁగఁ బాత్రాపాత్ర [2] చింత
యతనుండు తా నెఱుంగఁగఁ జేయఁడు మొదల ;
ఆపాటివారమే! యటులుండ," మనుచుఁ,
దాపసాగ్రణ్యుఁ డాదరమునఁ జెప్పెనిది :
"లీల నీతనువు పల్లియపుమలితమగాను
నేలపుట్టఁగ నేర్చు నిభ రాజగమన!
నీచరిత్రం జేసి నిజయోగదృష్టిఁ
జూచితిఁ ; నొక్కరాజనకీపుసుతవు.
'మీనగంధము పోదు మేదిఁగా' యనుచు
మానిని, నీవను మానింపవలదు ;
ఘనసార మృగమద ఘుసగంధసార
ఘనసార రసములు గలుగునేర్పాటి
చుట్టు యోజనమున జోడుముట్టంగ
నెట్టనఁ గలిగింతు నిశరీరమున ;
జనులెల్ల నీవు యోజనగంధిననఁగ
వనితాలలామ, ప్రవర్తింతు గాక."
అనునంత, నతనివాక్ప్రభావమునఁ
దనమేన సౌరభ తతులుల్లసిల్లి
యిరాలువసల్లింప, నించుకసిగ్గు
జాలివట్టంగ నాజవ్వని పల్కెఁ :
"గట్టినవలువూడ్చి, కాంతునితోడ
నెట్టి [3] ప్రౌఢలకైన నీపట్టపగలు

1. అందునగాధమత్స్యంబు. 2. మింత. 3. ప్రౌఢులకైన. (మూ)

రతిసల్పవచ్చునె! రాత్రిగా; దీవు
[1] యతిపతి; వదిగాక, యేనుగన్యకను;
ఈవు మున్నలిగిన నెసగుఁదావాగ్ని;
గావున, నేమిపల్కఁగ నేమియగునో!"
అనుటయు, మునిచంద్రుఁ డంధకారంబు
కనరైనమూడ [2] మం చటగల్గఁజేసి,
కాంతియుఁ గన్నెతనముఁ జెడకుండఁ
గాంతకువరమిచ్చి, కస్తూరితోడ
వరదనొయ్యనవచ్చి, వడి నొక్కచోట
నొరగినయాయోడ [3] నొడ్డునఁజేర్చి,
'రమ్మ'ని కామినీరత్నంబు డించి,
సమ్మదంబున దర్భశయ్య గావించి,
యువిద మన్మథకేళి నోలలాడింప,
ధ్రువకీర్తి యపుడు సద్యోగర్భమునను
నుత్తుంగభుజములు, యోగదండంబు,
జొత్తిల్లుజడలును, సోగకన్నులును,
నీలాభ్రరుచులును, నెఱిఁగృష్ణమృగము
తోలుపుట్టంబు, వర్తులకమండలము,
లీలముక్తాక్షమాలిక, జన్నిదంబు,
వేలఁబవిత్రంబు వెసఁ దోడ మొలవ,
బ్రహ్మాంశమునఁ దాఁ దపస్వియైపుట్టె
బ్రహ్మణ్యుఁ డావ్యాసభట్టారకుండు.
ద్వీపంబునందు సంధిల్లుటఁ జేసి
ద్వైపాయనాఖ్యగాఁ దండ్రిగావింప,
ధర నిట్లుజనియించి తల్లిదండ్రులకుఁ
గరములు మొగిచి: "యోకరుణాధన్యులార,

1. యోతిరతి. 2. మచ్చట. 3. నొయ్యన. (మా)

తపమున కేఁగెద ; దయతోడ ననుపుఁ ;
డపరిమితోత్సాహుఁడై యున్నవాఁడ.
మీనిమిత్తంబున మేనుసిద్ధించె ;
నేనుజేసినపుణ్యమెల్ల మీసొమ్ము.
పలుమాఱు వేడ్కతోఁ బసిగల్గునపుడు
తలఁపుఁడు వచ్చెదఁ దాత్పర్యమొప్ప ; ”
ననిచెప్పి మ్రొక్కి, [1] హిమాద్రియవ్వలికిఁ
జనియె నాతఁడు దేవచక్రంబు పొగడ.
అట పరాశరుఁడును నయ్యేఱు దాటి,
కుటిల [2] కుంతలను వీడ్కొని వేగనరిగె.
ఆవిధమునఁ దప మయ్యద్రి నతఁడు
గావించి, మఱి పెక్కుకాలంబునకును
ఆదిమబ్రహ్మఁ బ్రత్యక్షంబుచేసి,
యాదేవుచే విద్యలన్నియు నేర్చి,
యాదరంబున లెక్కకధికంబులైన
వేదంబు లొండొండ [3] విభజించి తీర్చి,
సారబంధంబుగా జనులకుఁ జదువ-
నేరవచ్చినపాటి నెఱి నాల్గుశ్రుతులు
విరచించి, పిదపఁగావించె భారతము
సరవి సపాదలక్షశ్లోకములను.
అంతట నది మాకు నానతియిచ్చె ;
నింతయు నీకు నే నెఱిఁగింతు వినుము.
పంచాక్షరియుఁబోలెఁ బరఁగినకథను
బంచమవేదంబు పాయక వినినఁ,
బంచపాతకములుఁ బాయు భూనాథ !
పంచ [4] వక్త్రుండిచ్చుఁ బరమసంపదలు.

---

1. హేమాద్రి. 2. కుంతలిని. 3. విభగించి తిగిచి. 4. వక్త్రుండిచ్చు. (మూ)

పరగఁ ద్రేతాయుగపరిణతిఁ దొల్లి
గురువధ నుగ్రుఁడై కువలయాధిపులఁ
బరశురాముఁడు తనపరశువుధార
నిరువదియొక్కమాఱేచి చెండాడి,
1 పేరిననెత్తుటఁ బితృతర్పణంబు
కోరినట్లనె చేసి కోపంబుమాని,
తెలిసి ధారుణియేడుదీవులు నపుడు
లలిమీఱ బ్రాహ్మణులకుధారవోసి
తపమునకేఁగంగ, దైన్యంబుతోడ
నృపులభార్యలువచ్చి, నెఱిదిక్కులేక
తడయుచు, 2 డాఁగుచు 3 దగిసి, కశ్యపునిఁ
బొడగాంచి వేడ్కఁ దత్పుణ్యునకెఱఁగి:
“పావకముఖములఁ బతులతోఁగూడఁ
బోవ మాకబ్బకపోయెఁ బూర్వమున;
నింక నేగతిఁబోదు! మేదియాధార!
మంకిలిగాకుండ నాసతియీవె!
కన్నుగానక క్రొవ్వి కార్తవీర్యుండు
పన్నినకలహంబు ఫలియించెమాకు.”
అనినఁ, గృపారాశియగు కశ్యపుండు
వనితలఁబలికెఁ దత్త్వము విచారించి:
“కులమునిల్పుటకంటెఁ గువలయాత్ములకుఁ
గలవె ధర్మంబులు కలకంఠులార!
తప్పులువట్టక, దయ నేను మీకుఁ
జెప్పెదధర్మంబు చెవిదూర వినుఁడు.
వెరవొప్ప నిందఱు విప్రవీర్యంబు
ధరియింపఁగలరె సంతానసిద్ధికని!

1. పెరిగిన. 2. తాకుచు. 3. దడసి. (మూ)

ఏవగింపక సేయుఁ ; డిదిమహాధర్మ
మేవిధంబులయందు నే వినియుండు ;
నీయుగంబునఁ జేయ రవ్వారు మున్ను ;
నాయాజ్ఞ నిది మీరునడపుఁడు మేలు. "
అనుడు నమ్మునియాజ్ఞ యందఱుఁ జేసి
తనయుఁ గాంచ, నత్తనయు లింటింటఁ
బెరిగి విప్రులయాజ్ఞఁ బృథివి రక్షింపఁ,
బరఁగిన ధర్మప్రభావంబువలనఁ
గురిసె వర్షంబులు గోరినయట్లు ;
ధరణి సస్యములెల్ల ధాన్యమై [1] పండఁగాఁ ;
బెల్లుగా మొదవులు పిదికెఁ జన్నవిసి ;
కల్ల [2] పేదఱిమి రోగములస్తమించె ;
నిరుపురఁగూఁతుల నెనమంద్రసుతుల
నిరపాయులగువారి నెలఁతలు గనిరి ;
పదివర్షములనాఁడె బ్రహ్మచారులకుఁ
జదువక ప్రాపించె సర్వవిద్యలును ;
ముదిసియు, నౌషధంబులలావునలన
వదలరుతలుచు ; చావరు మహీజనులు.
ధరలోన నగ్నిహోత్రములేని ద్విజుఁడుఁ,
బురుషునిఁబాసినపొలఁతియు లేదు.
వన్యధాన్యంబుల వనచరుల్ దనిసి,
సన్యసించిరి హింస జంతువులందు.
హరులును గరులు వాహనములుగాని,
నరవాహములులేవు [3] నరులమోయుటకు.
ఇట్టివైభవముల [4] నెనసి మానవులు
పుట్టయీనినయట్లు భూమిఁ గ్రిక్కిఱియ,

---

1. పెరిగి. 2. పేదరమి. 3. నరులువాహనమిని. 4. నెంచి. (మూ)

గిరి శేష మాతంగ కిటి కూర్మములకు
ధరియింపరాక యెంతయు భారమైన,
ధర నిండుచూలు కాంతయుఁబోలె నలసి,
శరధిలో నురగేంద్రశయుఁ గానఁబోయి,
నామంబునొడివి ప్రణామంబుచేసి
లేమ యల్లన లక్ష్మి లేనత్త లేచి,
వడఁకుచునిట్లనె: "నా ప్రాణనాథ,
జడిసితి మాన్వవేజంతుభారంబు!
నాకునై కిటివైతి; నళిఁ గూర్మమైతి;
నీకుఁబోవున దేవ, నేఁటిపట్టునను.
పుక్కిటఁ బదునాల్గు భువనంబులందు
... ...
ఏనిదే లెక్కకునెక్కుడైనట్టి
మానవమాత్రుల మతిమోహఁజాల.
[1] ఖిలమైన ధర్మ మీక్రియ రాజసుతులు
చెలువార నాచరించిన ప్రభావమున
శాఖోపశాఖలై చెలువుప్పతిల్ల
లేఖపూజిత, ముప్పులేకయున్నారు.
ఇన్నియు నీమూర్తి; లివి యింకఁ గొన్ని
నిన్నుఁగూడినఁగాని నిలువలే." ననినఁ
గరుణించి, ధరఁజూచి కమలాక్షుఁడనియె:
"నరులువ్రేఁగైరని నాతి, వోడకుము;
వచ్చునియావ్రేఁగు నరుఁడనై పుట్టి
పుచ్చెద ములు ముంటఁబుచ్చినయట్లు.
ఏనట్లుపుట్టిన, నింద్రాదు లమర
[2] యోనులు నరులుగా నుదయింపఁగలరు.

1. కల. 2. యోనుల జేరుటఁ. (మూ)

తెలిపి వారలరెండు తెగలుగాఁ గూర్చి
కలహింపఁజేసెదఁ గళ్యాణి, వినుము.
అందు నిందునుగూడి యధికమానవ్రజంబు
మ్రందుదు ; రంత నెమ్మదినుందుగాని".
అని భూమివీడ్కొల్పి, హరి యంత వెనుక
మనుజుఁడై, శ్రావణమాసకృష్ణమున
నష్టమి రోహిణి నర్ధరాత్రమున
దృష్టింప వసుదేవదేవకులందుఁ
బన్నగేంద్రుఁడు బలభద్రాఖ్యుఁ డనకు
నన్నయై మునుబుట్ట, యదుకులాంబుధిని
[1] కృష్ణ నారాయణ కేశవ జిష్ణు
విష్ణు నామసహస్ర విభవంబునందు
రామ రామాంతర రామావతార
సామర్థ్యరూపమై జనియించి మించె.
హరిజన్మ మదివిన్న నఖిలపుణ్యములును
హరిరూపులై యుందు రందును నిందు.

సురాసురులయంశమున భీష్మాదివీరులు జనించుట

హరి యిట్లు జనియింప, నసురులు సురలు
[2] హరివాక్యమున ధాత్రి నటపుట్టుచోట,
వసువులయంశముల్ వలనొప్పఁ దాల్చి
పొసఁగ భీష్ముఁడుపుట్టెఁ బుణ్యమానసుఁడు ;
ద్రోణుండుపుట్టె శుక్రునియంశమునను ;
క్షోణిఁ గర్ణుఁడుపుట్టె సూర్యాంశమునను ;
రూఢి నేకాదశరుద్రులంశమున
[3] గూఢముగ నుదయించె గుణమూర్తి కృపుఁడు ;
మహినిఁ గామ క్రోధ మద మత్సరముల
సహవాసలీల నశ్వత్థామపుట్టె ;

---

1. సహస్రనామకుఁడగు విష్ణునవతారములలో రామత్రయ సామర్థ్యము గలిగి కృష్ణుఁడు జన్మించెనని కవితాత్పర్యమేమో ! 2. హరిలోకమున. 3. గూఢగా. (మూ)

ఉరుశక్తి ద్వాపరయుగము నంశమున
ధరఁ బుట్టి శకుని జూదపుసేర్పుతోడ ;
[1] ఘనుఁడు హంసుండను గంధర్వునంశ
మున ధృతరాష్ట్రుండు పుట్టె భూవిభుఁడు ;
విను మంత [2] మతియను వేల్పునంశమున
జనియించె గాంధారి శతపుత్రమాత ;
కలియుగాంశంబునఁ గడుఁగ్రూరుఁడగుచుఁ
దులితార్కుఁ డుదయించె దుర్యోధనుండు ;
తనరఁ బౌలస్త్యసోదరులు నూర్వురును
దనుజులై యుదయించి రాకౌరవునకు ;
శిశుపాలుఁ డుదయించెఁ జెలఁగి హిరణ్య-
కశిపునంశంబునఁ గడుఁగ్రూరుఁడగుచు ;
అనువొప్ప సహ్లాదుఁడను దైత్యునంశ
మున శల్యుఁడుదయించె భుజబలోన్నతుఁడు ;
తగవొప్ప బాష్కలదైత్యునంశమున
భగదత్తుఁ డుదయించెఁ బరమవైష్ణవుఁడు ;
విప్రచిత్తను యక్షవిభుని యంశమున
సప్రతాపుఁడు జరాసంధుండుపుట్టె ;
సనఘ ! నపుంసకుండగు [3] గుహ్యునంశ
మునఁదోచె మలకంటి (?) మొండిశిఖండి ;
మానుగాఁ బుట్టిరి [4] మరుదంశమునను
శైనేయ విరట పాంచాలురన్ నృపులు ;
సదయాత్ముఁడైనట్టి యమునియంశమున
విదురుండు జనియించె విష్ణుభక్తుండు ;
అదె బ్రహ్మయంశంబునందుఁ బాండుండు
నుదయించె నంతయు నుర్వి మోదింప ;

1. ఘనుడై నవఘుడై గంధర్వయంశ. 2. మయయను. 3. దైత్యునంశ.
4. మను దేశమునను. (మూ)

సిద్ధి బుద్ధి యనంగ సిద్ధకామినుల
యిద్ధాంశములఁ బుట్టి రిలఁ గుంతి మాద్రి ;
ధర్మాత్ముఁడైన యంతకునియంశమున
ధర్మరా జుదయించె ధరయెల్లఁబొగడ ;
నామహాత్ముని తమ్ముఁ డనిలునంశమున
భీమసేనుఁడు పుట్టె భీమప్రతాపి ;
నరుఁడనుముని వచ్చి నాకేంద్రునంశ-
భరమునఁ గ్రీడియై ప్రభవించి మించె ;
[1] సహజు లశ్వినులయంశమ్మున నకుల
సహదేవు లొదవిరి జగతినిఁగసలు ;
శ్రీయంశమున యాజ్ఞసేని జన్మించె ;
నాయెధృష్టద్యుమ్నుఁ డగ్నియంశమున ;
వివరింప భారతవీరులు మఱియు
దివిజాంశ దనుజాంశ దృష్టరూపముల
నవతరించిరి ; యందు నమరాంశులెల్ల
రవితేజుఁడైన ధర్మజుని వారైరి ;
యసురాంశభవులెల్ల నాసుయోధనుని
వసమున నుండిరి వైరంబుదలఁచి.
అట్టిభారతవంశమనుసముద్రంబు
పుట్టెఁ జంద్రునినుండి బుధుఁడాదిగాఁగ.
జలరాశిఁ జంద్రుండు జనియించెఁగాక ;
జలధి చంద్రునియందు జనియించుటరుదు !
నుతికెక్కు దుర్యోధనుఁడు బడబాగ్ని ;
యతిరథ సమరథు లందు జంతువులు ;
పొరిదిఁ బుట్టినరాజసుతులు రత్నములు ;
అరయ వారలకీర్తి యమృతరసంబు ;

1. సహ్యాదయు లశ్వినులంశమున. (మూ)

మొగి ధర్మసుతుని సొమ్ములౌ తురంగములు ;
తగఁ జెలియలికట్ట ధర్మజాతాల్మి ;
కలహానసాయములు కలిసినవదులు ;
తలకొన్న శకునిజూదమును దానివిషము ;
ఆరయ మధ్యస్థుఁడై వినోదించు
నారాయణుం డాదినారాయణుండు.
సకలభూతోద్భవము సరవితో విన్న,
సకలసంపదలిచ్చు సర్వేశ్వరుండు.
ఇట్టివంశమున ననేకులు నృపులు
పుట్టి, యీయిలయేలి పోయిన వెనుక,

యయాతి చరిత్ర

నహుషాత్మజుండైన నవకీర్తిశాలి
యహిమాంశునిభుఁడు యయాతిభూవిభుఁడు
సకలరాజ్యంబును సవరగా నేలి,
ప్రకటించి క్రతువులు బహుభంగిఁజేసి,
యతఁడు శుక్రునికూఁతు నసురేశుకూఁతు
మితి దేవయాని శర్మిష్ఠలన్వారిఁ
బరఁగవరించి, యాభార్గవియందు
వరుసతో యదునిఁ దుర్వసువునిఁ గాంచె.
సహ్యధర్మాత్ముఁ డాశర్మిష్ఠయందు
ద్రుహ్యానుపూరుల దొరయుంగఁబడసె.
అంత, శర్మిష్ఠపై నవనీశుకూర్మి
కొంతకాలమునకు శుక్రునికూఁతురెఱిఁగి,
కోపించి జనకుతోఁ గుందిచెప్పుటయుఁ,
దాపసుండాకవి తద్దరోషించి :
'నాకూఁతు నవ [1] మాననము చేసెఁగానఁ,
జేకూరు వీనికి శిథిలంపుముదిమి.'

1. అవమాన్యత. (మూ)

అని శాపమిచ్చిన నతఁడు నట్లు సూచిఁ
దనయులకిట్లనుఁ దా : 'సుతులార,
మీ జవ్వనంబిచ్చి మీలోన నొకఁడు
నా జరఁ గొనుఁ'. డన్న నలుగురు సుతులు
'నోపము పొ' మ్మన్న, నొసఁగెఁ బూరుండు
చేపట్టె జర, తనచిన్ని ప్రాయంబు
జనకున కిచ్చిన, జననాథుఁ డలరి
తనపంపు సేయని తనయుల విడిచి,
తనరాజ్యమునఁ బూరుఁ దగ వానిఁ నిలిపి
ఘనతపోమహిమ నాకంబున కేఁగె ".
అనవిని జనమేజయావనీనాథుఁ
డనఘు వైశంపాయనార్యు కిట్లనియె :
" వినుతాత్మ, మా వంశవృద్ధులందఱును
ఘనధర్మపరులని కలయ నే నెఱుఁగుదును.
రాజయ్యుఁ దా నెట్లు రమణ యయాతి
రాజు శుక్రునికూఁతు నుద్వాహమయ్యె !
నీసందియము నాకు నెఱుఁగంగఁ జెప్పు ;
మేసమ్మతులఁ జూడ నిది యధర్మంబు ".
అనిన నానృపుఁ జూచి యావ్యాసి పలికె :
" విను మీర్పరింతు నావృత్తాంతమెల్ల ;
మును వృషపర్వుండు ముదమొప్ప దనుజ
ఘనరాజ్యమంతయుఁ గడిమి నేలుచును,
నొనరిన దానవయోధులఁ గూడి
తనర స్వర్గముమీఁద దండెత్తిపోయి,
యమరులుఁ దానును నతిఘోరరణము
నమితంబుగాఁ జేసి యపజయంబొదవి,
ఏతెంచి, తమపురోహితునకు నపుడు
[1] భ్రాంతితోఁ బ్రణమిల్లి భక్తి నిట్లనియె :

1. భ్రాంతితో. (తా)

“ భార్గవ, యెప్పుడు బవరంబులోన
స్వర్గధీరులు మాకు జలదరింపకురు.
నేఁడిదె దైత్యుల నిర్జరోత్తములు
పోఁడిమిఁజంపిరి పుణ్యాత్మ, వారి
సంజీవనీమంత్ర సామర్థ్యమునను
సంజీవితులఁజేసి జయమిమ్ము మాకు ”.
ననుచుఁ బ్రార్థన సేయ, నలరిశుక్రుండు
తనమంత్రశక్తిచే దనుజులఁగాచె.
ఈవిధంబున మఱి యీల్గురాక్షసుల
నేవెంట నాశుక్రుఁ డెలమిరక్షింప,
బ్రదికి దానవులెల్లఁ బ్రబలులై సురలఁ
బ్రిదులక చంపంగ, భీతులై వారు
తమకు సంజీవని తగులమిఁ జేసి
తమసేనపోలియుట తర్కించి చూచి,
తమపురోహితునాజ్ఞఁ ‘దత్పుత్రుఁ గచుని
[1] నమర నీమంత్రార్థ మర్థింత’ మనుచుఁ
గచుఁడున్నకడ కేఁగి, గారవంబొప్ప
నుచితంబుగావించి యొనరనిట్లనిరి :
“ ఓమహాత్మక, నీవు యోగ్యవిప్రుండ ;
వేము మీశిష్యుల ; మిందువచ్చితిమి ;
శుక్రసంజీవనీ సురుచిరస్ఫూర్తి
విక్రాంతి దైత్యులు వెఱవరు మాకు ;
వారిచేఁదెగిన మా వరసేనలెల్లఁ
బోరిలోఁ బోయినపోకలైచనిరి ;
కావున, నీ వింకఁగౌశలంబొప్ప
నేవిధంబుననైన హితమాచరించి,

---

1. అమరనిమంత్రంబు లందింతువనుచు. (మూ)

శుక్రుచే సంజీవి [1] శుభదమంత్రంబు
సక్రమంబునఁగాంచి జగగిరావయ్య!
అట్టైన, మాకు నీయమరరాజ్యంబు
నెట్టనసిద్ధించు నీప్రసాదమున."
ననుచు దేవతలెల్ల నర్థిఁ బ్రార్థింప,
ననయంబుఁ గచుఁడును 'నవుఁగాక' యనుచుఁ
జనుదెంచి, యాశుక్రసంయమీంద్రునకు
వినతి దండము వెట్టి వేడ్కనిట్లనియె :

కచుఁడు సంజీవనీవిద్యకై శుక్రునొద్దకేఁగుట

"ననఘాత్మ, యేను బృహస్పతిసుతుఁడ ;
నానరంగఁ గచుఁడ ; మీయొద్దనె విద్య
లన్నియుఁ జదువంగ నరుదెంచినాఁడ ;
నన్ను శిష్యునిఁగాఁగ నడుపవే!" యనినఁ,
గావ్యుండు 'నట్లనె గావింతు' ననుచు
భావ్యంబు మదిలోనఁ బరికించి చూచి :
'ఋషి వీఁ [2] డమరపురోహితుకొడుకు
ఈడఁజదువుట నాకు నెన్నిక ;' యనుచు,
నాకచునకు వేడ్క నఖలశాస్త్రములు
జోకగాఁ జెప్పుచు శుక్రుఁడున్నంతఁ,
గచుఁడును గురుసేవ కడఁకఁ జేయుచును
నచట శుక్రునికూఁతురగు దేవయాని
నిచ్చలుఁ దనతోడ నెయ్యంబుసేయఁ,
గ్రచ్చఱ నొకనాఁడు కాననంబునను
హోమధేనువుఁ గాచుచుండంగఁ జూచి,
తామసులైనట్టి దానవులలిగి,

---

1. సుపద. 2. విందమర. (మా)

'పగవారిపాలఁబనివట్టిపిఁ' యనుచుఁ
దెగిచంపి; రసములో మిసపతిగ్రుంకె.
వాహోమధేనువులెల్ల నొగిఁ దోవఁబట్టి
తాము యింటికిరాఁగఁ, దనసఖుఁ గచుని
గానక భార్గవి తలఁగి శోకింప,
దానవాచార్యుండు తనయ కిట్లనియె :
" శోకింపనేటికి సుదతి, నీకిప్పు
డేకోర్కె యైన నే నిచ్చెదనడుగు ;"
ననిన, నాతండ్రితో నతివయిట్లనియె :
" అనఘాత్మ, నేఁ డేమి యావులవెంటఁ
గచుఁడు రాఁడాయెను ! నాసలోపలను
[1] బ్రమరంపు, మృగకోటి పాలాయెనో కో !
ఏవిధంబుననైన నెఱిఁగి, నీమహిమఁ
దేవయ్య వాని నాదృష్టిభూమికిని."
అనుడు శుక్రుఁడు తనయాత్మఁ జింతించి,
దనుజులచేనొచ్చి ధరనుండుటెఱిఁగి,
సంజీవనీవిద్య చయ్యనఁబుచ్చి
సంజీవితునిఁ జేసి, సామర్థ్య మొప్ప
రప్పింపఁ, గచుఁ జూచి రాను భార్గవియు
నుప్పొంగె హర్షాశ్రులొలుకంగ నపుడు.
వెండియు నొకనాఁడు వికటాటవులను
దండినావులఁగావ, దనుజులు కినిసి
కచునిఁ జూర్ణముచేసి కలితమద్యమున
నుచితంబుగాఁ గూర్చి యుశనునకొసగ,
దానవాచార్యుం డుదగ్రుఁడై త్రావి
తానుదన్మాఱుఁగక దర్పించియుండె.

1. ప్రచితంపు. (మూ)

అంత మాపటివేళ నావులవెంట
నెంతయుఁ గచుఁ గానక కటా చేసి యావు
జనకునకిట్లను : “ జనక, యిటు చేసె !
ఘనుఁడు నీశిష్యుఁ డెక్కడఁ బోయినాఁడు ?
అసురులు నేఁడును నడవిలోఁ బట్టి
[1] మిసిమింటఁ జేసిరో మిన్నక వాని ” !
అనవుడు భార్గవుఁ డాత్మజకనియెఁ :
“ తనయ, యీవనమునై దానవులెల్లఁ
జలముగొన్నారు ; నేఁ జాల రక్షింప ;
నలయక కచుఁడింక నరుగఁడు దివికి.
తా నెక్కుమాసినిఁ డగఁ గ్రిందుపట్టి
యెడగాను ద్రోయుంగ నెవ్వరివశము ! ”
అనినఁ, దొయ్యాలిపల్కు : ‘ నతఁడు లేకున్నఁ,
గొన నన్నపానముల్ కొనఁడుచు. ’ ననుడుఁ,
దనయపై ననురాగదయఁ దోటఁ జేసి
విని, భార్గవుండు వివేకించి చూచి,
యన్నిలోకంబుల నెందు లేకున్నఁ
గ్రన్ననఁ గని, తనకడుపులోఁ జూడఁ
బోవంగ నందులో [2] బుగ్గిమైయుండె ;
గావున, సంజీవినుసమంత్రశక్తి
బ్రదికించి, వానికిఁ బ్రాణమంత్రంబు
లాదవినదయతోడ నుపదేశమిచ్చి :
‘ యిందాఁక నాజ్ఞాన మొదలించె మధువు ;
నిందితంబగుఁగాక నేటి నింకనుండి ;
[3] పరఁగ మధుపానంబు పాతకం. ’ బనుచు
గురుసమయాముచేసి గురుపుత్త్రుఁ బలికె ?

1. మిసిమిగా. 2. బుద్ధి. 3. పరగని మధుపానపాతకుండనుచు. (మూ)

“ఓవత్స, నీవు నాయుదరంబు చించి
వేవచ్చి యీమంత్రప్రభవంబుచేత
నను బ్రదికింపుము నయవిధి.” యని
యనయంబు నాకుండు పట్లఁ జేసి,
దండప్రణామంబు లొగి నాచరించి
కొండంతభక్తితో గురునకిట్లనియె:
“అనఘాత్మ, నీచేత నఖిలవిద్యలును
దనరంగ నేర్చితి ధర్మమార్గమున;
భారతీదానంబుఁ బ్రాణదానంబు
నేరుపఁగల నింక నెఱయ మాన్యులకుఁ;
బోయెదనే;” యన్నఁ బొంగి భార్గవుఁడు
ధీయుక్తి నాకచు దీవించి యనిపె.

కచదేవయానుల పరస్పర శాపప్రదానము

అనిపిన నాదేవయానికిఁ జెప్పి,
చనియెదనని పోయి జవ్వనిఁబలికె:
“గురుఁడురమ్మని నాకుఁ గోరిపుత్తెంచె;
గురునిచే నంపించుకొని వచ్చినాఁడ;
నెఱి నింకఁ బోయెద నిజగేహమునకు;
నెఱిఁగింపవచ్చితి నింతి, నీ.” కనిన,
ననఘు నాకచుఁజూచి యాదేవయాని:
“వినుమయా కచ, నీవు విభుఁడవై నాకు
నుండుదుగా; కింక నొండుతావునకు
దండికూరిమిమాని తగునె నీకేఁగ!”
అనవుడుఁ, గచుడు నెయ్యముమాని పలికె:
“నను నిట్లు నీవాడ న్యాయమె ముగ్ధ!
గురుపుత్రి వరియించు కుమతులుగలరె!
తరుణి, ధర్మము లెల్లఁ దప్పనాడెదవు!

ఒసఁగూడ వీసమంతటు బొసఁగదనెసి." ననినఁ
గనలి, యాభార్గవి కచునకిట్లనియెను :
"ఓదురాత్మకుఁడ, సత్పురుష బ్రాహ్మణుఁడవె!
నీదురుక్తులు నమ్మి నవెఱ్ఱినైతి.
నీతోడఁజేసిన నెయ్యమింతయును
[1]నీ తెఱంగుననయ్యె నీటివ్రాఁతగిదిఁ!
గావున, మహాకంత్రికపటిణి బెట్టి
జీవమంత్రము నీకుఁ జెల్లకపోవుఁగాక."
అనుచుశపించిన నాతఁడుఁ డలిగి,
యెనయు నాసతిఁజూచి: "యువతి, నేనిట్లు
ధర్మవాక్యము నిన్ను నాఁక నాడినను
ధర్మమే శపియింపఁ దరుణకి నీకుఁ!
బ్రాణమంత్రము నాకుఁబనిసేయకున్నఁ,
బ్రాణ నాశిష్యులు [2]తా మొనర్చెదరు.
ఎనయుంగ నీకును హితుఁడైన మగఁడు
మనుజేశుఁడగుఁగాక మహిమీఁద." ననుచుఁ
గ్రమ్మఱశపియించి కచుఁడు పోవుటయు,
నమ్మానినియు నుండె నాత్మవగచుచును.
అంత, నావృషపర్వునాత్మజయైన
శాంతశర్మిష్ఠ భార్గవపుత్రిఁగూడి
పరిచారికలు పెద్దపరిచర్యసేయ
నరుదెంచి, వనములో నలరఁగ్రీడించి,
చీరలుధరఁబెట్టి శీతాంబుకేళి
వారకగావించి వారిలోవెడలి
శుక్రకూఁతురుచీరఁజుట్టెఁ ; జుట్టుటయు
నక్రమంబున, దేవయాని యిట్లనియె :

1. నీ తెఱంగున నీటనె వ్రాయుపగిది. 2. తా మెకెర్చెదరు. (పూ)

“ నాపుట్టమిది ; గట్ట నాయమ్మ నీకు !
నేపున నీకట్టునీమైనానాకిఁ
గట్టవచ్చునె ! నాతిక్రమింపఁదప్పిదవి ”.
[1] ఇట్టన, మైమఱి నోడి శర్మిష్ఠ
కవిపుత్రికిట్లను : “ గాంభీర్య, నేఁజాల
వివరింప కిటుఁగట్ట పేదసానవు !
రాచకూఁతురనేను ; రమణ నాయొద్ది
గోఁటిబాఁపనికీవు కూఁతురు వింతె !
నీచీర నేఁగట్ట నెఱిగాదుగాక ;
నాచీరగట్టిన నాతి, నీకేమి ? ”

యయాతి, నూతఁబడిన దేవయాని నుద్ధరించుట

అనుచువివాదించి, యసురేంద్రపుత్రి
గొనిపోయి భార్గవిఁ గూపంబులోనఁ
ద్రోయించి, యడవిలోఁ దోడనెవచ్చి
ధీయుక్తిఁ బురములోఁ దెసులకయుండె.
అటమున్న, యాకానయందు యయాతి
[2] పటురీతి మృగకోటిఁబట్టి వేఁటాడి
యానూతిచేరువ నటపోవ, నేడ్పు
వీనులసోఁకిన, వేఁటచాలించి,
తరుణిగాఁదలపోసి, తద్దయువగచి,
పరికించి నూతిలోపలఁ జూచునవుడు,
కనుఁగవఁ గన్నీరు కడునించి యేడ్చి
కొనగోరఁ గన్నీరుగొని మీటుదానిఁ,
బడినభారంబునఁ బయ్యెదజారి
కడలేనికుచకాంతి గప్పినదాని,

1. రొట్టైననేమైనరోవి. 2. పటురయ. (మూ)

నెడగల సుడివోలె నింపైన యట్టి
బహుగుణన్నదునాతిఁ బ్రకటింపుచూపఁ
గనుఁగొని, యారాజు కరుణాత్ముఁడగుచు
వనిత వేవెడలించె నలకేఁగినట్టి
ఆరీతి నాకూప మందె దేవయాని
వారక వెడలి, యానుమానునకుఁ
దనచరితంబెల్లఁ దప్పక చెప్ప,
వనము వెల్వడివచ్చి నపి యున్నమాటయును
దనపురంబున కేఁగె తళమునం దంత
చనినంత, భార్గవి చనక యారికిని
ఘూర్ణికయనుచెలిఁ గోరి రావించి :
“నిర్నిమిత్తము నన్ను నేఁడు శర్మిష్ఠ
నూతిలోపలఁద్రోచి, నూర్గురు దాసు
నే తెంచెఁగాన నేనింటికి రాను.
ఈ తెఱంగంతయు నీవిప్పుడేఁగి
మాతండ్రి కెఱిఁగింపుమా! చాలు.” ననిన,
నదియును ‘నగుఁగాక’ యని పోయి, యతని
కాదటంగ నంతయు నోడక చెప్ప ;
జెప్పిన, శుక్రుండు చేరంగఁబోయి
తప్పక కూఁతుతో దయనిట్లు పలికె:

శర్మిష్ఠ దాసియై దేవయానిఁగొలుచుట

“ఓబాల, నీకేల యుగ్రకోపంబు!
[1] ఈబాము లేనుండ నెట్లుగానచ్చు!
శర్మిష్ఠ చేసినసాహసంబెల్లఁ
గర్మవశం; బింతె! కందంగవలదు.

1. ఈబాములనునుండ. (మా)

ఇల్లు [1] పట్టుము ; నీకు నిచ్చోటునుండఁ
దల్లి, ధర్మముగాదు ; తరుణివిడువు."
అని యొడంబఱుచుచో, నంత దైత్య-
ఘనుఁడైన వృషపర్వ [2] క్రవ్యాదవిభుఁడు
తనతనయ చేసిన దంటతనంబు
మనమున నెఱిఁగి, యమ్మగువఁ దోడ్కొనుచు
వచ్చి యాగురునభివందించి పలికె:
'హెచ్చి మాశర్మిష్ఠ యీయింతి కెగ్గు
లానరించె ; దీనినేలుఁడు దాసిగాఁగ ;'
ననిన, నాశుక్రుండు నంగీకరించె.
అప్పుడు వేడ్కతో నాదేవయాని
యుప్పొంగి, శర్మిష్ఠ యొగిఁదన్నుఁగొలువ,
జనకుండు వృషపర్వసహితుఁడై యగ్ర
మునఁబోవ, నేతెంచెఁబురవరంబునకు.

దేవయాని వసంతవన విహారము

అంత, నాభార్గవి యొకనాఁడు
కాంతశర్మిష్ఠాదికాంతలు గొలువ
వనకేళిచేయుచో, వలనొప్పు నపుడు
వనమున నొప్ప [3] య్యె వాసంతలక్ష్మి.
మాకంద మందార మధుక మాలూర
శాఖోట పాటలి చంప కాశోక
సల్లకీ బిల్వాది సకలభూజములు
మొల్లంబుగాఁ బూచె ముదమొంద నలులు.
విరహాలపై దండువెడలంగ మదనుఁ
డిరవుతో మునుబంచె నెలగోలనంగ,

1. పట్టూట. 2. గంపారి. 3. యవ్వనవసంతంబు. (మూ)

మిండతుమ్మెదపిండు మించుఁబూఁదేనె
కండక్రొవ్వునఁ గ్రోలి [1] కలఁగుండుపెట్టి ;
'మానినీమణులార, మానంబుమాని
మానుగాఁ గలియుఁడు మగల' నన్నట్లు,
మావిలేఁజివురెల్ల మత్తిల్ల [2] మెసవి
కోవిలకదుపులు గొణఁగఁగఁదొడఁగ ;
ఫలరసధారలు బాగుగాఁ గ్రోలి,
చిలుకమూఁకలు గూడి చిరలుగొట్టుచును,
పంచబాణుని తేరి [3] ఛార్యాలమనుచు
ముంచి పాంథులమీఁద మొగసాజ్జచేసె ;
విరహులవిరహాగ్ని విదితంబుసేయ
మరుఁడుపుత్తెంచిన మందిది యనఁగ
మలయాద్రిచలిగాలి మధురసౌరభము
వలనొప్పఁ బొలసె నవ్వనవీథులందు.
అప్పుడు భార్గవి యతిసంభ్రమమున
నుప్పొంగి, చెలులతో నుద్యానవీథి
విహరించి, యెంతయు వేడ్కలింపార
బహుపుష్పవితతులు బహుభంగిఁగోసి
పోగులుపోయించి, పుష్పాస్త్రునచట
బాగుగానొదవించి భక్తిప్రాయించి,
పూజించి యవ్వేల్పుబోఁటికిమ్రొక్కి
రోజుతోఁ గొనియాడెః "రతిరాజ,
చిగురుఁగైదువుచేతఁ జిత్రంబుగాఁగ
జగములన్నియు గెల్చు జగదేకవీర ! "

... ...

... ...,... ... ...

---

1. కడుగుండుపెట్టి. 2. చెనసి. 3. బాకాల. (మూ)

యయాతి దేవయానిని వివాహమగుట

అనుచుఁ బ్రార్థనచేసి యంజలిచేసి
మనమున నలరి నెమ్మదినుండె. నంత,
నట యయాతిక్ష్మా [illegible] బూని,
బటురీతిఁ జతురంగబలము తోడ
వేఁటకుఁ గ్రక్కున వలల్ వెస[1] బోయవాండ్రు
వాటంపుడేగలు వలనైన తెరలు
మొదలైన సాధనంబులు చాల గలిగి,
పదిలుఁడై యడవికిఁ బసతోడవచ్చి,
తెరలును వలలును దినిత్రిపన్నించి,
చుఱుకుగా మృగముల జోపు వెట్టించి,
పటహ భేరీ శంఖ పణవ నిస్సాణ
పటువాద్యములు చెవుల్ పగుల మ్రోయించి,
బెదరిన మృగరాశి ప్రిదులక డాసి,
వదలక కుక్కలఁ బాఱంగ విడిచి,
బాణజాలము లేసి పార్థివోత్తముఁడు
త్రాణతో శరభాలి ధరమీఁదఁ గూల్చి,
సింగాల వధియించి, చెండి బెబ్బులుల,
భంగించి యెలుగులఁ, బందులఁ గ్రుచ్చి,
మన్నుపోతులఁ ద్రెంచి, మహిషాళిఁ ద్రుంచి,
చిన్ని[2] కొర్నవగండ్లఁ జెలఁగి ఖండించి,
కడతులఁ గారించి, ఖడ్గజంతువుల
మడియించి, చిఱుతల మదమెల్లఁ ద్రెంచి,
దుప్పులఁ దెగటార్చి, తూఁటాడి కరుల,
నొప్పించి యెద్దుల, నుడుగక మఱియుఁ,

---

1. బోవు. 2. కొదవ్వలేళ్ల. (మూ)

డక్కనమృగకులఁ దఖలిచెండాడి,
వెక్కసంబుగ డేగవేఁటయు నాడి,
తనసేనలూను దాను ధరణీనాయకుఁడు
వనములో వేడ్కమై వర్తించునంత,
విరిదమ్మివిరులపై విహరించి, యలరు
తగూణల సుసుగురుల్ తరళింపఁజేసి,
వనపుష్ప సౌరభ వాసితంబగుచు
పసుపుజేర్పై వీచె మందమారుతము.
తరుణుల చదురులు, గంటమాటలును,
బరిహాసములు వినఁబడెఁ ; బదుటయును,
చెవులలో నమృతంబు చిలికినట్లైన
సవలీల నేతెంచె నరనాయకుండు.
చుక్కలలోనున్న శుభ్రాంశు కలికి
చక్కఁదనంబున [1] జవ్వనంబునను
చెలులలోపల నెల్లఁ జెలువమై మిగుల
లలితభావంబున లలినొప్పుదాని,
నెఱిగలకురులును సిడుదకన్నులును,
మెఱుఁగుఁజెక్కిళ్లును, మించినమోవి,
నగనగనని యొడి నవకంపుమోము,
జిగిబిగి గలిగెడి చిన్నిచన్నులును,
దగఁదగనని యొడి [2] తేలికనడుము,
ధగధగమని యొడి తను [3] వల్లరియును,
నూఁగారు [4] సౌరు, నన్నువలైనవళులు,
బాగైనపిఱుఁదును, [5] బసిమిపాదములుఁ
గలిగి కాంతలకెల్లఁ గాంతియై [6] నిలిచి
యలరెడు నా దేవయాని నానృపుఁడు

1. జవ్వనియగుచు. 2. తెలివిసన్నడుము. 3. వల్లకి. 4. నారు. 5. బసని.
6. గెలిచి. (మూ)

గనుఁగొని, యాశ్చర్యకలితుఁడై మున్ను
మనమున నెఱుఁగనిమాడ్కి నిట్లనియె:
"ఇందీవరాక్షి, నీవెవ్వరిదాన!
ఎందుండివచ్చితి విచ్చటికిపుడు?
వెస నీకుఁ బేరేమి? వీరలెవ్వారు?
మసలక చెప్పు మామనను మోదింప."
అనిన, భార్గవినవ్వి యతనికిట్లనియె;
"విను, మఱచితె నన్ను విజ్ఞానివయ్యు!;
శుక్రుండుమాతండ్రి; సురుచిర తేజ (?)
విక్రాంత, నాపేరు విను దేవయాని;
పరిచారికలు నాకుఁ బరఁగవీరెల్ల;
సారిది నీవన [1] శోభఁ జూడవచ్చితిమి.
మున్ను నే నూతిలో మొఱవెట్టుచుండఁ
గ్రన్ననఁ గడఁక నాకడ కేఁగుదెంచి,
నావలచేయి యున్నతి వడిఁ బట్టి,
వే వెడలించితి విపినకూపంబు.
కావున, నదియపో కరుణావిధేయ,
భావింప నాకయ్యెఁ బాణిపీడనము.
నాఁటనుండియు నిన్ను నాటినకూర్మి
వాటమైయున్నది వదలింపరామి.
ఈకాంత [2] లిందఱు నెలమి సేవింప
నీకాంతనయ్యెద నెలమిఁగైకొమ్ము."
అనిన, యయాతి [3] శంకాయత్తుఁడగుచు
మనమున ధైర్యంబు మఱువెట్టిపలికె:
"ఓముగ్ధ, యీమాట లోనఁగూడ దెందు;
నేము రాజన్యుల; మీవు బ్రాహ్మణివి;

1. కేళి. 2. లిద్దఱు. 3. కామ్యకచిత్తుఁడగుచు. (మూ)

కాన, వివాహంబు కాఁగాఁదు నిన్ను ;
నేను ధర్మముదప్పనెట్లు సేయుదును ! ”
అనవుండు నయ్యింతి యనుకూలయగుచు,
మనమునఁ దమతండ్రి మహితాత్ముఁదలఁచెఁ ;
దలఁచిన, శుక్రుండు తడయక వచ్చి
[1] నిలిచె నాపుత్త్రి కానృపుల కిట్టెదుర.
అప్పుడా రాజన్యుఁ డా దేవయాని
యుప్పొంగి ప్రేమిల్ల, నుబ్బి భార్గవుఁడు
ఆసీనుఁడై వేడ్క నవనీశుఁ బలికె :
“ భానురాత్మక, నీవు పరమపుణ్యుఁడవు ;
రాజవు ; సద్ధర్మరతుఁడవు ; గానఁ,
దేజిత నాకూఁతు దేవయాన్యాఖ్య (?)
నిచ్చితిఁబత్నిగా ; [2] నీమె యెల్లెడల
నచ్చినధర్మంబునకు నగు నీకు.”
అనుచుఁ బార్థివచంద్రు ననుమతుఁజేసి,
తనపురంబునకు నాతనయతోఁగూడఁ
దోకొని, వేడుకఁదూర్యముల్ [3] మొరయ
భూకాంతునకుఁ బెండ్లి పుత్త్రికఁజేసి,
దివ్యభూషణములు దివ్యాంబరములు
దివ్యగంధములుఁ బుత్త్రికి నల్లునకును
గట్టంగనిచ్చి, యాకావ్యుండు వారిఁ
బట్టణంబునకంపి, పార్థివేంద్రునకు
శర్మిష్ఠఁజూపి సంశయమేదిపలికె :
“ ధర్మాత్మ, వృషపర్వదానవేంద్రునకుఁ
గూఁతురీకోమలి ; కోమలగాత్రి ;
బ్రాఁతి నాపుత్త్రికిఁబరిచారికనక,

1. నిలిచె నానృపతిలకా పుత్త్రి కట్టెదుర. 2. నీవెల్లయెడల. 3. మెఱయ. (మూ)

శయనంబు వెలిగాఁగ సర్వభోగములు
నయవిధి దీసికి నడుపుము నీవు."
అని చెప్పి భార్గవుండటఁ బోయెఁ; బోవ,
మనుజేశ్వరుండును మదిలోన నలరి,
దేవయానియుఁ దాను దేవేంద్రుభాతి
భావజరాజ్యసంపదలందుచుండె.
అంత, గర్భిణియైన యా దేవయాని
కెంతయు నరుచితో నెసగె వేవిళ్లు;
మోము వెల్లఁబాఱె; మురిపెంబు దక్కెఁ;
వేమాఱు నయనముల్ [1] వెల్లనై తోఁచెఁ;
బాలిండ్లముక్కులపస నల్లనయ్యెఁ;
బాలకి యాలోనఁ బదియగు నెలను
యదుఁడు తుర్వసుండను నిరువురసుతులఁ
ముదమొప్పఁగాఁ గాంచె; మోదించి నృపుఁడు
పుత్త్రోత్సవంబులు పొలుపారఁ జేసి,
ధాత్రి యేలుచునుండె ధర్మమార్గమున.
పుత్త్రులు లేని యాభూజను లెల్లఁ
బుత్త్రులఁ గాంతు రీపుణ్యకథ వినిన.

యయాతి, శర్మిష్ఠకుఁ బుత్త్రదానంబు సేయుట

ఒకనాఁడు వేడ్కతో నుద్యానవనము
కొఁకఁడు నేతెంచుచో, నొంటిమై నచటఁ
జీఁకటిలోనున్న శీతాంశురేఖ
లేఁకువ నొప్పెడు దేహంబుదాని,
సమ్మతి ఋతుశుచిస్నాతయై వచ్చి
కమ్మని తావులఁ గరమొప్పుదానిఁ,

1. వేడ్కనై. (మూ)

బలుమాఱు పయ్యెద పాటించుకొనుచు
జిలిబిలిసిగ్గునఁ జెలువైనదాని
నమలాంగి శర్మిష్ఠ నారాజుచూచి
తెమలియుండఁగఁ, గాంచి తెలివయుఁగదిసి
ప్రణమిల్లి పలికె : "నోపార్థివచంద్ర,
గణుతింప దైత్యేంద్రకన్యను నేను ;
వెసఁ గానలోఁగాయు వెన్నెలపోలెఁ,
బస దేఁటిగొననిపువ్వుము తావిపోలె,
నవనిఁదాఁచిన రత్నహారంబు పోలె,
ధవుఁబాయు కామినీతండంబుపోలె
నాజవ్వనంబెల్ల నానాఁటికిట్లు
లోఁజ నూరకపోయె నోదయాధార !
ఋతుమతినై యేను నట్లున్నదానఁ ;
జతురత నాకోర్కి సలుపవే దేవ !"
అనుటయు, రాజన్యుఁ డబలకిట్లనియె :
"వినుము, నీమాటలు వినఁగూడదిపుడు ;
శుక్రుండు నిను మున్నుజూపి [1] చెప్పుచు, న-
వక్రముగ నాకునేవాక్యంబుచెప్పె
నావిధంబున నేను నరుగుదుఁ ; గాని,
యేవెంట నామాట లేదాటవెఱతు."
అనవుడు శర్మిష్ఠ : "యట్లల ! దీనఁ
దనరిన సత్యంబు దలఁగదు నీకుఁ ;
'బ్రాణసంకటముల, బ్రాహ్మణక్రియల,
రాణతోఁ బెండ్లిండ్ల, ద్రవ్యభంగముల,
నతివయు ఋతుమతియై యుండుచోట్లఁ
బతి కల్లలాడినఁ బాపంబులేదు'.

1. చెప్పుచును—వక్రంబుగా. (మూ)

అని చెప్పవిందు నే నఖిలశాస్త్రములఁ ;
విను నీవు బొంకితి వెసఁబెండ్లియందు. ”
అనియొడంబఱచిన నతఁడిచ్చగించి,
[1] యొనరిన రత్నంపుటోవరులందు
నిపుణత బహుపుష్పనిర్మితశయ్య
నపరిమితోత్సాహుఁడై పవ్వళించి,
శర్మిష్ఠనీక్షించి, సరసంబులాడి,
మర్మంబులన్నియు మఱి యంటియంటి,
మొఱుఁగుఁజెక్కిలిగీఁటి, మించుఁబాలిండ్ల
గుఱుతులుగాఁ గొనగోళ్లనాటించి,
బిగియఁ గౌఁగిటఁజేర్చి, బింబాధరంబు
తగ నొప్పఁజపిగొని, తద్దహర్షమున
యువతి మన్మథకేళి నోలలాడించి
యవనీశ్వరుఁడుపోవ ; నపుడు శర్మిష్ఠ
వలుదక్రొమ్ముడి వీడి, వదనంబువాడి,
తిలకకస్తురిజారి, దిటవెల్లదారి,
తఱుచావులింపుచు, ధవళనేత్రముల
నెఱికెంపుదోఁపఁగ, సిలుగుచు, మఱియుఁ
బొదవిన సంభోగభూరిచిహ్నమ్ము
లొదవంగ, గర్భమై యోగ్యంపుఁదిథుల
దృహ్యానుపూరుల ధ్రువకీర్తియుతుల
సహ్యధైర్యులఁ గాంచె సత్క్రమంబునను.
అంతట, నొక్కనాఁ డాదేవయాని
కాంతుండుఁ దానును గదియంగనుండి,
శర్మిష్ఠకొడుకులు చదురొప్ప నచటి
కర్మిలి నేతెంచి యాడుచుండఁగను,

1. యొనరినరత్నంబుటోవరిగలిగి – నెపుణైనబహుపుష్పనిర్మితశయ్య. (మూ)

రూపవై భవకళారూఢి నారాజు-
రూపంబులై యున్న, రోషించిచూచి
మగనితోనిట్లను : ' మనుజేశ, వీరు
తగవొప్ప నెవ్వరితనయులో ! ' యనిన
రాజూరకుండిన, రమణి యాసుతుల
నోజతోనడిగె ని : 'ట్లో బాలులార,
మీతల్లిదండ్రుల మృదురీతి నాకుఁ
బ్రీతిఁజెప్పుఁడు మీకు బెల్లమిచ్చెదను. '
అనిన బాలురుపల్కు : ' రతివ, మాతండ్రి
తనర యయాతి ; మాతల్లి శర్మిష్ఠ. '
అనవిని భార్గవి యతిశోక కోప-
వినతయై, యచ్చోటువీడ్కొనిపోయి
తనతండ్రికంతయుఁ దప్పక చెప్పఁ,

శుక్రుఁడు యయాతిని శపించుట

గనలి, యాశుక్రుఁ డాకన్యనూరార్చి :
" నిను డాఁగురించి యానృపతి శర్మిష్ఠ
ననుభవించినయట్టి యాపాపమునకు
వదలజవ్వన, మొల్ల వాసియుఁదక్కు-
ముదిమినొందు " ; నటంచు ముని శాపమిచ్చె.
నిచ్చిన, వివశుఁడై యొణఁగి యయాతి
యచ్చుగా శుక్రున కందంద మ్రొక్కు,
యనయంబు భక్తితో నంజలిచేసి :
" యనఘాత్మ, చేసితినపరాధమేను ;
గావవే ! ముదిమి నేఁగడవంగనోవ ;
భావింప విషయానుభవకాంక్ష గలదు."
అనియునిప్రార్థింప, నతఁడు చింతించి
తనలోన నొక్కింత దయచేసి పలికె :

"భూప, యీముదిమి నీపుత్త్రులలోన
నేపుత్త్రునకు నైన నిచ్చి, నీవిపుడు
వానిప్రాయము గొను; వలనొప్ప వెనుక
పూని రాజ్యభరంబు పూనుము వాఁడె".
అననియ్యకొని, నృపుఁ డతనివీడ్కొనుచుఁ
దనపురి కేతెంచి తరుణియుఁ దానుఁ,
గొడుకులనేవురఁ గూర్చి యిట్లనియె:

యయాతి యదుప్రభృతుల శపించుట

"వెడగైన ముదిమిచే విహరింపఁజాల;
నుడుగదు భోగేచ్ఛ యొగి నింక నాకు;
నడుకక మీలోన నలి నెవ్వఁడైన
జవ్వనంబిచ్చి నాజరగొనుం". అనిన
నవ్వి, యిట్లనిరందు నలుగురు సుతులు:
"విభువర, నీ కేమి వెఱ్ఱిపట్టినదొ!
విభవులై చరియించు విభుకుమారకులు
చిన్నిప్రాయంబిచ్చి, చెడ్డయీముదిమి
గ్రన్ననఁదాల్తురే కడఁక నెందైనఁ!
గొంచక యెటువంటి కూళ[1] మానిసియుఁ
బంచదారకుఁ దాడు ప్రతి[2] విల్చుకొనున!
అని విడనాడిన, నారాజు కినిసి
తనయుల నలువురఁ దప్పకపలికె:
"పుత్త్రులా మీరలు! భువి మత్తులార!
శత్రులుగాక; యేజనకుఁడ మిమ్ముఁ
బనిచినఁ, జేయంగ భావ్యంబుగాదె!
తనరఁ దండ్రికిఁగానితనయులేమిటికి!

1. మానసులు. 2. విల్చు.

నానాకార ¹వినీతులై సుకృతిశాంతస్వాంతులగుచు
భూచక్రమున మ్లేచ్ఛభూమిఁ బాలింపుఁ ; ”
అనుచు నా యయాతి ద్రుహ్య్వనుతుర్వసుల
గొనరంగ యదువును నొసగె శాపంబు.
అప్పుడా పూరుఁడు నాతండ్రికెఱఁగి,
తప్పక కేల్మోడ్చి తగ నిట్టు పలికె :
‘పూనెద నీజర భూనాథ, నాకు
జానొప్ప నిమ్ము నా జవ్వనంబంది.’
అనవుడు రాజన్యుఁ డతని హర్షించి,
తనజరాభార మాతనయునకిచ్చి,
వాని యౌవనశక్తి వలనొప్పఁ దాల్చి,
ఘనముగా రాజ్యంబు మహిమ దీపింపఁ
బెక్కుకాలంబులు పెక్కురీతులను
దక్కక ²పాలించి ధర్మమార్గమునఁ,
దనలోననుభవవాంఛఁ దనిసి మానుటయుఁ,
దనయుని ప్రాయంబు తనయునకిచ్చి,
తన వార్ధకంబంది, తన్నాదరించి,
యనువొప్ప మన్నించి, యాప్తమంత్రులను
విప్రుల రావించి విత్తంబులొసగి,
సుప్రశస్తంబైన శుభముహూర్తమునఁ
నొనరంగఁ బూరుని యుక్తమార్గమునఁ
దనరఁ బట్టముగట్టి, ధరణీవిభుండు
రాజధర్మంబులు రాజనీతులును
రాజైనసుతునకు ³రాజిల్లఁ జెప్పి,
మునివృత్తిగైకొని, మునులును దాను
వనములకేఁగి, తపోవనములలోన

1. నియతులై. 2. కావించి. 3. రాజెల్ల. (మూ)

బహువత్సరంబులు బహువిధంబునను
బహుతపంబులుఁ జేసి, పార్థివోత్తముఁడు
స్వర్గలోకముఁ జేరి, శంభులోకమును
దుర్గమంబైనట్టి ద్రుహిణలోకంబు
మొదలుగాఁగల లోకములయందుఁ బ్రీతి
వదలక కొన్నాళ్లు వసియించి, తిరిగి
సాంద్రవైభవములు చాలఁగైకొనుచు
నింద్రలోకంబునకేని పొందవచ్చె.
వచ్చినఁ జూచి యవ్వాసవుండలరి
యచ్చుగాఁ బూజించి యాసీనుఁ జేసి,
పలికెఁ బార్థివుఁ జూచి పరమమోదమున:

యయాతి స్వర్లోకభ్రష్టుఁడగుట

"కలితాత్మ, నీవంటి ఘనపుణ్యచరితు,
మాన్యైన బహువిధమఖ సోమయాజిఁ
గానమెచ్చోటను; గాంతివిశాల,
ఈవుచేసినతపం బేలాటితపము!
భావించిచెప్పు తప్పక నాకు." ననినఁ
దనలోన నెంతయుఁ దలఁచి, యయాతి
వినతుఁడై హరిఁజూచి వేడ్కనిట్లనియె:
"ఎట్టిదేవతులును, నెట్టిదానవులు,
నెట్టిమునీంద్రులు, నెట్టిరాజులును
జేయంగలేరు నేఁజేసినతపము;
నాయజుండెఱుంగును నన్యులెఱుంగుదురె!"
అనినఁ, గోపంబెత్తి యమరనాయకుఁడు
మనుజేశునిట్లను: "మదియించి, నీవు
పెద్దలతపమెల్ల బీరుచేసితివి;
తద్దయు ధర్మంబుఁదప్పితి; గానఁ,

బోయి యధోలోకమున నుంటు.” ననిన,
నాయయాతి తలంచి యుత్కంఠ నిట్లనియె :
“ అనఘాత్మ, చేసినయపరాధ[1] మునను
ననుగట్టఁ దెచ్చితి నవి నేనె త్రాళ్లు ;
భూలోకమున కేను బోవంగనోప ;
నోలి సత్పథమందు నుండెద నిపుడు.”
అనుచుఁ బ్రార్థనచేసి యంజలి సేయఁ,
గనికరంబున వజ్రి గైకొని యనిచె.
ననిచిన, నారాజు నాకాశవీథి
కొనరంగనే తెంచి యుండుచో ; నంత,
నతనిదౌహిత్రకు లాయష్టకాదు
లతులితతేజస్కు లందుండి వచ్చి,
యారాజుఁబొడగాంచి యంజలిచేసి
ధీరతఁబలికిరి : “ దేవ, నీవిప్పు
డెందుండి వచ్చితి ? వెవ్వరవయ్య !
యెందులకే తెంచి ? తెలిఁగింపుమాకు.”
అనవుడు రాజన్యుఁ డష్టకాదులకుఁ
దన తెఱంగంతయుఁ దప్పక చెప్పె.
చెప్పిన విని, వారు చెలఁగి హర్షమున
నుప్పొంగి, దండంబు లోలిఁ గావించి :
‘ మొనయంగ మీకు దౌహిత్రులమేము
మనుజేశ, చెప్పవే మాకు ధర్మముల !’
ననుడు యయాతి యయ్యష్టకాదులకు
ఘనతరమహిమలు గలుగంగఁ జెప్పి,
ధర్మంబులన్నియుఁ దగ నేర్పరించి,
కర్మంబులన్నియుఁ గడముట్టఁ దెలిపి,

1. కేను. (మూ)

కొంతకాలము వారిఁగూడి యచ్చోట
సంతసంబుననుండి, జగదీశుఁ డంత
మనుమలుఁ దానును మఱియును వేడ్క
పొనరంగఁ బ్రాపించెఁ బుణ్యలోకములు.
ఇట పూరువంశను శాస్త్రహితమార్గమునను
బటుబుద్ధిఁ గ్రతువులు బహుభంగిఁ జేసి,
నడవడి రాజ్యాధినాథులౌనట్టి
కొడుకుల నెక్కుడు కొమరొప్పఁబడసి,
ధర్మమార్గమ్మున ధరణియంతయును
ధర్మాత్ముఁడై యేలి ధన్యుఁడై యుండె.
ఈయయాతిచరిత్ర మెవ్వఁడువిన్నఁ,
బాయుఁ బాపంబులు; ప్రబలుఁ బుణ్యములు;
అతఁడుపోయిన వెన్క నవనినాయకులు
చతురతఁ బెక్కండ్రు చని." యని వేడ్క
జనమేజయునకు వైశంపాయనుండు
మును చెప్పెనని చెప్ప మోదించి వార:
'యనఘాత్మ, తరువాతనైనవృత్తాంత
మనువొప్పఁజెప్పవే!' యనియడుగుటయు,
[1] గౌరీశ పూజాధిక మతానుచార,
చారణ (సంస్తుత) చరితానుసార,
సారస్వతామృత సాధనధీర,
ధీరాంగరంజితాదిమశుభాకార,
కాంతాగృహాంగత ఘనశత్రుశూర, (?)
శూరతాలంకార, సుజనమందార,
భారతాధిప, నీకుబహుళార్థసిద్ధి.

1. గౌరీపూజాభిరమతాభిచార. (మూ)

ఇది సదాశివభక్త హింసాగుణానాసక్త
పదయుస్వాహాప కాశ్యపగోత్రదీప
శ్రుతిపాత్ర వల్లభసూరిసత్పుత్ర
మతిమద్విధేయ తిమ్మననామధేయ
రచితాదిపర్వ నిర్మలకథయందు
నుచితమై యాశ్వాసమొప్పె రెండవది.

తృతీయాశ్వాసము

శ్రీతనయాకార, సీతాచిత్తహార,
చాతుర్యఘన, రామ, జానకీరమణా,
కల్పవృక్షము భాతిఁ గవులకోరికలు
కల్పించుఘనదాత, కడఁకనాలింపు;
అక్కథకుఁడు శౌనకాదిసన్మునుల
కిక్కథాసూత్ర మిట్లని చెప్పఁదొడఁగె.

దుష్యంతచరిత్ర

అట్టిపూరుని వి (పులాన్వ) యంబునను
నెట్టన దుష్యంతనృపుఁడుద్భవించె.
గుబ్బలిపెకలించి గుబ్బలిమీఁద
గుబ్బన వైచును క్రొత్తలావునను;
గజములఁజేపట్టి కడిమివాటించి,
భజనకాకసముపైఁ బాఱంగమీటు;
నఘుసత్త్వంబున ననిలునకైన
జళుకుపుట్టించును జాతుర్యలీల;
బలభేది కొంతయుఁ బరిణామమొసగ
బలిమిమై గాత్రసబలముఁ గారించుఁ;
బగతురఁదెగటార్చి బహుళవిస్ఫూర్తి
జగమెల్ల నేకశాసనముగానేలి,
వరుస బ్రహ్మక్షత్రవైశ్యశూద్రులను
సరి నిజధర్మముల్ సలుపంగఁజేసె.
ఒనరినవేడ్కతో నొక్కనాఁడతఁడు
'తనరాజచిహ్నమై తనరినయట్టి

తగఁ బుండరీక[1] భూదారి భాసురంబు
జగతి ఖడ్గిత్వంబు చాటించెనంబు
వనమృగంబులు దాల్చి వర్తించె బెట్టు'!
లని మృగంబులమీఁద నలిగెనో యనఁగ
వేటలాడఁగఁబూని వెడలె, రాజు
గాటమై సేనలు కొలిచి సేవింప
వందిబృందంబు లైవారంబు సేయ,
నందంద మ్రోయంగ సకలవాద్యములుఁ,
త్రిజగంబు వ్రేల్మిడిఁ దిరిగిరా నోపు
నిజ జవాశ్వరథంబు నెమ్మి నెక్కి,
సకలసాధనములుఁ జనుదేర వెంట
నకలంకగతి నేఁగె నడవిలోపలకు.
శరభ వాహ వరాహ శార్దూల గవయ
రురు శల్య భల్లూక రోహిత వృషభ
కరివైరి వారణ ఖడ్గ గంధర్వ
హరిణాది మృగకోటి నవలీలఁ గదిసి
చించియు, నొంచియుఁ, జెదరఁ జేసియును,
ద్రుంచియు, దంచియుఁ, దూలనేసియును,
గెడపియు, నెడపియుఁ, గీటడంచియును,
బొడిచియు, నడఁచియుఁ, బోకఁ గ్రుమ్మియును,
నలిచియుఁ, బఱచియు, నొగులనేసియును,
బలువిడి నీరీతి బహువిధమార్గముల
విలువిద్య యెంతయు వేడుకఁ జూపి,
కలమృగంబుల నెల్లఁ గలగుండు పెట్టి,
పట్టినమృగకోటిఁ బట్టణంబునకుఁ
బెట్టిపుత్తెంచుచుఁ, బృథివీశుఁ డంతఁ,

1. ఘుధార. (మా)

జంద్రునిలోనున్న సారంగ కుటకు
సాంద్ర [1] రయంబునఁ జూడొంచె నపుఁగ
శివునిచే వెలువడి చెలువంపుటిత్తి
యువలీల నచ్చోటి కరుదెంచెనఁగ
బంగారుకెంజాయ భాసిల్లుమేన
రంగైనయొకయిత్తి రాజిల్లఁ జూచి :
' చోరవర్తనము లీక్షోణి లేకుండ
నీరీతి నాజ్ఞ నేనేలుచునుండఁ,
గాంతకన్నులకాంతిఁ గడఁగి [2] చోరించి
వింతగా నీయిత్తి విపినంబులోన
దాఁగియున్నదటంచు [3] ధాటితో డాసి
యేఁగి చంద్రుఁడుపట్ట నెసగెనో, యనఁగఁ (?)
జలమునడాసి, దుష్యంతభూవిభుఁడు
బలములచే దానిఁ బట్టింపఁబోయెఁ.
బోయిన, నాయిత్తి పొడవుగా నెగసి,
వాయువేగంబున నలతెల్లదాటి
పఱవఁగఁ గనుఁగొనెఁ బార్థివోత్తముఁడు.

. . . .

అంతంతఁ బఱచుచు, నఖిలపక్కులను
వింతగాఁ బలుమఱు వెఱచిచూచుచును,
గొరిసచేఁ జెవిక్రింద గోఁకదీయుచును,
ధరణీశు నలయించి దవ్వుగాఁజనియెఁ;
జనిన నారాజును జలమునఁ గొంద
ఱనుచరులును దాను హరిణంబువెంటఁ
బోవఁబోవ, మృగంబు పుణ్యాశ్రమంబు
వేవచ్చిచొచ్చిన, వీక్షించి మాను

1, రూపంబున. 2. గోరించి. 3. ధారతో. (మూ)

లడ్డంబుగావచ్చి యతనిదీవించి
దొడ్డప్రియంబులుదోప నిట్లనిరి :
“ వలదుచంపఁగ దీనిఁ ; జాలునీయలుక ;
[1] యనఘాత్మ, యిదిమదీయాశ్రమమృగము.
ధూర్తులఁదెగటార్పఁ దొడరునీబలిమి
యార్తులరక్షింప నందంబుగాదె ! ”
అనిన, వారలమాటలంగీకరించి
మనుజేశుఁడిట్లను : ‘ మహితాత్ములార,
దవ్వులనే వేడ్కదనరంగఁజేయు
నెవ్వరియాశ్రమంబీపుణ్యభూమి ? ’
అనవుడు మౌనీంద్రులతనికిట్లనిరి :
‘ వినుమయా రాజన్య, విఖ్యాతుఁడగుచు
దేవదానవులకు ధృతిఁదండ్రియగుచు
భావజ్ఞ కశ్యపబ్రహ్మసంయమికిఁ
దమ్ముఁడై, ఘనతపోధర్మాత్ముఁడైన
యమ్మహాత్ముఁడు కణ్వుఁ ; డతనియాశ్రమము. ’
అనిచెప్ప, దుష్యంతుఁడలరిచిత్తమున :
‘ మునిచంద్రుసేవించి, ముదమొప్ప నిందు
ఘనతపోమహిమలు గలయనీక్షించి,
నను బుణ్యుఁజేయుదు ననువొప్ప. ’ ననుచు
మనమునఁదలపోసి, మంత్రుల భటుల
నునిచి యచ్చోటికి నుర్వీశుఁడేఁగె.
దారుక మాకంద దాడిమీ నారి-
కేర కేసర నాగకేసర గ్రాహి
జంబీర శింశుపా జంబూ కదంబ
నింబ ప్రియక నీల నిచుల కుద్దాల

---

1. రౌనఘుంగనిది. (మా)

బంధూక నారంగ ఫలపూర వనస
సిందుర చామర శేలు ఖర్జూర
చందన ద్రాక్షానుస్యందనాశ్వత్థ (?)
కుంద వాసంతికా కురవక నికుచ
మల్లికాసన నవమల్లికా ముఖ
వల్లరీతరువుల వారక యొప్పు
పువ్వులు ఫలములుఁ బూవలుఁ గలిగి
నివ్వటిల్లుచునుండ నెగడినదానిఁ,
దనియంగ మునులు సంధ్యలువార్వ జలము
గొనిపోవుకపులచేఁ గొమరొప్పుదాని,
మునిపుత్త్రులకుఁ గందమూలాదు లెపుడుఁ
దనియంగఁ దమిఁబూని తద్దయు వేడ్కఁ
దప్పక కొమ్ములఁ ద్రవ్వి చూపట్టి
దుప్పుల నిజ్జులఁ దొడఁగినదానిఁ,
జెలఁగి ధేనువులకుఁ జెలువంపుఁబూరి
చలిమితో మేపెడు చిఱుతబెబ్బులులు,
నెమలిబర్హముక్రింద నిద్రచెప్పుడును
నెమకివచ్చుచునున్న నిడుదపాములును,
మూషికశిశువుల మొగి మేఁతవెట్టి
పోషించుచున్నట్టి పోతుపిల్లులును,
వెండియుఁ దమలోన విరసంబుమాని
దండిగేహంబులఁ దనరు జంతువులు,
నెత్తి నెఁడఁబోసిన నివ్వరివన్ను
గటగటగా మేసి కాళలఁబొప్పు
సకలశాస్త్రంబులఁ జదువుచునున్న
శుకశారికాతతి శోభిల్లుదాని,
హోమధూమమ్ముచే నొగిఁ గెంపుచెడిన
భీమావినసల వెల్లితమైనదాని,

జపమాలికలు దెచ్చి శాఖామృగంబులకుఁ
గృపనిచ్చి కొంచుఁ గీలొత్తుచున్నదాని,
వాదించి చదివెడు వటువుల ప్రసిద్ధ
వేదఘోషంబుల విలసిల్లుదానిఁ,
మునుకొని వివిధంపుముగ్గులుగూర్చి
మునికుమారికలచే మొనసినదాని,
నేరుమద్దులఁబోఁడ నెంతయు మోసిన్న
నారపుట్టముల నున్నతమైనదాని,
భోగంబులన్నియుఁ బో విడనాడి
యోగమార్గంబెల్ల నొప్పుగాఁ దెలిసి
యొదవ శిష్యులకు బ్రహ్మోపదేశంబు
తుదిచేయు మానులఁ దొడరినదానిఁ,
బుణ్యఫలముల కెల్ల భూమియై మిగుల
గణ్యధర్మంబుల ఘనమైనదాని,
ఘనతపోధనుఁడైన కణ్వమునీంద్రు
ననఘాశ్రమస్థాన మధిక మోదమునఁ
గనుఁగొని, యాశ్చర్యకలితుఁడై నృపతి
మునుకొని యచ్చోటిమునులకెందఱకుఁ
బ్రణమిల్లి, వారిచే బహుమానమంది,
[1] గుణవంతుఁ డందలి క్షేత్రలన్నియును
బరికించిచూచుచు, భక్తి దీపింప
సరవిఁ గణ్వునిపర్ణశాలకే తెంచి,
నెమలి [2] బర్హముకంటె నెఱిఁగల్మిగలిగి
యమరినకొప్పున నమరినదానిఁ,
బదియాఱుగాఁ జంద్రు భంగమొందించు
వదనపద్మమ్మున వలనొప్పుదాని,

1. గుణవంతులందఱి. 2. బర్హము. (మూ)

దొండపంటికి సిగ్గు దొడరంగఁజేయు
దండికెంపులమోవిఁ దనరెడుదానిఁ,
జిలుకకోవెలలకుఁ జెలఁగువీణెలకుఁ
బలుకులఁ దలవంపు పాటించుదాని,
మరుఁడు జయుంబంది మహిమఁబూరించు
కరశంఖగతి నొప్పు కంఠంబుదానిఁ,
గవజక్కవలఁ గవకవ నవ్వఁజాలు
సవరని చనుదోయి జానొప్పుదాని,
నిగురించులతలతో నెకసక్కెమాడు
జిగిబిగిగల మేనిచెలువంబుదానిఁ,
గన్నియ లావణ్యగౌరవంబునను
వెన్నున విహరించు విపులంపువేణి
యుదరంబుపైఁ దోఁచెనోయనఁ జాలు
నొదవినరోమాళి నొప్పారుదానిఁ,
బఱపైన చనుఁదోయిభారంబువలన
పరివేదమధ్యంబు జడియు, నానాభిఁ
బసిఁడిశలాకచే బంధించిరనఁగఁ
బస మూఁడువళులను భాసిల్లుదాని,
మరుని [1]చైత్రరథంబు మార్కొనఁజాలు
వరజఘనంబుల వాసైనదాని,
ననఁటికంబంబుల నదలించుతొడల
నొనరినపిక్కల నొఱపైనదాని,
రాయంచగములతో అంతుగావించు
ప్రాయంపునడపులఁ బరఁగినదానిఁ,
బటురీతిఁ జెలులతో భాషించుదానిఁ
గుటిలకుంతలను శకుంతల నతఁడు

---

1. చైత్ర. (మూ)

పలుమాఱు చూచుచు నాభావంబులోన
వలరాజుతూపులు వాటమై నాటఁ,
బదరి తద్గుణపాశబద్ధుఁడై, కదల
మెదలంగ నేరక మిన్నక యుండె.
మనసు మానిసిమీఁద మరగియుండంగ
నెనయంగఁ దన్ను దా నెఱుఁగంగ లేక,
తరుణిలావణ్యామృతంబుఁ గ్రోలంగ
సరి ననిమేషత సంధిల్లెననఁగఁ
గనురెప్పవెట్టక కడువిస్మయమునఁ
దనమనంబున నిట్లు దలపోయఁ దొడఁగెఁ:
"చెలువల నా బ్రహ్మ సృజియించుచోట
నలర ఘృణాక్షర న్యాయాన దీసి
సృజియింపఁబోలు నీక్షితి ; నట్లుగాక
యజునకు నీనేర్పు నందమా నేని,
యింక నొక్కతెఁ గాంత నీయింతి[1] సవతుఁ
గొంకక మఱి యేల[2] గూర్పంగ లేఁడు!
శృంగారరసమెల్లఁ జెన్నారఁ గూర్చి
యంగజుఁ డిచ్చోట యంత్రించెఁగాక!
వితత వేదాభ్యాస వికలుఁడై నట్టి
చతురాననున కిట్టిచతురత గలదె!
ఈయింతికౌఁగిలి యెవ్వాని కబ్బు,
నాయుత్తమున కబ్బు నమరరాజ్యంబు.
పటురీతి సరిచేయ భావ్యంబుగాదు
కుటిలకుంతలుల నీకోమలాంగికిని."
అని యిట్లు తలపోయు నవనినాయకునిఁ
గనుఁగొని, మునిపుత్రి గారవంబునను

1. సతికి. 2. గూర్పగల్గతిని. (మూ)

ఆతిథ్య మొనరించి, యాసీనుఁ జేసి,
చేతులు మొగిచి యా క్షితినాథుకనియె :
‘ఓరాజ, నీ వెందునుండి వచ్చితివి ?
నీరాక యిం దేల ? నీకుఁ బేరేమి ? ’
అనినఁ, దొయ్యలిఁ జూచి యవనీశుఁ డనియె :
“ విను, నేను దుష్యంతవిభుఁ డనువాఁడ ;
వేఁటకై సేనతో వెడలి యే తెంచి,
గాటంపుభక్తితోఁ గణ్వసంయమిని
సేవింపవచ్చితిఁ జెలువ, నేనిచటి ;
కావిప్రవరుఁ డున్నయచ్చోటు చెపుమ. ”
అనుడు, శకుంతల యతనికిట్లనియె :
“ మునినాథుఁ డింతటిమున్న గాఁ గదలి
సమిధలు దర్భలు శాకముల్ పండ్లు
సమరంగఁ గొని తేర నడవికేఁ జనియె ;
మీరు వచ్చుటవిన్న, మీఱిన వేడ్క
వారక యే తెంచు వనములో వెడలి. ”
అనుటయు, రాజన్యుఁ డాయింతిఁ జూచి
మనమున నిట్లను : “ మహనీయకన్య
మునిపుత్రి యెట్లయ్యె ! మొగి దీనిమీఁదఁ
గనుకూర్మి నా కెట్లు కడముట్టఁ బుట్టెఁ !
గానివస్తువుమీఁదఁ గాంక్ష డెందమున
నూనదెన్నఁడు మఱి యుచితంబు దక్క !
దీనిజన్మవిధంబు తెలియక నాకు
నూనినసందేహ ముడుగ దెంతయును. ”
అని యిట్లు దలపోసి యబలకిట్లనియె :
“ వనజాక్షి, యడుగంగవలసె నిన్నొకటి ;
[1] బ్రహ్మావిదుండన బ్రహ్మాణ్యుఁ డనఁగ
బ్రహ్మచారి యనంగఁ బరఁగుఁ గణ్వుఁడు ;

1. బ్రహ్మవిదుండనంగనగణ్యుండనంగ. (మూ)

అతనికి నీ వెట్టులాత్మజవైతి !
హితమతి నీ క్రమం బెఱిఁగింపవలయు."
అనిన, శకుంతల యారాజున కనియె :

శకుంతలాజన్మవృత్తాంతము

"విను, మేను విన్నట్టివిధము చెప్పెదను ;
అనఘ, విశ్వామిత్రుఁ డనురాజమహర్షి
ముని దపంబుండంగఁ బురుహూతుఁ డలిగి,
తనరాజ్య మాశించు తదపుసన్‌భీతి
ఘనముగా నంకిలిగావింపఁ దలఁచి,
మేనకయనుదాని మృగరాజమధ్య
మానుగా రావించి మన్నించి పలికె :
'ఓకాంత, నీవేగి యుగ్రతపంబు
చేకొనిసేయు కౌశికమునీంద్రునకు
వివిధభావంబుల విఘ్నంబుచేసి
యువతి, యేతె ;' మ్మన్న నువిదయిట్లనియె :
'ఓదేవ, నీమాట యొనఁ [1]గూర్పనోపఁ ;
గాదు నాచే నింతకార్యంబుసేయఁ ;
దగ దూడలోపునే దంటుమేయంగ !
మగువలతరమె యమ్మహాత్ముఁగలఁప !
నెఱిఁగియుఁ బాఁతఱ నెవ్వఁడుగూలు !
వెఱతు నేఁ బోవ నావిమలాత్ముకడకు.'
అనిన నింద్రుఁడుపల్కె : 'నబ్లల ! నీకు
ననువగునీకార్య ; మతివ, భీతిలకు ;
గానికార్యములకుఁ గళ్యాణి, నిన్ను
బూనుదునే ! వేడ్కఁబొ ;' మ్మన్న నదియుఁ
గైకొని యేతెంచి, కౌశికునెదుటఁ
దూకొన్న మధులక్ష్మితోడుగా మెఱసి,

---

1. గూడ. (మా)

బహువిలాసంబులు బహుగీతతతులు
బహునాట్యకళలును బహుభంగిఁజూపఁ,
దలయెత్తి యటుచూచి, తపమెల్లనూని,
వలరాజునకుఁదక్క, వలవంతఁజిక్కి,
మేనెల్లమఱచి, యమ్మేనకఁగూడి
మానైన మరుకేళి మదమొప్పఁజేయ
వనితపుట్టిన, దాని వసుధపై విడిచి
వనితమేనక యేఁగె వాసవుపురికి.
కౌశికుండును, నంత ఘనతపంబునకుఁ
గౌశలంబుననేఁగె గర్వంబుదక్క.
ఇట యేడ్చుచుండంగ నింత నాబాలఁ
జటులశకుంతాలి సంరక్ష సేయ,
నొకనాఁడు కుశనది కొగిఁగణ్వమౌని
యకలంకగతి నట కరుదెంచిచూచి,
కొనిపోయి యుబ్బాలఁ గూఁతుగాఁబెనిచి,
తన [1] చెలియలిచేత స్తన్యమిప్పించి,
రమణ శకుంతాలి రక్షించెఁగాన
నమర శకుంతలయను పేరు పెట్టి,
పోషకుండును దండ్రి భువినగునడి
భామఁ గణ్వుఁడు నాకుఁ బనఁ దండ్రియయ్యె.
ననినాదువృత్తాంత మాద్యులు చెప్ప
వినియుందు నీరీతి విశ్వంభరేంద్ర!”
అనిన, నాదుష్యంతుఁ డధికహర్షమున
మనసిజుండేఁప నమ్మగువకిట్లనియె:
“వనిత, నిజంబె కావలయు నెంతయును;
మనుజకాంతల కిట్టిమంజిమ గలదె!

1. చెలిచేతను. (మా)

మెఱయ నాకసమునపై మెఱుఁగారు మెఱుఁగు
నెఱయంగఁ దోఁచునే నేలపై నెందు!
నింక నొక్కటి నాకు నిందీవరాక్షి,
శంకక సమకూర్పఁ గూడును నీకుఁ;
గ్రుంకుగుబ్బలి పొద్దుగుబ్బలికడల
నంకితంబైనట్టి యవనిమండలికి
నాయకుండననొప్పునాకు నోతన్వి,
నాయికవగుము [1] మన్మథశాస్త్రవిధిని."
అనిన, శకుంతల యవనీశుఁబలికె:
'మునిలేనిపిమ్మట ముదితాత్మ, నాకు
స్వాతంత్ర్యమున నీకు సమకూరనగునె!
మాతండ్రి రానిమ్ము మఱి యగుఁగాక'.
అనవుడు రాజన్యుఁ డబలకిట్లనియె:
"వినుము, నీకేటికి వెఱవంగ ముగ్ధ!
యెనయ వివాహంబు లెనిమిదియందు
ఘనత క్షత్త్రియులకు గాంధర్వసరణి
యెఱుఁగ వధూవరులిద్దఱుఁదక్క
మఱి యన్యులెఱిఁగిన మతముగా; దదియు,
వసుధ గాంధర్వవివాహంబు మున్ను
వసుధేశకన్యకావరుల కబ్బినది;
మీతండ్రి విన్నను మిగుల [2] మోదించు;
నేతెంతుగా." కన్న నింతి యిట్లనియె:
"నా కుమారుని రాజ్యనాథునిఁజేయ
నీకుఁగూడిన, నేను నీచెప్పినట్లు
చేసెదఁ; గాకున్నఁ, జేయంగఁగూడ;
దీనమయము నాకు నీడేర్పఁగలవె!"

1. మన్మథశాస్త్రవిధికి. 2. బోధించు. (మూ)

అనిన, దుష్యంతుండు నంగీకరించి
వనితకోరినలాగు వారకసలిపి,
మదనుండుమెచ్చంగ మగువతోఁగూడి
వదలనికూర్మి జవ్వనికి నిట్లనియె:
"పోయెద నో కాంత, పురమున కేను;
నాయెడ నెయ్యంబు నాతి, మరువకుము.
పిలువఁబుత్తెంచెద బింబోష్ఠి, నిన్ను
నలరఁ దండ్రికిఁజెప్పి యరుదెమ్ము నీవు."
అనుచు వీడ్కొనివచ్చి, యటసేనఁ గూడి
తనపురంబునకేఁగె ధారుణీవిభుఁడు.

భరతోత్పత్తి

అట కణ్వమునియు, నయ్యడవిలోనుండి
పటురీతి సమిధలు ఫలములుఁ గొనుచుఁ
బర్ణశాలకువచ్చి, పరమహర్షమునఁ
బూర్ణచంద్రాననఁ బుత్రికఁజూచి,
సిగ్గును, వెఱపును, జడిముడిపాటు,
నగ్గలికయుఁ, గాంతి, యలసభావంబు,
గర్భచిహ్నము, మఱి గర్భస్థుఁడైన
యర్భకువిభవంబు [1] నంతయునపుడు
తనదివ్యదృష్టిచేఁ దప్పకదెలిసి,
మనముననలరి సమ్మతి నూరకుండె.
అంత, శకుంతల హర్షంపుఁగధిని
గాంతిమంతునిఁ బుత్త్రుఁ గనిన, నమ్మౌని
తడయక యేతెంచి, దౌహిత్రునకును
గడువేడ్కఁజేసి సంస్కారంబులెల్ల:
[2] "సత్త్వాల బలిమిమై సమయించుఁగాన,
సత్త్వదమనుండగు శైశవంబునను;

---

1. నాతండెరింగి. 2. సత్త్వదబలిమియు సమయంబు గాన. (మూ)

బరఁగ నామీఁద భూభరణంబు సేయ
భరతనామకుఁడనఁ బ్రజలు పేఁ." డనుచు
నామధేయంబును నలువొప్పఁబెట్టి,
ప్రేమతోఁబెనుపంగ, బెరిగి యాసుతుఁడు
సింగంపుఁగొదమల సిగపట్టితిగిచి,
భంగించి యావలఁబాఱంగఁ ద్రోలు ;
నెలుగుపిల్లలఁదెచ్చి యింటిబాలకుల
నలబూచిబూచని యాడించుచుండు ;
నీరీతి మఱియు ననేకలీలలను
వారక సేయుచు వర్తింపుచుండె.

శకుంతలను హాస్తినాపురికనుపుట

అంతఁ, గణ్వమునీంద్రుఁ డనుఁగుఁగూఁతునకుఁ
గాంతి రాచూలికిఁ గడువేడ్కతోడ
దివ్యభూషణములు, దివ్యాంబరములు,
దివ్యగంధంబులు దీపింప నొసగి,
తనశిష్యగణములఁ దగఁ దోడుగూర్చి
యనఘుఁ డల్లునియూరికనిచిపుత్తెంచె.
ఆరీతి మునిపంప, నాశిష్యవరులు
దారకతోఁగూడఁ దరుణిఁదోడ్కొనుచు
హాస్తినాపురమునకరుదెంచి, యధిపు
శస్తంపుమొగసాలఁ జదురొప్పనిలిచి,
ద్వారికులచేతఁ దమరాక తెఱఁగు
భూవరునకుఁజెప్పిపుత్తేర, నతఁడు
నతిభక్తితో వారి నటకురావించి,
చతురతఁబూజించి సన్నుతిఁబలికె :
" అనఘాత్ములార, మీరరుదెంచుకతన
ఘన తపో ధర్మార్థ కలితుండనైతి.

మహితాత్ముఁడగు కణ్వమౌనిచంద్రునకు
బహుభంగిఁ దపములు పరఁగునె యెపుడు!
దేవ విప్రార్థమై ధృతిఁ గూడఁబోయు
నీవారధాన్యంబు నెలవుగాఁగలదె (వె)!
కందమూలంబులుఁ, గమ్మనిపండ్లు,
నందంద యతిథులకబ్బనే పెట్టఁ?
బరమేశుఁబూజింపఁ బత్రపుష్పములు
వరనదీజలములు వారకకలవె?
మఱియును దక్షిణమహితకృత్యములు
[1] దరలక మానికిఁ దనరునె యచట?
ఆమహాత్మకుఁ డేమియానతియిచ్చె?
నేముగావించెద మిటుచెప్పవలయు."
ననవుడు, మునిపుత్త్రు లతనికిట్లనిరి:
"ఘనుఁడ, కౌరవ వంశకర్తవు నీవు
ఇలయేలుచుండంగ నెల్లవస్తువులు
నిలయానువిధమున నెసగునెల్లెడలఁ;
బ్రజలకందఱకును బరితోషమెపుడు;
నిజధర్మములుచెల్లు నిఖిలభూములను;
గావున, నెప్పుడుఁ గణ్వసంయమికి
భావింప సుఖముతోఁ బ్రబలుఁదపంబు.
అమ్మౌనివాక్యంబు లాదటవినుము:
'నెమ్మి నేలేనిచో నీవనంబునకు
సమరంగ వేఁటకై యరుదెంచి, నీవు
కౌమారి నాకూఁతు శకుంతలాకన్య
గాంధర్వమునఁ బెండ్లికడఁకతో [2] నాడి
బాంధవంబుగఁజన్న పద్ధతిక్రమము

---

1. దరలక. 2. గూడి. (మూ)

మనమున నెఱిఁగి సమ్మతిచేసి, పిదపఁ
దనయుఁ డెదిగిన దాఁక దనయునిల్పితిమి ;
[1] ఇంకీకుమారకు నిల్లాలి నీవు
గొంకక రెయుప్పగాఁ గొను.' మని చెప్పి
పుత్తెంచె మమ్ము నో భూపాల !" యనిన,
నత్తఱి వికలుఁడై యవనీశుఁ డనియె :
" ఈకన్య నెన్నఁడు నేఁ బెండ్లియైతి !
నాకు నీబాలుఁ డెన్నటికుమారకుఁడు !
ఏ నేమియు నెఱుంగ ! నీభంగి నాకుఁ
గానక కొండెము గట్టంగఁ దగునె !"
అనిన, వారలు రాజు కలుక నిట్లనిరి :
" మను వేళ, యూరకే మఱపుగాఁ గొంటి ;
వేము చెప్పఁగ నేల ! యీరహస్యములు ;
శ్యామ శకుంతల సర్వంబుఁ దెలుపు".
ననిన శకుంతల యవనీశుఁ బలికె :
" వినుతాత్మ, మఱచితే విజ్ఞానివయ్యు !
మున్ను దపోవనంబున వేడ్క నన్నుఁ
గ్రన్ననఁ గామార్థిఁ గడుఁబుట్టఁగూడి,
రాజ్యానుభవమున రాజిల్లి యిపుడు
పూజ్యుండవై యుండి బొంకంగఁ దగునె !
ధర్మంబులన్నియుఁ దగఁ జేయుకంటెఁ
గర్మోక్తమున నొక్క క్రతువు మేలండ్రు ;
ఆక్రతువులు నూఱు నటు సేయుకంటె
సుక్రమస్తుతుఁడగు సుతుఁడు మేలండ్రు ;
ఆసుతశతకంబు నందుటకంటె
వాసిగా నొకసత్యవచనంబు మేలు ;

---

1. ఇంక కొమారికయిల్లాలినీకు. (పూ)

సకలధర్మంబులు సరకుతో ద్రా
రయొక వంక నిడి, సత్యమొక వంక బెట్టి
త్రాసున దూంచిన, ధర్మంబులకంటె
వాసియయ్యెను సత్యసాధనం బుత్తొల్లి ;
కావున, సత్యంబు గడచిపోనాడు
భూవిభు గావించుపుణ్యంబు లెల్ల
నొనర బూడిదలో నిడిన హోమంబు గాదె !
మనుజేశ, కల్లలు మానుము నీవు ".
అనిన, మానినిం జూచి యవనీశుండనియె :
" వినరానిమాటలు వెలంది, యాడెదవు ;
నలి నసత్యముగాంగ నామాటలెల్ల,
వెలంది, నీమాటలు వేదంబొ చెప్పుము !
మటుమాయప్రోగులు, మదన మోహినులు,
నటమటంబుల కావు, లనృత భాషిణులు,
కన్నండం గనుపాపం గడంకతోం దివియు
కన్నగాండ్రులు గారె ! కాంతలన్వారు.
సత్యంబు లెల్ల నసత్యంబు సేయు,
నిత్యమనిత్యంబు నిజముగాం జేయు
నేరుపు సంధిల్లు నెలంతలకెల్ల ;
సారెకు నీమాట చాలించి యరుగు ".
మనిన, శోకంబుతో నతివయిట్లనియె :
" వనములోపలనుండు వనితాజనంబు
పలుకుల సత్యంబు పాటిగాదయ్యెం !
గలకాలమును శత్రుగణముల జెఱుచు
కుచ్ఛితంబులు నేర్చు కువలయాధిపులు
నచ్చుగా సత్యంబు లాడెదు వారె !
నామోము చూడుండీ నలినలియయ్యె !
నేమింక నేమన నేర్తుము నిన్నుం !

దనయునకై నను దండ్రిముంగటను
ఘనయౌవనరాజ్యంబు గానలేదయ్యో!"
నని యిట్లు పలుకుచు నధిపుదూఱుచును,
మనమునశోకించి మఱియు నిట్లనియె :
"అనలుండు, చంద్రుండు, నంభోజసఖుఁడు,
ననిలుండు, భూమియు, నాకసం, బాత్మ,
యుదకంబు, జముఁడును, నుభయసంధ్యలును
మదిఁజూతు రెప్పుడు మనుజులనెల్లఁ ;
గావున, నీరాజుకల్ల నిజంబు
దేవతాతతులార, దృష్టింపుఁడీరు."
అని పలుమాఱు పయ్యతిపశోకింప,
వనితకై యాకాశవాణియిట్లనియె :
"ఓరాజ! వినుము, యీయువతి నీభార్య ;
శూరుఁ డీబాలుండు సూనుండునీకు ;
గాంధర్వ [1] విధమునఁ గానలో నీవు
సంధించితివిదీని ; సత్యమీమాట.
సందియంబేటికి ! సతియైనదీని
నందనుఁ గైకొమ్ము నరనాథ, మేలు".
అనిన సంతోషించి [2] రఖిలసభ్యులును ;
జననాథుఁడును హర్ష [3] సంభృతుఁడగుచు
మాని [4] సామంతుల మంత్రులఁ బలికె :
"నేనెఱింగియు నీతి నింతసేయుటలు,
వనములో నొంటిమై వర్తించునట్టి
ఘనకృత్య మింతయుఁ గలయంగఁదెలియ
వలసి ; యింతియె కాని, [5] వనుస నీసాధ్వి
కులకాంతయగు ; వీఁడు కొడుకును నగును."

1. మిదియును. 2. యఖిల. 3. సంభృతులగుచు. 4. సామజకేళి.
5. వలసి. (మూ)

అనుచుఁ బార్థివచంద్రుఁ డాశకుంతలను
'జనుములోనికి' నని శాసించిపలికి,
పులకలు మేనెల్లఁ బొదలిభూషింప
నలఘుశౌర్యునిఁ బుత్త్రు నందంద యెత్తి,
బిగియఁ గౌఁగిటఁజేర్చి, ప్రియ మొప్పఁ దొడలఁ
దగవొప్పనిడుకొని, ధారుణీవిభుఁడు
ఆకణ్వశిష్యుల కతిభక్తితోడఁ
బ్రాకటంబుగనిచ్చి బహువస్తుతతులు,
మునినాథునకు లేఖ ముద మొప్పఁబెట్టి
యనిచిన, దీవించి యరిగిరమ్మునులు.
అంతట, దుష్యంతుఁ డఖిలరాజ్యంబు
వింతలాగున నేలి విఖ్యాతివడసి,
యాశకుంతలఁగూడి యఖిలసౌఖ్యంబు
లాశయ్య బహుకాల మలర భోగించి,
క్రతువులు బహురీతిఁ గ్రమ మొప్పఁ జేసి,
చతురత యోగవిచారుఁడై, పిదపఁ
దనప్రధానులనెల్లఁ దాల్మిరావించి,
తనయుఁబట్టముగట్టి తగనొప్పగించి,
మునివృత్తిగైకొని ముదిమి నారాజు
ఘనతపంబునఁ బుణ్యగతులఁ బ్రాపించె.
ధరఁ గులకర్తయై తనరినయట్టి
భరతుండు ధర్మసుభరితుఁ డావెనుక
భూలోకమంతయు భుజశక్తి నేలి,
చాలవేడుకఁ జేసె జన్నముల్ పెక్కు.
సారత నతనిచేఁ జంద్రవంశంబు
భారతవంశమై పరఁగె నంతయును.
జగతి దుష్యంతునిచరితంబు విన్నఁ,
దగ వొప్పఁ జదివినఁ దనరుఁబుణ్యములు.

అంత నాకులకర్త హాస్తిపురభర్త
వింతగా భరతుండు విభుఁడైనవెనుక,
వెండియు నృపతులు వివిధప్రతాప
[1] ఖండితవైరులై కడునేల భూమి,
శంతనుండనురాజు జనియించి వేడ్క-
నెంతయు నేలుచు నెఱవైభవమున,
నీతిసహాయుఁడై [2] నిఖిలభూపతుల-
చేతఁ గప్పంబులు చెలువొప్పఁ గొనుచు
వారణ మదవారి వర్షాగమంబు
వారక యేప్రొద్దు వాకిటఁ గలిగి,
కైలాస హిమశైల గంధశైలముల
వాలినతనకీర్తి వన్నియవ్రాయ,
పతులతోఁ బతులయాచ్ఞావృత్తిదక్క-
నితరయాచ్ఞావృత్తి యిలమీఁద లేక,
పేరిన సురల దుర్భిక్షదోషంబు
వారక క్రతువులవలన మాన్చుచును
ఉర్వియేలుచునుండి, యొక్కనాఁ డతఁడు
సర్వసేనాఢ్యుఁడై జాహ్నవికడకు
వేఁటలాడఁగబోయి విపినంబుచొచ్చి,
మీటుగల్గిన యుగ్రమృగములఁ జంపి,
శ్రాంతి నెంతయుఁ దూలి, సహకార వకుళ
హింతాల వనరాజి నెసగుజాహ్నవికి
నరుదెంచి, మధురంబులైనతోయములు
గరగలఁదెప్పించి కమ్మగాఁగ్రోలి,
పూచినగురువింద పొదరిండ్లనీడ
రాచిల్కపల్కుల రసికుఁడై వినుచుఁ,

1. ఖండితైశ్వర్యులై కడునేలిభూమి. 2. నీతి. (మూ)

గలయఁ దమ్ములసోఁకి కడలులఁబ్రాఁకి
ఫలవృక్షములఁదాఁకి పైగాడ్పువోలయు,
నేకతంబుగ నేన యెడగల్గ నిలిపి,
సైకతంబుననున్న సమయంబునందుఁ,

వసువులు గంగతోఁ మొఱవెట్టుట

గామినీవేషంబుగైకొని గంగ
భూమీశుఁగవయంగఁ బూనిపోవంగ,
వసువులడ్డమువచ్చి వరుసతో మ్రొక్కి,
యసమానదైన్యులై యాగంగకనిరి:
"ఎందుఁబోయెదు గంగ? [1] హితములరంగఁ
బొందఁబోయెదులాగొ భూపాలతిలకు!
ఈతనిసంబంధ మెఱుఁగుదుమింత;
నీతఁడు మునుమేన నిక్ష్వాకుకులుఁడు;
భీమశౌర్యుఁడు మహాభిషుఁడనురాజు;
భూమియేలుచు యాగములుపెక్కు చేసి
దేహాంత్యమున బ్రహ్మదేవుని [2] సభక-
నాహూతనిజపుణ్యుఁడై పోయి మరలి,
పెరసినతనయిచ్చఁ బెక్కుకాలములు
సురలోకవిభుకొల్వఁ జొచ్చియుండఁగను,
దేవి, నీవొకదివ్యదేహంబు దాల్చి
యావాసవునిఁగొల్వ నరుదెంచునపుడు,
[3] నివిడినగాడ్పున నీచీరదొలఁగ,
ధవళాక్షి, మునులెల్లఁ దలవంచుటయును,
అంబరంబు ధరించునాలోన నిన్ను
నంబుజానన, శాంతుఁ నాతండుచూచెఁ;

---

1. హితమత్తరంగ. 2. సభకు ఆహూత. 3. నీగిన. (మూ)

జూచిన, నింద్రుండు క్షోణీశుఁ గినిసి
‘భూచక్రమునఁ బోయిపుట్టుమీ’ యనుచు
శాపించుటయు, నొండుజనులకుఁ బుట్ట-
నోపక యారాజు యుక్తమార్గమున
ననుపమ కులదీపుఁడగు ప్రతీపునకు
జనియించె ధర నిట్లు శంతనుండనఁగ.
శృంగారరసమెల్ల క్షితినితండైన
నంగజునకుఁ బుట్ట ననువుతే దబల!
ఎన్నఁగా నాఁడు నీ వీరాజుమీఁదఁ
గన్ను వేసితి; గానఁ, గడువేడ్కఁ బుట్టి
కాంతవై నీవిదే కవయఁబోయెదవు.
వింతవారముగాము వినుము మాకథయు;
నేములోకంబుల నెదురెందు లేక
వేడుక విహరించి, వెసలోకమునకుఁ
బొసఁగ భార్యలు మేముఁ బోవుచుండంగఁ,
బసఁగ మే మేఁగునప్పథమధ్యమునకుఁ
జేరువనున్న వశిష్ఠాశ్రమమునఁ
గోరి సుఖింపంగఁ, గొంతసేపునకు
నందఱమును డిగ్గ, నచ్చోటనుండె
నందిని యనునావు నయన రమ్యాంగి;
ఎట్టికోరిక లెవ్వ రిచ్ఛలోఁదలఁచి
రట్టికోరికలిచ్చు నంతటిసొమ్ము.
1 మేయఁబోవఁగ దాని మేనిరోమముల
చాయకు వెఱఁగంది సంప్రీతి నపుడు
ఆర్యాణియనునది యష్టమవసువు-
భార్య యాధేనువుఁ బట్టితెమ్మనుచు
మగనిఁ బ్రార్థించిన, మానినిమాట
తగదనమైతిమి; తప్పుచేసితిమి.

---

1. మేరయ. (మూ)

పడఁతి [1] యిట్లనుపఁగఁ, ద్వార వాఁడుపోయి
తొడిసి వశిష్ఠునిహోమధేనువును
బట్టితెచ్చిన, నేముఁ బదిలమ్మైగదలి
నెట్టఁ వచ్చుచో, నిజబుద్ధినెఱిఁగి
'మనుజులై పొం' డని మాకు వసిష్ఠుఁ
డెనమండ్రకును శాపమిచ్చె; నిచ్చుటయు,
నందిని విడిపించి నయ మొప్పఁగదలి
యందఱమునునచ్చి యతనికిమ్రొక్కి,
చేతులుఁ మొగిచి: "మాచేసినతప్పు
బ్రాఁతియా! మునినాథ, పసలేదుగదవె!
ఈలీలఁ దప్పుగా నేలగైకొంటి!
భూలోకమున నేము పుట్టనోడుదుము;
చచ్చుచుఁ, బుట్టుచు, సకలరోగముల
నెచ్చుచు, వ్యాధితో విహరింపఁగలమె!
మొదల బాల్యంబున, ముదిమి నంత్యమునఁ,
బొదలుయౌవనమున పొక్కంగఁగలమె!
పత్తెంబుమ్రింగుచుఁ, బవలును రేలు
విత్తంబు దలఁచుచు విహరింపఁగలమె!
సర్వజ్ఞ, యార్పవే! శాపాగ్ని;" యనిన,
నార్వశ్రేయుఁడు మాకు నభయంబులిచ్చి:
'కథలేల! మీలోనఁ గడపటివాఁడు
పృథివి నుండెడుఁగాక పెద్దకాలంబు;
మట్టపునియతితో మానవయోనిఁ
బుట్టుచు, మరణంబుఁబొందుఁడేడ్వురును;
సంతానశూన్యుఁడై సకలభోగముల
పొంతఁబోవనిపుట్టు పుట్టెడు నితఁడు'.

1. యిట్లనుపతర్వరివాడుపోయి. (మూ)

అని వసిష్ఠుఁడు ముమ్ము సశాపులఁ జేసి
జనియింపవలసె నీజగతిలోపలను.
నీయందు మునిఁగిన, నెఱయఁ జేరినను,
బాయంగనగు సర్వపాపంబు లెందు;
నొక్కనిఁ దనయుఁగా నుండని". మ్మనుచు
మ్రొక్కి యావసువు లమ్మునికిట్లనిరి :
"ఇలదీర్ఘజీవిగా, నేము మాలోనఁ
బాలఁతి, చతుర్థాంశములు పుచ్చి వచ్చి
కలసియిత్తుము పుత్త్రుఁగా నీకు; నతఁడు
నిలిచి వర్థిల్లెడు నృపుఁడు మోదింప".

గంగాశంతనుల సమయము

అనిన నట్టిద కాకయని వారినెల్ల
ననిచి, భాగీరథి యటవచ్చివచ్చి
వసుధేశునెమ్మేను, వక్షస్స్థలంబుఁ,
బసనిదీప్తులు, ముఖపంకేరుహంబు,
నాజానుబాహులు, నసమానరుచియు,
రాజీవ రుచిర నేత్రంబులుఁ జూచి,
యీశానుతలకెక్కి యేలినగంగ
యాశంతనునిమూర్తి కాత్మలో మెచ్చి,
గరువంబునేరక కదిసిపోలేక
సురిగిరానేరక సుడివడియున్నఁ,
బతియును దానిసౌభాగ్యసంపదకు
మతిలోనఁ జొక్కి, మన్మథునకుఁ జిక్కి :
"దైవకన్యకయొ! గంధర్వకన్యకయొ!
యీవచ్చుకన్య దేవేంద్రకన్యకయొ!
వరకన్యకయొ! కాక, వసుమతినంత
నరకన్యకకు నిట్టినయురూపు గలదె!

కలికిమీనంబులో! కన్నులో! యెఱుఁగ;
నలరినపవడమో! యధరమో! యెఱుఁగఁ,
గ్రమ మొప్పఁగంబువో! కంఠమో! యెఱుఁగఁ;
గమలమృణాళమో! కరములో! యెఱుఁగఁ;
జక్రవాకంబులో! చన్నులో! యెఱుఁగఁ;
జక్రమో! పులినమో! జఘనమో! యెఱుఁగ;
[1] గరిమకూర్మములో! మీఁగాళ్లో! యెఱుంగ;
నరుణపంకజములో! యడుగులో! యెఱుఁగ;
నేరూప మెఱుఁగితే; నిట్టిసౌభాగ్య
మీరూపు నిర్మింప [2] నేరఁడుబ్రహ్మ.
ఒకమాఱు కౌఁగిలి యువిదయిచ్చుటయు,
సకలంబువెలగాదు జగతీతలంబు.
ఈచోట నొంటిగా నెవ్వారికెదురు
చూచుచువచ్చెనో శుకవాణి ముగ్ధ!
అమ్ములగతినాఁటు నతివ [3] చూపులును
[4] నమ్మఁజాలసిరీతి నాశరీరమున.
నడిగిచూచెదఁగాక యబలవృత్తాంత;
మడుగంగ మఱుమాట లాడకుండెడినో!
కదిసి చూచెదఁగాక కమలాయతాక్షిఁ;
గదియఁగా నెక్కడ కదలిపోయెడినో!"
అని యిట్లుదలపోయు నధిపతిఁ జూచి,
వనజాక్షి యారాజువామాంక మెక్కె;
ఎక్కినఁ, బులకలు నిరుపురమేన
నొక్కట నెసగుట యుపమింపనొప్ప
[5] గీష్పతి పదమగల్గినచోటుటెంగి
పుష్పాస్త్రునకు నారు పోసినాఁడనఁగ.

---

1. గరిమకూర్మమొ మొగిల్లో యెఱుంగ. 2. నేరము. 3. చూపరులు. 4. నమ్మ చాలని రీతి. 5. గ్రీష్మతి. (మూ)

అప్పుడు నరనాథుఁ డాత్మలో 'నబల
చెప్పినయట్లెల్లఁ జేయుదు' ననుచుఁ
దలఁచుచున్నతనికిఁ దరుణి యిట్లనియె :
"నెలకొని చేసెద నీకుఁగాపురము ;
ఏనేమిచేసిన నీవు గాదనక
యానిసమతి నూరకుండనోపుదువె!
ఉండక యెన్నఁడే నుల్లంబునొవ్వ
మండలేశ్వర, నన్ను మఱచి యాడినను,
అప్పుడు నినుడించి యరిగెదఁజువ్వె!
చెప్పితి, నన్నెనఁజేపట్టు." మనిన
నొడఁబడి, శంతనుం డువిదకచ్చోటఁ
గడురమ్యముగ నిండ్లు గట్టించి, యందు
సురతానుభవమున సురరాజు పోలె
సురనదిఁ గూడి భాసురసౌఖ్య మందె.
అత్తఱి, వరుణేంద్రులాదిగా వసువు
లెత్తిన క్రమముతో నింతికిఁ బతికి
జనియింప జనియింప, జాహ్నవి వారి
మనుజేశ్వరుఁడుచూడ మదిఁగొంకులేక
గొనిపోయి గంగలోఁ గూయికూయనఁగ
మునిచి, తీర్థములాడి ముదమొప్పవచ్చు.
ఇట్టుముంచి వధింప [1] నెవ్వగదాఁక,
నెట్టనఁజూచి యానృపచక్రవర్తి
యాలికడ్డముచెప్పనన్నాఁడు గాన
లోలోన వగలఁగాలుచు నోర్చియోర్చి,
యనలతేజుని నంత నష్టమపుత్త్రుఁ
గొనిపోవఁ, బోనీక కోపించిపలికె

1. నెవ్వరు. (మూ)

చెట్టున రేఁగి యాజాహ్నవిఁ జూచి :
"వెట్టిదానవుగాక వెలఁది, నీకడుపు
చుట్టనకున్నది చోద్యంబు చూడ!
వట్టువచ్చిన నట్లు వలచితి గాక,
కొట్టుమ్రింగినయట్లు కొంత[illegible]ంటి
నట్టుత్రొక్కుచు నడ్డ [illegible]రాదనుచు.
జుట్టఁజూచితి నీవు సోమకులంబు!
మట్టుమండెడు భూతమాశవు గాక,
కట్టువట్టెద (?) నీవు శాంతవుగావు.
ఒట్టులాగునను న న్నొకమాట యన్న,
జట్టన [1] జూతెదు సంసార మెల్ల.
విట్టువీగక నీవు విడచిన, మాకు
జెట్టికి నొకకాలు చెడినట్టు [2] సకియ!
తిట్టఁబోసిననీళ్లు తెలుప, నీబ్రదుకు ;
గొట్టెదూడలఁజేస్తి కొడుకులనెల్ల.
ఉట్టూఁతలూఁగు నీయురుకుచద్వయము
ముట్టుపాలేబిడ్డ మూతిఁ బట్టితివి!
కుట్టులవంటి నాకొడుకుల మ్రింగి,
గట్టనఁ ద్రెంచను గంగలో మీలు!
అట్టాడి మ్రింగిన నట మ్రింగనిమ్ము,
తట్టు, [3]యెత్తెద వాని దఁచుమాటలాడి.
మిట్టుగాడే యెల్లి మిన్నేరు! పూడ్చి,
కొట్టివిత్రించెదఁ గోపంబు మాన ;
ఈకుమారకు జముకీకు మాటికము ;
నీకు మాట్టాడితి నేఁ"; డన్ననవ్వి :
"ఏటికి నామీఁద నింతకోపంబు!
వాటంపునెయ్యంబు వలదన్న మాని,

1. జారదు. 2. సతుల. 3. ఎంత్తెద. (మూ)

చాలించి పోయెద జాహ్నవి నేను ;
బాలు నేఁ గొనిపోయి భక్తిఁ బెంచెదను ;
యౌవనప్రాప్తితో నరుదెంచు నిచటి
కీవసుంధరకెల్ల నితఁడొడయండు ;
పుట్టుచు మరణంబుఁబొందినవారు
నెట్టన వసువులు నేఁడైన నెఱుఁగు ;
వారి వశిష్ఠుండు వసుధపైఁ బుట్ట
నీరీతిఁ బొమ్మన్న నేతెంచినారు ;
ఒప్పుగా నీచేత నుపకృతులైన
యప్పుణ్యు లొకవేళ నగుదురు నీకు."
అని చెప్పి, గంగ రయంబెసగంగఁ
దనయునిఁగొంచు శంతనుడించి పోయె.
అంత నూరికివచ్చి, యతఁడవ్వధూటిఁ
జింతించి చింతించి చిత్తజుండేఁప,
నూరిపట్టున నుండ నుల్లంబురాక
వీరవర్గముగొల్వ వేటాడవెడల,

శంతనుఁడు భీష్మునిఁ బడయుట

భాగీరథీ నదీ పథమునఁ దొంటి
భోగభూమికిఁ బోయి పొడగనునపుడు,
కదిసి మోడలఁగాని గడువంగ రాని
యుదకంబు సన్ననై యుబ్బెల్లస్రుక్క,
పలుచనై చెదరుచుఁ బాకుఱాళ్లకును
నలబలసేయుచు నడుమంటస్రుక్క,
యారీతిఁ దనుబాసి యాకాశగంగ
భూరి తనుత్వంబు పొరసినోయనఁగ
జాలువారుచునున్న సందియంబంది
హేల [1] ప్రయాణమై మొగువకుఁ బోయి,

1. ప్రమాణుఁడై. (మా)

యుక్కుఁడఁ బొడగాంచె నాత్మనందనుని;
నొక్కండు వింట నేయుచునున్నవాని,
నట్టుగా నేసిన యమ్ములకట్టఁ
దొట్టిన నీటికందుప నున్నవాని,
నరుదారఁ దనరూప మచ్చొత్తినట్లు
భరియించి బహుకళాప్రభనున్నవానిఁ
గనుఁగొని, తనసుతుఁగా నిశ్చయంబు
మనమునలేకయు, మమతావిభూతి:
"నెవ్వనితనయుఁడో యీదీర్ఘ [1] బాహుఁ!
డెవ్వనిపుణ్యమో యీమేలుగాంచె!
సుతు నింతవాని నీశుఁడు నాకు నీయ
క్షితికెల్ల యువరాజుఁజేయంగఁ దగదె!"
అనివిచారించుచో, నతనికి గంగ
వనితయైపొడసూపి వరలజ్జఁబలికె:
"ఏను మున్నిటిగంగ; నితఁడునీసుతుఁడు;
మానవేశ్వర, నీవుమఱచిన వినుము.
ఇతఁడు వశిష్ఠుతో నెల్లవేదములు
చతురతఁ జదివె శాస్త్రములతోఁగూడఁ;
బరశురాముఁడు నేర్ప బహుతరవిద్య
శరములు మంత్రించి సంధింపనేర్చె;
వాహనారోహణ వరశక్తియుక్తి,
[2] వ్యూహశుకృతులఁ దా నుపదిష్టుఁడయ్యె;
సనకసనందన సన్మునీశ్వరుల
ఘనకృప నెఱిఁగె [3] యోగప్రకారంబు;
నింతటఁ గొనిపోయి యేలింపుధరణి;
సంతాన [4] వంతులసరస నుండెదవు".

1. దేహుఁడె. 2. వ్యూహతాసుకృతానుపవిష్టుఁడయ్యె. 2. యోగప్రకార్యంబు.
4. రీతుల. (మూ)

అనుటయు, వేడ్కఁ జా నాగంగననిచి
తనయునిఁదెచ్చి, శంతనమహీవిభుఁడు
హస్తిపురంబులో నతనికి వేడ్కఁ
బ్రస్తుత యువరాజపట్టంబుఁ గట్టి,
రణమున సాధింపరానిశాత్రవుల
నణుమాత్రమున గెల్చి, యతనిసత్వమున
జలరాశివేష్టిత సకలభూతలము
నలమి యేలుచునుండి, యటనొక్కనాఁడు,

శంతనుఁడు సత్యవతిని మోహించుట

ఆపగేయునిమీఁద నఖిలభూభరము
మోపి, రథంబెక్కి ముదమురెట్టింప
యమున [1] వాలునకు నెయ్యమున వేటాడ
నమితసేనాఢ్యుఁడై యరిగి, యచ్చోటఁ
గప్పారుజలముపైఁ గాంచనచ్ఛాయ
నొప్పారుచున్న యాయోజనగంధి
నీలమేఘంబుపై నెలకొను మెఱుపుఁ
బోలియుండఁగఁ జూచి, బుద్ధినూహించి :
" యీసౌరభంబును, నీజవ్వనంబు,
నీస్వరూపము బ్రహ్మ యీయింతికొసగి
[2] నాకల వలనొప్ప నడువ నిట్లునిచె ;
నీకార్యమునఁగదా యితఁడు [3] ఛాందసుఁడు ! "
అనితలపోసి యిట్లను నింతిఁజేరి :
" వనిత, నీరూప యౌవన విలాసములు
సూడిదగాఁ జిత్తజునకు నీవచ్చు ;
నోడరేవున నుండ నుచితమె నీకు !
నింతికి నర్ధాంగమిచ్చిన శివుఁడు
కాంత, నీరూపంబుగని సిగ్గువడఁడె !

---

1. చాల్పునకు. 2. నాకలోపల నొక్కనాప యిట్లునిచె. 3. ఛాందసుఁడు. (పా)

కాముండు మూర్తితోఁ గలిగిననాఁడు
నీ [1] మేనుగలిగిన నిలుచునే [2] జగము!
ఎన్నంగ ధరయెల్ల నేలినవాఁడ,
నన్ను నేలుదుగాక నలినాయతాక్షి!
కాముబారికి మునుగాము; నీప్రేమ
యేమని భావింతు నెఱిఁగింపఁగదవె!"
అనిన నాతనిమూర్తి కతివమెచ్చియును,
మనసువికారంబు మఱువెట్టి పలికె:
"ఏనియ్యకొననేర నీయర్థమునకు;
మానవేశ్వర, నీవు మాతండ్రినడుగు;
అల్లదె మాపల్లె; యందు మాతల్లి
సల్లిలతోఁగూడి జనకుఁడుండెడిని;
వారినుండియు నీవు వచ్చునందాఁక
వారినుండెదఁ బూర్వవర్తనంబునను;
విచ్చేయుము." అనవుడు, విరిదమ్మినుండి
యచ్చుగాఁ బోలేని యలిపోలె నతఁడు
సతిఁబాయలేకయు ఝషవైరిపురికిఁ
గతిపయ [3] మంత్రిసంకలితుఁడై పోయి,
దాసుఁడయ్యును విష్ణుదాసుఁడైయున్న
యాసతీమణితండ్రి నచ్చోటఁ గాంచి,
యతనిచేఁ బూజితుండై వేడ్కఁబలికెఁ:
"జతురత మాతోడి సంబంధివైతి;
కాశి నీగతి మత్తకాశినీమణుల
దాసులు గానరు తపముచేసియును.
రత్నంబుగంటివి; రభసంబు [4] మిగుల
యత్నంబుతో నడుగ నరుదెంచినాఁడ.

1. మేలు. 2. జయము. 3. మాత్ర. 4. అఖిల. (మా)

గ్రామంబులిత్తునో ! కరులుగావలెనా !
హేమ మౌక్తిక రాసులిత్తునో తనియ !
నెయ్యది నీకోర్కె ? యెఱిఁగింపు.” మనినఁ,
దియ్యనిమాటల దేవలుండనియె :
“హరిణలోచనఁ బెండ్లియాడెదు గాక ;
ధరణీశ, నీకంటెఁ దగువారు వేరి !
ఉంకువ నీచేత నొల్లముగానఁగ ;
నింక చెప్పకపోదు హితలీల వినుము ;
నాపుత్రికుదయించు నందనునంద
యువరాజభారంబు నున్పనోపుదువె !
ఓపిన, నిది నాకు నుంకువ”. యనినఁ,
గోపమించుకవచ్చి కువలయేశ్వరుఁడు :
“ఆపగేయుఁడు రాజ్య మరయుచునుండ,
నీపని యెట్లుగా నేనియ్యకొందుఁ !
గట్టిడికార్యంబు, కళ్యాణమైనఁ
గట్టినట్లున్నది కడునార్తినాకు.”
అనిఖిన్నుఁడై పోయి హస్తినాపురము,
తనయిల్లువెడలక తాపభారమున,
వాలిన మొగులులో వనజాప్తుఁ [1] డట్లు
చాలఁదూలిన జీర్ణచంద్రుండువోలెఁ
గుంభినీజనులకుఁ గొలువియ్యకున్న,
గాంభీర్యజలరాశి గాంగేయుఁ డెఱిఁగి,
యయ్యెడ నొక్కనాఁ డయ్యయున్నెడకు
నొయ్యన సుముఖుఁడై యొక్కఁడుఁ బోయి :

భీష్మ ప్రతిజ్ఞ

“యిదియేమి తండ్రి ! నీవెన్నఁడు [2] లేదు,
చెదరియున్నావు నీచిత్తంబులోన !

1. డున్న. 2. లేమి. (మా)

సాధింప, ఘనుఁడైన శత్రుఁడా లేఁడు!
బాధింప, నోడినపాపంబు లేదు!
విల్లు నేనును గల్గ విజయంబునీకు;
నెల్లకార్యములు నాకెఱిఁగింపు." మనిన,
(ననువొప్పఁ డా వేట కరిగినలాగు,)
ఘనుఁడు యోజనగంధిఁ గదిసినలాగు,
రమణికి సుతుయౌవరాజ్య ముంకువగ
(నమరంగ దాశరా జడిగినలాగు,)
వలదని తా నంత వచ్చినలాగు,
లలిఁ బంచశరుఁడేయులాగుఁ జెప్పుటయు,
గురుభక్తి యాత్మలోఁ గొలఁదికి మిగుల
సురనదీతనయుండు క్షోణీశుఁబలికె:
"జాలరిఁడాడినచతురంపుమాట
మేలుగైకొనవైతి! వేనున్న నేమి!
గురుహితం బెఱుఁగని కొడుకేమికొడుకు!
ధరణీశ, నీకోర్కి దలకూర్తువినుము;
అందుఁబుట్టెడువాఁడు నఘము, నీసుతుఁడు;
పొందుగా ధర యేలఁబోలదే చెపుమ!
తగ నేనపోయి, యాతని నొడంబఱిచి
మగువఁదెచ్చెద"; నని మక్కువఁబోయి,
దేవలుఁగాంచి సుధీవరుఁడనియె:
"భూవరునకు నేల పుత్రినీవైతి?
నాచిత్తమెఱుఁగక నరనాథుఁ డపుడు
నీచేత నతి నందనేరకపోయె.
ఆతఁడేమెఱుఁగు! నీయాత్మజగాంచు
సుతునిఁ బట్టముగట్టి క్షోణియేలింతు;
నేనేలనొల్ల; సూర్యేందులు సాక్షి;
మానవేశ్వరునకు మగువని." మ్మనిన,

దక్కఁగా నాఁడుబిడ్డల నిచ్చుచోటఁ
దక్కక చింతింపఁడగుఁ; గాన నతఁడు
నృపనందనునిఁబల్కు: "నీకు నీవొప్పి
నృపునిఁజేసెదనంటి; నిజము నీమాట;
నీకుఁబుట్టెడువారు నీయంశమునకు
రాకమానరు; ఘోరరణముతో నపుడు;
కావునఁ, గూడదు కళ్యాణ". మనిన,
నావేళమెత్తిన ట్లతఁడు భీష్మించె:
"ఏను పెండిలియాడి యెన్నఁడే నొకనిఁ
గానఁగ మఱిగదా! గలుగుఁ గయ్యములు;
మనుజేంద్రుపెండ్లికై [1] మానెదఁబెండ్లి;
ఘనతఁ బుత్త్రులఁ గానఁగలవాఁడఁ గాను.
[2] అమరమైయుండు నాయావనావస్థ;
రమణుల [3] నంగ యారంభదీమముగఁ
గుసుమాస్త్రుఁడేయనీ కుసుమబాణముల,
వెస వీడిపోవనీ పితరులునన్నుఁ,
బట్టితిఁ బట్టితి బ్రహ్మచర్యంబు
గట్టిగా." ననుటయుఁ, గడు [4] మెచ్చి సురలు
'దేవవ్రతుం' డని దివినుండి పొగడ,
భూవరుపైఁ గురిసెఁ బుష్పవర్షములు.
'భీష్మించి యతఁడేఁగెఁ బితృభక్తి' ననుచు
భీష్మనామకుఁజేసి పిలిచిరి జనులు.
అంత సంతోషించి, యాదాశరాజు
'శాంతనిచ్చితి' నని గాంగేయు వెనుక
నిభముపై గూఁతురి నెక్కించుకొనుచు
నిభపురంబునకేఁగె నెలమిదీపింప.

1. మానెనా. 2. అమగమై. 3. నంగనిరంభటోయమున. 4. నొప్పి. (మా)

సత్యంబుతో వచ్చి సాంజ్ఞుఁడై వార
సత్యవతీదేవి జనకున కప్పుడు
విభవంబుతో యుక్తవిధిఁ బెండ్లిసేయు,
నభినవోత్సాహుఁడై యపుడు పుత్త్రునకు
పరవిఁ గోరినదాఁక చావులేకుండ
వరమిచ్చి, యా సత్యవతియును దానుఁ
జిత్ర చిత్తజ కేళిఁ జెలఁగుచునుండి,
చిత్రాంగదునుని విచిత్రవీర్యునిని
బుత్త్రులఁగాఁగాంచి, పుత్త్రోత్సవంబు
ధాత్రి మెచ్చఁగఁ జేసి తనరఁబెంచుచును,
రాజ్యంబుచేసి, యా రాజు గీర్వాణ
రాజ్యంబు కాలధర్మమునఁ బ్రాపించె.
అప్పుడు భీష్ముఁ డయ్యబల నూరార్చి,
తప్పక శ్రాద్ధముల్ తండ్రికిఁ జేసి,
నవలీల సింహాసనంబు గైకొనక
యువనికి రాజుఁ జిత్రాంగదుఁ జేసె.
చేసినచోట నా చిత్రాంగదుండు
వాసవునైన సత్వమునఁ గైకొనక :
"కరి గండభేరుండ కంఠీరవముల
గరిడికిఁగొనివచ్చి కడఁక నొంచుదునో!
ఏఱులన్నియుఁ బూడ్చి, హేమాద్రి పెఱికి,
పారంగవిడుతునో జలధిలోపలను!
కాదేని, జలధిచక్రము వ్రక్కలించి
పోదునో శేషుతోఁబోరాడ! ననుచు,
నట్టిదిగాదేని, యువని సత్త్వాఢ్యుఁ
బట్టి సాధింతునో బలమున!" ననఁగ,

. . . .

. . . .

అంత నేతెంచెఁ జిత్రాంగదుఁడనఁగఁ
గాంతిభీకరుఁడైన గంధర్వుఁ డొకఁడు ;
ఏతెంచి యారాజు నిట్లనిపలికె :
" భూతలాధీశ, చెప్పఁగదు నీలావు ;
అష్టదిక్కరులను నడిగితి రణము ;
నష్టదిక్పాలుర నడిగితి రణము ;
నెందులేదు ; భుజంబు తీర్పులు వట్టె ;
విందుసేయుము మల్లవిద్య నా ". కనుచు
నరులుతిచ్చవడంగ నలినాక్షులేడ్వ,
దొరలునివర్తింపఁ దోడ్కొనిపోయి,
భూరి కురుక్షేత్రమున నాజిచేసి,
యారాజుఁ దెగటార్చి యాతండుపోవ,
నొక్కింతశోకించి, యూర్ధ్వకృత్యములు
తక్కక భీష్ముఁ డాతనికిఁ జేయించి,
యుర్వి కాతనితమ్ము నొడయునిఁ జేసి
సర్వంబునడపుచో ; [1] జగతిలో నంత,

కాశిరాజుకూఁతుల భీష్ముఁడు తోడ్తెచ్చుట

మువ్వురుసుతలకు మొగిఁ గాశిరాజు
జవ్వనంబునఁ బెండ్లిసమకూర్ప వలసి
వీరస్వయంవరవిధికి భూవరుల
వారక పిలిపించువార్త పుట్టుటయు,
నొక్కఁడు రథమెక్కి యుర్విగ్రక్కదల
గ్రక్కున భీష్ముఁ డాకాశికిఁ బోయి,
తప్పక వీరులందఱు నల్గువాతి
కప్పలగతినుండఁ గనుఁగొని నవ్వి,

1. జనులలో. (మా)

కమనీయ కమలినీ కబళనార్థంబు
కమలాకరముఁ జొచ్చు గజపతినఁబోలె
మచ్చుగాఁ బన్నినమంచెలమీఁదఁ
జొచ్చి, కాశీశుండు చూడఁ జూడంగ,
నంబుజగంధుల నంబ యంబికయు
నంబాలికయు ననునట్టి కన్యకలఁ
దనరథంబెక్కించి దర్పించిపలికె:
"మనుజేంద్రులార, యేమఱియుండనలదు;
అనుజునిపెండ్లికి నఖిలంబు నెఱుఁగఁ
గొనిపోవుచున్నాఁడఁ గుటిలకుంతలుల.
ఆసుర బ్రాహ్మంబులను వివాహముల
నాసుర మీపెండ్లి; యర్హంబు మాకు;
పెనఁగివినుండు నాపేరుభీష్ముండు;
వినుఁ డొంటివచ్చితి విల్లునునేను".
అనిపోవఁ, బోనీక యడ్డంబుదాఁకి,
జననాథు లస్త్రశస్త్రంబులచేత
ముంచిన, నతఁడు రామునిశిష్యుఁడౌటఁ
బొంచి యానృపవైరమునఁ బెచ్చుపెరిగి,
యనుపమాస్త్రంబుల నవి ద్రుంచివైచి,
తనరథవేగంబు దప్పకయుండఁ,
గృత్తసూత రథాశ్వ కేతన చ్ఛత్ర
మత్తేభ [1] కుంభముల్ మార్గంబుదెలుప,
విచ్చుచుఁ బొదువుచు వెస భానుమీఁద
వచ్చుమంచువిధంబు వైరులు దెలుప,
నావలవెడలినయతని బాణములఁ
ద్రెవ్వులుదునిసియుఁ, బృథివివ్రాలియును,

1. శుభముల. (మూ)

1 బిరుదులువోయియు, విఱిగియు, నృపతు
లరవరులయ్యు నయ్యనువుఁ దన్ని
2 దీనాస్యులై పెక్కు తెరువులఁ బోవఁ,
దానట్లుపోవక తవిలి సాల్వుండు
భీష్ముని నారాచ 3 ప్రేరితుఁజేయు,
గ్రీష్మకాలాదిత్యు క్రియ నాతఁ డలిగి,
విల్లును జోడును 4 వెడఁద్దైన కేడె
మల్లిడుఁ దునిమి, యయ్యెడ నొక్కకోల
నాటించి తేరుభగ్నముసేయఁ, నతఁడు
దాటి ధాత్రికిడిగ్గి తలవీడఁబాఱె.
అంత నూరికివచ్చి యాపగేయుండు
కాంతల నొక్కలగ్నమునఁ దమ్మునకు
... ...
... ...
శక్తిత్రయంబుతో సంధించునట్లు
భక్తిమైనున్నచోఁ బలికె నయ్యంబ:
"నరనాథ, యిటమున్న నన్ను సాల్వుండు
వరియించె; మాతండ్రివచనంబుఁగలదు;
నీవునుఁదెచ్చితి; నీతిమార్గమున
భావింప, నీకంటెఁబ్రాజ్ఞులు గలరె!"
... ...
అనుటయుఁ, దనకుమున్నైన యాయింతి
ననిచి, భీష్ముం డంబికాంబాలికలను
ననుజునకిచ్చిన, నసమాస్త్రకేళిఁ
దనియక యతఁడు నిత్యంబుఁగ్రీడించి,
నానాఁటి కొడల జీర్ణవ్యాధిపుట్టి
మానక యాలీల మరణంబునొందె.

---

1. చిరువులుఁవోయివోరిగియున్నపతు. 2. దీనాస్యులై. 3. ప్రేరితుని. 4. వెడఁగైన నమరి. (మా)

అరయ నట్టిద కాదె యధికశోకంబు
నరులకుఁ గొఱగాదు నయపథుఁజూడ.
గాంగేయు భూనాథుఁ గాకుండ నడగి
యంగననిచ్చిన నదియేలవెలయు!
అనుజుఁడిట్లేఁగిన, నాపగేయుంకు
మనమున శోకాగ్ని మంటయై మండ
దీనుఁడై, యొవ్వరు దెలిపినఁ దెలివి
నూనక మూర్ఛిల్లి యొక్కింతదెలిసి:
"శంతనుమాఱుగాఁ జర్చించి మిమ్ము
నెంతయు నరసితి నేఁ దమ్ములార!
[1] ఒమ్మగుపనిగాఁగ నొకమాను వాడువ
బొమ్మరమ్మును గాకపోయినట్లయ్యె!
ఇలకు విచారింప నే నున్నవాఁడఁ!
కులసూత్ర మింతతోఁ గుఱుచయయ్యెడినో!
ప్రాణసాధ్యంబైనపని గాదుగాన,
ప్రాణంబునకు నడ్డపడనె యింతకును!"
అనియేడ్చి యతనికి నపరకర్మముల
నొనరించి, యరయుచునుండె భూతలము.

చంద్రవంశోద్ధరణకై సత్యవతి ప్రయత్నము

నిత్య నిస్స్పృహావృత్తి నెగడినయతని
సత్యవతీదేవి జపవేళఁ గదిసి,
విపులచంద్రముఖంబు వెసవాంచియున్న
యపరయామినివోలె నాస్యంబువంచి,
మొలుఁగు [2] డగ్గువడంగ నేడ్చుచుఁ బలికెఁ:
"కలరెధర్మజ్ఞులు ఘనుఁడ, నీకంటె!

1. ఒమ్మరొయ్య పనిగానువొక. 2. డగ్గుఱంగ. (పా)

సకలపావనమైన చంద్రవంశమున
[1]నొకఁడవె శేషించియున్నాఁడ పుత్రుఁడు ;
శంతనుమహీశుముగా సంతానము నొందఁ
గాంతానుభోగంబు గైకొనవలయు ;
అరులు నీతరువాత 'హస్తినాపురము
దొరకుమా' యని యాసతో నున్నవారు ;
ఆరయ బ్రహ్మచర్యం బింక వలదు ;
కారణం బెడలుచోఁ గార్యమేమిటికి ?"
అనిన భీష్ముఁడు పలుక : "అమ్మ, యిట్లేల
ననువిచారింపవు నయహీనుఁ జేసి !
పట్టు నేరుతునఁట ! పట్టిన వ్రతము
నెట్టన విడుతునే నింగి పైఁబడిన !
ఎల్లధర్మంబుల నెఱుఁగుదువంటి ;
తల్లి, యీమాటకుఁ దగుదునె యేను !
ఎఱిఁగినధర్మంబు నే విన్నవింతు ;
నెఱిఁ జంద్రవంశంబు నిలుచునట్లైన.
పరశురామునిచేతఁ బతులఁ గోల్పోయి
తరుణులు తొల్లి త్రేతాయుగాంతమున
నాచరించినధర్మ మఖిలపురాణ
సూచితంబైనది సుచరిత్ర, కలదు ;
సర్వలక్షణముల సంపూర్ణుడైన
యుర్వీసురేంద్రుని నొకని వరించి,
సన్నుతి శుచి ఋతుస్నానంబు చేసి-
యున్న నీకోడండ్ర యొద్దకుఁ దెచ్చి,
పుడమికి దిక్కుగాఁ బుత్రభిక్షంబు
నడిగించు ; కలిగెద రతనివీర్యమున.

1. ఒకటియు. (హా)

కలరు నమ్ముము రాజకాంత లీరీతిఁ
గులమునిల్పినవారు కుంభినిమీఁద."
ననిన శంతనుదేని యంగీకరించి,
తనకుమారుని వ్యాసుఁ బలపోసి పలికె:
"కన్నియవయసునఁ గంటి నేఁబుత్త్రు ;
నన్నాఁడు మునిచంద్రుఁ డుత్తమోత్తముఁడు ;
[1] ఆరయఁబోనేల యన్యునొక్కరుని!
మేరువుపైనుండి మిన్నేల వెదుక!
శాంతిశీలుఁడు చాలఁజక్కనివాఁడు
శాంతిమతులఁజేరఁ బిలిగించుసుతుఁడు ;
అతఁడువ్యాసుండు ; మహామునిపుత్త్రుఁ ;
డితరుండుగాఁడు ; నీవెఱఁగినవిధము.
అలయుక నాయాజ్ఞ యమ్మహావాని
తలఁదాల్చి పుత్త్రులదానంబొనర్చు."
ననిన భీష్ముఁడులేచి యంజలిచేసి
కనుదోయిమోడ్చి చక్కఁగఁదూర్పునిలిచి:
"ఓంకారమయరూప, యోవ్యాసమౌని,
పంకజాసనునకుఁ బ్రతియైన స్వామి,
హరియుద్ధరించినయఖిలవేదములు
సరవి నేర్పఱచిన జగదేక హితుఁడ,
సావధానంబున సాత్యవతేయ,
రావయ్య మాతల్లి రక్షింపుమనిమె ;
మునిచంద్ర, మునిసింహ, మునిసార్వభౌమ,
యనిమిషేశ్వరవంద్య, యరుగుదేవయ్య!"

వ్యాసుఁడు తల్లికిఁబొడసూపుట

అనిన, జేగురుకాల్వ లందును నిండు
[2] నినిచిప్రేలఁగవచ్చు నీలాద్రివోలె

1. అరసిపోవఁగనేల. 2. నిలి. (మూ)

మెఱుఁగుఁదీఁగెలఁదోఁచి మేఘంబుపోలె
చేఱుపులై పింగళజటలు లూల్లసిల్ల,
ద్వైపాయనుఁడువచ్చి తల్లికిమ్రొక్కి :
'ఏపనిగలిగెనో యెఱిఁగింపు ;' మనిన,
నప్పుడు గాంగేయుఁ డర్ఘ్యాదివిధుల
నప్పరాశరసూను నర్థిఁ బూజించి,
యున్నతాసనముపై నునిచి కీర్తించి,
కన్నులుచల్లఁగాఁ గనుఁగొనుచుండ
నాసత్యవతి వేడ్క నతనికిట్లనియె :
" వ్యాస, తలంపఁగా వచ్చితి నేఁడు ;
వారిపోలె నందఱయంతరంగముల
చరితంబులెఱుఁగుదు సంయమితిలక !
ధర వచ్చివచ్చి శంతను [1]ననంతరము
[2]పఱిపోవఁగానుండె భరతవంశంబు ;
తనయులఁబడయఁ డీతఁడు బ్రహ్మచారి ;
పసివసి గురుసిక్కై పట్టెనువ్రతము ;
కూలిరిద్దఱుపుత్త్రకులు ధురంధరులు ;
వాలిన నాలోని వగలార్పవయ్య !
అంబుజముఖులు నీయనుజుని భార్య
లంబికాంబాలికలనియెడువార
లున్నారు ; వారిలో నొక యింతియందు
మన్నించి యొక్కకుమారు నీవయ్య !
దేవరన్యాయంబు ధృతిఁ జేయవచ్చు ;
నావల నీకంటె నర్హుండు లేఁడు. "
అనిన, వేదవ్యాసుఁ డంబకిట్లనియె :
" విను మెఱుంగుదు లోకవిదితమీతెఱఁగు;

1. నందనుండు. 2. పరవిపోవుచునుండె. (మూ)

కలరు నమ్మము రాజకాంత లీరీతిఁ
గులమునిల్పినవారు కుంభినిమీఁద.”
ననిన శంతనుదేవి యంగీకరించి,
తనకుమారుని వ్యాసుఁ దలపోసి పలికె:
“కన్నియయయ్యునుఁ గంటి నేఁబుత్త్రు ;
నన్నాఁడు మునిచంద్రుఁ డుత్తమోత్తముఁడు ;
[1] ఆరయఁబోనేల యన్యునొక్కరుని !
మేరువుపైనుండి మిన్నేల వెదుక !
శాంతిశీలుఁడు చాలఁజక్కనివాఁడు
కాంతిమతులఁజేఁ బలిగించుచుండు ;
అతఁడువ్యాసుండు ; మహామునిపుత్త్రుఁ ;
డితరుండుగాఁడు ; నీకెఱఁగినవిధము.
అలయక నాయాజ్ఞ యమ్మహామాని
తలఁదాల్చి పుత్త్రులదాసంబొసర్చు.”
ననిన భీష్ముఁడులేచి యంజలిచేసి
కనుదోయిమోడ్చి చక్కఁగఁదూఁర్పునిలిచి :
“ఓంకారమయరూప, యోవ్యాసమౌని,
పంకజాసనునకుఁ బ్రతియైన స్వామి,
హరియుద్ధరించినయఖిలవేదములు
సరవి నేర్పఱచిన జగదేకహితుఁడ,
సావధానంబున సాత్యవతేయ,
రావయ్య మీతల్లి రప్పింపుమనియె ;
మునిచంద్ర, మునిసింహ, మునిసార్వభౌమ,
యనిమిషేశ్వరవంద్య, యరుగుదేవయ్య !”

వ్యాసుఁడు తల్లికిఁబొడసూపుట

అనిన, జేగురుకాల్వ లందును నిండు
[2] నినిచిత్రేలఁగవచ్చు నీలాద్రివోలె

1. అరసిపోవఁగనేల. 2. నిలి. (పా)

మెఱుఁగుఁదీఁగెలతోడి మేఘంబుపోలె
చేఱుపులై పింగళజట లుల్లసిల్ల,
ద్వైపాయనుఁడువచ్చి తల్లికిమ్రొక్క :
‘ ఏపనిగలిగెనో యెఱిఁగింపు ; ’ మనిన,
నప్పుడు గాంగేయుఁ డర్ఘ్యాదివిధుల
నప్పరాశరసూను నర్థిఁ బూజించి,
యున్నతాసనముపై నునిచి కీర్తించి,
కన్నులుచల్లఁగాఁ గనుఁగొనుచుండ
నాసత్యవతి వేడ్క నతనికిట్లనియె :
“ వ్యాస, తలంపఁగా వచ్చితి నేఁడు ;
హరిపోలె నందఱియంతరంగముల
చరితంబుతెఱుఁగుదు సంయమితిలక !
ధర వచ్చివచ్చి శంతను [1] ననంతరము
[2] పఱిపోవఁగానుండె భరతవంశంబు ;
తనయులఁబడయఁ డీతఁడు బ్రహ్మచారి ;
పనివడి గురుసికై పట్టెనువ్రతము ;
కూలిరిద్దఱుపుత్త్రకులు ధురంధరులు ;
వాలిన నాలోని వగలార్పవయ్య !
అంబుజముఖులు నీయనుజునిభార్య
లంబికాంబాలికలనియెడువార
లున్నారు ; వారిలో నొకయింతియందు
మన్నించి యొక్కకుమారు నీవయ్య !
దేవరన్యాయంబు ధృతిఁజేయవచ్చు ;
నావల నీకంటె నర్హుండులేఁడు. ”
అనిన, వేదవ్యాసుఁ డంబకిట్లనియె :
“ విను మెఱుంగుదు లోకవిదితమీతెఱఁగు;

1. నందనుండు. 2. పరిపోవుచునుండె. (మూ)

పూఁబోఁడు లనుకూలబుద్ధి నారైన,
నేఁ బూని కావించెద నీ ప్రయోజనము.
క్షేత్రంబులోని విశేషంబు వలన
క్షాత్త్రంబుగల వాఁడు జనియించుఁ గొడుకు.
నాఁ గొని యోజనగంధి సంతసంబు సలిపి
నళినాక్షులను జూచి, యిదె మీకు సత్పుత్త్రు
గలఁపుము ; నీయిచ్ఛ గల్గి, వారలకుఁ
గుణమున నప్పగించినఁ బుత్త్రుల నిత్తు."
ననిపెఁ గుమారుతోఁ బలికె నిట్లనియె :
“ఘనకాననిగోల ! రాత్రికి రాజువేఁడు ;
నాకోడలున్నది నాల్నాళ్లుచేసి ;
యేకతంబున నీకు సేవబుత్తెంతు
[1] ర." మ్మని యంతఃపురమున కాతనిని
సమ్మతిఁగొనిపోయి, శయ్యపై నునిచి,
యంబికాంగనయున్న యావాసమునకు
సంబరంబున రాత్రి చనుదెంచి పలికె :
"ధర్మమార్గంబునఁ దరుణి, నీకొక్క
కర్జంబు చెప్పెదఁ గైకొని వినుము ;
నిరతసంతానంబు నిలుపుటకంటెఁ
బరమధర్మము లేదు [2] పతిధర్మవతికి.
రమణుఁగోల్పోయిన రాచయిల్లాలు
విమలాత్ముఁడగు విప్రువీర్యంబు దాల్చి
సుతులఁగాంచుట మేలు ; శ్రుతి పురాణముల
వితతమీయర్థంబు ; వింటి మెల్లెడల.
ఈరాత్రి యుదకంబు లింతి, నీవాడి,
సౌరభగంధంబు చల్లనిమడుఁగు

1. రమ్మని యంత నంతఃపురమునకు. 2. ప్రతిధర్మములకు. (మూ)

జాడలు ధరియించి యసుదెంతుఁగాక ;
భూదేవుఁ డున్నాఁడు పుణ్యుఁ డా వ్యాసుఁడు ;
అనఘుఁడు వేదవ్యాసుఁ డతఁడు, దివ్యభావ ;
యశోవిఖ్యాతి యొసఁగును మన సుతుని."
అనుటయును లజ్జించి యత్తకుత్తరము
వనిత యీనోపక మనసొగ్గి చేసి,
రత్నదీప ద్యుతుల రమణీయమౌ ధూప
యుత్సవంబుఁ గలిగినయట్టి శయ్యకుఁ బోయి,
కపిలవర్ణంబైన గడ్డంబు జడలుఁ
దపసిగల్లని చేసుఁ దప్పక చూచి,
రొదగును[1] గబ్బిరింప నోపదాయ నోడి,
పెడఁదకన్నులు మోడ్చి వెఱచుచునుండఁ,
దగిన కార్యము దీర్చి ద్వైపాయనుండు
మగుడ మక్కువఁ బంచి, మఱునాఁడు తేవు
అంబిక వృత్తాంత మడుగుచున్నట్టి
యంబతో నిట్లను : "సద్యోగకార్యంబు ;
పుడమియేలెడుభోగి భుజబలోన్నతుఁడు
కొడుకు జన్మించు నీకోడలియందు ;
నను జూడనోడి యున్నతిఁ గన్ను మోడ్చు
జననిదోషంబున జాత్యంధుఁడగును ;
అంబికాసంభోగ మభవుండు సేయ
లంబోదరుఁడు పుట్టె నలి వక్రముఖుఁడు ;
ఈయంబిక యుఁ బుత్త్ర నిటుగనఁ గలదు ;
చేయనేమున్నది శివునాజ్ఞగాక !
వినుతో మొద." నన్న నింతి చింతించి :
'మహాసేంద్ర, పోకుము ; మఱి పోదు గాని,

1. "జలదరింప" అనుటయేలు. ప్రస్తుత పదము ఈయర్థమునందే ప్రయోగింపఁ బడియుండును.

బాలికరైన యంబాలిక నేఁడు
నోలినంటున నుండి యుగకంబులాడె;
దానిఁ బుత్తెంచెదఁ దనయునొక్కరునిఁ
బూని దోషవిహీనుఁబుట్టింపుమందు."
అనుచుఁ దొల్లిటియట్ల శారామి నివేళ
మునియున్నచోటికి ముద్దియ సనుప,
నదిపోయి మునిపుత్త్రునాకృతిఁ జూచి
బెదరి వెల్వెలఁబాఱి, 'వెఱవకు' మనుచుఁ
గాలోచితముదీర్చి, ఘనుఁడు మర్నాఁడు
శాలవేడుకనున్న జననికిట్లనియె :

ధృతరాష్ట్రపాండురాజుల జననము

"అంబ, యంబాలిక [1] యందులోపమునఁ
గంబువర్ణుఁడునువ్వొ గలుగు నందనుఁడు;
వెలవెలఁబాఱినవికృతికి నదియుఁ
దలఁప నూరకపోదు తల్లి దోషంబు."
అని చెప్పిమునిపోవ, నంతఁ గోడండ్రఁ
గినిసి గర్భములురక్షింప నేమించె.
అంత వ్యాసులుచెప్పినట్ల నందనులు
కాంతల కిరువురు క్రమముతోఁ గలిగి;
రాజానుభావాలువు లమరమార్తాండ-
తేజులునై యుండ దృష్టించి, యప్పు
డుప్పొంగి గాంగేయుఁ డోలి బ్రాహ్మణుల
రప్పించి ధనముధారలుపోసి యిచ్చి,
పురము శృంగారింపఁబుచ్చి, సక్రమకు
కరమొప్ప జాతసంస్కారముల్ చేసి,

---

1. యువనిలోపలను. (మూ)

దిననాథనిభుఁ గను ధృతశాస్త్రసాంద్రు
లనియొడునామంబు లనువుగావించి
పెనుచుచో, మఱి యంతఁ బెద్దకోడలికి
ననఘ, పుష్పోదయంబైన యట్లైన,
మజ్జనదినమున మాపటివేళ
సజ్జనుతుఁ బరాశరసూనుఁ దలఁచి
రప్పించి : " పలుకనేరరు మఱఁదండ్రు ;
తప్పిరి నినుజూచి ; తమ కేలవెఱవ !
ఇంగితంబెఱిఁగి నిన్నించుకనేఫు
శృంగారరసపూర్ణుఁ జూడలేరైరి.
ఊనంబుగలిగిన నుర్వీశునైన
మానవు లొక్కింత మతులఁగైకొనరు.
అనిచెదఁ బ్రార్థించి యంబికనేఁడు ;
తనయునొక్కని దివ్యతనయుఁగా నీవె ! "
అనిచెప్పి యారాత్రి యాయింతి ననుప,
మునిఁబొందనేరక ముద్దియరోసి
తత్తరింపుచు డాఁగి, తనదాదికూఁతు
నత్తగానకయుండ నంపె ; నంపుటయు,
నదివోయి తననేర్పులన్నియు మెఱసి
మదనుండుమెచ్చంగ మౌనిఁగూడినను,
దల్లికి తేపాడి తనయుఁడిట్లనియె :
" సుల్లోకవిజ్ఞాని యుదయించుఁ గొడుకు ;
[1] శూద్ర గాంచుటఁజేసి శూద్రుఁడౌఁ ; గాన,
భద్రాంగి, కులము నిల్పఁగఁజాలఁ డతఁడు. "

1. శూద్రి. (మా)

యముఁడు విదురుఁడై జనించుట

అని చెప్పి మునిపోవ, నంత న[illegible]
తనకర్మమహిమ నద్దాదికూఁతునకు
విదురుఁడై పుట్టిన, [illegible]
ప్రిదులక నానాఁటఁ [1] [illegible]
ధర శూద్రయోని [illegible]
నరనాథ, విను కారణంబు చెప్పెదను.
ఒక్కభూపాలుని యూరి చేరువను
మక్కువ నడవిలో మాండవ్యమౌని
తపమున్న చోటున, ధరణీశునగరి
విపులార్థములు చోరవీరులు దిగిచి,
యరుగుచు రాత్రి య[illegible]శ్రమభూమి
తెరువున నరుగుచో, ధృతి నంతలోనఁ
దలవరు లాచొప్పు తడవి ఘోషించి
తులువలఁ గానక ధూర్తులై గదిసి :
'మునినాథ, కానవే ముచ్చుల !' ననినఁ,
బనివడి యామౌని పలుకకుండినను :
'ఇతఁడును, దొంగలు నేకమై నేఁడు
పతిసొమ్ము దెచ్చిరి ; పలుకఁ డే !' లనుచు
జడలు కంపలఁ బట్టి, జపమాలఁ ద్రెంచి,
మెడ నల్లు గట్టించి, మిన్నక తిగిచి,
యంతరం బెఱుఁగని యాతతాయులకుఁ
జింతింపఁ బాపంబు సిద్ధించు [2] ననక
పందెఁద్రాడొనరించి, జనపతి [3] కడకు
నందఱుఁ గొని తెచ్చి యతనిసమ్మతిని
శూలాగ్రమున వైవ, నుక్కఱ మాని
వాలిన తనతపోవైభవం బొప్పఁ

1. [illegible]. 2. గాన. 3. తోడ. (పూ)

జాకున్న, నాతనిసామర్థ్యమెఱిఁగి
భూకాంతుఁ డామౌని భూమిక డించి,
భూరి ప్రదక్షిణంబులుచేసి మ్రొక్కి-
'నేరమి సైర్వావే నీవాఁట' యనుచు
నుతియించి, యాకొఱ్ఱునొకుండఁ ద్రుంచి
యతనియుల్కకుఁదప్పి యనిపిన, నరిగి
కుత్తుక నొకకొంత కోయంగరాక
బత్తెడుకొఱ్ఱు నిల్చిన యాణిగలన
యాణిమాండవ్యుఁడై యుండె నామౌని
మౌనక తపముండి, మఱియొక్కనాఁడు
యమపురంబున కేఁగి యమునకిట్లనియె :
"శమన, కొఱ్ఱెక్కింపఁజనునట్లు నన్ను!
గలయుంగ ధర్మాధికారివి నీవ
నిలిపిన విధిఁగాక నిన్నాఁడఁగలదె!
ఏతప్పు నామీఁద నెన్నితి?" యనిన,
నాతఁడిట్లను: "నన్ను ననఁజనిలేదు ;
ఎప్పుడుఁ బ్రాణుల నేఁ 'జొప్పఁగోసి
చొప్పఁగట్టినయట్టిచొప్పు' దీపింపఁ
గట్టుదు నిజనిజకర్మపాశముల ;
నిట్టుదూఱఁగఁ దగునే వట్టిదూఱు!
నీవు తూనీఁగల నీపిన్ననాఁడు
వావిరిఁ గొఱ్ఱులవైచితి గాన,
నాకర్మఫలమునే యనుభవించితివి ;
మాకేమివా!" దన్న మాండవ్యుఁడలిగి :
'యిలఁబుట్టి పదునాలుగేఁడులదాఁక
తెలఁపంగనేరఁడు ధర్మంబునరుఁడు ;
ఆలోనికర్మంబు లతనిఁ బ్రాపింపఁ
జాలవు ; చేసితి సమయమునిపుడు.

అంతయెఱుంగక యనుచితదండ
మంతక, నాయెడ నాచరించితివి ;
శూద్రుఁడవై పుట్టు క్షోణిలో.' ననుచు
నుద్వృత్తకోపుఁడై మౌనివర శపించె.
అదికారణంబుగా నంతకుండిట్లు
విదురుఁడై జన్మించె విను." మని మఱియు
జనమేజయునకు వైశంపాయనుండు
వినిపించెనని ప్రీతి వెండియుఁ జెప్పె.
మానసదుర్యోధన, మదన [1] సమాన,
మానవతీమాన్య, మదనాభిరామ,
రామణీయకధామ, రామాభిరామ,
రామాయణానంద, గణ్యప్రసార, (?)
సారస్వతామోద, సత్యవిహార,
హార నూపుర కంకణాంగద యోగ,
యోగనిర్మలభాగ, [2] యుచితసంభాగ,
భాగవతాధార, భాగ్యాప్తినీకు.
ఇది సదాశివభక్త హితగుణాసక్త
సదయస్వరూప కాశ్యపగోత్రదీప
శ్రుతిపాత్ర వల్లభసూరిసత్పుత్ర
మతిమద్విధేయ తిమ్మయనామధేయ
రచితాదిపర్వ నిర్మలకథయందు
నుచితమై యాశ్వాస మొప్పె మూఁడవది.

---

1. సరాము. 2. ఉచితానుభాగ. (మూ)

చతుర్థాశ్వాసము

శ్రీసమాశ్రితనేత్ర, శృంగారగాత్ర,
ధీసార, సరసయాధిపుచౌడ, ధీర,
అసమాన దానవిద్యా వినోదముల
దెసలవర్తిల్లు మంత్రీ! చిత్తగింపు;
అక్కథకుఁడు శౌనకాది సన్మునుల
కక్కథాసూత్ర మిట్లని చెప్పఁదొడఁగె.
ఆరీతి నామధేయములు గావించి,
ధీరుఁ డాసుతులకు దేవవ్రతుండు
వరుసతోఁ జౌలంబు వడుగులుఁజేసి,
గురుకళానిధులైన కుశలులచేత
నంగపూర్వకముగా నఖిలవేదములు,
సంగీత సాహిత్య చాతురితోడ
నస్త్రవిద్యలు, [1] వాహనారోహణములు,
శాస్త్రపురాణవాసన లాదిగాఁగ
నెఱిఁగింపఁజేసి, మహీరాజ్యమునకుఁ
దెఱఁగొప్ప నృపునిఁగా ధృతరాష్ట్రు నిలిపి,
హితవృత్తిఁ గార్యంబులెఱిఁగించి, కొలువ
నతనికి విదురు సహాయుఁగా నిచ్చి,
యిమ్ము దెప్పరమైన నిందువంశమునఁ
గ్రమ్మఱ నొకరాజుఁ గల్పించెఁ [2] దాను
అగ్ని యారినవేళ నరణిమథించి
యగ్నిహోత్రముసేయు యజమానురీతి.

---

1. వారణా. 2. గాన. (మూ)

ధర్మంబులన్నియుఁ దనకుఁ దోడుగను
ధర్మాత్ముఁ డితఁడనఁదగి చరించుచును,
బరభూమిపతుల కప్పంబులఁ గొనుచుఁ
దిరముగాఁ గృతయుగస్థిర [1] భూతి దనర,
సరసత ధృతరాష్ట్రశాసనంబునకుఁ
దిరముగా జనుల వర్తింపఁజేయుచును,
అనఘు నాధృతరాష్ట్రు యౌవనారూఢుఁ
దనరఁ బెండిలిసేయుఁ దలపోయుచుండఁ,

ధృతరాష్ట్రుఁడు గాంధారి నుద్వాహమగుట

ప్రబలుండు గాంధారపతియైనయట్టి
సుబలునికూఁతురు సురుచిరాకార-
కమనీయ రూపరేఖా విలాసముల
నమరకాంతల కెనయైనది యనియు,
గురుమతి నూర్వురు కొడుకులఁబడయ
వరము వ్యాసునిచేత వడిఁ గాంచెననియు,
సారిది నిత్తెఱఁగు భూసురులచే నెఱిఁగి
యరుదార మోదించి యప్పుడుప్పొంగి,
యాశాంతనయుఁడైన యాశాంతనవుఁడు
శైశవాంతరమున జనపతిఁ జూపి
విదురునకిట్లను : "విదుర, యీరాజు
సదమల తేజుండు, సత్యసంధుండు,
వెలయ మదించిన వేయిదంతులకుఁ
గలలావు గలవాఁడు, గాంభీర్యజలధి,
పెండ్లిచేసెదఁగాక పెక్కండ్రుసుతుల
నిండ్లునిండఁగఁ గాంచునితఁడు మోదమునఁ ;

---

1. భూమి. (మూ)

గావున, నితనికి గాంధారు పుత్త్రి
దేవి గాఁదగు నెల్ల తెఁవుల ; మఱియుఁ
దనయులు నూర్వు ర[illegible]కిఁ బోతు
రనివింటి వ్యాసవరానుభావమునఁ ;
దొయ్యలు లయ్యుంతి [illegible] తోఁబుట్టువులు
నెయ్యంబుగలవారు నిధిసంఖ్యగలరు.
పుత్త్రమా ! యొకటికి భూసురోత్తముల
విత్తంబులిచ్చి యావెంటఁబోల నడుగ."
ననుటయు విదురుండు 'సత్కార్య' మనినఁ,
బనివడి రెంకేయు బ్రాహ్మణోత్తములఁ
గన్యకావరణంబు గావింపఁ బనుప,
సైన్యసహాయులై చనుదెంచి వారు
గాంధారు సుబలునిఁ గాంచి, కౌరవుల
బంధుత్వ మతని కేర్పడ మాటలాడి :
'సుతను గాంధారిని సుతను సుచరిత
ధృతరాష్ట్రు[1] కడిగి [illegible]-దేవవ్రతుండు
పుత్త్రెంచె ; సోదరీపూర్వంబుగాఁగ
నిత్తుగా.' ననుటయు నిట్లనునతఁడు :
" కురువంశవిస్తారకుఁడు ధృతరాష్ట్రుఁ
డరయ నీకన్యకు నర్హుండు ; గాన,
సచ్చరిత్రునకు నాజనవరేణ్యునకు
విచ్చలవిడితోడ విశ్వంబుమెచ్చ
నిచ్చితి ;" నని తండ్రి యియ్యకొన్నంత,
మెచ్చక యచ్చోటి మేదినీజనులు
నతనిబంధువులును నట తమలోన
హితవేది గుజగుజ నిట్లనిరపుడు :

1. కడిగెను. (తా)

" అంగంబులందెల్ల నతిశయ ముత్త
మాంగ; మందును గన్ను లరయంగ మేలు;
జనులకు నిట్టిలోచనములు లేమిఁ
జెను [1] చిక్కులగు నిచ్చ; ప్రియతనూభవయు
గాంధారి సర్వలక్షణలక్షితాంగి
యంధున కక్కటా! యాలు గాఁదగునె!
ఈనాతి నంధున కీకున్న నేమి!
మానుగా మగపోఁడిమానందనుఁడునా!
భువిలోన మగవాఁడు పుట్టఁడో కాక!
యవనీతలేశున కల్లుండు గాఁగ.
పడఁతిసౌందర్యంబు పతికట్టెదురను
అడవిఁగాచినవెన్నెలై పోవఁగలది!
ఈవల శకునియు నిట 'తండ్రిమాట
గావలె' ననుఁ; గాని, కాదనవెఱచు."
ననుటయు, గాంధారి యచ్చోటనుండి
మనుజులమాటకు మదినొచ్చి పలికె:
"క్షితిపతి [2] నన్ను నిచ్చితినన్నమాట
ధృతరాష్ట్రునకు నేను దేవినైనట్ల;
పతి యతఁడే కాక, పరికింప [3] నాక-
పతియైన, మఱి రతిపతియైన నొల్ల.
సింధురశతములఁ జెనకు బలాఢ్యుఁ
డంధుఁడై రాజ్యమదాంధుఁడు గాఁడు.
చతురుఁడు, జ్ఞానలోచనసహస్రాఢ్యుఁ,
డతని నూరక యంధుఁడన నెట్లువచ్చు!
ధృతరాష్ట్రునకులేనిదృష్టి నాకేల!
హితమతిఁ జూడుఁడీ యిందఱు!" ననుచు

1. చిక్కునకు. 2. నన్నునుయిచ్చితినన్న. 3. నాకు. (మూ)

బంగారుపట్టంబు పడఁతి దెప్పించి,
పొంగారువేడ్కఁ గప్పురము మెత్తించి,
సోగలై మెఱుఁగెక్కు సొబఁగుకన్నులను
బాగులై లేనవ్వు పర్వమై నిక్కు
చెంగావిక్రొలుకుల సిగ్గుకందువలఁ
దొంగలిఱెప్పల దొరయునేత్రముల
మూయించెఁ ; బతినింద మును జేసియున్న
దాయలనోళ్లెల్లఁ దా మూసె ననఁగ.
అప్పుడాగాంధారి నర్థిఁ బూజించి,
తప్పక పసిఁడియందలమెక్కఁబనిచి,
తోయజాక్షుల దాసితోఁడఁబుట్టువుల
నీయెడఁ దొమ్మండ్ర నిచ్చితిననుచు
జనపతి రప్పించి, శకునిఁ దోడంపి,
యనిచెఁ గాంచనకోట్లు నందఱ కొసగి ;
యనిచినఁ గొని తెచ్చి, యాపగేయునకు
జనపతికూఁతుల శకునిచూపుటయు,
నొక్కలగ్నంబున నువిదలఁ బెండ్లి
యక్కొడుకునకును నతిభక్తిఁ జేసి,
గాంధారపతులకుఁ గట్నంబు [1]లీయ,
బంధుసామగ్రి యేర్పడ సంతసిల్లె.
ఘనుని నిశ్చలుని సంగ్రామభైరవుని
నినవిభతేజుని నింద్రవైభవుని,
శరనిధిగంభీరు సన్నుతాకారు
భరతవంశేశునిఁ బాండునిఁ జూచి :
'యితనిచేఁ గురువంశ మెల్ల వర్ధిల్లు ;
నితనిపెండిలిసేయ నెలమిమై వలయు'.

1. లిచ్చి. (మా)

కనియెను విదురాదిపుత్రుల నొసఁగ (?)
ఘనుఁడు భీష్ముఁడు ప్రసంగమునే మునుపుండె.

పాండురాజు కుంతిని వివాహమాడుట

అంతట, యదువంశ్యుఁడగు శూరుని సుతకుఁ
గాంతాలలామకుఁ గమలనేత్రకును
గుంతిభోజుఁడు తన్నుఁ గూఁతుఁగాఁ బెంచి
సంతసింపఁగనొప్పు సౌభాగ్యవతికిఁ,
జెలఁగి దూర్వాసుఁడిచ్చిన మంత్రశక్తి
నెలమి మానవునకు నెఱుఁగరాకుండఁ
జండాంశువలన నచ్చపు నక్రకవచ-
కుండలాలంకృతుఁ గుణగుణశోధనుని
ఘనుఁ గర్ణుఁ గని తనకన్యాత్వహాని
జనియింపకుండఁగఁ [1] జరియించుసతికిఁ,
బృథయనఁ గుంతినాఁ బేరువహించి
ప్రథితనామంబులఁ బరగుకోమలికి
సలరు స్వయంవరమను వార్త ఘనము
వెలయంగ వ్రాయుట వేగుచే నెఱిఁగి,
యంతట నొక్కనాఁ డాపగేయుండు
కుంతిభోజునికూఁతుఁ గుంతియన్ దాని,
మద్రరాజతనూజ మాద్రియన్ దాని,
భద్రాత్ముఁడైన యాపాండురాజునకు
వీరస్వయంవరవిధిఁ దెచ్చి యిచ్చెఁ.
గోరి నూర్వురఁ బెండ్లికూఁతుల మఱియు
నక్కడక్కడఁ దెచ్చి యాంబికేయునకుఁ
దక్కక వంశవర్ధనకాంక్ష నిచ్చి,

---

1. జనియించు. (మా)

పాండుని యువరాజ్యపట్టంబు గట్టె.

....

పాండురాజుదిగ్విజయము

చంద్రప్రకాశుఁడై జగతిపై సతతము
సాంద్రవైభవముల జనులెల్లఁ బొగడ
సుఖలీలఁ దనరుచు, శూరాగ్రగణ్యుఁ
[1] డఖిలదిగ్విజయార్థ మనుగంగఁ దలఁచి,
పటుమతిఁ జతురంగబలములు గొలువఁ,
గుటిలారి నరపాల కులశైల వజ్ర-
[2] తులితుఁడై తొలితొల్లి తూర్పునకేఁగి,
బల [3] సమగ్రుల నరపతుల సాధించి,
యట దక్షిణమునకునరిగి, మార్కొనిన-
పటుభుజాబలుల భూపతుల నోడించెఁ;
బడమటికరిగియు బహుధరాధిపులఁ
గడిమిమై నసమసంగరమున గెలిచె;
నుత్తరంబునఁగల్గు నుర్వీశవరుల
నొత్తి యుద్ధంబున నుదుటెల్ల నణఁచి,
[4] యుల్లాసముననుండి యుర్వినద్దెసల
నల్లనల్లననొత్తి యరులసాధించి,
యక్కజంబుగ బల్మి నట వారిచేతఁ
బెక్కుగజంబులఁ, బెక్కుగుఱ్ఱముల,
రమణీయగతి నవరత్నరాసులను,
బ్రమదాజనంబుల, బహువస్తువితతిఁ
గప్పంబుగాఁదెచ్చె; గనకాంబ [5] రంబు
లుప్పతిల్లినమాడ్కి [6] నూరి వారెల్లఁ

---

1. డిల. 2. తూలితుఁడై. 3. సమగ్రతుల. 4. యుల్లంబురానుండి యూర్వ్యుద్దెసల. 5. వాడు. 6. నూరగారెల్లను. (పూ).

గ్రిక్కిఱియఁగ, నాంబికేయుండు ధనము
తక్కక వేడ్కతోఁ దనచేతికొలఁది
నాలయంబులకు, దేవాలయంబులకు,
బాలాది [1]వృద్ధాంత పౌరమండలికి,
బంధువర్గములకు, బ్రాహ్మణోత్తములు,
కంధాదిదీనుల, కతిథికోట్లకును,
బేదసాదలకుఁ, బెంపారబంధులకు,
నాదట సఖులకు, నాశ్రితావళికి,
బంధురాత్మకులకుఁ, బరహిత సత్య-
[2]సంధ సత్పురుష సజ్జనవరేణ్యులకు
బాగొప్పవెచ్చించి, పదియశ్వమేధ-
యాగంబులనుజేసి యదితెగకున్నఁ,
దమ్మునికీర్తికిఁ దలపులో మెచ్చి
యిమ్ముల ననురాగమెసగంగ నుండె.
పురుకుత్స సగర పురూరవులాది
కురుమహీశులఁబోలి కొమరుదీపించి,
యాపాండుఁ డంత నేకాతపత్రముగ
నేపారఁగా ధాత్రి నేలుచునుండె.

పాండురాజు శాపోపహతుఁడగుట

అంతఁ, జంద్రునిలోనివారిణంబునైన
వింతగా నలయించి వెసఁ బట్టనేర్చు,
నింగినైనను జొప్ప నెమకంగనేర్చు,
సింగమైనను వ్రేయఁ జిక్కఁగనేర్చు,
లలిఁ గాలినైనఁ గాల్నడఁగూడనేర్చు,
శిలనైన నొకసందు చేకొననేర్చు,

1. వృద్ధాంగ. 2. సంధుల సత్పురుష జనవరేణ్యులకు. (మా)

నిలువున వ్రాఁకులై నిలువంగనేర్పఁ
గలుగుకిరాతు లొక్కట నొక్కనాఁడు
కోరతాలికతలల్, కోర [1] చిందములు,
వాఁడైనయురితీఁగె, వట్టుబొంగులును,
నెఱయఁ జొత్తిల్లిననిడుదకన్నులును,
గఱకులై మిడిసిన కావిమీసములు,
నమలియీఁకెలు, నిల్వనాటినతలలుఁ,
జుమచుమనైన నెత్తురుచుక్కబొట్లుఁ,
[2] గంపులువుట్టెడు కఱకందుమేను,
లంపచిప్పతోడనలరు హస్తములు,
బీరనరంబులు, బిగువుపిక్కలును,
దోరవన్నియచెప్పదోయినిఁగలిగి,
వసుధకుడిగ్గిన వానకాళ్లనఁగఁ
గసరున నెసగుసాగర [3] వీచులనఁగఁ
బొరిపొరి నేతెంచు భూతంబులనఁగ
నరులచూడ్కికి వింతసనుప చేయుచును,
నినుపు వున్నమనాఁటి నెలలునుబోలె
ఘన పుండరీక భీకరకరులగుచుఁ,
జౌలసంస్కారవిశాలురు పోలె
నాలోల కాకపక్షాంకితులగుచుఁ,
బొనర మేడలమీఁది పురజనుల్ పోలె
ఘన జాలమార్గ వీక్షణపరులగుచుఁ,
గనుఁగొన నుగ్రరాక్షసులును బోలె
ఘన రామలక్ష్మణాగ్రహ యుక్తులగుచుఁ,
ద్రుమలనిమ్మృగములఁ ద్రెవ్వనేయించు
తమకాన నందఱుఁ దమకాననుండి

1. చెందములు. 2. క్రంపులుబట్టిన. 3. వీథులనఁగ. (మూ)

యరుదెంచి, పాండుని కతిథిభక్తి మ్రొక్కి,
కరముచక్కనితూపు కానుకయిచ్చి,
[1] నాదారుటెఱుకుల కాధారమైన
యాధారణీపతి కప్పు డిట్లనిఁ :
“ ఏమున్న యడవిలో నిభపురాధీశ,
భూమికివ్రేఁగైన భూరిజంతువులు
మాయలవులరాక మాయలఁబెట్టి,
నాయుగ్రవిధముల కాత్మలో వెఱచి
వచ్చినారము ; నీవువానివధింప
విచ్చేయుటకు వేఁటపిన్నాణమునకు.
అందలిమృగముల యుదటుగర్వములు
పొందుగా నవధరింపుము ; ధాత్రిఁగొంత
త్రవ్వి, పాతాళవరాహంబుఁదెచ్చి,
క్రొవ్వునఁ దమకదుపుఁ గూర్తుమన్నట్టు
లట్టులాపెసగ మహావరాహములు
మిట్టువల్లముగాఁగ మేదినిగ్రుచ్చి,
యెత్తిన బిగువున నించుకతడవు
నెత్తిభారముమాన్పు నిజముశేషునకు ;
బులిరక్కసునిఁజంపి పులితోలుగట్టి
పులినోరికండ యొప్పుడువ్రేలనిటికి
హరుఁడున్నవాఁడని యాతనిమీఁది
[2] గుటికమార్గములందుఁ గూడెనోయనఁగ
బబ్బరింపుచు గుంపుబలసి గుబ్బులుగ
బెబ్బులు లుబ్బులుబెరయ వర్తించుఁ ;
జెలఁగుచు గుహలలోఁ జీకటి [3] వెడలి,
తల కేలు కాలు చైతన్యంబువచ్చి,

1. యాధారమెరుకకు సాధారమైన. 2. గురు. 3. శార్కి. (మా)

యరిరాజచంద్రుని యవలాగ్రమెక్కి,
గుఱుతుగాఁ గుధరంబు గోరాడ నసఁగ
వెల్లమోరలతోడ వెదుళులుప్రాఁకి,
భల్లూకములమూఁక భయముపుట్టించుఁ ;
గొండలుగోరాడి, కొమ్ముల నొడల
గండెక్కి యెఱ్ఱరేగడిమన్ను మెఱయ,
మొసళులమడుగులఁజునిఁగి, యాఁబోతు
లెసగి యల్లనమోము లెత్తియల్లార్చి,
ముక్కులుబిగియించి ముసురూర్పువుచ్చుఁ ;
జుక్కలగతి మిన్ను సోఁకుదుప్పులును,
లాసికటారికోలలుపట్టియరాదు
మాసటీలునుబోలె మసలకడాసి,
కొమ్ములరవళి దిక్కులఁ గప్పదుప్పు
లిమ్ములఁ బోరాడు నిలపెల్లగిల్ల ;
భువినుండి రొకయెత్తి పుటముగానెగసి,
ప్రవిమలచంద్రులోఁ బడఁ దాఁకెఁదొల్లి ;
యంతవారము నేమునగుదుమన్నట్లు
వింతగా నిఱ్ఱులు వినువీధిదాటుఁ ;
బెరిగినపెక్కువఁ బెక్కుమేకములు
నురవడి మెఱయును నొక్కొక్కచోట ;
నన్నితూపులఁగాని యణఁగమన్నట్లు
మున్నాడి యేదులు ములుచూపు మూఁక ;
మూరిభోఁ బెరుగు చమూరుమృగంబు
లూరివోఁకటి [1] నొంటిఁబోసీవు ;
కడఁతులెక్క యెక్కడఁబట్ట [2] వచ్చుఁ !
గడలేవు హరి ఖడ్గ కరి శరభములు ;

1. నొండు. 2. తెచ్చు. (మా)

సబలత వానిమాంసముఁ జూచి డేగ
శిబిమాంసముడుఁగుట సిగ్గుగాఁ[1] దలఁచు ;
నెఱయ నొక్కొక్కటి నెఱిచూపియున్న,
[2] నెఱి జగత్త్రయమును నీరసంబగుచు ;
ఓలి నొక్కొక్కటి యుగ్రత నెసఁగఁ,
గాలానలంబైనఁ గఱిబొగ్గుగ నగును ;
నెమ్మి నిన్నియుఁగూడి నీటికి డిగిన,
నమ్మడుగునఁజిక్కు నడుసున విరాలు ;
నవి రాజులనుబోలె నాత్మవైరమున
భువి భీతులనుబోలెఁ బూనిమేయుచును,
ధరఁ బత్తులనుబోలెఁ దగ [3] నెగురుచును,
బొరిపొరి ముచ్చులపోలెఁ ద్రవ్వుచును,
ఔదనికాపులువోలెఁ జేనుపట్టగసి,
కడుఁ [4] గోలంకులువోలెఁ గనుమలుత్రొక్కి,
[5] కూరినవెలవోలెఁ గొమ్ములు [6] పొదలి,
[7] కారుమొగిళులుపోలెఁ గంకుచువచ్చి,
పెద్దకందయుఁబోలెఁ బిల్లలఁ బొదివి,
తద్ద ధూర్తులువోలె ధరకు వ్రేఁగగుచుఁ,
బుట్టజన్నులుపోలెఁ బుటపుటనగుచు,
నిట్టప్రౌఢలుపోలె నెందువెల్వడక,
గడి భూమిప్రజవోలెఁ గడుబెదరుచును,
నుడి భిక్షుకులువోలె శునకవైరమున,
నరఁటిమ్రాఁకులుపోలె నటపొరలెక్కి,
పొరిఁ గర్ణధారులుపోలె గాడ్పు [8] ఱేఁగి,
భువి విరవాలులుపోలెఁ బొదరిండ్లుదూరి
వివిధరూపులనుండు ; వేయేల చెప్ప !

1. దనుచు. 2. వెరినేత్రయాగంబునిరసంబులను. 3. నోరయు. 4. దోలంకులు.
5. కూడిన. 6. బదవి. 7. కారుమొగిలువోలెగాంక్షులుపట్టి. 8. రిపి. (భూ)

నాశచేసెదమన్న నపఁగవుమాకు ;
పూశరమ్ములవాఁడి మాసె ర". మ్మనినఁ,
శాంతనుభూపతి వేఁటపై నాసపుట్టి
పాండువచ్చెద ననిబోయలఁబనిచి,
యన్నకు నెఱిఁగించి యనుమతివడసి,
సన్నుతిఁ దనమంత్రిసంఘంబుతోడ
గొల్లెనకంబాలు గొడుగులుఁ బడగ
లల్లికవలమోపు లమ్ముఁబండ్లు
మెత్తనిశయ్యలు మెఱుఁగుకొప్పెరలు
ముత్తియంబుల పవడముల పల్లకులును
బసిఁడిమంచములును బట్టుమేల్కట్లుఁ,
బొనఁగ సరాతులు బోనకావళ్లుఁ
బరిచారకులుఁ బాఁడిపసులు బియ్యములుఁ
బరిమళవస్తుసంపదలు నేతేరఁ,
జపలాక్షు లిర్వురు సంప్రీతిఁగొల్వ,
విపులయాత్రాభేరి వేయించి కదలి,
కరి రథ సుభ టాశ్వ ఘన [1] పాదధూళి
యరుణున కరుణత్వ మచ్చగాఁబొదువ,
దారుణ హిమశైల దక్షిణాటవుల
వీరప్రతాపుఁడై వేఁటలాడుచును,
వాహనంబులు వెంటవచ్చెడు గాని
సాహసంబునఁ బాదచారంబుగలిగి,
నదులైననీఁదుచు, నగములమీఁదఁ
బొదలైననెక్కుచుఁ, బులి పంది వెనుక
చఱినైన నుఱుకుచు, సాగనివ్రాఁట
[2] నెఱచైన నమలుచు నీరితిఁ [3] దిరిగి,

1. రథ. 2. నెఱవైన. 3. దిగిచి. (మూ)

తెరవేట వలవేట ధృతిఁజొంపువేఁట
మఱి [1] మఱివిడివేట మచ్చువేటయును,
గంటవేటయు వేడ్కఁ గలకోలవేట
వెంటవేటయు నిడువేటయు నాఁటి,
ఱొటపులై క్రొవ్వి మిన్నొరయు జంతువుల
నఱికి వ్రేసియు, మఱి నాటనేసియును,
జంచియు నొంచియు జీవనాళములు
త్రెంచియుఁ ద్రుంచియు ధృతినొక్కమొదల
నుంకించి మొగసిన యుగ్రపుమృగముఁ
గొంకులు నఱికియు, గొందిలోనిఱికి
గవినుండి వెడలక గాఱించుమృగముఁ
దవిలి పట్టించియుఁ, దగుఁజేసియును,
జొంపులోపల దాఁటి సుగిగినమృగముఁ
బుంపులు పుచ్చియుఁ, బోవనిచ్చియును,
తెంకిచేరక యొంటిఁ దిరిగెడుమృగము
దొంకలు మూసియుఁ, ద్రోవ నేసియును,
వలఁ జొచ్చి మించి యావల నేఁగుమృగము
నలి నడ్డగించియు, నడుముఁ ద్రుంచియును,
బిలమాక్రమించుచోఁ బిల్లలఁ బొదివి
బలమున నొండ్రించి పాఱినపంది
మనసువట్టక ఉంకి మగుడఁ జేరినను,
గనికరంబున దానిఁ గాచిపుచ్చియును,
ఈరీతి వేఁటాడి యుభయపురికతఁడు
తోరంపుమృగకోటిఁ దోడ్తోడ వేడ్క
నన్నకు నిమ్మని యనిపిపుచ్చుచును,
విన్నాణమగు వేఁట విడువంగలేక

1. [illegible] (...)

యతిమృగయాసక్తి నాదశరథుఁడు
....
....
....
ధరవేట మున్న సప్తవ్యసనములు
[1] నిరవొప్పఁ గీడని యెదఁ గానలేక
తనపాలివిధి తన్నుఁ దవిలిప్రేరేప
ననఘు, కార్యాకార్యమదియెఱుంగకయు,
నిది చంపఁదగినది, యిదికావఁదగిన,
దిదియది యనుబుద్ధి యినుమంతలేక,
యటపోయి యటపోయి యద్రులుగడచి,
కుటిలమహాటవీ కోట్లును గడచి,
మునులున్నయాశ్రమంబులు పెక్కు గడచి,
యొనరఁ గార్యాంధుఁడై యొకనాఁటివేఁట
లేడియిత్తియు రెండు లీలఁగ్రీడింప
నోడకయేసిన, నుఱుకమూర్ఛిల్లి
తెలిసి యొయ్యనఁ గన్నుతెఱచి యాయిత్తి
పలికె మానుషభాషఁ బార్థివోత్తముని :
"ఓపాండుభూవర, యోరాజచంద్ర,
యీపాపమునకొడియేలగట్టితివి !
పగఱపై నీబాణపస చూపలేక,
మృగములమీఁదనే మెఱసిచూపితివి.
పోలేక రతిసౌఖ్యములనున్న మమ్ము
నేలయేసితివి ! యిట్లెయుంగఁదగునె !
మించి నీకు వధింప మృగములులేవా !
పొంచి మావిధమంత పొడగానవైతి.

1. నిరవొప్పఁగీడని[illegible]. ([illegible])

తెగనేయుమృగమును, దెగనేయరాని
తగవెఱుంగక యేలదాయవై తివుచు!
అలసి మేయుచునున్న యాఁకొన్నమృగముఁ,
జులకగాఁబోలేక చూల్గొన్నమృగము,
నీరానఁగావచ్చి నిలిచిన మృగము,
నీరీతి రతికేళి నెనసినమృగము,
మూలకుముట్టుగా ముదిసినమృగముఁ,
బోలేక మృగములఁబొదివినమృగము
బోయయునేయఁడు; భూపాల, తగునె!
నాయంబుదప్పితి నావేడాటమున.
తగునయ్య! యేను గిందముఁడనుముని;
మృగమాత్రమనిచూచి మేనుమఱచితివి;
అతివయు నేనును హారిణరూపముల
రతిసల్పుచున్నవారము వేడ్కఁబుట్టి.
అదియెఱుంగక యేసితికట! యోరాజ;
మొదలంట మాప్రాణములు నిల్వవీఁకను.
ప్రతిలేని యీపాపఫలమున నీవు
సతిఁగూడినప్పుడె చత్తువుగాక;
మానినియును నీకు [1] మాద్రి సహాయ
మా." ననిశపియించి, యాలునుదానుఁ
బరలోకగతుఁడయ్యెఁ; బాండురాజవుడు
తరుణులఁజూచి, యెంతయుఁజిన్నవోయి,
శరములుఁ జాపంబు జారంగవిడిచి,
తొరఁగెడుకన్నీటితో వెచ్చనూర్చి,
యనలసంస్కారంబు లామృగంబులకు
నొనరించి, సరసిలోనుదకంబులిచ్చి,

1. మాన. (మూ)

'యథమత్వ [1]మీఁగతినందితి ' ననుచు
విధి నాత్మదూఱుచు వేదనతోడఁ
గొండొకదవ్వేఁగి [2]గొంతులఁబలికె :
" పొందు మిమ్మనిపెదఁ బురవరంబునకు ;
నక్తులసేవించి యట నుండుఁడీరు ;
తత్తరించినఁగాదు ; తప్పేఁగార్యంబు ;
మనచేత మునులును మరణంబుఁబొంది
మనకును నొకకీడు మఱి చేయకుండ్రె!
ఇంకనెక్కడిరాజ్య ! మింకేటిసుఖము !
ఇంకనాకీశాపమేమిటఁదిరుగు !
వలనొప్పఁ గౌరవాన్వయపయోరాశి
బలమఱి యీశాపబడబాగ్నినింకె !
....
కడతేర నీశాపకాలాహిచేత.
నే నింక భోగంబులిన్నియు విడిచి,
మానావమానముల్ మమతయు విడిచి,
సకలపాపంబులసమితియు విడిచి,
ప్రకటిత నిజకర్మఫల మాసపడక,
యడవిని నిత్యఫలాహారనియతిఁ
గడపెదఁగాలంబు కడముట్టనిపుడు ;
వుడమియేలఁగ నాకు బుద్ధిగా ; దింకఁ
గడుఘోరతపము నేఁ గావింతు నిచటఁ ;
గాన, మీకిప్పుడు కానల నవయఁ
గానేల ! చనుఁడింకఁ గరిపురంబునకుఁ ;
జని, యొల్లవారి కీచందమంతయును
వినిపింపుఁ. " డనిన, నవ్వేలఁదులిట్లనిరి :

---

1. మీఁగితినందు నేననుచు. 2. 'గొంతి' పదమును స్త్రీపర్యాయముగా వాడినాఁడనవలెను ; లేదా 'గొంతితో' అన్నను సరిపడును. (మా)

“ పాయనోపము నిన్ను బాండుభూపాల!
యేయనువుననైన నేము విచ్ఛేదము.
అకట! శంతనువంశమణఁగినచోట
నాకభాగ్యమహిమచే నుదయించితీవు.
కులమునిల్పెదవని కోరియుండంగఁ
గలిగెనే నీకిట్టికారణావస్థ!
ఏమిచేసిననాఁడు నీపాతకంబు!

....

రతిలేకయుండవు రాత్రియొన్నఁడును;
రతిచేసి తనియవు రమణి, యొన్నఁడును.
వరఁగ నిప్పటినుండి బ్రహ్మచర్యంబు
చరియింపనోపుదే జగదీశ నీవు!
ఇది పురాతనదోష మేమనఁగలదు!
విదితాత్మ, నీవింక వినుము మామాట;
శైలాటవుల నొంటిఁ జరియింపవలదు
లాలితజటల వల్కలములుఁ దాల్చి;
యుదరి వానప్రస్థమను నాశ్రమమున
నడపుము మమ్మును నరనాథ, కూడి.
ప్రాణేశ, నిన్నేము పాయుదుమేని,
ప్రాణంబులును మమ్ముఁ బాయునాక్షణమె.
సతితోడ రామభూజనపతి గూడి
ధృతివట్టి యడవి వర్తింపఁడే మున్ను!
అటుగాక, నినుఁ బాసి హాస్తినాపురికిఁ
బటుభంగి నరుగంగఁ బదము లెట్లాడుఁ!
బొనరంగ మధ్యాహ్నమున నిటగ్రుంకి,
యనలుని వ్రేల్చుచు నతిథిఁ బూజించి,
జలములఁ బితరుల సంత[1]సపెట్టి,
నిలువవె! మాకును నీడ యయ్యెదవు. ”

---

1. తెట్టుచును. (మా)

అని పాదయుగళిపై నబలలు పడినఁ,
దనకరంబుల నెత్తి ధారుణీశ్వరుఁడు :
"మీరు చెప్పినయట్లు మృగనేత్రలార,
కోరి వర్తింపదఁ గొంటి నేమిటికి !
పాయక హృదయంబు పదిలమౌ నేని,
యేయాశ్రమంబైన నేమియుఁ గాదు.
మనవెంట వచ్చినమంత్రుల నెల్ల
ననిచెద వస్తువాహనములతోడ.
పోయినవారలు భూనాథుతోడ
నాయున్నయునికి విన్నపముఁ జేసెదరు ;
పూనెదఁ గాక తపోభార." మనుచు
మానినీసహితుఁడై మానవేశ్వరుఁడు
జడలు వల్కలములు శాంతిమైఁ దాల్చి,
యడలుచున్నసైన్యము వీడుకొల్పి,
తమభూషణంబులుఁ దమవస్త్రములును
గ్రమముతో భూసురగణములకిచ్చి,
తక్కినధనములు తనయున్నకప్పు
డక్కజంబుగఁ బంపి, యతినిశ్చయమున
నిందుబింబాస్యల నెలమిఁ దోకొనుచుఁ
గందమూలముల నాఁకలిదీర్చుకొనుచు
మునుకొని యుత్తరముఖముగాఁ గదలి,
మునులెల్ల విస్మయంబుగఁ జూచి పొగడ
నయగుణోజ్జ్వలుఁడంత నాగశైలమును
రయమున నట చైత్రరథమును గడచి,
తొలఁగక చనిచని తుహినాద్రి దాటి,
యలఘుపుణ్యుఁడు గంగ నట యుత్తరించి,
సురసిద్ధసేవ్యమై సొంపగ్గలించి
ధరనొప్పు గంధమాదనమున కరిగి,
గురుమతితో హంసకూటంబు గడచి,

పాండురాజు శతశృంగమందుఁ దపముసల్పుట

యల్లన శతశృంగమను గిరిచేరి,
చల్లని నవపర్ణశాల గావించి,
యందు దేవేంద్రాదులచ్చెరువంద
నందంద తపముసేయఁగ, నొక్కనాఁడు
పిన్నలయ్యును శాంతిపెరిగినమునులు,
నెన్నియుగంబులో దొఱఁగని మునులుఁ,
గన్నన హరిఁగాని కాననిమునులు,
హరివచ్చి 'వర' మన్న నడుగనిమునులు,
హరిరూపు హరురూపు నందినమునులుఁ,
బెంపార మఱియును బెద్దలౌమునులు,
గుంపులుగుంపులై కోటి సంఖ్యములు
పుణ్యులు, ఘనులు, సభ్యులు, యశోధనులు,
గణ్యులు, విబుధలోకస్తోత్రమతులు,
సత్యసంధులు, మహేశ్వరపదధ్యాన
నిత్యులు, వరతపోనిధులు మోదమునఁ
బోవఁగాఁ, బొడగాంచి భూపాలకుండు
దేవీసహాయుఁడై తెరువునఁగూడి
వారివెంటనెపోవ, వారువీక్షించి
భూరాజుగాఁదలపోసి యిట్లనిరి :
"ఎవ్వరు నీ? వేల యిట్లు మావెంట
దవ్వనితలఁపక తలఁగివచ్చెదవు?
నెలఁతలురాలేరు నిలువుమిచ్చోటఁ;
దెలియు మింతటినుండి దేవమార్గములు;
సురమునీంద్రులమేము; సురలకుఁగాని
నరులకు మావెంట నడచిరారాదు",

అనుటయు, దీనుఁడై యప్పాండురాజు
తనపేరుచెప్పి యందఱకుఁ గేల్మొగిచి :
" ఏనును వచ్చెద హితపుణ్యులార,
మానినులలసిరి మముఁగూర్చుకొనుఁడు.
నారు తెన్నఁడుఁ దొల్లి నడచినవారు
గారు ; త్రోవల [1] చిక్కుగరగరగాదు.
ఏమితీర్థంబులకేఁగుచున్నారు ?
హేమాద్రి కేఁగుచో నెఱిఁగింపుఁ ". అన్న
మౌనులు పలికిరి మనుజేశుఁజూచి :
" కానఁబోవెద మేము కమలసంభవునిఁ ;
బోయి, యమావాస్యపుణ్యకాలమున
నాయన సేవింతు రమరులు మునులు.
ఇంద్రాదిలోకంబు లిన్నియుఁ గడచి
చంద్రవంశాధీశ, చనవలె మాకు.
ఎంతవారలకైన నింతటినుండి
సంతతిలేనిచోఁ జను దేరరాదు.
లోలత నాక బ్రహ్మలోకంబులేల !
ఏలోకమును [2] లేద పితృపుత్రునకు.
సంతానలాభంబు జననాథతిలక,
చింతింపు ; మది నీకు సిద్ధింపఁగలదు.
వరసుతుల యమ వాయు వాసవాశ్వినుల
వరమునఁగాంచెదు వంశవర్ధనుల ".
అని నిల్చి పోయిన, నాతండుమరలి
చనుదెంచి, ఖిన్నుఁడై సతిఁ గొంతిఁ బలికె :
" మానిని, చూచితే ! మనలనేర్పఱచి
మౌనులుపోయిరి మఱి కూడనీక.

1. సక్త. 2. లేదు-పేద. (మూ)

ఉన్నతి సంతానమొకటి తప్పించి
యన్నిభోగంబులు ననుభవించితిమి
కలదొక్కొ పుత్త్రునిఁ గన్నారఁ గానఁ!
గలకంఠి, యెట్టుల గలుగుఁ బాండునకు!
పుత్త్రలాభములేనిబొంది నాబొంది,
ధాత్రినుండిననేమి! తప్పిననేమి!
సంతతిగలదని స్వర్గలోకమున
కింతి, పోదముగాక యిందఱియట్లు.
ధృతి 'నపుత్త్రస్య గతిర్నాస్తి' యనెడు
శ్రుతివాక్యమున్నది శూలమై చెవుల.
ఎంతతపంబున నేధర్మములను
నింతి, గల్గఁగనేర విహపరోన్నతులు.
అది విచారించి, మీయందు నందనుల
ముదమునఁబడయంగ మొగి నాకు రాదు.
మృగశాపభయ మాత్మ మెఱయుచున్నదియు;
[1]సుగతి నాకిక యెట్లు చొప్పడఁగలదు!
క్షేత్రజన్యాయంబు చింతించి, నీవు
పుత్త్రులఁబడయుము భువి నిందరాదు.
నాయాజ్ఞసేయుము నాతి, పుణ్యంబు
వేయిచోట్లను నేను వింటినాక్రమము.
ప్రబలధర్మములకుఁ బ్రబలమీచంద;
మబల, నీ వింక నాయనుమతంబునను
దలఁపఁగ ధర్మసంతతి గాంచితేని,
పొలుపార నాకబ్బుఁ బుణ్యలోకంబు.
అనువార దేవరన్యాయంబునందు
ఘను శ్వేతకేతునికథయును వినవె!

1. సుగతి. (ఖా)

ఏము జనించితి మీ ప్రకారమున ;
భామిని, పిలుతునా ! బ్రాహ్మణు ;" ననినఁ :
"బలివి నీవై యుండ భరతవంశేంద్ర,
యితరుని మనసులో నెట్లు నిల్పుదుము !
పతి యేమి చెప్పినఁ బనివడి సేయ-
కతివలకుండుట యధిక పాతకము.
తలఁప, నీవలనను తనయులు మాకుఁ
గలుగు నుపాయంబు గావింపు ; మిదియె
తపము సేయుట ; మేలు దపమునఁ దొల్లి
[1]వషితాశ్వ సతికి దైవంబిచ్చె సుతుల.
'పుత్త్రులు దేవాంశమునఁ బుట్టఁగలరు
ధాత్రి నీ' కన్నారు తపసులు వినవె !
నీ వేమి చెప్పిన నీ చెప్పినట్లు
గావింతు ; మింతేల కడఁక [2]నీకిపుడు !
తమకింపవల." దని తరుణి యాడుటయు,
రమణుఁ డిట్లను : "నోర్వరాదంతతడవు ;
తనువు లెవ్వఁడు నమ్మఁ ! దలఁచినట్లగునె !
'దినహాని శుభములు దినము' నని వినవె !
ఇంతి, సేయుదుగాక యేఁ జెప్పినట్లు ;
కాంత, వేగమె పిలు ఘనునొక్క మునిని ;
మానినిఁ బనిచి కల్మాషపాదుండు
పూని వశిష్ఠుచేఁ బుట్టించె సుతుని ;
మామతేయునిఁ దెచ్చి మగువతోఁ గూర్చి,
యామగధుఁడు తొల్లి యాత్మజుఁ గాంచె ;
సందేహమేటికి సాధ్వి నీకి ?" కనిన,
నిందువంశ్యునిఁ జూచి యిందీవరాక్షి :

1. 'వ్యుషితాశ్వసతి' అని సర్వత్ర. అ. శ. [illegible]. గావుడును. (మా.)

ధర్మజ జననము

"యే వేల్పుఁదలఁచిన, నే తెంచి నాకు
నా వేల్పు నందనుండై యుదయించు.
మంత్రంబుగాంచితి మనుజేంద్ర, తొల్లి ;
తంత్రజ్ఞ, యే వేల్పుఁదలఁపుదు ? " ననిన,
వాడినసస్యంబు వాన గన్నట్లు
చేడియమాటకుఁ జెలఁగి పార్థివుఁడు :
"సుందరి, సుతుమోముఁ జూడ నేఁ గంటిఁ ;
గిందవుశాపాగ్ని కిందవునింక.
[1] అందనిపండ్ల నే నందంగఁ గంటి ;
విందవునామాట వృథసేయవైతి.
మందవు [2] మంత్రంబు మహిఁ బుణ్య [3] ఫలము
[4] మందుఁడనాకుఁగా మగువ, నేర్చితివి.
సకలలోకములకాస్పదమై, ధరిత్రి
సకలధర్మములకు సదనమై వెలసి,
సమవర్తనంబున సమవర్తియనఁగ
నమర వేల్పులలోన నధికుఁడై మించి,
సకలజీవులయందు సమచిత్తుఁడైన
యకలంకుఁ దలఁపుమ యాత్మలోకముని.
పితృపతియాతండు బిడ్డఁడై వెనుక
పితరులఋణమెల్లఁ బ్రియముతోఁదీర్చు. "
అనినఁ బ్రదక్షిణం బతనికివచ్చి,
వనిత యాదుర్వాసువరమంత్రమహిమ
నంతకుడెనకునై హస్తముల్ మొగిచి,
కాంత నద్భయ [5] యుక్తిఁ గడుభక్తితోడ

1. యందనిపనులని నే చూడగంటి. 2. పుణ్యంబు. 3. కథల. 4. మందవు.
5. శక్తి. ([illegible])

యమునిఁ బ్రార్థించిన, నా రాత్రి వచ్చి
రమణిఁ గోరిన ధర్మ[1] రాజు నీ వలచి,
ముదమారఁగా యోగమూర్తి ధరించి,
సదయుఁడై వరమిచ్చి సమవర్తి యరిగె.
అరిగిన, నాతని యంశ[2] ంబువలనఁ
గరియాన యొకయేఁడు గర్భంబు దాల్చి,
ప్రోష్ఠపదంబునఁ బుణ్యమాసమున
జ్యేష్ఠాష్టమీ రాత్రి సిద్ధయోగమునఁ
గుడిశాల రేఖలై[3] గొడుగు కంబువును
బడగయు సామ్రాజ్యపద్ధతిఁ దెలుప,
భరత[4] వంశాంభోధిపంకజవైరి
నిరుపమకారుణ్యనిధి నిశ్చలుండు
ధర్మంబు రూపంబు దాల్చెనో యనఁగ
ధర్మ[5] నంశంబున ధర్మజుండనఁగఁ
బ్రభవించెఁ దనయుండు పంచగ్రహములు
శుభదృష్టిఁ గ్రుంకక చూచుచునుండ.
అప్పుడు సురలెల్ల నానందజలధిఁ
దెప్పదేలిరి ; మిగులఁ దెలిసె లోకములు ;
దినపతి వెలుఁగొందె ; దేవగానములు
వినవచ్చె ; నారదువీణ ఘోషించె ;
'పాదివిసరణములో భూరివైరులకుఁ
జెదరక చంచలించక నిల్చుఁగాన (?)
నితఁడు యుధిష్ఠిరుండీ ధాత్రి' ననుచు
నతనికిఁ బేరిచ్చె నాకాశవాణి ;
[6] తోడరిఁ 'యజాతశత్రుండిత' ండనుచు
నొడివిరి మునులు మనోవీథి నెఱిఁగి".

---

1. రాజునివలసి. 2. భాగమున. 3. గొడుగ్గంభంబు. 4. వరకాన్వయం. 5. వంశంబున. 6. తోడను(మా)

అనిచెప్ప జనమేజయుఁడు మోదమునఁ
శౌనకఁగ వ్యాసశిష్యునకుఁ గేల్మోడిచి :
"వనితకామంత్రంబు వచ్చిన తెఱఁగు
వినిపింపు." మని యడుగ వినిపించె నతఁడు :

కుంతి సౌరమంత్రోపాసన

"కుంతిభోజునియింటఁ గొండొకనాఁడు
కుంతి సన్మునులనుగూర్చి, నిత్యంబు
పోషణమున నెంతయొరసినఁ గూర
లన్నంబు పాయస పుల్గు మాంసంబు
మొదలైన యిష్టాన్నములు వేడ్కఁ బెట్టఁ,
బ్రదులక భోజనప్రియుఁడైన కతన
నొకనాల దుర్వాసుఁ డుండి భుజించి,
ప్రకటప్రియంబునఁ బల్కె నాసతికి :
"ఏను నీకొకమంత్ర మిచ్చెదఁ గుంతి,
దానిసత్వమున బృందారకులైనఁ
దలఁచినఁ జనుదెంచి, తనయులై నీకు
నెలమిఁ బుట్టుదు." రని యిచ్చిపోవుటయు,
నామంత్రసామర్థ్యమరసెద' ననుచుఁ
గామిని యొకనాఁడు గంగకుఁ బోయి,
కరమర్థిఁ జూడుచు భాస్కరుఁ గోరి జపము
విరచింప, నతఁడొకవిప్రుఁడై డిగ్గి
కదియుచో, లజ్జించి కరములు మొగిచి :
"యిదిమంత్రసామర్థ్య మెఱుఁగకేనైతిఁ ;
దప్పు నేటికి నేర్చుఁ దపసిమంత్రంబు !
ఎప్పటియట్లు నీ వేఁగవే యిపుడు !
కన్నియ నేఁ బుత్త్రుఁగనిన నవ్వుదురు ;
మన్నించి పోఁగదే మార్తాండ !" యనుచు

నలినాక్షి ప్రార్థింప నవ్వుచు నతఁడు:
'పొలఁతి, యూరక వచ్చిపోఁగాదు నాకు.
కన్యాత్వము వెల్తిగాకుండ సుతుని
మన్నించి యిచ్చితి మదినియ్యకొనుము.'
అనుచు, సద్యోగర్భసువిధానమునఁ
దనయుఁ దేజోమూర్తిఁ దనయంశవాని
నిచ్చి, కర్ణుండని యిఁకఁ బేరువెట్టి
[1] యిచ్చ దివాకరుండేఁగిన, గుంతి:
'తనయుని నక్కటా! తండ్రికిఁజూపఁ
గానిపోవలేదు; మఱిఁకఁ బ్రోవలేదు;
ఇల నాకు నక్కటా! యిటుమూఁగగన్న
కలయయ్యె; నూరకే గడఁగితి.' ననుచు
సహజకుండలములు, సహజవర్మంబు,
మహి నెవ్వరికిలేని మదనరూపంబుఁ,
గలిగినకర్ణు నక్కడఁ బాఱవైవఁ
దలఁపుపుట్టకయున్నఁ, దరళాక్షి కడకుఁ
గ్రందుగా నవరత్నఖచితమైనట్టి
మందసమొక్కటి మార్తాండుకృపను
వెంటనెవచ్చి యిక్కువనిలువ,

. . . .

నాదిత్యసమవర్ణు నాకర్ణు నందు
నునిచి యంగనవోవ, నొయ్యననదియుఁ
బొనరఁ జంపారాజ్యమునఁ బోవుచుండ,

కర్ణుఁడు సూతునకు దక్కుట.

నాంబికేయుని మిత్రుఁడైన సూతుండు
కంబుకంఠులుఁ దాను ఘనజలక్రీడ

1. ల్చు. (మూ)

నుండి మందసఁగాంచి యొయ్యనఁదెచ్చి,
కుండలాంచితు నందుఁ గొడుకువీక్షించి
యిన్నంది: 'యిదె నాకు నృపుఁడిచ్చె సుతునిఁ;
దన్నితి ననపత్యతాదోషముఖము;
నీకున్న నెవ్వఁడీయేటులవెంట
నీక్రియవిడుచునే యిటువంటివాని!'
అని రాధయనుదాని కాకర్ణునొసఁగ,
వనిత చన్నులుచేఁపి వాని నేర్పునను
యౌవనప్రాప్తుఁగా నరసిన, నతఁడు
వేవేగఁ గృపునిచే విలువిద్యనేర్చి,
పోయి బ్రాహ్మణవేషమున రాముకొలిఁగి,
ధీయుక్తి సాధించె దివ్యబాణములు.
ఈతెఱంగునవచ్చె నింతి కామంత్ర;
మాతరువాతివృత్తాంతంబు వినుము.
అంతనక్కడ మున్న యాపాండురాజు
చింతించియునిచినసేనలు దొరలు
హస్తినాపురమునకడలుచుఁ బోయి,
వస్తువాహనములు వసుధాధిపతికి
నిచ్చిపాండునిచంద మెఱిఁగింప, నతఁడు:
"వచ్చెనాపద; యిట్టివార్తయుఁగలదె!
దిక్కెవ్వరున్నారు! తెలిచినయిల్లు
కుక్కచొచ్చినయట్లు కురుభూమికింక
వత్తురువైరులు; వారిపై నెవ్వ
రత్తిపోయెడువార! లేఁగంటఁగాన.
వికటశాపాంధుఁడై విడిచి పోనేల!
యొకరీతి నాయొద్ద నుండినఁగాదె!
నాలుగుదిక్కులు నలుపొప్ప గెలిచి,
ధారాలీల సంపద లిరవొందఁగలిగి,

కడపటఁ దనుబాసెఁ గడు[1] ఖేదమొదవఁ
బుడమి నాబ్రదుకంత భూజనుల్ నవ్వ.
రాజనుమాత్రుండె! రసికుఁ డాపాండు
రాజు; మావంశవర్ధనుఁ; డేడుగడయు.
అటువంటితమ్ముని నడవిమధ్యమునఁ
గటకటా! పోఁజేయుఁగా విధిచేసె.
హా పాండుభూవర! హా గుణాధార!
హా పుణ్యఫలసార! యబ్ధిగంభీర!
అన్న! నన్నెవ్వరిం కర్థి నోడలంటి
యెన్న నోమెడువార లెక్కడగలరు!
నాపట్టుఁగొమ్మయ్యు, నాకన్నులయ్యు,
నాపుణ్యపదమయ్యు, నా తేజమయ్యు,
నాప్రతాపంబయ్యు, నాగర్వమయ్యు,
నాప్రాపు దాపునై నన్నురక్షించి,
మన్నించి, తలిదండ్రిమఱపించి, నీవు
నన్నెట్లుపాసితి ననుఁగన్నతండ్రి!”
అని చాలభీతుఁడై, యంతఃపురమున
వనితలువారింప వగచుచునుండె.
ఉన్నంత, ధర్మరాజుదయించువార్త
యన్నిదిక్కులబ్రాకె; నట్లుబ్రాకుటయు,

కౌరవజననము

వ్యాసునివరమున వనిత గాంధారి
భాసురగర్భంబు పండ్రెండునెలలు
మోచి, వేసరి: “ యింక మోవనేనోప;
నేచందమునమోతు నిదిచాలవ్రేఁగు!

1. మదంబొదవ. (మూ)

కన్నియవయసునఁ గడువేడ్కఁ నేను
దన్నునారాధింపఁ, దపసి వ్యాసుండు
'తనయులనీకిత్తుఁ దరుణి, నూర్వురను'
అనువరంబునకింతయాసనుండితిని.
ఏనేమిపాపినో! యెందఱైనఁ
గానంగ మానునో కడునాసగాక!"
అని [1] కుంద, కుంతి తా నాత్మజు మున్ను
గనిననెం [2] జెలిని నా కొంతరోషించి
ప్రేవులుపొదివింపఁ, బితరులునవ్వ,
దైవమంతటనవ్వ తనయులునొవ్వ
ననయంబు తెగువతో నర్ధరాత్రమునఁ
దనకుక్షి కరములఁదాటించుకొనిన,
మలఁగఁ బక్వముకానిమాంసపుముద్ద
గలఁగి ధారుణిఁబాలఁ, గడువేగవచ్చి
ద్వైపాయనుండు గాంధారిఁ గోపించి:
"చాపలంబున నిట్లు సాధ్వి, చేయుదురె!
వరముబొంకైన నెవ్వారైన నగరె!
సరి, యిందు నందనశత. ముద్భవించు."
ననిచెప్పి యావేళ నలుగునఁగోసి,
కనుఁగొన నూఱునొక్కటి పంచివైచి,
కలసినవేదశాఖలఁ జిక్కువుచ్చి
[3] చెలువారఁ బంచివైచినపెద్దగాన,
నేతికుండలఁబెట్టి నిత్యంబు నందు
శీతలజలములు చిలుక నేమించి
యేఁగిన, మఱియొక్కయేఁటికి వెనుక
ప్రేఁగున నొకకుండ విరియుచో, నందు

1. గంటి. 2. జెలిమి. 3. చెలువొం. (మూ)

నండంబుపగిలిన యహివోలెఁ గ్రోధ
నుండగు దుర్యోధనుండుదయించె.
నతఁడుపుట్టినవేళ నవనికంపించె ;
హితవేది వర్షించె నెమ్ములవాన ;
పగలు నక్కలుకూసె ; భానుండుమాసె ;
జగమెల్ల భేదించెఁ జండమారుతము.
అంత నొండొక భాండ మమ్మునినాఁడు
వింతగా విరియుచో, వీక్షింప నపుడు
కామినీమదనుండు కౌరవవంశ
ధూమకేతువు పుట్టె దుశ్శాసనుండు.
భాండంబు లీరీతిఁ బ్రతిదివసంబు
నొండొండ పగులుచో నొప్పుగా నందుఁ
గర్ణ వికర్ణ దుష్కర్ణ జయంతు,
లూర్ణనాభుఁడు, సుబాహుండును, జిత్ర
దుర్మద దుస్సహ దుష్ప్రధర్షణులు,
దుర్ముఖ దుర్ధర్ష దుర్మర్షణులును,
విందానువిందాది వింశతి సహులు,
నందోపనందులు, నాగదత్తుఁడును,
జలసంధ సహులు, దుశ్శల శరాసనులు,
శల నంద వికటులు, సముఁడు దుర్జయుఁడుఁ,
గుండ మహాకుండ కుండోదరులును,
గుండజ దుర్మద కుండభేదనులు,
సనహుండు, దుర్విలోచనుఁ, డనామయుఁడుఁ,
గనకధ్వజుండు, విక్రాంతుండు, ప్రమథ-
దండధరులు, మహోదరుఁ, డభయుండుఁ,
బండిత భీతుండు, బహ్వాశి, పాశి,
దృఢధరుండును, దృఢాదిత్యకేతుండు,
దృఢవికటాసన దీర్ఘబాహులును,

దీర్ఘభుజుండును, దీర్ఘజంఘులుఁడు,
దీర్ఘరోముఁడు, మఱి దీర్ఘకోపనుఁడు,
చిత్రసేన సుషేణ చిత్రదృక్కులును,
చిత్రవర్మ సువర్మ చిత్ర విచిత్ర
చిత్రాక్షులు, సమిత్రజిత్తనువాఁడు,
చిత్రబాహుండును, చిత్రకుండలుఁడు,
చిత్రాయుధుండును, చిత్రధ్వజుండు,
చిత్రాంగదుండును, చిత్రనేత్రుండు,
నుగ్రసాయకుఁడు, వ్యూఢోరు విరావు,
లుగ్రకర్ణోగ్రసేనోగ్రశ్రవసులు,
భీమ మహాబాహు భీమబాహులును,
భీమవిక్రాంతుండు, భీమవర్ణుండు,
సేనాధిపతి జయత్సేన సుహాస్తు,
లానిషంగి, వివత్సుఁ, డపరాజితుండు,
నంతశాశనుఁడు, దురాచారయుతుఁడు,
నంత విశారాక్షుఁ, డాయలోలుపుఁడు,
గానకాని వాతవేగుఁడు, సువర్చుండు
నన నూర్వు రుదయించి రనుపమబలులు.
ఆదివసంబున నంబికాసుతున
కాదట భార్యవైశ్యాపుత్రియందు
మతిమంతుఁడును, బుద్ధిమంతుఁడు, హితుఁడు,
చతురుండు, నయశాలి, సజ్జనోత్తముఁడుఁ,
బొదలు సుకీర్తినిఁ బొందుయుయుత్సుఁ
డుదయించె గుణవంతుఁ డుర్వీశుఁడలర.
జనియించె భాగక్షేమంబున నొక్క
తనయ దుస్సలయనఁ దల్లి మోదింప.
నుతగతి నీరీతి నూటయొక్కండ్రు
సుతులుదయించిరి సుకృతాధికమున.

అన్నిప్రకారంబు లటు మహాప్రేమ
తన్నాత్మనలరింప ధరణీపాలుండు,
నలి జాతసంస్కార నామసంస్కార
ములు మునిసహితుండై ముదమొప్పఁజేసి,
దాదులచేతికిఁ దనయవర్గంబు
నాదటనిచ్చుచో, నవసరంబెఱిఁగి
పదరక భీష్ముండుఁ బౌరులు బుధులు
మొదలైనవార లిమ్ముల నేఁగుదేరఁ,
బ్రాకటంబుగఁ గురుపతితోడ నవ్వ
డేకాంతమునవచ్చి, యేపుమైనిలిచి
వెఱవక విదురుండు విభునకిట్లనియె :
" ఎఱిఁగింతునొకమాట యిది వేళగాన,
నెట్టనధృతరాష్ట్ర, నీపెద్దకొడుకు
పుట్టినదినమున భూకంపమయ్యెఁ ;
బరికింప నూఱుకంబంబుల మేడ
ధరఁగూలెఁ బ్రతిమలతఱచుతోఁగూడఁ ;
దోఁచె వెండియుఁ బెక్కుదుర్నిమిత్తములు ;
పూఁచి చెప్పఁగరాదు భూపాల, నీకు ;
అవిరళగతి విను మదికారణముగ
నవిరళ జనసంక్షయంబౌను ; దీనఁ
గులమెల్లఁ దెగటార్చు [1] కుమతిగాఁగలఁడు ;
వలవదు చంపవె వానినొక్కరుని !
ఉన్నారుసుతులు యుయుత్సుండు నీకుఁ ;
జెన్నార [2] వేయిలోఁ జదురును బోదు.
కాన, సుయోధనుకారణంబునను
బూని యుపాయముల్ పుట్టకయున్న ! . . . .

1. కోటి. (కోటియని వ్రాఁతప్రతి) 2. [illegible]

పుత్రమోహముమాని, పొనర నీయుగ్ర-
పుత్రుని విడువుము భువియెల్లఁ బొగడ.
[1]నాకంటె నీ కిట్టు నలిఁ జెప్పు హితులు
భూకాంత, యెందును బుట్టుదురింక!
అన్నవు; నీకు నే నర్థిఁ దమ్ముఁడను;
మన్నించి యీమాట మది నిల్పుకొనుము".
అనినఁ గోపాంధుఁడై యాగాంధుఁడనియెఁ:
"దనయులఁదునుమాను తండ్రులు గలరె!
మునుమును బుట్టిన మోహంపుఁగొడుకుఁ
దునుమాడి బ్రదికెడి ద్రోహులుఁగలరె!
ఇది యేమిమాటగా నిచ్చనోనాడి!
తదినీకుఁ బాడియో యకట! దుర్బుద్ధి!
వాక్రువ్వరాని యీవాగ్దోష మేను
నేక్రియఁ బాపుకో నెన్నుదు మదిని!
వినవచ్చుమాటలు వినవచ్చుఁగాక,
వినరానిమాటలు వినవచ్చునెట్లు!
ఈతప్పుగాచితి నీకఁదమ్ముఁడనుచుఁ;
బాతకంబులఁబల్కఁ బాడిగా దుడుగు".
అని విదనాడిన, నాబాలుచేతఁ
దనప్రేఁగు దిగునని ధర సంతసిల్లె.
అంత నంతకుమున్నె యాపాండురాజు
గొంతి నుత్తమకాంతఁ గొనియాడిపలికె:
"వనిత, యీపుత్రుని వలనొప్పఁ జూచి,
యొనరంగ సంతోష ముబ్బుచున్నదియు;
ఎలమి నెవ్వఁడుగల్గ నీజగత్త్రయము
....

1. నాకంట నీకంట నలిచప్పహితులందు. (మా)

ఒక్క సూనుఁడు వలె నఁల్లోకబలుఁడు
గ్రక్కున యత్నంబు గావింతుగాక ;
భూరిహోమము లేక పుత్త్రకామేష్టి
నీరూపమునను సన్నిధియయ్యె నాకు. ”

భీ మ జ న న ము

అనినఁ గుంతీదేవి ‘యట్లకా’ యనుచు,
ననిలుని నారాత్రి యాత్మలోఁదలఁచె.
తలఁచిన, నతఁ డెల్లతనువులయందుఁ
గలవేల్పుగాన నాక్షణమున వచ్చి,
మంత్రింప మనుజుఁడై మగువతో మదన-
తంత్రమార్గమున నాతఁడు ప్రవేశింప
నింతిగర్భము దాల్చె ; నేఁడు నిండుటయు,
నంతంత గ్రహములు ననుకూలగతుల
వింతమై వర్తింప, విపులప్రతాప
సంతోషితాస్వాహునిఁ జండతేజునిని,
ఆ వాయుదేవుని యంశంబునందు
భావజాకారుని భామాలలామ
యొనర గాంధారి దుర్యోధనుఁ గనిన
దినమునఁ దనయు సుస్థిరతేజుఁ గనియె.
సురదుందుభులు మ్రోసె ; సురపుష్పవృష్టి
కురిసె ; వేదంబులు ఘోషించి పలికె ;
భయమయ్యెఁ గిమ్మీర బకహిడింబులకు ;
జయజయధ్వని యయ్యెఁ జదల నల్లెడల ;
తనయుని వీక్షింపఁ దా వచ్చెననఁగ
ననుకూలపవమానుఁ డల్లన వీచె.
హేమకిరీటుల నితఁడు శాత్రవుల
భీమంబుగా నాజి భేదించుఁగాన,

సుతశక్తి భీమసేనుండితఁడనుచు
నతని పేరెఱిఁగించె నాకాశవాణి.
భూతలాధిపుఁడంతఁ బొంగుచు వచ్చి
సూతికాగృహములో సుతుమోముఁ జూచి:
'హాస్తినాపురభాగ్య మన్న యీకున్న
నస్తమింపదు; వీని కగిసాధ్య' మనుచుఁ,
కౌంతేయుఁ బట్టంబుగట్టిన[1] కంటె
సంతోష మాత్మలో సంధిల్లనుండె.
పురుఁడువచ్చిననాఁడె పూఁబోఁడి యంత
సరసిలో మంగళస్నానంబు చేసి,
[2] నవరీతి నుదికిననారఘట్టంబు
సవతియిచ్చిన నది సంప్రీతిఁ దాల్చి,
యదురాజశేఖరు నుపహారమునకు
నొడిపిలి పాయసం బొప్ప [3] వండించి,
భామిని మాద్రిచేఁ బట్టించుకొనుచుఁ
గోమలి సుతు నెత్తుకొని పెద్దవేడ్కఁ
బోవుచో, నొకశైలభూరిరంధ్రమున
నావలఁ బులియుండి యదిమాంసమనుచు
ఘోషించి యది వేగ గొటగొటమనుచు,
భీషణగతితోడఁ బృథకడ కవుడు
గమికొన్నయాఁకటఁ గదియఁ జూచుటయు,
భ్రమసి భీతినిఁగూడి పాండుని దేవి
కొడుకునచ్చట కొండ [4] గుండులమీఁదఁ
బడవైచె మూర్ఛచేఁ బరవశయగుచు;
వైచిన, నాభీమువజ్రకాయమున
నేచినబాలెల్ల నిసుమయ్యె నందు.

1. గట్టి. 2. నవనార. 3. వడ్డించి. 4. గుడ్డల. (మూ)

ఆలోన 'నోడకు' మనుచు భూపతియు
వాలిక విలు గుణధ్వని చెలంగించి,
దూలఘువోసి శార్దూలముఁ దునియ
వాలమ్ముతేసి, యవ్వసుధేశుఁ డంతఁ
బవమానసుతుమీఁదఁ బడియున్నకుంతి
నవమానవతినెత్తి, నందను నెత్తి,
'తను వెంతగట్టెరో తనయున!' కనుచు
మనమున సంతోషమహిమ లింపొంద,
దేవాలయమునకుఁ దెఱఁగొప్ప నేఁగి,
యావేళ జగదంబ నర్చించి వేడ్క,
సతియును దానును సాష్టాంగ మెఱఁగి,
స్తుతవచోరచనల స్తుతిచేసి రిట్లు:
"గౌరి, వారాహి, శాంకరి, దుర్గ, త్రిపుర-
భైరవి, శక్తి, జపారక్తవర్ణ,
ఫాలాక్షి, మధుమతి, పరతత్త్వ, జనని,
కాళి, కంకాళి, హ్రీంకారి, రుద్రాణి,
భుజగభూషణదేవి, పూర్ణేందువదన,
విజయ, శర్వాణి, దేవి, జ్ఞానమూర్తి,
వారాహి, చాముండి, వరదివ్యమూర్తి,
ఘోరదంష్ట్రి, కరాళి, కోమలి, ముగ్ధ,
గీర్వాణి, శాంభవి, కీనాశవంద్య,
నిర్వాణసంధాయి, నిఖలప్రదాయి!"
అనుచు నివ్విధమున నభినుతిచేసి,
తనదేవియును దాను ధరణినాయకుఁడు
నొయ్యన నటపాసి యొగినుండుచోట
నెయ్యంబుతోనుండె నెలఁతలుఁదాను.
ఈరీతిఁ [1]బుత్త్రుల నెందు నేమఱక
గారవంబునఁ బెంపఁ, గరిపురినంత,

1. భూమిని. (పా)

ధృతరాష్ట్రునకు వంశదీపకులైన
సుతులు నూర్వురు నొక్కసుతయును బుట్టి
యున్నవారనువార్త యుర్విపై బ్రోయ
విన్నవాఁడై, పాండువిభుఁడు మోదించి,
శూలివిక్రములైన సూనులు తనకుఁ
జాలనిచ్చలఁపున సాధ్వికిట్లనియె :
“తరుణి, విద్యలచేతఁ దనయులచేతఁ
ధరచేత సిరిచేతఁ దనియు రెవ్వారును ;
ఇక్కగా నినువంటి యిల్లాలుగలుగఁ,
జెక్కండ్రు గావలె బిడ్డలు మనకు.
శతమఖు నమరేంద్రు శతకోటిధరుని
బ్రతిలేని యాదివప్రతిమైన యట్టి
యింద్రు నారాధింపు ; మీఁక నొక్కసుతుని
జంద్రవంశము నిల్పఁజాలినవాని,
మానితాటోపు సమంచితోత్సా[1]హు
[2]భానుసన్నిభ [3]దీప్తప్రభ గల్గువాని
నాచంద్రధర సురేంద్రాది దేవతలఁ
జూచి పోరాడ నిష్ఠురుఁడైనవానిఁ
గనుము ; కాంచినదాఁక గారీవ్రతంబు
ఘనతరనిష్ఠతోఁ గమలాక్షి, నడుపు ”.
అనిచెప్పి, తా నొకయైంద్రమంత్రంబు
మునులచే నుపదేశముఖమున నెఱిఁగి,
యురుదైన నిష్ఠతో నమరాధిపతికి
ధర నేకపాదుఁడై తపము సేయుంగఁ,
బ్రత్యక్షమైవచ్చి పలికె వాసవుఁడు :

1. [illegible] 2. [illegible] 3. దీప్త. (మా)

అర్జునుజననము

" సత్యశౌర్యుఁడు నీకు జనియించుఁగొడుకు ;
ఎంతటివానిఁగా నీవుచింతించి
తంతటిగుణవంతు నతిరథశ్రేష్ఠు
నిచ్చితి." నని చెప్పి యింద్రుండుపోవ,
నచ్చట వ్రతము సమాప్తమై కుంతి
పతియాజ్ఞఁ దలమోచి, పన భక్తియుక్తి
హితమతి వేఁడొండు నిచ్చలోలేక
మునియిచ్చుమంత్ర మిమ్ములననుష్ఠించి,
తనమదిలోనున్న తాత్పర్య మొసగ
నమరేంద్రుఁదలఁచిన, నారాత్రివచ్చి
కమలాక్షికోరిక కరుణించి, యువుడు
వరదుఁడై పాండుభూవరుకూర్మిసతికి
వరపుత్త్రదానంబు వలనొప్పనిచ్చి
పోయిన, నొకరేఁడు పూఁబోఁడి గర్భ
మాయతమతిఁ దాల్చి, యటరొక్కనాఁడు
ఉత్తరఫల్గుని నుడురాజుమెఱయఁ,
బత్తరాగము సర్వజీవులఁ బొరయు,
విక్రమక్రమకళాన్వితసముద్భవుని
శక్రునంశంబున జగమెల్లఁ బొగడ,
జలజాక్షు రాముఁ గౌశల్య గన్నట్లు
కులదీపకునిఁ గాంచెఁ గొడుకు నుత్తముని.
అప్పుడు భాషించె నాకాశవాణి :
" యిప్పాండవుఁడు ధీరుఁ డింద్రసన్నిభుఁడు ;
కార్తవీర్యార్జునుగతి నాజిలోన
మార్తురఁదెగటార్చు మహితాత్ముఁడగుట
నర్జుననామధేయంబున నమరి
నిర్జరాధిపునైన నిర్జించు నాజి ;

భర్గుఁ డా నెక్కటిబవరాన గెలిచి,
మార్గణరాజంబు మహిఁ బొందఁగలఁడు ;
బొందితోడనె యింద్రుపురమునకేఁగి,
యందు రాక్షసకోటి వాగింపఁ గలఁడు;
అనలుని మెప్పించి, యుపదంబు గెల్చుఁ
దొనలు [1]రథ్యములుఁ గేతువుఁ గాంచఁగలఁడు ;
ఇతఁడు రాజుల గెల్చి, యెలమి ధర్మజుని
నతివేడ్క రాజసూయంబు చేయించుఁ ;
గత లేల ! యితఁ డింద్రుఖాండవవనము
చతురుఁడై కాల్చి వాసవుని నోడించి ;
యుత్తరఫల్గుని నుదయించెఁ గానఁ,
గ్రొత్తగా దితని ఫల్గునుఁ డనఁ జెల్లు ;
నితఁ డీశ్వరునిఁ గూర్చి యెలమిమైఁ దపము
చతురుఁడై కావించు జగమెల్లఁ బొగడ."
ననునంత దేవత, లఖిలసంయములు,
మనువిశ్వవసువులు, మారుతంబులును,
గరుడగంధర్వులు, గ్రహతారకాదు
లరుగుదెంచిరి కూడి యర్జునుఁ జూడ.
పాండురా జప్పుడు పరమమోదమున
దండప్రణామముల్ తగ నాచరించి,
యందఱఁ గూర్చి: "కృతార్థుఁడనైతి ;
నందనఫలసిద్ధి నాకబ్బె నేఁడు ;
ఈకురుకులమెల్ల నేచివర్ధిల్లె ;
నాకు నెంతయుఁ గల్గె నాకలోకంబు ;
కడువేడ్క వివిధలోకంబులవారిఁ
బొడ [2]గాంచుటాయెఁగా ! పుత్త్రుఁ గనుట ;

---

1. రథ్యంబు. 2. గాంచుటయాయెను గా. (తా)

నెదురుగా నట్టి మీా రేతెంచురట్టి!
పోదలు దివ్యుఁడఁగాన! బొందితో నేను."
అనుటయు, దేవత లతనిఁగీర్తించి
చని రంత నిజనిజసదనంబులకును.
కుంతికి సిరితోఁ గొడుకులు గలుగ
సంతతోత్సాహుఁడై, సంభ్రమం బెసగ
నంతట శతశృంగమందుఁ బాండుండు
సంతోషచిత్తుఁడై, నయములలర
సతులతో సుతులతో సతతంబు గూడి
యతివినోదములఁ బెంపలరుచునుండె.
ఆలోన మద్రరాజాత్మజ మాద్రి
భూలోకవినుతులఁ బుత్త్రులఁ దనకుఁ
బడయునుపాయంబు పరికింపలేక,
యెడఁదలోఁ బలుమాఱు నిట్లనితలఁచె:
“కోరినతనకోర్కి గొదవడకుండ
వారిజానన కుంతి వసుధేశుఁడలర
సురుచిరాకారుల శూరుల ఘనుల
గురుమతితోఁ గాంచెఁ గొడుకుల ముగురి;
గాంధారి కొడుకులఁ గాంచె నచ్చోట
బంధుగలీలలఁ బరఁగ నూర్వురను;
మతికెక్కఁగా వారునోచిననోము
నతివేడ్క నే నోమనైతినో కాక!”
అనితలపోసి యయ్యధినాథుకడకుఁ
జని, మాద్రి దుఃఖించి జానొప్పఁబలికె:
“ఆఁడుపుట్టువుపుట్టి యక్కట! నాకుఁ
బోఁడిగా లేదయ్యెఁ బుత్త్రలాభంబు;
కొడుకుల నాతోడికోడలు గాంచెఁ
గడువేడ్క నూర్వురఁ గ్రమముమీాఱంగ,

కుంతీమహాదేవి కొడుకుల ముగురఁ
గంతుసమానులఁ గర మొప్పఁగాంచె;
నెక్కడినాజన్మ! మెక్కడిబ్రతుకు!
అక్కట! వగలపాలైతి నే నిపుడు!
పసపార్చి, చన్నిచ్చి, పలుమాఱుచీరి,
కొసరుచు ముద్దాడి, కోర్కెదైవార
నక్కున నురమున నత్తుకఁజెనుప
నొక్కఁడైనను నాకు నుదయింపఁడయ్యె!
కొడుకులులేనట్టి గొడ్రాలిననవు
అడవిఁగాచినవెన్నెలై పోవుఁగాదె!
మంత్రమేమియు నేర; మూఁకోడ మదన-
తంత్రమీవెఱుఁగవు; తనయుఁడెట్లొదవు!
సవతియు నీవును జనఁబుట్టగతికి,
నవనీశ, నాకు రా నభవుఁ డీఁడయ్యె!
దేవిచే మంత్రోపదేశంబు నాకు
దేవ, యిప్పింపఁగదే!" యన్న నతఁడు,
వేలెడునిడుపులై ప్రేలెసుకురులఁ
దూలెడునడపులఁ దొక్కుమాటలను
ముద్దుగానొప్పెడి మూఁడేండ్లకొడుకు
నొద్దన ధర్మజు నునిచినదానిఁ,
'చేసప్పి ప్రిదిలిన [1] చిన్నిప్రేఁకమున
జూలిచట్టువమీఁద రవమయ్యెఁదొల్లి;
ఇంతమహాసత్త్వ నిట్లుధరించు
నంతటిదానఁగదా!' యనువేడ్క
నెలమి నాభీము రెండేఁడులవాని
బలమొప్ప నూరులపైఁ దాల్చుదానిఁ,

---

1. చిప్ప తెంపవను. (మూ)

గలశజుచే వీఁడు ధనుసత్తపెంపొందఁ
గలఁడనంగను గుచకలశంబులోని
[1] పాలిచ్చునసఁదోపఁ బరఁగునొండొక్క
బాలుఁ జన్నిచ్చుచు భరియించుదాని,
మిన్నంతవేడ్కతో మ్మృదుశయ్యమీఁద
నున్నకుంతీదేవి నొయ్యనఁ గదిసి:
" యీమాద్రి రక్షింపు; మిది నీకు భరము;
[2] భామ, నీకెంతయుఁ బరమపుణ్యంబు;
[3] నీకీమె చెల్లెలు; నీకిట నెప్పుడుఁ
జేకొని శుశ్రూష చేయుఁ; గావునను,
ఇమ్ముగా ముని నీకునిచ్చినమంత్ర
మిమ్ము సత్కృపతోడ నెలమి నీ." వనుచు
మాద్రిచందము చెప్పి, మంత్ర మిప్పించి,
మాద్రికిట్లనియె సమ్మనుజనాయకుఁడు:

కవలజననము

" జగదేకవిఖ్యాతచరితు లశ్వినులు;
మగువ, నానాజ్ఞానమహితులశ్వినులు;
వారి నారాధింపు వచ్చెద." రసిన,
ధారుణీశునియాజ్ఞఁ దరళాక్షి మాద్రి
యిచ్చలోఁదలఁచిన, నిరువురశ్వినులు
వచ్చి నిశావేళ వరమిచ్చిపోవ,
హిమకరనిభగర్భ మేఁడాది దాల్చి,
యమడలఁగాంచె నయ్యశ్వినులందు.
విహితప్రతాపులు వీరలు నకుల
సహదేవులనుచుఁ బుష్కరవాణిపలికె.

1. పాలిచ్చునసబరగునొక్కంటి. 2. భామినికెంతయు. 3. నీకట చెల్లెలు. (పూ)

ఘనతఁ బాండునిమనఃకమలంబు విరియ,
సనయుంబు గొంతియు నాత్మలో సలరఁ,
గాముని శరములు కల్పవృక్షములు
నామహాదేవుని యయిదు మోములును
ఈరూపములఁ దాల్చి యిలఁ బుట్టెననఁగ,
భూరి తేజంబులఁ బొగమదీపింప,
ధర్మజ భీమ సుత్రామజ [1] యములు
పేర్మి నానాఁటికిఁ బెరిగి పెంపొంది.
కిరీటి నందను తేఁగువ గలిగి
పౌరవకులకర్త పాండుభూభర్త
శతశృంగగిరిమీఁద సతులును దాను
వ్రతధారియైయున్న ; వసుధలో నంతఁ
బడఁతులతోఁగూడఁ బాండుభూవిభుఁడు
అడవికి వేఁటమై నర్థిఁబోవుటయు,
మృగశాపభయముగ్రమ్మిన రాజ్యముడిగి
పొగడొందఁగాఁ దపంబునకుఁ జొచ్చుటయు,
దేవతావరములఁ ద్రిదశేంద్రసముల
నేవురఁబుత్త్రుల నెలమిఁ గాంచుటయు,
విని వసుదేవుండు వేడ్కలువొడువఁ
దన [2] కూర్మిచెలియలిఁ దనకూర్చుమఱఁదిఁ
దనమేనయల్లుండ్రఁ దగమద్రసుతను
'గనుఁగొనిర' మ్మని కశ్యపునంప,
నాపురోహితుఁడేఁగి యఖిలతంత్రముల
నాపాండుభూవరు [3] నర్థి దీవించి,
వరరత్నభూషణావళులు వేవేలు
వరుదారఁగా నిచ్చి, యాకుమారులకు-

1. కవలు. 2. భ్రాత. 3. నర్థితోఁ గాంచి. (మూ)

నలిమీఱం జౌలోపనయనాదివిధులు
కోలందికగ్గలముగాం గోర్కెనొనర్చి,
[1] విదితశాస్త్యులగను వేదశాస్త్రములు
చదివింపుచుండె నాసంయములలర.

వసంతోదయము

అంత వసంత మత్యనురక్తి జగము
లెంతయునలరంగ నెలమిడై వాం
[2] హాత్తె భూభువనమందఖిలజీవులకుం
జిత్తానురంజనశ్రీ యుల్లసిల్ల.
తరువులామధువునం [3] దలంగుప్రాయములు
తిరిగివచ్చుట యెల్లదిక్కులం దెలిపె ;
నలజీర్ణపర్ణంబులనియెడు [4] నరలు
[5] తలంగి శీతవ్యాధిం దగులుట [6] దెలిపెం ;
[7] 'గురుకుమారకుల శాకులపాటు గలుగు
నరయుంగనిటమీంద' నని చెప్పకరణిం,
దాడిమలతో నూడి తోడ్తోడ ధాత్రి
[8] నడరంగం దరులం గారాకులు డుల్లెం ;
బోరిపోరిం బాండవాభ్యుదయంబునకును
బరికింప విదురాదిబంధుచిత్తంబు
విలసితంబుగం బల్లవించునిమాడ్కి
[9] లలి నంచుం దరులం బల్లవము లొప్పారెం ;
గోకిల శుక భృంగకులములం బిలువ
నాకులుపెట్టిన ట్లాకులం బెట్టె ;
సుమనోవిలాస భాసురలీలం జెలంగి
సమబుద్ధిం గీర్తివాసనలం బాండవులు

1. విదదశరథులకును. 2. హాత్తిభూర్భువనాలి నఖిలజీవులకు. 3. దలుకు.
4. నరులు. 5. తగిలి. 6. దెలిసి. 7. కురుకుమారులకు గుందపాటుగలుగ.
8. నడరంగ. 9. [illegible] (...)

అమరంగ నొప్పారుననుభంగిఁ గరులు
సుమనోవిలాసభాసురలీలఁ బొగడె ;
ఫలియించెఁ బాండుభూపతితపంబనఁగ
ఫలియించె వృక్షమాల్ సాయకైడల ;
ములయూచపాంబుల తూలియాడుచుఁ [1] గదలి,
జలజాతరంబులపాలన నోలాడి,
పరువెత్తి, కొంకణ్యాసబలసి, పుంబొనలఁ
బరఁగుపూఁదొమ్మెలఁ బరువుపెత్తించి,
తెలియఁబుష్పిణులైన శీగజస్త్రీల
తలిరాకుచేలఁగైనఁ దాఁకినో యనని
ఘనతఁ జరియించుశీతలగంధాద్రి-
యనిలుండు చల్లనై యుల్లసిల్లె ;
వీఁగుచు లేఁగాలి [2] విటపితలమీఁద
నూఁగెడువిటపులయుపరిభాగముల
నాలికసంగతి రాలె నుత్ఫుల్లకుసుమ-
వలమాన మకరంద వరఘర్మజలము ;
వేఁట పాంథులమీఁద వెడలుచో మరుని
మీఁదైన గందుతుమ్మెద నల్లప్రజకుఁ
దావుకూళులుచూపు తావు లనంగఁ
గ్రోవులతావులు గూర్చె మధువును ;
ఆవిరులందు నొయ్యన దూరిదూరి,
[3] క్రేవలరసము పుక్కిటఁ బట్టిపట్టి,
పాడబొల్లువడకుండఁ బుప్పొడి యలఁది,
నుడిసి మైమెలఁగక సోలియాడుచును,
బలువిధంబులఁ [4] బాఁతి, పంచమశ్రుతులు
పలికెను చిలుకలబలగ మొప్పారె ;

1. తగిలి. 2. విటపుల. 3. కేవిభులరసము. 4. పాఁతి. (మా)

1 చిగురాకు లారగించినచూతపతుఁ,
బాగొరిపులోచనంబులఁ గెంపు గదుర,
బలుపటిఁ జిగురుజొంపములలోనుండి
కలయుచుంగఁ గోకిలగము తెలుఁగించెఁ ;
దెల్లఁగాఁబూచినతిలకంబుమ్రాఁకు
మొల్లంబుగాఁ 2 బూచి మోదుగు 3 పొదల
నాఁటియుఁబాశ్వరు 4 ఫాలనయనాగ్నిశిఖల
నాఁటిన హూంకు మన్మథుఁ దలఁపించెఁ ;
బొక్క తెఱంగులై బెరయు తావులకు
నెక్కొనమూఁగుచు మోదిమూఁగుచుఁ
జంచరీకములు బిసాటంబులరిగి,
నిల్చి యొందును వ్రాలనేగకయుండె ;
గండుఁగోయిల జంకె గర్వంబులుడిగి
మిండలఁగవయుబాలింపులఁగోరెఁ ;
నడవుల కోటనేయుచు బుష్పధూళి
వడి మృగంబుల కొక్కవన్నెయు దెచ్చెఁ ;
గ్రమమొప్పఁ గమలాకరంబులై చాలఁ
గమలాకరములొప్పఁ గనుగన్నుగుచుఁ ;
దనదు బాణములను దైవంబులైన
ననుపముగతి శిరసావహింపంగఁ,
దనవిల్లు లోకముల్ దగఁ గొనియాడఁ,
దను నెల్లవారుఁ జిత్తజుఁడనిపొగడఁ,
గడఁగి నిశ్చలకీర్తి గాంచిన 5 మరుఁడు
గడు వడిగల్గు చిల్కలరథం 6 బెక్కి,
యావలఁగదలి, మీనాంకంబు మెఱయ,
వావిరిఁ గమ్మపూవాలమ్ములేర్చి

1. చిగురాకులాగిమించుచెంచుక మెఁగసి. 2. బూచి. 3. మోదుల. 4. ఫాల. 5. మదుఁడు. 6. ఎక్కి. (ఊహ)

దండెత్తి యామని తన[1] మున్నుఁ జెవ,
నిండొండ జగముల సుకుతేజమొప్పఁగ,
గలఁగొని రతి[2] కేళిఁ గడఁకలు[3] గాంచి,
తల కురు లెఱుఁగక తేఁకబడువారి,
సంగతిఁ గాంతలచనుగుబ్బ నాని
లింగంబులను కౌఁగిలించినవారి,
మనలక సతులకమ్మని మోవులొనసి
కసవుల మఱువక గఱచినవారి,
ననువారఁ దోయజాతాక్షులపిఱుఁదు
లను పుట్టలెక్కి పాయక యున్న వారి
మన్నించి, విజయుఁడై, మాటియు లోకమున
నున్న జీవుల నేయుచుండె నొండొండ.
చిత్తవికారంబు శివునంతవాని
హత్తఁజేసినయట్టి యామకుసుమాసు,
అట పాండుభూపాలుఁ డంగసంభవుని
పటుబాణపాత వ్యాప్తుఁడై యాసి,
మానంబు తన కనుమానంబు గాఁగ
నూనినవిరహాగ్ని నుడుకుచునుండి,
మాద్రి వెట్టఁగరాని మానితాకార-
మాద్రిపై మోహంబు మరలింపలేక,
శాపంబుకతముగా జనియించుభీతి
నేపార నలయుచు నిట్లున్నయంత,

పాండుని మరణము

వనజాక్షి మాద్రి భూవరునికట్టెదురఁ
దనరూపునకుఁదగఁ దద్దయు వేష—

1. మ్రోఁచ. 2. కేళి. 3. మాని. (మా)

లేమ కుంతీదేవి లేనిప్రొద్దునను,
గామఁ జేర్చినవాఁడు గానిప్రొద్దునను,
మెఱుఁగుఁజన్నులమీఁద మృగనాభి యలఁది,
నెఱిఁ గఁగ రేకులనిగ్గు వట్టించి,
మొల్లమైఁ గిడిన ముత్యాలసూఱు
మొల్లమొగ్గలు గ్రుచ్చి మొలనూలుగట్టి,
సొంపైన యయిదీఁగసొమ్ములసూఱు
సంపంగిరేకులు సంప్రీతిఁ దాల్చి,
తెగగల కస్తూరితిలకంబుసూఱు
మొగలిపువ్వాడి గోటిమొన నత్తి దిద్ది,
జిగిమెక్కు మెఱుఁగులు [1] చీరలువాఱు
చిగురాకు చంద్రికచీరధరించి,
పొన్నలుఁ బొగడలు బొండుమల్లియలుఁ
గ్రొన్ననలును గీలుకొప్పునఁ దురిమి
వనలక్ష్మిగతినున్న, వసుధాధిపతియు
నొనర దగ్గరఁబోయి సొరసుకయుండి,
గురుభక్తితో నంత గొంతి విప్రులకు
పరసాన్నములఁ దృప్తిసలుపుచునుండి
తన్ను నేమఱుట చిత్తములోన నెఱిఁగి,
క్రన్నన నప్పు డేకాంతంబునందు
దండితారాతి యుద్దండవిక్రముఁడు
పాండుభూపాలుండు భావజాతులికి,
సంయమియిచ్చినశాపంబు మఱచి,
సంయతహృదయ [2] విస్రబ్ధతమఱచి,
పొలుపారు వనపుష్ప భూషణంబులను
లలిమీఱి భవపుష్పలతిక చందమునఁ

---

1. తీయకవాయు. 2. విసంభృత. (పూ.)

చెలువారు నమ్మాద్రిఁ జెప్పిరఁగదిసి,
వలదనివారింప వలనొప్ప నతఁడు
ఆలింగనముసేయ, నబల వాపోయెడి :
" హోలయ్య! మఱచితొ రే గుటు సన్న్యాసివు!
వనము నీయుద్యానవాటిక గాదు ;
వనము నీదువిలాససౌధంబు గాదు ;
మునులలోఁ గొందఱుమహామునులమై కాదె!
మన మున్నవారము మనము మున్నతముగ!
పదరకు ; రాకు ; పైఁబడకు ; పట్టకుము ;
కదియకు." యనుచు నంగన వాపఁబోవ,
సలలిత పల్లవశయ్యాతలంబున
బలిమిమై నదరంటఁ బడఁద్రోసి యంటఁ-
బట్టి, భావజకేళిభరితసామ్రాజ్య
పట్టాభిషిక్తుఁడై పాండుభూవిభుఁడు
ప్రాణంబువిడిచినఁ, బఱతెంచి కుంతి
ప్రాణేశ్వరునిమీఁదఁబడి మూర్ఛనొంది,
దేవి మద్రకుమారి తెలుపఁగాఁ దెలిసి:
" హావినిర్మలతేజ, హాపాండురాజ,
హాకురువర, ధీర, హామహాశూర,
హాకరుణాకర, హావీరవర్య,
ఎక్కడఁబోయితే! యేనులేనైతిఁ!
దక్కక తాఁకనే తపసిశాపంబు!
దిక్కులన్నియుఁగెల్చి దివిజులుమెచ్చ,
నక్కజంబుగ ధనం బపరిమితంబు
తెచ్చి, యగ్రజుఁడైన ధృతరాష్ట్రవిభున
కిచ్చి యాగంబు సేయించితివీవు.
నీయంతశూరుండు, నీయంతసుకృతి,
నీయంతకారుణ్యనిధి యెందుఁగలఁడు!

ఎక్కడిమధుమాస! యెక్కడిమాద్రి!
యెక్కడిసంభోగ! యిందేమిగలదు!
పలుకులేటికి, మాద్రిపైఁగన్ను వేసి
మొలఁగునిన్నెఱిఁగియు మేముమఱచితిమి.
మునిశాపచరమసముద్రంబునందు
మునిఁగితే కురురాజ! మోహనాకార!
మొగి శాపబడబాగ్ని ముట్టెసనీవు
జగదీశ, పోయితే జలధిగంభీర!
సంయమీశ్వరు శాపచటులాగ్నిచేత
నొయ్యనఁజిక్కితే! యదురాజవంశ!
[1]వనితేక్షణములను వలలోనఁ దవుల
ననిపెనే! మానసాయకు వేఁటకాఁడు ;
అక్కాంతనెఱి [2]కురులను నురులందుఁ
జిక్కితే! కౌరవసింహాంబ! నేఁడు ;
బ్రాహ్మణులకు నేఁడు పాయసాన్నములు
బ్రహ్మార్పణంబుగా భక్తినేనొసఁగ,
నెడచూచి మఱిగదా! యిట్లుచేసితివి ;
పడఁతికై చావంగఁ బాడియేనీకు!
అసమాస్త్రదివసంబులంటేఁ గదయ్యా!
యసము దింపక యుండుమంటేఁ గదయ్యా!
ప్రాణేశ, నన్నిపుపాసిన వెనుక
ప్రాణంబు లేలొకో పాయవు నన్ను!
తపసులు వెఱఁగందఁ దప మర్థిఁజేసి,
విపులపుణ్యుల ధర్మవిదుల నందనుల
నమరులవరమున నర్థితోఁ గాంచి,
యమరలోకంబునకరిగితివయ్యా!

---

1. వనితవీక్షణవలలోఁ దవుల. 2. గురులనురుల చేత. (పా)

సుతులఁగాంచితిగాని, సుతులుర్వి యేలఁ
గుతలంబు మెచ్చఁ గన్గొనఁ గానవైతి!
ఈయాత్మజుల నిప్పు డెవ్వరికిచ్చి
పోయితివో! పాండుభూపాలతిలక!
ఇంక నెవ్వరు మాకు నిచ్చోటదిక్కు!
ఇంకఁ బాలైతిఁగా యీశోకవహ్ని!
పరికింపఁజాల నీబాలుర విడిచి
యరుదెంతు నీవెంట." ననునంత, మాద్రి:
"ఇమ్మెయి మృగశాప మెఱిఁగియు నెఱిఁగి,
వమ్మైన నాబుద్ధి వరదఁబోవిడిచి,
రొండలు[1] మఱచినయట్టి యొప్పనిదానఁ;
గొడుకులఁ బెంపంగఁ గుంతి, యే నేర.
వసుధేశ్వరునకు నావలననగాదె!
యసువులు దొలఁగంగ నక్కటా! వలసె.
నాకెడయిమ్మింక నలినాయతాక్షి,
యీకురునాథుతో నేఁగెద నిపుడు;
తనయులరక్షింపు తరుణి, నీవుండి;
ననుబంపు నరనాథునకు సహాయముగ.
నితని నేమఱినట్లే నిల్తునేని,
సుతుల నేమఱుదును శూన్యాటవులను.
కావున, నామాట గాదనకిపుడు
వేవేగ నను బాండువిభుఁగూడననుపు."
అనుచు రాజేంద్రశయ్యకు దాటుకొనిన,
మును లంత శోకాబ్ధి మునుఁగుచువచ్చి
రొప్పుగా నందఱు నొగిఁగూడి, కుంతిఁ
దప్పకయూరార్చి తమలోన ననిరి:

1. మఱచని యుట్టి. (మా)

" ధరణీభరంబు బాంధవరక్షణంబు
నరయంగవిడిచి ఘోరాటవిచేరి,
తనకును శరణంబు తాపసులనుచుఁ
జనుదెంచి తప మర్థిఁ జాలంగఁజేసి,
సురలవరంబున సూనులఁ గాంచి
పరలోకగతుఁడయ్యెఁ బరికింప జగము ;
మనుజేశ్వరుఁడు నమ్మి మగువలుఁ దాను
మనలోపలనయుండె [1] మనబందు. " వనుచు
మారెడు నేరెడు మామిడి మఱ్ఱి
యారావి శమి మోదుగాదిగా వెదకి
పట్టిపోయినతుండ్లు వారక తెచ్చి,
రొట్టి యయ్యిరువుర కుచితాగ్నియిచ్చి,
యయ్యస్థి నీటిచే నందంద తడిపి
చయ్యన నవదర్భశాఖలఁ బొదివి,
కుంతికిఁ గొడుకులకును శోకమార్చి,
యంత వారలతోడ నయ్యస్థిగొనుచు
నచ్చటనిలువక యిభపురంబునకుఁ
దెచ్చిరి పదియేడుదివసంబులకును.

పాండవుల హాస్తిపురప్రవేశము

పౌరు లంతకుమున్ను పాండునందనులు
వారక చనుదెంచువార్తల కలరి,
చదురొప్ప నానందజలధినోలాడి
కదియుచుఁ దమలోనఁ గడఁకనిట్లనిరి :
" పాండునిభాగ్యంబు పల్లవింపంగ,
నిండుగొంతెమకడుపు నిండివెలుంగ,
వరమునఁబుట్టిన వంశవర్ధనులు
వరుస వచ్చుచున్నవారుపో వీరు..

1. మనకుంబోదనుచు. (మూ)

అందఱిలోపల నధికమై యగ్ర
మందున ధర్మరూపాకృతిదాల్చి,
జలనిధిపర్యంత సకలభూతలము
వెలయనేలెడుచిహ్న వెరవొప్పఁగలిగి,
ప్రకటంబుగ సార్వభౌముఁడై మించి,
యాకడ మనవాంట్లనెల్ల రక్షింప
నాకేశవైభవోన్నతితోడ మెఱసి,
జోకవచ్చెడు ధర్మసుతుఁ డల్లవాఁడె;
ఆతనివెనుక మహాధురంధరుఁడు
భీకరాకృతితోడఁ బెంపగ్గలింప,
'ననిమొనఁ దనకెదురైనరాక్షసుల
గనియలు తునియలుగాఁ జేతు' ననుచుఁ
గడఁగి కయ్యమునకుఁ గాలుదువ్వుచును
వడివచ్చుచున్నాఁడు వాఁడుభీముండు;
కడిమిమై రాము భార్గవరాముకరణి
గడిదేరి చాపసంకలితుఁడై మెఱసి,
వికటశాత్రవ వేరువిత్తితఁడనఁగఁ
బకపకనవ్వుచుఁ బావనివెనుకఁ
గనుఁగొని తమయన్నకనుసన్న మెలఁగ
వినయంబుతోవచ్చు విజయుండు వాఁడు;
మాద్రికుమారు లిమ్మహిఁగరుణాస-
[1] ముద్రులై వినయసమున్నతి వెలసి,
సలలిత భూతభవిష్యద్వర్తమాన
కలితాత్ములై మించి కడఁకఁ బెంపొంది,
చనువొప్ప నకులుండు సహదేవుఁడనఁగ
వెనుకొని విజయుని వెనువెంటఁగొలిచి,

1. ముద్రులై వెలసి సముద్రములై వెలసి. (మూ)

పనిగొన నఱలేనిభక్తి దీపింప
నొనరంగ వచ్చుచున్నారు వారె.
ఈదివ్యపురుషుల నిటు గన్నకుంతి
యేదైవములకన్న నెక్కుడై మించి,
యల్లదె వచ్చుచు నట మనమీఁదఁ
జల్లనిచూపులు చల్లుచున్నదియు ;
దేవమూర్తుల వారిదృష్టింత." యనుచు
వేవేగ నెదు రేఁగి వీక్షించువారు,
నేవీధివత్తురో యెఱుఁగరా దనుచు
నావీధి కావీధి కరిగెడివారు,
'రాజమార్గంబున రాఁబోవరాదు ;
వాజులు రథములు వారణంబులును
సందడించెడు.' నని సౌధంబులెక్కి
కందర్పమూర్తులఁ గనుఁగొనువారుఁ,
జల్లగాఁ గస్తూరి జాజులుఁ గలిపి
చల్లెడువారునై సంభ్రమింపఁగను,
విదురుని భీష్మాదివృద్ధుల సతుల
నెదురుగాఁబుత్తెంచి, యిభపురాధిపుఁడు
ఆఁడువారలు మోచునందలంబెక్కి
పోఁడిగాఁ గుంతిఁ బూఁబోఁడి రాఁబనిచి,
పెద్దకొల్వుననుండి బిడ్డలరాక
తద్దయుఁగోరుచోఁ, దాపసోత్తములు
పార్థులఁదెచ్చి భూపతికి మ్రొక్కించి,
యర్థి నంతఃపురి కాకుంతిఁ బనిచి,
జగదీశుచేతఁ బూజలు వారు వడసి
తగినపీఠకములఁ [1] దమయంతనుండి :

1. తరువాత. (మా)

“ ఓన్యాయధృతరాష్ట్ర, యోధృతరాష్ట్ర,
ధన్యులు వీరె నీతనయులేవురును ;
వరుస నంతక వాయు వాస వాశ్వినుల
వరములఁబుట్టినవంశవర్ధనులు ;
ఇతఁడుయుధిష్ఠిరుం ; డితఁడుభీముండు ;
ఇతఁడర్జునుండు ; వీరిరువురుఁగవలు
[1] నకుల సహదేవ నామ నాయకులు ;
ఒకభేదమునులేక యోమము వీరి ;
నిరువురుమాద్రేయు లీపృథాపుత్త్రు
లరయ భూపతిచావ నరుదెంచినారు ;
మాద్రి యాతనితోడ మరణంబుఁబొందె ;
ముద్రగా నిదె యస్థి కూచి తెచ్చితిమి ;
పట్టితిమొకరీతిఁ బడకుండఁ గుంతి ;
నెట్టివారికి వలదే తల్లినీడ !
ఓసరింపక వారి కుత్త్రరక్రియలు
చేసి యీశిశువులఁ జేపట్టు. ” మనుచు
జననాథునకుఁ జిత్త్రశల్యంబులైన
యనుజునిశల్యంబు లాపొంత నునిచి
మునులుపోయిన, రాజు మూర్ఛిల్లి తెలిసి,
తనయులు భీష్ముండుఁ దానుఁ దల్లులును
విదురుండు సచివులు ద్విజులు గాంధారి
మొదలుగాఁగూడి తమ్మునకు వాపోయి,
భూదేవసహితుఁడై పురజనుల్ గొలువ
నాదేవనదికేఁగి, యమసూతి [2] చేత
నొద్ద వేదవ్యాసుఁడాజ్ఞయై చెప్ప
ముద్దుతమ్మునిశల్యములు సంస్కరించి,

1. నకులుండు. 2. చెంత. (మూ)

స్నానతర్పణములు శ్రాద్ధాదికములుఁ
బూనినిర్వర్తించి పురమునకరిగి,
కొంత [1]దుఃఖంబాఱి క్రొత్తగా [2]నిండ్లు
కుంతికిఁ దత్పుత్త్రకులకుఁ [3]గట్టించి,
జలనిధివేష్టిత సకలభూతలము
నలమియేలుచునుండె'. నదియును గాక,
'వరుస ధర్మజ భీమ వాసవి యముల
పరిచిత [4]కీర్తనప్రకరంబు వినిన,
ధర్మాభివృద్ధియు ధరఁబాప [5]హానియు,
దుర్మదారిజయంబుఁ దోడ్తోనఁ గలిగి
రోగంబులెల్ల నారోగ్యమౌ' ననుచు
బాగుగా వేదంబు పలికెడుఁగాన,
సారిదిఁ బుణ్యశ్లోకసుఖుల పాండవుల
చరితంబు లెంతేని సరి చెప్పవచ్చు ;
నైనఁగానిమ్ము, నాయాత్మలోవలను
నేనెఱిఁగినపాటి యెఱిఁగింతు వినుము ;
అంతట నొక్కనాఁ డనఘుండు వ్యాసుఁ
డంతరంగంబున నానందమొదవ
నరుదెంచి, వినతుఁడై యాసత్యవతికిఁ
గరమర్థిఁ బలికె నేకాంతంబునందు :
" అతివ, యీసంసార మతిచంచలంబు ;
మతిఁదలంపఁగ నెండమావులయట్లు
జలతరంగములట్లు సంపదలెల్ల ;
నలిఁదలంపంగఁ బ్రాణములస్థిరములు ;
కాయంబు విద్యున్నికాయంబు తెఱఁగు ;
ప్రాయంబు లటు కతిపయదివసములు ;

1. దుఃఖించిరి. 2. సుంతు. 3. గట్టింటి. 4. కీర్తిత. 5. పాతకము. (మూ)

గతకాలమే మేలు కమలదళాక్షి!
గతమె [1] సౌఖ్యము వచ్చుకాలంబుకంటె.
కురుకులేశ్వరుపెద్దకొడుకు దుర్మార్గ
పరుఁడు, క్రూరుఁడు, మహాపాపమానసుఁడు;
వానితమ్ములు నట్టివారలు; గానఁ
బూని యాకురుకులంబునకుఁ జేటొదవు;
కరముగ్రముగఁ బ్రజాక్షయమును గలుగుఁ;
బోరిఁబోరి నేఁదలపోసిచూచితిని.
అనయంబు మఱి దాని నాంబికేయుండు
ననుభవించెడుఁ; గాని, యట్టి [2] కార్యములఁ
జూడక యిఁక వీరిచోటుచాలించి,
కోడండ్రఁదోడ్కొని, గురుబుద్ధితోడ
సుడియక విదురభీష్ములకెఱింగించి,
యడవులఁ దపముసేయఁగ నేఁగుమమ్మ!
తపమునఁగాని, యొంటియును వేఱొండు
ఉపమల గతియుండ దూహింప." అనుచు
నల్లనబోధించి, యంత వ్యాసుండు
తల్లిని మఱఁదండ్రఁ దపమునకనుప,
నరయ నమ్మునియాజ్ఞ నతివలు భక్తి
నెరవొప్పఁగాఁ దపోవేషంబుదాల్చి,
దారుణాటవినుండి తమతపోమహిమ
వారు ప్రాపించిరి వైకుంఠపదము.
ధృతరాష్ట్రుఁడిట నల్లదిక్కులనృపుల
కతిశయప్రాభవాయతిఁ బెచ్చుపెరిగి,
'తనయులు, నాపాండుధరణీశసుతులు'
నని యొడుభావంబు లాత్మలో లేక

1. సౌఖ్యం. 2. కారణము. (మా)

‘కొడుకులు నూటయేగురు నా’ కటంచు
నడనడ నాడుచు నెందు నేమఱక,
పెద్దగద్దియమీఁదఁ బేరోలగమునఁ
దద్దయుఁబ్రియముతో ధర్మనందనునిఁ
దొడలపై నిడుకొని, దొరయ ధర్మంబు
లడుగుచు రాచకార్యంబు దీర్చుచును,
భీమార్జునులలావు పేర్మిమైఁ గడఁగి
వేమఱు ఘనశత్రువిజయంబు [1] గనుచు,
నకులుని సహదేవు నన్నలచెంత
నకలంకమతికి [2] నందంద మెచ్చుచును
బాండునిమాఱుగాఁ బరికింపుచుండె.

బాల్యక్రీడలు, అసూయాంకురప్రాదుర్భావము

పాండుసూనులఁగూడి బాల్యంబునందు
దుర్యోధనాదులు తోఁడఁబుట్టువులు
గార్యార్థిమిత్రులై కడుఁబొత్తుగూడి,
సాముచోఁ జదువుచో జలకేళిచోట
వేమాఱు విలువిద్యవెస నేర్చుచోట
నిద్దఱిద్దఱుగూడి యేక్రియనైన
నుద్దులమనుచుఁ బెన్నుద్దులమనుచు
బయళ్ళుల నుప్పనఁబట్టిలాడుచును,
బ్రియమునటించుక పేరులాడుచును,
దీవు [3] వుట్టఁగ బిల్లదీపులాడుచును,
గోపురా నొడ్డనకోపు లాడుచును,
వటిలోతునఁజొచ్చి యీఁదులాడుచును,
[4] వటిపారవుప్రాఁకు లెక్క యాడుచును,

1. నగుచు. 2. నానందమిచ్చుచును. 3. బుట్టుచు. 4. ఏఱిథారము. (ప్రా)

బెరయ నొండొరుఁబట్టి పెనఁగులాడుచును,
దరవాఁడి [1] తగులునఁ దాఁకులాడుచును,
మఱియును శిశువులు మహి నేడ్వఁబుట్టి
నెఱి నాడుదెఱఁగులన్నియు నాడుచోటఁ,
బవనసూనునకోడి, పార్థునకోడి,
కవలకుఁ బాండవాగ్రజునకు నోడి,
ఓడినకోపార్తి నల్లంబుగమరి,
యాడినపంతంబు లన్నియుఁ దప్పి,
యనిలసూనుఁడు దమకధికుఁడై యున్నఁ
గనుఁగొనఁజాలక, కడు [2] నిగ్రహమున
నంతటఁదెలియక, యాసుయోధనుఁడు
మంతనంబున మేనమామకిట్లనియె:
"సులభసాధ్యులుగారు చూచితే శకుని!
బలవంతులెంతయుఁ బాండునందనులు;
వారిలోపలనెల్ల వాయునందనుఁడు
వారనికడిమి దుర్వారతేజుండు;
మూర్తిమంతుఁడు; వీని మును జంపకున్న
ధార్తరాష్ట్రులకెందుఁ దలయెత్తరాదు
పగవానిఁదెవులును బ్రబలకమున్న
తెగఁజూడకుండినఁ దెగునుగార్యంబు.
ఇందఱుఁజూడంగ నెకసక్కెమునను
బొంకేది మారుతపుత్త్రుండు మమ్ము
నిరుమూఁపులెక్కించి యీడుచు, నడుమఁ
బరిహాసగతిముంచుఁ; బ్రార్థింపవిడుచు.
చలమున నేము వృక్షములెక్కఁ జూచి
'ఫలములఁదెండు కప్పములు నా' కనుచుఁ,

1. తగల్లిన. 2. సంభ్రమమున. (మా)

దనకురాల్పకయున్నఁ దరువులుపట్టి
పనివడి భీముండు పడరాల్చు మమ్ము.
పెక్కేల! యర్జునుపిడికిలి పీడ
నోర్కలేమెవ్వరుఁగూడ.
నోగలఁడుధర్మసూనుఁడు ; [1] వాఁడు కొయ్యఁ
దగవు చెప్పినయట్లు దండించు మమ్ము.
ఏపదార్థంబైన [2] నిమ్ముతోనిమ్ము
చూపుదిప్పక దాఁచి చూపకయున్న,
నెట్టి వివేకులో! యేతెంది కవలు
పట్టిచూపుదు ; రిట్టిబలియులుగలరె !
కన్నార ధర్మజుఁగన్నకన్నులకు
నన్ను రాజన నేలనమ్మికపుట్టు!
అటుగాన, నేయుపాయంబులనైనఁ
బటువృత్తిఁ బవనజుఁ బరిమార్పవలయు.
వాఁడొకఁడీల్గిన వారిలావణఁగుఁ ;
బోఁడిగా నేలుదు భువియెల్ల నేను."

దుర్యోధనుఁడు భీమునిఁజంపఁ దివురుట

అన, వానిఁదోకటూర్ప ననువు చింతించి
పనిచినఁ, గురురాజు పవనజుఁ దోలుత
జలములు తేకులోన జల్లుపోరాడి
యలసి నిద్రించినయాసమయమునఁ
బట్టించిసంధులు, బలువుకంబమునఁ
గట్టించి యొకనాఁడు గంగఁద్రోసినను,
మునుఁగుచు నడుమ భీముఁడు నిద్రదెలిసి,
తనువుననున్నబంధముతోడ [3] వెల్లి-

1. నాఁడు. 2. విజమతో. 3. నిల్లి. (పూ)

వెడలివచ్చిన, వాని వేగ నీక్షించి
కడులజ్జఁబొల్పడి కౌరవేశ్వరుఁడు:
'జలధిముంచిననైన సర్వేశ్వరుండు
గలుగునాయుష్యంబుగలవాని' కనుచు
బలిమి వెండియు నొకపాములవానిఁ
బిలిపించి, పూజించి, ప్రియములు సెప్పి:
"బ్రహ్మమంత్రములైన బలిమిఁ గైకొనని
జిహ్మాగముల నీవు చిక్కించి తెచ్చి,
కఱపించి చంపుము ఘనుభీము నేను;
వెఱపించు నాతండు వేనూఱుమమ్ము.
పవమానుఁ గ్రోలెడు పాములనొల్లకును
బవమానసుతుఁడెంత పట్టిచూడఁగను!"
అనుటయు, నొడఁబడి యహితుఁడికుండు
ననిలజు నిద్రించునావేళఁ గదిసి,
యుండియు నందని యాహారనియతిఁ
గుంది భీకరవిషాగ్నులఁ బొంయుచును,
గతకాల మెవ్వరిఁ గఱచుటలేక
పుతపుతపొరెడు బోసినోళ్లమర,
మొఱయుచు రోఁజెడిపాములచేత సతనిఁ
గఱపింపఁగాఁ, [1] బల్లుగాఁడక యుపియుఁ
డెఱగొప్పఁ జీమలు తేనియు [2] గుడిచి
గఱవనోపక [3] పాఱుగతిఁ బాఱఁదొడఁగె.
అంత మెల్లనఁజూచి యావజ్రతనుఁడు
వంతపుఁబాములఁ బట్టి చెండాడి,
యుర్విఁ బాములవాని నుదికినట్లుదికి,
నిర్వికారతనుండె. నెఱి మఱునాఁడు

1. కొల్లగొండక. 2. కుడువ. 3. జాఱ. (పా)

అమరారి తొల్లి ప్రహ్లాదునిఁ జంప
నమరి యత్నము చేసి యలసినట్లలసి,
యట బాలశశిఫాల నడబాల బాలఁ
గుటిలకుంతలఁ బిల్చి [1] కొంకక తిట్లనియె :
" పడఁతిరో ! శిలమాఱుఁ బవనకుమారు
నడఁపవే ! యొక్కమాట [2] తిక్కొకమాట ;
వడ్డించునావేళ వానియన్నమున
జిడ్డుగా నొకకొంత చిలుకవే విషము.
నీవు [3] పెట్టినకూడు నిజమని కుడుచు ;
నేవెంట నాకును హితమతివీవు.
అతనిఁ జంపినఁ జత్తురఖిలపాండవులు ;
క్షితియెల్ల నాకు నిచ్చినదాన [4] వౌదు."
అనుటయు నోడఁబడు నాయడబాల
యునికిని మునుపె యయ్యుత్సుండెఱింగి,
వారివాఁడయ్యును వాయుజుతోడ
నారీతియొఱిఁగింప, నతఁడాత్మఁగొనక
యడబాలయిడిన విషాన్నంబు గుడిచి,
యడరి రుద్రుసరీతి నఱిగించుకొనియె.
ఈరీతి భీముని నెల్లమార్గముల
వారక గరళంబు వరుసఁ బెట్టించి,
నిద్రింపఁ బాముల నెఱిఁగఱపించి,
క్షుద్రుఁడై గంగలో నుడివడఁ ద్రోసి,
యేయుపాయంబుల నేచి వాయుజునిఁ
బాయక చంపునుపాయంబు లేక,
తఱి వేచి యాసుయోధనుఁడు పాండవుల
నెఱిమాఱఁ జెఱుపఁ జింతింపుచునుండె.

1, కొంత. 2, తలోకమూట. 3. పెట్టిన. 4. [illegible] (మూ)

కృపాచార్యుల వృత్తాంతము

అంతఁ, గృపాచార్యుఁడను విప్రధన్వి
కాంతాసమేతుఁడై కాంతిమిన్నంది
యరుదేరఁగా, భీష్ముఁడతనిరావించి,
[1] పురువంశవిధుచేతఁ బూజచేయించి :
"యెవ్వరుమీరు? మున్నెచ్చోటివార?
విల్లు మీచేత నెంతయునొప్పు;
నెఱుఁగుదురా దీనినేమైన?" ననినఁ
జెలువప్పఁదఘుక్తోత్తఁ జెప్పనాప్తపుఁడు :
"నరనాథ, గౌతమునకు నహల్యకును
శరచాపహస్తుఁడై జనియించినట్టి
వీరుండు మాతండ్రి విను [2] శరద్వంతుఁడు ;
ధారుణి నతఁడుగ్రతపము సేయుంగ,
శతమఖుఁ డంతలోఁ జింతింపఁదొణఁగె : (!)
"ఇతఁడు కైదువుతోడ నిలఁబుట్టి తొలుత,
నటమీఁదఁ దపముసేయుఁగఁ జొచ్చె; దీన
నెటుపోనిపుట్టునో! యిటునమ్మరాదు;
ఇంతట మాన్పెద నితపం." బనుచుఁ
జింతించి యప్సరస్స్త్రీలరావించి,
జలపదియనుదానిఁ జక్కనిదానిఁ
బిలిచి, యచ్చెలువతోఁ బ్రియములుసెప్పి :
"తరుణి, గౌతమపుత్త్రుతపము విఘ్నంబుఁ
బొరయింపు;" మని పంపఁ, బోయి యవ్వనిత
కలికి గాడ్పున మేను గందునోయనుచుఁ,
జిలుకజెంకెల నాత్మ చెదరునోయనుచు,
వింతకావున దృష్టి వీఁగునోయనఁగఁ,
గాంతి మేదినిఁ గొంతగాఱునో యనఁగ,

1. పురవంశనిధి. 2. 'శరద్వంతుఁ'డని నన్నయ. ([illegible])

సిగ్గులు నగవులుఁ జెనకు చూపులును,
నగ్గలికలు నేర్పు లలసయానములు,
మెలపులు గరిమలు మెచ్చుకొండుటలుఁ,
జెలువాలు బలములుఁ జిడిముడిపడఁగఁ,
కుచములుఁ గచములుఁ గునిసియాడంగఁ,
బ్రచురమై రత్నహారము లొయ్యఁ దూలఁ,
గంగణఝుణఝుణత్కారంబు మెఱయ,
నంకించి యందియ లల్లన మొరయ,
విడువక చిఱునవ్వు వెన్నెలగాయ,
నడుమసియాడంగ నడతెంచి వచ్చి,
మోడక నిలిచి యయ్యోగికట్టెదురఁ
బాడిన, శృంగారభావంబు పుట్టి
యుల్లంబునుల్లంబు నొక్కటియైన,
ఝల్లన మదనరసంబు నెట్టవిసి
ధారాప్రవాహమై తపసికి వెడలి,
యారక శరముపై నొలికి రెండయ్యె.
అందు నేనును నొక్క యాఁడుబిడ్డయును
ఇందువంశాధీశ, యొలమిఁబుట్టితిమి.
ఆమెడ మాతండ్రి యచ్చోటువాసి
పోయె; దేవస్త్రీయుఁ బోయె నద్దివికి.
అంతి, వేఁటాడుచు నటవచ్చివచ్చి
శంతనుం డేమున్న చందంబు చూచి
కొని తెచ్చి పెనుచుచోఁ, గొంత కాలమున
కనఘుండు మాతండ్రి యట మమ్ము వెదకి
చనుదెంచి 'వీరు నా సంతాన' మనుచు
మనుజేంద్రునకుఁ జెప్పి మముఁ గొనిపోయి,
కృపుఁడను పేరును గృపియను పేరు
[1] నృప, మాకు నొసరించి నెమ్మి రక్షింప

1. నృపుఁడు మాకొసరించి. (మూ)

నేర్చితి నతనిచే నిఖలశాస్త్రములు ;
రాచచిత్తంబులు రానుండ నేర్తు ;
నేలినమేలు ; నన్నేలుఁడు మీర ;
లాలంబులోన సహాయమయ్యెదను. ”
అనిన భీష్ముఁడుపల్కు : “ నాచార్య, నీవు
ధనువు నేర్పుదుగాక ధార్తరాష్ట్రులకు.
‘ ఎవ్వరుగలరొకో యిచ్చోట ’ ననఁగ
దువ్వానవచ్చితి దుత్తమోత్తములు.
వీరె కౌరవ్యులు ; వీరె పాండవులు ;
వీరె నానాదేశవిభుకుమారకులు ;
బాలశిక్షకు మీరు ప్రౌఢులుగాన,
నీశేఁతబిడ్డల కీడేర్పుఁ. ” డనుచు
భూమీశుననుమతిఁ బొలుపొంద నైదు-
గ్రామంబు లతనికి గ్రాసార్థమిచ్చి,
కరిముఖునకు [1] మోదకములు పెట్టించి,
కరిదంతముల విండ్లుఁ గనకలక్ష్యములుఁ
జక్కనిశరములు శస్త్రభేదములుఁ
జక్కనిజోళ్లు విచిత్రపుఁదోనలుఁ
జేయించి, చల్లనిశ్రీఖండతరుల
నాయతమగు శాల లాయత్తపఱచి,
యాచార్యులకుఁ జీర లాభరణములుఁ
దాఁచినరతిఁ గన్నతనియంగ నిచ్చి,
నృపకుమారులనెల్ల నేర్వఁబెట్టుటయుఁ,
గృపుకృపామహిమ మిక్కిలిగల్గి వారు
లక్ష్యంబులేయుచు, లలనాకటాక్ష
లక్ష్యంబులై హస్తలాఘవంబొప్ప,

1. మోదకము లెక్కించి. (మూ)

నూనెదట్లును మొలనూళ్లును బిగిసి
మేనిక్రొమ్మించులు మెఱయ, నిత్యంబు
నభ్యసించినవిద్య లాపగేయాది
సభ్యులముందఱఁ జక్కఁజూపుచును,
మక్కువ నందఱు మహిమతో నప్పు
డక్కజంబుగ నేర్పులమరఁ జేయుచును,
జాపశిక్షాప్రౌఢి చాతుర్య గరిమ
యేపారఁ జెలఁగించి యెలమి మించుచును,
దమలోనియాగ్రహాతము నొక్కనికిని
సమచిత్తులై శాంతి చాల నేర్పుచును,
ఓర్వలేకందులో నుగ్రించునతని
నుర్విఁ గృపాచార్యు కొనరఁ జెప్పుచును,
జెప్పిన గురుమూర్తి శిక్షలకులికి
ముప్పిరి నందఱు మొగినొక్కటగుచు,
నూఱటయగువేళ [1] నుబుసుపోకకును
బౌరులువీక్షింప బాల్యంబుగానఁ
జెలువుగా ముత్యాలచెండుగట్టించి
కలసియాడుచు, మిన్నుగాఁడ నేయుచును,
వ్రేసినఁగ్రుంకిడి వెసఁ జెండుగొనుచు
డాసి క్రమ్మఱలేచి డాసిపోవుచును,
వెనుకొని వ్రేయుచు వెస నుర్వివ్రాలు
ఘనకందుకముఁ బాఱిగ్రక్కునఁగొనుచు,
నారీతి వైచుచు నటవచ్చుచోటఁ
జేరి పైపైపడి చేతులొగ్గుచును,
నెవ్వనిచేఁజొచ్చు నింతలో వాఁడె
దవ్వుగా నిందఱదాటిపోవుచును,

1. ఉబ్బసపోక. (మూ)

‘గూఢ నెవ్వఁడుపాఱి కూడిన వాఁడె
యీడువానికి’ నని యిట్లెన్నుకొనుచు
నాడుచో, నొక్కనాఁ డామేటిచెండు
మేడలపైఁ బాఱి మిద్దియులెక్కి
పరిపూర్ణసితకరప్రభ లుల్లసిల్ల
సురవడి మెఱయుచు నొప్పార నదియు
వాటుకందక వచ్చి వడి నప్పురంబు
కోటవెల్పల వడిఁ గూపంబులోనఁ
బడిన, నందఱుఁ జెండుఁబట్టి రాఁదివియ
నోడఁగూడమికిఁ జూచుచుండిరి కూడి.

ద్రోణుఁడు నూతఁబడిన కందుకము నుద్ధరించుట

అంత ద్రోణాచార్యుఁ డాలును దాను
సంతానతిలకు నశ్వత్థామఁ గొనుచు,
నిలుగుజన్నిదములు నీర్కావి [1] దోత్ర
మలికంపుఁగీల్కొప్పు నరపగడ్డంబు,
వెడఁదవక్షంబును విల్లునమ్ములును
[2] మెడపెంపునడరించు మేలుపచ్చడము
నందంద చూపట్ట నచటికివచ్చి,
యుండఱదీవించి, యానూతిలోని
ఫణిఫణారత్నప్రభాభాసమాన
మణికందుకముఁ జూచి మందహాసమున
నిందఱనిట్లను : “ నిదియేమి ! మీర
లిందువంశపురాజు ! [3] లెంతకుతేరు !
కృపుఁడఁట మిమ్ము శిక్షించెడిగురువు !
కృపసేయఁడయ్యెనో కృప నిట్టిపనికి !

1. దోల్లుణ. 2. మెడపంపులడరించు మేరుపచ్చడము. 3. లిందుకు నేర. (తా)

కానవచ్చినసొమ్ము గైకొనలేర!
కానసెక్కడివారు ఘనశస్త్రధనము
భరమున నీబావిఁబడినకందుకము
వెరవునఁగొనలేక వెడఁగులైయునికి
పౌరుషంబగునయ్య పార్థివావలికి!
నేరరే దీనికి నిజ మొక్కవెరవు?"
అనిన, నాతనిఁజూచి యందఱిట్లనిరి:
"చనునె! నీకిట్లాడ జగతీసురేంద్ర!
పాతాళవివరంబుఁ బలె నున్ననూయి
భేతాళుఁడైనను భీతిల్లుఁజొరఁగ.
చొచ్చిన వెడలెడుచొప్పెందులేదు;
పుచ్చనేరము; మాకుఁ బుచ్చియీ మీకుఁ
జొప్పడనైనను; జూతమా వెరవు!
ఒప్పనెంతయు దీని నొగిఁ దీసియిమ్ము
నీవిద్య". ననుటయు, నృపకుమారకుల
భావించి ద్రోణుఁడుద్భటవృత్తిఁ బలికె:
"గురుఁడవిద్యలకెల్లఁ; గోదండగురుఁడఁ;
బరికింపుఁడీ నన్ను బటుబుద్ధులగుచుఁ;
పాయుఁడందఱు". నని బాణంబు వింట
ధీయుక్తిసంధించి, దృష్టిసంధించి,
చెండు నాటఁగనేసి, చెలఁగి వేఱొక్క
కాండ మక్కాండపుంఖమున నాటించి,
యాతూపునకు నొక్కయస్త్రంబుఁజొనిపి,
యాతూపు వేఱొక్కయలుగున నాటె,
యాయమ్ముపింజెయు నట గాఁడనొక్క
సాయకంబున నేసి [1] సరవిదీపింప,

1. సరస. (మా)

వెండియు నీరీతి విశిఖంబులేసి
కాండరజ్జువుచేసి, కలశసంభవుఁడు
ఈఁతనీళ్లమునింగి యేర్పడకున్న
నూతిలోపలిచెండు నుతగతిఁ దిగిచి
యిచ్చిన, వెఱఁగంది యిందువంశేంద్రు
లచ్చాపధరవర్యు నర్థితో మెచ్చి,
హర్షాద్భుతాక్రాంతులై కుమారకులు
శరగురుఁదోడ్కొని సరవినాచెండు
వడిగ్రుచ్చి పదిలమై వదలింపరాని
కడుకాండరజ్జువుఁ గైకొని వచ్చి
ధృతరాష్ట్రుకొలువులో దేవవ్రతాది
హితులముందఱఁబెట్టి యెంతయుఁజెప్ప,
సంతోషచిత్తుఁడై శాంతనవుండు
సంతుష్టుఁ గావించి శరగురు నపుడు:
"వెదకనౌషధలత వెసఁ గాలఁబెనఁగె;
ముదమారఁ గడుదవ్వు[1] ములుఁగుచు నేఁగి
యాడఁబోయినతీర్థ మచ్చోటి కపుడు
వేడుక నెదురైనవిధమయ్యె". ననుచు
వినుకొని ద్రోణుని వేడ్కఁబూజించి:
"యనఘాత్మ, మీ రెవ్వ రానతియీవె!
ఆఖండపరశువో! యాఖండలుఁడవో!
యేఖండమునఁ గాన మింతటివాని;
నెచ్చోటనుండుదు? రేది మీనామ?
మిచ్చోటికే తేర నేమికారణము?
విన వేడ్కయయ్యె మీవృత్తాంత." మనినఁ,
దనకునిచ్చినగద్దెఁ దగనుండి యతఁడు:

1. ముసుఁగుచు. (మూ)

ద్రోణాచార్యవృత్తాంతము

"వినవయ్య, మునిగోత్రవిఖ్యాతుఁడనఁగఁ
దనరుభరద్వాజుతనయుండ నేను ;
నాపేరు ద్రోణుండు ; నరలోకవినుత !
యేపార విలువిద్య యెఱుఁగుదుఁగొంత.
వరతనూజాతుఁ డశ్వత్థామయనఁగఁ
బరఁగునీతని పేరు పార్థివ, వినుము.
శీతల జాహ్నవీ సింధు సంగమున
మాతండ్రి యొకనాఁడు మజ్జనంబాడి
యచ్చోటవీక్షింప, హావభావములఁ
బచ్చవిల్తునిదీమొ ! పసిఁడిపుత్తడియొ !
మొనసిన మెఱుఁగుల మొత్తమొ ! కాక,
తనరారు లావణ్యధామమో ! కాక,
దాఁచినపేడ్క ఘృతాచినా నొక్క
ఖేచరి తనజలక్రీడకువచ్చి,
మునిఁగిలేచినదివ్యమునిఁ గీరవర్ణ
ఘనుని భరద్వాజుఁ గానమిఁజేసి
వలువూడ్చి ధరఁబెట్టి వారిలోనుఱికఁ,
. . . .
గదళికాకాండయుగ్మముఁ బోలు తొడలుఁ,
బదములకెంపులు భవ్యదీధితులుఁ,
దెగగలకన్నులు దృష్టించి యులరి,
తగుతర్పణంబులతరవాయి మఱచి,
నియమింపనరిదైన నిజవీర్యధార
భయమున భూమిపైఁబడనీక యపుడు
తొడఁగి తాఁదెచ్చినద్రోణంబులోన
నిడఁగఁ, బుట్టితినందు నే ద్రోణుఁడనఁగ.

వీర, యేనిదియుద్భవించిన తెఱఁగు;
నారాక కిటువిను నాల్గుమాటలను.
పృషతుండునా నొక్క పృథ్వీశ్వరుండు
ఋషివేషధారియై ఋష్యాశ్రమముల
మెలఁగి, మాతండ్రితో మిత్రభావమునఁ
గలసివర్తింపుచు, ఘనుఁడొక్కనాఁడు
మిన్నేటిచేరువ మేనకాకాంత
పొన్నపూవులుగోయఁ బొడగాంచి సొక్కి :
'యెవ్వరొకో! చిత్ర మీపువ్వుఁబోఁడి!
నవ్వకనవ్వెడు నవకంపు మొగముఁ,
ద్రచ్చివైచినయట్లు తలచుట్టుఁ దిరిగి
వచ్చినగతినున్న వాలుఁగన్నులును,
గుంభికుంభక శాతకుంభకుంభములఁ
గుంభినిప్పైఁబోలు కుచకుంభయుగము,
మరుఁడుజయంబంది మహిమఁబూరించు
కరశంఖగతినొప్పు కలికికంఠంబుఁ,
బసనిమించుల మించు బంగారువన్నె
పసిమిగల్గినయట్టి బాహుమూలములు,
సులభ [1] నిమ్నగభర్త సుడివోలె మించి
వలికమై యున్నట్టి నాభిరంధ్రంబు,
సలలితగతి నాకసంబునుబోలి
కలదులేదనువాదుగలిగించు నడుము,
మదనునితేరి సమప్రభఁ బొలిచి
[2] పొదలు సైకతమునుబోలిన పిఱుఁదుఁ,
గరికరంబులగెల్చి కదళికాతతులఁ
బొరపొచ్చములుసేయఁబూను పిన్దొడలు,

1. నిమ్నానగ. 2. పొదిసైకతము. (మూ)

నరుణాంబుజమ్ముల కప్పులీఁజాలు
నరుణిమమించిన యడుగుఁదమ్ములును,
గ్రొన్ననలకుఁబోక కొదమతుమ్మెదలు
తన్ను గొల్వఁగనొప్పు తనుసౌరభంబుఁ
గలిగియున్నది; దీనిఁగనిన నాయొడలు
గిలిగింతలెసగెడుఁ; గృత్యమేమింక!’
ననిచూచి, మఱిచూచి, యందందచూచి,
తనకు భరద్వాజతరవాయిఁవచ్చి,
మగువఁజెందినచూడ్కి మరలంగఁదివియఁ
జగువచాలక చిక్కి ధృతియెల్లఁదూలి,
కడిమిమై మరుచేతికరవాలులీల
బెడఁగుగాఁజెళిపించు పేర్మి దీపింపఁ
[1] గల్హారదళనేత్ర కడకంటిచూడ్కి
యొలసిముట్టినచిత్త ముత్తలంపడఁగ,
నఱిమఱి సూనాస్త్రుఁడనువేఁటకాఁడు
తెఱవరూపంబను దీమంబుఁ జొనిపి
కలకంఠి లేఁజూడ్కిగములను నురుల
నెలయింపఁ దగిలినయిఱ్ఱియుఁబోలెఁ,
వొలఁగఁజొప్పడక పందురి తొట్రుగొనుచుఁ,
దలకొన్నకలఁకతోఁ దగ నిల్వలేక
మదనాంబువొలికిన, మహి నదిచూచి
తుద కాలఁ బృషతుండు ద్రొక్కఁ; ద్రొక్కుటయు,
ద్రుపదుండుపుట్టె; నాద్రుపదుండునేను
నుపమింప వయసున నొక్కపెద్దలము.
అంత, నాతఁడు పుత్త్రునచ్చోటనునిచి,
శాంతిమైఁ దొంటిపాంచాలభూములకు
రాజుగాఁబోయిన, రమణ నిర్వైరము
నాజన్మసఖులమై యయ్యాశ్రమమునఁ

1. కలహార. (మూ)

బెరిగితి ; మింతలోఁ బృషతుండు చావ,
సరి రాజ్యమానని చని ద్రుపదుండు
పాంచాలభూమికిఁ బ్రభువుగాఁ జను ను
డించి [1] పోలేకూఱడించి సన్నుతుఁడు :
“ ద్రోణ, నీవును నేను దోడ్తోఁగలసి
ప్రాణంబులేకమై బహుకాల మిట్లు
ఎడమడు వొక్కింతయేనియు లేక
యుడివోనికూర్మితో నుంటి మినాళ్లు.
రమణామై [2] నొంటి నే రాజ్యభారంబు
క్రమమున భరియింపఁ గారణంబేమి !
భాసురంబగు రాజ్యభాగంబు నేను
భూసురాగ్రణి, నీకుఁ బోసఁగనర్పింతు.
మిత్రునభ్యుదయంబు మిత్రునకోసఁగఁ
బాత్రంబుగావున, బంధుయుక్తముగ
నవయునేటికి ! నమ్ము నావెంటరమ్ము ;
సవరింతు నిన్ను నే సకలభోగములఁ.
రసికత నిటనుండి రానొల్లవేని,
పొసఁగినప్పుడె రమ్ము పూజింతునిన్ను”.
అనిపోయెఁ ; బోయిన, నచ్చోట నేను
ధనువునేర్చెదనని తలఁపులోఁబుట్టి
యగ్నివేశుండను యమిచంద్రునొద్ద
నాగ్నేయసాయకంబాదిగా నెఱిఁగి,
విలువిద్యలందలి వివిధకృత్యములు,
నొలసిన బహువిధ వ్యూహభేదములు,
నమ్మహామునిశిక్ష నాయుధాభ్యాస
మిమ్ములనెఱిఁగి నేనెలమిదీపించి,

1. పోవక. 2. నిట. (మూ)

కృపునిసోదరి నంతఁ గృపియనుదానిఁ
[1]దపనీయ కమనీయ తను నొయ్యనడిగి
పెండ్లియాడితి ; వీఁడె బిడ్డండునాకుఁ ;
బెండ్లిప్రాయంబయ్యెఁ ; బేదకాపురము ;
[2]సర్వాంగములఁజూవె జనియించెఁ గొడుకు ;
సర్వశాస్త్రంబులఁ జతురుఁడెంతయును.
ఇరువుగ రక్షింప నేనొడి యుంతఁ,
బరశురామునిఁ జోయి పసిఁడి వేఁడినను,
అతఁ : " డేను [3]ధనముఁ, నవనిచక్రంబు
హితమతి విప్రులకిచ్చితిఁయున్న ;
యస్త్రంబులిత్తునో యర్థంబు మాఱు !
శాస్త్రజ్ఞ, యడుగుము చాలినవన్ని.
ఇరువదియొక్క-మాఱేచి రాజులను
బొరిగొంటి నవియేమి పొల్లులుగావు ".
అనిన, శిష్యుండనై యారాముచేత
జననాథ, గాంచితి శస్త్రాస్త్రవిద్య.
అదిగాక విను, మొక్కయయగారియొద్దఁ
జదురు నశ్వత్థామఁ జదువంగఁబెట్టఁ,
దనతోడిబాలురఁ దానును గూడి
పనిగొన నక్షరాభ్యాసకాలమున
గురువుచే నంపించుకొని యిండ్లకేఁగి,
స్థిరమతితో వారు క్షీరాశనంబు
భుజియింపఁగాఁ జూచి బుద్ధిలోవగచి,
భజన నశ్వత్థామ పఱతెంచి, తనకు
వారారగించుకై వడిఁ బెట్టుమనుచు
ధారుణి మముఁ బెద్దతడవు ప్రార్థింప,

---

1. కమనీయ తపనీయధను నొయ్య నడిగి. 2. సర్వాంగయుతు. 3. ధనువును. (తా)

నప్పుడు లేమనునంధకారంబు
గప్పిన మదిలోనఁ గడుఁదత్తరించి,
కాఁగిటఁగదియించి కన్నీరు దుడిచి,
మూఁగినవగలతో ముద్దుపాపనికిఁ
బాలెందులేమికి భావించి వగచి :
" పాలకు నాల్గేనుపాఁడికుఱ్ఱిలను
బాంచాలుఁడొసగక పాలుమాలెడిని!
‘ పంచియిచ్చెద రాజ్యభాగంబు నీకు ’
నని బాల్యమునఁబల్కె నతఁడుమాతోడ ;
మనమున నామైత్రి మఱవంగఁగాఁడె!
ఇల పంచియీకున్న నీమాత్రమైనఁ
గలిమితో నొసగక గడపఁజాలెడిని!
బలిమి నాచెలికాఁడు పాంచాలవిభుఁడు
చెలువార రాజ్యంబు సేయుచున్నాఁడు ;
కోరినంతర్థంబు కొదవడకుండ
జోరననిచ్చు నేఁజోయెదఁగాక ".

ద్రోణుఁడు ద్రుపదుచే నవమానితుఁడగుట

అనిమదినూహించి, యతివయు నేను
దనయునిఁదోడ్కొని తగు ప్రయాణములఁ
బొలుపొందఁ గాంపిల్యపురికి నేతెంచి,
పొలఁతినొక్కెడనుంచి పోవుచో, నెదుట
మణికిరీటోజ్జ్వల మకుటవర్ధనులు
ప్రణమిల్లి వినతులై బహుభంగిఁగొలువ,
[1] భండనాధ్యక్షు లప్రతిహతబలులు
దండనాయకులు నుద్దండతఁ గొలువ,

1. ఖండనాధ్యక్షులై ప్రతిహతబలము. (మూ)

సందడి దొలఁగంగ జడియుచుఁ గదిసి
యుందందుఁ బటువేత్రహస్తులు గొలువ,
నుడుగనిమదధార నుజ్జ్వలంబగుచుఁ
బొడవైన కొండలఁబోలుకుంభినులుఁ
గడఁదివజ్రముకంటె గాడ్పునకంటె
వెడిదమై జవములఁ బేర్చునశ్వములు
సరవిమైఁ జూపట్టి సమదాళికమరి
యిరుదెస మొత్తమై యిమ్ములఁ గొలువ,
మెఱుఁగారు తొడవుల మించులేఁదొడల
నిఱుపేదనడుముల నిండి క్రిక్కిఱిసి,
కదుమించుకుచములఁ గంబుకంఠముల
సుడిబోలునాభుల సొబగుఁబల్కులను
గమలాకరంబుల కాంతిఁగీడ్పఱచు
విమలాననంబుల వెడఁదకన్గవలఁ
గుటిలాలకంబులఁ గొమరుదీపించి,
పటువైన మరుచేతి బాణంబులనఁగఁ
బొలుపారి విలసిల్లు పుష్పకోమలులు
లలితోజ్జ్వలాకార లావణ్యవతులు
కరకంకణంబులు కదిసి ఘోషింప
సరసత్వమునఁ జేరి చామరలిడఁగ,
దివ్యభూషణ మణిదీప్తులు వెలుఁగ,
భవ్యపుష్పంబులు భవ్యగంధములుఁ
గ్రమమునధరియించి, కనకాసనమున
నమరేంద్రువైభవంబలరఁ గూర్చున్న,
నుపకార మీవేళ నొదవు నాకనుచు
ద్రుపదునొద్దకుఁబోయి దుఃఖంబుద్రవ్వి :
" చెలికాఁడ, నీవాఁడఁ జేపట్టునన్ను ;
నలఁగివచ్చితిఁ ; జూడునాకుటుంబమ్ము !

నా పేరు ద్రోణుండు నరనాథచంద్ర,
యేపున నా కొర్కె యిచ్చి మన్ననుపు.
పాలుద్రావెడి తోడిపడుచులఁ జూచి
బాలుఁ డశ్వత్థామ పాలు వేఁడినను,
నీయాన, వరిపిండినీళ్లలోఁ గలిపి
చేయారనిత్తుము చెప్పెడి దేమి! ”
అనవిని ద్రుపదుండహా! యనినవ్వి,
తన రాజ్యమదమునఁ దగవేది పలికె:
“ఎక్కడిచెలికాఁడ! వేవఁరాక!
యెక్కడికరుదేర! నిదియేమిపాట!
బక్కవు నీవెట్లు! ప్రభువ నేనెట్లు!
వెక్కిరించెడువారి వీక్షింపవైతి!
కుంచెడు బియ్యంబుఁ, గూరకట్టయును,
బంచాంగపఠనంబుఁ బ్రాప్తంబు నీకు.
ఎన్నఁటిచెలికాఁడ! వేనాఁటివాఁడ!
వెన్నా తరమేడ! [1] నీతరమేడ!
నాసరివాఁడవే! నాతోడిచెలిమి
రోసరింపక చేయ నుర్విలోపలను!.
వెనుక నెన్నఁడు నిన్ను విని యేనెఱుంగఁ;
గనియును నెఱుఁగమే! కాఱులాడెదవు;
కాన, నిప్పుడు రాచకార్యంబు గలదు;
జానొప్ప నెందైనఁ జయ్యనఁ జనుము.
చెలికాఁడవెట్లైతి! చెప్పెడిదేమి!
కలలోననైనను గదిసి నీతోడ
భాషించితెఱుఁగము; పాలుమాలుదురె!
పోషణకిట్లాడఁబోలునె విప్ర!

1. నీకనుననేడ. (మూ)

ధనవంతుతోఁ [1] జన్మదారిద్ర్యునకును,
ఘనసత్వనిధితోడఁ గడఁగి మూర్ఖునకు,
రణబలోదగ్రుతో రణభీతునకును,
గుణగరిష్ఠునితోడ గుణశూన్యునకును
దలపోయఁ 'జెలికాఁడఁదా' నఁదగున!
చెలిమిగావింపను, జేరిభాషింప,
బలిమిఁబోరాడను, బాడినిబెనఁగఁ,
గలహింపఁ, గ్రోపాపఁ, గలసివర్తింప,
సమసత్వులైనను సమకూడుఁగా; క-
సమ [2] విభవులకేల సాంగత్య మొదవు!
ధరయెల్లఁ బాలింపఁదగు రాజనేను;
బరికింపఁగాఁ బేదబాపఁడవీవు;
మిత్రుండననుమాట మిన్నకిట్లాడి,
శత్రుండవైతివి చనుమిందుఁబాసి.
అదియేల! కార్యార్థమై నీచదశల
నొదవును సన్మైత్రి యొక్కొక్కయెడల;
భూపాలురకు నల్పపురుషులండైన
దీపించుశుభవేళఁ; దిరమగానెయ్యదియు!"
నని క్రూరచేష్టితుండై భూవిభుండు
తనసేవకులఁబంచి, తత్సభాస్థలము
'వెడలంగనడపుఁడీవిప్రుని' ననుచుఁ
దడయకత్రోపించె ధర్మంబు వదలి.
త్రోచిన వెలువడి, [3] తోఁ ద్రొట్రుకొనుచు,
నేచి క్రోధాగ్నిచే, నింతియు నేను
ననఘాత్మ, లజ్జించి యెందటిలోన,
ననువేది మానసు పదాటింటవిఱిగి :

1. దుర్మదారిద్ర్యునకును. 2. కేళముల. 3. తొలి. (పా)

1 "లేమిచే నెన్నఁడులేని దిచ్చటకుఁ
గామించివచ్చితిఁ ; గల్లచేసితిని ;
వచ్చి యీతనిచేత వాసిపోవలసెఁ
జెచ్చెర నేను జేసినకల్లవలన.
తలఁప, నిట్టిద కాదె ! ధనహీనుఁడైనఁ
దలిదండ్రులొల్లరు తనయునినైన.
ధనవంతుఁడైన నాతలివానినైన
వినయంబుఁ బ్రియముఁ గావింతురుప్రజలు.
'ధనము చుట్టఱికంబు ; ధనము ధర్మంబు ;
ధనమె రూపంబును ; ధనమే కులంబు.
అదిగాన, ధనములేదనుచు వచ్చినను
వదలక నన్నేల వాఁడు గైకొనును !
కాన, దీనికిఁ [2] బ్రతీకారమ్ము నేను
బూనిసేయక యున్నఁ బొందునే యెలమి !
వీనిమాటలునమ్మి [3] యిష్టుండ ననుచు ?
నేనేలవచ్చితి నీనీచుకడకు !
బొంకు నకోర్చి యీభూపాధముండు
గొంకక యిట్లాడెఁ గ్రూరవాక్యముల.
పుడమీశులను నమ్మఁబోల దేభంగిఁ,
గడుపాపముల మూలకందంబులౌట ;
బహురాజ్యమదమను పానంబు గ్రోలి
యహరహంబును మత్తులై యున్నకతన ;
నెదిరిని దమ్ము నిమ్మెయిఁ గానరెన్నఁడును ;
బొదలుజిహ్వాకు నీచభోగ్యంబులైన
యన్నమదంబున నంధత్వమొంది
కన్నులఁగానరు గానిచందముల ;

1. లేమిచేనెన్నఁడు లేమియిచ్చటకు. 2. ప్రతికార్యమ్మునెలమి. 3. విష్ణుండ ననుచు. (మూ)

ధనగర్వమునఁజేసి ధర్మవాక్యములు
మొనసిపల్కఁగలేరు మూఁగలోయనఁగ ;
విభవత్రిదోషంబు విననీదు చెవుల
నభినవశుభమూలమగు యుక్తకథలఁ ;
బరికించి త్రొక్కరు బహుధనాపేక్ష
1 సారహీనులువోలె సన్మార్గపథము ;
రాజుల నటుగాన రాదునమ్మఁగను.
భూజనాధిపులన్న బొంకులపొత్తు ;
అరయ దుర్గుణముల కట జన్మభూమి ;
దురితంబులకుఁ ద్రోవదోలఁగ రెన్నఁడును ;
వారలచరితలు వాక్రువ్వనేల !
యారయ దారిద్ర్యమతి 2 కష్టవృత్తి;
కులజుఁడు, పూజ్యుండు, గుణనిధి, ఘనుఁడు
చెలువుం, డుదారుండు, శిష్టవర్తనుఁడు
కర్తయు, భోక్తయు, ఘనతత్వనిధియుఁ,
గీర్తనీయుఁడు, మంత్రి, కేవలప్రభుఁడు
ననఁజాలు జగమునందర్థవంతుండు.
జనులకు నాయర్థసంచయంబెడలి
కులమును విద్యయుఁ గోటిగల్గినను,
నలవున శూరత నధికుఁడై యున్న,
వెరవుమిక్కిలియైన, విత్తహీనుండు
పురణింప జనులచేఁ బూజ్యుఁడుగాఁడు’.
అనునీతిమార్గంబు లవి శిష్టమయ్యె ;
ధనగర్వమునఁగాదె ! దగిలి యీఘనుఁడు
అసమానమగుమైత్రి యాత్మఁ గైకొనక
వెస నన్నుఁ గీడాడి వెడలఁద్రోపించె !

1. చేర. 2. కష్టవృష్టి. (మూ)

ఇమ్మహాపరిభవ మేభంగి నోర్తు!
నిమ్మహీపతిగర్వ మేభంగిఁ దీర్తు!
తనువునఁ గాఁడిన దారుణాస్త్రముల
ననువున వెడలింప నానొప్పి యుడుగు;
మనమున నాటిన మర్మవాక్యములు
విను మెన్నిభంగుల వేదన చెడవు.
గర్వాంధుఁ డగువాని గర్వింపఁజాలు
నిర్వాహమునఁ బెఱుకు నెఱిఁదీర్పవలయు.
తా నెందుఁ జివ్వకుఁ దగదుచేఁ జూఁన;
మానక తనుదాన మాటవీడ్వడిన,
నరులెవ్వరును దన్ను నమ్మకయుండ
భరమునఁ దతిఁ జేచి భంజింపవలయు.
ఏరీతి వెడలింతు నీమనోవ్యాధి!
నేరీతి నీఁగుదు నీశత్రుఋణము!
అనివితర్కించుచు ననఘ, నామనము
ననుమానమొందుచు నలసి కుందుచును,
మదమెల్ల నింకిన మదనాగమనఁగ,
నటమెల్ల నణఁగిన నర్తకుండనఁగ,
పటు [1] దండహతి సేఁగు పాపతేఁడనఁగ,
జటలెల్లఁ బెఱికిన సింగమాయనఁగ
లేమికంటెను జావు లేదుపో! యనుచు,
నామహీశునిసభనల్లన వెడలి
వచ్చితి". ననిన భూవరుఁడు భీష్ముండు
ఇచ్చలో సంతోషమింగురొత్త ననియె:
"భావింప నీఁడు మాపాలిటిభాగ్య-
దేవతవై యేఁగుదెంచితివిచ్చటికి.

1. కుండ. (మా)

పాంచాలపతిమాకుఁ బగవాఁడుగాని,
మంచిమేలొనరించె మాయెడాటమున.
అతఁడాదరించిన నరుదేర మీరు ;
సుతులకు శరవిద్య చోద్యమై లేదు.
కినిసి చెప్పఁగలేఁడు కృపుఁడు మోమోడి ;
ధనువునఁ దీర్పవే దయతోడ సుతులఁ ;
ప్రీతితో మీరుకోరినకోర్కు లెల్ల
నాతతంబుగ నిత్తు ననిశంబు మీకు."
అని చెప్పి ద్రోణున కాపగేయుండు
కనకరత్నంబులు, గంధవైభవము,
నెన్నికకెక్కిన యేడుగ్రామములు,
సున్నపుమేడలసొంపారు నిండ్లు,
నరుదార నవరత్నహారకేయూర
వరభూషణాంబరావళు లాదిగాఁగఁ
బాఁడికుఱ్ఱులనిచ్చి, పసిఁడి తేరిచ్చి,
[1] నాడెంబుగలరత్నహారంబులిచ్చి,
తరుణీమణులనిచ్చి, ధనువభ్యసింప
గురుమతినిచ్చెను గురుకుమారకుల.
అతఁడంతఁ గృపునిచే ననుమతివడసి
సితపక్ష [2] సితవార సితకరర్క్షముల
నందఱఁగూర్చి, విద్యారంభవేళఁ
బొందుగా భూపాలఁబుత్త్రులఁ బలికె :
" ఇందఱుఁగడుశూరు, లిందఱుధీరు,
లిందఱు విలువిద్యయెఱిఁగినపిదప
నేనొకపనివుత్తు ; నెవ్వఁడేనిందు
నూనినమతిఁ జేయనోపునె నాకు !

1. నాడెల్లచెయు రత్నహారంబులిచ్చి. 2. శితవారశితశరక్షముల. (మూ)

ఆపని నాచేతనగు; నైననేమి,
రూపిక మీకు నెట్లో చూత!" మనిన,
ధరణీశతనయులు తలలెత్తి వెఱచి
గురునితో నొక్కపల్కును బల్క వెఱచి
యొండొరుమొగములు లొండొండ చూచుచును
నిండారునిశ్చేష్ట నివ్వెఱఁగంది
యున్నచో, 'మీకోర్కె యొనరింతు' ననుచుఁ
గ్రన్ననఁ బలికె నాఖండలాత్మజుఁడు.
అప్పుడర్జును మెచ్చి, యతఁడు వారలకుఁ
జెప్పంగఁదొడఁగె నూర్జితచాపవిద్య.
చెలఁగుకుమారుల శింజినీధ్వనులఁ
గలఁగె వారాసులు; కంపించెగిరులు;
పదఘట్టనల భూమి పగిలినట్లయ్యెఁ;
బెదరె దిగ్గజములు సింహనాదముల.
గురుఁడంత నీరీతిఁ గురుకుమారులకుఁ
జిరగతి విలువిద్య చెప్పుచునుండ,

ఏకలవ్యుని ధనుర్విద్యాభ్యాసము

నడరి హిరణ్యధన్వను చెంచురాజు
కొడు కేకలవ్యుండు కోర్కెదీపింప
నాకుమారులతోడ నతులితభక్తి
నాకడకేతెంచి, యరయుంగ నపుడు
కలశజుఁగాంచి నిక్కపుభక్తిమ్రొక్కి,
చెలువార నగ్గురుఁజేరి యిట్లనియె:
"నీవేమికోరిన, నీకోరినట్లు
నీవేగనొసగెద విలువిద్యఁజెప్పు;"

మనుచు ... ...
... ...
దానును గురువుతో ధనువభ్యసింప
నానరేంద్రకుమారు లదియోర్వలేక :
"హీనజన్మున కేల యీమహావిద్య!
హానిపుట్టెడు వీని ననుపవే ద్రోణ!
సురలతో రాహువు సుధఁ గ్రోలవచ్చు-
కరణి నచ్చిన వీని గడపవే ద్రోణ!"
అనిన ద్రోణుఁడు వారియతులవాక్యములు
విని, బోయనీక్షించి వెరవొప్పఁ బలికె :
"వేదంబుసరి ధనుర్వేదంబు ; దీని
రాదు చెప్పఁగను ; గిరాతుండవీవు ;
కావున, నిది నేర్పఁగాఁజాల." ననిన,
భావించి యబ్బోయ పలికె నగ్గురుని :
"నీరూపురచియించి, నిన్నాత్మనిలిపి,
యారయ విలువిద్యలభ్యసించెదను ;
ఇప్పుడనుజ్ఞయు నిమ్ము నా." కనిన,
నప్పుడనుజ్ఞయు నతఁడిచ్చి వేగ
ననఘుఁడై యబ్బోయ నర్థిసంపుటయుఁ,
జనుదెంచి వాఁడొక్క శైలంబుపొంత
గురుమూర్తిమేనును గొమరొప్పఁ జేసి,
గరిడిలో విశ్వాసగతిఁ బ్రతిష్ఠించి,
దవ్వుల శిష్యుఁడై ధనువభ్యసింప,
నెవ్వరికంటె వాఁడెఱిఁగెను విద్య.
అటపక్క నరుని నేకాంతంబ గురుఁడు :
"పటుతరశౌర్య, నీపై వేడ్క నాకు
నేవమ్మె ; నాకోర్కె యెవ్వారు నేయ
నోపనితలఁపున నూరకుండితిను,

నేను జేసెదనని యీవన్నమాట
యూనియున్నది నాకా నుల్లంబునందు.
నిక్కము, ధనువున నీకంటెనితరు
లెక్కుడులేకుండ నెఱఁగింతువిద్య".
అని శీఘ్రసంధాన, మస్త్రశాలంబుఁ,
దనుదాఁకుశరములఁ దప్పించుననువు,
శత్రుని కోపప్రసాద చింతనము,
శత్రునివిలుఁ దేరు నమయించుననువు,
నందు నందఱకందరానైయుండు ననువు,
గొందిఁ గానఁగరాని గుఱి యేయుననువుఁ,
బొరిఁ బెక్కుముఖములై పోరాడుననువు,

....

మొగ్గరంబులుచించి పోఁదిరానువు,
నుగ్గుగా విఱిగియు నూల్కొనుననువు,
హాల శూల ముసల ఖడ్గాదులఁబెనఁగి
విలుఁ దేరు నమసిన వేగసంధించు
ననువు లెవ్వరికంటె నతఁ డర్జునుసకుఁ
బనివడినేర్పె నభ్యాసకాలమున.
నరుఁడును గురునూనునకు నీనువుట్ట
శరములు తనుదాన సాధించెఁ గొన్ని.
అదిచూచి యాచార్యుఁ డతని కేకతమ
పదరకయిట్లను: "భళిరె! నీవగుదు;
వతిరథశ్రేష్ఠుండవనవచ్చు నిన్ను;
[1] జతచేసితివి కొంత చెప్పనివిద్య
ర;" మ్మని సకలమంత్రంబులుం జెప్పె.
సమ్మోహనాస్త్రంబు, జలదసాయకము,

1. జతముచేసితివి కొంతచప్పనివిద్య. (మా)

గారుడశర, మంధకా[illegible] బాణంబు,
సౌమ్యంబు, యామ్యంబుఁ, జక్రసాయకము,
ఘన శాత కర్కశ క్రకచోగ్ర భల్ల,
మొనయఁ గౌబేర మాహేశ్వరాంబకముఁ,
గాలాంత సంవర్తకాల బాణములుఁ,
జాల నుష్ణానుష్ణ[1] జనకాస్త్రములును,
వారుణాస్త్రములును, వైష్ణవ దైత్య
మారుతాస్త్రములిచ్చి, మఱియు వేడుకను
బరిఘ గదాంకుశ ప్రాసాగ్ర ముసల
పరశు తోమర ఖడ్గ[2] భల్ల నారాచ
ఘనభిండివాల ముద్గర కుంత చక్ర
[3] జనితకుఠారముల్, ఛురికాక్షురప్ర
వినుత నానాయుధ వితతులాదిగను
వినమితకృపనిచ్చె వెస నర్జునునకు.
అంత, వినోదార్థ మఖిలకౌరవులు
వింతగా నడవుల వేటఁబోఁదలఁచి,
యడరంగ గురునిచే ననుమతివడసి,
తడయకందఱుఁగూడి తరఁబోవునపుడు,
లాలితంబుగ నేకలవ్యునిబాణ-
జాలంబు లోలి లక్ష్యముఁదాఁకునట్టి
చప్పుడాలించి యచ్చట వేటలాడి
తప్పకయ్యడవి నందఱు నొక్క తెగువ
దంటమృగంబుల ధరఁగూల్చుచోట,
నొంటిమైఁబడి తప్పి యొకశునకంబు
తప్పుత్రోవలఁబోయి, తమవారిఁగాన
కప్పుడు వాపోయినట్టువాపోవ,

1. జనితా. 2. ప్రాసాగ్రముసల. 3. జనితకుఠారయు ఛురికాక్షురంధ్ర. (మూ)

నేకలవ్యుఁడు దాని నెలుఁగాలకించి,
దాఁకొని యోజనత్రయదూరుఁడయ్యు
నాదట నాధనువభ్యసింపుచును
మోదించి, చిఱునవ్వు మొలవంగ నపుడు
వాఁడిశరంబుల వాఁడేనుదొడిగి
పోఁడిమి[1] నేసెను బొచ్చెంబులేక
యనువార సారమేయము నోరుగాఁడఁ
దొనకోలలొకటిగ దూపిడ్డకరణి.
వేవచ్చి శునక ము వ్వేషంబుతోడ
భూవరాత్మజులకుఁ బొడసూపుటయును,
దమవిద్య కుఱుచగాఁ దలపోసి, వారు
గుమిగూడి చొప్పుగైకొని పోయిపోయి,
హిమగిరిప్రాంత నయ్యేకలవ్యాఖ్యుఁ
గమనీయభుజచాపు గరిడిలో నొంటి
నీక్షించి, వెఱఁగంది : " యెవ్వాఁడవీవు ?
శిక్ష యెవ్వరిచేత[2] సిద్ధించె నీకుఁ ?
దలఁపవచ్చెరు!" వన్నఁ, దలఁకక వాఁడు :
"కలశసంభవుచేతఁ గంటినీవిద్య ;
నేకలవ్యుండనే నెఱుకలఱేఁడ ;
నేకలవ్యయమును నెఱుఁగఁ గయ్యముల ;
నోపినఁ జనుదెండు యుద్ధంబు సేయుఁ
జాపహస్తులు మీరు సన్నద్ధు." లనిన
విన్ననై యుందఱు వీఁగి, వెన్కకును
గ్రన్నన వచ్చిరి కరిపురంబునకు.
అంతట నొక్కనాఁడా బోయచరిత
మంతయు గురునకు నటవెఱింగించి,

1. చేసిన. 2. శిక్షించె. (మూ)

యేకాంతమున నంత నింద్రతనూజుఁ
డాకుంభజునిఁబల్కె: "నవధారు గురువ!
నాకంటె నెక్కుడు నరులలో వింట
లేకయుండఁగ నిల్పెదనంటి విద్య;
నేకలవ్యునిఁ జెంచు నేముచూచితిమి;
నీకృపఁ దానట నేర్చెనువిద్య!
నాకంటె నీకంటె నానాప్రకార
లోకులకంటె నుల్లోకుండు వింట.
వాలుచునున్నాఁడు వాఁడు మీచేత;
నోలిమై విలువిద్య లొగి [1] నేర్చెనట్టె!
వారక యిటువంటివారు మీశిష్యు
లారయ నెందఱో! యవనిలోపలను;
అటుగాన, మీపల్కు లనృతంబులనుచు
నిటపల్కనోడుదు నేవిధంబులను."
అనుటయు నుదరి యయ్యమరేంద్రతనయుఁ
దనవెంటరమ్మని తడయక గురుఁడు
అనఘు, శిష్యులుఁ దాను నవ్వాడపోయి
వనచరుఁగాంచిన, వాఁడాత్మఁబొంగి
గురునకు నెదురేగి గురుభక్తి మ్రొక్కి,
కరపద్మములు మోడ్చి కరమర్థి మీఁదఁ
దేనియు ఫలములుఁ దెప్పించి, యపుడు
కానుకగానిచ్చి కరమర్థిఁబలికె:
"చేపట్టితివి నన్ను శిష్యునిఁగాఁగ;
నాపుణ్యమున వచ్చినాఁడవు వెదకి;
యిదెశస్త్ర, మిదెగాత్ర, మిదెకళత్రంబు;
మది నేదిగోరెదు మసలకయిత్తు;

1. నేర్చినట్టి. (మూ)

గురుపూజ నాచేతఁ గొందుగా." యనిన
గురుఁ డింద్రజుఁడు మెచ్చుగుఱి నాకనియె:
"వనచరనాథ, నీవలచేతిలోని
పెనువ్రేలు నాకిమ్ము ప్రియమార." ననిన,
నతఁడును: "నదియె మహాప్రసాదంబు
హితమతిఁ గైకొమ్మయిచ్చెద." ననుచు
ననువుమీఱఁగ నలుఁగమ్మున వ్రేలు
దునియంగనొత్తి యాద్రోణునకిచ్చె.
అదికతంబుగఁ బోయె నధికుఁడై నరుఁడు
ముదమంది మదిఁగల[1] ముసుకెల్ల విడిచి.
అతివేడ్క గురుఁడును నతనిఁ దోడ్కొనుచు
హితమతి నేతెంచె నిభపురంబునకు.
మఱి, వాఁడుఁ దర్జనీమధ్యమాంగుళుల
నిఱికించి బాణంబు లేయ సాధించె.
అర్థితో నారీతి నాచార్యవరుఁడు
పార్థుతో నాడిన ప్రతిన చెల్లించి,
యరుదార ధర్మజాండాదిగాఁగలుగు
కురుకుమారుల కేయఁ గొలఁదిగా నట్టి
యరుదైన లక్ష్యంబు లర్జునుచేత
నురుమతి నేయించుచుండె; నాగురుఁడు
నాయుధవిద్యారహస్యమార్గంబు
లాయింద్రతనయున కన్నియుఁ జెప్పి:

అస్త్రవిద్యాపరీక్షణము

'చూచెదఁ గాక శిష్యులదృష్టి ముష్టి
యేచందమో' యని యెన్నికచేసి,

1. ముసలిల్ల. (మూ)

యంతరిక్షంబున యంత్ర[1] కాకంబు
సంతతచలముగాఁ జక్కఁబన్నించి,
కోదండహస్తులఁ గురుకుమారకుల
నాదటరప్పించి యా [2]పక్షిఁజూపి,
తొలుత నజాతశత్రునకిట్లువలికె:
"బలియుఁడ, కంటివే పక్షిశిరంబు?
ననుజులఁగంటివే యాచూపులోన?
ననుఁగానవచ్చునా? నయనాంతవీధి."
ననిన నాతఁడు: 'కంటి నదెపక్షిశిరము!
నినుఁగాననయ్యెడు; నృపులుఁదోచెదరు;
వేయుదునా పక్షి నిలఁగూల?" ననిన,
నాయనకోపించి యప్పుడిట్లనియె:
"నీవేయనేరవు; నీదృష్టిచెదరె;
నావిధంబులువేఱె; యవినీకురావు."
అని ధర్మసుతునని, యయగారితనము
తనరంగనిలిపి గాంధారేయుఁజూచి:
'యీవేమిపొడగాంచితెలిఁగింపు;' మనిన
నావీరుఁడును బల్కె యమసూతియట్ల;
భీమునడిగిన నట్లభీముండుచెప్పె;
నామాడ్కి నందఱనడిగి ద్రోణుండు
కడపట నర్జునుఁ గార్ముకకుశలు
నడిగిన, నతఁడు లక్ష్యముచక్కఁజూచి:
'పూని పక్షిశిరంబుపొడగంటిఁ; గాని,
యేను నీచెప్పినవేమియుఁ గాన;
నేసెదఁ జూడుఁడీ యీపక్షి." ననుచు
భాసురజవమొప్ప బాణంబువిడిచి,

---

1. కోరంబు. 2. పేశ. (మూ)

చపలచిత్తమువోలెఁ జంచలంబైన
కపటకాకముతల ఖండించుటయును,
వాసవిఁబొగడ, నశ్వత్థామ మొగము
వీసమంతై తోఁచ విలుకాండ్రుచూడ.
తోరంపుసిగ్గుతో దుర్యోధనుండు
భూరిరాత్రుల నిద్రఁబోవకయుండె.
శరగురుం డెంతయు సంతోషమంది :
" సరిలేరు వింటికి జగమందునీకు ;
నచలితదృష్టియు, నలవును, వెరవు
నుచితంబులై నీకునొగిఁజెల్లు ;" ననుచు
నాచార్యుఁడర్జును హస్తకౌశలము
చూచి వేడుకనిచ్చె సునిశితాస్త్రములు.
తక్కినవారికిఁ దగినచందములఁ
గ్రక్కున విలువిద్య గఱపియున్నంత,
ధృతరాష్ట్ర గాంగేయ కృప సోమదత్తు
లతిమోద మొందంగ నక్కుమారకులు
శరగురుచేఁగన్న శస్త్రాస్త్రవిద్య
కరమద్భుతంబుగాఁ గడిమిఁజూపుటయు,
రాజశేఖరులెల్ల రమణమైఁదన్నుఁ
బూజింప నెంతయుఁబూజ్యుఁడై, గురుఁడు
వెండియు నొకనాఁడు విపులదోర్దండ
చండిమ చూతముసరసిలోననుచు
మకరంబులుండెడుమడుఁగునకేఁగి,
సకలశిష్యులుచూడ జలముచొచ్చుటయు,
నొకమహాగ్రాహంబు ఒడిసి పెందొడను
బ్రకటితదంష్ట్రలఁ [1] బట్టి, యూపట్టు

1. బట్టబట్టుటయు. (మూ)

విడువకయుండిన, విడిపించుకొనఁగఁ
గడునేర్చియును శిష్యగణముతోనపుడు
'విడిపింపుఁడోదీని వెరవుతో!' ననిన
విడిపింపనేరక వివశులై వారు
నేయఁగానెట్లొకో యాతనికనుచు
నాయనువెఱుఁగక యుందఱువీఁగి
యున్నచో, నర్జునుండొక మేటిరథము
పన్ని సూతుఁడు తేరఁ బటుగతినెక్కి,
శరచాప ముద్గర శక్తి వజ్రాది
పరశు తోమర ఖడ్గ పట్టిస ప్రముఖ
వివిధాయుధంబులు వెస సంతరించి
యవిరళగతిరాఁగ నతని వీక్షించి:
"వగతులిచ్చుటలేరు పన్నిపోరాడ
మగఁటిమిమెఱయ; నీమకరికిం తేల
తనకునుద్ధతి!" యనుధార్తరాష్ట్రులను
గనుఁగొని పార్థుండు కడఁకనిట్లనియె:
"శరగురుండల్పుండె! చర్చింపమనకు;
భరమున నాతనిఁబట్టినమొసలి
యలఁతులఁదీఱునే! యనువులఁగాక!
వలయునిన్నియు". నని వాసవాత్మజుఁడు
వెసఁజేరి గురునకు వినయంబుతోడ
'మొసలిమిమ్మెచ్చోటముట్టెనో!' యనఁగ,
శోకాతురత్వంబు చొప్పడునట్లు
ప్రకటంబుగ గురుప్రవరుఁడిట్లనియె:
"మకరి పెండోడవట్టి మడుఁగులోపలికిఁ
జెకలించుకొనిపోవఁ జెనఁగుచున్నదియు;
పదములుధరనూఁది, పదిలమేమఱక
యుదకమధ్యంబున నుండితి నింత;

అలయుడునీటిలో నమ్మొటి మొసలి;
యలంత మాకడ రెడునటమున్న నీవు
విడిపింపు". మనుటయు విప్వచ్చు డదరి,
కడునుగ్రచాపంబు గడంకమ్రోయించి
పటుతీవ్రసాయకపంచకంబునను
దటుకున మకరంబుదవడలు ఛించి,
విడువనిమకరంబు వెసఁజించి, యుభయు
విడిపించినట్టి శ్రీవిష్ణువో యనఁగ
విడిపింప, రావాలుచే విడివడ్డచంద్రు
వడువున విడివడివచ్చి ద్రోణుండు
'పాంచాలపతి పట్టువడు వీని' కనుచు
నంచితసంతోషుఁడై యుండెననుచు
జనమేజయునకు వైశంపాయనుండు
వినిపించె"; నని చెప్ప, వెండియు వారు
'అనఘాత్మ, తరువాతనైనవృత్తాంత
మనువొందఁజెప్పవే!' యని వేఁడుటయును,
బంచమవేద ప్రబంధైకనాథ,
పంచాక్షరీమంత్ర పావనమూర్తి,
శాస్త్ర పురాణార్థ సార వివేక,
శస్త్రఖండిత శత్రుసైన్య ప్రపంచ,
సతతచాపాలంబ, సత్కీర్తిబింబ,
మతి ధైర్య నిర్జితామరమంత్రివర్య,
నుతధర్మ, నీకు మనోరథావాప్తి.
ఇది సదాశివభక్త హితగుణాసక్త
సదయుస్వరూప కాశ్యపగోత్రదీప
శ్రుతిపాత్ర వల్లభసూరిసత్పుత్ర
మతిమద్విధేయ తిమ్మయనామధేయ
రచితాదిపర్వ నిర్మలకథయందు
నుచితమై యాశ్వాస మొప్పె నాల్గవది.

పంచమాశ్వాసము

శ్రీరామవిఖ్యాత, చిరతరోల్లాస,
నారీనుతక్రీడ, నరసయచోడ,
తక్కక కర్ణావతారుండవనఁగ
దిక్కులవెలయు మంత్రీ, చిత్తగింపు ;
అక్కథకుఁడు శౌనకాదిసన్మునుల
కక్కథాసూత్ర మిట్లని చెప్పఁదొడఁగె.

ధనుర్విద్యాప్రదర్శనము

కురుకుమారులకెల్ల కోదండవిద్య
గురుఁడిచ్చి, యొకనాఁడు కొలువులోపలను
అంబికేయునిఁబల్కు : " ననఘాత్మ, నీవు
[1] సంబంధియుతుఁడవై సభ్యులఁగూడి
నీకుమారులకేను నేర్పినవిద్య
ప్రాకటలీల నొప్పనగొందుగాక.
తజ్ఞులువీక్షించి తగుననన్గాఁక
విజ్ఞానిననరాదు విద్య నెవ్వరికి.
శరములుదూలింప సంధించునపుడు
గరిడివి స్తీర్ణంబుగాకున్నఁ గాదు.
[2] వాస్తుశాస్త్రజ్ఞులు వసుమతీసురులు
విస్తరింపుదురొప్ప విభుఁడ, యాస్థలము ;
పేర్చి భేతాళునిపీఠంబు తొలుతఁ
దీర్చి యావేల్పుఁ బ్రతిష్ఠింపవలయు ;

1. సంబుద్ధి. 2. వస్తు. (మూ)

శకునవేదుల శిల్పశాస్త్రకోవిదులఁ
బ్రకటించి విశ్వకర్మలఁ గూర్పవలయుఁ;
బవడంపుఁబోదెలుఁ బసిఁడికంబములు
నవరత్నవేదులు నవ్యపీఠములు
బచ్చనగోడలుఁ బట్టుమేల్కట్లుఁ
బచ్చతోరణములకప్పు బాగుగావలయు;
నరనాథ, లగ్ననిర్ణయము సేయింపు;
కరిపురంబెల్ల సింగారింపఁ బంపు;
నృపపుంగవులనెల్ల నెమ్మిరప్పింపు."
అనుటయు, ధృతరాష్ట్రుఁడట్లకాకనుచు,
ఘనునంపెఁ బురము సింగారింప విదురు.
అంత, నవ్విదురునియాజ్ఞాక్రమమున
వింతగాఁ బౌరులు వేడ్కనప్పురిని
బసిఁడిమేడలయిండ్లు పసనారఁ దోమి,
వెస వెండిమేడలు వేగఁబుల్గడిగి,
సున్నంపుమేడలు సొంపురాఁబూసి,
క్రన్నన భువనేశ్వరములు భూషించి,
మాడుగులట్టళ్లుమణికవాటములుఁ
గ్రీడాగృహములు మిక్కిలి మెఱుఁగువెట్టి,
ముత్తెంపుగోపురంబులు ధవళించి,
క్రొత్తగా బంగారుకుండలెక్కించి,
మిసిమియుప్పరిగల మీఁదికోణములఁ
బసిఁడికోలలుపాఁతి పడగలుగట్టి,
గోడలమొదలఁ గుంకుమమప్పళించి,
వాడలఁ గస్తూరి వాసిల్లనలికి,
రంగైన బహునవరత్నముల్ మెఱయ
ముంగిళ్ల ముత్యాలముగ్గులు దీర్చి,

ఫల పుష్ప పల్లవ ప్రతతు[1]లయ్యెడల
నలువొప్ప బహుతోరణంబులు గట్టి,
ముంబైన సోపానములనీడ చూచు
డంబులుగల కల్వడంబులుగట్టి,
కడపట నుదయభాస్కరము గావించి,
కొడిగల రత్నపుఁగుచ్చులు గట్టి,
దీపించునమరావతికి బొమ్మవెట్టు
నీపురియనితోప నెల్లసౌధములఁ
గాంతులుదైవాఱఁ గనకపుత్రికల
వింతవారలుచూచి వెఱఁగంద నిల్పి,
రోలి సోరణగండ్ల నువిదలుచూడఁ
నీలిమపర్వెనో నెఱి నిట్లనంగఁ
బరిమళబహుళ ధూపంబు లెల్లెడలఁ
బరఁగించి, రత్నదీపము[2]లోలినిలిపి,
మారుబాణములకు మాఱుబాణములఁ
జేరినజనులు వీక్షింపనీ నేఁడు
అని విస్తరించినయట్లు సౌభాగ్య
మొనయఁ బురస్త్రీలనెల్లఁగై సేసి
యున్నంత, గరిడియు నూరితూర్పునకు
నన్నిసౌభాగ్యాల నాయితమయ్యె.
పిలువఁబంచినరాజబృందంబువచ్చె ;
నెలమిఁగూడిరిలోకు లిలయీననఁగ.
విదురుఁ డత్తెఱఁగెల్ల విభునితోఁజెప్ప,
ముదమంది యారాజు ముత్యాలరథము
నెక్కుచుఁ దనయులనెల్ల రావించి,
తక్కక గురుని నెంతయుఁబిలిపించి,

1. ల్లుయొడల. 2. లలోనిలిపి. (మూ)

‘యింతులు పల్లకులెక్కుఁడం’ డనుచుఁ
గుంతీసమేతులై కొలిచిరాఁ బనిచి,
గాంగేయ కృపులాదిగాఁగల దొరల
సంగరసన్నద్ధ సకలసైన్యముల
రాఁబంచి, బహుళతోరణరాజవీథిఁ
బూఁబోఁడులక్షతంబులు చల్లఁ గదిసి,
సంగడి విదురసంజయు లెల్ల తెలుఁగు
నింగితవేదులై యెఱిఁగింపుచుండ,
నడరి కృష్ణునికుక్షి నబ్జజాండములు
వెడలినగరిమతో వెస నూరు వెడలి,
సిద్ధాంతనిపుణులు చేపట్టియున్న
శుద్ధలగ్నంబునఁ జొచ్చిరగ్గరిడిఁ;
జొచ్చి సేనల నొక్కచో నుండఁబనిచి,
[1] యిచ్చమై రాజులకిమ్ములిప్పించి,
గాంధారియును దానుఁ గనకపీఠమున
బంధుకోటులు గొల్వఁ బసమీఱియుండె.
అప్పుడు బుధునితో నలరారుచంద్రు
చొప్పున ద్రోణుండు సుతునితో నిలిచి,
‘ధనువున మెఱయుఁగదా గురుండెపుడు’
ననుచు నక్షత్రజ్ఞులాడ విల్లాల్చి,
‘రామాస్త్రములుగాన రాజవైరమున
నేమి సేయునొ రాజు [2] లిందఱు! ననుచుఁ
దొనల మోములు దూర్చి తొలఁగింతు’ రనఁగ
వెనుకమాటున నస్త్రవితతి ధరించి,
వెనుకొని శిష్యులు విలు కోల జోడు
దొన బొమిడిక పూని తోరమై నిలువ,

1. ఇచ్ఛలడగురాజులకిమ్ము లిప్పించి. 2. లిద్దఱు. (మూ)

నుర్వీశ్వరునిఁ దోఁడియోధులఁ బలికెః
"సర్వజ్ఞులిందఱు సభఁగూడినారు ;
వింటికి హరియొండె విశ్వేశుఁడొండెఁ
దొంటిరాఘవుఁడొండె దుర్గ తానొండె
నేతురు ; రెండొకనికి నేర్తునన రాదు ;
బ్రాతిగా నట్లయ్యుఁ, బతిసోదరసుతఁ
గురుకుమారకులకుఁ గొంతచెప్పితిని ;
బరికింపు." డని చెప్పి పాయుచ్చినను,
ఆచార్యులకు మ్రొక్కి యాకుమారకులు
వే చాపములుపూని వేడ్క మ్రోయించి
కనుచూపుమేరలక్ష్యము లేయువారుఁ,
గనరానిసూక్ష్మలక్ష్యము లేయువారు,
వెనుక ముందఱ నొక్కవిధములక్ష్యములు
గనుఁగొని తూసియు నొక్కట నేయువారుఁ,
దునిసి లక్ష్యంబు తోఁదొలఁగుచోఁ దునుక
గనుఁగొని చూర్ణంబుగా నేయువారు,
ధరకమ్ము [1] నాడికాత్రయమునఁగాని
తిరిగిరాకుండ సద్దివి నేయువారు,
తగ్గక శరము పాతాళలోకంబు
దగ్గఱ ధరణిగాఁడఁగ నేయువారు,
గుఱిగొని తీగెలాగునఁ బిఁజెఁపింజె
గఱవఁ గోలలు నిడుపుగా నేయువారు,
నలుగుననొకట నైదారులక్ష్యములు
బలిమి నొక్కటఁ ద్రెవ్వఁబడ నేయువారు,
నొండొరుఁదలపడి యుద్ధంబు సేయు-
పాండిత్య మెంతయుఁ బ్రకటించువారు,

1. నాడెగా. (మా)

ముసల కుంత ప్రాస ముద్గర చక్ర (?)
అసి శూల హాలముల హావణించువారు,
గ్రక్కున రథ తురంగమ వాహనముల
నెక్కి యుద్ధాటోప మిలఁ జూపువారు,
మఱియుఁ బెక్కనువుల మనుజేంద్రసుతులు
నెఱి విద్యచూపుచో నేలగ్రక్కదలె;
నాదిత్యరుచి మాసె నస్త్రదీధితుల;
భేదిల్లె దిశలు గంభీర[1] నాగముల.
అప్పుడు తమలోనియాగ్రహాటోప
ముప్పొంగి భీమదుర్యోధనుల్ గదిసి,
రొక్కటగదలెత్తి యురుచారుయాఢి
సక్కనకాద్రివింధ్యములునా నొప్పి,
లోఁగకవ్రేసి, వ్రేటులుదప్పఁగ్రుంగి,
వీఁగియుఁ గడిమిమై వెండియుఁగదిసి,
యుర్విపై గదలూఁది రొండొరుఁజూచి,
పూర్వసీమలుమాని పూవుమైఁజొచ్చి,
వ్రేటు వ్రేటునకంటు వ్రేఁకగావ్రేయ
వ్రేటుకందువులకు వేవేగఁ దొలఁగి,
గదలు వేమొగమునఁ గదియఁద్రిప్పియును,
అదిరొండలేక వ్రేయక లాసిలాసి,
యాయస్త్రఘట్టన లగ్నులనీన
మాయపుఁద్రొక్కులు మహిఁగదలింప
నీనునఁబెనఁగుచో, నెఱఁగి పట్టించి
యాసమయంబున నాచార్యుఁడనియె:

అర్జును నస్త్రవిద్యాకౌశలము

"ఇంక నాప్రియశిష్యుఁ డింద్రనందనునిఁ
గొంకకచూడుఁడీ కోదండమునను!

1, నాసముల. (మూ)

'పాంచాలుఁదెత్తు నీపగదీర్తు' ననిన
సంచితపుణ్యుఁ డీసత్యసంధుండు ;
కారణంబున శిష్యకోటినొండెఁగాని,
ఘోరాస్త్రవిద్య నాకొలఁది[1] వాఁడితఁడు.'
అనిచూపి నిలిపిన, నయ్యర్జునుండు
ధనువుతోడ నెపుట్టఁ దల్లికి ననఁగ,
నిరుగేల విలుగ్రాల, నిషుపరంపరలు
తొలఁగించు నుప్పొంగుతోయధివోలె.
బాణపంజరములు బాణవర్షములు
బాణవేణికలేయుబాగునుజూప,
'నెంతటఁబెట్టునో యీబాణమహిమ
కొంతవారింపఁడో! గురుఁ' డనుచు
సభికులు వెఱపు నాశ్చర్యంబునొంద,
నభినవంబుగఁ బార్థుఁడంత వెండియును
మిక్కిలిరొండచే మేదినిగమర,
నొక్కటఁ బెక్కుసూర్యులఁ బొడిపించి,
పెలుచఁ గార్కొని వృష్టి పెద్దగా నుఱుము
జలదాస్త్రమేసి యాసంభ్రమంబుడిపి,
యేయూఁతనిలువక యిలసంచలింప
వాయుబాణంబేసి వానవిప్పించి,
గరళధూమంబు లాకసమున నిండ
నురగాస్త్రమేసి యాయుబ్బు విప్పించి,
యురుతర పక్షవాయువు లుప్పతిల్ల
గరుడాస్త్రమేసి యాగర్వంబునణఁచె.
దివ్యాస్త్రమహిమ లిత్తెఱఁగున మఱియు
నవ్యంబుగాఁజూపె నరులచూడ్కులకు.

---

1. గాఁడితఁడు. (మూ)

కడుసూత్రకుండగు ; ఘనుఁడగుఁ ; గానఁ
బడ [1] కుంటు ; సంతనేర్పును నెల్లయెడల ;
భూమిలోనణఁగు ; సభోవీథిఁదోఁచు
సామాదిబహు వేదసమ్మితుండగుచు.
సాయకమహిమ నీచందమౌనరునిఁ
గోయనిపొగడిరి కొలువువారెల్ల.
కదిసి గాంధారికి గాంధారిపతికి
విదుర [2] సంజయులంతవినిపించిరెలుఁగ.
ఇంద్రాదులకురానిహృదయానురాగ
మింద్రసుతునకుఁగల్గె నిలనెల్లఁ బొగడ.
అప్పుడు, ప్రళయకాలాభ్రనిర్ఘోష
ముప్పొంగ రాధేయుఁడొగినుల్లచలిచి,
యాసభాస్థలి నక్కడక్కడపలిచి
తాసరిల్లకనిల్చి యుగ్రగర్వమున
నుర్వీశ్వరులఁబల్కు : " నోహో ! యితండు
సర్వాధికుఁడా ! యింతసన్నుతించెదరు !
దీనిఁజెప్పఁగనేల ! దివ్యాస్త్రమహిమ
యేనును నొక్కింత యెఱిఁగియుండుదును. "
అనివిల్లుమోపెట్టి యర్జునుకంటె
ననువొప్ప వివిధసాయకవిద్యచూపి,
తనపెద్దకొడుకని తలఁపులోఁగుంతి
యనురాగపరిపూర్తిమైఁ జూచుచుండఁ :
" గర్ణుండనేను భార్గవునిశిష్యుండ ;
నిర్ణయింపుఁడు విద్యనేర్తునోలేదొ !
అయ్యర్జునుని బలునసఘునితోడి
కయ్యంబుగోరి యీకడకువచ్చితిని ;

1. కుండనంతనేర్పడ. 2. సంజయులకు వినిపించిరెరింగి. (మూ)

ఇందఱుఁజూడంగ నిపుడు గావలయు ;
సందుచేకొని పోకు చాపహస్తుండ !
ఎదుట నెవ్వఁడు లేక యేయుట యొప్పె ;
నిదె యింక నన్నియు నెదిరించినాఁడ."
అనుడు, నర్జునుఁ డాత్మ నతిసిగ్గుగొనక
మునివ్రేల సాయకముఖము నంటి పలికె :
"పిలువక సరి యిట్లు బిరుదవై వచ్చి
పలికెదు ; నీకెట్టి పౌరుషంబందు !
ఎవ్వఁడవని నీకు నిత్తుఁగయ్యంబు !
నివ్వెఱఁగయ్యెడు నీగర్వమునకు !
బుధుఁడైన గర్వంబుఁ బొరయఁడు విద్య ;
నధముండు గర్వించు నల్పవిద్యలను ;
పగయును మైత్రియు బంధుకార్యంబుఁ
దగువానితోడఁగదా ! సేయవలయు."
ననినఁ గర్ణుఁడు పల్కు : "నస్త్రంబుగలిగి
నినువోలె మత్తనై నేరముపలుక ;
ఘోరాస్త్రజిహ్వఁబల్కుదు ; మాంసజిహ్వఁ
గూరిమిఁ గోసరినఁ గోనఁడు కర్ణుండు ;
ఎవ్వఁడనైతి నేనేమి ! ర." మ్మనుచుఁ

కర్ణార్జునుల ద్వంద్వయుద్ధము

గవ్వడిపై మేఘకాండ మేయుటయు,
ముడివడ బెడఁగైన మొగిళులనడుమఁ
గొడుకుఁగానక తల్లి కుంతి మూర్ఛిల్లి
త్రెళ్లిన, విదురుండు దెలిపె ; నాలోన
ఝల్లన నా మేఘసంఘంబు వివ్వ
వాయుబాణంబేసి, వానిపై నరుఁడు
సాయకంబులు గొన్ని సంధించునంత,

నడచొచ్చి గురుఁడు [1] దేవేంద్రజాశరము
లుడిపి, కర్ణునిఁజూచి యుగ్రుఁడై పలికె :
" ఆచార్యులముగాన, నాజిధర్మములు
వేచూపి తెలపడవిడుతుము నిన్ను ;
తక్కువవానితో ద్వంద్వయుద్ధంబు
స్రుక్కక సేయనిచ్చుట దోస ; మధికుఁ
డీనృపాలకుఁ డర్హుఁ, డిందువంశ్యుండు,
సూనుండు పాండురాజునకుఁ గుంతికిని ;
నెఱయ నీగోత్రంబు, నీతల్లిఁదండ్రి
నెఱిఁగింపు ; [2] దొరవైన నితఁడుపోరెడిని.
ఎచ్చట నస్త్రంబు లెవ్వానిమొఱఁగి
తెచ్చినాఁడవొ ! నిన్నుఁదెలియరా. " దనినఁ,
దనకుసహాయమై దైవంబుదెచ్చె
ననుచు దుర్యోధనుండచ్చోటుగదలి :
" ఆచార్య, నీకునిట్లనుగంగఁదగునె !
మీచంద మెప్పుడు ; మెచ్చితివీనిఁ ;
గులమడుగఁగనేల ! కూతునిచ్చెదరో !
వలనైనవిద్య యెవ్వానిపాలఁబోవు !
కులజుఁడే పెనువ్రేలుగోసినయొఱుకు !
తలఁపరు పక్షపాతమున నాడెదరు ;
రాజుగాఁడనిగదా ! రణముమాన్పితిరి ;
రాజుఁజేసెదఁ గర్ణు రాజులుమెచ్చ. "
అని వేదపారగులైన బ్రాహ్మణుల
ఘనుఁడు సహస్రసంఖ్యలఁబిలిపించి,
కనకసంపన్నులఁగాఁజేసి, వారి
యనుమతితోఁ గర్ణు నంగభూమికిని

1. దేవేంద్రుని. 2. దొరసిన. (మూ)

బట్టభద్రుని జేసి, పరఁగ నాతనికి
బట్టాంశుకంబులుఁ బసిఁడి [1] యుత్తరిగ
లురుహారములు రాజయోగ్యపీఠములు
హారులు మత్తేభంబు లాతపత్త్రంబు
లిచ్చిన, రాధేయుఁడిచ్చనుప్పొంగి :
"మెచ్చితిరాజేంద్ర, మేలునీప్రియము ;
ఏమైననడుగు నీకిచ్చెద." ననిన
నామహీపతిపల్కె నందఱువినఁగ :
"ఈశ్వరుతోడ యక్షేశుండువోలె
వైశ్వానరునితోడ వాయువువోలెఁ
జంద్రునితోఁ బుష్పచాపుఁడువోలె
నింద్రునితోడ నుపేంద్రుండువోలె
నాతోడ మైత్రి యున్నతిఁజేయు." మనిన
నాతఁ డచ్చోటికి నగ్నిదెప్పించి,
యావేల్పుసాక్షిగా నతనితో మైత్రి
గావించెఁ బాండవకౌరవులెఱుఁగ.
సూతుఁడప్పుడు తనసుతుఁడుకర్ణుండు
బ్రాఁతిగా నంగాధిపతియైనవార్త
విని వచ్చి గరిడిప్రవేశించుటయును,
వినుతి నారాచంబువిడువంగ రాక
ధృతి [2] సూతగోత్ర రాధేయనామములు
పతులెల్లవిన నంగపతి చెప్పుకొనుచు,
నయ్యకుమ్రొక్కె [3] లజ్జానతవదనుఁ
డయ్యున్నఁ, జూచియిట్లనియె భీముండు :
"కాకి కోయిలయని గారాముసేయు
నేకాలముననైన నెఱుఁగరాకున్నె !

1. యుత్తరలు. 2. సూత్ర. 3. లజ్జాయత. (మూ)

ఇల సూతగోత్రుగా నెఱిఁగితి మిత్రుసిఁ ;
గులమేలడాఁగును గోటిచెప్పినను !
తక్క యుండలముఁపైఁ గూర్చున్నయపుడె
....
అంగరాజ్యమునకు నర్హుండె వీఁడు !
సంగతిఁ జనుఁగాక సారథ్యమునకు."
అనుడు దుర్యోధనుం డతనికిట్లనియె :
"తనకన్నగానఁడు ధరణినొక్కకఁడు !
శూరులజన్మంబు, సురలజన్మంబు,
భూరి నదీజన్మములుఁ గాననగునె !
శరవణంబునఁగాదె ! జనియించెగువాఁడు,
శరముకందువఁగాదె ! జనియించెఁగృపుఁడు ;
ఘనకుంభమునఁగాదె ! గలిగె ద్రోణుండు ;
మునినేత్రమునఁగాదె ! మొలిచెఁజంద్రుండు ;
తలఁప మీపుట్టువు తానట్లు చెపుమ !
వలదన్న మానరు వాదంబు త్రోవ."
అనిపలుకనంతలో నరుకండుగ్రుంకె,
ఘన సహస్ర శరదీపికా దీప్తితోడ
గురునకుఁ దండ్రికిఁ గురురాజు మ్రొక్కి,
యరిగెఁ గర్ణుఁడుగొల్వ ననుజులుగొల్వ.
ధృతరాష్ట్రుఁడును రత్నదివ్యాంబరముల
శతసంఖ్యకరుల నాచార్యుఁబూజించి,
యందఱననిచి రథారూఢుఁడగుచు
మందిరంబునకేఁగె మగువయుఁ దాను.
మఱునాఁడు తేపాడి మనుజేంద్రసుతులఁ
దెఱఁగొప్ప నాచార్యతిలకుండుచూచి :

కౌరవులు ద్రుపదునెదిర్చి పరాభూతులగుట.

"గురుదక్షిణార్థమై గూర్చితి మిమ్ము;
నురుకీర్తులార, మాకొసగరె యొకటి!"
అనిన, దుర్యోధనుం: "డనఘ, మీకెద్ది
మనసునకిష్టంబు మము వేడుఁ." డనిన,
దొల్లి యేఁజెప్పితి; ద్రుపదు గర్వాంధుఁ
బ్రల్లదంబులు నన్ను బలికినవానిఁ
బ్రాణంబుతోడనే పట్టితెం." డనిన
ద్రోణాజ్ఞఁ గురుకుమారులు నూటయొకరు
కర్ణుండుతోడుగాఁ గరిరథతురగ
దుర్నివారబలంబుతో నూరువెడలి
మున్నాడినడువ, నిమ్ములఁ బాండుసుతులు
విన్నాణముగ ద్రోణు వెనుక సేవురును
నరదంబులెక్కి సైన్యములతోనడవ,
నరుఁడందు నాచార్యునకుఁ గేలుమొగిచి:
"అనఘ, వీ రేఁగెదరక్కట! తమకు
గొనకొని చిక్కునా కో! ద్రుపదుండు;
మీపూర్వసఖుఁడని మీఁదుచింతింప;
రేపాటిబిరుదులో! [1] యొఱుఁగరు తమ్ముఁ;
దడవరు ధర్మనందనుఁ బెద్దవాని!
నోడువరు భీమసేనునితోడుతోన;
ఆరాజపుర మేమియుగ్రపోరంబె!
వీరలుదిరుగక విలువంప నేను."
అనునంత గథధూళి యాకాశపథము
మానుముట్టఁ, బురము నిమ్ములఁ జుట్టుముట్టి,
కురుకుమారులు కంత [2] కుహారనాదములు
పరఁగింప, నందఱుఁబాటికిఁగొనక,

1. యొఱుంగము. 2. కురవా. (మా)

పులిఁగోలనై చినపోల్కిఁ బాంచాలుఁ
డలిగి కార్ముకభీమమగురథుఁ బెక్కు
భట ఘోట రథ దంతిపంక్తిఁ ద్రోచి వెడలి
పటుభంగిఁ గౌరవబలముపైఁ బడిన,
నీక్షింప భయమయ్యె నిరువాగురణము
నక్షీణసుభటశస్త్రాస్త్రదీధితుల.
తుండంబు లొండొంటితో బిట్టు పెనఁచి
శుండాలములపోరు చోద్యమైయుండె;
[1] జగతీశులర్థిమై జగడింప, గిరులు
తెగి తాఁకినట్లయ్యెఁ దేరులు తాఁకి;
నానాభిధాన బాణంబులు వేయ
వేనామముల విష్ణువిధమైరిభటులు.
అనుపమ శంఖ కాహళ పటహాది
నినదముల్ రథకింకిణీగుణధ్వనులు,
రౌద్రహుంకార పరస్పరాహ్వాన
భద్రేభగర్జిత బాణనాదములు
సతతమైనిగుడఁ, బాంచాలుఁడా వేళ
ధృతరాష్ట్రసుతులపైఁ దేరుదోలించి
గుఱుతింప సరుదైన కోలలు పఱపి,
[2] తఱుచుగా నరులకుఁ దాఁ గానరాక
యదలించి, [3] యందఱననిన్ని దిక్కులకు
నోదిగింపఁ, గురువీరులుగ్రులై కదిసి,
పాంచాలుసేనల బాణవర్షముల
ముంచి, ముగ్గరములు మొగిఁ జిక్కువఱచి,
తోడఁబడఁ గాల్వురఁ ద్రుంచి తూటాడి,
వెడఁగుగాఁ దేరులు పెటిలి పేటాడి,

1. జగతీశమార్థమై. 2. తరచునరిలకు. 3. యన్నిటి. (మూ)

మొత్తమై దంతుల మొత్తి మోటాడి,
మత్తిల్లుహయముల మట్టిమల్లాడి,
కన్నకయ్యంబులు క్రముముతోఁ జేయఁ,
గన్నులఁ [1] గెంపెక్కఁ గాంపిల్యపతియుఁ
దలఁప వశిష్ఠనందనులపైఁ దొల్లి
చలముననలుగు విశ్వామిత్రువోలెఁ
గులిశధారలమించు క్రొవ్వాఁడితూపు
లలవోకనిగుడింప, నందంద వెఱచి,
దిక్కులు తెలియక ధృతినత్తిపోయి
యొక్కలాగునఁ దోవలొయ్యన నెఱిఁగి
పాఱి, రప్పుడు వెంటఁబడి ద్రుపదుండు
పాఱవాతి మెఱుంగుబాణంబులేసి :
" యేలవచ్చితిరి ! మీరేల పాఱెదరు !
చాలునె ! మీకుఁ బాంచాలు నేయుటలు !
ఏచినచేతికి వెయ్యేండ్లటంచు
... ...
యేనోరుపెట్టుక యేయవచ్చితిరి !
... ...
బాసినవగలేదు, పగపట్టలేదు,
... ...
బాలుర మిమ్ముఁ జంపక కాచినాఁడఁ ;
దేలిపొం. " డనవిని దేవేంద్రసూతుఁడు

అర్జునుఁడు ద్రుపదుఁ బట్టితెచ్చుట

రూపించి కురుకుమారులపలాయనము
చాపశిక్షకునకు సంప్రీతిఁ జూపి,

1. కెంపెట్టె. (మా)

కురుకుమారులు కండక్రొవ్వున నతని
గురుదక్షిణార్థమై గొనిపోవఁవచ్చి
తతిఁగొనిపాఱిరి తమచేతఁగాక ;
ఇతఁడునెగ్గులువల్కె ; నిఁక నేనుఁబోదుఁ ;
జవమానసూతి తోడ్పడఁ నాకుఁగలఁడు ;
కవలిదే చక్రరక్షకులున్నవారు ;
అన్న రావలదు ; మీయడుగులఁగొలిచి
యున్న మే." లనపోరె నుర్వీశుఁగూడ.
ఆవిధంబునఁబోయి యతఁడస్త్రచయముల
భూవలయంబుగప్పుచుఁ గూడఁబట్టి :
"నిలునిలు పాంచాల, నీకుఁబోరాదు ;
తలపడు మిదె పాండుతనయులమేలు ;
మాకౌరవులనన్న మాటలవరుస
చేకొని పసలావు సేయర." మ్మనుచు
భానుసమానాస్త్రపటలంబు లేయ,
సేనలతోడ నాక్షితిపతి తిరిగి
పలుతూపులేయంగఁ, బవననందనుఁడు
కలిగెఁగయ్యంబని గదత్రిప్పుకొనుచుఁ
బరవీర ఘన[1] జాను బాహుమధ్యములుఁ,
కరితురగాది కంకాళమధ్యములు
ప్రేసిప్రయ్యలువాప, వీక్షించిద్రుపదుఁ
డోసరింపక వచ్చి యొక్కొక్కకోలఁ
బాండవసేనలఁ బదుల నిర్వదులఁ
జెండుగొట్టినయట్లు క్షితిఁ గూలనేసి,
యీనురథముల కిభచయంబులకు
రా సందులేకుండ రణమధ్యసీమఁ

1. పార. (మా)

బాఱవాతిశరమ్ము పవనజునురము
దూఱ నొక్కటినాటి, ద్రుపదుఁడందంద
సేనాసమేతుఁడై చెదరక యింద్ర-
సూనుపై శరములు చొనుపుచో, నతఁడు :
" నెఱిఁగితిఁ, గర్ణాదులితనికిఁగాక
[1] విఱుగఁటతగు ; వీఁడు వేఁడివిల్కాఁడు.
వాలాయ మింతటివాఁడుగాకున్న,
నేలదమ్మను ద్రోణుఁ డితనినిఁబట్టు !
మేనువంచింపక మేకొనిపెనఁగి
రేనుబట్టుకపోదు నిలఁగీర్తిగలుగ."
అని దివ్యబాణంబులరిఁబోయు, నంత
ధనువు తున్కలుచేసి, తగ ద్రుపదుండు
మెఱుఁగునారసముల మేన నెత్తురులు
వఱదలై పాఱ నావానవినొంచి,
కవలమీఁదఁ బ్రచండకాండంబులేయఁ,
దవిలి వేఱొకవిల్లుదాల్చి యర్జునుఁడు
నెఱి పిడుగులువోలె నిగుడి వక్షంబు
గఱవఁ బుంఖానుపుంఖములు బాణములు
పఱపుచో, నడచొచ్చి పాంచాలుతమ్ముఁ
డతిముఱి సత్యజిత్తనియెడువాఁడు
నరునితోఁదలపడి నానాస్త్రవృష్టి
గురియ, భీముఁడు వానికొనరెట్టవట్టి
పాఱవైచినఁబోయె ; బలమంతవచ్చి
దూఱంగ, నంతలో ద్రుపదభూవిభుఁడు
కోపించి భీముని గోత్రారిసుతునిఁ
జూపుడింపక వజ్రసూటిబాణములఁ

1. విఱిగిపోతగు. (మా)

గప్పి పార్థునివిల్లుఖండించి యార్వ,
నప్పుడుకోపించి యమరేంద్రసుతుండు
ధీనుతగతిఁ దన తేరుపై నుండి
వాని తేరికిదాటి వడి వానిఁదెచ్చి
బిగువుపగ్గంబులఁ బెనఁగొన మిగుల
నొగులఁ బాంచాలు నన్నొగలఁ గట్టి,
శిథిలతఁ బాంచాలసేనలు వాఱ
రథసూతుఁబడఁదన్ని, రథికాలుఁగొలువఁ
గొని తెచ్చి 'గురునకు గురుదక్షిణార్థ'
మని ద్రుపదునిఁజూప, నాతనిఁజూచి:
"అక్కట, ద్రుపదునకా! యిట్టియునికి!
నక్కచిక్కులు చిక్కెనాఁడవిదేమి!
నిరతినన్నెఱుఁగుదా! నీచెలికాని;
నురురాజగర్వ మేయూరికిఁ బోయె!
అంటివి మమునొవ్వ నాఁడు; తత్ఫలముఁ
గంటి; తొంటివి యింకఁగలవె గర్వములు!
పోపొమ్ము కాచితి బుద్ధితో." యనుచుఁ
జాపశిక్షకుఁడు పాంచాలునివిడిచి,
విమతిఁగట్టఁగనిచ్చి వీడుకొల్పుటయుఁ,
జని యూరుచొరక యీశ్వరుఁగూర్చి తపము
నతఁడుసేయఁగఁజొచ్చె; నటపాండురాజ-
సుతులతోఁ గరిపురిచొచ్చెద్రోణుండు.
మఱునాఁడు కృప భీష్మ మంత్రికుమారు
లెఱుఁగ నర్జునుఁజూచి యిట్లనెగురుఁడు:
"చలమునఁ బాంచాలు జయకథాశీలుం
గెలిచిననీకుఁ దక్కెనరాజులెంత!
ఇచ్చిననావిద్య యీడేరె నీకు;
నిచ్చెద! దక్షిణ యింకనాకొకటి?

ఎన్నఁడు రణములో నీవునాకెదురు
పన్నక బహుబాణపటలియేయుచును
దాటుదో! యదినాకుదక్షిణ." యనిన
వాటంపుభక్తి నవ్వాక్యంబునకును
నరుఁడియ్యకొనె ; నంత నరునకుబ్రహ్మ-
శిరము బ్రహ్మాస్త్రంబుఁ జెప్పెద్రోణుండు.
పతి యంత యువరాజపట్టంబు ధర్మ
సుతునకు విదురభీష్ములుమెచ్చ నిచ్చె,
యనుపమ రాజచిహ్నముల నిచ్చుటయు,
జనులాత్మనలర నజాతశత్రుండు
కరి కిటి గిరి శేష కచ్ఛపంబులకు
ధరణిభారముమోవఁ దాను దోడగుచు,
న్యాయమార్గంబున నడపి భూజనుల
శ్రీయు సుభిక్షంబుఁజెందఁజేయుచును,
నలువురుతమ్ములు నాలుగుదిశలు
బలిమిసాధించి కప్పంబులుదేర,
ధన ధాన్య పశు వాజి దంతులు నగర
మున నాఁటిలెక్కకు ముమ్మరింపంగ,
నానినవేడ్క సేనానిపట్టంబు
పూనినట్టిగుహుండువోలెఁ బెంపొంది,
యేకశాసనముగా నిలయేలునతని
యాకాంతి, యాశాంతి, యామూర్తి చూడఁ
జాలక, శకుని దుశ్శాసనుఁ గర్ణు
నాలోనఁగూర్చి యిట్లనియె రారాజు :
"రాజెఱుంగఁడు ; యువరాజ్యంబుధర్మ
రాజునకొసగె నుర్వర హెచ్చువొంద ;
మేలునఁ బగవారి మెఱయించుకెల్లఁ
పాలుపోయుటగాదె పాముకూనలకు !

సహజప్రతాపుఁడజాతశత్రుండు
మహి నింతవాఁడైన మన కేమిగలదు!
వలదని నృపునకు వారింపరాదు;
కలదె! యింకను బాయఁ గక్ష నా." కనుచు
ఘననీతిగణ్యుని గణికుఁడన్వానిఁ
దనమంత్రి గాంధారితనయుఁడీక్షింప,
నింగితంబామంత్రి యెఱిఁగి కుమార
పుంగవునకు నిట్లుబుద్ధియేర్పఱచె:

గణికునుపదేశము

"ఓనాథ, వినుము దండోపాయనియతిఁ
గాని భూప్రజ రాజుఁగైకొనరెపుడు;
తగిన [1] దండముచాలు ధాత్రికైననఁ;
దగనిదండముచెల్లుఁ దనవారిచోటఁ;
దనవారివలెనుండి దాయలై చంపు
జనుల శోధింపని జననాథుఁడేల!
తన కెవ్వ రెంతమంతనము చెప్పినను,
దనబుద్ధిలోఁగాని తానుండవలదు;
ప్రజలు మూఁకలుగట్టి బహుభాషలాడ
నిజము నిక్కముసేయ నృపునకుఁగాదు;
తనయాన మొకనితోఁ దలపోయవలదు;
... ...
అరులువచ్చినదాఁక నగులకుఁదాను
... ...
పనివడి ప్రియములు పాటింపవలయు;
దార కుమార సోదరులాదిగాఁగ
వారువీరనక యెవ్వరినమ్మవలదు;

1. చందము. (మూ)

పాముచందంబునఁ బగపట్టకున్న,
భూమీశునకు భీతిఁబొందరు నృపులు ;
అరిరాజు శిశువని యాలస్యమొప్ప ;
[1] దరులుచేరువనున్న నటపాపవలయు ;
నమ్మించియైనఁ బుణ్యము వైరిఁజంప ;
నిమ్మాడ్కి నృపనీతి యెఱుఁగు కుమార ! ”
[2] అని పురస్త్రీలకు నాబుద్ధుఁడెట్లు (!)
మునునీతిచెప్పె నామునువునఁజెప్ప,
విని సుయోధనుఁడంత విభు నేకతంబ
కనుఁగొని దైన్యంబుగానరాఁ బలికె :

దుర్యోధనుఁడు తండ్రితో తనమనోదుఃఖము నెఱిఁగించుట

“ పాండుసూనులకేనుభయముందుటెల్ల
మండలేశ్వర, నీవు మదినెఱింగియును,
రమణీయమగు యువరాజపట్టంబు
యమసూతికొసగితి వక్కటా ! తగున !
జ్ఞాననేత్రుఁడవని జగతీశ ! నిన్ను,
సూనులులేరని సురనదీసుతునిఁ
దలపోసి, ధర్మనందనుని రాజ్యమున
నిలిపెదరనివింటి నిక్కమీమాట.
వసుధాప్రజకు మంచివాఁడు గాఁగోరి
పసిఁడివెచ్చముసేయుఁ బార్థుండు మిగుల.
పెద్దవాఁడవునీవు పృథివినీసొమ్ము ;
తద్దయు నాకురాఁదగదె ! మీఁదటను.
నిజముచెప్పెద, వారు నృపతులై యుండఁ
బ్రజలకు నామీఁదఁ బట్టదుచూడ్కి.

1. వరులు. 2. “ అని పురందరునకు బృహస్పతి యెట్లు ” అని వ్రాసెనో !

కావున, నిచ్చోటుకదలించి వారి
వేవేగ ననుపవే! వేఱొక్కరెఱుఁడకు."
అనిన నందనుతోడ నాతఁడిట్లనియె:
"తనయ, ధర్మజుఁ డట్టితలఁపులవాఁడె!
ఏజాడ నీరాజ్యమేలఁ; దేలినను,
రాజు తానగుఁగాని, రాజు నిన్ జేయు.
పాండుఁడు రాజుగాఁ బాటించెనన్ను;
పాండుసూనుఁడు నిన్నుఁ బాటింపకున్న!
వదలి యేనొకవంక వారిఁ బొమ్మనిన
విదురుండు పోనీఁడు వేయేల!" యనినఁ,
గౌరవుండిట్లను: "ఘనరోషవిషము
వారిమానసమందున వర్ధిల్లు నెపుడు;
నీవు పాండుఁడు నుండు నెయ్యంబుగాదు;
గావున వెడలింపఁ గాదన రోరులు.
వదలఁడు నన్ను నశ్వత్థామ హితుఁడు;
తుదముట్ట విడువఁడు ద్రోణుఁడాసుతుని;
నయ్యిరువురవాఁడు నగుఁ గృపాచార్యుఁ;
డియ్యెడ విదురునకేలావు గలదు!
ఏకభావుఁడు భీష్ముఁ డిందును నందు;
నేకార్య మనువుగా దీలోన మనకు.
కలదు గంగాతీరకాననాంతమున
వలనొప్పు వారణావతమనుపురము;
ఈశ్వరస్థాన మనేకభోగైక
శాశ్వతం బచ్చోట సౌఖ్యంబుగలదు;
గడిరాజ్యమది శత్రుగణము రాయిడి!
నడరైనచో వీరినిడుము మే." లనిన
నోడఁబడి, యాంబికేయుఁడు పాపములకు
నోడిగట్టుకొని, వారినొక్కనాఁ డంతఁ

పాండవుల వారణావతగమనము

ప్రియపూర్వకంబుగాఁ బిలిచి యిట్లనియె :
" నయనిధులార, రామానందనులార,
రెండుతావుల మిమ్మునుని చెద ; నందుఁ
బొందు కుంతియు మీరు బుద్ధినొండనక.
గంగానదీ తుంగకల్లోల సుభగ
సంగతి నీశ్వరస్థానమైయున్న
వారణావతపుర వరము చేకొనుఁడు ;
వైరులువచ్చుత్రోవకు నడ్డ [1] మగుఁడు ;
మఱి యుత్సవముల బ్రాహ్మణభోజనములఁ
గఱకంఠుఁబూజింపఁగలుగు మీకచట. "
అనవుడు ధర్మరాజవుఁగాక యనుచు
వినయంబుతోడ నవ్విభునకు మ్రొక్కి,
గాంధారిపాదపంకజముల కెఱఁగి,
బాంధవులకుఁజెప్పి పయనమానంతఁ,
బోయెదరని యాత్మఁబొంగియు వారి
నాయూరఁదెగటార్ప ననువుచింతించి,
యదయుఁ బురోచనుండనుశిల్పకారు
ముదమొప్పఁబిలిపించి మొదలికారవుఁడు
రౌద్ర దారిద్ర్య నిద్రా ముద్రనణఁచు
భద్రకాంచనమిచ్చి, పసిఁడి తేరిచ్చి :
" రుచివిరోచన, రామపురోచన, నిన్ను
నుచితకార్యమున నియోగింపవలసె ;
వారణావతమున వసియింపఁగోరి,
వారె పాండవు లటవచ్చుచున్నారు ;
పొందుగా మున్నాడిపోయి వేవేగ
నందు లాక్షాగృహమాయిత్తపఱుపు ;

---

1. మనుచు. (మా)

మఱియు నాయుధశాల కపరభాగమున
మృదుచతురస్రమై మెచ్చుగా వలయు.
ఆవాసమునఁగాని యచట వేఱొక్క-
యావాసమునఁ బార్థులమరంగఁజొచ్చి
యొంటిమై నిద్రింప, నొకనాఁటి రాత్రి
మంటలుదగిలించి మడియింపు వారి.
ఇంతచేసిన, నాకు నేకభోగముగఁ
జింతింప రాజ్యమిచ్చిన వాఁడవగుదు."
వనిన నింద్రార్థమై వారునిఁగలంపఁ
బనిఁబూని చను పంచబాణుంబునోలె
వాఁడేఁగి, వారణావతమున నున్న
పోఁడిగాఁ గర్పూరమును సజ్జరసము
లక్క మైనంబుఁ దైలముఁ దట్టుఁ బునుఁగుఁ
దక్కోలమును హరిదళము నాజ్యంబు
గుగ్గులుధూళియుఁ గ్రొత్తకస్తూరి
యొగ్గినమంటితో నొయ్యనఁగలిపి,
మొదిపి గోడలువెట్టి మిద్దియిల్ పన్ని,
మృదువుగా సున్నపుమెయిపూఁత పూసి,
తెల్లంబుగా మృత్యుదేవతవంట-
యిల్లో! [1] పావకునకు నిడిన సంజుండో!
యన నస్త్రశాలకు నపరభాగమునఁ
బనివడి వాఁడట్లుపన్నుచునుండె.
అట పాండవులు రమ్యమైన లగ్నమునఁ
బటుతర చతురంగబలములు గొలువఁ,
గుంతిఁదోడ్కొని బంధుకోటులనిలిపి,
యంతట దుర్యోధనాదులననిపి,

1. పావకునకునిడియను జంగరియు. (మూ)

సంతోషమున నాత్మసఖుల వీడ్కొలిపి,
యెంతయు వేడుక యిగురొత్త నృపుడు
గురు భీష్మ కృపులకు గురుభక్తి మ్రొక్కి,
పరఁగినబ్రాహ్మణప్రతతికి నెఱఁగి,
యాయుధచాపులై యరదంబులెక్కి,
పౌరుల బహుదీనభాషలు వినుచు,
'నదరి యీపురలక్ష్మియయిదు ప్రాణములు
వెడలెఁబో' మ్మనితోఁప వెసనూరువెడలి,
యీసునఁ గురుపతి యిలఁబొగడించు
వాసన వారణావతము మేలనియుఁ
దగఁ దండ్రియాజ్ఞగదా యిది! యనియుఁ
బొగులక తెగువమైఁ బోవుచున్నడను,
గొంతదవ్వుల వీడుకొను వేళ విదురుఁ
డంతకసుతుఁజేరి యుల్లసంబలికె :
"పనిలేనిపని మిమ్ముఁ బతి తొలంగించె ;
ననుమానములకెల్ల నాలయం బిదియు ;
నచ్చటి శస్త్రవిషాగ్నిబాధలకు
హెచ్చరికలుగల్గి యీరుండవలయు ;
బలవంతులని మిమ్ముఁ బరిమార్చుబుద్ధి
మెలఁగుఁగౌరవుఁ ; డదిమీరుఁగన్నదియె ;
యేనును వారి[1] సంచెఱిఁగి, మీకడకుఁ
బూని యొక్కొకదూతఁబుత్తెంతు." ననుచుఁ
జెప్పి కుంతికిమ్రొక్కి, చింతాభరంబు
గప్పినమనసుతోఁ గ్రమ్మఱవచ్చె.
పదియాఱు పదియేను బదునాల్గు మఱియుఁ
బదుమూఁడునగునేండ్ల ప్రాయంబునాఁడు

1. సెంచెఱిఁగి. (పూ)

వరుస ధర్మజ భీమ వాసవి యములు
కరిపురిఁ జొచ్చి యక్కరిపురిలోనఁ
గౌరవులును దాముఁ గలిసి వర్తింప,
వారక పదుమూఁడువర్షంబులయ్యె.
అవిగూడ నవిగూడ నైనప్రాయముల
భువి వారణావతపురిఁ జేరఁబోయి,
పురముశృంగారంబుఁ బురవిభవంబుఁ
బురపురంధ్రులు చల్లు పుష్పాక్షతములు
మెచ్చుచు నచ్చోట, మేటనీశ్వరుల
నిచ్చఁబొంగుచుఁ బౌరులీక్షించి యపుడు :
" దేవమూర్తుల [1] వీరిదృష్టింపఁ గలిగెఁ ;
బావనత్వముఁబొందె భవములు మనకుఁ ;
బట్టణంబిది గాఁగఁ బాండునందనుల
నెట్టనరప్పించె నృపులఁ గానోఁచి ;
తొడఁగి దుర్యోధనుదుర్మంత్రమునకుఁ
గడచివచ్చిరి దివ్యకాయులువీరు."
అనికొనియాడ నొయ్యన రాజవీధిఁ
జనిచని నిజరాజసౌధంబుగదిసి,
కనకరథంబులు ఘనులంతడిగ్గి,
వెనుకవచ్చినసేన విడియ వీడ్కొలిపి,
పుణ్యాహవాచనపూర్వంబుగాఁగఁ
బుణ్యుల విప్రోత్తములఁ బూజచేసి,
మంగళాలంకారమహితంబులైన
బంగారుగృహములఁ బరిపాటివిడిసి,
కడునొప్పు కరిపురికనకసౌధములు
విడిచివచ్చినవంత విడిచిరి కొంత.
అంతఁ బురోచనుఁ డాజతుశాల
యెంతయునేర్పుతోఁజేర్చివచ్చి,

---

1. వారి. (మూ)

ధర్మసూనునకది దర్శింపజేజేయు,
ధర్మజుండదిచొచ్చి తమ్ములుఁ దాను
నిచ్చలుఁ బరమాత్మహృదయంబులోనఁ
జొచ్చినసుఖ మిందుఁజొచ్చినఁ గలిగె.
కదలిన నిది పుష్పకముఁబోలకున్నె !
కదలక యిదిపోలుఁ గనకాద్రిగుహను.
ఈశ్వరునకు నిట్టియిల్లబ్బనేని,
శాశ్వతంబుగ నేల ! శయనించు నొలికి ;
నారాయణున కిట్టినగరబ్బనేని,
నీరధిలో నేల నిద్రింపఁదలఁచు !
కమలజుం డీయిల్లు గానండుగాక,
కమలంబులో నేల ఘనధూళిఁబ్రుంగు !
ఇంతచిత్రపుమేడ లింద్రుండు చూడ,
నంతరిక్షంబున నతఁడేలయుండు !"
అనికొనియాడి, గృహంబున్నయునికి
మనమలరింపక, మఱియొక్కనాఁడు
భీమునకదిచూపి పృథివీశుఁడనియె :
" ఏమొకొచిత్ర ! మీయిల్లున్నయునికి
నామదినమ్మదు నానావిధముల ;
నీమించుపుట్టనే ! యితరమ్మృత్తికల !
తైలాజ్యములతావితఱచు కుడ్యములఁ
బోలింపుచున్నవి ; పొడవెల్ల లక్క ;
కపటంబునకుఁగాని కలుగదీసొబగు ;
విపరీతమునఁగాని వెలయదీయొప్పు ;
ఆగ్నేయదిశనుండునదికారణముగ
నగ్నిభయంబున కర్హమీయిల్లు.
చక్కచూడ్కికిఁ బురోచనుఁడు రోచనుఁడు ;
మక్కువ [1] వీనినమ్మఁగనెట్లువచ్చు !

---

1. వినియమునమ్మంగ. (మా)

విను మిదియునుగాక, విదురుండు మనల
'నసలవిషాస్త్రంబులరయుఁడి' యనియె."
అనినభీముఁడువల్కు: 'నట్లైన వీని
నెనయఁ దాఁగట్టినయింటితోఁ గాల్చి,
కురురాజయత్నంబు కుడిపింత.' మనిన
ధరణీశుఁ: "డదిగాదు; తమకింప రాదు;
ఏమఱకుండుటే యిదినీతి; గాని,
భీమ, యీనీచుఁజంపఁగ నేమిగలదు!
కొన చిదుమఁగనేల! కురురాజు[1] తలఁపు
కనుఁగొంద; మెన్ని మార్గముల రాఁగలఁడొ!
మనము[2] మున్పడఁ, దప్పుమనమీఁద వైచి
మనుజేశునకు వాఁడు మంచివాఁడగును;
హత్తినకర్మాబ్ధి యతివోలె నిందుఁ
జొత్తు; మింతే కాని సుఖకాంక్షవలదు."

విదురుఁడు పాండవులయొద్దకు దూతనంపుట

అని లక్కయింటికి నలవోకఁజనుచు
మనముల వారినమ్మనివారుగానఁ,
బగళుల వేఁటాడి పరఁగ రాత్రులను
మగఁటిమి విలుగోల మఱువకయుండ,
ముప్పదుల్ మూఁడును మూఁడుముప్పదులు
నప్పూరి దివసంబులరిగె వారలకు.
అత్తఱి, విదురాజ్ఞ నాపురంబునకు
నొత్తినవరువుతో నొకదూతవచ్చి,
యేకాంతమున వారినేవురఁ గాంచి:
"ఏకాంతినిధులార, యొకవార్తవినుఁడు;

1. తనకు. 2. మున్పిన. (మూ)

విదురుఁడుపుత్తెంచె వేగఁగానన్ను ;
నిదె నేను ఖనకుఁడ నితరుఁడఁగాను.
దుర్యోధనునియాజ్ఞ దుర్మంత్రమెల్ల
నార్యపూజితుఁడైన యతఁడు మున్నెఱిఁగి,
తెలుపఁబుత్తెంచె నత్తెఱఁగెల్లవినుఁడు.
తలఁచి కృష్ణచతుర్దశినాఁటి రాత్రి (?)
లక్కయింట మహానలప్రయోగమునఁ
జిక్కించి, మిమ్ముహింసించు యత్నంబు
సేయ నంపించె నీశిల్ప [1] కారకుని ;
నాయత్న మితఁడు సేయఁగనున్నవాఁడు.
చల మెవ్వరికి నేల ! 'చచ్చెడియంత
కలగన్నచోట మేల్కను' మనికలదు ;
రం." డనికొనిపోయి, రాత్రి యయ్యింట
గండిగా నొకచోట [2] ఖనకపుంగవుఁడు
విదురుండుచెప్పినవెరవునఁ ద్రవ్వి,
యదియేరుపడకుండ నల్లనఁ గప్పి :
"యనలంబుదగులక యావలవెడలి
చన మీకునిది త్రోవ జనపతులార !"
అని చెప్పి, వాఁడును నయ్యూరనుండఁ,
జనుదెంచెఁ గౌరవసంకేతదినము.
అప్పుడు కుంతి బ్రాహ్మణపురంధ్రులకుఁ
దప్పక దేవతార్థముకుడువఁబెట్టి
వంటలురుచులుగావండించిపెట్ట,
నింట నొయ్యనజారి మిహిరుండుగ్రుంకె.
ఆమెడఁ గుంతికినాప్తురాలైన
బోయత యేవురుపుత్త్రులుఁ దానుఁ

1. కారునకు. 2. ఖనిక. (మూ)

జనవున నప్పురోచనుదూతయయ్యె
[1] మనసీక యుందునెమ్మదినుండుఁగాన,
నడతాఁకి యెడతాఁకి యిప్పటివేగు
మడఁతి వానికి నాఁడు మఱిచెప్పుచుండె,
కుంతియింటనె కూడు కుత్తుకబంటి
వింతగాభుజియించి, వెస నిద్రవోఁడ
జతుశాల (?) కేతెంచి శయ్యపైఁగూలి
మృతిఁబొందినట్లున్న, మేదినీపతులు
తారును భోజనోత్తరవేళ నెలమిఁ
జేరి కుంతికిఁబాదసేవలుచేసి
శయనించి ; రప్పురోచనుఁడు నచ్చోట
శయనించెఁ గలదు నిషాదివేగనుచు.
ధరనట్లుకాదె! నిద్రాపరాయణునిఁ
బరఁగనమ్మినవానిపని మోసపోవు!

లక్క యిల్లు గాల్చుట

అందఱు నిద్రవో, నారాత్రి నిద్ర
పొందనిపవమానపుత్త్రుండు లేచి,
యనలార్చి తెచ్చి యెయ్యెన [2] రవుల్కొలిపి,
మును బురోచనుఁడున్నమూల దగిల్చి,
పోరాకయుండఁ దల్పులుదరికొల్పి,
ధీరుఁడు చిచ్చు మీఁదికిఁబాఱఁజిమ్మి
విదురోపదిష్టభూవివరంబుతెఱచి,
పోదఁడని తనవారి బోధించినదపి,
లాగైన యన్త్రశాలలు దరికొల్పి,
వేగంబె తానును వెడలి, యవ్వార్త

1. మనసీకయుండు. 2. లావు. (మూ)

దూతకు నెఱిఁగించి, ద్రోవ నేమఱక
యాతతగతి గంగనార్వురు దాటి
నడచుచో, నిద్రగానమిఁ జాలపెద్ద
[1] నడికినకుంతి నన్నను దోడివారి
భుజముల నఱకడంబున రెండురెండ్ల
గజలీల భీముఁడొక్కటధరియించి,
యుపపర్వతములతో నొకకొండవోలె
నుపపర్వతములెల్ల నురలఁద్రొక్కుచును,
గమనవేగంబునఁ గాళ్లఁబెనంగు
ద్రుమములు లతలును [2] దుమ్ముగా నడఁచె.
సురభిధూమంబులు సురవిమానముల
బెరయ వహ్నియుఁగాల్చెఁ బెరిగియయ్యిండ్ల.
ఏవురుసుతులతో నిటనిషాదియును,
నావేశ్మకారుండు నయ్యింటిలోనఁ
బావకశిఖలతో భస్మమైపడిన,
వేవేగఁ [3] బౌరులవ్విధమునీక్షించి :
"కుంతియు నేవురుకొడుకులుఁ గాలి;
రంతంత నివెచూడుఁ డాఱుకుప్పలును ;
జనలేక యిదె పురోచనుఁడునుగాలెఁ ;
దనకుచ్చితం బేలతనుఁగాల్పకుండు !
నేమనిమొఱఁగింత మిదికరిపురికి !
నేమనిపలవింత మిమ్మహాత్ములకు!"
అనియేడ్చుచో, దూత యందఱఁగూడి
పనవ వచ్చినయట్లు భస్మంబుచొచ్చి,
వదలక యాబిలద్వారంబుఁగప్పి,
విదురునకావార్త వినిపించెఁ బోయి.

1. నడుకున. 2. ద్రుమములుగా. 3. పౌరులువేగ. (పూ)

ఆవెనక పౌరజనావలి దూత
పావకవార్త చెప్పఁగ, విని విభుఁడు
కులిశంబు తాఁకునఁ గుధరంబుగూలు
బలువున ధాత్రిపైఁబడి మూర్ఛనొంది,
ధృతిగలవిదురుండు తెలుపఁగాఁ దెలిసి,
సుతులకు వాపోయె సురలెల్లనవ్వ-
అప్పుడు కృపభీష్ము లాచార్యముఖ్యు,
లప్పురిఁగలవార, లచ్చటిభటులు,
నంతఃపురావాసు, లఖిలకౌరవులుఁ
గుంతికిఁ దత్పుత్రకులకు వాపోవ,
రారాజు తనకేప్పు రాకయే శిల్ప-
కారునకై యేడ్చెఁ గడు పాపబుద్ధి.
అంతఁ, 'బ్రమాదాగ్నినై నయాపదకుఁ
జింతింపవల' దని సేనాధిపతులు
చెప్ప, నించుక ధైర్యచిత్తుఁడై నృపుఁడు
నొప్పుగా వారికినుదకంబులిచ్చి,
శ్రాద్ధకర్మంబులు సకలంబుఁ జేసి,
బుద్ధిలో నేప్రొద్దుఁ బొగులుచునుండె.
అంతనక్కడ భీముఁ డన్నదమ్ములను
గుంతినక్లిక్కించుకొని సాహసమున
నిసరశ్మిదూరని యీరంధత్రోవఁ,
గోనలు మిన్నందిన కొండలత్రోవ,
నేరుదాటఁగరాని యేఱులత్రోవ,
ఘోరరాక్షసులుండు కుటిలంపుత్రోవ
నేతేర, నాఁకటనెరిసి పాండవులు
పాతాళమునఁ బ్రొద్దుపడనున్నవేళ
'నీరువట్టెయ్యెడు నిలుభీమ!' యనిన,
నీరువట్టినయట్టి నేల నాతఁడును

1 బెదరక శాఖలన్ జేచాచి మింటి
యుదరంబుత్రోచిన యొక మఱ్ఱిఁగాంచి,
యభవునకెత్తైన యామ్రాని మొదల
విభునిఁ దమ్ములఁ దల్లి నెరవొప్ప నునిచి,
'యుదకంబులెక్కడ నుండునో !' యనుచుఁ
దుదికొమ్మ వాయుపుత్రుఁడు ప్రాఁకి చూడఁ,
గాక బక క్రౌంచ కారండ 2 కమఠ
కోక బలాకాదికూజితంబులను,
వారివారి మదాంధ వనగజ గంధ
పారణావారణ భ్రమర భాషలను
గాననయ్యెను నొక్కకమలాకరంబు
పూని విష్ణుఁడువోలె భువనభారమున.
వాయునందనుఁ డంత వసుధకు డిగ్గి,
యాయతగతి నేఁగి యమ్మడుఁగుఁ జొచ్చి,
మొదలఁ గుత్తుకబంటి మొలబంటిగాఁగ
నుదకంబుద్రావి యాయువునిల్వనమ్మి,
దొక్కలవలె నాకుదొప్పలుకుట్టి
యొక్కతోయము తోయ మొగినందునునిచి
గొని తెచ్చునంతకుఁ, గుంతియు సుతులుఁ
దనువులుమఱచి నిద్రలువోవ నతఁడు
నుదకంబుడించి వారున్న జాడకును
మదిలోన శోకంబుమల్లడిగొనఁగ
నుండుచోఁ, గర్ణునియుద్దండగతికి
మందునోనామీఁద మారుతియనుచు
శంకించుగతిఁ గ్రుంకె జలజబాంధవుఁడు;
హుంకరింపుచు గూబ లుఱుములుచూపె,

1. బెదరక శాఖల చేచాచికంటు, 2. కుఠర. (పూ.)

బడబాగ్ని భాస్కరప్రభకోర్వలేక
వెడలె వార్ధినసంగ వెససంజదోచె ;
కమలయుండఁగ రాత్రి గండుతుమ్మెదలు
కమలంబులో నుండఁగాదని చెలులు
చోపిన నవియెల్లచో నుండెననఁగఁ
గాపురంబే తెంచెఁ గడలఁజీఁకట్లు ;
రాజైనచంద్రుండు రానున్నత్రోవఁ
[1] బూజార్థమైన కర్పూరంపుముగ్గు
బెరయు దిశాకాంత పెట్టెనోయనఁగఁ
గరమొప్పెఁ జుక్కలు గగనభాగమున ;
మహీ ధార్తరాష్ట్రులు మనవారలనియు,
సహజనామంబుల శకునులమనియు,
[2] శిక్షించునో భీమసేనుఁడన్నట్లు
పక్షు లూరకయుండెఁ బలుకులుమాని ;
మొగి నీలి [3] చీరపై ముత్యాలువోలె
గగనంబుపైఁ దారకంబులు వొడమెఁ ;
దనమనుమలకైన తాపంబు మాన్ప
ననసినవేడ్కఁ దా నేతెంచెననఁగ,
ధవళంపువెన్నెల దట్టమై పర్వ
ధవళాంశుఁడుదయించె దండి తూర్పునను.
అత్తఱి, నచ్చోటికనతిదూరమున
నుత్తుంగవృక్షమున నొక్కరాక్షసుఁడు
నిరులుగ్రమ్మెడుమేను, నెఱసంజెగ్రుడ్లు,
నాటిగొంకిగోళ్లును, నిడుపైనకాళ్లు,
నందమానొక బ్రహ్మహత్యయువోలె
డిందనిబిరుదు హిడింబుఁడన్వాఁడు

---

1. భూజాతమైన. 2. శిక్షింపుచో. 3. చిరము. (మూ)

మానుషగంధంబు [1] మఱివల్చుటయును,
లేనవ్వుతో నావులించుచు లేచి,
తనచెలియలిఁజూచి దర్పించిపలికెః
" వినుమహిడింబి, దైవికమున నేఁడు
మనుజులువచ్చిరి మనవనంబునకుఁ ;
జని, వారిఁజంపి, మాంసము తెచ్చి నీవు
దీనవుమృగములఁదినినయావెగటు
మాన, నేర్పునవండుమా చవిపుట్ట.
దేవదానవులునుదృష్టింపరాని
యీవనస్థలి యేడ ! యీమర్త్యులేడ !

హిడింబ భీముని మోహించుట

పా. " మ్మనుటయు, నదిపోయి హిడింబి
యమ్మారుతాత్మజు నాననప్రభయుఁ
గన్నులసొబగు, విశాల [2] వక్షమును,
నున్నతఘనభుజాయుగమును జూచి,
పులకించి పంచాస్త్రభూతంబుసోఁకి,
తలఁపునఁ దమకించి తన మేనుమఱచి,
కామరూపిణిగానఁ గడునొప్పుమనుజ
కామినియై, భీముఁగదియనేతెంచి :
" యనఘ, యేను హిడింబుఁడనురాక్షసునకు
ననుజ ; హిడింబనియండ్రునా పేరు ;
కామరూపిణి ; నేమిగమ్మన్నగుదు ;
నీమూర్తిపసఁజొక్కి, నిన్నుఁగామించి
వచ్చితి ; నిమ్మహావనములో మీరు
చొచ్చివర్తించుట చోద్యంబు దలఁప !

---

1. మాఱు. 2. వక్షతయు. (మూ)

మిమ్మునంజుడుచేసి మృదువుగావండి
తెమ్మని నన్నుబుత్తెంచె మాయన్న ;
ఆలిగా నన్నేలు ; మన్నైన, మిమ్ముఁ
బాలించుఁ ; బట్టిచంపఁడుహిడింబుండు. ”
అనిన భీముఁడునవ్వి యానాతిఁబలికె :
“ వినుము, రాక్షసులకు వెఱవమెన్నఁడును ;
నిండారు సుఖమున నిద్రించువీరి
లెండని యేనేలలేపుదుఁ దోలఁగ !
వనశాంతిగా నేఁడు వధియింతు వాని
నను వెఱపింపక నాకారిఁదెమ్ము. ”
అనునంత, రాక్షసుం డతులకోపమునఁ
జనుదెంచెఁ దనపండ్లు సానపట్టుచును.
‘ వచ్చినపని యేలవదలితి ’ వనుచు
నచ్చెలియలిఁజంప నాయితంబైనఁ,
జెచ్చెర నది భీమసేనునిమఱుఁగుఁ
జొచ్చెఁ ; జొచ్చిన వాయుసుతుఁడాదరించి,
కలహాసన్నాహంబు గా సరా లేచి,
చులకనిచూడ్కి నాసురవైరిఁజూచి :

భీముఁడు హిడింబాసురు మడియించుట

“ ఓరిరాక్షస, నీకు నుర్విలోఁ బులుఁగుఁ
బూరేఁడు నాహారమునకబ్బెఁగాక,
చిక్కెనె పాండవసింహంబు లకట !
చక్కఁజత్తువుగాక సరి నెదుర్కొనిన,
నేలకువ్రేఁగైన నిను బోరఁగనుట
చాలనుత్తమ. ” మన్న సైరింపకసుర :
“ మానవాధమ, నిన్ను మడియించుటెంత !
ధీను జేరికిఁగొన నింద్రాదిసురల.

ఉరవడి బ్రుంగెద నోలి మిమ్మెల్ల
నఱిగిపోదురుగాక యరిది నాకుక్షి.”
ననుచు దండాకారమగు బాహుదండ
మనిలజుమీఁద నయ్యసుర యెత్తుటయు,
నదలించి [1] తనదుబాహుశక్తి వానిఁ
బ్రిదులకుండఁగఁబట్టి భీమసేనుండు :
“ ఆజియిచ్చుటనైన నాసంభ్రమమున
రాజులనిద్రాభిరతి యేమియగునో !
యెడగలుగఁగ వీనినీడ్చెద ;” ననుచు
నొడలెల్లదోఁగ దైత్యుని భీముఁడీడ్చె.
విడిచినఁ గాల్కొని వీఁగకయ్యసుర
పిడికిటఁబొడిచిన, భీముండువొడిచె.
[2] పసరించుపోటుల వసవిచారింప
నసురమర్త్యుఁడు మర్త్యుఁడసురయునైరి.
అప్పుడు రణకాంక్ష నతఁడును నితఁడు
నుప్పొంగి పేర్చి బాహువులప్పళించి,
యురమును నురము, బాహువులు బాహువులు,
శిరమును శిరము నూర్జితశక్తిఁదాఁకి,
పిడికిటిపోటులఁ బెడచేతివాట్ల
విడువనివ్రేటుల విసరు [3] దాటులను
నుక్కులై పోరుచో, నురుపాదహతుల
నిక్కినధూళి మునింగిరిర్వురును.
తుదినుండి మొదలికిఁ దొలుసంజె మొగులు
పొదివిన భూధరంబులజోడు వోలె
మెఱయుచో, భీముని మెదలరాకుండ
నిఱికటంబునఁబట్టి యింద్రారియార్వఁ
గలఁగెఁబయోధులు, కంపించె గిరులు,
తలగ్రుచ్చెఁగూర్మంబు, తడఁబడెదిశలు.

1. వాని. 2. పసిమిన. 3. వాటులును. (మా)

ఆమహాధ్వనివిని యట నిద్రదెలిసి,
భీమునిఁగానక పృథయుఁ బార్థులును
జింతించి, రాక్షసస్త్రీనొద్దఁగాంచి ;
" యింతచక్కనికాంత యెట్లొకో కలిగె !
ధాత్రికిఁదిగిన గంధర్వకన్యకయొ !
చిత్రమీరూపంబు ! క్షితిలోన లేదు ;
ఇది భీమువృత్తాంత మెఱుఁగుఁబో." మ్మనుచుఁ
గదిసి యందఱునడుగఁగ, వినయమున
నదిచెప్పె : " మీభీముఁడసురతో వాఁడె
చెదరక కయ్యంబు సేయుచున్నాఁడు.
ఆరాక్షసునిచెలియల నే హిడింబ ;
నీరూపుగని కొంటి నిందఱువినుఁడు.
అలవాని మిమ్ము మాయన్న హిడింబుఁ
డిలఁగూల్చి తెమ్మని యిటనన్నుఁబనుప
వచ్చి భీమునిరూపవై భవంబునకు
నిచ్చ నేఁజొక్కుచో, నెఱిఁగి రాక్షసుఁడు
మీతోడ నన్నును మ్రింగెదననుచు
నేతేర, మీనిద్ర యెడలునోయనుచు
వాతనెత్తురులొల్క వాని వ్రాతూల
నూతి దవ్వుగనీడ్చి శూరత మెఱయ
నచ్చోటఁబెనఁగెడు ; నసురవధించి
వచ్చునింతట." నన్న వారు బిట్టులికి
యుదరాగ్ని[1] లోఁదుఁగ నయ్యుదకంబుద్రావి,
కదలి యాహవభూమిఁ గదియవచ్చుటయు,
నసురఁగౌఁగిటనూఁది యనిలనందనుఁడు
వెసవానిఁబ్రేయుచో, వీక్షించి నరుఁడు :

1. ళాలుక. (మూ)

“ ప్రొద్దువోయినఁగాదు పోరిగొనువీనిఁ ;
పెద్దసేయకుభీమ, బెగడెడుఁగుంతి.
కయ్యంబు వెండియుఁ గలిగెడుఁ గాని,
యియ్యగ్రభుజుఁగూల్పు ; మిదిదైత్యవేళ. ”
అనిన వాయుజుఁ డట్టహాసంబుచేసి,
మనుజభోజను నూఱుమాఱులుదాఁకఁ
గడకాలువట్టి యాకసమునఁద్రిప్పి
పుడమితోఁ వ్రేయుచుఁ, బోనికోపమున
వెసఁద్రొక్కి, కోలెమ్మువిఱిచి, దిక్కులకు
నసురఁ బాఱఁగవైచె నమరులువొగడ.
కలిగె సంవత్సరగ్రాసమై వాని
పొలను రక్తంబు జంబుకభూతములకు.
అనిలజుపై నంత నప్సరస్స్త్రీలు
గొనకొని కురిసిరి కుసుమవర్షములు.
అప్పుడు ధర్మరాజంబయుఁ దాను
నుప్పొంగి కౌఁగిట [1]నొదిగించె భీము. ”
అనియిట్లు జనమేజయావనీంద్రునకు
మునిచెప్పె ననిచెప్ప మోదించిమునులు :
‘ అనఘాత్మ, తరువాతనైనవృత్తాంత
మనువొప్పఁజెప్పవే ! ’ యని యడుగుటయు,
ఇదిసదాశివభక్త హితగుణాసక్త
సదయస్వరూప కాశ్యపగోత్రదీప
శ్రుతిపాత్ర వల్లభసూరిసత్పుత్త్ర
మతిమద్విధేయ తిమ్మయనామధేయ
రచితాదిపర్వ నిర్మలకథయందు
నుచితమై యాశ్వాసమొప్పె నేనవది.

---

1. నొనరించె. (మా)

షష్ఠాశ్వాసము

శ్రీయుత వాగ్జాల సిద్ధివిశాల,
న్యాయనూతనచోడ, సరసయచౌడ,
పంచమవేద ప్రబంధ సత్కీర్తి
మించినసత్యధర్మి! చిత్తగింపు ;
అక్కథకుఁడు శౌనకాదిసన్మునుల
కక్కథాసూత్ర మిట్లని చెప్పఁదొడఁగె.
ఆవిధంబున దైత్యుఁడణఁగినపిదప
భావిత హర్షసంభ్రమములు దోఁపఁ
గొడుకులనీక్షించి కుంతి యిట్లనియె :
“కడలేనియీకాన ఘనులార, మనకుఁ
జరియింపనేటికి ? జనపదంబులకు
వరయుక్తిఁబోవలె వనము వెల్వడుఁడు.”
అనిన నయ్యేగురు నాఁగాక యనుచు
జననీసమేతులై సమ్ముదంబునను
అచ్చోటుచాలించి యరుగుచో, వెంట
వచ్చుదానవిఁజూచి వాయుజుండనియె :
“ఏలవచ్చెదుబాల ! యీవేళ కొలువు
చాలుఁ ; జయ్యనఁబొమ్ము సదనంబుకడకు.
అన్నఁజంపినపగ యాత్మలోనిడిన
విన్ను నమ్ముటయెట్లు ! నీవురాక్షసివి ;
కాదేని, నీరూపుగై [1] కొనఁ జనునె !
పోదువు మాయన్నపోయినకడకు.”
అనిన హిడింబ దైన్యంబునఁ గుంతిఁ
గనుఁగొని కదిసి శోకతమ యిట్లనియె :

---

1. కొని చనకు. (మూ)

" కులముతోఁబగగొని కుసుమాస్త్రబాణ
దళితనై వచ్చితిఁ దనుబొందుమనుచు ;
కపటమెఱుంగ ; రాక్షసినైననేమి !
విపరీతమునఁ దన్ను విడిచినఁ జత్తు.
చెప్పఁగదే ! భీమసేనున కెఱుఁగ
నిప్పుడు ననుడించి యేఁగుట తగదు.
[1] తగ నతీతానాగతము లెఱుంగుదును ;
బగతుచే మీరుత్రోపడివచ్చినారు ;
ఇద్దెస మీకింక నేఁగుచో నెదుటఁ
దద్దయు విశ్రాంతి తరువులు [2] కూర్పఁ
గన్నులపండువై కడుసమీపమున
నున్నది విను శాలిహోత్రునాశ్రమము.
అచ్చటకేఁగి మీరర్థినున్నంత
వచ్చు వేదవ్యాస వరమునీశ్వరుఁడు.
అతఁడు బుద్ధి మీకానతియిచ్చు ;
నాతి, వెండియు విను నావిశేషములు.
కోరినయెడలకుఁ గొనిపోదు మిమ్ము ;
వారక తెత్తు మీవాంఛితార్థములు ;
ఏరూపుగమ్మన్న నేను గానేర్తు ;
నూరక తానేల నొల్లఁడె !" యనినఁ
గుంతిసంతోషించి, కొడుకుతో దాని
మంతనంబెఱిఁగించి మఱియుఁ బ్రార్థించి :
" రా భీమ, దానవురాలి విరాలి
లాభించు మనకు నేలా దిగవిడువ.
'చేపట్టుశరణ' ని చేరినవారి
నేపట్టునను గాచు టిదిధర్మ." మనిన

1. తగనతీతానాగమతతు... 2. మూన్పు. (మూ)

ననిలజుఁ డమ్మాట కంగీకరించి
దనుజకామినిఁజూచి తగగు స్తరించి :
“ రోజతో దినమెల్ల నొకచోటఁబుచ్చి
రాజీవముఖి, రమ్ము రాత్రినాకడకుఁ ;
గొడుకుగల్గినదాఁకఁ గొమ్మ, యీరీతి
నడతాఁకి, వీడ్కొను మెతేఁగియున్వెనుక. ”
అనిరొయొడఁబడఁజెప్పి యందఱుఁగూడి
చనుదేర, వేదఘోషంబులతోడ
వేడుకఁ బులినాకివిడిచిన లేడి
దూడలచేఁ బడ్డ దొరువులచేత,
హరిదువ్వ నిద్రించు హస్తులచేతఁ,
బరమాత్మఁ జింతించు బకములచేత,
ఘనబిడాలములకుఁ గందమూలములు
గొనితెచ్చు మూషికకులములచేత,
నహులకు యోగనిద్రాసక్తి నుండ
బహుబిలములు చూపు బభ్రులచేత,
వాసిత మాసోపవాస వరాహ
కాసర శరభ ఖడ్గంబులచేత,
శాఖలగతి వేదశాఖలు [1] గలుగు
శాఖులచే నతిసౌమ్యంబ యగుచు
ననుపమ శాలిహోత్రాశ్రమంబున్నఁ
గనుఁగొని మ్రొక్కి భాస్కరునుదయమున
నిత్యసంధ్యావిధుల్ నృపు లందుఁదీర్చి,
దైత్యకామినిమాట తథ్యమానుచు
నున్నయప్పుడు వ్యాసుఁ డురుకృపావాసుఁ
డున్నతాజినవాసుఁ డొయ్యనవచ్చి,
. . . .
హరినాత్మనునిచిన యానిమిత్తమున
. . . .

1. గలిగి శాఖంబులచేత నతిరమ్యమగుచు. (మా)

వేడుకఁ బూజించి వినతులై యున్నఁ,
గోడలి మనుమలఁ గూర్చుండఁబనిచి,
యాసీనుఁడై పాండవాగ్రజుఁ బలికె :

వ్యాసుఁడు పాండవులకు హితోపదేశము సేయుట

"పాసిపోండని మిమ్ముఁ బలికెనే నృపుఁడు!
కొడుకుఁ దానును నొక్కకుత్తుకయగుచు.
వెడలివచ్చుటమేలు వెయ్యేల మీకు ;
వదలక మిముఁ జావువారలఁజేసి
యుదకంబులను నిచ్చియున్నారువారు.
ఓలిఁగౌరవులకు నుదకంబులిచ్చి,
యేలుదు భూచక్ర మీవు చింతిలకు.
నాలుగుభుజములు నారాయణునకుఁ
బోలెఁ దమ్ములు నీకు భుజబలోన్నతులు.
రాజసూయమహాధ్వ[1] రంబశ్వమేధ
వాజపేయములు భూవర, సేయఁగలవు ;
ఇంతనుండియు మిమ్ము నెఱుఁగరాకుండఁ
గొంతకాలము మానిఁ గొలిచి యుండుండి,
యేకచక్రమునకు నేఁగుఁ ; డేనంత
నాకడకేతెంచి యరయుదు మిమ్ము.
కమలలోచన యిది కడుముద్దరాలు ;
రమణి రాక్షసియని రాదు వర్జింప.
తనయు మహాసత్త్వుఁ దనయంతవానిఁ
గను నిందు భీముఁడు ; కౌంతేయ, మఱియు
నొక్కొకయాపద యుదయించువేళ
నక్కుమారుఁడు మిమ్ము నందఱఁ గాచు."
అనివ్యాసుఁడేఁగిన, నయ్యాశ్రమమున
మునితోడ బహుశాస్త్రములు చదువుచును

1. రంబును నశ్వ. (మా)

మనుజేంద్రులున్నచో, మారుతి యంత
దనుజకామినితోడ దర్పకకేళి
వెసఁ బుష్పకముఁగన్న వేల్పును బోలెఁ
బొసఁగ నానామార్గములఁజరింపుచును,
నేరూప మేప్రాయ మిచ్ఛకువచ్చు
నారూప మాప్రాయ మతివఁగమ్మనుచు
విహరింప, నుదయించె వెస ఘటోత్కచుఁడు;
సహజశస్త్రాస్త్రుండు, శంఖకర్ణుండు,
శ్యామలతనుఁడు దంష్ట్రాకరాళుండు,
భీమవిక్రముఁడు, గంభీరభాషణుఁడు,
రాక్షసయుతుఁడు సంప్రాప్తయౌవనుఁడు,
వీక్షింప సురలకు వ్రేఁగైనవాఁడు.
దనుజుఁడాగతిఁబుట్టి తల్లికిమ్రొక్కి,
మనుజేశులకు మ్రొక్కి మౌళిఁగేల్మోగిచి:
"పనిగలయప్పుడు భవ్యాత్ములార,
ననుదలంపుడు వత్తు నానేనఁగూడి;
వచ్చి, సంకటములు వడి నెన్నియైనఁ
బుచ్చివైచెద మీరు బుద్ధిలోమెచ్చ."
నని చెప్పి, వారిచే ననుమతి వడసి
చనియె నుత్తరముగా జననిఁదోడ్కొనుచు.
ఆలోనఁ బాండవు లట్లు శాస్త్రములు
శాలిహోత్రునియొద్దఁ జదివి చాలించి,
యతనిచేఁ బూజితులై మ్రొక్కి కదలి,
చతురత మత్స్యరాజ్యములోన నడచి,
యంతఁ [1] ద్రిగర్తరాజ్యములోన వెడలి,
యంతఁ గీచకవిషయంబులు దాటి,

1. త్రిగతర్క. (మా)

ఏకచక్ర పురావాసము

లాటరాజ్యంబున లలి బ్రహ్మలోక
చాటువుగల యేకచక్రంబు గాంచి,
యనుపమకీర్తు లయ్యగ్రహారంబు
ఘనవిప్రవేషంబు గైకొని చొచ్చి.
విడిదలగా నొక్కవిప్రునియింట
విడిసి వేదంబులు వేడ్కఁజదువుచు,
నేగురుభిక్షార్థమేఁగి నిత్యంబు
నోగిరంబులు దేర, నువిద భాగించి
సగముభీమునకిచ్చి సరినున్నసగము
ప్రేమ నేవురుఁ దృప్తిబెరయఁ గుడుచుచును
నుండుచో, రవితోడ నుల్లసంబాడు
పాండవతేజంబు పరికించి ద్విజులు:
“ఐదుమోముల శివుండైదు [1] వేషంబు
లాదటగతిఁ దాల్చి యరుదెంచినాఁడొ!
పరహితోన్నతినొప్పు పంచభూతములు
ధర నిట్టితనువులు దాల్చియున్నవియొ!
ఈ తేజములు వీరికెక్కడఁ గలిగె
ధాతనూతనసృష్టి తలఁప [2] నేవురును!”
అనుసంత, నొకనాఁడు హాహారవంబు
వినవచ్చెఁ దారున్నవిప్రునియింట.
అదివిని, గొంతియు ననిలనందనుఁడు
సదయులై కదిసి విచారింపుచుండ,
నాలోన మూర్ఛిల్లి యల్లనఁదెలిసి
యాలి బిడ్డలఁ జూచి యాయింటిద్విజుఁడు:

1. వేదంబు. 2. ఎవ్వరును. (మూ)

" అక్కట ! సంసారమతికష్టమగుట
నిక్క మెఱింగియు నేరుపులేక
యీలాలని బిడ్డని యడియాసఁ జొచ్చి
తూలుదు నే యిట్టిదుఃఖాబ్ధిమునిఁగి !
యీదినకై తొల్లి యీపల్లెవిడిచి
పోదమురమ్మన్నఁ బొలఁతి రాదయ్యె.
ఒగ్గుగూడిన యగ్నిహోత్రంబు విడిచి,
యగ్గలంబైన దేవార్చన విడిచి,
యతిథిసత్కారంబులన్నియు విడిచి,
మృతి కేఁగవలసెనే మిన్నక తనకు !
పుత్త్రుండు బాలుఁడు పొమ్మనరాదు ;
పుత్త్రి యల్లునిసొమ్ము పొమ్మనరాదు ;
పొలఁతి యుత్తమసాధ్వి పొమ్మనరాదు ;
నలువురమీయింట నాకుఁబోవలసె. "
అనవు డప్పుడు చూచి యంగనపలికె :
" ననుఁబంపు ప్రాణేశ, నరభోజనునకు ;
నెసగ బిడ్డలఁగంటి నీడేరె మనువు ;
అసురచేఁజత్తు ముత్తైదువచావు.
పతిలేక బ్రదికెడు పడఁతిజీవనము,
కుతలంబులిట్టు...............
పడినమాంసముఁ జూచి పక్షులుపోలె
వెడదలగాఁ జూచి విటులుగోరుదురు.
కులము విచారించి కూఁతు నీనేరఁ ;
జలములో బాలునిఁ జదివింప నేర ;
నేనుజచ్చిన నేమి ! యింక వివాహ
మై నీకుఁ బుత్త్రుల నార్జింపవచ్చు."
ననిన నిర్వురఁ జూచి యాకూఁతురనియె :
" ననుబంపుమచటికి న్యాయమార్గమున ;

నెంతకాలమునకు నే వింతదాన ;
నింత మేలొనరించి యే ముక్తిఁగాంతు ;
గురుఁడు శ్రాద్ధము సేయఁ గూఁతునకెక్కు ;
గురునకు శ్రాద్ధంబు కూఁతుచేఁగాదు ;
గురులార ! మీరున్నఁ, గొడుకులుఁ గూఁతు
లిరవొందఁ గల్గెద రిండ్లునిండంగ."
అనుసంత, సెలగోల యుల్లార్చి పేర్చి
తనముద్దుమాటలఁ దనయుఁడిట్లనియె :
" ఎవ్వరుఁబోనేల ! యేను నీచివ్వఁ
ద్రెవ్వనేయుదు నట్టిదీనరాక్షసుని ;
నబ్బకదానవుఁ డబ్బక కాక,
యిబ్బాధనొనరింప నెంతటివాఁడు !
ఇదె చన్నుగుడిచి పోయెద." నన్ననవ్వి
మదిశోకమించుక మఱచియున్నంతఁ,
గుంతి బ్రాహ్మణుఁజేరి : " గుణధామ, మీకు
నింతచిక్కులువడ నేమికారణము ?
చావ నెచ్చోటికిఁ జనవలె మొదల ?
ఆవల నెవ్వారికాహారకాంక్ష ?
ఎఱిఁగింపు వినియెద ; నేభంగినైన
వెఱపుమాన్చెద." నన్న విప్రుఁడిట్లనియె :
" ఏమని చెప్పుదు నింతి, యిప్పురికి
నామడ యమునామహానది గలదు ;
అందు దైత్యుఁడు బకుండనువాఁడు తొల్లి
సందుచేకొని యేకచక్రంబువారి
నొక్కటఁబ్రింగుచోఁ, నూరిబ్రాహ్మణులు
తక్కక జప హోమ దాన సత్త్వమున
నసురేశునిల్పుచు నవ్వుడిట్లనిరి :
' పాసఁగ నిందఱఁబ్రింగి పోనేల నీకు !

[1]నొక్కట శశిమ్రింగ నొల్లక కాదె
యొక్కొక్కకళ మ్రింగుచున్నారు సురలు!
దనుజేంద్ర, నీకు నిత్యము బండిగట్టి
యెనుబోతులనుగట్టి యిరువంక రెండు,
బండిలోఁ గూరలు భక్ష్యభోజ్యములు
నిండించి, యొక్కమానిసి దోలుకొనుచు
నేతెంచు నీవున్నయెడకు; నీ వంతఁ
బోతుల మనుజుని భోజ్యంబుగొనుము.'
నావుడు నోడఁబడి నదికేఁగె వాఁడు.
దేవి, యీయది సాగు దిన మొకయింట;
నువిద, నూతేండ్లకు నూరిళ్లఁ గలియు;
వివరింప నీయూరి విధమదెట్టిదరొ!
ఏతెంచె నేఁడు మాయింటికి వరుస
నాతి, వోవలె." నన్న నరనాథు దేవి:
"కలవాఁడు నీకు నొక్కఁడె పసుబిడ్డ;
తలఁప నేవురునాకుఁ దనయులుగలరు.
ఒక్కనిఁబుత్తు నీయుపకారమునకు
గ్రక్కునఁ బ్రత్యుపకారంబుగాఁగ;
నుంటిమి నీయింట నుల్లంబులలర;
వెంట [2]నొడల్ రాదు విప్ర, యెవ్వరికి."
అనిన విప్రుఁడువల్కె: "నతిథుల మిమ్ము
దనుజులకనుపుట ధర్మమా తల్లి!
గ్రామసూతకులము గావున మాకు
భామ, యీవిధమును బాటింపవలసె;
నేనుబోయెద." నన్న నిట్లనుఁగుంతి:
....
"భీమదైత్యులువోరఁ బ్రిదులఁడీ కొడుకు;..

1. ఒక్కొక. 2. నిండ్లు. (మూ)

దానవు నాహావస్థలిఁ జంపివచ్చు ;
నేనొండువిధమైన నేటికిఁబుత్తు !
తొల్లియు దైత్యులఁదునుమాడినట్టి
బల్లిదుం." డని ప్రీతిఁ బవనజుఁజూచి :
"తడయక బకుఁజంపి తనయు, ర ;" మ్మనుచుఁ
గొడుకు నియోగించెఁ గుంతివేడుకను.
అంతఁ దమ్ములుఁ దాను యమసూతి వచ్చి,
వింత భీముని యందు వీక్షించి యెఱిఁగి
కుంతికినిట్లనుఁ : "గుంతి, యిదేమి !
యెంతయుఁదెలిసి నేఁడితఁడున్నవాఁడు ;
కయ్యంబదెక్కడఁ గలిగెనో తనకు ?
నియ్యత్న మేమైన నెఱుఁగుదే !" యనినఁ,
గుంతియావిధమెల్లఁ గొడుకుతోఁజెప్పఁ
జింతించి, యతఁ : "డిట్లు సేయంగఁ దగునె !
విడువవచ్చినయట్టి వీరుండెసికు !
వడముడి భారతవంశవర్ధనుఁడు.
ఎల్లసంకటములు నితనిచేఁగాదె !
తల్లి, యీవును మేముఁ దప్పి వచ్చితిమి ;
ఇతఁడుగూలిన వైరు లెత్తరె తలలు !
మతిఁ గార్యహేతువు మఱచితి." వనినఁ
దల్లి పుత్త్రుసిఁజూచి : "ధర్మమె తప్ప !
నెల్లవారలలావు నెఱుఁగవు కొంత.
పావని పుట్టినపదియవనాఁడు
నావెరవునఁదప్పి యునని పైఁ బడిన,
నిసుమయ్యె నాకొండ యెల్లరు నెఱుఁగ ;
నసురఁజంపఁడె మొన్న నాహిడింబాఖ్యు !
ఆప్రభావమున మహాపుణ్యమానసుఁడు.
విప్రకార్యార్థమై వీనిఁబొమ్మంటి."

అనిన సంతోషించి యసురపైఁ బవన-
తనయు నియోగించె ధర్మసూతియును.
అప్పుడు సందేహ మాత్మలోఁ బాసి,
యుప్పొంగి పలికె వాయుజుఁడు బ్రాహ్మణుల :
"కడుపార నశనంబు గానముఁ జేసి
కడుడస్సియున్నాఁడఁ గరుణాఢ్యులార !
తెండు నాకశనంబు తృప్తిగా." ననిన,
నిండారు వేడ్కతో నెలఁతయుఁ బతియుఁ
గడవలవార్చినకమ్మనికూడు,
నెడపనిబానల నివురువంటకముఁ, .
గొప్పెర్లనుడికిన గుజ్జువులగము,
విప్పైనకాఁగుల విచ్చుపాయసము,
నేర్పడఁ బరఁటులనెనసినపప్పుఁ,
జేర్పనుడికిన పిండియుక్కెరయు,
ఖండశర్కరయును, గడవలకోలఁది
మండిగలాజ్యంబు మఱిమొదలుగను
గలిమియేర్పడఁదెచ్చి కదలికావత్ర-
ములఁబోయఁబోయ, భీముఁడు వానినెల్లఁ
గలిపి ముద్దలుచేసి కడుజఠరమున
నిలిపి యొంగిలివార్చి, నెమ్మోముదెలియఁ
బోలఁగొండలవంటిపోతులు దివియఁ-
జాలక పెనఁగునాశకటంబువెంట
నల్లనవచ్చి, యయ్యసురయున్నడకు
నల్లేరుపునఁబోక యొగువకుఁబోయి, (?)

బ కా సు ర వ ధ

రమ్మని యొకమాటు రాక్షసుఁబిలిచి,
క్రమ్మఱ నయ్యేటికఱతకు డిగ్గి,

శకటంబుడిగ్గి యాచమనంబుచేసి,
బకుఁడువచ్చినదాఁకఁ బసలేదుగాన
బండిలోపలికూడు బావుకొనంగ,
మండుచు బకుఁడు గ్రామంబుపై నలిగి :
" ఱొక్కుటఁ దమున్మ్రింగ నొల్లకయున్న
మిక్కిలిక్రొవ్వీరే ! మేదినీసురులు ;
రారైరిప్రొద్దున ; రాకున్ననేమి,
తేరైరి నేనున్న తెరువుకు బండి ;
తేకున్ననేమి, నాదృష్టిమార్గమున
నీకూడుగుడువ వీఁడెంతటివాఁడు ! "
అనిపోయి పిడికిట ననిలజుఁ బొడువఁ,
దనుగానివానిచందమున భీముండు
తలఁకక పోణకయంతయు రిత్తచేసి,
జలముల మఱియు నాచమనంబు చేసి,
యుర్వికివ్రేఁగైన యొకమాను వెఱికి
దుర్వారుఁడై యేసె దుష్టదానవుని.
వాఁడంత నొకమాను వలచేతఁ బూని,
వేఁడిచూపులఁ బాండవేయునిఁజూచి :
" మనుజభోజనులైన మాకు నీవెంత !
మనుజకీటమ, నిన్ను మడియించి నేఁడు
ఎడపనియాఁకట నే నిండ్లతోడఁ
గడిచేసి యేకచక్రము మ్రింగువాఁడ
నిలు. " మని యొకమ్రాను నృపునిపై నేయఁ,
బలు దునియలుచేసి పలికెరాక్షసుని :
" ప్రకటించి యసిచూపి బ్రాహ్మలచేత
నొకకాసుమొదలుగా నొల్లరున్నృపులు ;
అట్టిబ్రాహ్మణుల నేలా ! యిల్లువరునఁ
బొట్టకై చంపితి పుణ్యవిదూర !

మనుజులపునుకలు, మఱి [1]రిత్తబండ్లు,
నెనఁపయుట్టలు నిండె నేటిచాడ్పునను;
అన్నియుఁ గ్రక్కింతు." నని వాని నెగసి
తన్నిన, వాఁడు నుద్ధతి భీమునురము
వదలక పొడిచిన, వారిరువురకుఁ
గదనంబు లోకభీకరముగా నయ్యె;
ఊరుముష్టిహతి మ్రోఁత యుబ్బుటగాని,
కరములరాకపోకలు గానరావు;
పడుట లేచుట కానఁబడుఁ గొంతగాని,
వడముడి బకుఁడన వరుస నేర్పడరు;
విదలింప నదలింప వ్రేటును వాటుఁ
బొదివి నొక్కను ద్రొక్కఁ బోటును మాటు
నొడువును విడుపు నొండొరుత్రోపు దాపుఁ
దొడికిపట్టును బిట్టుఁ దోరమై నిగుడ
నంధకాసురునకు మారునకుఁబోలె
బంధురసమరంబు బకపాండవులకు
నడచుచో, నలిగి మారుతపట్టి వానిఁ
బడఁ ద్రొక్కి, యంతనేర్పడ నిరుఁగేలఁ
గటుకున నటవచ్చి కట్టియువిఱుచు
పటులీల విఱిచె నాపాపాత్మురొమ్ము.
అప్పుడు బకుఁడు మహాధ్వని సేయఁ
జప్పుడువిని వచ్చి సకలరాక్షసులు
వినువీథినిలిచిన, వీక్షించి భీముఁ
డనియె: " రాక్షసులార, యందఱువినుఁడు;
ఏకచక్రమునకు నెవ్వఁడే నగ్గు
గైకొనిచేయు నాకపటరాక్షసుని

1. రక్తపండ్లు. (మూ)

సీచావుచంపుదు నెఱిఁగిపొం ” డనిన,
వేచనిరామాటవినుచు రాక్షసులు.
బకుని నెత్తురు లేటు పాఱినచోట
బకములు నిలువక బంతులుసాగె.
ఆరీతి బకుబారి యాహిడింబారి
యూరికిలేకుండ నుపకృతిచేసి,
బరువైనయాకళేబర మీడ్చి తెచ్చి
[1] పటుగట్టవైచిన, బ్రాహ్మణోత్తములు
ననిలసంభవుని బాహాధురంధరునిఁ
గనుఁగొనవచ్చిరి కట్టలుగట్టి.
సురపురీసురుల భూసురుల దీవనలు
కరువలిపట్టికిఁ గలిగె [2] వేవేలు.
వేవిధంబుల నిట్లు విప్రప్రతిష్ఠ
గావించి వేడ్కతోఁ గాంతేయులుండ,
నత్తఱి నొకవిప్రుఁ డాగృహంబునకు
హత్తినరతిఁ దీర్థయాత్రకై వచ్చి,
గృహపతిఁగాంచి యాగృహమేధిచేత
బహుభంగిఁ బూజలువడయు, నారాత్రి
కొడుకులువినుచుండఁ గొంతి యావిప్రు
నడిగెనిట్లని చేరి యతివినయమున :
“ ఏదేశమునవార ? లెందుఁ బోయెదరు ?
భూదేవ, యేభూమిభుజుఁడు ధార్మికుఁడు ?
అతిథులఁబూజింప నాత్మలోఁగోరు
హితులు పుణ్యగృహస్థు లేసీమఁగలరు ?
తలఁప నేమైన వార్తావిశేషములు
గలవె ! మీరెఱుఁగనికటకంబులేదు

1. పరకటు. 2. దీవనలు. (మా)

చెప్పఁడా." యనుటయుఁ జెలువనీక్షించి
యప్పుడావిప్రుఁడిట్లని చెప్పఁదొణఁగె:

ద్రౌపదీ ధృష్టద్యుమ్నుల జననము

"భామ, యేదక్షిణపాంచాలభూమి
ధాముఁడఁ; దీర్ఘయాత్రకు వెడలితిని.
ద్రుపదుఁడచ్చటిరాజు దుష్టమర్దనుఁడు;
విపులధర్మముత్రోవ విడువఁడారాజు.
అతనిరాజ్యంబున నతిథిపూజనము
పతిపత్నులేకమై భక్తిఁ జేయుదురు.
ఆనృపునింట స్వయంవరంబైన
నే నందుఁబోయెద నిప్పుడు మరలి.
ఈక్షింపఁబోయినయెల్లవిప్రులకు
దక్షిణలిచ్చునాతండనివింటి."
ననిన: "స్వయంవరం బతనికిఁ జేయఁ
బనియేమి? నాకు నేర్పడఁజెప్పు." మనిన,
నారాచకూఁతున కావిప్రుఁడనియె:
"కారణంబడిగితిఁ గ్రమమొప్పవినుము;
రామ, ద్రోణుండు భరద్వాజమునికిఁ,
బ్రేమతో ద్రుపదుండు పృషతభూపతికి,
నొక్కట మునిసీమ నుదయించి పెరిగి
మక్కువ నన్యోన్యమైత్రి పాటించి
యున్నచో, ద్రుపదునకుర్వీరాజ్యంబు
క్రన్ననఁబూనఁబోఁ గార్యంబు గలిగె.
గురుని రమ్మనిపిల్వ గురుఁ: 'నీవుపొమ్ము;
శరవిద్యనేర్చి యచ్చటికి నేవత్తు;
మఱివత్తు.' మనుటయు: 'మఱతునే యేను!
జతిసాము నీకు నిక్షితి యిత్తుఁగాక.'

అనిద్రుపదుఁడుపోవ, నటవొక్కనాఁడు
ధనకాంక్ష ద్రోణుఁ డాతనిఁగానఁబోయి
తనలేమిచెప్ప, నాతఁడు గర్వమహిమ
వినక యెగ్గులువల్కి వెడలద్రొబ్బింప,
నవమానమునఁ గ్రోధమా రాజుమీఁద
నివురొత్త నాచార్యుఁడిభపురికేఁగ,
ధృతరాష్ట్రుఁ డాతని ధృతినాదరించి
సుతులకు శరవిద్య చూపఁబెట్టుటయు,
శిష్యుల నతఁడు [1]వీక్షించి : ' వివేకి
దూష్యుని నాకు నాద్రుపదుఁ దెండయ్య. '
అనివిద్యచెప్పిన నంతయు నేర్చి
యసికిసన్నద్ధులై యాశిష్యులేఁగి
పాంచాలుఁదాఁకి యాప్రభునిబాణముల
వంచితులై పాఱ, వారిలో నరుఁడు
దురమునఁ దేరితో ద్రుపదు బంధించి
కురువర్ధనుఁడుదెచ్చి గురునకిచ్చినను,
పాంచాలు నెగ్గులువలికి ద్రోణుండు
పంచతకడమగాఁ బగదీర్చి విడిచె.
విడిచినఁ గ్రోధాగ్నివిరిసి యా రాజు
మృడునకుఁ దపమున్న, మెచ్చి యావేల్పు
ప్రత్యక్షమగుటయుఁ, బాంచాలుఁడపుడు :
" సత్యాత్మ, నిర్గుణ, శైలేంద్రచాప,
స్మరహర, భూతేశ, జాహ్నవీమకుట,
కఱకంఠ, మాహేశ, కామితఫలద,
అంధకాసురవైరి, యఖిలాదిజనక,
సింధుర [2]దమన, యాశ్రితకృపామూర్తి,

1. వీక్షింపవివేక. 2. వరద. (ప్రమా)

మధువైరి[1] నియతి సమర్చితచరణ,
విధిశిరోమాలికా విభ్రమాభరణ,
నిత్యాత్మ, పరమాత్మ, నిఖిలభూతాత్మ,
సత్యాత్మ, ద్రోణునిఁజంపెడికొడుకు,
నరునకు దేవిగా నాకొక్కకూఁతుఁ
గరుణింపు." మనుటయుఁ, గాలకంధరుఁడు:
"హోమంబు సేయుము, హోమకుండమున
భూమీశ, యిరువురుఁబుట్టుదు." రనుచుఁ
బంచాస్యుఁడేఁగినఁ, బాంచాలుఁడరిగి
పంచ[2] భక్ష్యములతో బ్రాహ్మణతతికి
నెడపనిభోజనంబులు పెట్టుటకును (?)
గడగట్టి, శాలలుకట్టించి, యంత
యాజోపయాజుల నఖిలసన్మునుల
యాజకత్వమునకు నర్చించి తెచ్చి,
యాగోపకరణంబులన్నియుఁ గూర్చి,
[3] యాగాగ్నులను దాను నాత్మలోనిలిపి,
దేవేంద్రసుతునకు దేవిగాఁ గూఁతు
వావిరి గురునకువైరిగాఁ గొడుకు
బుద్ధిలోఁ వలఁగోరి పుత్త్రకామేష్టి
యద్ధాత్రిపతి వ్రేల్వ, నగ్నికుండమున
మణికిరీటముతోడ మార్తాండకిరణ—
గుణ[4] ధనుర్లతతోడ గురుశక్తితోడఁ
దూణీరయుగముతోఁ దొడవులతోడ
శోణాశ్వములతోడ సుతుఁడొక్కరుండు,
మందహాసముతోడ మంజిమతోడ
నిందీవరశ్యామహితకాంతితోడ

1. నేత్ర. 2. భక్షణలతో. 3. యాగమగ్నులుదాను 4. ధనుల్లతి. (మూ)

హిమకరముఖముతో హేమకలాప-
కుముదగంధములతోఁ గూఁతురొక్కర్తు
జనియింపఁ, దనయు ధృష్టద్యుమ్నుఁడనియు,
ననువొప్ప సుతఁ గృష్ణయనియును బిలిచె.
జనపతి యాగంబుచాలించి యంతఁ,
దననగరికివచ్చి తనయఁబెంచుటయు,
బంగారుప్రతిమకుఁ బరిమళంబొదవు
భంగిఁ గృష్ణయుఁ బెండ్లిప్రాయమై యపుడు
నునుజన్ను మోసులు నూగారునారుఁ
గనుదోయిసిగ్గును గలుగుచో, నృపుఁడు
వారణావతమున వహ్నిఁ గౌంతేయ-
వీరులీల్గినవార్త విన్నాఁడుగాన :
'నింద్రజనకుఁగూఁతు నీనేరనైతిఁ ;
జంద్రాస్యకెవ్వఁడు సరియైనవరుఁడు !
దుర్మదాంధుండగు దుర్యోధనుండు
ధర్మమూర్తుల వారి ధరనుండనీక
పావకశిఖలోనఁ బడఁద్రోచె.' యనుచు
వేవిధంబుల నేడ్వ, వీక్షించి మంత్రి :
'సత్యాత్ములగువారు చావ ; రున్నారు ;
ప్రత్యక్షమునఁ బక్షి పలుకంగ వింటి.
[1] క్షితినాథ, యేలయేడ్చెదు మోమువావ !
క్షితినున్నవారలు చెడరుపాండవులు ;
కాంత వారలసొమ్ముగాఁ బ్రాప్తికలదు ;
చింతింపవలదు ; సుస్థిరబుద్ధితోడ
నంగనామణికి స్వయంవరోత్సవము
రంగుగా ఘోషింప రమణమైఁ బనుపు.

1. క్షితినాథ! యేడ్వకుమోమువావ. (మూ)

అవ్యాసవిశిఁదక్క నన్యులకేయ
దవ్వైన [1] చరలక్ష్యధనువులువన్ని
నేయుమయత్నంబు ; జిష్ణునకైన
వేయేల కాంచెదు విపులాధినాథ !'
అనిన ధైర్యమువచ్చి యతఁడట్లు సేయ
ననిచె మంత్రీంద్రువాక్యప్రకారంబు.
[2] చక్కడింపఁగలేని చాపమూలమున
నుక్కునక్కులుగట్టి యొకచిల్లుచేసి,
యొనయంగఁ దొమ్మిదియినుపసంకెలలఁ
బెనచిననారి నప్పెనువింటఁగట్టి,
[3] యేనులఁవున రాక యిటునటుఁబఱచు
మోసపుశరములు మొగినైదమర్చి,
కోలలకందళ కొనమింటఁదిరుగు
నాలజాలమువోలె యంత్రమత్స్యంబు
పన్నించి : 'యెవ్వఁడేఁ బరఁగ నవ్వింట
నిన్నభోమత్స్యంబు నిలవ్రాలనేసె,
వాఁడు మాకృష్ణకు వర్ణింప మగఁడు ;
మూఁడుజాతులకును ముదల యీమాట.'
అనినవార్తకు లోకులందఱుఁ గదలి
చనుచున్నవారు పాంచాలి రాఁగోరి.
బ్రాఁతి రోహిణిఁ బెండ్లి పౌష్యశుద్ధమున ;
నాతి, డెబ్బదియేనునాళ్లాదినంబు."
అని విప్రుఁడబలతో నాడు వాక్యములు
వినఁ గృష్ణపైఁబుట్టె వేడ్క యోపురకు.
కుంతియు నప్పుడు కొడుకులఁబలికె :
"యెంతకాలంబైన నిందుండఁదగునె !

1. శర. 2. చక్కటపసలేదు చాపమూలమున. 3. యేశెలవుల. (మా)

పోదము ; పాంచాలభూములలోని
భూదేవు లతిథులఁ బూజింతురట్టి !
చూతము పాంచాలసుతవివాహంబు ;
నేతెఱంగున బ్రహ్మ యెన్నుచున్నాఁడో !
యారూఢి." ననఁగ నయ్యవనీసురుండు
నూరికేఁగె గృహస్థునొప్పవీడ్కొనుచు.
అంత సూర్యోదయంబైనఁ, బాండవుఁడు
శాంతితో సంధ్యాదిచర్యలుదీర్చి
కువలయామరకోటికొలువున్నయట్టి
ధవళవేదికఁబోయి, తమ్ములుఁ దాను
నామముల్ నొడివి ప్రణామముల్ చేసి
యామహాత్ములు తమ్మునాశీర్వదింప
వినతుఁడై యున్నచో, విప్రులఁజూచి
జననికుంతియుఁ గరాబ్జమ్ములు మొగిచి :

పాండవు లేకచక్రపురము విడుచుట

"ఉత్తమోత్తములార, యొకచోటమాకు
నిత్తెఱంగుననిల్వ నెఱయదునీతి ;
పుణ్యదేశములకుఁబోయి మీవంటి
పుణ్యులఁబొడగాంచి పుత్తుముదినము ;
దేశాంతరులకిదిదీక్షగా." దనిన
నాశాంతులిట్లని రాకుంతితోడ :
"ఒండుదేశములేల ! యుత్తమసాధ్వి,
నిండ నిన్నియు మీరునిలిపినయిండ్లు ;
ఈయమునాస్నాన, మీయనుష్ఠాన,
మీయగ్నిహోత్రంబు లేనీమఁగలవు !
దేవమూర్తుల మిమ్ము దృష్టించుభాగ్య
మేవెంట మఱువలేమే." మన్నఁ గొంతి ;

"మీకృపయిట్టిది, మిము నేము విడిచి
యేకడకేఁగెద ! మెవ్వారుహితులు !
తీర్థయాత్రలు మాకు దీక్షగా వలసి
యర్థిఁబోవుట భావ్య మఖిలజ్ఞులార !"
అనుడు విప్రులు వారి నతిగౌరవమున
ననిచిరి పూజించి యాశీర్వదించి.
వారును, యమునాప్రవాహంబు దాటి
వారాశిఁజూచుచు వచ్చుచో, నెదుట
వ్యాసుండు హరిపరధ్యానలక్ష్మికిని
దాసుండు శ్రితకృపాదాసుఁ డేతేర,
నట్టిమానికిఁ బార్థు లతిభక్తిమ్రొక్కి,
పట్టినయంజలిప్రతతులతోడ
¹నుపవిష్టుఁగావించి యోలిసేవింపఁ,
దపసి యందఱ దయాధారనిట్లనియె:
"ద్రుపదభూపాలుకూఁతురుస్వయంవరము
నృపులార, చూడఁబూనితిరి మేలయ్యె;
ఆకన్య మునికన్య యాదిజన్మమునఁ;
జేకొని తపము దా శివునకుఁజేసి
మగనినిమ్మని యేనుమాఱులు వలుక,
నగి చంద్రధారి యన్నాతిపల్కులకు
నీజన్మమున దాని కేవురుమగల
యోజించుచున్నవాఁ; డొకటిచెప్పెదను,
ఏకచక్రమున దైత్యేంద్రశిక్షణము
మీకతంబుననయ్యె; మీరింకఁబోయి
పాంచాలపురమున బ్రాహ్మణవేష
మంచితచ్ఛాయ పాయక వెలుంగుచును,

---

1. ఉపవిష్టు. (మా)

బాలఁతిస్వయంవరంబున మత్స్యయంత్ర
[1]దళనంబుచేసి, యాద్రౌపదీకన్య
నేవురుఁగై కొనుఁ ; డింతలో నేను
దేవమూర్తుల మిమ్ము దృష్టింపవత్తు.
ఆవివాహోత్సవంబై నమీఁదటను
వేవేగఁ గరిపురవిభుఁడు మిమ్మెఱిఁగి,
రప్పించి రాజ్యభారంబునఁబూన్చుఁ ;
దప్పదింతయు.'' నని తగనానతిచ్చి
తపసి యంతర్ధానధారనేఁగుటయు,
నృపతులానందించి నెఱినుత్తరముగ
వచ్చుచు, సరయూప్రవాహంబుదాటి,
యచ్చట గోవర్ధనాద్రిఁజూచుచును,
గాశ్మీరభూములు గడచి, గంధర్వ
వేశ్మమై పొడవైన వృషభాద్రిగడచి,
మునిసీమలకుఁ బురంబులకుఁ గిరాత-
ఘనసీమలకుఁ ద్రోవఁగడు వేడ్కఁగడచి,
యిదిపగ లిదిరాత్రి యిదిసంధ్య యనక
చదురొప్ప నమ్మహోత్సవదినంబునకు
ముందటఁ బార్థుండు మొగిఁద్రోవపెట్ట
నందఱునడచుచు, నర్ధరాత్రమున
నమరసంగతరంగ నతిమంగళాంగ
నమరంగ భవభంగయగు గంగఁగదిసి,
యేపుర పెండ్లికి నీవుసాక్షివిగ
రావలెనని మహాప్రభువగ్నినపుడు
తోడుకొనిపోవుటదోపఁ జేఁకట్లు
జడియుంగఁ గొఱవి వాసవిచేతఁబట్టి

1. దళితంబు. (మా)

అర్జునుఁ డంగారపర్ణు జయించుట

నాగంగదాటి శారారసిక్రొనుచు
ధీగతిఁ బార్థులేతేర, నారాత్రి
ననుపుగఁ జీఁకటి నంగారపర్ణుఁ
డనియెడుగంధర్వుఁ డాంద్రునుదాను
జలకేళిసలుపుచుఁ జాలగర్వమునఁ
బలికె మీఁదెఱుఁగక పాండునందనుల:
"ఎవ్వరురా! యోరి! యీమధ్యరాత్రి
జవ్వనులును నేను జలకేళిసలుపఁ,
ద్రోవపెట్టుక మూరత్రోవుతనాన
వేవచ్చుచున్నారు! విధితప్పినదియొ!
కానరో! నన్నునంగారపర్ణాఖ్యు;
నేనిందు విహరింతు నెదురెందులేక.
ఇదికారణంబుగా నీగంగమడువు
విదితమై నా పేర వెలయుటవినర!
మానరుగర్వంబు మానవులయ్యుఁ;
గానరు మీకింత కావరంబేల!
జలజనేత్రలు నేను జలకేళి యిచట
సలుపుచునున్నాము చావకపొండు;
అంగారపర్ణుండ నమరాదులైన
సంగతి నేనన్నుఁ జలియింతురెవుడు.
కొఱవిదాల్చితివేల కొఱవిదయ్యమవా!
గిఱుకున మరలుఁడు కినియనట్లైన."
అనుఁడు నర్జునుఁడును హాసంబుచేసి:
"విను, నీవుపొమ్మన్న వెఱచిపోలేము;
పోవభీతుఁడుగాడ ప్రొద్దువాటించు!
నేవేళయును మాకు నేకరూపంబు.

జగదేకవిఖ్యాతచరిత యాగంగ ;
జగదేకనిర్వాణజనయిత్రి గంగ ;
అట్టిజాహ్నవిఁ దీర్థమాడకమాన ;
మెట్టివాఁడునుమాన్ప నెంతటివాఁడు !
ఏరులు వాగులు నెవ్వరిసొమ్ము !
....
సతులుసన్నిధినున్న చండగర్వమునఁ
బ్రతిభాషలాడకు బంటవై నిలుము. ”
అనినఁ బద్మవనంబు హస్తి వెల్వడిన
యనువున యువతిమధ్యము వాఁడు వెడలి,
వరభూషణప్రభావళులఁ జీఁకట్లు
పారిపారిఁజెదర నేర్పునవిల్లుదాల్చి,
మాటలఁబోదని మణిరథంబెక్కి,
బోఁటులు వెఱవ నద్భుతపరాక్రముఁడు
అమ్ములసంధించి, యువనిపైఁ బింజ
లిమ్ముల మోపుచు నిట్లనిపలికె :
“ ఎట్టెట్టురా ! నన్ను నేమంటి మనుజ !
పొట్టక్రొవ్వున నన్ను బొమ్మంటి తొలఁగి !
రథమోసరించునే రాట్నమే తేరఁ !
బృథివి నరాధమ ! ప్రేలెదవైన ;
క్రొక్కుఁడునో నిన్నుఁ గొఱవినీయేట !
దిక్కెవ్వరున్నారు ధృతినన్ను మాన్ప !
ఒగి నింకముందఱ కొక్కఁడుగిడినఁ,
దెగనేయువాఁడ నీతీవ్ర బాణమున. ”
అని వింట [1] గంధర్వుఁడమ్ము సంధింప,
మనమున బెదరక మఱియునర్జునుఁడు

1. గర్వాంధు. (మా)

వానిఁ దృణప్రాయవచనుఁగాఁజేసె.
పూనికనార్వురుఁ బొదివిప్పకపుడు
వారిపై నడవంగ, వనితలున్నెడకు
వారురాఁగనుఁగొని వాఁడాగ్రహించి,
బాణవర్షము పార్థుపైఁ బ్రయోగింప,
బాణారిమఱఁది యబ్బాణంబులెల్లఁ
బిడుగుచే వర్షించుబిందువుల్ వోలెఁ
గడకొఱవిని నేర్పుగదురఁ ద్రుంపుచును,
సవ్యకరంబున జంగటాలెత్తి
దివ్యపైవైచుచోఁ, దమలక వాఁడు
బాణధారల నట్టిపాషాణవృష్టి
రేణువుల్ చేసి యార్చిన, నింద్రసుతుఁడు
మిడుఁగుర్లు గంధర్వుమీఁద బెట్టురలఁ
గడువడి నయ్యగ్ని కాష్ఠంబుద్రిప్పి
పలికె: " నీవొక తేరుపై విల్లుగలిగి
యలుగులేయుచు మమ్ము ననదలఁజేసి
యొత్తివచ్చెదవింక నోరి! యీకొఱవి
క్రొత్తగా వైచెదఁ గుండక నిలువు. "
మనివైవ నాభీల హాలాహలాగ్ని
జనిత కోలాహలసరణి నయ్యగ్ని
నిప్పులుజడిగాఁగ నిగిడ బెట్టుగను.
అప్పుడు పైచీరలంతంతఁగమరి
కొన [1] మీసములుగాలుకొని శరీరంబు
నొనరఁబొక్కిన, నింతులోలిపొక్కంగ,
నమరులోకలకలంబొలించి మింటఁ
సమరసన్నద్ధులై సైనికోత్తములు
పతికినడ్డమువచ్చి పార్థుపైఁగినిసి
యతిఘోరశరవృష్టి నందంద ముంప,

1. మాస. (మూ)

ధృతిఁ గాష్ఠమెత్తి యొంతే నగ్నిమెఱయ -
గతి నర్జునుఁడు చేతికాండాగ్ని పెంచి
సేననంతట మహాశిఖఁ గప్పుటయును,
నానాముఖంబుగా నడికి యా సేనఁ
గొందఱుభయమంది, కొందఱుప్రగ్గి
కొందఱు దరికొని, కొందఱుగమరి,
చేతులాడక [1] చేదుచిచ్చునఁదొల్లి
భీతిల్లు సురసైన్యబృందంబు వోలెఁ
బ్రాణభయంబున భగ్నులై పాఱ,
నేణాలోచనలతో నితఁడొంటినిలిచి
నవనిధీశ్వరదత్తనారాచపంక్తి
కవిసి మంటలుగ్రమ్మఁ గవ్వడిమీఁద
గుప్పిన, నావృష్టిఁ గొఱవిచేఁదరలఁ
దిప్పశక్యముగాక దేవేంద్రసుతుఁడు
నాగ్నేయమంత్రమయ్యగ్ని కాష్ఠమున
నగ్నిప్రతాపుఁడు హత్తించి వైవ,
నది ధగధగయని యంతరిక్షమునఁ
ద్రిదశులువెఱఁగందఁ దీవ్రమైవచ్చి
రథముపై గంధర్వరాజుఁగూల్చుటయుఁ,
బృథివిపైఁబడె వాఁడు బిట్టుమూర్ఛిల్లి.
నరుఁడీడ్చి తెచ్చి గంధర్వు ధర్మజుని
చరణాబ్జములవద్ద సాఁగఁబెట్టుటయు,
నంతలోపల వానియతివలుచేరి :
" శాంతలక్షణులార, చాలింపుఁడలుక ;
[2] ఎఱుఁగఁడు మహి మిమ్ము నితఁడాడె నెగ్గు ;
మఱవుఁడు ; పతిభిక్ష మాకు నీవలయు ;

1. చేల. 2. ఎరుగుడు. (మా)

ఎట్టివాఁడు మదించు నింతులయెదుట;
నిట్టితప్పు సహింపుఁడీ." రన్న నృపతి:
"హారితనూభవ, వీరియలమటమానఁ
బురుషభిక్షార్థమై పోనిమ్ము వీని."
అనినఁ బార్థుఁడు వానినచ్చోటవిడిచి
జననీసహోదరసహితుఁడై కదల,
నంగారపర్ణుండు నంతలోఁదెలిసి
సంగతిఁ దనమాయశక్తిచే నపుడు
కాలి నీఱైపడ్డ కనకరథంబు
లీలరావించి వాలిక [1] మొనఁదీర్చి,
యరిగెడుపార్థుల కడ్డంబువచ్చి,
సరసవైఖరి వారిసన్నుతిచేసి:
"ధారుణి దివ్యాస్త్రధరులు లోకైక
వీరులు వెసఁబాండవేయులు మీరు;
సతులసన్నిధినున్న సాధులకైన
మతిదప్పు; నింక నామాటయేమిటికి!
వెలిఁగినరథమేను విద్యాబలమునఁ
గలుగఁజిత్రించితిఁగాన, నాపేరు
చిత్రరథుండనఁజెల్లు; మీకృపకుఁ
బాత్రుఁడ; నంగారపర్ణాఖ్యమెల్ల;
నరయంగ నేనును నర్థేశుసఖుఁడ
ధరణీశులార! యెంతయుఁగృపతోడ
. . . .
ననుగాచి పోవుచున్నాఁడవు పార్థ!
విను, నీకు గంధర్వవిద్య యిచ్చెదను;
నాకు నాగ్నేయబాణము సత్కరింపు;
చేకొని నీతోడఁ జేసెదఁజెలిమి.

1. తేవందీర్చి. (మూ)

బంధుర రిపు హయ ప్రతిరూపమడఁచు
గంధర్వహయములు గలవు నాయింట ;
నిన్నూటి నందులో నిత్తునేవురకుఁ ;
జెన్నార నాకీవె! చిచ్చులకోల."
అనిన, ధర్మజునాజ్ఞ నాదివ్యబాణ
మనిమిషునకునిచ్చె హరితనూభవుఁడు.
'అవసరంబైనప్పు డశ్వరత్నములు
దివిజ, పుత్తె.' మ్మని తెలియంగఁజెప్పి,
గాంధర్వమాయయు ఘనముగాఁగాంచి :
'గంధర్వ, యపుడేల గడఁగితి మమ్ము ?
నీక్షింప మాసత్వ మెఱుఁగలేవైతి ;
యక్షులు సర్వజ్ఞులని చెప్పవిందుఁ ;
జెప్పుమా.' యనవుడుఁజెలఁగి గంధర్వుఁ :
'డప్పటికాకార్య మట్లయ్యె ; విజయ !
ఉగ్రాంశువులులేకయుండుటఁగాదె
[1] సుగ్రాహముగఁ జంద్రుఁజూతురు నరులు ;
సూర్యునిఁ దామట్లు [2] చూడరుగాక ;
కార్యమొక్కటిచెప్పఁగలదదివినుము.
హితుఁడు మీకొకపురోహితుఁడు లేకునికి
శ్రుతశౌర్య, యిసుముగాఁ జూతురునరులు.
మంత్రరక్షితమైనమగఁటిమిగాదె!
[3] సంతాపమొనరించు శత్రుకోటికిని.
వ్రతధారులై మీరువర్తించుకతనఁ,
జతురత మీయెడ జయముసిద్ధించె.
కాంతలలో సతికామినైయుంట
నెంతయు మీచేత నిట్లుగావలసె.

1. సుగ్రాసమున. 2, చూతురు. 3. సంతాన. (మూ.)

ఇటమీఁదఁ [1]కృతపురోహితులౌచుఁ దిరుగఁ
బటుబుద్ధి వైరులు పగులంగఁగలరు ;
కావున మీరలు ఘనపరాక్రములు
భావింపఁ బరధర్మభరితమానసులు
తాపసునొక్కనిఁ దాపత్యులార,
చేపట్టుఁడబ్బెడు శ్రీయును జయము.”
అనుడు గంధర్వున కర్జునుండనియె :
“వినుతాత్మ, నీచేత వినవయ్యెవింత ;
కౌంతేయవిఖ్యాతి ఘనతమై నుండ,
నెంతయుఁ దాపత్య లేలంటివిపుడు ?
వినయంబుతోడ నీవృత్తాంతమెల్ల
విన వేడుకయ్యెడు వినిపింపుమాకు.”
అనుడుఁ గవ్వడిఁజూచి యమరుఁడిట్లనియె :

తపతీసంవరణము

“ఘనశౌర్య, యాకథ కడముట్ట వినుము ;
భారతవంశాబ్ధి పరిపూర్ణచంద్రుఁ
డారయ సత్యధర్మాంచితాత్మకుఁడు
ధరణి నజామీఢతనయుండు ఘనుఁడు
వరయశోధనుఁడు సంవరణుండు తొల్లి
ధరణీతలంబెల్ల ధర్మమార్గమున
నరయుచు, వేడ్కమై నతఁడొక్కనాఁడు
వాటంపుసేనలు వలనొప్పఁ గొలువ
వేఁటకై చనుదెంచి విపినంబులోనఁ
గంతునిదీమంబుఁ గాంతాలలామఁ
గాంతి నారతినైనఁ గైకొనిబోఁటి

1. బహుశ్రుతాపోహితులైయుగ. (మూ)

ఘనరూపసంపద గలిగినయట్టి
వనితనొక్కతెఁ జూచె వసుమతీవిభుఁడు.
పడఁతిఁజూచినచూపు పరికించి తివియు-
పడువునఁ దలయూఁచి వర్ణింపఁదొడఁగె :
" ఈకాంతముఖకాంతి కెన [1] చేయఁబూని
యాకంజభవుఁ డమృతాంశుని నెపుడు
నెలకునొక్కొకమాఱు నెఱిఁజెఱిచిచెఱిచి,
కలశాలమును నిట్లు గడపుచున్నాఁడు.
ఏవంక యీభామ యెలమితోఁ జూచె,
నావంక నలగల్వ లమరినట్లయ్యె ;
నీయింతి చనుదోయి యెలమినొండొండ
రాయుచున్నవి గడిరాజులువోలె ;
వలరాజు చేపట్టు వాలునుబోలె
వలనొప్పు వళుల నీవనితరోమాళి ;
' జలజబాంధవుఁ డేకచక్రరథంబు
గలిగినమాత్ర లోకములెల్లఁ దిరిగె ;
రెండుచక్రములయంత్రితమైనరథము
దండిగల్గిన నేను దాటనే యతని '
నని కంతుఁ డాకరథంబాయిత్తపఱచె
నన నొప్పు నీయింతి కాఱఘనంబు ;
అతికర్కశంబులు హస్తితుండములు
సతతశీతలములు జగతినరంట్లు,
కావున నీభామ కలితంపుఁదొడల
కేవిధంబున సవతెన్నంగరాదు ;
ఈనాతి పదముల కెనగాఁగఁదలఁచి
పూనెఁ దపంబు నంబుజములు నీట ;

1. గా.గ. (వూ)

పల్లీల దీనికి సరియైనసతుల
నెల్లలోకంబుల నేఁగాంచియుంటిఁగ.
చిత్రంబులో బ్రహ్మ చెలువొప్పఁ దలఁచి,
హత్తింపనోపు నీయబలరూపంబు ;
కాక, చిత్తురువునఁ గ్రమమొప్పవ్రాసి
జోకఁ బ్రాణము పట్టి జోడింపఁబోలు ;
దైవకన్యకయొ ! గంధర్వకన్యకయొ !
భూవరకన్యయో ! భూదేవసుతయొ ! ”
అని యిట్లుతలపోయు నారాజచంద్రు
మనసిజాకారుని మానినిఁజూచి
మెఱయు మేఘములోని మెఱుఁగునుబోలెఁ
డెఱవ వేగంబె యదృశ్యయై పోయె.
పోయిన, నారాజు పాలపాలవోయి
ధీయుక్తి నెంతయుఁ దిరిగిరాఁజూచి,
వినువీథియునుజూచి విస్మయంబంది
తనమనంబున నిట్లు తలపోయుఁదొడఁగె :
“ ఈకన్య యెందుండి యిటవచ్చెనొక్కొ !
కాక యీ తేజంబు కాంతయొ కాదొ !
వలరాజుమాయయో ! వనలక్ష్మియొక్కొ !
తెలియంగలేనైతి దిటతప్పెనపుడు ;
అనుమానమటుమాని యాలేమఁగదిసి
చనుమానమున వేడ్కసలుపలేనైతి ;
చేతనుండెడిసొమ్ము చిందంగవైచి
భ్రాంతితో నెడతెడుపందఁబోలితిని ;
చేరినమృగనేత్రఁ జెందంగలేక
జారంగవిడిచి నే జాలిఁబొందితిని. ”
అనుచు సంవరణుండు హత్తినమోహ-
వివశుఁడై, యెంతయువిరహాగ్నిఁబొంది,

మదనాస్త్రములఁ వ్రస్సి, మానంబు [1] గ్రొచ్చి,
హృదయమోహము పెంచి, ఝూలువవంచి,
గండుఁగోయిలకూఁత గర్వంబు వెడలి,
ముండతుమ్మెద జంకె మేనెల్లఁ బొదలి,
రాచిల్క పలుకులరి పళికిఁ జిక్కి
పూఁచినలతలచేఁ బొంకంబుదక్కి
యుండ, నక్కోమలి యొసరంగవచ్చి
. . . .
తళతళమని మేనితళుకులొప్పంగఁ
బలికె భూవిభుఁజూచి పరమహర్షమున :
“ ఓ రాజ, నీకేల యుపతాపమందఁ !
జేరునెండైనను జేరదు సొమ్ము ;
నాతండ్రిసూర్యుండు ; నాపేరు తపతి ;
నాతలంపున నీవు నరనాథ, కలవు ;
ఏ తెఱంగుననైన నీవు మాతండ్రి
నాతతగతి వేఁడు మతఁడు నీకిచ్చు ;
తరుణికి నాకు స్వతంత్రత లేదు ;
పరుఁడుపవశ్యంబు వసుధేశ, నీవు. ”
అనిచెప్పి తపతియు నర్కునికడకుఁ
జనియె ; సంవరణుండు స్మరబాధఁ బొంది
యున్నంత, మంత్రీంద్రులొయ్యన వచ్చి
యున్కియుఁ దెలిసి యయ్యవనీశువలన,
భూకాంతు నప్పుడు పురవరంబునకుఁ
దోకొనియే తెంచి, తోరంపు వేడ్కఁ
జంద్రకాంతపువేది [2] చలువగా నొక్క
సాంద్రపుష్పపుశయ్య సవరగాఁ జేసి

1. గ్రొస్సి. 2. చలువగా. (భూ)

పన్నీరుచిలికించి పార్థివుఁగడిసి
శ్లక్ష్ణస మృగమద కర్పూర భద్ర-
మిళితగంధంబును మేనిండనలఁది,
[1]చలువగా సురటిచే జానొప్పవిసరఁ,
దాపమగ్గలమైన ధారుణీవిభుఁడు
దీపించురవిపుత్రిఁ దేఁజాలినట్టి
తనపురోహితుఁడైన తపసి వసిష్ఠు
ననువొప్పఁదలఁచె నాయతభక్తితోడఁ;
దలఁచిన నాతఁడాధరణీశునెదుర
నిలిచిన, వీక్షించి నీతితో మ్రొక్కి
యాసీనుఁగావించి యంజలిచేసి
భాసురాత్మకుఁబల్కెఁ బ్రార్థనచేసి:
"ఆచార్య, మీకృప [2]యత్తతవలన
భూచక్రమంతయు [3]భోగదేశంబు.
ఒక్కటి నాకింక నొసఁగూర్పవలయు;
నక్కార్యమంతయు నాదట వినుఁడు.
వేఁటకై పోయి యేవిపినమధ్యమున
నాటంపుఁగూరిమి నామాయతాక్షిఁ
దపనునికూఁతుని దపతియన్దానిఁ
జవలతఁజూచితి స్మరుఁడుప్రేరేప;
అదియును, నామీఁదనాసక్తినెఱపి
ముదలలేమిని బోయె మొగిఁ దండ్రికడకు;
ఈపొద్దు నీవేఁగి యేరీతినైన
నాపొద్దుఁబ్రార్థించి యాతివఁ దేవయ్య."
అనుచుఁబ్రార్థించిన, నావశిష్ఠుండు
ననుమతిగైకొని యర్కునికడకుఁ

1. చెలువు. 2. యత్నంబుగాక. 3. భోగకాలంబు. (మూ)

జతురతఁబోయి యాజలజబాంధవుని
శ్రుతులచే నెంతయు స్తుతియింప, నతఁడు
మనమునహర్షించి మౌనికిట్లనియె :
" అనఘాత్మ, యేమైన నడుగు మిచ్చెదను ;
బ్రహ్మవేత్తవు నీవు బ్రహ్మపూజ్యుఁడవు
బ్రహ్మసంభవుఁడవు ప్రణుతింపవలదు. "
అనిన వశిష్ఠుండు హరిదశ్వుఁబలికె :
" వనజాప్త, యిపుడు సంవరణభూపతికి
నీకూఁతుఁ దపతిని నెమ్మినీవలయుఁ
బ్రాకట నిఖల సౌభాగ్యవర్తనల ;
వనితలఁగన్నట్టి వారలకెల్ల
ఘనవరునకు నీయఁ గాంచుటేఫలము. "
అనిన సంతోషించి యంభోజసఖుఁడు
తనకూఁతుఁ దపతినిఁ దాల్మిరాపించి,
దివ్యభూషణములు దివ్యవస్త్రములు
నవ్యంబుగానిచ్చి నయములునొడివి,
భూవరునకుఁ బెక్కుభూషల నొసగి
యావశిష్ఠుని వెంట ననిచిపుత్తెంచె.
ఆరీతి నమ్మౌని యర్కసంభవను
గారవంబునఁదెచ్చి కడునంభ్రమమున
వరముహూర్తమున సంవరణభూపతికి
నరిఁబెండ్లి సేయు, నాజననాథుఁడలరి
మునిశిఖామణికిఁ గేల్మోగిచి వీడ్కొలిపి,
యనుభవవాంఛ నయ్యవనిరాజ్యమున
మంత్రులఁబూన్చి, యమ్మగువయుఁదాను
యంత్రితమదనరాజ్యానుభోగంబు
వరుసఁ బన్నెండేండ్లు వారక సేయ,
ధరణి నధర్మంబుతగులుటఁజేసి

తొలఁగకనావృష్టిఁ దోఁచెఁ ; దోసమటయుఁ,
జెలఁగి యేతెంచి వశిష్ఠుఁడాలోన
శాంతిహోమాదులు సవరగాఁ జేసి
వింత ననావృష్టి వేగంబె మాన్పి,
ప్రజలకు సౌఖ్యంబు పాటిల్లఁ జేసి
నిజనివాసమునకు నెమ్మితో నరిగె.
అంత సంవరణధరాధినాథునకుఁ
గాంతితోఁ దపతికిఁ గలితలగ్నమున
నొదవువసిష్ఠాదిమౌనీశకర్తుఁ
డుదయించెఁ గురుఁడన నొకకుమారకుఁడు.
ఆతపతీతనయాన్వయులగుట
ఖ్యాతి మీకబ్బెఁ దాపత్యనామంబు ;
కావునఁ గురువంశకర్తలు మీర ;
లావశిష్ఠుఁడు మీకు నాచార్యుఁడెపుడు. ”
అనుచు నాగంధర్వుఁ డంతయుఁ జెప్ప
విని, హర్షమునఁ గ్రీడి వెండియుఁ బలికె :
“ మావంశమునకెల్ల మహిఁ గురుండైన
యావశిష్ఠుమహాత్త్వమదిచెప్పవలయు. ”

వశిష్ఠునిమహిమ

అనిన దివ్యుఁడు వల్కెఁ : ” నతనిసామర్థ్య
[1] మనయంబుఁ జెప్పఁగ నలవియె నాకు !
కొంతచెప్పెద విను, క్షోణి నమ్మౌని
యెంతయు ఘనతపోహితమానసుండు ;
మును విశ్వామిత్రమునిసేయునెగ్గు
లన్నియుమఱచి, యయ్యమలాత్మునకును
బ్రహ్మమునిత్వంబు పరగంగ నొసగె ;
బ్రహ్మసంభవుశక్తి ప్రణుతింపవశమె ! ”

1. మనయంగ. (మా)

అనినఁ, గవ్వడిపల్కెఁ : “ నావశిష్ఠునకు
మును గౌశికుం డేల మొఁగి నగ్గుచేసె ?
విను, బ్రహ్మ[1] మాసి యామివిమలుఁ డెట్లయ్యె ?
విన వేడ్కయయ్యెడు వినిపింపునాకు. ”
అనవుడు గంధర్వుఁ డర్జునుకనియె :
“ అనఘ, చెప్పెద నదియెంతయు వినుము ;
తొల్లి రాజన్యుఁడై దొరయుకౌశికుఁడు
సల్లీల జగమెల్ల శాసింపుచుండి,
సకల సేనలుగొల్వ శైలాటవులకు
నొకనాఁడు వేఁటమై నొప్పుగాఁ బోయి,
నొగిలించి మృగముల నూల్కొన్నశాంతి
మునిఁగి వశిష్ఠాశ్రమమునకువచ్చె.
వచ్చిన గాధేయు వరుస నమ్మౌని
యచ్చుగాఁబూజించి యర్థినిట్లనియె :
“ మహితాత్మ, మాయాశ్రమంబున నేఁడు
విహితసేనలు నీవు విందారగించి,
దీవనఁబొంది యీదివసాంతమునను
బోవంగవలె. ” నన్నఁబొంగికౌశికుఁడు :
“ సమలాత్మ, నీమాటకడ్డంబుచెప్ప ;
సమర నన్నియు వేగ నావటిం. ” అనినఁ
గైకొనివచ్చి యాఘనతపోధనుఁడు
ధీకాంతఁ దమకామధేనువుఁబిలిచి,
విందు తెఱంగెల్ల వినిపించి, వేడ్కఁ
బొంది ‘ భోజనమెల్లఁబుట్టించు ’ మనిన,
నాకామధేనువు నట్లకాకనుచుఁ
బ్రాకటంబుగ నన్నపర్వతంబులును,

1. మానర్ష. (మూ)

నిండి పాఱుచునున్న నేతి కాలువలు,
దండిగా నొప్పారు దధిసరస్సులును,
బిండివంటలుఁ బెక్కుపృథుశాకతతులుఁ
గండచక్కెరలతోఁ గడుననేకములు
చాలంగఁగురిసిన, సంయమిచూచి
మేలని యాకుత్తిమేనెల్ల దువ్వి,
మేయంగఁబొమ్మని మృదురీతి ననిచి,
యాయవనీశ్వరు నటకు రాఁబనిచి,
వినుతింపరాకుండ విందువెట్టుటయుఁ,
దన సేనలును దానుఁ దనరి కౌశికుఁడు
భుజియించి విస్మయపుంజితుండగుచు,
భజన నరుంధతీపతిఁ జూచిపలికె :
" ముదితాత్మ, నాకు నీ మొదవునీవయ్య !
మొదవులెన్నైనను మొగి దీనికంటె
ఘనమహావిభవంబు గలిగినవానిఁ
దగఁయుంగ నిచ్చెదఁ దాపసారాధ్య ! "
అనినఁ గౌశికునకిట్లనియె వశిష్ఠు :
" విను మేను నీకుత్తివిడువంగఁజాల ;
దీనినొక్కటిఁగావఁ దీరదు నాకుఁ ;
బూని పెక్కైనను బ్రోవంగఁగలను !
సర్వకృత్యంబులు సరి దీనివలన
నుర్వీశ, యెప్పుడే నొదవును నాకుఁ ;
గావున నీయావుఁ గడచి యోరాజ,
యేమైనఁ బ్రార్థింపు మిచ్చెదనీకు. "
అనిన విశ్వామిత్రుఁడలుకనిట్లనియె :
" మునివని నేనిట్లు మామాటనేయ
వినయమించుకలేక విఱ్ఱవీఁగెదవు !
నినువంటి మానులునెటి నెందులేరు !

సకలభూతలమెల్ల శాసించునాకు
నొకకుత్తినడిగిన నొప్పి-పఁదగదె !
పెన్నిధియునుబోలెఁ బిదుకునీ మొదవు
నెన్నిభంగుల నుండనిత్తునే! యేను."
అనుచుఁ గోపంబున నాగోవుఁబట్టఁ
దనబలంబులనెల్లఁ దడయకపనిచె.
అనిచిన, నానేన యాక్రేవుఁబట్టి-
కొనిపోయి హూంవృకు గుఱుతుగాఁజూపి,
యొలయింపరాకున్న నెంతయుబలిమిఁ
దలకొని వల్లెలఁ దప్పక దిగిచి
కట్టంగఁజూచినఁ, గనలి యామొదవు
మెట్టి యావల్లెలు మిన్నక తన్ని,
పొట్టలువగులంగఁ బొరిపొరిఁద్రొక్కి,
యట్టిట్టుగాఁదోలి యాబలంబులను,
జనుదెంచి భక్తితోసంయమిఁబలికె :
"ఇనతేజ! నన్నునుపేక్షింపఁదగునె!
బలిమి విశ్వామిత్రబలములుపొదివి
చలమున నాదూడఁ జావనీడ్చుచును
నన్నుబట్టుకపోవ నడచుచున్నారు ;
క్రన్నన మాన్పవే! గాధేయుబాధ."
అనిన నూరకయుండ నమ్మౌనిచంద్రు
మనసు పూనికగాంచి మరలి యామొదవు
నెఱిఁగన్నుఁగ్రేవల నిప్పులుగ్రమ్మఁ
దఱిమిడి క్షితిఁ గాలఁద్రవ్వి దిమ్ముచును,
స్ఫురితక్రోధంబునఁ బ్రోధంబులదర,
నరిమురి సేనల నదరంటఁదాఁకి,
చెక్కియుఁ జెండియుఁ జెదరఁదన్నియును,
ద్రొక్కియుఁ ద్రుంచియుఁ ద్రుళ్లడంచియును,

బఱచియుఁ బొడిచియుఁ బాఱఁద్రోలియును,
మొఱమియు మొట్టియు మొల్లెవాపియును (?)
గడిమిమైనే తేరఁ, గౌశికుబలము
తడయక యాకుత్తి దండిమైఁగదిసి
యేచి యార్పులు బొబ్బలిడుచు సందంద
నేచందమునన్నైన నిట దీసినిపుడు
పట్టకున్నను గాదు పౌరుషంబనుచుఁ
జుట్టిరా రథ దంతి సూతులనిలిపి,
కొత్తి యుల్లనడాసి కొందిగి డాకాల
హత్తించి కొంకవల్లె నదిబిగియించి
తలకోల దగిలించి తాళ్లనుబట్టి
పలుమాఱు కోలలపాలు సేయుటయు,
సంసారబంధముల్ సరి విడఁదన్ను
కంసారిసముఁడైన ఘనయోగివోలె,
నందికోపించి యంతయుఁ బాకసమితి
సందంద తెగఁదన్ని 'హాంబా' యటన్న,
గోమయంబున దానిఖురరోమములను
సామర్థ్యముప్పొంగ శబరకోటులును
క్షితియుదరఁ బుళింద సింహాక ద్రవిడ
తతులనేకులు బల్మిఁ దడయకపుట్టి,
పరశు తోమర కుంత పట్టిస ప్రాస
పరిఘ గదా శూల బాణాసనాది
వివిధాయుధంబులు వీరులై తాల్చి
జవమొప్పఁ గౌశికుసైన్యంబుఁ దాఁకి
రథముల విఱిచి, సారథులఁగారించి,
రథికులవిదళించి, రథ్యాళినొంచి,

కరులను దెగటార్చి, కలఁచి మాపుతులఁ,
దురగాళిఁ [1] జఱచి, రాతుల [2] నేలఁగలిపి,
యోడక కాల్బంట్ల నుక్కడగించి,
[3] వాఁడిమిగా మోది వదలకయార్వ,
హతశేషమైన విశ్వామిత్రబలము
క్షితియెల్లయెడలను జెదరి చేడ్పడియె.
అప్పుడు నందిని హుంబారవంబు
లుప్పొంగ మేయుచు నొగిఁబంచతిలుచుఁ
దనక్రేపు వేడ్కమైఁ దఱచునాకుచును
ఘనముగా విహరింపఁ గౌశికుఁడంత :
"సచ్చుగా నక్కట! యావుచే నిట్లు
చెచ్చెఱ నాసేన చిందువందయ్యెఁ!
బటురాజతేజంబు బ్రహ్మతేజమున
కెటువలెఁ జేసిన నీడుగా." దనుచుఁ
బటుతరనిష్ఠమై బ్రహ్మకుఁ దపము
....
పెక్కుకాలంబులు పెక్కురీతులను
దక్కక నేయఁ బ్రత్యక్షమై యజుఁడు :
"అనఘ, నీకోరు బ్రహ్మర్షి భావంబు
ఘనవసిష్ఠుఁడు పల్కఁ గలుగు నీ." కనుచు
నానతిచేసి యయ్యజుఁడు వోవుటయు,
జానొప్ప వేడ్క విశ్వామిత్రుఁ డపుడు
రమణ నరుంధతీరమణుముందఱకు
సమబుద్ధి నేతెంచి చతురతనిలిచె.
నిలిచినఁ గనుఁగొని నెఱి వశిష్ఠుండు
లలి 'రాజముని! కుశలంబె నీ?' కనిన,

1. చలిపి. 2. గాల. 3. వాడలు. (మా)

మరలి యేతెంచియు మఱియుఁ గౌశికుఁడు
తరమిడి యత్యుగ్ర తపమునసుండె.
అంతఁ గల్మషపాదుఁడను రాజవరుఁడు
వింతగా హయమెక్కి వెడలెడుచోట
శక్తిశంభుఁడు వశిష్ఠాగ్రసుతుండు
శక్తి సంయమి త్రోవఁ జన నెదురైనఁ,

శక్తిమహాముని కల్మాషపాదుని శపించుట

జూచియిట్లనియె నా క్షోణివల్లభుఁడు:
'నే చనుమార్గంబు విడిచిపో విప్ర!'
అనవిని యాశక్తి యవనీశుఁబలికె:
'మనుజేశ, ధర్మంబు మఱచి పల్కెదవు;
రాజవునీవు; నే బ్రాహ్మణోత్తముఁడ;
నోజ నేఁదొలఁగంగ యోగ్యమా నీకు!"
అనిన రాజిట్లను నలుకదీపింప:
"నినుఁజూచి పలుకుము; నియమంబులేల!
తొలఁగు; మూరక నీవు దొసఁగులుమాను;
తొలఁగకుండితివేని తొలఁగింతునిపుడు."
అనిన సంయమిపల్కె: "నవనీశ, నీదు
మనసువచ్చినయట్లు మర్దించునన్ను;
ధర్మమార్గంబు నేఁదప్పఁ; దప్పినను
ధర్మంబులన్నియుఁ దప్పఁగావునను."
అనిపల్క రాజన్యుఁ డలిగి యమ్మౌనిఁ
దనచేతికశకోలఁ దప్పక వేసె.
వేసిన నాశక్తి విక్రుద్ధుఁడై పలికె:
'వాసి యించుకలేక వసుధీశ, నన్ను
దఱటున నేయంగ ధర్మమే నీకు!
వెఱవు విప్రులయెడ విడిచితి; గాన,

దక్కక కానలో [1] దశవర్షములును
అక్కునఁడవుగమ్ము రాజ్యంబు మాని."
అని శాపమిచ్చిన, నధిపుఁడవ్వానిఁ
బొనర వసిష్ఠునిపుత్త్రుఁగా నెఱిఁగి,
పురపురఁబొక్కుచుఁ బురమునకేఁగి
గురుకౌశికునకు నాఘోరత చెప్పి
యున్నంత, నొకవిప్రుఁ డుర్వీశుఁగదిసి
సన్నుతి మాంసభోజనమడుగుటయు,
రాజప్పు డడబాల రాపించి: "యిట్టి
భోజనంబతనికిఁ భువిఁ బెట్టు." మనుచు
నప్పనచేసిన, నడబాల వోయి
యుప్పొద్దు మాంసంబులందక యున్నఁ
గౌశికుమాయచేఁ గార్యంబు మఱచి,
యాశయ్య నరమాంస మనువుగా వండి
ద్విజునకుఁ బెట్ట, నాద్విజుఁడురోషించి:
"నిజమింతయును లేక నృపుఁడు నాకిట్లు
మనుజమాంసము పెట్టు మహితపాపమున
మనుజాశనుండు దా మహినౌనుగాక."
అనుచు శాపంబిచ్చి యావిప్రుఁడేఁగ,
నను వేది యానృపుండట్లయ్యె; నప్పుడు
వింతగా దనుజుఁడై విహరించుచోట
సంతట నొక్కనాఁడడవిలోపలను,
నమితతపశ్శక్తి యాశక్తి వచ్చి
సమిధలు విఱుచుచుఁ జరియింపఁ జూచి
కపటాత్ముఁడైనట్టి కౌశికమౌని
చపలాత్ము నొకదైత్యుఁ జలమొప్పఁబిలిచి

1. దశమవర్షములు. (మూ)

పలికె: "ఓరాక్షస, పదరక నీవు
బలిమిమైఁ గల్మాషపాదులోఁ జొచ్చి,
యావశిష్ఠాత్మజానణఁగింపు." మనిన
వావిరి నాదైత్యవరుఁడియ్యకొనుచుఁ
గల్మాషపాదులోఁ గడిమిమైఁ జొచ్చి
జాల్మఁడా శక్తినిఁ జంపి భక్షించె.
మఱియు విశ్వామిత్రుమాయ ప్రేరేపఁ
బఱచి యాకల్మాషపాదుండు కినిసి,
పాదలు వశిష్ఠునిపుత్రులనెల్ల
వదలక వధియించి వరుసతోఁ దినియె.
ఈరీతిఁ దనపుత్రు లీల్గినఁ జూచి,
దారుణశోకాగ్నిఁ దాపసోత్తముఁడు
పత్నియుఁ దానును బలవరింపుచును
నాత్మదుఃఖంబున నాగులంగ లేక
కాళ్లుఁ జేతులుఁ ద్రాటఁగట్టుక పోయి
నీళ్ల నొక్కటను మునింగిన, నదియుఁ
బాశంబులన్నియు భగ్నంబు సేసి
పేశలంబుగ ధరఁ బెట్టె నమ్మౌని.
నదిమొదలా నది యన్నిదిక్కులను
విదిత విపాశనా వెలసె; వెండియును
నొకకొండచఱియలో నుఱుక, నాగిరియు
వికలంబు లేకుండ వెలువలఁ బెట్టె;
విడువక యమ్మౌని విపరీతబుద్ధిఁ
దడయక కంఠానఁ దగ నొక్కగుండు
కట్టుక ఘోరనక్రగ్రాహములకు
బెట్టిననదిఁ జొర, బెదరి యన్నదియు
నతిసాత్వికులనంటదలజడన్నట్లు
శతముఖంబులఁ [1] బాఱె [2] శతద్రువయ్యె;

1. బఱచి. 2. శతధృతియయ్యె. (మూ)

మఱియును నమ్మౌని మరణయత్నములు
వెఱవకచేసియు విఫలంబులైనఁ,
దనతపోవనభూమిఁ దడయక చేరి
యనయంబుఁ దపముండ, నటనొక్కనాఁడు,
తనకుమారుఁడుశక్తితాపసుభార్య
[1] యనఘాంగదృశ్యంతియనియెడుముగ్ధ
తనయుగ్రమునఁబోవ, దానిగర్భమున
వినుత సుస్వర వేదవితతులు చెలఁగ
విని, మహాసి యెంతయు వెలఁదిగర్భమునఁ
దనయుఁడుంటకు నెఱింగి తద్దహర్షించి
పుత్రశోకముమాని పొలఁతియుఁ దానుఁ
పౌత్రునిజన్మంబు ప్రార్థించుచుండె.
అంతట నొక్కనాఁ డమ్మౌనికోడ
లెంతయు జలములకేతెంచుచోట
ఘనకల్మషుండైన కల్మాషపాదుఁ
డెనయు నామునికాంత నేచిమ్రింగంగఁ
జనుదేరఁ, [2] జూచదృశ్యంతి తలంక,
మునుదానినీక్షించి మునివసిష్ఠుండు

కల్మాషపాదుఁడు శాపవిముక్తుఁడగుట

వెఱవకుమని దానివెఱపెల్ల మాన్పి,
మఱవక వానిపై మంత్రోదకంబు
ఝల్లనఁ దనమంత్రశక్తిచే నపుడు
చల్లిన, రాక్షసచపలభావమును
గల్మాషపాదుండు కడముట్ట విడిచి
మేల్మిరాజై ప్రణమిల్లి యాలోన,

---

1. అనఘాంగి దృశ్యంతి. 2. జూచి దృశ్యంతి. (మూ)

వినయసద్భక్తితో వీక్షించి పలికె:
"అనఘాత్మ, నీచేత నణఁగె శాపంబు;
చని మొదల నేనింక జనపదంబునకు;
నెనసిన వేడ్క నీ వేతేరవలయు."
అనవుడు మానియు నంగీకరించి
పొనర నా రాజన్యుపురికి నేతెంచె.
అపుడు కల్మాషపాదావనీశ్వరుఁడు
తపసియుఁ దానును దనపురంబునకు
నేతెంచి, మంత్రుల నింతులఁ గూడి
యాతాపసారాధ్యు నర్చించి మ్రొక్కి-
ప్రణుతించి పలికె: "శోభవ్యాత్మ, నాకు
గణుతింప మునిశాపకారణంబునను
మగువఁ గూడఁగరాదు మరణోక్తిభీతి;
మగవాని నొక్కని మదయంతియందుఁ
గులమెల్ల నిలుపంగఁ గుదురైనవానిఁ
జెలువుగా నీవయ్య! క్షేత్రజుఁగాను."
అనుచుఁ బ్రార్థనసేయ నతఁడు గైకొనుచు
మనుజేశుసతియైన మదయంతియందు
నొకపుత్త్రు నుత్తము నుదయింపఁజేసి
ప్రకటించి రాజుచే బహుమానమంది
యుచ్చోటువీడ్కొని యాశ్రమంబునకుఁ
జెచ్చెర నేతెంచె శిష్యులుగొలువ.
అంత నదృశ్యంతి హర్షంబుతోడఁ
గాంతిమంతునిఁ బుత్త్రు ఘనతపోధనుని
రవినిభ తేజుఁ బరాశరుఁగనియె.
అవసరంబున వచ్చి యావసిష్ఠుండు
సకలకర్మంబులు శాస్త్రోక్తిఁజేసి,
ప్రకటించి పెనుపంగఁ, బ్రబలి యాసుతుఁడు

కాలోప[1] నీతుఁడై కలవిద్యలెల్ల
లీలమై నేర్చి, వాలికప్రాయమునను
దాతకు నెఱిఁగించి తపమునకరిగి
ప్రీతితోడఁ దపంబు పెక్కేండ్లుచేసి,
హరి ధాత హరులఁ బ్రత్యక్షంబుచేసి,
వరుస వారలచేత వరములువడసి,
మరలి యేతెంచి యామహాత్మకుండు
గురుతరంబుగఁ దాతకును భక్తిమ్రొక్కి
పలికె: "భవ్యాత్మక, ఫలియించెఁదపము ;
అలరి మిమ్మొకటి నేనడుగవచ్చితిని ;
పితృఋణంబుడుపని బిడ్డఁడేమిటికిఁ !
పితరులకెల్లను బ్రియముగా నిపుడు
ఘోరతపంబునఁ గుటిలరాక్షసులఁ
బేరుమాన్పెద నన్ను బ్రియముతోననుపు."
మనవుడు నమ్మౌని మనుమనిఁబలికె :
"ననఘ, తపంబేల యల్పంపుఁబనికి !
నుగ్రతపంబున నొకకీడు దోచు ;
[2] వ్యగ్రత దానిచే నణఁగులోకములు.
ఈయర్థమునకు నే నితిహాసమొకటి
ధీయుక్తిఁ జెప్పెద ధీరాత్మ, వినుము.
కృతవీర్యుఁడనురాజు క్షితియేలి మున్ను
జతురతఁ గావించె సకలయజ్ఞములు.
ప్రీతి యాజకులైన భృగునందనులకు
బ్రాఁతి దక్షిణలుగా బహుధనంబొసగి
యాపుణ్యఫలమున నాంద్రును దానుఁ
బ్రాపించె నాకంబు పార్థివోత్తముఁడు.

---

1. నియతుఁడై. 2. అగ్రత. (మూ)

ఆవెనుకఁ దత్పుత్త్రు లవని నేలుచును
ఆవిప్రులకు ధనంబబ్బుటయెఱిఁగి,
భృగుతనూభవులను బిలిపించి బలిమిఁ
దెగనియర్థముతృష్ణఁ దవిలియిట్లనిరి :
‘ద్విజులార, మీకేల విపులార్థతతులు ?
విజయింపవలె మాకు వేగంబ తెండు’.
అనిన, వారలు ధనమట్లీయకున్నఁ
గినిసి భార్గవుల నాక్షితిపులు చంపి,
దాఁచినధనములు దాఁకఁగైకొనుచుఁ
బూఁచి [1] యెవ్వనినిందుఁ బోడమనీమనుచు
నర్భకులాదిగా [2] నణఁగించుచోట,
గర్భంబు నొకకాంత గరిమతోఁదొడల
ధరియించెఁ బదియేండ్లు ; తగ నంతమీఁద
సురుచిరాత్మకుఁడైన సుతునిఁ గాంచుటయు,
నరయంగ నాపుత్త్రుఁడౌర్వుఁడై పెరిగి
జననిచే జనకులచావెల్ల నెఱిఁగి జాఁగాను. ”
ఘనతపంబొనరింపఁ, గలఁగెఁ ద్రిలోకములు ;
సురరాజుభీతిల్లె ; సూర్యుండుసల్లె ;
వరుదండెభవుఁ ; డజుండతిభీతిఁబొందె
నప్పుడౌర్వునితండ్రు లచటికివచ్చి
యుప్పొంగి పలికిరయ్యుగ్రతపోధనుని :

పితరు లౌర్వుని శాంతునిఁజేయుట

‘ఓవత్స ! యింక నీయుగ్రతపంబు
గావింపవలదు లోకములఁగాల్చెడిని
కృతవీర్యసుతులచేఁ గృతమున నేము
సతతధనాపేక్షఁ జచ్చుటలేదు ;

1. యెవ్వాఁడెందుఁ బోడమనిమనుచు. 2. అగణించుచోట. (మా)

పరలోకసౌఖ్యంబు ప్రాపింపఁగోలెకుఁ
బొరలి యావిధమునఁ [1]బొలిసితిమింతే.'
అనిన నౌర్వుఁడుపల్కు: 'నమలాత్ములార,
కొనసిన యీతపంబేమాన్తి నేని,
నన్నునే గాల్చు నీపవతపోవహ్ని ;
యున్నతి నెచ్చోట నునుతునే.' ననిన
నంతయుఁ జింతించి యామహాత్ములనిరి:
'వింతతపోవహ్ని విమలాత్మ! యుపుడు
జలముల [2]లోకముల్ జపియించెఁగాన
జలధిలోవైవుము జలము గ్రోలంగ.'
అనిన వారలమాటలంగీకరించి
యనిచి దండము వెట్టి యౌర్వుండుపోయి,
తనతపశ్శిఖి సముద్రములోన వైవ
ననయంబు బడబాగ్ని యై యుండె ; నంత
నౌర్వుఁడు నటవచ్చి యుంబయుఁ దాను
సర్వకర్మంబులు సలుపుచు నుండె.
కావునఁ బౌత్రక, కడిఁదితపంబు
గావింపవల దింకఁగార్యంబువినుము.
రాక్షసక్షయముగా రమణ జన్నంబు
దీక్షతోఁ జేయంగఁ [3]దివురుము నీవు."
అని వశిష్ఠుఁడుచెప్ప నప్పరాశరుఁడు
విని యిచ్చగించి యవ్వాసిసమధ్యమున
సకలసాధనములుఁ జయ్యనఁ గూర్చి
ప్రకటించి రాక్షసప్రళయయాగంబు
చేయుచునుండంగఁ, జెదరి దానవులు
నాయుజానకుఁ జెప్ప, నద్దేవుఁడపుడు

1. పోరితి. 2. జ్వలనంబు. 3. దిమురుము. (మూ)

పౌనరఁ బులస్త్యాదిమునులఁ బుత్త్రెర,
ననఘులే తెంచిరయ్యజ్ఞవాటికకు.
ఆరీతి వచ్చినయమ్మునీంద్రులకు
నారీతినర్ఘ్యాదులప్పరాశరుఁడు
గారవంబుననిచ్చి, కలితాసనములు
ధీరతఁబెట్టించి దృఢభక్తిఁబలికె :
“ ఓమహాత్మకులార, యోగ్యులమీర
లీమహికేతెంచు టేమి కారణము ?
ఏనుధన్యుఁడనైతి ; నింక నాపితరు
లానినసౌఖ్యంబులనుభవించెదరు.
ఏపని నాచేత నెసగుమీకిప్పుడు ?
చేపట్టి దయతోడఁ జేయించుకొనుఁడు.”
అనినఁ బులస్త్యాదు లాశక్తిసుతుని
వినయంబునకు [1] మెచ్చి వేడ్కనిట్లనిరి :
“ మహాత్మ, నీయట్టిమనుమండు గలుగ
మహి వశిష్ఠుండు నెమ్మదినున్నవాఁడు ;
ఆమహాత్ముని ధైర్య మాశాంతగుణము
నేమంబుతోఁ జెప్పనేర్తుమె మేము !
అతనితోఁ బగగొని యాకౌశికుండు
[2] మతకముసల్పిన, మాయదానవుఁడు
తినియె మీతండ్రుల దేవసన్నిభుల.
దనుజులుచేసినతప్పు గాదదియు ;
వారును మీతాత వరతపోమహిమ
బోరనఁ గాంచిరి పుణ్యలోకములు ;
కావున నీవింక ఘనరోషముడుగు ;
కావింపవలవ దీక్రతువు చాలింపు.”

1. ప్రొక్కి. 2. మతమునబల్కిన. (మా)

అని పులస్త్యాదు లిట్లానతిచ్చినను
విని పరాశరమౌని వేడ్కనిట్లనియె :
"[1] మీవాక్యమంతయు మీఱక [2] సేతు ;
నేవిధంబుననార్తు నీమహావహ్ని ?"
అనిన మౌనులుపల్కి : "అనఘాత్మ, దీని
నొసర హేమాద్రికి నుత్తరంబునను
గడుఘోరమైయుండుకాననమందు
వెడలింపు [3] మీ" వన్న వేగంబెపోయి
యనలంబుగైకొని యప్పరాశరుఁడు,
మునులవీడ్కొల్పి యిమ్ముల నంతలోన
దనుజాటవీ దాహ దావాగ్నిఁ బోలు
ఘనతరాటవిలోనఁ గడువేగ వైచె.
వైచిన నాచిచ్చు వనమెల్లనిండి
యేచి దావాగ్నియై యెప్పుడుమండె,
నప్పుడు శాక్తేయుఁ డలుకచాలించి
తప్పక చనుదెంచి తాతకు మ్రొక్కి,
యవ్వాకుఁ దల్లికి నతిభక్తినెఱఁగి,
మవ్వంఘఁదపములు మహిఁజేయుచుండె.
అట గౌశికుండును నతిఘోరతపము
పటుబుద్ధిఁ గావించి బహువత్సరములు
బ్రహ్మసంభవుచేత బ్రహ్మమెచ్చంగ
బ్రహ్మమునిత్వంబు భక్తితోఁబడసి,
యావశిష్ఠునకును నబ్జసంభవున
కేవెంట సరివచ్చి యెలమివర్తించె.
అనఘ, తపశ్శక్తి నందంగరాని
ఫలములుగలవె! సంభావితాత్ములకు.

---

1. మీకార్య. 2. పోలంగ నేఁడాజిభూమిగై సేతు. రం. నా, రా. యు. కా.
3. మీయగ్ని వేగంబె యనిన. (మూ)

ఎనయు నీతాపత్యహితవశిష్ఠాఖ్య -
ఘనమహాఖ్యానముల్ కడుభక్తి వినినఁ
జదివిన వ్రాసిన జనులకెప్పుడును
బొదలు సంపదలును బుణ్యజాలములు.
కావున భక్తితోఁగాంచితేని, మీరు
భావింప నొకమునిఁ బరమతపస్విఁ
జేపట్టియున్న నీక్షితి నెంతవారు
నేపట్టునను మీకు నీడుగాలేరు."
అనుచు నవ్విధమున సంగారపర్ణుఁ
డనయంబు చెప్పంగ నర్జునుండనియె:
"అనఘ, నీచెప్పినయట్లు చేసెదము;
వినుతాత్ముఁడగు నొక్కవిప్రుఁ జూపఁగలఁడె!"
అనుడు దివ్యుఁడనియెఁ: "నాచార్యుఁగాఁగ
నొనరింపఁదగువిప్రు నుర్వీశ, వినుము;
ఉత్కచంబనుతీర్థమున్నది యెదుట;
సత్కాంతినిధులార, చనుఁడు మీరటకు.
ధౌమ్యుఁడున్నాఁడందుఁ దాపసోత్తముఁడు;
సౌమ్యుఁడతండు మీచనవుచేకొనును.
ఆచార్యుఁగా మీర లతనిఁ బ్రార్థింపుఁ;
డాచుల్కఁదన మేఁగు నంతలో." ననిన
నంగారపర్ణుచే నంతయుఁ దెలిసి,
సంగతిఁ బాండవుల్ సంతసంబునను
అతనివీడ్కొని వేగ నాగంగ దాటి,
ధృతివచ్చి యుత్కచతీర్థంబునందుఁ

పాండవులు ధౌమ్యునిఁ బురోహితుఁగా వరించుట

దపమున్న ధౌమ్యు నుత్తమశుభారమ్యు
విపులవర్తనసౌమ్యు వేడ్కతోఁగాంచి

జననీసమేతులై సాగిలిమ్రొక్క,
ముని వారిఁ బూజించి ముఖవికాసమున :
" నేఁ డెటకో ! వచ్చితి రిటు నన్ను వెదకి ;
భూమి మీవృత్తాంతములు వినియుందు ;
దుర్యోధనుఁడు సేయుదుష్కార్యములకుఁ
గార్యంబుపుట్టనికరణిఁ బర్తింత్రు.
మిముఁ [1] గూల్చువారైన మీరు చింతించి
సమబుద్ధినున్న మీశాంతి వర్ణింతు.
వేడుకతళుకొత్త [2] విభులార, మిమ్ముఁ
జూడఁగంటిమి నేఁడు సుదినంబుమాకు.
మీరు కాలినవార్త మేదినిమ్రోయఁ
గౌరవకుల మేను గాల్పఁజింతించి,
మఱి యోగదృష్టి మీమనికి యెఱింగి
మఱవకున్నారము మముఁ గాంతురనుచు.
పరమకళ్యాణంబు పాంచాలువీట
దొరకొనుమీకు బంధువులెల్ల నెఱుఁగ.
అప్పుడు విని మిమ్ము నాంబికేయుండు
రప్పించి మఱి యర్ధరాజ్యమీఁగలఁడు."
అనిన సంతోషించి యతనికిఁ బాండు-
తనయులిట్లనిరి : " మీతత్త్వమిట్టిదియె ;
ఇచ్చలో మిముఁ బురోహితునిఁగాఁ గోరి
వచ్చితిమిచటికి ; వాత్సల్యలీల
ననుమతిచేసి మమ్మనుపుదుగాక ;
చనవలెఁ గాంపిల్యజనపదంబునకు."
అనుటయు నట్లకాకని పురోహితము
మునియియ్యకొని ప్రియంబున వీడుకొలుపఁ,

1. గెల్చువారుగా. 2. విభులార. (మూ)

కవచధారులువోలెఁ గదలి పాండవులు
జవమొప్ప నడచుచు సంప్రీతి [1] నడరఁ
బోవుచోఁ, గొందఱు భూసురోత్తములు
త్రోవ గుంపులుగూడి తోడ్తోన నడవఁ,
గ్రోధమించుకలేక కుంభినిఁబరఁగు
సాధువిప్రులఁగూడి జననియుఁ దారు
నడచి శరావతినది యుత్తరించి
యడరంగవచ్చుచోఁ, నంతఁ గట్టెదురఁ
గాంచిరి మణిసౌమ్య కాంచనరమ్య
సంచిత సురపురీ సమభాసురంబు,
గజరాజ భటరాజ ఘనరాజమ్రోఁగ
నిజకీర్తిగుణసుధా నిర్మలీకృతము,
నభ్రస్థలభ్రమ [2] దభ్రసందర్భ
విభ్రమాస్పద సౌధవీథిబంధురము,
కేళీగృహాంచిత కృత్రిమపుష్ప
లీలావిలోల శిలీముఖాకులము,
నిరుపమ తారుణ్య నిచితలావణ్య
వరవనితారత్న వైభవోజ్జ్వలము,
బహుళతర కుట్టిమ భర్మమాణిక్య
మహనీయ తోరణమార్గ శోభితము,
రవిరథవాహ విక్రమ [3] ధావనోత్థ
పవనచాలిత కేతుపట భావితంబు
నింపార ద్రుపదరాజేలుచున్న
కాంపిల్యనగరంబుఁ; గనుఁగొని యలరి
విప్రకోటులుఁ దారు వేడ్కఁ గౌంతేయు
లాప్రొద్దెసొచ్చి సూర్యాస్తమయమునఁ

1. నడుమ. 2. దర్భ. 3. దానహేతు. (మా)

గుమ్మరవాడలో గుణిరైయెన యొక్క-
కుమ్మరివానింట గుఱుతుగా విడిసి,
భిక్షాన్నములుదెచ్చి ప్రియముతోఁ గుడిచి
యక్షీణసుఖనిద్ర నందిరారాత్రి.
అంత స్వయంవరంబందుఁ బాండవులు
కాంతఁగైకొన రాచగమి మోములెల్లఁ
దెల్లనౌనిట్లని తెలిపినమాడ్కిఁ
దెల్లఁబాఱె సురేంద్ర [1] దిగ్భామమొగము ;
పుండరీకాక్షునిఁబొడగన్న నయన
పుండరీకంబులు బోరవ నెల్లి
వికసించుఁ బాండవవిభులకన్నట్లు
వికసించెఁ గొలఁకుల విరిదమ్మిగములు ;
విభులోలిఁ దమచేత విలువంపరాక
సభయులై యొండొండ జరుగుదురిట్టు
లని చూపిచెప్పినట్లాకాశవీథి
వెనుకొని చుక్కలు విచ్చిపోఁ దొణఁగె ;
ద్విజరూపధరుఁడెల్లిఁ దివియుఁ గార్ముకము
ద్విజకులంబులకెల్లఁ దేజంబువచ్చు
నని వేడ్కఁ దమలోన నాడుకొన్నట్లు
గొణఁగఁజొచ్చె ద్విజాలి గూడులలోన ;
వారణావతములో వహ్ని పాండవులఁ
బారణగొనెనని ప్రజలాడుకొనఁగ
నానిందఁ బాపుకో నగ్నిరాఁబోలు
సీనెలవునకన నెఱసంజ దోఁచె ;
విజయాస్త్రములఁ ద్రెవ్వు వీరులకెల్ల
గజవీథి యొసగంగఁ గాలకాలమున (?)

1. దిగ్భాగచయము. (మూ.)

నుదయించునన్నట్టు లుదయాద్రిసూర్యుఁ
డుదయించె నర్ఘ్యంబులొసఁగ బ్రాహ్మణులు.

ద్రౌపదీస్వయంవరోత్సవము

అటమున్న ద్రుపదుండు నఖిలదిక్కులకుఁ
బటులీలఁ గల్యాణపత్రికల్ వ్రాసి
క్షత్రకోటికిఁ జెప్పఁ, జయ్యన వారు
యాత్రామహాభేరు లందంద మ్రోయఁ
దమతమగొడుగులుఁ దమతమపడగ
లమితవైఖరి [1] మెఱయ నాప్రొద్దె కదలి
వచ్చుచో, శల్యుండు వజ్రితుల్యుండు
నచ్చినభుజబలోన్నతిఁ జెచ్చుపెరిగి :
'విలువంతు గుణిఁద్రుంతు వెలఁదివరింతుఁ
బలుకులేల !' ని వచ్చెఁ బాంచాలుపురికి ;
శిశుపాలుఁ డతిరథశ్రేష్ఠులతోడ
దశదిశలద్రువఁ బ్రతాపించి కదలి
తగినకోమలిగల్గెఁ దనకయ్యెకనుచు
నగియెడువారిఁ [2] గానక వచ్చె నటకు ;
దుర్యోధనుఁడు మహాద్భుతవైభవమున
ధైర్యభూషణులైన తమ్ములు గొలువ
నేకార్ణవఖ్యాతి నిభములు గొలువ
ఢాకతో వచ్చెఁ జుట్టపువానిపురికి ;
నలివేణిఁబొందాస నంగాధిరాజు
నలుగడఁ గవికీర్తనంబులు చెలఁగ :
'విజయుఁడుర్వరలేనివేళ [3] నేఁడెత్తు
గజయాన' నని వచ్చెఁ గాంపిల్యపురికి ;

---

1. మ్రోయు. 2. గానఁగవచ్చెనతఁడు. 3. రామెంతు. (పూ)

'రాకపోనరు పాండురాజనందనులు
నాకుఁజూడఁగఁగల్గు నయమొప్ప' ననుచు
నారాయణుఁడు వచ్చె నలుగడ [1] వృష్ణి-
వీరులు సేవింప విందుప్రోలికిని.
ఈరీతి మఱియు ననేకులు నృపులు
వారాశివలయిత వసుమతినుండి
చిగురుఁబోఁడి విరాలిచిక్కముచేరు
తిగిచినకరణి సంధిలిరి తత్పురిని.
ఉర్వీశులెల్ల నొకవంకఁ గూడ
నుర్వీభారము శేషుఁడోర్వలేఁడయ్యె.
పనిగొని సేనతోఁ బాంచాలుఁడట్టి
యినసోమవంశ్యుల కెదురుగాఁ బోయి
తడయక తోడ్తెచ్చి తగు విడిదలల
విడియించి, వారికి విభవంబుమెఱసి
యుపచారములుసేయ, నొకరీతి రాత్రి
నృపులువేగించిరి నెలఁతరాఁగోరి.
ఆఁడుబిడ్డకును స్వయంవరోత్సవము
నేఁడని ద్రుపదుండు నిజపురిలోనఁ
జాటింపఁబనిచిన, శంబరారియును
బాటింపఁబనిచెను బాణసంపదను.
మఱునాఁడు ద్రుపదుండు మనుజేంద్రసభలఁ
దఱిగొని యింద్రనందను వెదకించి
కానక, గజముపై గంటమొత్తించి
జానొప్ప నిట్లని చాటఁబుత్తెంచె:
"మంచలమీఁద వేమాఱుండి మిగుల
నంచిత పుష్పగంధాదులవలన

---

1. వృష్టి. (మూ)

రూపింప నొప్పుకార్ముక మెవ్వఁడేని
మోపెట్టి పంచాస్త్రములు వింటఁ దొడిగి
యంత్రమత్స్యమునేయు, నతఁడు ద్రౌపదికి
మంత్రదేవతగూర్చు మగఁడు గాఁగలఁడు."
అనిచాటుటయు, విని యారాజలక్ష్ము
లినుమడింపఁగ రాజులెల్లఁగైసేసి,
గుంపులై సింగంపుఁగొదములు వోలె
సంపదమెఱసి పాంచాలిరాఁగోరి
ధనువుపంపకమున్న తమమీఁద మరుఁడు
ధనువుపంపఁగఁ బోయి తగినవేడుకను
వందిమాగధులు కైవారముల్ సేయఁ
గ్రందైన మంచలు క్రమముతో నెక్కి
యెప్పుడెప్పుడు కృష్ణనీక్షింప మాకుఁ
జొప్పడు నని నిక్కిచూచిరెదుళ్లు.
విప్రులు వైశ్యులు [1]వృషలవల్లభులుఁ
గప్రము [2]గంధంబుఁ గైసేసివచ్చి
చెలువఁబాంచాలిఁ జూచినఁజాలు ననుచుఁ
గులములేర్పడ వచ్చి కూర్చుండిరచట.
ద్విజులలోపలవచ్చి ద్విజరాజవంశ్యు
[3]లజిన జటా వల్కలాంచితులగుచు
ఘనమైన రాజలోకములోనఁ జొచ్చి
పొనర నందఱకంటెఁ బొడవుదీపింపఁ
గొనకొన్న వేడుకఁ గూర్చుండి రంత.
కొనియాడు మానవకోటుల రవముఁ,
దునియని పటహాది తూర్యరవంబుఁ,
జెలఁగు భూసురుల యాశీర్వాదరవముఁ,
బలుకు లోకుల పక్షపాతరవంబుఁ

1. త్రిపద. 2. గంధింప. 3. అజిత. (మూ)

బోరుకలంగ నంభోనిధిఁద్రచ్చు
నారావమునుబోలె నప్పుడెంతయును.
అటమున్న ద్రుపదరాజాత్మసంభవను
బటుతరకల్యాణ [1] భాగ్య యోగ్యతలఁ
గై సేయఁబనిచినఁ, గలికి జవ్వనులు
చేసూటి బోఁటిమెచ్చినపరిపాటిఁ
జంపకతైలంబు చారుధమ్మిల్ల
సంపదకింపుగా సకియకు నంటి,
కలకంఠి నలసత గదియకయుండ
[2] నలకలు మెల్లన నతివకుదువ్వి,
కుంకుమ చందన గోరోచనముల
పంకంబు [3] సతిమేనఁ బసిమిరానలఁది,
నీలాలకాఁగుల నెఱి దొరలించి
యోలిఁబట్టినతీర్థ మువిదకు నార్చి,
మెత్తని [4] వలిపాన మెయితడి యొత్తి
యుత్తమాంగజలంబు లొయ్యన విదిర్చి,
తొడరి కాలాగరుధూపవాసనలఁ
దడియార్చి, మల్లికాదామముల్ దుఱిమి,
తిలకంబు బాలికాతిలకంబునుదుట
నలికంబుగాఁబెట్టి నగవంకురింపఁ,
గాటుక తెలిసోగకన్నుల వ్రాసి,
పాటించి మకరికాపత్రంబు లొత్తి,
స్వాతి తా ముత్తెమై చనుదెంచె ననఁగ
బ్రాఁతిగా నాసికాభరణంబు వెట్టి,
మృగనాభికప్రము మేలనచేసి,
మృగనేత్ర చక్కనిమొయిదీఁగె నలఁది

1. భాస్య. 2. నలకంట. 3. గతి. 4. వలిపెము. (మా)

వట [1] ఫలాధరకు దువ్వాట మావటముగఁ
దటుకునఁ గట్టి, యెంతయు ముదంబొదవ
మట్టెలు మొలనూళ్లు మణివలయములుఁ
గట్టి, నేవళములుఁ గంఠమాలికలు
బవిరె లుంగరములుఁబల్లేరుపువ్వు
లివియాదిగా సొమ్ము లింతికిఁ దొడిగి,
వాలికలైన నివ్వాళికలెత్తి,
బాలికామణికి సౌభాగ్యదర్పణము
చూపినఁ, దనరూపు చూడలజ్జించి
ద్రౌపది తనయింటి ధనువుచింతించి :
" యీకార్ముకమువంచి యెవ్వఁడే నన్ను
[2] గైకొనునల్లనా ! కాదొకో !" యనుచుఁ
[3] దలపోయఁ, జెలువలాధవళాయతాక్షిఁ
గొలువుకూటమునకుఁ గొమరొప్పఁదెచ్చి
యారాజునకుఁజూప, నతఁడుముద్దాడి
కీరభాషిణిఁ బల్లకీ యెక్కఁబనిచి
ఛత్రచామరములు [4] సకియలుపూనఁ
జిత్రవైఖరి మహాసేనలు నడవ,
సంతనకట్టి ధృష్టద్యుమ్నకపుడు
నెంతయుఁ బ్రియమున నిట్లనిపలికె :
" కన్నియ రాజమార్గంబునఁ జనుచుఁ
గన్నిచ్చయగురాజుఁ గైకొనరాదు ;
వెలయ బ్రహ్మక్షత్ర విట్ఛూద్రులందు
నలువొప్ప నెవ్వఁడైనను గొదలేదు ;
ఇవ్విల్లు మోపెట్టి యిషుపంచకమున
దవ్వులయంత్రమత్స్యమునెవ్వఁడేయు

1. బలాధరకి. 2. కైకొనువట్లనాకొకనాకనుచు. 3. తలపొల. 4. చలువలు. (మూ)

వనజాతముఖి వానివరియింపఁగలది.
వినఁజెప్పుమబలకు వీరులు వినఁగ
నతిభక్తిఁ బేర్కొని యట్టివీరులను
సుతకెఱింగింపుమీ చూపుచు." ననుచు
నెల్లరు వినఁజెప్ప నింతి యామాట
లెల్లను ధరియించె హృదయంబులోన.
ఇదెవచ్చెఁ బాంచాలి యిప్పుడిక ననుచు
నదెవచ్చెఁ బాంచాలి యుప్పుడిక ననుచు
నొక్కమొత్తంబులై యువిదపైఁ గవిసి
నిక్కినమెడలెల్ల నిడుపులుగాఁగ
రాజలోకము చూడ, రాజబింబాస్య-
కాజాడచూపుచు నగ్రజుండనియె :

ధృష్టద్యుమ్నుఁడు రాజులఁ బేర్కొని ద్రౌపదికిఁ జూపిచెప్పుట

" మలయజగంధి, యీమనుజేశుఁ జూడు,
మలవడ ముత్యాలహారముల్ వైచి
పన్నగపతిఁబోలె బాహువిస్ఫూర్తి
నున్నవాఁ; డితఁడు పాండ్యుఁడు నీరజాక్షి !
కుంతలపతివీఁడె కుటిలకుంతలుల
చింతా [1]స్థలులఁగాని చేయఁడు విడిది;
స్వారాజునకు నాత్మ చలియింపుచుండఁ
బారియాత్రాపురిఁ బాలించు నితఁడు.
మాళవేశ్వరుఁ జూడు మదిరాయతాక్షి !
బాలార్కనిభమాళి భరియించువాఁడు;
వీని యావనమున విహరింప రంభ
మేనక యూర్వసి మెఱసికోరుదురు.

1. స్థయల. (మా)

తరుణి, యీతఁడు పరంతపుఁడనువాఁడు
మరహాటకామినీ మదనమంత్రంబు ;
వీనిశాత్రవగేహ విపినమధ్యమున
నీనినపులులుండు నెందునుబోక.
భూరిశ్రవుఁడు వీఁడె పూఁబోఁడి, చూడు
ధీరుఁడు బాహ్లీకదేశనాయకుఁడు ;
బలుఁడు భీముఁడు సింహబలుఁడు మాగధుఁడు
బలమునఁ దనతోటిపాటివారనుచు
నెక్కువలావున నెపుడు మట్టాడుఁ.
జొక్కించుమగవానిఁ జూడుమా శల్యుఁ.
జేదీశు నిటుచూడు శిశుపాలు నబల !
[2] ఈదృక్శుభమువిని యెదిరి శూరులకు
బలవంతముననైన భామిని, నిన్ను
వలవంతఁ గొనిపోవ వచ్చినవాఁడు.
మధురిపుఁడెవ్వనిమహిమకుఁ గాక
మధురనుండకపోయె మహినొక్కపురికి ;
రాకేందువదన, జరాసంధుఁజూడు
నైకొనఁ డీవిల్లు కసవునకైన ;
అవనీశవరుల సహస్రసంఖ్యలను
శివగాత్రికై వీఁడు చెరఁబెట్టినాఁడు.
జగతి నక్షౌహిణిసంఖ్యలుగలుగు
పగ రాక్షసులఁజంపి ప్రజలలో నిపుడు
సాధులాగుననున్న జగదేకనాథుఁ
డాదినారాయణుండైన దేవుండు
బాణాసురునితోడి బవరంబునాఁడు
బాణునికై పూని భవుఁడువచ్చినను

2. యేదిశుభము. (మూ)

ప్రమథులతోడఁ బోల్పడి పోరినట్టి
సమరభీమునిఁజూడు జలజాక్షి, బలుని.
కర్ణుఁజూడుము వీఁడె కర్ణాంతనేత్ర !
దుర్ణివారుఁడు వీఁడె! దురములోపలను ;
ఎన్నికఁ [1] గవులకు నితఁడిచ్చుధనము
పన్నగపతియైన భరియింపలేఁడు.
కౌరవపతి వీఁడె కమలాక్షి, చూడు
ధారుణీశులనెల్లఁ దగనేలినతఁడు ;
వీనిధాటీభేరి వినినవీరులకుఁ
గానరావలెనొండెఁ గానఁబోవలెను.
నలువొప్ప ధృతరాష్ట్రునకు బిడ్డనిచ్చి
బలిమి భూస్థలిఁ జెల్లుబడిగాఁగ నేలు
బంధుసంపదఁ గాకిబలగంబుఁ దెగడు
గాంధారరాజు నోకల్యాణి, చూడు.
ఈతఁడు శూరసే ; నితఁడువిరాటుఁ ;
డితఁడు [2] భగదత్తుఁ ; డితఁడు సైంధవుఁడు ;
ఇతఁడు చిత్రాంగదుం ; డితఁడు సుషేణుఁ ;
డితఁడు సేనాభిదుం ; డితఁడు సుశర్మ ;
వాఁడె సుమిత్రుండు ; వత్సరాజితఁడు ;
వాఁడె చూడుము పౌండ్రవాసుదేవుండు ;
శ్రీనిధులదె చంద్రసేన సముద్ర-
సేన శుభాంగద చేకితానులును. ”
అనిచూపి వెండియు నవనిఁ గాంభోజ-
ఘనశూరసేన కేకయులాదిగాఁగ
నృపులఁ గన్గొనఁజేసి, నెమ్మిబ్రాహ్మణుల
నవరిమితాధ్వరాహర్తలఁ జూపి,

1. కాలకు. 2. భగవంతుడు. (మూ)

హేమకోటికిఁ బడగెత్తు వైశ్యులను
భామ కేర్పడఁజూపి, పాంచాలసుతుఁడు
ఆవరవర్ణిని నపరవర్ణులకు
వేవేగఁ జూపి యావిభులకిట్లనియె:
"సకలభూములవారుఁ జనుదెంచినారు;
శుకవాణి మీకు రాఁ [1] జూడద యురక.
ఇవ్విల్లు మోపెట్టి, యేనింట మీనుఁ
ద్రెవ్వ నేసినవాఁడు దీనికి మగఁడు.
[2] అంగవింతురుగాక యాకార్యమునకు
శృంగారనిధు." లన్నఁ జెలఁగి పార్థివులు,

మత్స్యయంత్రమేయుటలో రాజపుత్త్రులు పరాభూతులగుట

మూలగాలికిలేచు మొగిళులుపోలె
నోలి నందఱులేచి యుద్దండవృత్తి,
నంచిత పదఘట్టనారావమెసగ
మంచలపైనుండి మహిడిగ్గనురికి,
పైవుట్టములువుచ్చి పటులీలదాటి
....
....
యాభంగివచ్చిన యాకృతివోలె,
మనుజవార్ధిమథింప మంధరాచలము
చనుదెంచెనో విష్ణుసన్నిధి కనఁగ,
నిరువంకలను నడుమేక ప్రకార
పరిణతిఁ బుణ్యాత్ముపలుకునుబోలెఁ,
గదియ నక్కజమైనఁ గదిసి చేదూర్చి,
కదలింపరాకయుగ్గలము మల్లాడి,

---

1. జూడక. 2. అంగలించు. (మూ)

కొందఱువిరిగిరి ; కొందఱావిల్లు
చెందినవేడ్క వంచియు నెత్తలేక
కలఁగిరి ; కొందఱు కదలించి యెత్తి
యొలమి సించుక నారియెక్కింపలేక

. . . .

పూఁపునఁదివియుచోఁ బోవునోప్రాణ
మేపునఁ బాంచాలికిట్లు భూపతుల

. . . .

అనుచుఁబోయిరి కృష్ణ యాత్మలోనవ్వ ;
మునుపు కొందఱు వీరములు డిగ్గరైరి ;
ఘోరమైయున్నఁ గన్గొని కొందఱందు :
" నీరీతిఁ బాంచాలినీనియత్నమున
ముడివెట్టినో ! కాక, మొదల నీవిల్లు
కడఁగి యొక్కుండేనిఁ గదలింపకున్న ! "
అని చూడభీతులై యందంద నిలిచి
కనుఁగొనుచుండిరి ఘనశరాసనము.
మఱికొంద ఱవ్విల్లు మలయుచుఁగదిసి
నెఱిఁగదల్పఁగలేక నివ్వెఱఁజనిరి.
కొంద : " ఱీవిల్లేల ! కోమలియేల !
యిందఱలోపల నీసిగ్గులేల !
ఊరకుండుటకార్య ; మువిదకై నోళ్లు
నూరకుండుటకార్య మొప్పుగా " ననిరి.
అంత జరాసంధుఁ డావిల్లుగదిసి
పంతంబుతోనెత్తి ప్రజలెల్లఁ బొగడ
మిడికొప్పునకు నారి మినపగింజంతి
కడమగా నెక్కించి గ్రక్కునవిడిచె ;
అటువిడిచిన వ్రాలునావింటిక్రిందఁ
బటుసహస్రములీల్గెఁ బ్రజలుసందడిని.

మద్రేశుఁ డప్పుడు మదమునఁగడసి
యద్రిఁబోలినచాప మవలీలనెత్తి,
పెడగాల నడుమూఁది పెసరగింజంత
కడమగా నెక్కించి గ్రక్కున విడిచె.
శిశుపాలుఁడును దనచేతికి విల్లు
వశముగానెత్తి భూవరులెల్లఁ జూడ
వడిఁ గొప్పునకు నారి వరిగింజయంత
కడమగా నెక్కించి గ్రక్కున విడిచె.
అంగాధిపతి కర్ణుఁ డార్చుచు వచ్చి
యంగద నాచాప మవలీలనెత్తి
'యక్కట! వీనిపాలై పోదు' ననుచు
నక్కన్యవీక్షింప, నలువొప్ప నార్చి
విడువనిలావున వెండ్రుకయంత
కడమగా నెక్కించి గ్రక్కునవిడిచె.
హాలపాణి మొదలైనయాదవులెల్లఁ
దలపడఁజూచిన, దైత్యారిగదిసి:
"విప్రులతోఁ బాండవేయులు వచ్చి
యీప్రసంగమునకై యిదె యున్నవారు;
వారికై ద్రుపదుండు వరమునఁగన్న
వారిజాక్షికి మీరు వలదాసచేయ;
వినుతిఁ గన్నులుగలవేల్పులవోలెఁ
గనుఁ;" డని వారలఁ గదియనీఁడయ్యె.

అర్జునుఁడు మత్స్యయంత్రమేయుట

మఱియెవ్వరును వింటిమాటాడవెఱచి
ముఱుఁగులకొదుగుచో, మఘవాత్మజుండు
కరియూధములనుండి కరిరాజులేచు-
సరణి మహీదేవ సభనుండి లేచి

చాపంబుగదియుచో, శక్రజుఁజూచి
యాపార్శ్వచరులెల్ల నటతమలోన:
"నద్దిరా! సతిమీఁదనాస బ్రాహ్మణున;
కిద్దీర్ఘమైనవిల్లెట్లు! తానెట్లు!
పార్థివేంద్రుల సిగ్గుపఱచినదాని
నర్థిడగ్గఱిరె మేలనవచ్చు వీని!"
ననిరికొందఱు; కొందఱు: "శ్లేల! వీఁడు
ధనువునకెంతయుఁ దగియున్నవాఁడు;
ధరణిపై నెవ్వరెంతటివారుగలరో!
పరికింపుచుందము భావికార్యములు;
నృపుల నుల్లస [1] మాఁడనెగడిన బాణ-
తపముపెంపైక్కనఁ దనకునున్నదియొ!"
అనుచోట, మఱికొంద: "ఆశ్లేల! వీఁడు
ఘనమంత్రసిద్ధుండు గాఁబోలు మొదల;
అట్టివారలకు సాధ్యముగానిదెద్ది!
యెట్టిదో కాక యీయింతిభాగ్యంబు!"
అని. రంత, బ్రాహ్మణులతనిదీవించి:
"ఘనుఁడ, మాకపకీర్తి కట్టకుమయ్య!
[2] యిందని లావున నీవిల్లువంచి
కందువగన్నట్లు ఘనయంత్రమేసి,
కల్యాణదేవతకరుణ గైకొనుము
కల్యాణగీతివాక్యములు మిన్నంద."
ననుచుండ నాపార్థుఁడావిల్లు గదిసి,
పావనఁ బ్రదక్షిణంబుగవచ్చి నిలిచి,
జడధులు దశదిశాచక్రంబు భీతి
నడుక భుజాస్ఫాలనంబొనరించి,

---

1. మాఁడినుడిగిన. 2. యిందఱి. (మూ)

లలి మత్తకరి యిక్షులతయొత్తినట్లు
లలవోక విల్లెత్తె సమరులువొగడ.
ఎక్కుడెట్టినవేగ మెవ్వరుంగాన
రక్కన్యకయె కాంచె హరిమున్నె కాంచె.
పెనఁచినగొలుసుల ఘళఘళధ్వనుల
ననిచి యొక్కటిగాఁగ నారిసంధింపఁ,
గలఁగె నంభోనిధుల్ ; కంపించె గిరులు ;
తలఁకిరి సప్తపాతాళవాసులును ;
పరఁగఁ బ్రత్యాలీఢపాదుఁడై నిలిచి,
పురలక్ష్యమీక్షించుభూతేశువోలె
నేనమ్ము లొక్కట నేయనుంకించు
మీనకేతుఁడువోలె మీఁదమీనమర
హరిమెచ్చ హరిమెచ్చ నఖిలంబుమెచ్చ
శరములిమ్ములవెంట సంధించి నరుఁడు
ఆననాంబుజమెత్తి, యంతరిక్షమునఁ
గానవచ్చియురాక కడుసూక్ష్మరేఖఁ
జపలచిత్తమువోలెఁ జలియింపుచున్న
కపటలక్ష్యముఁగాంచి, కళవళపడక
తప్పనిచూడ్కి నందలిమర్మమెఱిఁగి
యొప్పునాత్మనుగన్న యోగియువోలెఁ
గర్ణాంతకృష్టభీకరమార్గిణుండి
తూర్ణమై ఖరిఁ బాఱఁ దూపులేయుటయు,
నవి హంసములువోలె నంబరవీథి
నీవలావలఁబోక యేకమై నడవ,
నంచితగతి లక్ష్యమనుమృణాలమును
ద్రుంచి, యంతటఁబోక తోడ్తోనసగసి
లీల నేఁగురపెండ్లిలేఖలాయింద్ర-
ప్రోలి కర్జునుఁడంపఁ బోయినట్లరగె.

మొగి రాజలోకసముద్రమధ్యమునఁ
దగిన మత్స్యము వ్రాలె దృష్టింపజగము.
అప్పుడు సిగ్గును నానందకళయుఁ
దప్పక సాత్త్వికోదయము దీపింపఁ
బాంచాలి వెసవచ్చి పార్థుకంఠమునఁ
జంచరీకారావ సంతతితోడి
పుష్పమాలిక వైవఁ, బులకించి నరుఁడు
పుష్పాస్త్రముల నారువోసినట్లగుచు
నావేళఁ బ్రేమఁ గంఠాశ్లేషమూర్తిఁ
గావించెనని యాత్మగణుతించుకొనియె.
ఇదిమంత్రబలమని యెన్నిరి నృపులు ;
యదుకుమారులుఁ దాను హరి సంతసిల్లె.
పైపుట్టములువీచి బ్రాహ్మణులార్చి
రాపజ్జ నైదమ్ములపుడువీక్షించి ;
పురుహూతసుతుమీఁదఁ బువ్వులవాన
కురిసిరి సురలంతఁ గొనియాడి దిశల.
భేరీమృదంగాది భీమఘోషంబుఁ,
జేరి పాఠకకోటిచేయుకీర్తనము,
విప్రులు చెలఁగిదీవించు సంభ్రమము,
సుప్రసన్నతనొప్పు సురసన్నుతులును,
నేకమైయుండంగ నింద్రజభాగ్య
మాకంజజుఁడుఁ గొనియాడలేఁడయ్యె *.
అనియిట్లు జనమేజయావనీంద్రునకు
మునిచెప్పె ననిచెప్ప మోదించి వారు:
'ననఘాత్మ, తరువాతనైనవృత్తాంత
మనువొప్పఁజెప్పవే!' యనియడుగుటయు,

ఇది సదాశివభక్త హితగుణాసక్త
సదయస్వరూప కాశ్యపగోత్రదీప
శ్రుతిపాత్ర వల్లభసూరిసత్పుత్ర
మతిమద్విధేయ తిమ్మయనామధేయ
రచితాదిపర్వ నిర్మలకథయందు
నుచితమై యాశ్వాసమొప్పె నాలవది.

సప్తమాశ్వాసము

శ్రీకర, శ్రితకల్పవృక్షావతార,
పాకశాసనభోగ, భవ్యసంయోగ,
నీలవర్ణనిమీఁద నిజమైనభక్తి
కీలుకొల్పెడువివేకీ చిత్తగింపు;
అక్కథకుఁడు శౌనకాదిసన్మునుల
కక్కథాసూత్రమిట్లని చెప్పఁదొడఁగె.
అంత నావైభవంబంతయుఁ జూచి,
శాంతితో హరిచూడ శమననందనుఁడు
కవలిరువురుఁ దాను గ్రక్కునలేచి
జవమొప్పఁ బోయెఁ బాంచాలి రానమ్మి.
విల్లువంపఁగరాక విఱిగినసిగ్గుఁ,
బల్లవాధర విప్రపాలైనసిగ్గుఁ,
బ్రజలుమెచ్చక తమ్ముఁబలికినసిగ్గు
నిజమనోవీథుల నిగుడఁ బార్థివులు
కలశాబ్ధి కల్పాంత ఘనపవనమునఁ
గలఁగినట్లుకలంగి కడుఁ దమలోన:

అసూయచే ద్రుపదుపైనెత్తివచ్చినరాజుల విజయుఁడు పరాజితులఁజేయుట

"మనలఁ బాంచాలుండు మాయలువన్ని
తనయస్వయంవరోత్సవమని కూర్చి,
మంత్రసిద్ధుండైన మానవుచేత
యంత్రంబుసేయించి యటుగన్యనిచ్చె.

చదురులు మనకోడఁ జనునె యాతనికిఁ !
గదనోర్చిఁ గూల్తము కలుషాగ్నులుడుగ."
అని యేకయత్నులై యరదము ద్వరద
మనుపమాశ్వములు జోళ్ళాభరణములు
విలు కోల మొదలుగా వీరయత్నములు
వెలయ సన్నద్ధులై వేల్పులుబెదరఁ
గమలజాండంబల్లకల్లోలపడఁగ
సమకొన్న భేరినిస్సాణముల్ మ్రోయ
[1]సమవర్తి సంవర్తచండమార్తాండ
సమరేఖ నస్త్రశస్త్రంబులు మెఱయ
నార్చుచుఁ బాంచాలునరికట్టుకొనినఁ,
జర్చింప నసమానసమరమై యతఁడు
క్షాత్రతేజముమించి జయముతోనున్న
శ్రోత్రియసభమాటు చొచ్చెఁ; జొచ్చుటయు,
విప్రు: "ఓహో! యేలవెఱచెదు ద్రుపద!
క్షిప్రము తుమురుచేసెదము పార్థివుల.
నడినెత్తు లడఁతుమా! నలిపుస్తకముల;
మెడలు బిగింతుమా! మీఁదిధ్రోవతుల;
దండంబులున్నవి; దర్భలుచాలు;
నొండొండ మంత్రింప నుదకంబుగలదు;
హుంకారముల శక్తియొకవంకఁ బొదలఁ
బొంకంబుచెడదు తపోవైభవంబు;
[2]మొగమోటములుమాని మూఁకలకుఱికి
[3]యగలింతుమా! సేనలటునిటు పడఁగ."
అనునంత, నర్జునుం డఱనవ్వునవ్వి:
"పనివడి మీరేల పలికెదరిట్లు!

---

1. సమవర్త. 2. మొకమాటములు. 3. అగలింతుమా. (మూ)

ఉవిద నేఁగైకొన్నయుడుకునఁ గాదె!
తివిరెదరిట్లు ధాత్రీపతులెల్ల.
నాకాంక్షఁదీర్తు ; రంభాదికామినులఁ
గైకొనఁజేసెదఁ గ్రమముతోడుతెసు ;
ధృతి సన్మునాశీర్వదింపుఁడు చాలుఁ
జతురత ద్రుపదరక్షణ మేనొనర్తు.”
అని యర్జునుఁడు విప్రులనుమతివడసి,
తనకుఁ బాంచాలుండు తగనిచ్చినట్టి
సమరోచితాస్త్ర శస్త్రములు ధరించి,
కమనీయకవచంబు గైకొని యపుడు
చలియింపకుండఁ బాంచాలి వేతోక్క
స్థలముననుంచ ధృష్టద్యుమ్నుఁబనిచి,
భీమసహాయుఁడై పృథివీశకులముఁ
జీమలకంటె సూక్ష్మించి చూచుచును,
శరములేయుచుఁ బల్కె శక్రనందనుఁడు :
“హరిణాక్షి రాదింక నాలంబులేల!
చాలుమీయలుక ! పాంచాలుపై [1] నుఱుకఁ
బోలునే! యతఁడేమిబొంకె మీరొడల!
గుఱివెవ్వఁడేసినఁ గూఁతునీఁగోరి
మఱికదా రప్పించె మక్కువ మిమ్ము!
జనకుండు నిలుపఁడా! జానకికొఱకు
ననలాక్షువిల్లు బ్రహ్మోభేద్యముగను ;
మీకు సత్వంబున్న మృడునిపైనలుగుఁ ;
డీకలహమున మీకేది జయంబు!”
అనుడు మార్గణవృష్టి నందఱు ముంప,
మనుజేంద్రు నావృష్టి మరలించి నిలిచి,

1. నుఱిక. (మా)

నలుఁగడనిగుడు బాణప్రవాహములు
కలనువట్టని పాటి క్రందునఁబఱపి,
'యదెపోయెఁబోయె భీమానుజుం' డనుచుఁ
ద్రిదశులు దివిఁజూడ ద్విజకోటియాడ,
నాతిధైర్యమువీడ, నారదుఁడాడ,
[1] న్నాతూపునెఱినాడ, నతఁడల్కతోడ
[2] నగి పెద్దలడుగుప్రశ్నములకు సరిగఁ
దగ యాజ్ఞవల్క్యుఁడుత్తరమిచ్చినట్లు
కౌరవ కాళింగ గౌడాంగ వంగ
కేరళ కేకయ [3] కీచక సాళ్వ
చేది జరాసంధ సింధు గాంధార
వైదేహ బాణప్రవాహంబులెల్ల
ఘోరాస్త్రతతియును కుంభజుచేతఁ
బారణసేయించి పార్థుఁడుప్పొంగె.
[4] (అప్పుడు శల్యుండు నంగాధిరాజు
ముప్పిరిగొనుకోపమును సంభ్రమంబు
నీనును గదురఁ దీవ్రేషుజాలముల
నేసిరాపవనసురేంద్రనందనుల ;)
వేయుచో నొక్కమహీజమ్ము వెఱికి
వాయునందనుఁడును వారిపైఁగవిసె ;
వారిరువురు నంత వజ్రసంకాశ-
ఘోరబాణంబులు గురిసిరి మిగుల ;
ఆపవనజుచేత నరిరాజసేన
చాపకట్టై త్రెళ్లె సమరమధ్యమున.
రణభూమి యాత్మీంపరాక దేవతలు
మణివిమానములెక్కి మరలిరి దివికి.

---

1. వారూ:పు. 2. దాగి. 3. కీచకాస్వాంత. 4. గ్రంథపాతమగుటచే సందర్భానుసారముగా నీపంక్తులు చేర్చఁబడినవి. (యూ)

అన్యోన్యశరధార లనలంబు లీనఁ,
గన్యావివాహాగ్ని గతి మండుచుండె ;
లాజలగతి హారలత లందుఁదునిసె ;
రాజరక్తం బాజ్యరాజి[1]గాఁ దొఱఁగె ;
విసిరి భీముఁడువ్రేయు విఱిగినరథము
లసమున సమిధలై యాయగ్నిఁబడియె ;
ఆసర్వనృపుల వీరాలాపరవము
రాసిరై వేదమంత్రధ్వనిఁ బోలెఁ ;
బదిటఁ బదారింటఁ బండ్రెంట రెంటఁ
బదివేలు లక్ష తప్పనిసాయకముల
నాటింపఁ, జూచి సైన్యములురోషమున
మీటుగల్గినయట్టి మెఱవడితోడఁ
గరివాఁడు హరివాఁడు కాల్నడవాఁడు
నరదంబువాఁడునై యాశ్చర్యలీల
సవ్యసాచిరథంబు సందీక పొదివి
సవ్యాపసవ్య శస్త్రంబులఁ గప్ప,
వాయుజుండును సైన్యవారిధిమీఁదఁ
బాయక బడబాగ్నిపడినట్లు గదిసి,
తాపులుఁదోపులు దప్పఁ గావించి,
వీపుల దాపల విఱుగఁ ద్రొక్కుచును,
వాటుల వ్రేటుల వడిఁ బొఱిమీటి,
మీటుల గూటుల మొల్లెవాపుటను
గలగుండువెట్టి, దిక్కరిచొచ్చి కలఁచు
కొలనుసేసిన, గండుగాలి యబ్బలము
అర్జునుపసవ్రేట్ల నాభీమువాట్ల
జర్జరితాంగులై జడియఁజొచ్చుటయుఁ,

1. మీఁదొఱఁగె. (మూ)

గర్ణాదు [1]లొక్కఁడొక్కఁడ యేసికెక్కి
తూర్ణవైఖరి భీముతోఁ బార్థుతోడ
సమరంబు సేయ, నాచండాస్త్రవృష్టిఁ
గమలబంధుఁడు [2]డాఁగి కమ్మెఁజీఁకట్లు ;
అరుణరత్నాభ సంధ్యారాగ మొసఁగెఁ ;
గరికుంభదళిత ముక్తాతారలడరె ;
నిబిడహుంకృతి ఘూకనినదంబు లెసఁగెఁ ;
బ్రబలి బాణాంధకారము పెచ్చుపెరిగె ;
ధరణీశ్వరుల మోముదమ్ములు మొగిడెఁ ;
గర మొప్పఁ బ్రతిపక్షకలకలంబడఁగె ;
ఘనభూతమిథున చక్రంబులు గూడె ;
సనిమిషేక్షణ చకోరావలి చెలఁగె ;
వదలకెల్లెడ బాణవాయువుల్ వీచెఁ ;
గదనమొప్పె నకాలకాళరాత్రగుచు.
దేవేంద్రుఁ డమరావతీకవాటములు
వేవేగఁ బెట్టించె విజయాస్త్రభీతి.
పెండ్లికి [3]వచ్చినపెంపేది రంభ-
పెండ్లికేఁగిరి భటుల్ బీభత్సుఁడనుప.
రథములువిఱిగి, వారణములుదొఱఁగి,
పృథివిపైఁ బీనుఁగుపెంటలై పడియె.
అట్టిచో శల్యుఁడాహవదక్షు ననిలు-
పట్టి నార్చుచు నిల్వఁబట్టిన, నతఁడుఁ
దనకాలఁ దగిలినతామరనూలు
వనకరి గొనని కైవడిని గైకొనక
తానంత శల్యునిఁదగులఁబట్టుటయు,
లోనయ్యెఁగీర్తికి ; లోనయియతఁడు

---

1. లెక్కడెక్కడయేనకెక్కి. 2. ద్రాగి. 3. వచ్చుటపెంపోయి. (మా)

విడిపించుకొని భీము వ్రేయుచో, నతఁడుఁ
గడిమినాతనిలావు గైకొని తెలిసి
తానట్లు వ్రేయ నాతండుమూర్ఛిల్లె.
జానొప్ప వేవేగ శల్యుండు గదిసి
మల్లయుద్ధమునకు మతి తొడఁబడినఁ,
బెల్లార్చి భీముండు పృథివిపై కొంత
సదవుచ్చుకొని రెండు నగములుచేసి,
వదలక యువిరెండు వంకలఁజిమ్మి,
కనుమోసమునఁజొచ్చి కచ్చయు మెడయుఁ
వెనఁగొన నిరుగేల బిగియంగఁబట్టి,
కాలుకాల గ్రహించుగతిఁ జూచి, శల్యుఁ
డాలోనఁ గడు భీము నడఁగఁబట్టుటయు,
మంచుననిలువని మార్తాండుపగిదిఁ
బొంచినబంధనంబులు ద్రెవ్వ నిలిచి,
ననిలునాత్మఁదలంచి యనిలనందనుఁడు
ఘనశక్తి నిరుగేలఁ గబళించి యెత్తి,
మలయువైచినయట్లు మహిఁద్రెళ్ళవైవఁ,
గలకల నవ్విరి కన్నవారెల్ల.

అర్జునుఁడు కర్ణు నోడించుట

కానీనుఁ డట పార్థుఁగట్టల్కఁదాఁకి
నానాస్త్రములు మేననాటి యార్చుటయు,
సింహంబునకుఁ బ్రతిసింహ మన్యోన్య-
సంహారమతిఁ దోచుచందంబు దోచె.
ఆవేళఁ జూచుసైన్యము లిరువురను
భావించు తమలోనఁ బలుకుదురిట్లు.
“ ఈతండు నీతండు నేమాదురొక్కో !
చాతుర్యరేఖల సరివచ్చినారు ;

పోలికలిట్టివిభువిని నెన్నిలేవు !
వాలంపవాన సర్వముఁగానవచ్చు ;
[1] నంటిన భావమెన్నఁడు నిరువురకు
వింటలే ; దిదియొండు [2] విన్నదిలేదు ;
కుడువఁబోవుచు నేలకూరాకులడుగఁ
దొడిర ; " మ్మనుచునుండఁదొడరి రిర్వురును.
బలశిలీముఖ [3] శాతభల్ల నారాచ
విలసార్ధచంద్రాది విశిఖంబులేసి,
రెండొరుచాపంబు లొండొరుపడగ
లొండొరుకవచంబు లోలి ఖండించి,
ధనువులు నాలోన ధరియించునంత,
నినతనూజుఁడు ఫాలమేడింట గ్రుచ్చి
కోదండగుణ మొక్కకోలఁ ద్రుంచుటయు,
మోదించి చిఱునవ్వు మొలవ నర్జునుఁడు
నారిగైకొని నాల్గునారాచములను
వారిజాప్తతనూజువక్షంబు నాటి,
మూఁడువాలమ్ముల ముఖవీధిగ్రువ్వ,
వాఁడర్జునునిగ్రుచ్చె వాఁడితూపులను
పటుతరనారాచపంక్తులీరీతిఁ
దటుకున నేయుచోఁ, దగనర్జునుండు
సరికక్షనిలువక శాతనారాచ-
నిరవధి [4] వృష్టి నించిన, మూర్ఛఁబొంది
భానుతనూజుండు వడివడిఁ దెలిసి
యూనిననెత్తుట నుదయార్కురీతిఁ
బగులుమేనికిఁగాక పడగకుఁగాక
తెగుసారథికిఁగాక తేరికిఁగాక

1. అట్టైన. 2. విందును. 3. క్షుర. 4. ముష్టి. (మూ)

గాలివానఁ జరించు కారాకువోలెఁ
జాలఁ దూలి చలించి శక్రజుఁ బలికె :
" నన్నిట్టు మార్కొని నడుఁకక నిలిచి
కొన్ని బాణము లేయఁ గుంభినిమీఁద
హరిసూనుఁ డోపు శ్రీహరి యోపుఁ గాక
బిరుదుల మూఁడవపేరు నే నెఱుఁగ.
నీ వెవ్వఁడవు నాకు నెఱిఁగింపు తొలుత ;
చేవేఁడి మఱి కాని సేఁగు నీమీఁద ;
నిజవిద్య మఱి కాని నెఱప నీమీఁద ;
ద్విజమాత్రుఁడవొ ! కాక [1] ధృష్టతె ? " యనిన
ననిమిషేంద్రునిపుత్త్రుఁ : " డా ప్రసంగంబు
వెనుక చెప్పెదఁ గాక ; వినుము విన్నవుడు
తల దునుమక మానఁ దప్పింపఁ గొనుము :
పలుకులతో నీకుఁ బని లేదు కర్ణ ! "
అని వేగ మీఁద దివ్యాస్త్రంబు లేయ,
ననిఁ గాలువొందక యతఁ డువణంకి
'విప్రుని విన్నేయ వెఱతునే' యనుచు
క్షిప్రవైఖరిఁ బాఱె సేనలు చెదర.
ఆకర్ణశల్యు లిట్లైన, విస్మయము
గైకొని యిట్లనుఁ గౌరవేశ్వరుఁడు :
" ఆలంబులోఁ గర్ణు నలయించి తఱుమఁ
జాలు నెరయొకఁడు ! వాసవి చాలుఁ గాక ;
లోపంబు లేక శల్యునిఁ ద్రెళ్ళవైవ
నోపు నెరయొకఁడు ! వాయుజుఁ డోపుఁ గాక ;
ఉఱికెద వీరిపై నొగి విప్రు లనక
నఱికెద ; నా వెంట నడువుఁడీ దొరలు.

---

1. ధృష్టమెట్లనిన. (మూ)

అనఘులార! యనిత్య మధ్రువప్రాణ
మనుమాన [1]మీఁ చందమున మున్నువినరె!”
అనియార్చి కదియుచోఁ, హరివారికనియె:
“జననాథ, యీవృథాసాహసం బేల!
కరమొన్నఁ దమకు శక్యముగానిపనికిఁ
జొరక నెమ్మదినున్కి సుమతికి మనికి.
విలువంచినప్పుడే వీరలబలిమి
తెలియవు నీ కేమితిక్కవట్టినదా!
ఇరువురుగూడినా రిలకెల్లఁగలరు;
వరుస నెవ్వరు తోడువత్తురో వెనుక!
దొలఁకొన్న విగిపాటి దునియదు రణము;
మరలుటకార్యంబు గాకుఁ జూచినను.”
అనిచెప్ప హరిమాట లతఁడు పాటించి
తనవీరసైన్యంబు తప్పక త్రిప్పి,
పనిగానిసిగ్గునఁ బట్టణంబునకుఁ
జనుచు [2]మేలందినజాడగా నడచి
కరిపురికరిగినఁ, గలరాజులెల్ల
మరలిరి తమతమ మనికిపట్టులకు.
తనియ దక్షిణ లిచ్చి తమగ్రామములకు
ననిచెఁ బాంచాలుండు నంత బ్రాహ్మణుల.
ఇట భీమపార్థులు నింతిఁ దోడ్కొనుచుఁ
బటువేషములతోడ వచ్చిరి మరలి.
కుంభినీపతులిట్లు కోమలిఁగొనుచుఁ
గుంభకారులవాడ కొమరొప్పఁ జొచ్చి,
తమవిడిసిన [3]యింటిద్వారదేశమునఁ

1. మాచంద్ర. 2. యేలించిన. 3. యట్టి. (మా)

అర్జునుఁడు ద్రౌపదినిఁ దల్లికి నివేదించుట

గోమరొప్పనిలిచి: "ఓ కుంతి! ముదంబు
లూరఁగ నటపోయి యొకభిక్ష దెచ్చి
నారమిచ్చితి;" కన్న నాతి: "వేవేగఁ
గొదలేక భిక్ష యేగురుఁ బంచుకొనుఁడు
మొదలనెట్లట్లు,"ని యనుమట్టు నాడి
వెలుపలకే తెంచి వీక్షించునప్పుడు,
నెలకొన్న పంచవన్నెలబొగవోలెఁ
బూని వర్షమువెంట భువిఁడిగ్గి మెఱుఁ-
గా నేరకున్న తొలుక్రొమ్మెఱుఁగువోలెఁ
దూరఁ జెందొవరేకుదొనఁ జోటులేక
జారిన పంచాస్త్రశరమును బోలెఁ,
జెదరక శుక్రసంజీవనివలన
బ్రదికిన బంగారుప్రతిమయుఁబోలె
నభినవశ్యామాంగి యలినీలవేణి
త్రిభువనలక్ష్మి యత్తెఱవయుండంగ,
వీక్షించి యానందవివశయై కుంతి:
"యాక్షితిఁ గంటినే యిటువంటికొత్త!
ఇందుఁజూచి కలంగు నిందుకాంతముల
పొందునఁ గన్నులీపొలఁతి నెమ్మోముఁ
గనుఁగొని హర్షాశ్రుకణములు విడిచె;
వినక కానక యేల వీరి నిట్లంటి!
నెప్పుడు నన్నట్టులే వీరనంటి;
నిప్పువ్వుఁబోఁడి చొప్పెఱుఁగలేనైతిఁ;
జయ్యన మీఁదువిచారించికాని,
యెయ్యెడఁ బలుకుట యిదికార్యహాని.
తనయులు రారని తలఁకుచునుండి
మనముచలించి యామాటలాడితిని.

ఏవురకొకయింతి నాఁడియు నక్రమము!
నావాక్యమునకుఁ దప్పి నడవరెన్నఁడును;
ధర్మమేగతియుండెఁ దలకూర్తు." ననఁగ
ధర్మరాజంత నంతయు వినివచ్చి,
తమ్ముఁడుఁ దానును దల్లికి మ్రొక్కి,
తమ్ములఁ జూచి యాద్రౌపదిఁ జూచి,
హరినూతి యిట్లను: "అర్జున, నీవు
వరియింతుగాక యీ నాయతాక్షిఁ;
జాపచారాతురిఁ గాదె చనుదెంచె!" అనఁగ,
నాఫల్గునుఁడు: "ఇట్లేల యానతిచ్చెదవు!
అన్నవు నీవుండ నర్హమా! నాకుఁ
గన్నియ మున్నాడి కైకొన దేవ!
మీరు వరింపుఁడీ మృగరాజమధ్య;
నేరూపమున మాకు నిదిమనోహరము.

. . . .

అనఁగాక యేమి, మృగాక్షి యేవురకు
మనమున నభిలాషమగ్నయై యుండె."

. . . .

నావిధంబంతయు యమసూతి యెఱిఁగి,
దేవేంద్రసుతుఁ జూచి తేటనవ్యమర :
"నేవురువరియింత మీపువ్వుఁబోఁడి;
నేవెంట గురువాక్య మేటికిఁదప్పు!
కుంతి 'యేగురుఁబంచుకొనుఁ' డన్నమాట
యెంతయుఁ బాటింత మిది బాటరాదు.
భావింప నిదిధర్మపథముగాకున్న
నేవురకును బ్రేమ యుండేల కొలచు?
వ్యాసమహాముని వాక్యంబులెల్ల
వాసమే! మనకు ధౌమ్యుఁడుఁ జెప్పెనిట్లు."

కృష్ణుఁడు పాండవులఁ జూడవచ్చుట

అనునంత, రామసహాయుఁడై శౌరి
కనకరథంబున గరుడాంకమమర
[1] మేదినిడిగ్గిన మేఘమోయనఁగ
నాదినారాయణుండచటికే తేరఁ,
దమకుఁ బ్రాణముగాన దైత్యారిరాక-
కమర మేనులువొంగ నతిసంభ్రమమున
నాచారములుసేసి, యున్నతపీఠముల
[2] నాచారుమూర్తుల నర్థిఁబూజించి,
సేమంబులడుగుచు శ్రీకృష్ణుఁజూచి
భీమాగ్రజుఁడువల్కెఁ బ్రేమరెట్టింప :
“ లక్కయింటికిఁదప్పి లక్ష్మీశ, యేము
తక్కక వెడలి యీధాత్రి నేరికిని
వివరింపఁగారాక విప్రవేషములు
నివిడివర్తించుచో నీవెట్లుగంటి ?
భువనంబులన్నియుఁ బుక్కిటనిడిన
దివిజవంద్యుఁడవీవు తెలియనిదేది ! ”
అనినఁ గృష్ణుఁడుపల్కు : “ నమరులకైనఁ
గనుఁగొనఁ బనిగొనఁగారానివిల్లు
నృపతులందఱుఁజూడ నీసహోదరుఁడు
చపలాక్షికై వంచె సత్వంబుకలిమి ;
ఇట్టిచేతల మిమ్మునెఱుఁగుట యరుదె !
పట్టిచూడఁగరాక ప్రబలులోకముల.
దుర్యోధనుఁడు సేయుదుష్కార్యములకు
ధైర్యసమ్మతులార, తగులక మీరు

---

1. మేదికి. 2. ఆచార. (మా)

వెడలితి ; ఇదిపదివేలు మా మేలు ;
కడపట నిచ్చోటఁ గంటిరి శుభము
'ధర్మమొక్కఁడున్నైనఁ దలఁగాదు' ననుట
ధర్మాత్మ, నిజమయ్యెఁ దలఁప మీయందు.
రప్పించు మిమ్ము ధృతరాష్ట్రుఁ డిక్కడికి ;
నిప్పించుఁ [1] ద్వాదాభగ మీనె చూచెదను.
ఈవైభవమ్మెసు [2] మ్మెచ్చుసమాయు ;
భావింపఁ గురురాజుఁ బార్థ, సమ్మకుము ;
ఏనింకఁబోయెద ; నిచ్చటనున్న
మానిర్ణయములకు మెచ్చుగా." ననుచుఁ
గుంతికిఁ దత్పుత్త్రకులకును జెప్పి
కంతుజనకుఁడు వోయెఁ గదలి ద్వారకకు.
అప్పాకింద్రజు [3] గెల్పు నాత్మసంభవుని
నొప్పియుఁజూచి, మనోవ్యథ నినుఁడు
జగమునిర్వాహంబు చాలించెననఁగ
మొగి [4] మింటఁ బశ్చిమాంబుధిచాయ డిగ్గ ;
'తగఁ గాలనృపతి యాధర్మాధికులను
బగలుచేసెదవని పట్టించె గిరిని

....

....

రథమునగంబు సారథిపిచ్చుగుంటు
రథికుఁ డట్లయ్యెఁ జేరఁగవచ్చె సన్ను'
[5] అని ప్రతీచీకాంత యనురక్తినెఱపెఁ
[6] దనువెల్లననఁగ సంధ్యారాగమొసగె ;
'ఇందిర హరిదేవి యిల్లడసామ్ము
మందిరమనివచ్చి మనలోన జేరెఁ ;

---

1. దదాభగ. 2. మ్మెచ్చె. 3. గెల్వ. 4. మిన్ను. 5. అనిప్రాచీ.
6. తనువెల్లి. (మా)

జేఁగటిపొద్దా రక్తింతొ' ముసుఁగట్లు
మూఁకలుమూఁకలై మొగిడెఁ బద్మములు ;
వరుస మిన్ననునీలవస్త్రంబుమీఁదఁ
బలుపుమై ముత్యాలు పచరించిరనఁగ
నక్షీణ తారతమ్య ప్రభావమున
నక్షత్రకులములు నభమునఁదోఁచెఁ ;
దనమీఁదఁ బార్థుండు ద్రౌపదిఁదెచ్చు-
కినుకఁబోలిక నుర్వి గిట్టుచ ¹ శ్రీలు
నూపక మేలుఁగాఁచుంచె ననఁగ
వేపఱ్ఱెఁ జీఁకట్లు విశ్వంబునిండ ;
శ్రీకంఠుఁ డర్ధనారీస్వభావంబు
గైకొన్న, నతనివక్షము ² తెన్ను చూచి,
యాలీల తమకురా ³ నట్లాడె ననఁగ
నోలినొప్పెఁ గొలంకు లొంటిజక్కవలఁ ;
జంద్రాన్వయుల పెండ్లి సంభ్రమంబునను
జంద్రునెచ్చెలులెల్ల సంప్రీతిఁగనుట
తగవని వికసించెఁ దత్కైరవములు
జగతిపైఁ బర్వెఁగఁ జంద్రికావితతి.
ఆరాత్రి కుంతి భిక్షాశనంబునకు
గారాబుకొడుకులఁ గ్రమమొప్పఁబనుప,
వారేఁగి భిక్ష పూర్వప్రకారమునఁ
గోరి తెచ్చినఁ, గుంతి కోమలిచేత
దేవార్థమొకపాలు తివియించి, యందు
భావించి యతిథితర్పణకొకపాలు,
చిక్కినయది రెండుసేయించి, యొకటి
తక్కక మును వృకోదరునకిప్పించి,

1. స్త్రీలు. 2. తన్ను చూచి. 3. నట్టాడె. (పాఠా)

* ....

....

నీకిసిల్వఁగఁ గొంతనిలిచినకూడు
చేకొని యదిరెండుచేసి, వేవేగఁ
గోడలుఁ దానును గుంతిభుజించి
వేడుక శయ్యల విరచింపఁబనుప,
నవదర్భశయ్యలు నాతి యేపురకు
నవరించి, మఱి వారిచరణాగ్రభూమి
నాదిగర్భేశ్వరియయ్యు శయించె;
[1] రాదు స్వయంబంత రాచకూఁతునకు;
వింతవారలుగదా వీరనికొంత
చింతింప; దెవ్వరు చెప్పిరో బుద్ధి!
ఇట్టివృత్తాంతంబు లెంతయునరయ
నెట్టనఁ దనయుని నృపుఁడు దా మున్న
యతిరహస్యంబుగా ననుపుటఁ జేసి
యతఁడేఁగి యన్నియునరసి, యారాత్రి
ధరణీశుకడ కేఁగి తగుభక్తి మ్రొక్కి
వరుసతోడుతఁ జెప్పె వారివర్తనము:
"జననాథ, యే వారిచరితంబులెల్లఁ
గనుఁగొనివచ్చితిఁ గడఁగి మీరనుప;
సుక్షత్రియులు వారు చూచినఁ దెలియు;
నీక్షోణిపై నెన్న నితరులుగారు.
తలపోఁతకై రాత్రి తమలోనఁ దారు
పలుకుకొన్నారట్టి పలుకు లేవింటి.
పరసేన భేదనో[2]పాయ క్రమంబుఁ,
బరబాణ భంజనోపాయ క్రమంబుఁ,

---

* ధర్మజాదులకు అన్నమిడిన విషయమిట లుప్తమైయుండును.

1. రాదిస్వయంబంది రాచకూంతులకు. 2. పాయనక్రమము. (మా)

బరిగణించిరి, విప్రభాషలుగావు.
ధరణీశ, యొక్కచోద్యము వినుమింకఁ;
జెలువ వారికిఁ జేయుసేవాక్రమంబు
తలఁపవచ్చునె! వింతఁదనమింకలేదు;
ఆవిల్లువంచిన యతని తోయంబు
ఏవురన్నలుఁ దమ్ము లీక్షింపఁబడి చూడ;
[1] జరఠ యొక్కతె వారిజనని కాఁబోలు!
వరుస భిక్షాన్నంబు వారికిభుక్తి."
అని వేషధారుల యఖిలవర్తనముఁ
దనయుఁడెఱింగించెఁ దండ్రికిం బొంగుచును.
అంతటఁ బాంచాలుఁ డమ్మఱునాఁడు
శాంతితో మంత్రిసంఘంబులుఁ దాను
నవవేషకుల వర్తనంబు లెఱుంగ
నవిరళంబగు నుపాయంబు దలంచి,
నాలుగురథములు నాల్గుజాతులకుఁ
జాలనొప్పిదముగాఁ జక్కఁబన్నించి:
[2] 'యేజాతితమజాతిదొ యారథంబు
రాజిల్లనెక్కి వారలు నగరికిని
వచ్చునట్లుగఁ జేసి వరుసఁదోడ్తెండు
మచ్చిక;' నని చెప్పి మంత్రులనిపె.
పురుషార్థములునాల్గుపోలె నారథము
లరుదారఁగొనివచ్చి యామంత్రివరులు
పాండుపుత్రులఁగాంచి భక్తితో మ్రొక్కి:
. . . .
"యీవాహనము లెక్కి యేతెండు; మిమ్ము
భూవరుండట పిల్వఁబుత్తెంచినాఁడు;

---

1. జనని. 2. యేజాతితనజాతియం దారథంబు. (మూ)
అర్థస్ఫూర్తికై యతిభంగమంగీకరించఁబడినది; మూలమునను యతిలేదు.

ఈ తేరు విప్రుల ; కీ తేరు నృపుల ;
కీ తేరు వైశ్యుల ; కిది శూద్రులకును.
వీనిలో నొక తేరు విభులార, యెక్కి
చనొప్ప ద్రౌపదీసహితులై రండు."

పాండవులు ద్రౌపదీసహితులై ద్రుపదునగరి కేఁగుట

అనిన, ధర్మతనూజుఁ డట్ల కాకనుచు
ననుజులుఁ దాను నొయ్యన రాజరథముఁ
బరువడి నెక్కినఁ, బంచాయుధములు
వారి దాల్చినట్లయ్యె నయ్యరదంబు.
అత్తయుఁ గోడలు నందలంబులను
ముత్తైదువలమూఁక మొనసి యేతేరఁ,
బంచపాండవులును బాంచాలుసభకు
నంచితలక్ష్మితో నరుదెంచునపుడు
నెడనెడ నెదురుగా నీప్సితార్థములు
జడియక ద్రుపదుండు జాతిజాతులకు
రసికతఁ బుత్తేర, రాజయోగ్యముల
వెసఁ గయికొనుచు నవ్వీరులు వచ్చి
రాజయోగ్యములైన రత్నాసనముల
నోజతోఁ గూర్చుండి రుచితంబుగాను.
ఎంతైనఁ దమ్ముఁ దా మెఱిఁగించుకొనక
కౌంతేయులని యెఱుంగఁగరాదు గాన,
వారలఁ బూజించి, వసుధేశుఁ డాత్మ
నేరూపమును నిర్ణయింపంగ రాక
తిన్నని ప్రియముతోఁ దెలియ నిట్లనియె :
"ఎన్నఁ బుణ్యశ్లోకు లెవ్వారు మీరు ?
రామఁగైకొన నమరావతినుండి
భూమి డిగ్గిన దివ్యపురుషులో ! కాక,

భవుపంచముఖములో ! పంచవర్ణములో !
వివరింపరాజులో ! విప్రులో ! చెప్పుఁడ ;
అస్తోకభుజధారు లమలవర్తనులు
విస్తీర్ణవక్షులు వృషభకంధరులు
కర్ణాంతనేత్రులు కఠినైకగాత్రు
లర్ణవగంభీరు లర్థిసేవ్యులును.
విలువంచి గుఱిద్రుంచి వెలఁదివరించి
కలహించి నిర్జించి కడుమించియున్న-
యతఁడెవ్వఁడిందులో ? నందఱు నొక్క-
ప్రతినుండ నితఁడని భావింపరాదు.
ఏనును బాండవు లిలలేనివగల
నూనియుండెదఁగాన నొత్తియడిగెద.
వారలుగారుగా ! వటులార, మీరు ;
కోరిక లబ్బినఁ గొనసాఁగు." ననినఁ,
బాండవాగ్రణి నవ్వి పాంచాలుఁబలికె :
"నొండేల ! పాండవేయులమేము ద్రుపద !
యమసూతి నేను ; భీమార్జునుల్ వీరు ;
యములువీరిరువురు ; నాయింతి కుంతి.
మహిమీఁదఁ గురురాజుమనసు రావలసి
విహరింపుచుంటిమి విప్రవేషముల.
నినువంటిచుట్టము నేనెందుఁగాన ;
ఘనుఁడ ! లోకులకింకఁ గానరమ్యోదము."
అనవిని పాంచాలుఁ డానందలహరిఁ
గనువ్రాల్చి గద్గదకంఠుఁడై తెలిసి,
కలరూపొకో ! యని కదలనిభీతిఁ
గలరూపకానమ్మి కడుసంభ్రమమున
బందఱ గాఢగాఢాలింగనముల
నందందగ్రుచ్చుచు, వారిని మెచ్చుచును,

బసిమి నేవురఁ దనభక్తిశక్తులకుఁ
బొసఁగిన [1]యుక్తితోఁ బూజలుచేసి :
"యిదిగదా! నాఫల ; మిదినాప్రతిజ్ఞ ;
వెదకినసిద్ధిఁగంటి ; విఖ్యాతిఁగంటి ;
నాభాగ్యమునఁగాదె! నాఁడగ్నిఁ దప్పి
యీభంగి నుండితిరిన తేజాలార!
కూరిమిఁ బార్థుకుఁ గూఁతునిఁగంటిఁ ;
గోరిననాకోర్కి కొనసాఁగఁగంటి.
విల్లువట్టినయట్టి విధము వీక్షించి
యుల్లంబు నరునిఁగా నూహించిచూచి,
యిందువంశాధీశ, యెఱుఁగలేనైతి ;
సందేహమిటపాసె సంతోషమెసఁగె.
వాసవికింక వివాహయత్నంబు
చేసెద లగ్నంబుచింతించి." యనినఁ
బాంచాలుఁ వీక్షించి పలికె ధర్మజుఁడు :
"మంచిమార్గము నీదుమాటయిట్టిదియె ;
ఇంక నొక్కవిచార మించుక గలదు.
పంకజానన నేము పరఁగ నేవురము
వరియించువారము వైదికస్థితిని ;
పరికింప మాకుంతిపలుకు నిట్టిదియె.
తల్లివాక్యంబని ధర్మంబుఁదప్ప ;
మొల్లతావులఁ దొల్లి యిట్టివిగలవు ;
[2]ఘనజటిలాకన్య గౌతముకూఁతు
మునులేడ్వురను గాదె మున్ను గైకొనిరి!

---

1. భక్తితోఁ. 2. ఘనజటాలునికూఁతు గౌతునికన్య - మునులేవురను గారె మున్ను గైకొనిరి - పూఁచి దక్షిణియను పూబోణిం గాదె - ప్రాచేతసులుకొంట పదవ కొక్కండు. (మూ) వ్యాసభారతమునుబట్టి యీవిధముగా మార్చఁబడినది.

పూచి దాక్షాయణీపూబోణిఁ గాదె!
ప్రాచేతసులు కొంటఁ బదుగు రొక్క తెకు;
[1] నాళిసారసికూఁతు నగితాఖ్యకన్య
నీళయ్యె నైషధులేవురుఁ గొనరె!
వింతగా." దనిన వివేకించి ద్రుపదుఁ:
"డింతకార్యము నిర్ణయింప నే వెఱతు ;
నెల్లి ధృష్టద్యుమ్నుఁ డీవును గొంతి
యెల్లపెద్దలుఁగూడి యీప్రయోజనము
మనమునఁ గాంతము ; మాకుఁ జూచినను
విను లోకమునకిది వింతగానోపు."

వ్యాసుఁడు ద్రుపదుఁ గానఁబోవుట

అనునంత ద్రుపదుని యాత్మసందేహ
ఘనతిమిరము వాపు గ్రహరాజువోలె
వ్యాసుఁడచ్చోటికివచ్చిన ద్రుపదుఁ:
'డీసమయంబున నీపుణ్యమూర్తి
వచ్చుట నాభాగ్యవైభవం,' బనుచు
నిచ్చలోఁ బొంగుచు నెదురుగాఁబోయి
'మునిసింహ, తుభ్యన్నమోనమ' యనుచు
....
'ముక్తీశ! తుభ్యన్నమోనమ' యనుచు
నిలమ్రొక్కి కైదండయిచ్చుకవచ్చి
కలితజటా [2] భారుఁ గనకపీఠమున
నునిచి పూజించిన, నోలిఁ బాండవులు
మునికిఁ దల్లియుఁ దారు మ్రొక్కిరి ప్రీతి.

---

1. మూలభారతమునందీ గాథకన్పడకుండుటచే ఈవిషయస్వరూపమిట్టిదని నవరింప వీలుకాదయ్యెను. 2. చారు. (మా)

అంత వారల మాసి యాశీర్వదించి,
సంతోష మొప్పఁ బాంచాలునిఁ బలికె:
"కూఁతుఁ గాంచి పయోధి కొనియాడ [1] వెలసెఁ;
గూఁతుఁ గాంచి హిమాద్రి కొనియాడ [2] వెలసె;
[3] నీవు ద్రౌపదిఁ గాంచి యీ పాండవులకు
దేవిగా నీఁ గంటి; [4] ధృవకీర్తిఁ గంటి;
వేలుపుమ్రాఁకుల విద్రుమలతికఁ
గీలుకొల్పుట యిది కీర్తింప నొప్పు.
[5] నీకు వీరల ప్రాపు, నీ ప్రాపు వీరుఁ
గైకొనివచ్చిరి కడు నొప్పఁ బనుపఁ.
ఏపుర కొక కన్య నెట్లిత్తు ననుచు
నీవు చింతించుట నృప, యే నెఱింగి
తెలుపవచ్చితి; నీకుఁ దెలియు దీకుంతి-
పలుకు ధర్మజు పల్కుఁ బరమార్థ మగుట;
ఈజాడ యెంతయు నెఱిఁగింతు నీకు
రాజ, ర." మ్మని యోగిరాజు లోపలికిఁ
బాంచాలుఁ గొనిపోయి పలికె నేకతమ:
"పాంచాలి కిట్టి శోభనము భావ్యంబు;
మఱి దీనిపూర్వజన్మస్థితి వినుము;
తెఱఁగొప్ప వినిన వర్ధిల్లుఁ బుణ్యములు;

పంచేంద్రోపాఖ్యానము

లలనాలలామ [6] నాలాయని యనఁగఁ
గలదు మౌద్గల్యునిగాదిలిబోఁటి;
చిత్తజుదీపంబు, చెంగల్వబంతి,
మెత్తని మేనిది, మీనాయతాక్షి,

1, 2. వలసె. 3. నీద్రౌపదిని గాంచి. 4. ధృతి. 5. అన్వయము చింత్యము.
6. నారాయణి. (మూ)

కిసలయతామ్రాంఘ్రి, కిన్నరకంఠి,
పసిఁడిశలాకతోఁ బ్రతిమైనముగ్ధ.
పతికంటె దైవంబు పడఁతికిలేమి
వితతంబుగాఁ గని విన్నదిగానఁ
జనసుఖంబెఱుఁగక తగువేళలెఱిఁగి,
[1] జనులతోఁబలుకక సకతంబుఁ బతికి
నోలిమైఁ గ్రాఁగినయుదకమార్చులు,
మేలిమికూర్గూర మేళవించుటలు,
నలికిముగ్గిడి శయ్యాయాపటించుటలు,
లలిఁ దాళవృంతచాలనము సేయుటలుఁ,
బలుకులవినయంబుఁ, బాదసేవనముఁ,
తెలివినాజ్ఞాక్రియ తీయనిభక్తి,
తాలిమి, యణఁకువ, తగవు ధైర్యంబు
లాలిత్య మభిరతి లజ్జ మానములు
దయ ధర్మ మతిథిసత్కారంబు నిష్ఠ
ప్రియము దాక్షిణ్యంబుఁ బెంపాదిగాఁగఁ
బుణ్యలక్షణములప్రోవై ధరిత్రిఁ
బుణ్యాంగనలమించి, పూఁబోఁడి మఱియుఁ
బతిభక్తిఁబరఁగు ; నప్పతి దేహమైన
జతనంబువదలి కుష్ఠవ్యాధిపట్టి
మఱియును నీరుగ్రమ్ముచు [2] నీఁగకాటు-
తఱచునఁజెడి వాచి తద్దయుఁబగిలి
వాసనఁ బ్రేవులు వాతికిరాఁగ
రోసి యెవ్వరు 'నమ్మరో' యని తొలఁగ
నెడపక పాతలనిఁగలఁ జోవుచును,
దడఁబడఁగుంటుచు 'దైవమా' యనుచు

1. జనులలో. 2. నింగకాటు. (మూ)

వర్తింపఁ, బరిచర్యవదలక యింతి
మార్తాండ తేజుఁ గా మగనిఁ దలంచి,
మడుఁగుఁ బుట్టంబున మసటువోఁ బుఁడ్లు
దుడుచుచు నొత్తుచుఁ, దోయ్యలి మఱియుఁ
బురుషుఁ డొక్కఁడ కైనఁ బోవలెననిన
నిరవొంద విప్రుననిడుకొని చనుచు,
నతఁడు భుజించినయన్న శేషంబు
సతతంబుఁ గుడుచుచు-నో, జననాథ! వినుము,
పొనర నమ్మునివ్రేలు భోజనవేళఁ
దునిసి యన్నములోనఁ దొరఁగిన, నింతి
విరిదమ్మిరేకులపీడు పూఁ జేసె
కరణి బాష్పంబులు కనుఁగవఁ దొరఁగ :
'నక్కటా! యీవ్యాధి యవ్వమాయితని;
కెక్కడ వేగింతు నేమిటమానుఁ;
దునిసి యిప్పుడు వ్రేలు దొరఁగె నన్నమున;
ముని యెంతనొచ్చెనో! మలుఁగుచున్నాఁడు.
[1] ఆనగ వాయుంద మాసోగభావ
మానయు మాకాంతి యాచక్కఁదనము
నెడపక యొల్లవా! యీకూటఁబడితి;
వొడలంట నిన్నవ్వ రోసరించెదరు.'
అనుచు నయ్యంగుళి నల్లనఁబుచ్చి,
తనచీర నతనిహస్తముఁ జక్కఁదుడిచి,
హితునిచిత్తమెఱింగి యితరపాత్రమున
నతివ యన్నము పెట్టి యుల్లనఁగుడిపి,
రోఁకరింపక తోంటిరోఁదనంబబల
గైకొని భుజియింపఁ, గడుమెచ్చి మౌని :

1. అనఘువాయుండ మాసోగభావ. (మా)

'యువిద, నీతలఁపొప్పు ; నొద [1] వెఱుఁభక్తి ;
జవరాలవై యుంటి సంసర్గలేక.
కుసుమమంజరికంటెఁ గోమలంబైన
పసమీనికొప్పైన పాటన లేక,
మాకోపమునకోర్చి, మాసేవ నేర్చి,
వే కూరలోపలి వెంట్రుకవోలె
నవసియు నేఁటియన్నము భుజించుటకు
ధవళాక్షి, మెచ్చితిఁ దగ వరముఁగొను.'
అనుటయు, సిగ్గు నొయ్యారంబు భయము
దనరార నింతి మౌద్గల్యుఁ జూచి :
"యో దేవ, రతికాంక్ష యుండునుల్లమున ;
నైదు దేహంబు లీవర్థి ధరించి,
యనవరతాసక్తి నంగజక్రీడ
ననుఁగటాక్షింపవే ! నాకిదివరము ;
అంతతో రతికాంక్ష యణఁగునా." కనినఁ,
గాంతకోరినలాగు గైకొని మౌని
పెక్కులోకంబులఁ బెక్కుకాలములఁ
దక్కక రతికేళిఁ దరళాక్షిఁ గూడి,
యా దేహములువీడి యతఁడువోవుటయు,
నాదట రతికాంక్షయణఁగక యతివ
యాశరీరమువీడి యవనిపై మఱియుఁ
గాశీశుకడుపునఁ గన్యయైపుట్టి,
చిన్నిప్రాయంబునఁ జెలువున సతుల
కెన్నఁగా నెక్కుడై యిలయెల్లఁబొగడఁ
గమ్మనిశీతాంశుకళయనుబోలె
నమ్మానినీమణి యహరహంబునకు

---

1. యదు. (మా)

నల్లనఁబెరిగి, తన్నడిగెడివారి
కెల్లకాలంబును నెడుదులు చూచి,
శానక యంతలోఁ గన్నియముదిసి
శానకుఁబోయి శంకరునకుఁదపము
నతిఘోరనిష్ఠఁ జేయఁగ, శంకరుండు
నతివతపంబునఁ గాత్మలో మెచ్చి,
వేదాంతసీమలవిహరింపనేర్చు
మేదురప్రభగల్గు మృదులపాదములు,
గౌరికిఁ గూర్చుండ గద్దియయగుచుఁ
జారలపులితోలు జారినతొడలు,
ముదిపాఁపమొలనూలు ముచ్చుట్టు మలచి
గదురుశేసుఁగుతోలు గట్టిన పిఱుఁదు,
బాగుగా బహుదీప్తి భాసితంబైన
రౌఁగ [1]పట్టముచేత నొప్పునెన్నడుము,
హరివాహ ఘంటాంకు శానల హేతి
వరశూల [2]పరశువుల్ భయదఖడ్గమ్ము
నరుదుగా ధరియించి యరుణనఖాళిఁ
బరిచితంబైనట్టి బాహుదండములు,
గౌరీసమాశ్లేష కలితహస్తముల
నారూఢి నీలిమ హత్తెనోయనఁగ
గంతమాలికమైన కాలసర్పంబు
కంతధూమముసోఁకి కందెనోయనఁగ
. . . .
. . . .
విసమునఁ గసటైన విపులకంధరముఁ,
బసనిరొమ్ముల పేర్లు భాసిల్లునురము,

---

1. పట్టెయు. 2. భయవజ్ర. (మూ)

నైదక్షరంబుల నమరుమంత్రంబు
నైదుమొగంబుల నమరెపోయునఁగ
నైదుమాఖులు నాథునడిగినసతికి
నైదవతేఁగమీఁపు నైదయ్యె ననఁగ
నైదువర్ణములైన యైదుమోములను
వేదనిశ్వాసముల్ వెడలఁజేయుచును,
[1] కృతకకోపాక్రాంత గిరిరాజకన్య
నతిసక్త నంకభాగాసీనఁజేసి,
యిక్షుచాపునిదేహ మింక లేకుండ
లక్షించినట్టి లలాటనేత్రంబు,
వలపునఁ దలకెక్కువధువుదీపింపఁ
జలిలేమవిడిసిన చదురుకెంజడలు,
మెఱయువెన్నెలపువ్వు మేకొన్న నెయి
చెఱఁగులతలపాగఁ జెలువొప్పమౌళి,
....
....
నునుబూదిమైపూఁత నునుపుగాఁబూసి
యాలమిండనినెక్కి యతిసంభ్రమమున,
బసవని టెక్కె మభ్రంబునఁ గ్రాలఁ,
బసగల్గు ధవళాతపత్రముల్ మెఱయ,
సతులు వింజామరల్ జానొప్పవీవ,
సుతులు బరాబరుల్ సొంపారఁజేయ,
వరహంస గజరాజ వాహ[2] నులగుచుఁ
బరమేష్ఠి యింద్రుండు భక్తి సేవింపఁ,
గరి మేష మహిష రాక్షస నక్ర హరిణ
తురగవాహనములు దొరయంగ నెక్కి

1. కృతకాల కుపితాంఘ్రి గిరిరాజకన్య – నతిసక్త వామాంక నభ్రాంతిచేసి.
2. వాహన్య. (మా)

శక్రాగ్ని యమ దైత్య జలనాథ వాత
చక్రిభూషాప్తులు సరవితోఁ గొలువ,
గంధర్వ సంగీతగతులతోఁ గూడ
బృందారకులు పరివేష్టించి కొలువ,
జావుఁ బుట్టువు లేని సడిసన్న పెద్ద
జీవరాసులకెల్ల జీవంపుముద్ద
యంత్రపాణులలోన నాదివిల్కాఁడు
[1] శాస్త్రవాదంబుల జగజోలికాఁడు
విసమైన నఱిగించు విషమువైద్యుండు
బిసరుహాసనవైరి [2] విదులకాద్యుండు
దేవాధిదేవుండు దేవతాత్మకుఁడు
దేవపూజ్యుఁడు మహాదేవుఁ డావేళఁ
బ్రత్యక్షమగుటయుఁ, బద్మాక్షి మ్రొక్కి
ప్రత్యయంబున నిట్లు ప్రణుతింపఁదొణఁగె:
"సత్యాత్మ, సన్మయ, సదమలభావ,
నిత్య, నిత్యానంద, నిర్మలాకార,
శంకర, సర్వజ్ఞ, శాంభవీరమణ,
పంకజభవవంద్య, భవ, వామదేవ,
భర్గ, విరూపాక్ష, భావనాతీత,
సర్గలక్షణకల్ప, సకలనిధాన,
శాశ్వత, భూతేశ, జన్మవినాశ,
విశ్వేశ, విశ్వాద్య, విద్యానవద్య,
త్రినయన, శ్రీకంఠ, త్రిపురసంహార,
ఇనవహ్ని శశినేత్ర, హితజగత్పాత్ర,
ఉగ్ర, నిర్గుణ, గణ్య, యురుతరపుణ్య,
నిగ్రహప్రతికార, నిరుపమాకార,

---

1. శస్త్ర. 2. విదుల. (మూ)

శాంతాత్మ, శివ, శంభు, చంద్రార్ధముకుట,
కాంతానుషంగిత, కలితసంగీత,
శర్వ, మహేశాన, జాహ్నవీముకుట,
సర్వసమ్మిత, [1] భూతజగదధివాస,
నిర్మలగుణ, భీమ, నిరవధి తేజ,
ధర్మసంభవదేహ, ధర్మాత్మవాహ,
మదనకోటిసమాన, మదనసంధాన,
మదనమర్దనదక్ష, మర్దితదక్ష,
కర్మకలాపైక కారణాధార,
(నిర్మల నాకధునీ జటాభార,)
రుద్ర, విద్రావిత రూఢాసురేశ,
భద్రాత్మ, పరమేశ, పరశుప్రకాశ,
కల్యాణనగచాప, కల్యాణ [2] కరణ,
కల్యాణవారాశి, కల్యాణనిలయ,
తారకాధిపజూట, తారకాలోక,
తారకాసురవైరి, తారకా [3] పాంగ,
హరినేత్రపూజిత, హరిహయవినుత,
[4] హరిబాణ, జితదైత్య, హరిరాజవర్ణ,
కృష్ణాజినచ్ఛన్న, కృష్ణాజివినుత, (?)
కృష్ణాభిరతికంఠ, కృష్ణాజిధీర, (?)
నందితాండవలోల, నందితాజాండ,
నందితాపసగమ్య, నందితాను [5] చర,
సప్తసామ [6] స్తుత, సప్తార్చిరూప,
సప్తలోకాధార, సప్తాశ్వనయన,
విజ్ఞానమయరూప, విమలకలాప,
ప్రాజ్ఞ [7] మానసగమ్య, బంధురక్షమ్య,

---

1. భీతజగతాన్నివాస. 2. కరణ. 3. ఘాంగ. 4. హరిజాణ. 5. చిర. 6. స్వత. 7. సౌఖ్యగమ్య. (మా)

భక్తపరాధీన, భక్తనిధాన,
శక్తిసమాలింగ, సద్భావలింగ,
అక్షర, అవ్యక్త, ఆద్యంతరహిత,
అక్షయ, అచ్యుత, [1] హర, నీలకంఠ,
మూర్తిత్రయమునీవ; మూర్తిత్రయంబు
మూర్తి [2] భావన సేయు మూర్తివినీవ;
కర్తయునీవ; వికర్తయునీవ;
భర్తయునీవ; సంహర్తయునీవ;
గౌరీయుతుండవయ్యు గరిమ నొక్కఁడవు;
చీరలేకుండియు క్షితి నీశ్వరుఁడవు;
అరయ నుగ్రుఁడవయ్యు నధికశాంతుఁడవు;
గరళకంఠుఁడవయ్యుఁ గడునమృతుఁడవు;
బ్రాఁతిగా శుచివై కపాలహస్తుఁడవు;
భూతనాథుఁడవయ్యు [3] భూతియుక్తుఁడవు;
కడు రెండువేలనాల్కలశాస్త్రి నీకుఁ
దొడవఁట పొగడెడు దొర వేఁడి నిన్ను!'
అనిసన్నుతించుచో, హరుఁడు: 'నీకెద్ది
వనిత, వాంఛిత?' మన్న, వదలకిట్లనియె:
'మగని మగాతని మగవాని నాకు
మగదిక్కు మగదెస మదనారి, యీవె!'
అని యిట్లు మదనపరాధీనగాన
మన నైదుమాఱులు మగసి వేఁడినను;
నగుచు శంభుండు తా నాతికిట్లనియె:
'మగలేవురగుదురు మహిలోన నీకుఁ;
[4] బాంచభౌతికమైన ప్రాణంబు భాతిఁ
జంచలేకుణ, నీవుసమకూరు.' దనిన

1. హరి. 2. భావము. 3. భూత. 4. పంచభూతిక. (మూ)

నా వారిజాక్షి : 'యేనట్లైన నొల్ల ;
దేవ, యీవరము ధాత్రికి హాస్యకరము.
ఒకతెకొక్కఁడౌఁగాక, యుర్విఁ బెక్కండ్రు
విశ్రుతపుమగలైన విననెట్లుపొసఁగు !
నాలుకతడఁబాటు నగచావ, యోర్చి
పాలింపు' మనుటయుఁ, బార్వతీప్రియుఁడు :
'ఏనంటవంమిత్తు! ఇది నగుఁబాటు-
గా నెట్లువచ్చు! ముగ్ధా! వెఱవకుము ;
ఏవురు నీమీఁద నెడపనిప్రేమ
గావింతు రన్యోన్యకలహంబు లేక ;
నీకు నేవురమీఁద నిచ్ఛ భోగేచ్ఛ
చేకూరుఁ ; బ్రాయంబుఁ జెలువంబుఁ జెడదు ;
అనిశంబు మగుడఁ బ్రాయమువచ్చు నీకు ;
దినమొకక్రొత్త వర్ధిలుఁ జక్కఁదనము.
ఆవిచారముచాలు నబల, యిచ్చుటికి
దేవేంద్రుఁదోడ్కొని తెమ్ము పో.' మ్మనిన,
నదియుఁ : 'దెచ్చెదఁగాని యభవ, యిచ్చోటఁ
గదలకయుండుమీ కరుణాఢ్య !' యనుచు
నాయతగతిమ్రొక్కి యతిదూరయాత్ర
పోయి, గంగాతీరమునఁ గాచియుండె.
అటమున్న యముఁడు నిజాధికారమునఁ
బటుజంతుహింస తప్పకచేసిచేసి
వేసరి : 'యీఘోరవృత్తి కేనోప ;
నాసరివారిలో నవ్వఁబాటిదియు.
తియ్యని సంసారతృష్ణ పోలేక
[1] కుయ్యిడుజనులను గూల్ప నావశమె !

---

1. కుయ్యని యజనంబు గూల్పనావశమె, (మూ)

కర్తవశంబునఁ గఱుపోలుఁడనక
కూర్మి [1]వృద్ధనకుండఁ గూల్పు నావశమె!
తపసినై పోయెదఁ; దగఁ జాలుమణిగ;
మిపుడుకోపింపనీ యిఁక బ్రహ్మ.' యనుచు
నైమిశారణ్య పుణ్యక్షోణిఁ జొచ్చి
యామునిశ్రేణితో నద్దేవుఁడచట
సత్రయాగము నిష్ఠ జరుపుచున్నంత,
ధాత్రిఁ జావులులేక దట్టమై ప్రజలు
తరముల తాత లాతరముల తాత
లరయ నవ్వలి తాత లాండ్రును దారు
[2]గఱిటంటుగాక ముక్కాలంబుఁ గుడిచి,
గురుకూటములువోలె గోళ్లుమీటుచును,
సుఖమున్నచో, వజ్ర సొంపుతో నరిగి
. . . .
దండప్రణామముల్ తగనాచరించి
పుండరీకాసనుఁ బొందుగాఁ బలికె:
'ఓ బ్రహ్మ, సంసారమొల్లఁడు శమనుఁ;
డా బ్రహ్మమగు కార్య మటువెట్టిపోయెఁ;
గాలుఁడయ్యును గూడు కాలఁదన్నుదురె!
భూలోక మెడలేదు పుట్టినప్రజకు.'
అనినఁ బల్కె విధాత: 'యల్లలవగవఁ!
జనియెడుఁ దన కార్యసరణికై యముఁడు.
[3]తనువపేక్ష కరంబుతఱచైన ప్రజల
మునుకొని యొకఁడెట్లు మోదు నవ్వేల్పు!
అమర వాయువు నీవు నశ్వినీసురులు
నమరేశ, [4]పిలువఁగ నరుగుఁ; డవ్వేల్పు

1. వృద్ధునకిట్లు. 2. గరిగంటి. 3. తనువుప్రేత్తుకరంబు. 4. పిలువక. (మూ)

నేవురుఁ [1] గూడక యిప్పటిభార
మేవిధంబునఁ బాయు దీవసుంధరకు.’
అనుటయు దేవేంద్రుఁ : ‘డక్లెల నాకు
మనుజుఁడనై పుట్టి మరణంబునొంద !
యముఁడాఫలమ్ముఁ దాసందసి.’ మ్మనుచు
సమరాధిపతిపల్కి యట మరలుచును
దెరువున గంగానదీతీరభూమిఁ
బొరిపొరి శోకించుపూఁబోఁడిఁ గాంచి,
మనసిజుచేఁతల మగ్నుఁడై యువుడు
తనలోన సిట్లని తలపోయుఁదొడఁగె :
‘అహాహా ! మనోహరంబయ్యెఁ జూపులకు ;
మహి నెంతటికిలేఁడు మాయపుబ్రహ్మ !’
అనివితర్కింపుచు హరి దానిఁగదిసి :
‘వనజాక్షి, యక్కట ! వగచుచు నిచట
నెవ్వనికొంటిమై నెమరుచూచెదవు ?
ఎవ్వతెవీవు ? నీయభిలాష యేమి ?
చెప్పు.’ మన్న లతాంగి : ‘చెప్పెదఁగాని,
యిప్పుడునావెంట నింద్ర, యేతెమ్ము ;
తెలియ నొల్లకయున్నఁ దిరిగిపో.’ మ్మనిన,
వెలఁదిరూపవిలాస విభ్రమంబులకు
నింద్రుఁడెంతయునోడి : ‘యేఁగూడివత్తుఁ
జంద్రాస్య ! పద.’ మని చనఁజొచ్చువెనుక.
తోయజానన యింద్రుఁదోకొని యిట్లు
పోయి కైలాసాగ్రమునఁ జంద్రధరుని
నీక్షింపవచ్చుచో, నింద్రుకన్నులకు
దక్షారి పరుణుఁడై తగఁదోఁచెఁ ; దోప,

1. గూడుక. (మా)

నామాయమొఱుఁగక యైశ్వర్యగర్వ-
ధూమాత్ముఁడై వజ్రి ధూర్జటిఁబలికె:
'అసుర! యేఁబూర్వుండ; నపరుండు తాను;
వగ నింద్రుఁడను నేను; వరుణుండు తాను;
ననుజూచి గద్దియ నాయుమా దిగఁడు!
కొనియెద నొకవ్రేటు ఘోరవజ్రమున.'
అనినఁ, జింతింపక హరుఁడు వెండియును
వనితకిట్లనె: 'వీని వనజాక్షి, కంటె!
కన్నులు వెయిగల్గి కానఁడు నన్నుఁ;
బన్నుగా నట వీనిఁబట్టితె.' మ్మనిన
నతివ నాలాయని యతనిఁబట్టుటయు,
మతి నాతఁడలరి మన్మథవికారమునఁ
బరవశుఁడై చాలఁ, బంచబాణారి
దరహాసమున ధరాధరభేదిఁ బలికె:
'వాసవుఁడవు నీవు వరుణుండ నేను
ఈసున నాకొండ యెత్తుమా నీవు!
ఏనైన నెత్తెద నీక్షింపు.' మనిన
మానక యాకొండ మఘువుఁడెత్తినను,
ఉన్నారు వేలుపు లొకనల్వురింద్రు
లెన్నసహస్రాక్షు లిటవజ్రధరులు.
వారినింద్రుఁడుచూచి వడిఁదన్నుఁజూచి
యూరకేచింతింప, నుగ్రుండువలికె:
'ఎక్కడ గూడినా రేవురింద్రులును!
ఒక్కఁడు జముఁ, డింద్రుఁడొక్కఁడు, గాడ్పు,
నిరువురశ్వినులును, నెలమినేగురును
గుఱుతుగా నాయాజ్ఞఁ గూడినారిచట;
నీవెలఁదియు మీరలేవురుఁ బోయి
భూవలయంబునఁబుట్టి వేడుకను

వారికిసహాయులై యవనిభారంబు
వారింపఁ డీయింతి వారాలుగానుండు.
నిదివిష్ణుసంకల్ప మేమిటఁబోదు ;
మొదలధాత్రీదేవి మొఱవెట్టుకొనియె. ’
‘ అనిన, నీశ్వరునాజ్ఞ నరుదెంచి మర్త్య-
తనులైనయీమహాత్మకులు పాండవులు.
నాఁటినాలాయని నాథ! నీపుత్త్రి ;
యేటికిఁజింతింప నిత్తుగా. ” యనిన,
నాశ్చర్యకలితుఁడై యప్పుడైనవారి
నిశ్చయింప విభుండు నేరకపలికె :
“ ఈవుచెప్పుదువఁట ! యీవలశంక
గావించువారలు గలరె సర్వజ్ఞ !
వీరి నిజాత్మలు వీక్షించికాని,
యీరూపములు నమ్మ నింతినినమ్మ ;
దివ్యదర్శనమిచ్చి దృష్టింపఁజేసి
భవ్యాత్మ, నాశంకఁబాపవే !” యనినఁ,
దాపసోత్తముఁడంతఁ దనప్రభావమున
భూపాలునకునిచ్చె భువి దివ్యదృష్టి.
ఇచ్చిన వెలుపలికేతెంచి నృపతి
యచ్చోట నృపమూర్తులైయున్నవారి
నినకోటితేజుల హేమభూషణుల
ననిమిషనేత్రుల నమరసేవితులఁ
[1] గాసర మృగ దంతి కనకవిమాన-
వాసుల యమ వాయు వాస వాశ్వినుల
నాలాయనిని బుణ్యనారినిఁజూచి,
చాలనక్కజమంది జయవెట్టిమ్రొక్కి :

1. కాసార. (మూ)

“లోకపాలకులార, లోకజ్ఞులార,
నాకుఁగల్గితి రిట్టినవకృపాయుక్తి;
నేనట్టిసుకృతినో! యెట్టిధన్యుఁడనో!
పూని మీమూర్తులు పొడగంటి.” యనుచుఁ
గీర్తింపఁగాఁ, దొంటిక్రియ రాజదృష్టి
వర్తింపఁజేసి యవ్వసుధీశుతోడ:
‘నింకఁబాండవులకు నింతి నేవురకు
శంకింప కీనేర్తు జననాథ!’ యనిన:
‘నేనుగృతార్థుండ; నేనుధన్యుఁడను;
బూని దేవతలకుఁబుత్రినీఁగంటి
నెంతయుమీకృప; నేనుమీవాఁడ;
నింతచెప్పకయున్న నేమియు నెఱుఁగ.”

ద్రౌపదీకల్యాణము

అనిమ్రొక్కి వ్యాసమహాముని ననిచి,
జనపతి లగ్ననిశ్చయముచేయించి,
చక్రధరాదుల సకలబాంధవుల
సక్రమగతిఁ బిల్వఁ జారులఁబనిచి,
కలయ నక్కాంపిల్యఘనపట్టణంబు
లలితవైఖరితో నలంకరింపించి,
యంత ముహూర్తదినాగమంబైన
నెంతయుసంతోష మిగురొత్త నృపుఁడు
జలముల మంగళస్నానంబుచేసి,
తిలకించి నగరికి ద్విజులరావించి-
పుణ్యాహవాచనపూర్వంబుగాఁగఁ
బుణ్యాంగనలచేతఁ బువ్వుఁబోఁడికిని
నలుఁగువెట్టించి, కొట్నంబువాటించి,
యిలువేల్పులకుఁ బూజలిప్పించి వరుసఁ,

[1] బరువడి నంకురార్పణము గావించి,
దోరఁగొని మంగళతూర్యముల్ మ్రోయఁ
గన్నియఁగై సేయఁగా నియమించి,
యన్నియత్నంబులు ననువులుచేసె.
ఇట పాండవులు ధౌమ్యు నెలమిరప్పించి,
పటుతర భాగ్యసౌభాగ్యంబు మెఱయ,
వందిబృందములు కైవారముల్ సేయ,
దుందుభి పటహాది తూర్యముల్ మ్రోయ,
మణిగృహంబులలోన మానినీమణులు
ప్రణుతవైఖరి నెల్లపనులకుఁ దిరుగ,
సలలితమంగళస్నానముల్ చేసి
చెలువుమీఱంగఁ గైసేసి రేవురును.
స్నాతకవ్రతములు సకలంబుఁదీర్చి,
భూతలాధీశులు పొడసూపునట్టి
విప్రులఁబూజించి, వేదఘోషముల
సుప్రశస్తంబైన శుభలక్ష్మితోడ
ధవళవస్త్రంబులు ధవళమాల్యములు
ధవళగంధంబులుఁదగు వేడ్కఁదాల్చి,
యనుపమంబగులగ్నమాసన్నమగుట
విని మహోత్సవమున విడిదికి వెడల,
స్యందనకోటులు సందడింపంగ
నిందిరావల్లభుఁ డెదురువచ్చినను,
భావింప దైవంబు ప్రత్యక్షమగుట
నేవేల్పులకుఁ దారె యెక్కుడై నృపులు
రథముల నిజమనోరథములనెక్కి
పృథివి యాకాశంబుఁ బెనఁచుకచూడఁ,

1. పనివడిశంకురార్పణము. (మా)

[1]కడు నురుగుపట్టి గంగాప్రవాహంబు (?)
వెడలినగతిఁ గ్రంతవీధులనడవఁ,
గాంతలు ద్రౌపదీకల్యాణమనుచు
నంతంతఁ గర్ణసౌఖ్యముగఁ బాడఁగను,
గ్రందుగ నాతపత్త్రంబులనీడ
మందమందానంద మాధుర్యలీలఁ
జనుదేర, నెదురునేసలుచల్లి ద్రుపద-
తనయుఁడెదుర్కొని తగురీతి వారి
విభుమందిరమునఁ బ్రవేశింపఁజేయఁ
ద్రిభువనంబులు వేడ్కఁదేలె నద్దినము.
అంతఁ, బాంచాలుండు హర్షించి వారి
వింతగా మధుపర్కవిధిఁ బూజచేసి,
కన్యకావరణంబు గావించి, పిదపఁ
గన్య ధారాపూర్వకము [2]సీయ, నృపులు
మంగళసూత్రముల్ మక్కువముడిచి,
తొంగలించిన వేడ్కఁ దూర్యముల్ మ్రోయ
ధౌమ్యుండు కదిసి మంత్రంబులు చెప్ప
రమ్యమై శిరఁ దలఁబ్రాలొప్పఁబోసి,
కరమున విమలరక్షాబంధనములఁ
దిరమొప్ప నేవురుఁ చెలువకు ముడిచి,
హోమవేదికనెక్కి యుచితమార్గముల
ధీమంతు లగ్నిప్రతిష్ఠ గావించి,
కన్య నేవురుఁగరగ్రహణంబు చేసి,
ధన్యతఁబులకించి తగనుత్సహించి,
హోమంబులన్నియు నొప్పారఁదీర్చి,
హేమంబు ద్విజులకునిచ్చిరి తనియ.

1. నూరుపట్టి. అనియుండఁదగునేమో! 2. సేయు. (మూ)

ఆపాండుతనయుల కపుడు పాంచాలుఁ
డేపార నైదువేలిభములు [1] మోయఁ-
దగినవిత్తంబులు దండితేరులును
బాగడనొప్పిన యశ్వములు నూఱువేలు,
దాసీసహస్రంబు, దంతిశతంబు,
గోసహస్రంబును గొనియాడ లక్ష,
రత్న [2] పేటీసహస్రంబులుఁ నాల్గు
యత్నపూర్వకముగా నరణమిప్పించి,
పరఁగ దివ్యాంబరాభరణమాల్యములఁ
గరమొప్ప బంధువర్గముఁ బూజచేసి,
కనకపాత్రములలోఁ గమ్మనిరుచుల
జనములు [3] మెచ్చ భోజనము వెట్టించి
కట్టనిచ్చిన, నంతఁ గమలనాభుండు
దట్టంపుఁబ్రియముతో ధర్మరాజునకుఁ
గలిమియేర్పడ రత్న కాంచన తురగ
[4] కలితరథంబులు ఘనతతో నిచ్చె.
అత్తఱి విదురుచే నాపాండుసుతుల
వృత్తాంతమంతయు విభుఁడు దానెఱిఁగి,
వెస నాత్మలో భీతి వెలుపలి ప్రీతి
పొసఁగ [5] నార్వ్యావలంబున నబ్ధివోలి,
పెద్దకొల్వుననంత భీష్ముండు గురుఁడు
నొద్దికఁ గృపుఁడు దుర్యోధనాదులును
హీరభూషణులు బాహ్లిక సోమదత్త
భూరిశ్రవ స్సూతపుత్త్ర సౌబలులు
నున్నచో, విదురు లోకోత్తరుఁబలికె:
“ ఎన్న మాకపకీర్తి యీశుండుమాన్చె;

1. ప్రోవ. 2. పీఠ. 3. వెట్ట. 4. కనక. 5. పూర్వాంతంబుల. (మూ)

మఱియుఁ గల్గిరి చాలు మహిఁ బాండుసుతులు ;
ఊఱక వ్రాయుచునుండె నుర్విదుర్వార్త ;
బోరన రప్పించి భూమిపాలిచ్చి,
వారికి హితుఁడనై వర్తించువాఁడ."
అనవిని తండ్రికిట్లనియె రారాజు

దుర్యోధనుఁడు తండ్రితో దుర్మంత్రణము సేయుట

"మనము వారలకింక మంచివారలము !
ఇంక' సామోపాయ మేటికి వినుము ;
కొంకక భేదంబు గొనియాడవలయు ;
'నేగురకొకయింతి యిదిహేయ' మనుచు
బాగొప్పఁ బాంచాలుపట్టు వదల్చి,
ద్రుపదుని వారిసందున ముడివన్ని,
నిపుణత వారి నన్నలవువాపుదము ;
కాదేని, నేర్చినకాంతలఁ బంచి
'తూదేవి నిన్నొల్ల డతనికివలచు
నిను దప్పనాడె నీనృపతిఁగీర్తించె.'
నని పాండవులలోన నలుకపుట్టించి,
పోరాడి తమలోనఁ బొలియఁజేయుదము ;
నారులెంతకులేరు నతులబోధింప !"
అనినఁ, గర్ణుఁడువల్కు : "నదిసీతిగాదు ;
కినియరు వారెంతకీలువన్ని నను ;
అనుపమ సేనాసహాయుల మగుచు
మనమెత్తిపోద మీమూర్తుఱమీఁద.
బలములపసలేని పాంచాలుఁడెంత !
తలఁప రాజ్యములేని ధర్మరాజెంత !
వినిపించె వారియొద్దను 'వీపుఁడోమ
మనుజాండులేఁ' డని మనవేగువాఁడు.

ఇల భీమపార్థుల [1] కేఁబిఋుఁదీయఁ ;
గలశజాతుఁడు గెల్వఁగలఁడె పాంచాలు."
ననిన భీష్ముఁడువల్కెఁ : "సందు మీరేఁని
మును ద్రుపదునిచేత మోసపోయితిరి ;
ఎన్నఁబార్థునిచేత నింతిక్తైపోయి
మొన్నగదా ! మీరుమోదులుపడుట ;
వారికి సైన్యంబులేదని తలంచెపకు ;
పరచక్రముండంగ వలయునే సేన !
ఈవేళ వారలకెగ్గుచేసినను,
భావింప మీకంటెఁ బగవారులేరు.
కానఁడుకర్ణుండు కార్యంబుకొలఁది ;
తానఁట ! వారితోఁ దలపడఁగలఁడె !
పరబుద్ధివినువారి బ్రదుకేమిబ్రదుకు !
పరనీతిఁ బాలిండు వారిరప్పించి."
అనవిని కోపించి యంగరాజనియెఁ :
"దసరంగ దురమన్నఁ దలయేర్చుమీకు ;
ముదిసి ముప్పునఁ బ్రాణములు వీడఁజాల ;
రిదికార్యమని కాన ; రేలపాలీయు !
కురుకుమారులకీక ఘోరాస్త్రసమితి
వారినందనునకు ద్రోణాచార్యుఁడీఁడె ?
పుట్టినకురురాజుఁ బొలియింపుఁడనుచు
నెట్టనఁ జెప్పరే ! నృపునితో మీరు.
అచ్చిపెట్టినజీతమూ ! బూదిలోని
గచ్చకాయలు [2] మీరకారణహితులె !
ఆమేటివారల నటఁదెచ్చుకొనుట
పాముల నింటిలోపల నిడుకొనుట."

1. కటిరదుదివియ. 2. మీరు. (మూ)

అనుడుఁ, గోపాటోపమడర రాధేయుఁ
[1] గొనకంటనీక్షించి కుంభజుఁడనియె :
" కలిగితివాఁకఁడవు ! కౌరవకులము
నిలువ ! నెవ్వరమును నీసమానులమె !
పాండునందనులతోఁ బగగొని నిలిచి-
యుండఁ జూచెదు కర్ణ, యొనరదుగాని.
నినునమ్మి యారాజు నృపతినివిడిచె ;
నని సేయనోపిన నరుగుదు గాక. "
అనునంత, ధృతరాష్ట్రుఁ డయ్యిరువురకు
ఘనతరంబగు కార్యకలహంబు మాన్చి :

విదురుఁడు పాండవులఁ దోడ్తేర నేఁగుట

" యీకర్ణ కౌరవులేమెఱుంగుదురు !
నాకొడుకులరాక [2] నాకార్య. " మనుచు
వివిధవస్త్రంబులు వివిధరత్నములు
వివిధభూషణములు వేడ్కఁ [3] గృష్ణకును,
ఛత్రచామరములుఁ జారుహారములు
ధాత్రినొప్పారు విత్తము ధర్మజునకు,
దాసీసహస్రంబు దంతిశతంబు
వాసిగా ద్రుపదభూవరునకు నిచ్చి
విపులరథంబిచ్చి విదురునిఁబనుప,
నృపునకు మ్రొక్కి యన్నితికోవిదుఁడు
ఘనవస్తువులతోడఁ గాంపిల్యపురికిఁ
జనుదెంచి, ద్రుపదునిసభఁజొచ్చి, యందు
శౌరికిభక్తవత్సలునకు మ్రొక్కి,
కూరిమిదైవాఱఁ గుంతికి మ్రొక్కి,

1, గొనికొండ. 2, నాకుంగాచెపుడు. 3. గృష్ణునకు. (మూ)

సుతరీతిఁ బాండుసూనులఁ గౌఁగిలించి,
ధృతరాష్ట్రుఁ డిచ్చిపుత్తెంచు వస్తువుల
వారికివారికి వరుసతో నొసగి,
బోరన ద్రుపదుచేఁ బూజలుఁవడసి
పంకజనాభునిఁ బరికించి పలికె :
" ఇంకఁ బాండవులకు నేవిచారంబు !
పాంచాలుఁడిటఁగల్గెఁ బరమబాంధవుఁడు ;
వంచింప నిఁకరాదు వారి వైరులకుఁ ;
దలఁపులో నదిగాక తరలవునీవు ;
కలుగునేవారికిఁ గమలాక్ష, వెఱపు !
కలిగిరి వెండియుఁ గౌంతేయులనఁగఁ
గలఁగిరి తమలోనఁ గౌరవాధిపులు.
పాండునిపాలిత్తుఁ బార్థులకనుచు
నిండినకొలువులో నృపుఁడాడె మొన్న ;
గురు భీష్మ కృపులెఱుంగుదు ; రిప్పుడతఁడు
పురికిరమ్మని పిల్వఁబుత్తెంచె వీరి.
[1] క్రిడెంతయెఱుగక కెలనిమెచ్చులకు
వేడుక నటియించు వీరిపై నతఁడు ;
అవనిలో ధర్మజుఁ డర్ధమేలినను,
నవఖండపతివోలె నయమొప్పఁగలఁడు."
అనినఁ బాంచాలుండు హరియు నిట్లనిరి :
" వినుము, నీకంటె వివేకులుగలరె !
[2] మొన్న మీఁదెఱుగక యీపుపాండవుల
మిన్నక యిళ్లల మేకొనిపిల్వ !

1. ఈమాట ధృతరాష్ట్రునిపట్ల నిజమేయైనను, ఈసందర్భమున రాయబారిగావచ్చిన విదురుఁడు పల్కఁదగినదికాదు. 2. ఈవాక్యముసందర్భోచితముగాలేదు.

కొనిపొమ్ము పార్థులఁ గుతలమేలింపు ;
ఘనపుణ్య, నీవుగల్గఁగ విచారంబె !
కరుణించి మునునీవు గఱపినత్రోవ
నరుదేరఁబట్టెకదా ! వీరు బ్రదుకు
టం." ననంత, ధర్మరాజతనికిట్లనియె :
" మనుజేంద్రుఁ డెపుడు మీమాటకు వెఱచుఁ ;
గార్యార్థమగుప్రేమఁ గలిసియుండంగ
దుర్యోధనుఁడు మాటదొరఁకొనఁ ; డంత
ధార్తరాష్ట్రులకేమితప్పుచేసితిమి !
వార్తయునొల్లరు వసుధ మేమన్న ;
నతనికిఁ బ్రతికారమాత్మలో నొల్ల ;
మతనిచేతలకు భయంబునొందెదము.
హరియును దోడురా నరుదెంచి, యచటఁ
గురురాజు పెట్టినకూడు గుడిచెదము."

పాండవుల హస్తిపుర ప్రవేశము

అని పయనమునకు నాయిత్తమైనఁ,
దనయు ధృష్టద్యుమ్ను ధర్మరాజునకు
బలమును దోడిచ్చి పాంచాలుఁడనుప,
వెలయంగ నారాజువీడ్కొని కదలి
ద్రౌపదివెంటరా ధౌమ్యుఁడే తేర
నాపాండుపుత్త్రులు హరియును దారుఁ
గుంతీసమేతులై కురురాజుపురికి
నెంతయు లక్ష్మితో నేతెంచుచుండ,
నిట వారికెదురుగా నిభపురాధిపుఁడు
పటుగతి నందనప్రతతిఁ బుత్తెంచి,
నృపతులు సేవింప నెమ్మిఁగొల్వునకు
నపరిమితోత్సాహుఁడై వచ్చి, యంతఁ

పౌరులు సేవింప భటులు మైవంప
వారు వచ్చిన లేచి, వరుసయేర్పడఁగ
నాలింగనంబుల నభినందనములఁ
జాలదీవనలఁ బూజావిశేషముల
హారిపూర్వముగ వారినందఱఁ బ్రీతిఁ
బౌరయించి, మణిపీఠముల నుండఁబనిచి,
మఱఁదలిఁ గోడలి మఱి లోనికనిచి,
నెఱి వారినూరార్చి నిజపీఠమెక్కి
పేరుపేరునఁబిల్చి ప్రేమఁ బాండవుల
నారాజరత్న మిట్లని చెప్పఁదొడఁగె :
" అరయరు నన్ను జాత్యంధు ; నిన్నాళ్ల
నరనాథులార, మిన్నక తిరుగంగ !
ఇందునందును నేల ! యేనున్నకాల
మందఱు మనవలదా ! యొక్కకుదుట.
ఏమిట మీకు నే హితుఁడఁగానైతి !
నేమి తలంచుక యేఁగితి రట్లు ! "
అని పాండవులఁబల్కి, యందఱకన్ని
కనకగేహములిచ్చి కడఁకతోననిచె.
అప్పుడా పురమున నైదువర్షంబు
లప్పాండుసుతులు నెయ్యముఁదియ్య మెసఁగఁ
గౌరవసుతులతోఁ గలిసి క్షీరంబు
నీరంబుఁగలిసిన నేర్పున మెలఁగి,
హారియును దారును నధికంపుఁగూర్మిఁ
జరియింపుచుండిరి సంతసంబునను.
అనియిట్లు జనమేజయావనీంద్రునకు
ముని చెప్పెనని చెప్ప మోదించిమునులు :
' అనఘాత్మ ! తరువాతనైన వృత్తాంత
మనువొందఁ జెప్పవే ! ' యనియడుగుటయు,

ఇది సదాశివభక్త హితగుణాసక్త
సదయస్స్వరూప కాశ్యపగోత్రదీప
శ్రుతిపాత్ర వల్లభసూరిసత్పుత్ర
మతిమద్విధేయ తిమ్మయనామధేయ
రచితాదిపర్వ నిర్మలకథయందు
నుచితమై యాశ్వాస మొప్పె నేడవది.

అష్టమాశ్వాసము

శ్రీకరగుణజాల, సితకీర్తిలోల,
నాకేంద్రవైభవ, నరసయచొాడ,
ప్రకటిత నిఖిలసౌభాగ్య వర్తనల
[1]సకలంకుఁడగు సమాత్యా! చిత్తగింపు;
అక్కథకుఁడు శౌనకాదిసన్మునుల
కక్కథాసూత్ర మిట్లని చెప్పఁదొడఁగె.
అంతట నొక్కనాఁడాంబికేయుండు
కాంతితోఁ గొలువుండి ఘనులును దాను,
ధర్మతనూజునిఁ దాల్మి రావించి,
యర్మిలిమన్నించి యతనికిట్లనియె :

ధర్మజుని యౌవరాజ్యాభిషేకము

" పాండుభూపాలునిపాలు నీపాలు ;
పాండునందన, నీవుపట్టంబుఁబూను ;
సాధింప నరుదైనశత్రుల నొత్తి
యీధర విరివిగా నేలింపుమమ్ము.
ఎల్లి లగ్నంబని యెంచెఁగించె ద్విజుఁడు ;
వల్లభాయుతుఁడవై వ్రతముధరింపు.
అభిషేకసలిలంబు లాదిగావచ్చె ;
నభినవంబుగ యత్నమఖిలంబు నయ్యె ;
హరిపూర్వకంబుగా నరదంబులెక్కి
యరుదెండు ప్రొద్దున నాస్థానమునకు.

---

1. సకలంకమగు. (మా)

ఖాండవప్రస్థంబుగల ; నది మీకు
నుండ యోగ్యంబైన యొప్పులపురము ;
ఉండుఁడు దప్పులే దొకవాడ పెట్టు ;
రెండు దేశములు వర్ధిల్లు నిక్కైన."
అని చెప్పి ధర్మజుననిచి భూవిభుఁడు
గొనకొని కృప భీష్మ గురులునుతింప,
నరుణోదయంబైన యమ్మఱునాఁడు
హరిపూర్వముగ వారి నర్థిరప్పించి,
యభిషేకశాలలో నర్హపీఠమునఁ
బ్రభువైన ధర్మజుఁ బాంచాలినునిచి,
మంత్రోదకంబుల మజ్జనంబార్చి,
మంత్రి [1]సమేతుఁడై మకుటంబువెట్టి,
పాండునిపాలికిఁ బట్టంబుగట్టి
ఖాండవప్రస్థంబు కడకు వీడ్కొల్పఁ,
బాండవుల్ ధౌమ్యునిఁ బాంచాలిఁ గుంతిఁ
బుండరీకాక్షునిఁ బొసఁగఁ దోడ్కొనుచుఁ,
ద్రుపదుని సైన్యంబుతో వీడుకొల్పి,
నృపతిపంచినసేన నియతిఁ దోడ్కొనుచుఁ,
గురుపతి కృప భీష్మ గురు విదురులకు
నిరవొంద నందుఁబోయెదమని చెప్పి,
కరిపురిఁ బాండునికాలంబు విప్ర-
వరులకిచ్చిన [2]చేలు వడినప్పగించి
యరిగినచోఁ, గృష్ణుఁ డప్పాండవ్వారికిఁ
గరిపురిఁగల సొంపుగలుగమి చూచి,
కరము వేగము విశ్వకర్మ రావించి,
సరసత నయ్యూరిచందంబుదెలిపి,

1. సమేతులై. 2. జేలు. (మూ)

ఇంద్రప్రస్థనిర్మాణము

" స్థలము మంచిదిగాదు ధర్మరాజునకుఁ ;
గులరాజధానికిఁ గొంచెమీపురము.
సురపురంబునకంటె సొంపైనపురము
విరచింపుమా నీదువిద్యాబలమునఁ ;
జెలువున బ్రాహ్మసృష్టికిఁ బ్రతిసృష్టి
వలెనన్నఁ [1] ద్రుటిఁజేయువాఁడవునీవు.
ఈయూరితూర్పున నిదె రమ్యసీమ
యాయామ [2] పరిణాహ యుక్తస్థలము. "
అనిన, నింద్రప్రస్థమనియెడుపురము
కనకరత్నమయంబుగా విశ్వకర్మ
నిర్మించిపోయిన, నృపుఁడందువిడిసి,
ధర్మసహాయుఁడై ధరణియేలుచును,
పంచబాణానంద పారవశ్యమునఁ
బాంచాలిఁ గవయునాభావంబుఁదెలిసి,
నారదాగమనంబు నారాయణుండు
ధారుణీశులకెల్లఁ దగనెఱిఁగించి :
'యతఁడేమి మీకుమర్యాద గావించె
హితమతి నడుఁ.' డని యేర్పడఁబలికి,
యాయతగతి వారలనుప ద్వారకకుఁ
బోయెఁ ; [3] బోవఁ, బురాణమునిపుంగవుండు
విరహులనేఁచిన [4] వృజినంబుపాయ
సురుశాంతి మునియయ్యెనో చంద్రుఁడనఁగఁ,
దెల్లని చల్లని దేహంబుతోడ
నల్లనవచ్చి, యేకాంతవాసమున

1. బ్రతికించు. 2. పరిణామ. 3. బోయెం బురాణపురుషుం డన్నట్లు.
4. విజయంబు. (మూ)

నృపకుమారులఁగాంచి నెమ్మితో వారి
యుపచారములఁగాంచి యొప్పనిట్లనియె :

నారదుఁడు పాండవులకు హితోపదేశము సేయుట

"తమ్ములందఱు ధాత్రిఁ దఱచైననేమి!
మిమ్ముఁబోలఁగరాదు మిత్రభావమున.
మూఁడుమూర్తులు నొక్కమూర్తియున్నట్లు
పోఁడిమి కేవురుఁ బొసఁగ నొక్కట్ల.
నీటినడుమడఁచిన నెఱిరెండుగాని
1 నూటి మీకూటమి చూడ నచ్చెరువు;
అగుఁగాక యేమి, నెయ్యముచిక్కువాప
మగువల నిర్మించె మాయపుబ్రహ్మ.
మగువలెందఱులేరు! మహిఁ గృష్ణవోలు
మగువగల్గదుగాక మానాథ్యులార!
సుందోపసుందులు సుదతికిఁగాదె!
మ్రొందిరి తమలోన మర్యాదలేక;
కావున, వత్సరక్రమమునఁగాని
యేవురుఁ బాంచాలినిటఁ గూడరాదు.
ఒక్కఁడు రతి 2 సేయుచున్నఁ బాంచాలి
నొక్కఁడయ్యేఁటిలో నొగిఁజూచెనేని,
యతఁడు వత్సరమాత్ర మఖిలతీర్థముల
వ్రతధారుఁడై గ్రుంకి వచ్చువాఁ." డనుచు
నందఱ నొడఁబడనాడి యాబ్రహ్మ-
నందనుఁడేఁగిన, నాఁటినుండియును
మరియాదదప్పక మగువఁ బాండవులు
మరుకేళిఁగవయుచో, మఱియొక్కనాఁడు

---

1. చూటమి. 2. సేయనున్న. (మా)

అచ్చోట బ్రాహ్మణుండడవిలోపలను
మ్రుచ్చులఁగోపించి మొఱవెట్టుకొనుచు
నతివేగమునవచ్చి యాస్థానవేది
శతమఖసుతుఁగాంచి చాలదైన్యమున :
" మేదినీపతులార, మీరలూరేల
వేదంబులనుగాని వినము మ్రుచ్చులను ;
రవిగాని పరతాపరతులెందులేరు ;
దివిఁగాని పుట్టదు ద్విజపగోగ్రహణ ;
మిట్టిచో, మ్రుచ్చులు హెచ్చి నాపశులఁ
బట్టినఁ, బరితాపభయుఁడనై యేను
గూయిడవచ్చితిఁ ; గూడఁగాఁబాఱి
నాయాలఁద్రిప్పవే ! నలినరణ్యమున.
ద్విజుఁడ దరిద్రుండ విపులకుటుంబి
నజునైన విత్తంబు లడుగనివాఁడ."
అనిన 'నీగోవులనర్థితోఁదెత్తు'
ననుచు, బ్రాహ్మణుఁజాలనాద [1]రింపంగఁ
బవనజునకుఁజెప్పి పార్థుండులేచి
....
యాయుధశాలకై యస్త్రముల్ దేరఁ
బోయి, యచ్చో ధర్మపుత్త్రుఁబాంచాలి
నొక్కట రతిసేయుచున్న నీక్షించి,
గ్రక్కున నస్త్రముల్ గైకొని వెడలి,
కవచ శిరస్త్రాణ ఘనతనుత్రాణ
సవిశేషమూర్తియై స్యందనంబెక్కి,
చదువులుగొనిపోవు చండరాక్షసుని
వెదకు మీనాకారవిష్ణుఁడువోలె

1. రణమున. (మా)

వెదకి గోచోరుల విపినమధ్యమునఁ
జెదరిపోనీక నిర్జించి, యాపశుల
మరలించి తెచ్చి బ్రాహ్మణునకునొసగి,
వరరత్నకాంచనావలిఁ బూజచేసి,
యతనివీడ్కొల్పి యభ్యంతరంబునకు
నతివేగమునఁబోయి యమసూతిఁగాంచి,
తక్కక సాష్టాంగదండపాతముగ
మ్రొక్కి హస్తంబులుమోడ్చి యిట్లనియె :
"అనఘాత్మ, విప్రకార్యార్థినై యేను
జనుదెంచుచో, నస్త్రశాలలోపలను
సతియు మీరును నొక్కశయ్యపై నుండ
మతిలేక గనుఁగొంటి మర్యాదదప్పి ;
కావున, నొకయేఁడు ఘనతీర్థయాత్ర
గావింపకుండినఁ గార్యంబుగాదు.
మనలోన మర్యాదమానిన, మనల
మనుజులు మనముల మతిపాటిగొనరు.
వెలఁతద్రౌపదిఁగంటి మీరున్నశయ్యఁ ;
గలదె! యీదుష్కీర్తి [1] కంటె వేఱొకటి."
అనవుడు, ధర్మరాజర్జునుఁబలికెఁ :
"బనివడి నిన్ను నేఁబాయనోపుదునె!
నర, నీకు [2] వంత యొన్నఁడులేనివింత!
మరియాదయే యింత! మానుమీచింత!
అవనీసురార్థమై యయినయీపనికి
వివరింపనున్నదే! వీరాగ్రగణ్య!
అధికధర్మార్థమై యల్పదోషంబు
బుధుఁడాచరించిన భువి నిందపడఁడు."

1. గలజె. 2. చెంత. (మా)

అనినఁగవ్వడిపల్కు : "నదియట్ల తగును ;
మునియాజ్ఞ మీఱుట మోసంబుగాదె !
మనల దుర్ణయులుగా మనుజులెన్నుదురు ;
జననాథ, పోవుటచందంబునాకు ;
ఒకయేఁటివనియెంత ! యుల్లమట్లైన
వికసించునా." కని వీడ్కొనికదలి,

అ ర్జు న తీ ర్థ యా త్ర

తిలలు ధాన్యంబులు ధేనువత్సములుఁ
గలశంబు లాజ్యంబుఁ గనకంబుఁ గంచుఁ
[1] బులకండమును రత్నములు లవణంబు
వెలిపచ్చడంబులు వెండి యాదిగను
ననుపమ దానపదార్థముల్ గొనుచు
ఘనధర్మవతిదాటి కాళిందిదాటి,
రథదాన హయదాన రవిమూర్తిదాన
పృథులగోదానముల్ పెక్కాచరించి,
యాదెసఁగదలి ప్రయాగతీర్థమున
నైదురాత్రులు నిరాహారుఁడై నిలిచి,
పరిపూతహృదయుఁడై పారణవేళ
ధరఁ గోటికన్యాప్రదానముల్ చేసి,
యక్షయ [2] వటమున్న యాపర్వతంబు
నీక్షించి, కాశికినేతెంచి, యందు
దీనులై నవసినతీర్థవాసులకు
వానగాఁ గనకంబు వర్షించి, మఱియు
శివుని సహస్రాభిషేకపూర్వముగ
భువనైకపూజ్యునిఁ బొసఁగఁ బూజించి,

1. ఫుల్లఖండంబు.   2. వటమును. (మూ)

గంగ మునింగి గంగాద్వారమునకు
సంగతినేఁగి మజ్జనమాడు వేళఁ,
గౌరవ్యుఁడను పాము గన్నట్టికన్య
శ్రీరమ్య [1] యగు నులూచీనామధేయ
[2] గాంతులతో నందుఁ గొలసాడఁ బోయి,
యంత నాతనిమూర్తి గాత్రలోఁ జొక్కి :
"యేవాఁడొకో! వీని నేఁజూచి యెటుఁగ ;
భావజన్మునికంటెఁ బసమేనివాఁడు !
కట్టిక ముట్టిక ఘననీలరత్న
మిట్టిరూపముదాల్చె ; నింతియకాక,
మణిగాక మేనొండు మలయునో యిట్లు !
....
విస్తీర్ణతరమైన వీని [3] వక్షమునఁ
గస్తూరిగంధికిఁ గాపుండవలదె !
కొనగోర నితఁడింత గుతిసేయుఁడేని,
చనుఁగవఫలమెంత జవ్వరాండ్రకును !
'ఏను లీలావతి నీక్షోణి' ననుచు
వీనిముందట నిల్వ వెలఁదియొక్కడిది !
ఈక్షణంబున వీనియీక్షణంబులకు
లక్షనిమ్నములైన లంచమీవచ్చు ;
గలుగునొకో వీనికౌఁగిలి నాకుఁ !
గలుగకుండినఁ జేటు కామునిచేత.
హీనవృత్తికిఁ జొచ్చి యీస్నానవేళ
నేను బ్రార్థించిన నితఁడేల వినును !
కొనిపోయి పాతాళకుహరంబులోన
నునిచి ప్రార్థించెద నొయ్యన." ననుచుఁ

1. ముగ. 2. ఈపదము స్త్రీపర్యాయముగా వాడియుండును. చూ. ఆ. ప. చ. అ. 207. పు. 3. వక్షంబు. (మూ)

గరపల్లవమున నక్కామినిఁ దిగిచి
యురగలోకమునకు నువిద తెచ్చినను,
ధీరుఁడై కనువిచ్చి దేవేంద్రసుతుఁడు
భూరిసర్పములున్న పుణ్యగేహములఁ,
బొసఁగ నింద్రునివింటిపూదెలో యనఁగఁ
బసనారఁబర్విన ఫణరత్నరుచులఁ,
వేవేగ శేషుని వేదశాస్త్రములు
భావించి వినుచున్న బాలసర్పములఁ,
జెదరినముత్యాలచిప్పలువోలె
నదనుతోఁ బగిలినయండఖండములు,
మందిరాగ్రము లెక్కి మారుతంబులకు
విందులై [1] తినుచున్న వృద్ధనాగములు,
వనితలు గానంబు వలనొప్పఁ జేయఁ
గొనియాడి చొక్కిన కోదమసర్పములు,
నమృతంబు నాకిన యలవాటనంగఁ
గొమరునాల్కలు గ్రోలు క్రూరసర్పములఁ,
[2] దుట్టె పింజర నీరుదొత్త మన్దిండి
కట్టెడ త్రాచు రక్తపుమండలంబు
నెనసిన జెఱ్ఱిపో తిరుదలశిఖిని
పెనుఁబాము పసిరిక పెరజు నాదిగను
నాకొక్కవీధికి నుప [3] విష్టులగుచుఁ
బెక్కు తెఱంగుల బెరయుసర్పములఁ
జిత్రవైఖరిని వీక్షింపుచు వచ్చి,
సుత్రామసూనుండు సుదతియిల్ సొచ్చి,
వనిపడిమూఁగినపన్నగాంగనల
ననుచు తీవ్రతఁ జూచి యాకన్నెకనియె :

1. వినుచున్న. 2. దుట్టపింజరనితతొత్త. 3. దిష్టు. (మూ)

“నన్నేల తెచ్చితి నాతి! నీవెవ్వ?
రిన్నలినాక్షుల నేలయుంపెదవు?
తెలిసె నించుకమాకుఁ; దీర్ఘవాసులకు
వలరాజుకేళి తా వర్జింపవలయు
ము; న్నటుగాక, పాములతోడిపొత్తు;
మిన్నకపోవెద మేదినీస్థలికి.”
అనుటయు లజ్జించి యనువెల్లమఱచి,
[1] తనలోనె తానగి, తడవావఁజూచి:
“నాగకన్యక నేను; నా పేరులూచి;
భాగొప్పఁ గౌరవ్యఫణికిఁ గూఁతురను;
పెండ్లిప్రాయము దాఁకఁ బెనిచి నన్నతఁడు
పెండ్లి సేయఁడు తగుప్రియుఁడు లేఁడనుచు;
గరుడోరగామర గంధర్వులందుఁ
బరికింప మిట్టిసౌభాగ్యంబువాని.
ఏను నీమూర్తికి నిచ్చలోఁజొక్కి
భూనాథ, తెచ్చితిఁ బుష్పాస్త్రనోమ.
ఇంద్రుఁ డింద్రునిపుత్త్రుఁ డింద్రునిపౌత్త్రుఁ
డింద్రాభ, దివి భువి నిచటను వలదె!
ఇంద్రుఁడుగలఁడు; నీవింద్రపుత్త్రుఁడవు;
ఇంద్రపౌత్త్రునినింక నిచ్చోటనిలుపు.
ప్రాణేశ, నాకంటెఁ బాత్రంబులేదు;
ప్రాణదానము సేయు బహుపుణ్యమిచ్చు.
అనయ్యంబు గాంధర్వ [2] మనెడివివాహ
మున నన్నుఁగూడవే! పోదు నీవ్రతము.”
అని దైన్యదశనాడ, నతఁడాదరించి
వనితయావనపుష్పవాసనఁగొనిన,

1. తనలోనె తా డాఁగి తడబాపఁజూచి. 2. మైన. (మూ)

సుదతికిఁ బతికి నచ్చో నిరావంతుఁ
డుదయించె సుతుఁడు సద్యోగర్భుఁ డన.
వాసవిమాఱుగా వాని శేషాదు
లాసతో నీక్షించి రండఱువచ్చి.
అంత, నులూచిచే నంపించుకొనుచుఁ
గాంతేయుఁడును దొంటికంటెనువ నిలిచె.
తనకథ బ్రాహ్మణోత్తములకుఁ జెప్పి,
ఘనరతి నిఖిలగంగల నాడుకొనుచు
వచ్చి యంతనగస్త్యవటము నీక్షించి,
యచ్చట భృగు [1] తుంగసానుతీర్థమాడి,
కోటికన్యాదాన గోకోటిదాన
హాటకదానంబు లచ్చోటఁ జేసి,
నృపచంద్రుఁ డుత్పలినియుఁ గౌశికియును
అపరనందయు నందయునుసరోవరము
సేవించి, జాహ్నవీసింధుసంగమున
వావిరి మాసోపవాసంబు సలిపి,
రత్నగర్భంబు హిరణ్యగర్భంబు
యత్నంబుతోఁ జూచి యచ్చోటు కదలి,
పురుషోత్తమమునకుఁ బోయి, యచ్చోటఁ
బురుషోత్తముని లోకపూజ్యుఁ బూజించి,
వేలాతటంబున వెసఁ బోవఁ బోవఁ
గాళింగభూములు గానవచ్చినను,
అతిదూరమయ్యెఁ జనని విప్రసమితి
మతికల్కి నూరికిమరల వీడ్కొలిపి,
కొందఱువిప్రులు గూడియే తేర
నందందఁ జని మహేంద్రాచలమెక్కి,

1. శృంగమను. (మూ)

వింధ్యాద్రి దక్షిణవిషయంబు గూచి,
సంధ్య [1] సేవించి యాశ్శైలంబునెక్కి,
విలసితబహురామ విద్రుమారాము
నలకాభిరామ దాక్షారామముఁజూచి,
వెల్లంబుఁ బులఁగంబు భీమనాథునకు
విల్లెత్తుపాడవు నైవేద్యంబుచేసి,
బోగంబులాడెడు పువ్వుఁబోండ్లకును
జాగంబులిచ్చి యచ్చటనుండి పలి,
తాలాంకబలుఁడు గోదావరినాఁడి
లీలమార్కండేయలింగంబునకును
జీవపాయసముఁ [2] జెఱవచేయించి, (?)
సేవించి యటఁబోయి శ్రీశైలమెక్కి,
మంత్రస్వరూపుని మల్లికార్జును
మంత్రపుష్పముఁబెట్టి మణులఁబూజించి,
యందులతీర్థంబులన్నియు నాడి,
కెందామరలనొప్పు కృష్ణకునడచి,
విజవాడశివుని సంప్రీతితోఁగాంచి,
ద్విజులకుఁ గనకంబు తృప్తితోనొసగి,
హరునిఁబూజలుచేసి, యంతనాకొలని
తిరునాళ్లుచూచి, యాదేవదేవునకుఁ
బసిఁడిపళ్లెరములుఁ బట్టువస్త్రములుఁ
బశులు ధాన్యములు సంపాదించియిచ్చి,
భక్తవత్సలు నహోబలనారసింహు
భక్తిపెంపునఁజూచి, భవనాశిఁదోఁగి,
యన్నదానముపెట్టి యటఁగాళహస్తిఁ
గన్నారఁజూచి, వేంకటగిరియెక్కి,

---

1. శోషించి. 2. చెఱవు (మూ).

కమ్మనియుప్పాటఁ గలసంచకముల
రమణఁ బూర్ణోపహారమ్ము సేయించి,
కవ్వడి యటఁబోయి కాంచీపురమున
నవ్విష్ణుసేవించి, శుభపుణ్యదేహు
నేకామ్రనాథు గాంచి కామాక్షిఁ
గైకొని మదిఁబూని కదలియాత్మజను
యరుణాచలమునకు నర్థితోఁబోయి,
యరుణేశుఁబూజించి, యభ్రసభకేఁ
జని శివగంగలో స్నానంబుచేసి,
పసగొన్న వేద్యమౌ భక్తవత్సలుని
నాచిదంబరనాథు సన్నుతించి ప్రీతి,
వేచసి కమలాలయేశు విశ్వేశు (?)
భావించి సేవించి ప్రార్థించి కదలి,
సేవితనిర్వాణు శ్రీపతిబాణు
జంబునాథుని పాదజలజముల్ గొలిచి,
యంబుజలోచనుండంతఁ గావేరి
దక్షిణగంగగ దాయని యందు
దక్షిణామూర్తుల దానంబుచేసి,
సేతురామేశ్వరు శివుఁగానఁబోయి
బ్రాంతి నచ్చటఁ దులాభారంబు తూఁగి,
యంతలో వ్రతముసమాప్తిఁబొందుటయు
నెంతయు యమసూతికెఱుఁగంగఁ బుచ్చి,
యతఁడంతఁ జిత్రవాహనుఁడనుశబర-
పతియూర ధీరుఁడై పైత్రోవ నడవ,
నతసిని జెంచు తానతివైభవమున
హితమతిఁ గొంపోయి యింటఁబూజించి,
యతనికి మదిలోనియాసక్తిఁదెలిపి
యతివఁ జిత్రాంగదయనుపుత్రిఁజూపి:

అర్జునుఁడు చిత్రాంగదను వివాహమగుట

"[1] వసుధేశ, తొల్లి యీవంశసూత్రంబు
వసతోడఁ దెల్పెదఁ బగిపాటి ; నొకఁడు
హరునకుఁ దపమున్న, నా తండ్రి మెచ్చి
యరుదెంచి మాతాతనప్పుడు పలికె :
'కులమునిల్పెదను ; నీకొకఁడె కొడుకు
నిలువఁడు గదుర మున్నిటినోమునను (?)
ఇట్టయ్యు, వరము నన్నడిగితిగాన,
బుట్టుదు రొక్కొక్క పుత్త్రుఁడై యిందు ;
శాఖోపశాఖలై జరుగుదురువ్వా !
యాఖేదమును మాని యరుగుము నీవు.''
అనియిచ్చిపోయినాఁ డట్టివంశమున
(జనియించినట్టి యీసకియఁ బెండ్లాడి
పుత్త్రదాన మొసర్పు భూవర !" యనిన)
ధాత్రీశుఁడయ్యెంతిఁ దగిలెడు కాంత
నొడఁబడఁగైకొని యొకకొన్ని నెలలు
పడఁతితోడ విహారపరిణతి నుండి,
బభ్రువాహనుఁడనుపట్టిఁ బుట్టించి,
సుభ్రుతండ్రికి వాని సుతునిఁగానిచ్చి,
యచ్చోటువీడ్కొని యటపోయిపోయి,
క్రచ్చఱ సౌభద్రకంబనుకొలన
నారయఁ బౌలోమయనియెడుకొలనఁ,
[2] గారంధమఖ్యాతి గలిగెడి కొలన
నమర భరద్వాజమనియెడు కొలన
నమరులెన్నఁ బ్రసన్నయనియెడుకొలనఁ

1. ఈపంక్తులలోని కథాసందర్భవాక్యయోజనాదికము స్పష్టముగా లేదు; కవిత్రయ భారతమునుబట్టి సవరింపఁబూనినచోఁ జాల తాఱుమాఱుచేయవలసివచ్చునని యిట్లే యుంచఁబడినది. 2. కారండవఖ్యాతి. (మా)

బోనర మజ్జనమాడఁబోవ, నర్జునుఁడు
గని యందు మౌనులుగదిసి యిట్లనిరి :
" అనఘాత్మ, నీవేలయరిగెదవందు !
నొనరంగ నూఱేండ్లనుండియు నచట
నుగ్రమై మకరంబులుండుటవలన
డగ్గఱవెఱతు రాఘాక నెవ్వరును ;
సోపద్రవంబులై చోరరాకయున్న
నేపుణ్యతీర్థంబు లేటికిఁ జెపుము !
ఖ్యాతిఁ దాతగట్టిన చెఱువైన నేమి !
చతురతమునిఁగి లోఁజూపంగఁ దగునె !
మఱియుఁ దీర్థంబులు మహినెన్ని లేవు !
జరుగుము నీవందుఁ జనవింకువలదు."
అనుచు మౌనులుచెప్ప నర్జునుండనియె :
" మునులార, వినుఁడేను మునివృత్తిఁదాల్చి
సకలతీర్థంబులుఁ జరియింతుననుచుఁ
బ్రకటంపుఁబ్రతిన తప్పక చేసినాఁడ ;
వికటవైరులనెల్ల విదళించునాకు
మకరంబులొకలెక్కె ! మర్దించివైతు."
అనుచు నర్జునుఁడేఁగి యందులో మొదలి
ఘనసరసిని నవగాహంబు సేయ,
విమలజలంబెల్ల విచ్చిపాఱంగఁ
గమలోత్పలంబులు గ్రక్కదలంగ,
మీనంబులన్నియు మిట్టిపడంగఁ,
దాన నేతేరంగఁ దోరంపునాచు,
వికట దంష్ట్రానన విక్రుతమై మొసలి
ప్రకటించి యాపార్థుఁబట్టెఁ ; బట్టినను,
సరసభవాబ్ధిలో జారంగఁదివియు
సురుకర్మమొడలించు యోగియుఁబోలె,

నర్జునుం డాగ్రాహ మడఁగించు టెఱుఁగ
భర్జించి చేపట్టి పట్టి సూర్చెఁ
వెలిఁ బొలతియై యా వేగంబె యదియు
వెలఁదియై నరుఁజూచి పేర్కొని యిట్లనియె :
“ ఓ రాజ, నీకృపాంగానంబుచేత
నీరీతి [1] నాశాప మింతతో దీఱె.
తరువాతి సరసుల నలువురు సలుప
రొరలుచునున్నారు ; రొప్పుచు వారి
శాపముక్తులఁ జేసి సాఫల్యంబు
చేపట్టవే! నాగు చెలికాండ్రు నాకు.
పోయెద ధననాథుపురమున కేను ;
నీయభీష్టము లెల్ల నెలకొనుఁగాత.”
అనిన బీభత్సుండు నతివ కిట్లనియె :
“ వనిత, మీ కేటికి వచ్చె శాపంబు ?
మీనాథుఁ డెవ్వాఁడు ? మీ పేరు లేమి ?
పూని చెప్పు.” మటన్న భామ లిట్లనియె :
“ వినుతాత్మ, వినుము మావృత్తాంత మెల్ల ;
నొనరఁ గుబేరుని యుడిగలమేము ;
[2] నా పేరునందయా ; నాసఖుల్ లతయు
రూపింప [3] సౌరుచి రూఢిసమీచి
యురయు [4] బుద్బుద యనునట్టి యేవురముఁ
బరఁగ సుఖంబుండి, బహుకాలమచట
నొకనాఁడు వేడ్కమై నొనరలోకంబు
లకలంకగతిఁ జూతమంచు నేతెంచి,
సకలలోకంబులుఁ జరియించిచూచి,
ప్రకటభూలోకంబుఁ బరికించుచోట,

---

1. నాతాప. 2. నా పేరునంద యా నా చెన్క లలిత. (మూ) వంద. అని. నన్నయ. వర్గ. అని వ్యాస. భా. 3. సౌరభేయి. అని సం. ఆం. భారతములు. 4. పుల్యస. (మూ)

నగ్నికల్పుఁడగు సంయమిచంద్రుఁ డొకఁడు
అగ్నిసమానుఁడై యచటఁ దపంబు సేయ,
దొడఁగి యాతనిఁ జూచి తొలఁగఁ యేము
నొడలుండఁబట్టక నెంతెఁగొట్టిదుమ
నాటలుఁ బాటలు నలపుమాటలును
చేటలు నట శారితీర్థసేయులులుఁ
బచరించి, మఱియును బహువిలాసములఁ
బ్రచురమై మేనెల్లఁ బొంచిసగించి,
చిన్నిచన్నులనిండఁ జేలాంచలములు
క్రన్నఁదోలఁగించి, కడగంటఁజూచి
వాతెర కెంపులు వదనలీలలును
లేఁతనవ్వులుసూప, లేపకమ్మాని
కనలి కెంపారదనంగఁ గన్నులువిచ్చి
తనమనోధైర్యంబు తప్పక పలికె:
'మత్తాత్మలార, యే మహితతపంబు
చిత్తశ్రమంబుగాఁ జేయుచునుండఁ,
గ్రొత్తలాగుల నిట్లు కుటిలవిఘ్నంబు
నొత్తి సేయఁగ మీకు యోగ్యమే యకట!
ఈదోషమున మీఁర లేవురుఁ బోయి
యాదక్షిణాంబుధి కనతిదూరమునఁ
దిరమగు నాపంచతీర్థంబులందుఁ
బరఁగుఁడు జలచరీభావంబు నాల్చి ;
నునుగక యారీతి నూఱేండ్లదాఁకఁ
బొసఁగంగ నుండుఁడు భువి ; నంతమీఁదఁ
దీర్థంబులన్నియుఁ దిరిగియాడంగ
నర్థించి వ్రతధారియై యర్జునుండు
నచ్చోటికే తెంచి యన్నిటఁగ్రుంకి
యచ్చుగా మీశాప మడఁగంగఁజేయు.'

నని యగ్నికల్పుఁడిట్లానతిచ్చినను
అనఘాత్మ, హోమము స్థితిమించుచోటఁ.
నెఱి నింతకాలంబు నీరాకగోరి
యొఱలుచునుండంగ నొదవె నీకరుణ.
భరతకులాంభోధిపరిపూర్ణచంద్ర,
యరిగి నా చెలియుండ్ర ననుపవే! దివికి.”
అనుచు నాసురకాంత యులగిప్రార్థింప,
విని యర్జునుఁడు కృపావిమలుఁడై పోయి,
నాలుగుకొలఁకుల నలిఁ దీర్థమాడి
యోలి నల్గురకును నొసరించెముక్తి.
అప్పుడయ్యేవురు నమరకామినులు
నుప్పొంగి యాక్రీడి నొనరదీవించి
యలకాపురంబున కరిగిరివేడ్క.
జలజాక్షుమఱఁదియు జలచరంబులకుఁ
బస మోక్షమార్గంబు ప్రాపింపఁజేసి,
మసలక యంతలో మహిమదీపింపఁ
గదలి పశ్చిమవార్ధిఁ గరభులుమిగులఁ
గదిసినపురము గోకర్ణంబుచేరి,
యచ్చోటియతులకు నభివందనములు
చెచ్చెరఁగావించి, శివుని సేవించి,
భాసురంబైన ప్రభాసతీర్థమున
వాసుదేవుని లోకవంద్యునిఁగొలిచి,

అర్జునుఁడు ద్వారకకేఁగుట

ద్వారకాపురి కేఁగుతలఁపుననుండ,
శౌరి యాతనిభావసరణి మున్నెఱిఁగి:
“యితఁడు సుభద్రపై నిష్టంబుగలిగి
గతివశంబున వచ్చెఁ గాదననేల!

యాదవులెఱిఁగిన నబలనీనీరు ;
నాదునేర్పునఁగూర్తు నాతి నీతనికి."
అని నరుఁగాన నారాయణుండరిగి
మునుపైననాఁటి యిమ్మునఁ గౌఁగిలించి,
మునుమున్న యతివేషమునున్న వానిఁ
గనుఁగొని మేలంబుగా నరాఁ బలికె:
" చతురత ఘనులచే శబరులచేత
[1] నతివలఁ గొన్న సన్యాసులుమీరు ;
ఎందుఁబోయెదరు ! నేనెఱుఁగుదుఁగొంత
పొందు నేయుదు మీరు పూనినపనులు "
అనుచు రైవతకాద్రి కతనిఁదోడ్తెచ్చి :
" వినవయ్య ! యాదవుల్ వెఱతురుయతికిఁ ;
గావున, యతివైనక్రమము మేలయ్యె.
ఏవిధమున నైననేమి ! కార్యార్థిఁ
దోతెత్తుఁ బ్రజల జాతరకునిచ్చటికి ;
నాతిఁజూతువుగాక నయనంబులలర. "
అని శౌరి యాతని నచ్చోటనునిచి,
తనయూరికేతెంచి తగుసంభ్రమమున
రైవతకాద్రియాత్రకుఁ జాటఁబనిచి
వేవేగఁ గదలుచో, వేడ్కతోఁ బ్రజలు
కుంకుమతోఁ బండ్లుగొని తెచ్చువారుఁ,
గింకిణీరథములెక్కియు వచ్చువారు,
నారులఁగై సేసి నడపించువారు,
భేరులమ్రోఁతలు బెరయించువారు,
భక్ష్యభోజ్యంబులు పసిఁడిపాత్రములఁ
గక్ష్యలుకక్ష్యలుగాఁ దెచ్చువారుఁ,

1. అతివల. (మా)

జాడెలు పాడుచుఁ జాలఁగోలాట
మాడుచు గుంపులై యరుదెంచువారు,
సతులుఁ బుత్త్రులు బంధుసఖులునే తేర
వ్రతములు చెల్లించువారునై యిట్లు
జాతరవెడలుచోఁ, జాలఁగై సేసి
ప్రీతినుద్ధవుఁడును, బెరయునాహుకుఁడు,
ననిరుద్ధ సారణ హార్దిక్య గదులు,
శిని పౌండ్ర రామ సుషేణ భానులును,
ప్రద్యుమ్న సాంబాది బహుకుమారకులు
నుద్యోగ [1] వంతులై యొదవిరి హరికి.
ఈ తెఱంగునఁ బోయి యిందఱు గిరికి
జాతర శూలిమెచ్చఁగ నాచరించి,
యింద్రనందనుఁడున్న యేకాంతసీమఁ
జంద్రకాంతోపలస్థలులు చేరుటయు,
బలభద్రుఁడంత సుభద్రఁదోడ్కొనుచు
వెలయ నచ్చటికేఁగి వెన్నునియెదుట
నతివక్కై వచ్చిన యతివేషధారి
నతిభక్తి నీక్షించి, యందంద మ్రొక్కి
యడుగులు పూజించి యర్ఘ్యంబులిచ్చి
యడరి కీర్తింప, నయ్యవసరంబునను
భావంబు కంపింపఁ బడఁతి సుభద్ర
యావేషధారికి నాత్మలోఁ దక్కి :
‘ యతిఁ జేసెనక్కటా ! యాలరి బ్రహ్మ ;
యితనిఁ జూచిన నింతి యేమికాఁగలది !
అందనిపండ్లకు నఱుచాచిచాచి
[2] యెందఱు విరహాగ్ని నీదుచున్నారో !

1. ఉద్యోగవానులై. 2. ఇందఱు. (మూ)

కామినీజనులకాంక్షలు [1] వృథగాఁగ
నేమిటికిట్లయ్యె నీయయ్యగారు!
ఒకపాటి సతినేల [2] నొల్లఁడుగాన,
సకలంబుఁజాలించి సన్యాసి యయ్యె.
ఇతఁడు కాంతలనేల కిట్లయ్యెఁగాని,
మతినిల్వ నేర్చునే! మసబోఁటులకును ;
ననుజూచి యేమొకో! నయనమల్లార్చె ;
ననుమాన మీరాత్రి యడిగిచూచెదను.”
అనుచు నందఱుమ్రొక్కఁనట్లె తామ్రొక్కఁ,
పెనఁగొన్నలజ్జ నాప్రియుసఁ బూజించి,
సఖులకు మున్నాడిచనిన, నత్తెఱఁగు
ముఖసంజ్ఞ నరునకు మురవైరిచూపె.
బలుఁడంత నర్జును భవ్యతేజమును
దలయూఁచి మెచ్చి యాతనికినిట్లనియె :
“అనఘ, మాపురమున నైదారునెలలు
గొనవచ్చునే పూజఁ! గొన వసియింపఁ
గన్యకాపూర్వంబు గదిసి మీసేవ
కన్యసేయు సుభద్ర కణఁకమాయాజ్ఞ ;
మృదువచోరచనల మీతోడిగోష్ఠి
సుదినంబులగు మాకు శుద్ధాంతరంగ!”
అనిన, నంతయుఁ బార్థుఁడంగీకరించి
చనుదెంచె యాదవసదనంబునకును.
బలుఁడును నిజవాక్యఫణితిని యతికిఁ
జెలియలిచే నిత్యసేవచేయించె.
అంత, వర్షాకాలమైన మేఘములు
చింతింపఁ దగవువచ్చినయట్లు కూడి,

---

1. వృథగావు. 2. నొల్లనొల్లఁడు. (మూ)

యుర్విఁ [1] దారిచెపట్టి యుదకధనంబు
సర్వంబు మునుగొన్న చండాంశురుచుల
నాకాశపథమున నాఁగినట్లాఁగి,
చేకొన్న యురుములచే ధిక్కరించి,
జడనిధిఁ ద్రావుచో సందడిఁ గొన్ని
బడబాగ్నికణములు పర్విచొచ్చుటయుఁ,
గడుపునకవిగాక గ్రక్కుచందమునఁ
బిడుగులొక్కొక్కమాటు పృథివిపై రాల్చు ;
నెలగోలంవర్షించి యేటూటనలసి,
యిలయెల్ల భేదించు వివిధమూర్తులనుచు ;
ననిమిషేంద్రుఁడు తమ్ము నాఁకపెట్టించె
ననితోపఁ గొండల నడఁగు నొక్కెడల ;
సైరణ నాఁకొన్న చాతకద్విజులఁ
బారణకై మింటఁ బంక్తిసాఁగించి,
[2] పరితోషమునఁ బాటిపాటివడ్డించు-
పరుసున నుడువీథిఁ బాఱునొక్కెడల ;
నటులచందమున నానారూపులగుచుఁ,
గటకరత్నంబులగతి మెఱయుచును,
నిలిచి రోగులువోలె నీరుగ్రోలుచును,
గలములగమివోలె గాలిఁబోవుచును,
యుద్ధభీతులువోలె [3] నుక్కడఁగుచును,
విద్ధపార్థులువోలె నిటనల్లనగుచుఁ, (?)
బ్రతిమోఘులునుబోలెఁ బన్నివచ్చుచును,
శ్రుతరాక్షసులువోలె సూర్యునాఁగుచును,
[4] గడయు పార్థులువోలె గిరులఁదోచుచును,
జడివట్టి యిట్లు వర్షాపమోదములు

1. తారిఖడిన. 2. పరితోదకము. 3. నుక్కటయగుచు. 4. కినిసి. (మూ)

సుభద్ర అర్జును నుపచరించుట

కురియుచో, నప్పుడు గోవిందుననుజ
పరిచర్యకై వచ్చి పార్థునిఁగదిసి,
పరమేశ్వరుండు తపంబాచరింపఁ
బరిచర్యకై వచ్చు పార్వతివోలె
మంచిగంధంబున మంటపంబలికి,
మించిన కెంబట్టుమేల్కట్టు కట్టి,
మొగ్గలవలెఁ దీర్చి ముగ్గులువెట్టి,
గుగ్గులు [1] ధూపంబు ఘూర్ణిల్లఁజేసి,
సరసముగాఁ బెట్టి జమ్ముఖానంబు,
ధరఁ బులితోలు తాఁ దార్కొనఁ బఱచి,
కప్పురునీలాల కాళులపీట
చప్పరంబునఁ బెట్టి జలకంబులార్చి,
నెఱిఁ బట్టియుదికిననీర్కావిగోచి
నెఱియ నీళ్లాడిన నృపతికినిచ్చి,
కాషాయవస్త్రంబు కస్తూరిసద్ది
వేషధారికిఁ దెచ్చి వెన్నునఁగప్పి,
పవడపుఁబిల్లనపావాలు వెట్టి,
యివురాకుఁగైదండయిచ్చి తోడ్తెచ్చి,
కుంకుమమొత్తిన కూర్మిపీఠంబు
పంకజాననవెట్టి, భక్తితో మఱియు
నాపైనఁదులసియు నక్షమాలికయు
గోపిచందనమును కుశపవిత్రమును
సరసరీతులనిచ్చి, [2] జపమైనదాఁక
నోరసిలియుండి తానొయ్యనవచ్చి

1. ధూమంబు. 2. జప. (మా)

దేవపూజకుఁబెట్టి, దేవసన్నిధిని
బాపుమీఱిన పత్త్రపాత్రంబు వెట్టి,
మెత్తనియశనంబు మేల్మిపాయసముఁ
గ్రొత్తగాఁగాచిన గోవులనేయి
గారెలు బూరెలుఁ గడియపుట్లు
నీరొత్తు [1] లాజులు నెఱయుమండిగలు
ఫలములుఁ గూరలుఁ బంచదారలును
ఒలుపుఁబప్పును దీపునొట్రువడియములు
వరుగు లప్పడములు వాసితోదకముఁ
జిఱుచెట్టు తేనియ చెలువైనకంద
పెరుగులుఁ బచ్చళ్లు భీమానుజునకు
సరసవడ్డించి, భోజనమైనపిదపఁ
గిన్నరకంఠి యొంగిలి [2] పాఱఁబోసి,
పన్నీట నడుగులు భక్తితోఁగడిగి,
కమ్మఁగాఁ దనువునఁ గప్పురం బార్చి
యిమ్ములఁజనుచోట, నిటనొక్కనాఁడు
హరినూనుఁడాయింతి యధరపల్లవము,
నరచందురునిచందమందిననుదురుఁ,
గనుఁగవ చెక్కులుఁ గిరమూలయుగముఁ
జన్నులు నడుమును జఘనభారంబుఁ,
గ్రన్ననఁ బాదపంకజములు వేడ్కఁ
జూచి యచ్చెరుపంద, సురరాజసుతునిఁ
జూచి యిట్లనియె నాసుదతీలలామ :
" ఎప్పుడు నోయయ్య ! యేయూరుమీకు ?
నిప్పు డెచ్చోటికి నేఁగుచున్నారు ?
వెస మీరుచూడని విశ్వంబులేదు ;
పొసఁగ నింద్రప్రస్థపురముచూచితిరె !

1. లేగులు. 2. యార్వంబోసి. (మూ)

పరికించితిరె ! యందుఁ బాండునందనుల ;
నిరవొప్ప నర్జును నెఱుఁగంగఁగలరె ?
అతఁడు తీర్థయాత్రార్థియై పోయి
యేతెంచనే తిర్గి యిభపురంబునకు !
అతఁడుమాబావ ; యతులప్రభావ,
చూతునొకో ! నేత్రసుఖముప్పతిల్ల ;
నీవేషమున నటియించెడు నీవె
కావుగదా ! కాంతిగల యర్జునుఁడవు. ”
అనుటయు నెంతయు నంతరంగమును
మనసిజుఁడలయింప మమతవాటించి,
యకృత్యమధురభాషామృతధారఁ
జొక్కి యాదేవేంద్రసుతుఁడోర్వలేక
యిట్లను : “ విను, నేనయింద్రపుత్త్రుఁడను ;
ఇట్లువచ్చితి నిన్ను నేఁబెండ్లియాడ ;
నీరూపమునఁగాని యిచ్చటిప్రజలు
గారాముసేయరుగాన నిట్లైతి ;
నోడఁబడివచ్చిన నాగ్మలి, రమ్ము ;
తోడికొనిపోయెద దొరలఁ గన్మొఱఁగి. ”
అనుటయు : ‘వారి యీక నరుదేరవెఱతు ;’
నని సిగ్గుతోఁజెప్ప, నతివతోడుతను :
“ అంగజ [1] కాంతిగా నబల, నీతోడి
సంగతిలేకున్న సైరింపఁజాల ;
ధరణీశ్వరులకు గాంధర్వవివాహ
మరహాంబు ర.” మ్మన నతివ సిగ్గునను :
“ నన్నునీఁగర్తలున్నారు యాదవులు ;
మున్నుక నాకెట్లు మేకొనవచ్చు ! ”
ననుచు సుభద్ర యంతఃపురంబునకుఁ (?)
జనియె ; నర్జునుఁడును శయనింపఁబోయె.

---

1. కాంతిగా. (మూ)

సుభద్రార్జునుల వివాహము

అట్టిసల్లాప వృత్తాంతమంతయును
నెట్టన మురవైరి నిజబుద్ధినెఱిఁగి,
బలముఖ్య యాదవప్రభుల నొఱంగి
చెలువఁ గ్రీడికిఁ బెండ్లిసేయంగఁ దలఁచి,
తనచేయు కార్యయత్నము పాండవునకు
ననుజకు నతిరహస్యంబుగాఁ జెప్పి,
ఖ్యాతి నంతర్ద్వీప కాలకంఠునకు
జాతర వెడలంగ సమకట్టుటయును,
సాంబ సంకర్షణ సారణాక్రూర
శంబరారి సుధేష్ణ సాత్యకి బలులు
వెడలిరి కామినీవితతులుఁ దారుఁ;
గడు ద్వారవతిలోనఁ గావలివెట్టి,
తాను వారినిగూడి దామోదరుండు
పూనికఁజని శంభుఁబూజించి యచట
నైదారుదివసంబు లట్లున్నచోట,
యాదవేశ్వరుల నొయ్యన డాఁగురించి
హరి తనపురమునకరుదెంచి మిగులఁ
గరియానఁగై సేయఁ గాంతలఁబనిచి
యింద్రుఁదలంచిన, నింద్రుఁడాక్షణము
సాంద్రవైభవ కళాచతురుఁడై వచ్చె;
గరుడ కిన్నర యక్ష గంధర్వపతులు
వరసప్తసంయమీశ్వరు లాదిగాఁగ
వచ్చిరి; శచియునువచ్చె; వెండియును
వచ్చిరి మునులు దుర్వాసుఁడాదిగను.
అమరులు విహరింప హరిరాజధాని
యమరావతినిఁబోలె నటవింతలేక.

కొడుకుపెండ్లికి నిట్లు గోత్రారివచ్చి,
కడువేడ్కఁ బురముశృంగారింపఁబనిచె.
ఈరీతివచ్చిన యింద్రాదులకును
శౌరి పూజలుచేసి సంభ్రమంబునను,
చారులగ్నము బృహస్పతిసిర్ణయింప,
నాకాధి దేవతూర్యములు ఘోషింప,
విహిత యాజకతంత్ర విరచనయందు
బహుభంగిఁ గశ్యపబ్రహ్మ వర్తింప,
శచి యరుంధతి రతి సత్యభామయును
నచట సుభద్ర కల్యాణంబుపాడ,
మునిజనాశీర్వాదములు మిన్నుముట్ట
వనితఁ గవ్వడికి వివాహంబునేసి,
వరుసఁబూజించి దేవతులవీడ్కొలిపి,
పరమానురాగుఁడై పద్మనాభుండు
రత్నకేయూర హారములు పార్థునకు
యత్నంబుతోనిచ్చి యతనికిట్లనియె :
“ అర్జున, [1] మనస్సైనయట్టికార్యంబు
నూర్జితంబయ్యె వేయును నేలమనకు ;
ఇదిమొఱుంగనియట్టు లిదె నాకు బలుఁడు
మొదలైనయదుబలంబులకుఁ బోవలయుఁ ;
గోమలి నీవుతోడ్కొనిపొమ్ము లెమ్ము ;
తామసంబయ్యె యాదవులు వచ్చెదరు.”
అని రథ్య కేతు శస్త్రాస్త్రసంపదల
నన్నువైనయరదంబు హరినూతికొసగి
యనిపి, కృష్ణుఁడు వేగ యాదవులున్న
మునుమునకేతెంచె మునిమ్రుచ్చువోలె.

1. మనస్సైన కొట్టి. (మూ)

అటుపార్థుఁడును భార్య నరదమెక్కించి
పటుతర శస్త్రాస్త్రభరితుఁడై కదలి
పోవుచోఁ, ద్వారకాపురవీథి నెపుడుఁ
గావలియుండు శృంఖలుఁడను వాఁడు
తను వేవురుగ్రయాదవులు సేవింపఁ
జనుదెంచి యాసవ్యసాచినీక్షించి
దహనుఁడై మండి యాదవసేనతోడఁ
గహకహధ్వని సముగ్రముగ నిట్లనియె :
"ఓరిసేనాధ్యక్ష, యోవిరూపాక్ష,
యోరిసంగరదీప, యోరిసౌవీర,
రండురం; డదె! పాండురాజనందనుఁడు
కండక్రొవ్వున రాజకన్య సుభద్రఁ
గొనిపోవుచున్నాఁడు కుటిలమార్గమున
మనుకోని హరియు రాముఁడు లేనిచోట.
వీనిఁబోనిచ్చిన విభులచే మనకుఁ
గానికార్యమువుట్టుఁ గడఁగుఁడు." డటంచు
జలదకులంబెల్ల సమకాలవృష్టిఁ
గులగిరీంద్రము ముంచుకొన్నచందమున
బాణవేణికల నప్పార్థుఁగప్పుటయు,
బాణవైరిమఱంది భయమింతలేక
చిఱునవ్వుదళుకొత్తఁ జెలువకిట్లనియె :

అర్జునుఁడు యాదవవీరుల జయించుట

"హరిణాక్షి, చూచితే! యాదవబలము ;
కన్నులుగానక కదనంబుసేయఁ
బన్నిన యీయల్పబలమెంత నాకు !
దొరఁకొని రథమీవు దోలుమా నాకు ;
శరముల భస్మంబుచేసెద వీరి."

అనిచెప్పి నాగలపై నతివఁగూర్చుండఁ
బనుప, సుభద్రయుఁ బగ్గముల్ వట్టి
జిలిబిలినవ్వును సిగ్గును బెరయఁ,
బలుమాఱు పయ్యెదపచరించుకొనుచుఁ
దేరు దోలుటయు, నద్దేవేంద్రసుతుఁడు
ఘోరనారాచముల్ గురియంగనార్చి,
యమృతభాండమునకయ్యండజాధీశుఁ
డమరులతోఁ బోరునట్టి చందమున
వంచియు వ్రాల్చియు వ్రక్కలించియును,
ద్రుంచియు నొంచియుఁ దూలనేసియును,
జించియుఁ దెంచియుఁ జిదురుచేసియును,
ముంచియుఁ గూల్చియు మొనవిఱిచియును,
బాణధారా నిజప్రౌఢిఁ జూపుటయుఁ,
బ్రాణభీతికినోడి బలములుచెదరి
కన్నులఁగన్న వంకలఁ బాఱుటయును,
అన్నరుండును వేడ్కనరిగె శీఘ్రమున.
ఆరీతి సైన్యంబు లాయాదవాగ్ర-
వీరులతోడ నవ్విధము చెప్పుటయు,
వృష్ణిభోజులు కోపవివశులై రామ-
కృష్ణులతోఁ బురికేతెంచునపుడు
రాముఁడు భీకరప్రళయకాలోగ్ర-
భీముని కరణిఁ గోపించి యిట్లనియె :
“ఎట్టెట్టురా! పార్థుఁ డేలేనిచోట
నిట్టు నాపురిఁజొర నెవ్వఁడు వాఁడు!
పొట్టక్రొవ్విన చందములుగాక, కికురు-
పెట్టిపోయెడునట్టి బీరముల్గలవె!
ఎటుపోవవచ్చు నాయెదుట ; నెందున్నఁ
బటుభంగి రథముతోఁబట్టి వేతెత్తు.

పోదఁడు యాదవులార! పొలఁతియుఁ దానుఁ
గదలి యాతఁడు దవ్వుగాఁబోకయుండ."
అనివిజృంభించిన, హరి రాముఁజూచి
వినయసంభ్రమములు వెలయ నిట్లనియె:
"విను రామ, నిలునిలు వేగిరపడకు;
మొనయు నాతఁడు దవ్వు కేఁగు నింతకును;
యతిమాత్రుఁడననేల! యతఁడర్జునుండు;
మతి నేఁడెఱింగితి మగఁటిమి చూచి.
హితమతి నేనుండ సల్లఁగాఁగాక,
యతివర్యై పురమెల్ల నాహాళిగొనఁడె!
ఎప్పుడే నొకనికి నీవలెఁ గన్య;
నప్పాండవుఁడు పెండ్లియై పోవనిమ్ము.
అగణిత గాంధర్వమను వివాహంబు
తగుచోటఁ గలిగించె దైవంబు సతికి.
కానకాన మేనత్తకొడుకు చూచినను;
ఘనత నాతనిసొమ్ము గైకొను నతఁడు.
వలవదు నీకేటివలపనిఱంతు!
కలహింప శక్యమే కౌంతేయు మొదల"
అనిన, రాముఁడు వింజమూఁకిడినట్లు
దనుజమర్దను మాట దాటంగనోఁడె.

అర్జునుఁడు సుభద్రతో నింద్రప్రస్థము సేరుట

అంతనక్కడఁ బార్థుఁడటపోయిపోయి
కాంతి నింద్రప్రస్థకటకంబుచేరి,
తనయాళ్లవారలెంతయుఁ దన్నుఁగూడి
చను దేర, మిక్కిలి సంభ్రమంబునను
ఇంతిసుభద్రతో నిట్లను: "నీవు
వింతగాఁ బాంచాలి వెస మున్నుగదిసి

మ్రొక్కుము ; నిన్నునాముదితదీవించు ;
నక్కాంతదీవెన వ్యర్థంబుగాదు. ”
నావుడు నయ్యింతి నాథునియాజ్ఞ
1 వేవేగ నాకాంత వీక్షించి మ్రొక్క,
ననయంబు నాసాధ్వి యాదరంబమర :
. . . .
“ వెలఁది, నీపురుషుండు విజయుఁడౌఁగాత ;
తలఁపంగ వీరమాతవు నీవుగమ్ము. ”
అనుచు దీవించుచో, నంత నర్జునుఁడు
చనుదెంచి యన్నకు సద్భక్తి మ్రొక్కి,
భీమధౌమ్యులకును బ్రీతిమైనెఱఁగి,
యా మాద్రిసుతుల నొయ్యనఁగౌఁగిలించి,
కరమొప్పఁ దనయాత్రకథలెల్లఁ జెప్పి,
హరిసత్వమున యాదవావలిఁద్రోచి
హరిణాక్షిఁదెచ్చినయదియును జెప్పి,
సరస 2 రీతులఁ బథశ్రాంతి దీఱంగ
సరస 3 సుభద్రుపచారముల్ సేయఁ,
బరమానురాగ సౌభాగ్యుఁడై యుండె.
అట వారిజాక్షుండు ననుజభర్తకును
దటుకున నరణంబు దాసిచ్చి వేడ్క
సారణ బల సాంబ శైనేయ ముఖ్య
వీరులు సేవింప వేవేగఁ గదలి,
కరి రథ హరిభటుల్ గదిసికొల్వంగ,
వర భేరికాహళావళులు ఘోషింప,
హరి యింద్రప్రస్థ మహాపురంబునకు
నరుదెంచి, యాపాండవాత్మజులకును

1. వేవేగఁ జనికుంతివీక్షించి మ్రొక్క. 2. ధీరుల. 3. సుభద్రోపచారముల్. (మూ)

వేయియేనుఁగులు వేర్వేఱ నిచ్చి,
యాయర్జునున కంత నరణంబు గాఁగ
1 వేయిరథములు నూర్వేల ధేనువులు
వేయిమదించిన వేదండములును
సింధుబాహ్లీక పారసీక కాంభోజ
గంధర్వలక్షలు క్రమముతో నిచ్చి,
ధారుణీపతి యంతఁ దన్నుఁ బూజింపఁ
గోరిక లిగురొత్తఁ, గొన్ని కాలంబు
విందులుగుడుచుచు వియ్యంపు టాసక్తి
యందు వినోదించి, యంత నందఱును
ద్వారక కేఁగుచోఁ, దాఁబోక వేడ్క
శౌరి యర్జునుతోడ సద్గోష్ఠి నుండె.

ఉపపాండవోత్పత్తి

కాలక్రమంబునఁ గాంతసుభద్ర
యాలోన గర్భిణియై పుత్త్రుఁ గనియె.
అభిమన్యుఁడను నామమతనికి నిచ్చి
యభిమతి ధౌమ్యుఁ డొయ్యనఁ జేసెఁ గ్రియలు.
ద్రౌపదీపుణ్యకాంతయు నంతఁ గ్రమము
దీపింప ధర్మసూతికిఁ బ్రతివింధ్యు,
నెఱయ వేడుకఁ బావనికి శ్రుతసోముఁ,
దెఱఁగొప్ప నింద్రసూతికి శ్రుతకీర్తి,
నలిఁ బూర్వమాద్రేయునకు శతానీకు,
నలువొప్ప సహదేవునకు శ్రుతవర్మఁ
గాంచినఁ, దోడ్తోనఁ గావించె ధౌమ్యుఁ
డంచితసత్క్రియ లక్కుమారులకు.

---

1. వేయిమదెమల నూరువేల. (మా)

భూపాలగృహములఁ బుత్త్రోత్సవంబు
దీపించె ధర్మవృద్ధికి మూలమగుచు.
అక్కడ దుర్యోధనాదులు గసిరి
[1] లక్కనుఁడాదిగా లబిఁగుమారులను.
అంత, వేసవికాల మఖిలజీవులకు
సంతాపభయము నసౌఖ్యంబుగలుగఁ
దవిలినఁ, దమ వేఁడి తారోర్వలేక
రవికిరణములు నీరముద్రావనఁగ
మనుజకిక్క చెఱువులు మడుఁగులు నూతు
లనువారనేల్ల నొయ్యన రిత్తలయ్యె ;
[2] ఆటలతోఁటల నలులపాటలును
బాటలపవనంబుఁ బలుమాఱు వీఁచెఁ ;
గరములదోసిళ్లఁ గమలమునదులఁ
గరులు సంధ్యలువార్చుగతిఁ జల్లుకొనియె ;
మిక్కిలి [3] పులివోలె మృగతృష్ణగలిగి
యెక్కడఁగదలిపోనీయదు దినము ;
పావకుం డచలంబుప్రక్కలు చూడ
జేవురించుచు జ్వాలచేఁజెట్లువడియె ;
నెమకి పీనంబంతనీడగల్గినను,
నెమరువెట్టుచు నిర్లునిలుచు నచ్చోట ;
పగలుగ్రాఁగిన నేలఁ బావకోదయము
తగునన సూర్యకాంతంబులుమండె ;
కమలాప్తుఁడయ్యును గమలాకరముల
కమలంబు రవిగ్రోలి కమలారియయ్యె ;
ఛాయఁబాయక [4] నిల్చు సవితృఁడన్నట్లు
ఛాయాప్రియంబయ్యె జగతిజీవంబు ; (?)

---

1. లక్ష్మణపదమునకువికృతి.   2. ఆటలతోఁట అనలులబాధలను.   3. పురినోలె.
4. గల్చు. (మా)

వర చంప కాంభోజ వకుళ మల్లికలు
దిరిసెంబుఁ గ్రోవి మోదెనయును బూచె;
[1] యువతిపాంథుల తల్పసౌఖ్యంబుపోలె
దివసంబు లఘలిక [2] దీర్ఘోష్ణమయ్యె.
అట్టివేసవియందు హరియు నర్జునుఁడు
దిట్టలై యమునానదీతీరభూమి
విహరింప, నొకవృద్ధవిప్రుఁడై కదిసి
దహనుండు వారినిద్దఱను వీక్షించి:
"దీపసంబయ్యెడుఁ దృప్తిగా నశన
మేపుడురే మాకునొసగ మీ" రనిన
వా: "రేపుడుము నీకు వాంఛయె?" ట్లనినఁ,
బాఱుఁడిట్లనె: "వహ్నిఁ బ్రభులార, యేను;
నూతన ధనశక్తి నూఱేండ్లక్రతువు
శ్వేతకియను రాజు సేయంగఁదలఁచి,
హోతలఁ దర్కింపనొపక పోయి
శ్వేతాద్రిఁదపమున్న, శివుఁడంతఁగదిసి:
"నీతలంపెఱిఁగితి నృప, [3] సత్రయాగ-
హోతలఁగోరితి వాకటిచెప్పెదను.
గారాముతో నేయి కరికరాకార-
ధారఁ బండ్రెండేండ్లు దహనులోఁ దొలుతఁ
దొరఁగింపు; మందుఁదోతురు హోత." లనిన,
హరుని వీడ్కొనివచ్చి యతఁడట్లుచేసి
హోతలఁబుట్టించి, యొగివారుఁదాను
జాతిగా నూఱేండ్లు జన్నంబు సేయ,
నటుగమిపుట్టి యే నజీఁగానఁబోయి,
యొఱఁగించి దీనికి నేదిమందనిన:

---

1. పాంథయువతులని కవి ఆశయము గాఁబోలు. ఈవేసవివర్ణనమందలి అర్థము అంత విస్పష్టముగాలేదు. 2. దీర్ఘోష్ణమగుచు. 3. సత్వ. (మూ)

'ఖాండవమునుతోఁటఁ గాల్పుము ; నీకు
నుండు నిక్కువమందు నొనరెడుమందు ;
అదియు నింద్రునితోఁట.' యని బ్రహ్మ చెప్పఁ,
గదలి యేఁబోయి యాఖాండవవనము
కాలుపఁ, గోపించి కావలివారు
వేలసంఖ్యలు నన్ను వెడలనేయుటయుఁ,
గ్రమ్మఱ నాహేమగర్భునిఁగదిసి
యిమ్ముల నాచంద మెఱిఁగింప నతఁడు :
"తత్తరింపకు ; తోఁట తవిలి నీకొసగ
వత్తురు విజయుండు వాసుదేవుండు ;
అప్పుడు నీకోర్కి యగుఁగాక ; నేఁడు
చప్పుడుగాకుండఁ జను." యన్న, నేను
నుండితి నొదిగి ; నేఁడొగి మిమ్ముఁగంటి ;
నిండు ఖాండవభిక్ష యిదినాకురక్ష."
అనఁ బార్థుఁడిట్లను : "నట్లైన మాకు
ననిమిష పతితోడ నాజి గాఁగలదు ;
తగినయమ్ములు విల్లుఁ దగినరథ్యములుఁ
దగిన తేరును లేవు తలపోయమాకు ;
శౌరికిఁ దగినయస్త్రములేదు మొదల ;
నేరీతి !" యనుటయు, నింతలో నగ్ని
వరుణదేవుని నాత్మవగచి రప్పించి,
వరుణునియింటఁ బూర్వమునఁ జంద్రుండు
దిక్కులుసాధించి ధృతి డాఁచినట్టి
యక్కజంబైన విల్లా గాండివంబు,
సమరభయంకరాక్షయ తూణబాణ
యమలంబు, గంధర్వహయములరథము
నరునకుఁ దగనిమ్ము ; నాఁటిచక్రమును
నురుగదయును శౌరికొసగుము పొసఁగ.

నాకార్యమునకు యత్నము సేయువీరి
కీకలాపము లేక యేదియుఁగాదు."
అనిన సన్నియుఁదెచ్చి యతఁడిచ్చిపోన,
ననువుతో నరుఁడు నారాయణుఁజూచి:

ఖాండవదహనము

"యేరథికుండనయ్యెద; నిందునీవు
సారథ్యమొనరింపు సత్కృప." ననుచు
లాలిత సింహగోలాంగూల కేతు-
ఖేలన ధవళాశ్వ కీలితరథము
నాయుధసన్నద్ధులై వేడ్కనెక్కి,
యాయగ్ని వెలువకుమని యూఱడించి,
ఖాండవవనవీథిఁ గాల్పఁబుచ్చుటయు,
నొండొండ దరికొని యుగ్రుఁడై వహ్ని
నాకంబుపొడవుగా నాల్కలువాఱ
భీకరధ్వనితోడఁ జేర్చి కాల్పంగఁ,
దెరువులు లేక మ్రందెడుమృగంబులును,
సరసరఁజనలేక స్రగ్గుపక్షులును,
[1] మలఁగుచోటునులేక మ్రగ్గుసర్పములుఁ,
గలఁగిమడుగులలోనఁ గందుమత్స్యములు,
మిడుఁగుఱుఁగాడ్పున మృతిఁబొందుకపులు,
నడవిఁగ్రమ్మిన మంటనణఁగెడు తరులు,
నిగుడుపువ్వులతోన నీఱైనలతలుఁ,
బొడవుగా దరికొనుపొదరిండ్లుఁ గలిగి
వెనుకొని మిన్నేలు వేఁడిగా మంట
వనమువెంటనె పర్వ. వనపాలురార్చి

1. మలంగజాటున. (మూ)

పదిసేవు దుర్దండబలుఁడు బాణముల
వదలించి యగ్ని నేయఁగఁ, జూచి నరుఁడు
తెంపున నచటికిఁ జేరుఁదోలించి
యుంపకోలల వాన నావీరవరులఁ
గప్పినఁ, దమచేతఁగాక వారరిగి
యప్పుడింద్రునితోడ నదిచెప్ప నరిగి :
" తొంటికైన నొకమాఱు తొలిసఁబోవు ;
గడుసన్న నొకపని గాదన్నమాను ;
బలుపునాలుక మూలఁబడియు నిళ్లల
తొలఁగక యాచిచ్చు తోఁలుకువచ్చు !
మఱియు బహ్వాశిత మనునమార్గునకు
నెఱిమండువానికి నీతియొక్కటిది !
తక్షకుఁడక్కటా ! తనయులుఁ దాను
నక్షీణగతినుండు నందుఁగాపురము ;
ఏమయ్యెనో ! వానినేఁగాతు. " ననుచు
వే మేఘములఁదెచ్చి వినువీధిఁబన్ని
ఘోరవర్షము వజ్రి గురియించి యుదక-
ధారల నయ్యగ్ని తడియుచుండినను,
ఘనఘుమఘుమలావర్తకంబులచేతఁ
బొనరఁ గుంభద్రోణములు గురియింప
నుఱియునిపందిలి యుగ్రబాణముల
నెఱచిచ్చుపైఁబన్ని యింద్రనందనుఁడు
వినువీధి మొగిళులు విచ్చనేయుటయు,
ననిమిషపతి యుల్కి యాయగ్నిమీఁద
నెఱిపిడుగులవాన నిగిడింపఁ, బార్థుఁ
డుఱక యాశిఖి 'నోడకోడకు' మనుచుఁ
బెనుగాడ్పు తూపులఁ బిడుగులమొగులు
వినువీధివిప్పిన, వెండియు వజ్రి

సుర యక్ష కిన్నరాసుర సిద్ధ సాధ్య
గరుడ గంధర్వ వర్గము నగ్నిమీఁద
ననిచినఁ, గాండీవి యాసేన నెల్ల
ననిచిన దివ్యబాణప్రభావమున
మంత్రభస్మము భూతమండలిమీఁద
మాంత్రికుండొదవించి మఱి విప్పునట్లు
తఱిమిన, నిలువక దైత్యసేన
పఱచె నిప్పులుచల్లి పావకొండార్వఁ.
అంతఁ దక్షకసూనుఁ డశ్వసేనాఖ్యుఁ
డెంతయు భయముతో నెలదోఁటనుండి
తనతోఁకఁ గఱపించి తల్లిఁ దోకొనుచు
వినువీధి కెగసిన, వీక్షించి నరుఁడు
వాలమ్ముచే వానివాలమ్ము తల్లి-
తో లీల నగ్నిలోఁ దొరఁగ ఖండించి
మఱి వానినేయుచో, మఘవుండు మాయ
మెఱయించి విడిపించె [1] మిత్రనందనుని.
విను మంత నప్పాము వెసఁబోయి కర్ణు
దోనఁజొచ్చి యర్జునుతోడి వైరమున:
"నరునిఁజంపెదఁ గర్ణ, నన్నాజిఁ దొడుగు;
మిర్వైనగతి నమ్ము నేనీకు నమ్ము.
హరిహరబ్రహ్మాదు లడ్డమైరేని
మరలఁజుమీ! చంపె మాతల్లినతఁడు."
అనుటయు, ధూప దీపాదుల నతని
నొనరఁ బూజింపుచునుండెఁ గర్ణుండు.
ఇట జాలవాన నయ్యింద్రుండు గురియఁ,
బటులీల నగ్నిపైఁ బడకుండ నరుఁడు

---

1. మంత్రి. (మా)

సిసువుగానేసిన, నింద్రుండు మఱియు
వెస నద్రిశిఖరముల్ విఱిచి వైచినను,
వజ్రాస్త్రముల వాని వాసవి దునుమ,
వజ్రితో నాకాశవాణి యిట్లనియె:
"విడుమింక దేవేంద్ర, వీరాదిమునులు
జడియరునీచేత; 'సకలయత్నములఁ
గాలు నీయగ్నిచే ఖాండవవనము
వాలాయ' మనుబ్రహ్మవాక్యంబు గలదు.
ఈయగ్నిభయము మున్నెఱిఁగి తక్షకుఁడు
పోయెఁ గురుక్షేత్రమున కిందు లేఁడు;
ఈసంకటపుఁగోటి నీఁగెడుపాటి
చేసూటిగలమేటి చెడఁడుకిరీటి."
అనుటయు, దేవేంద్రుఁ డమరులుఁ దాను
ఘనయుతుండై యేఁగెఁ గలహంబుమాని.
నలినంత మయుఁడునా నవ్విశ్వకర్త
చెలువకై ఖాండవస్థలినుండుఁ గానఁ
దరలి వహ్నికిఁగాక తక్షకగృహము
చొరఁబాఱి వెడలక చుట్టునఁబెట్టి
సుడిగాడ్పుతో నందుఁజొచ్చి పావకుఁడు
తడవుచుఁ బోనీక తన్నాక్రమింప,
బలిమి నయ్యగ్నిలోఁ బడలేక మయుఁడు
బలభేదిసుతు నిట్లు ప్రస్తుతిచేసె:
"కావవే యర్జున! కరుణావిధేయ,
పావకశిఖలోనఁ బడియున్నవాఁడఁ;
దక్ష[1]కాదులకును దాత నన్నెఱుఁగు;
లక్షింపఁ బెద్దకాలమునాఁటివాఁడ;

1. రాక్షసులకు. (మూ)

శరణాగతత్రాణ చరితుండగు వాఁడు
శరణంటిఁ; గావవే చక్రిసహాయ!
ద్రుపద బంధనలోల, ద్రోణసంస్తుత్య,
కపటఖేచర యంత్ర ఖండనోద్దండ,
రణరంగభీకర, రాధేయవిజయ,
ప్రణవకోవిద, దివ్యబాణప్రవీణ,
శ్వేతవాహన, బాహువిహితగాండీవ,
నూత...గౌరయగు ననుఁగావు." అనిన
మయునిఁబోనిమ్మని మంటకుఁ జెప్పి,
ప్రియముతో రక్షించె బీభత్సుఁడతని.
లావుకపిట్టయై లావుకియుండు
బావుగా మును మందపాలుండుగనిన
మొలకఱెక్కలఁ బచ్చిముక్కులతోడ
నలువురుకొడుకులు నాగేంద్రుఁడొకఁడు
మయుఁడునుదప్ప, సమ్మంటలో భస్మ
మయమయ్యె జంతుసామగ్రితో వనము.
ఆరీతి ఖాండవం బావహ్నిఁగొనిన,
నారోగ్యమునుబొంది యనలుఁడుపొంగి
నారాయణునిఁజూచి నవభక్తియుక్తి
గారవంబేర్పడఁ గదిసి యిట్లనియె:
"కమలాక్ష, యీవును ఘనుఁడర్జునుండు
నమితవైభవశక్తి నలరి యిచ్చోట
దేవేంద్రుతోఁ బోరి దివ్యబాణముల
వావిరి నవ్వేల్పు వదలంగఁ దోలి,
నాకోర్కి గావించి నలువొప్ప జయము
చేకొంటి; రిదిచూడఁ జిత్రంబుగాదు!
నరసహాయుండవై నవ్యతేజమున
ధరణిభారంబెల్లఁ దగమాన్పఁబూని

సప్రతాపుండవై జనియించునీకు
నీప్రయోజనమెంత యెన్నిచూడఁగను !
నీప్రభావముఁ గాననేరఁడు బ్రహ్మ ;
నీప్రభావముఁ గాననేర్తునె యేను !"
అనుచు వైశ్వానరుఁ డావాసుదేవుఁ
గొనియాడి, వేడ్కతోఁ గొమరొప్పఁ గ్రీడి
దీవించిపోయిన, దివిజులుమెచ్చ
నావేళఁ గృష్ణుండు హర్షింపుచుండె.

శివుఁడు ప్రత్యక్షమై కృష్ణార్జునులఁ బ్రశంసించుట

అంత మహాదేవుఁ డధికసంతోష
మెంతయు దైవాఱ నింపుసొంపలర
నందికేశ్వర భృంగినాథ ఘఘోష్ఠకు
లందంద షణ్ముఖులాదిగాఁ గలుగు
ప్రమథగణంబులు బలిసిసేవింప,
నమితవై ఖరిశోడ నష్టభైరవులు
హరి వహ్ని యమ దానవాంబుప వాయు
నరవాహనాదు లున్నతభక్తిఁ గొలువ,
సురముని కిన్నరా సుర సిద్ధ సాధ్య
గరు డాప్సరో యక్ష గంధర్వవరులు
వరుసతోఁ జేరి కైవారముల్ సేయఁ,
బరమమునీంద్రులు ప్రణుతిగావింపఁ,
దుంబుర నారద స్తుతిగీతకళలు
పంబిన ప్రీతితోఁ బరిపాటిపనుచు
సకలవాద్యధ్వనుల్ చదలఁబర్వంగఁ
బ్రకటమై జయజయభాషలు చెలఁగఁ,
బరమానురాగసంపద నేఁగుదెంచి
హరి ఫల్గుణుల యగ్రమందొప్పనిలువ,

నప్పుడు శ్రీకృష్ణుఁ డమరేంద్రసుతుఁడు
నుప్పొంగి సన్నుతు లొలిఁగావించి,
1పొనరఁ గరాంబుజమ్ములు భక్తిమోడ్చి
వినయ వినమ్రులై వినుతించిరిట్లు :
" శర్వ, సర్వేశ్వర, శాంభవీరమణ,
సర్వజ్ఞ, సర్వాత్మ, సచ్చిదానంద,
నిర్వికల్పకభావ, నిగమాంతవేద్య,
నిర్వికార, నిరీహ, నిర్వాణగమ్య,
గజదైత్యసంహార, గజచర్మధార,
గజరక్షసన్నుత, గజవక్త్రజనక,
నిన్నెఱుంగఁగ లేవు నిఖలవేదములు ;
నిన్ను గానఁగలేవు నిఖలశాస్త్రములు ;
నేమెంతవారము నీతత్త్వమెఱుఁగ ;
సోమార్ధశేఖర, సురుచిరతేజ ! "
అనుచు నివ్విధమున హరియు నర్జునుఁడు
వినుతులు సేయంగ విశ్వేశుఁడలరి
చిఱునవ్వుదళుకొత్తఁ జెలఁగియిట్లనియె :
. . . .
" జలజాక్ష, నీతోడసఖ్యంబుగలుగఁ
జెలఁగి పూజ్యుఁడ నైతి సకలలోకముల ;
కమలాక్ష, నన్నాదికాలంబునందు
భ్రమరకీటన్యాయపద్ధతి వేడ్క
నీవు ప్రతిష్ఠింప నిత్యుండ నైతి ;
నీవుసంకల్పింప నెట్టిఁ దృణంబైన
నావేల్పువైలమా నఖిలలోకేశ !
. . . .
. . . .

1. పొనరకరంబుల భక్తియొప్పఁగూడి. (మా)

అల నరనారాయణాఖ్యులు వీరు
కలిత తేజోధర్మ ఘనపరాక్రములు.
భూభార మిరువురుఁ బూని మాన్పుటకు
భూభువనంబునఁ బుట్టితిరిట్లు.
ఖాండవదహనంబు గావించినట్లు
కాండాగ్నిఁ గూల్పఁడు ఘనశత్రువితతి.
కృష్ణసఖుండైన కృష్ణాప్రియునకుఁ
గృష్ణాభిధానంబు గీల్కొనుఁగాక."
యని కృష్ణనామంబు హరిసూతికొసగి
ఘనముగా బహుదివ్యకాండజాలంబు
సురలచే నెల్లను శుభమంత్రశక్తి
నిరువురకిప్పించి, యిష్టంబు మెఱయ
(దేవదత్తమునిచ్చి,) దేవదేవుండు
దేవేంద్రునిట్లనుఁ దేటవ్వమర :
" వాసవ, ఖాండవవనమున కేను
మోసపోయితినని మొగిఁగుందవలదు ;
ఆరీతి ననలున కఱుగమిచేయు-
కారణంబున కిట్లుకమరె నవ్వనము.
ఈఖాండవమ్ముపోయిననేమి ! నీకు
నాకీశ, యున్నది నందనవనము.
తొల్లిటికంటెను దోరంపుతోఁట
మొల్లవృక్షంబుల నెల్లపూఁబొదల
మొల్లమై ఫలముల నుల్లసిల్లుచును
పుల్లలతాజా (లపుం) జిత్రభ్రమర
కోకిల శుకపిక కూజిత యుక్తి
నేకాలమునుగల్గి యింపొందుఁగాత. "

మనుచు గౌరీశ్వరుఁ డమరనాథునకుఁ
దనరంగ వరమిచ్చి తద్దమోదమున,
వినుతులు సేయుగోవింద ఫల్గుణుల
(నొనరవి) డొక్కని, సురయూధంబుగొల్వ
సకలమునీంద్రులు సన్నుతిసేయ
నకలంకగతినేఁగె నాలయంబునకు.
వనజజుఁడాదిగా వరములనొసగి
చనిరంతఁ దమ నిజస్థానంబులకును.

ఇంద్రుఁడర్జునునకు దివ్యాస్త్రములొసగుట

అంత దేవేంద్రుండు నాత్మజుమీఁద
నెంతయు వేడ్క ననేక బాణములు
నరునకర్తిలినిచ్చి, నారాయణునకు
సురుహార మకుట కేయూరంబులిచ్చి,
మమత [1] వీడ్కొనిపోవ, మయుఁగూడి ధరణి-
రమణులు వచ్చి రింద్రప్రస్థపురికి.
హరిచేఁ గిరీట మిట్లందుటఁజేసి
నరునకబ్బెఁ గిరీటినామధేయంబు.
ఇదియాదిపర్వంబు హితరాజసభల
విదితమై వర్ధిల్లు విద్వాంసులలర.
అని యిట్లు జనమేజయక్షితిపతికి
ముని మున్ను చెప్పినముఖ్యమార్గమున
నక్కథకుఁడు శౌనకాదిసన్మునుల
కక్కథ వినుపింప హర్షించివారు
అతనిఁబూజించి యనఘులుమునులు
ఆతరువాతి వృత్తాంతమేమనిన,

1. ఛేకొని. (మా)

ఇది సదాశివభక్త హితగుణాసక్త
సదయస్వరూప కాశ్యపగోత్రదీప
శ్రుతిపాత్ర వల్లభసూరిసత్పుత్త్ర
మతిమద్విధేయ తిమ్మననామధేయ
రచితాదిపర్వ నిర్మలకథయందు
నుచితాష్టమాశ్వాస మొనరనింపొందె.

ఇది యాదిపర్వము.

ద్విపద భారతము

౨

సభాపర్వము

(బాలసరస్వతీశ్వరుఁడు)

ప్రథమాశ్వాసము

శ్రీసమంచితనేత్ర, శృంగారగాత్ర,
కోసలావనినాథ, గుణశోభి, రామ,
ఘనసార కస్తూరికా గంధసార
ఘనసారవక్ష, రాఘవ, చిత్తగింపు.
అవిరళయశుఁడైన యక్కథకుండు
శౌనకాదులకును సన్మునీంద్రులకు
మానితంబైనట్టి మహనీయచరిత
మానందమునఁ జెప్పె; నటధర్మసుతుని-
కడ శౌరిసహితుఁడై కడఁకతోనున్న
జడధిగాంభీర్యుండు శక్రసూనునకు
మయుఁడు వేడుకమ్రొక్కి మఱి భక్తిఁ బలికె:
"నియమింప నభయంబు నిన్ను వేఁడినను
గాచితి నన్ను బ్రఖ్యాతంబుగాను;
వైచిత్రిఁ బ్రాణంబు వడి నిత్తినట్టి
యుపకారపరుఁడవై యుండిననీకు
నుపకార మొనరింప నోపనేరుతునె!
యైనను నానేర్చినట్లు నీకిపుడు
గానుపింపఁగ నుపకార మొనర్తు.
ధర్మాత్మ, వినుము నే దానవవిశ్వ-
కర్మను; శిల్పమార్గమున నేర్పరిని;
నీవుగోరినయది నిర్మింపనేర్తు;
భావించి పనిగొను భక్తితో." ననిన
నరుఁ డచ్యుతునివదనంబు వీక్షించి
పరమానురాగుఁడై పలికె నేర్పునను:

“ ఇతని నపూర్వంబు నెయ్యదియైన
నతిరూఢి నిర్మింప నానతీయుండు.”
అనినఁ బెద్దయుఁ బ్రొద్దు నాత్మఁ జింతించి
వనజాతనేత్రుండు వారిజోదరుఁడు
మయునకుఁ బలికె సమ్మదచిత్తమునను:
“ గ్రియతోడఁ గురుపతికిని యుధిష్ఠిరున
కధిపసంసేవ్యమై యమరినయట్టి
పృథుసభ నిర్మించి పెంపుతోఁ దెమ్ము
మహిమగా.” ననవుడు మయుఁడిట్టులనియె:

మయసభానిర్మాణము

“ మహిలోనఁ గల రాజమణులలోపలను
బెద్దయై హరిజంభభేది లక్ష్ములకు
నెందైన నధికుఁడై యీధర్మసుతుఁడు
మించెఁగావున, సభ మిక్కిలి యేను
గాంచన నవరత్న ఖచితమై యొప్ప
నిర్మించి తెచ్చెద నిఖిలంబు నెఱుఁగ
మర్మంబులైన విమానవైఖరుల.
వృషపర్వుఁడను దైత్యవిభునకుఁ దొల్లి
సుషమాభిరామమై శోభిల్లుసభను
నిర్మింపసమకట్టి, నిఖిలరత్నములు
భర్మంబు సమకూర్చి బహువిచిత్రములు,
బిందు[1] సరంబను బిసరుహాకరము
నందు దాఁచినవాఁడ; నన్నియు వేగఁ
దెచ్చెద.” ననుచు యుధిష్ఠిరుచేత
నచ్చుగా సత్కృతుండై మయుండేఁగె.

1. శతంబను. (మూ)

నారాయణుండు పాండవుల వీడ్కొనుచు
ద్వారావతికి నేఁగెఁ దత్‌క్షణంబునను.
మయుఁడు పూర్వోత్తరమార్గంబులందు
రయమున నేఁగి తారానగాగ్రమున
కుత్తరదిశను నత్యుత్తమంబైన
సత్తగు మైనాకశైలంబునందుఁ
గనకశృంగము గాంచి ఘనత నిట్లనియె :
" మనసిజారాతి సమస్తలక్ష్ములను
సచరాచరంబైన జగముల నెల్లఁ
బ్రచురంబుగా సృజింపఁగఁబూనె నొక్కొ !
గంగ ప్రత్యక్షంబుగాఁబూని మున్ను
[1] ఆంగికుండైన మహాభగీరథుఁడు
తపమిందుఁజేసెనో తర్కించిచూడఁ !
త్రిపురహరధ్యాన ధీమంతులైన
నరునకు శ్రీకృష్ణునకు నివాసంబు
కరమర్థి నయ్యెనో గౌరవంబునను ;
సుర యతి సన్ముని స్తోమంబు క్రతువు
లరుదారఁ జేయు నయ్యావాసమొక్కొ ! "
యని చిత్రములు గల్గి యమితయూపములఁ
బెను [1] పొందుచున్నట్టి బిందుసరమునఁ
గమనీయ రత్నోపకరణచయంబు
క్రమమొప్పఁ గైకొని, ఘనవిప్రతతుల
నారాధనముచేసి, యతినిశ్చయమునఁ
జారుతరంబైన సభ సృజియింప
నవకమైనట్టి రత్నపుదూలములను
వివిధమణిస్తంభ [2] వినరణంబులను

1. ఈపదము పదింపదిగా వాడుచుండును ; అర్థమూహ్యము. 2. పొందనున్నట్టి బింబోదరమున. 3. విసరంబులందు. (మూ)

నీలపుగోడల నిగుడుకోటలను
బ్రాలేయ కిరణ విస్ఫార వేదికల
మహిత విచిత్ర కోమల సౌధములను
మహనీయ దేదీప్యమానంబుగాను
నిర్మింప, సభయును నిఖిలరత్నముల
నిర్మలంబై యొప్పె; నెఱియ నొక్కెడను
హరినీలకిరణ జలాంతరంబునను
నరుణరత్నములు తోయజములై తోప,
రాజిత సితనవరాజీవ తతులు
రాజహంసంబులై రమణదీపింపఁ,
కమనీయ సౌవర్ణ కలశములనెడి
యమితకూర్మంబుల, నచ్ఛశంఖంబైన
వైడూర్యములను బావనకుముదముల,
నీడెన్నఁగారాని హీరాంకురముల
మీనసంఘంబుల, మేటిముత్యముల
ఫేనపుంజంబులఁ, బెంపుగాన్పించు
మరకతమణులనుమహితశైవాల
భరమునఁ గనుపట్టెఁబద్మాకరంబు.
చెలువుమైఁ బటికంపుశిలలవిద్యోతులు
గలకుట్టిమంబులు కాంతులమించి
నయమొప్ప నదులుగా నలరుతావులను,
బయలెల్ల జలము [1]లన్ భ్రమపుట్టఁజేయు
కమనీయ మణివిటంక ప్రదేశముల,
సముచిత దశశత స్వచ్ఛహస్తముల
వెడలుపు నిడుపుల విస్తారమగుచు
నొడికమై చిత్రమై యొప్పు తత్సభను

1. లైప్రభ. (మా)

బదునాల్గునెలలు నిర్భరస్ఫూర్తితోడ
ముదమున నిర్మించి, ముఖ్యదానవుల
నెనిమిదివేల నహీనసత్త్వులను
మునుమిడిపన్నించి మోయించుకొనుచుఁ
దెచ్చి ధర్మజునకుఁ దేజంబుతోడ
నిచ్చి, భీమునకును నెన్నికయైన
గదయుఁ బార్థునకు శంఖంబును నొసఁగి,
సదమలయశుఁడైన శకునజుచేత
నర్మిలి సత్కృతుండై మయుండరిగె.
ధర్మతనూజుండు ధర్మమార్గమున
ధర్మజ్ఞ లౌనన ధరణీసురులకు
నిర్మలమతులకు నీతిమంతులకుఁ
బదివేవురకు భక్తిఁ బాయసాన్నంబు
విదితవేదోక్తులు వెలయఁ బెట్టించి,
మణిముద్రికల వస్త్రమాల్యగంధముల
గణనకెక్కఁగ నలంకారులఁజేసి, (?)
వేయేసిగోవుల వేదవిప్రులకుఁ
బాయక భక్తితోఁ బ్రఖ్యాతినిచ్చి,
లాలితంబగు శుభలగ్నంబునందుఁ
త్రైలోక్యగురుఁడైన ధౌమ్యభూసురుని
పుణ్యాహవాచన పూర్వకంబుగను
గణ్యమనస్కుఁడై ఘనతఁ దత్సభను
ఉనికియై యుండె నత్యున్నతశ్రీల.
మనుజేశ్వరుఁడు నంత మహితసత్కృపను
భూదేవతాకోటిఁ బూజించి, సర్వ
వేదశాస్త్రంబులు వినుచు, సంసిద్ధి
నమితదానంబులు నాచరింపుచును,
క్రమముతో నర్థిసంఘములఁ బ్రోచుచును,

దిక్కులయందు సత్కీర్తి నిల్పుచును,
మక్కువ బంధుసమాజంబు నెల్ల
గారవింపుచు, సత్యగౌరవంబులను
బేరంది, భూతిచేఁ బృథివి యేలుచును
ఆదిరాజచరిత్రుఁడై యుండునంత,
నాదరచిత్తులై యైశ్వర్యమహిమ
పత్త్రంబుతోఁ బూర్వపశ్చిమశైల
దక్షిణోత్తర ధరాధరమధ్య విశ్వ
ధారుణీంద్రులు, భద్రదంతావళములుఁ
జారుఘోటకములు సౌవర్ణములును
నవరత్నములును నానావస్త్రములును
యువతుల మృగమదవ్యూహగంధములు
నాందోళికలును ముక్తాతపత్త్రములు
సందీపితధ్వజ సముదయంబులును
దివ్యభూషణములు దివ్యాయుధములు
దివ్యరథంబులుఁ దెఱఁగొప్పఁ దెచ్చి
యిచ్చి సాష్టాంగంబులెఱఁగి సేవింతు
రిచ్చలోఁ సొంపున నెల్లకాలంబు
ధర్మజు నమితప్రతాపసంపన్ను
నిర్మలచరితుని నీతిమానసుని.
ఆధర్మసుతుఁడును నఖిలరాజులను
ఆదరింపుచునుండు నవసరంబునను,
కలశజ కపిల మార్కండేయ కుత్స
జలజాతభవసమ శాండిల్య వత్స
శౌనక శుక పరాశర కణ్వ గాధి-
సూను గౌతమ గార్గ్య సోమ మాండవ్య
మునిశేఖరులు వచ్చి మును ధర్మసుతుని
ఘనసభాస్థలి వివేకమున భూషింప,

నామహామునులను నర్ఘ్యపాద్యములఁ
బ్రేమతోఁ బూజించి పెంపగ్గలించి
వారిచేఁ గథలెల్ల వలనొప్ప వినుచు
ధారుణీనాథుండు తమ్ములుఁ దాను
సుఖమున్న యెడల, సస్తోకవైఖరుల
సకలగుణోపేతుఁడగు నారదుండు
వచ్చిన, నెదురేఁగి వడిఁదెచ్చి పూజ
లిచ్చి యాసనమున నెంతయు నునుప,
వారలఁ గుశలంబు వరుసతో నడిగి
నారదుఁ డాధర్మనందనుకనియె :

నారదుఁడు ధర్మరాజుని పరిపాలనావిషయములడుగుట

“ మీవంశనృపతుల మేలకువయందుఁ
బావనమతిఁ జరింపంగ నేఱుతువె !
ధర్మంబుదప్పక దయ చాలఁగలిగి
ధర్మకోవిదులను దయఁ బ్రోతువయ్య ?
మహినిఁ గామ క్రోధ మదలోభములును
సహజ మత్సర మోహ సన్నాహములును
బోరయవుగద ! నీతి బుద్ధినూహింతె ?
పరరాజ భేదనోపాయంబుఁ దలఁతె ?
యపరరాష్ట్రంబులయందుఁ జింతింతె
యుపమచేయఁగరాని యుచితకృత్యములు ?
పృథుకీర్తులైన మీపెద్దలసాటి
బుధుల మంత్రుల విప్రపుంజంబుఁ బ్రోతె ?
నిజమంత్రములు ధారుణీనాథులకును
విజయమూలంబులు ; వివరింప నీవు
రక్షింపుదువె సుస్థిరంబుగా వాని
నీక్షితి జనులెల్ల నెఱుఁగకుండఁగను ;

భావింప మఱియు నీపౌరోహితుండు
భావజ్ఞుఁడే యెన్ని భంగులయందు ?
జననుత, నీయజ్ఞసంఘంబులందు
ననఘ, యేమఱకుండునయ్య యాజ్ఞికుఁడు ?
రణధురీణుల వితరణగుణాకరుల
గణనకునెక్కిన ఘనయశోధనుల
మానుగా నీవు నమ్మఁగఁజాలువారి
సేనాధిపతులుగాఁ జేసితివయ్య ?
పలుప్రధానులఁ గూడి బలవంతులయ్యు
నిలఁ బక్షపాతులై యిలనాథసుతులు
ధనగర్వములను మదంబొందకుండఁ
ననిశంబు మెలపుదువయ్య నెయ్యమున ?
వేద శాస్త్ర పురాణ విద్యలయందు
భూదేవులొనరింప పూనినకడను ?
రోగంబులెల్లను రూఢిగా మాన్పు
నాగమవేదులు సమ్మతశాస్త్రులును
అగువైద్యులను నృప, యర్థిఁ బ్రోచితివె ?
జగతీతలేశ్వర, సద్గుణాంభోధి !
మఱియును నుత్తమ మధ్య మాధముల
నెఱిఁగి రక్షింతువే యెపుడు వారలను ?
కొలిచినవారికిఁ గోరి జీతముల
నలయింపకిత్తువే యాదరంబునను ?
త్రాణతో మూలభృత్యశ్రేణి మనుపఁ
బ్రాణంబులిత్తురు భండనంబునను ;
పరికింపఁగాఁ జోరభయవర్జితముగ
ధరణిఁ బాలింతువే ! ధనలోభమునను
దండి నేలవుగదా తస్కరావళిని ?
మండలంబునఁగల మహిత తటాక

వనములు రక్షింతె వసుధాధినాథ ?
పెనుపొంద దున్నెడు పేదకాపులకు
లాలించి విత్తులెల్లను జాలనొసగి,
[1] భావంబుదప్పినఁ బన్నులు గొనక
వలనుగా మెలపుదా ? వాణిజ్యతతులఁ
గొలఁదివృద్ధికినిచ్చి కూర్మిమన్పుదువె ?
పంగుల మూఁగల బాహుహీనులను
వెంగలిమతులను వికలదేహులను
అరసిరక్షింతువె ? యాజిలోఁ గాతె
శరణన్న నెంతటిశాత్రవునైనఁ ?
కృతమెఱింగినవానిఁ గృపఁబ్రోతువయ్య ?
కృతకృత్యుఁడని నిన్ను గ్రియఁ బ్రస్తుతింప ;
ధనము నాలుగుపాళ్లు దప్పక చేసి
వెనుకొని యొకపాలు వెచ్చంబుసేతె ?
ఆయుధశాలల నశ్వశాలలను
దోయదవర్ణ సింధుర శాలలందు
బండారమిండ్లను బరమవిశ్వాస్యు
లుండంగ నియమింతె యుర్వీతలేశ ?
పేదల సాదులఁ బెద్దల హితుల
మేదినీసురులను మిత్రబాంధవుల
నరసి రక్షింతువె యవనీశతిలక ?
పరమంత్ర భేదనోపాయ మంత్రులును
మూలబలంబును మూర్ధాభిషిక్తు
లోలిఁగొల్వఁగను గొల్వుందుదే నీవు ?
అనవరతంబు బాహ్యాభ్యంతరములఁ
గనుఁగొని మెలఁగుదే గౌరవంబునను ?

---

1. ఈపదమును వివిధార్థములతోవాడును ; ఆధారమూహ్యము.

చారులవలనను జగములవార్త
లారయు విందువే యవనీశచంద్ర ?
సంధిల్లువార్త లెచ్చట వినకున్న
నంధకారముగప్పు నవనిలోపలను ;
దారసంగ్రహమును ధనసంగ్రహంబు
వారణ రథ హయవ్రాత సంగ్రహముఁ
జేయుచు, సర్వంబుఁ జిత్తంబునందుఁ
బాయక యెఱుఁగంగవలయుఁ దక్షులను ;
చాలంగఁ దృణ కాష్ఠ జలసమృద్ధియును
శ్రీలు ధాన్యంబులుఁజింతితార్థములుఁ
గలిగి దట్టములైన కడిఁదిదుర్గములఁ
చెలువుగా సవరణసేయుంటి తయ్య ?
అరులగెల్చునుపాయ మాచరింపుదువె ?
అరయ నాస్తిక్యంబు, ననృతభాషణము,
నప్రసాదంబును, నాలస్యమును, మ-
హాప్రమత్తతయు, [1] ననర్థకచింత,
చింతింపఁ గ్రోధంబు, [2] శీఘ్రచింతయును,
అంతంబుగానియట్టిసూత్రతయు,
నెఱుకగల్గినవారి నెఱుఁగకుండుటయుఁ,
[3] దెలిఁగొప్ప నర్థంబు ధృతిఁ దాఁపకునికి,
మునుపు నిశ్చితకార్యములు సేయమియును,
ఘనమంత్రములు సురక్షణమొనర్పమియుఁ,
గ్రియ శుభంబులు ప్రయోగింపకయునికి,
భయ విషయాప్తినాఁబరగు పదునాల్గు
రాజదోషంబులు రమణవర్జింతె ?
రాజితంబుగ." నన్న రాజు ధర్మజుఁడు

---

1. 'అనర్థజ్ఞులతోడి చింతనము'. 2. 'దీర్ఘచింత', 3. 'అర్థంబులయందనర్థకచింత'. అని నన్నయ. సభా.

నారదసన్మునినాథునకనియె :
“నారయ దోషంబులన్నియు మాని,
న్యాయంబుతప్పని నడవడి గలిగి,
పాయని ధర్మసంపదఁ జరింపుదును.”
అనిమ్రొక్కి భక్తితో నప్పుడిట్లనియె :
“మునిచంద్ర, బహులోకములుచూడనివియు
నేవియుఁగలవు మీయిచ్ఛఁజింతింప !
సౌవర్ణమయమైన సకలచిత్రముల
యీసభఁజూచితే ! యిప్డు.” డటంచు
వాసిమెలర్ప సర్వంబుఁజూపినను
జూచి యమ్ముని ధర్మసూనునకనియె :
“భూచక్రమునను నపూర్వమియ్యదియు !

ఇంద్రసభా వర్ణనము

నీసభఁబోలంగ నేసభ లేదు ;
వాసవుసభ హేమ వరరత్న చిత్ర
మయమునై శోభిల్లు ; మఱి దానిఁబొగడ
నయశాలియగు శేషునకు నశక్యంబు.
అది శతయోజనంబగు వెడల్పునను,
బదిలమై నూటయేఁబదియోజనముల
నిడుపు, నవ్వలఁబంచనిజయోజనముల
1 పొడవును గలిగి పెంపును దీప్తి గలిగి
ఘనతరంబగు కామగమనంబు గలిగి
యనుపమ ఫలనివహారామములను
వరుసతో వరరమ్య వైభవంబగుచు
గురుతపఃప్రౌఢిచేఁ గొమరుదీపించు.
నమరేంద్రస్థితంబైన యీసభను
అమరేంద్రుఁ డతిభూతి నమరగంధర్వ

1. ఉన్నతి. అను నర్థములో వాడియుండును. ‘తనర్పు’ అని. నన్నయ.

సతులుగొల్వఁగ, విభూషణ వస్త్ర గంధ-
యుతుఁడై శచీదేవి నోనరంగఁగూడి
యభిరామమున నుండు ననిశంబుఁ గొలువు.
అభిముఖులై యాజినడఁగు శూరులును,
గ్రతువులు వేదోక్తిఁగావించునట్టి
క్షితిదేవులును నింద్రుఁ జేరియుండుదురు.
గురుఁడు శుక్రుండును గురుపవిత్రమునఁ
జిరకాలమొప్పు [1] నగ్నిష్టోమములును,
శ్రితనులైన విశ్వేదేవతలును,
ధాతవిధాతలుఁ, దగు హరిశ్చంద్ర
ధరణీశ్వరుండును దగ్గతి శక్ర
వరసభాస్థలియందు వరుస నుందురు.

యమ సభా వర్ణనము

మఱి కృతాంతుని సభామందిరంబొందు
వెఱవార రచియించె విశ్వకర్మయును;
అది శతయోజనంబైన వెడల్పుఁ
బొడవునంతియు నిడుపునుజాలఁగలిగి,
కామగామిత్వంబుఁ గమలాప్తదీప్తి
హేమమాణిక్య సమిద్ధదీధితుల
నతిరమ్యమైయొప్పు; నాసభయందుఁ
దతితో నగస్త్య మతంగాది సిద్ధ-
గణములు, భీకర కాలకింకరులు,
గణుతింపఁ గాలచక్ర క్రతు దక్షి-
ణాధిదేవతలును, నాకృతవీర్య
మేదినీశుఁడు, జనమేజయ జనక

1. అగ్నిసోములని నన్నయ. వ్యా. భా. లో 'అగ్నిష్టోమః,' అని పా. అం.

బ్రహ్మదత్త విశాల బల వృషదశ్వ
బ్రహ్మ మహాదర్శ భవ్యశంతనులుఁ,
బుణ్యభూరిద్యుమ్న బుధమన్మథులును,
[1] గణ్యసన్మధురోపకంఠాధిపతులుఁ,
జండశౌర్యుఁడు భవజ్జనకుఁడైనట్టి
పాండురాజాదిగాఁ బరఁగు భూపతులు
సేవింప నాసభ చిత్రమైయొప్పు;
భావించి యముఁడును బాపపుణ్యముల
నరయుచుండును బ్రాణులందు నెప్పుడును.

వరుణసభా వర్ణనము

వరుణదేవునిసభ వరవిచిత్రముల
గురుతరంబైయొప్పుఁ గొమరార; యముని
నిరుపమసభయంతనిడుపు వెడల్పుఁ
గలిగియుండఁగ విశ్వకర్మసృజించెఁ.
జెలఁగి యందును సుఖాసీనుఁడై యుండు
వరుణుఁడు దేవితో; వారిరాసులును,
[2] గరమొప్పుచున్నట్టి కాళింది కృష్ణ
గౌతమి నర్మద కావేరి పెన్న
పూతసరస్వతి పుణ్యవాహినులు,
ఘనసరోవర తటాకములును, గిరులు,
వనములు, వసుమతి, వరకూర్మ మకర
ఘోర నక్ర గ్రాహ గురుసింహ శరభ
వారణవ్యాఘ్రాది వరజలచరులు, (?)

---

1. మధుకంఠోపరిచరులును. అని, నన్నయ. 2. నదులును వసుమతియు మూర్తిమంతములై, జలచరస్థలచరములగు కూర్మ......సింహాదిజంతువులతో వరుణునిసభఁ గొల్చుచుండు. అని నన్నయ.

శేష వాసుకి ఫణాశ్రేష్ఠులు, గాఢ
దోషాచరుల్, ఖగస్తోమంబుఁ గొలువఁ
జదురొప్పు వరుణునిసభ యొల్ల వేళ.

కుబేరసభావర్ణనము

తదనంతరంబ యాధనదుని సభయు
నింద్రునిసభతోడ నెనయఁగనుండు ;
సాంద్రవైభవములఁ జాలనొప్పార
నది విశ్వకర్మ నేర్పలర సృజించె.
విదితంబుగా నందు వెసఁ గుబేరుండు
కొలువుండు మందార గురుపారిజాత
మలయానిలానంద మహనీయుఁడగుచు.
ననవరతంబుఁ దన్నచట గిన్నరులు,
ఘనులుగంధర్వులుఁ, గలితవరాహ-
కర్ణ సన్మదగజకర్ణులు నీల
వర్ణులు, సన్మునీశ్వరులును, బుధులు,
[1] మదకాలకంఠ సన్మణిభద్ర హేమ
విదితనేత్రులును బహుత్రధన్యులును,
నలకూబరుండు నున్నతిభజియింప,
రంభయు మేనక రమణీయూర్వశియు
నంభోజవదనఘృతాచి తిలోత్త
మాది దేవస్త్రీలవార్నిశంబొప్పు
మోదంబుతోఁ గొల్వ, ముఖ్యభోగముల
నుండును దేవితో నొగిఁగుబేరుండు.

బ్రహ్మసభావర్ణనము

మఱియును విను, మహీమండలంబునకు
నఱుదు చెప్పఁగవిన నా బ్రహ్మసభను.

1. మాణిభద్రహేమనేత్రులు. అని నన్నయ. నామవాచకముల ఆదిని మధ్యను ఉప పదములఁజేర్చుట వింత.

బోయిచూచితి దాసిఁ [1] బొగడిచెప్పంగఁ
దోయజాసన ఫణీంద్రులకశక్యంబు.
అందు బ్రహ్మనుగొల్చి యాదిమనువులు,
బృందారకులును, నత్రియు, మరీచియును,
భృగు భరద్వాజ శోభితవశిష్ఠులును,
దగువాలఖిల్య కశ్యప గౌతములును, (?)
బుణ్యాకణ్వ పులస్త్య పులహ కుంభజులుఁ,
గణ్యులాంగీరస కమలాసనులును,
జంద్ర సూర్య గ్రహసముదయంబులును,
సాంద్ర తారకములు, సద్గుణాకరులు
వసు రుద్ర సిద్ధ పావనసాధ్యవరులు,
విశదవిశ్వేదేవ విశ్వంబు, నధిక
గౌరవ ధర్మార్థ కామమోక్షములుఁ,
బారీణమైన శబ్దస్పర్శరూప
రసగంధములుఁ, [2] దపశ్శమదమంబులును, (?)
పసిమి [3] సంకల్ప (వి) కల్పప్రణవములు,
సమధికక్షణములు, సన్ముహూర్తములు,
రమణీయమగు నహోరాత్రపక్షములు,
సంచితమాసార్ధసంవత్సరములు,
నంచితారూఢయుగాత్మకంబైన
కాలచక్రంబును, ఘనకరణములుఁ,
జాలఁజతుర్వేదశాస్త్రవిద్యలును
మూర్తిమంతంబులై ముదమునఁగొలువఁ,
గీర్తిశోభిల్ల వాగ్దేవితోఁగూడి

---

1. బొగడుచుండంగ. 2. మదరాత్మ సేశ్వగులు. (మూ) మదరాత్మ సేశ్వరులు బ్రహ్మ సభలో నున్నట్లిందును లేకపోవుటచేతను, 'రూపరసగంధము' అని నన్నయ భారతములో నుండుటవలనను పైవిధముగా సవరింపఁబడెను. యతిభంగ మీతని సంప్రదాయమే. 3. సంకల్పవికల్ప ప్రణవములని. నన్నయ.

కమలాసనుండు సౌఖ్యంబున నుండు
నమితభంగుల నందు." నని చెప్పుటయును
రాజచంద్రుండు నారదునకిట్లనియె :
"రాజపూజితుఁడైన రాజు మాతండ్రి
పాండుభూపాలుండు పరమధార్మికుఁడు
దండహస్తునిపురిస్థలి నుండు టేమి ?
యాదిరాజవరేణ్యుఁ డా హరిశ్చంద్ర
మేదినీశ్వరుఁడును మెఱసి దేవేంద్రు
సభనున్న క్రమమెల్ల సత్తుగాఁ దెలుపు
రభసంబుతో." నన్న రమణ నారదుఁడు
నాధర్మజునితోడ నప్పుడిట్లనియె :
"ఆయోధ హరిశ్చంద్రుఁ డుర్వీశ్వరుండు
సప్తార్ణవద్వీప జగతీతలంబు
సప్తాశ్వతేజుఁడై జయమున నేలి,
యాజివిరోధిరాజావళి గెలిచి,
రాజసూయ మహాధ్వరంబు గావించి,
యమితదానములు బ్రాహ్మణులకుఁ జేసి,
కొమరొప్పఁగా యాజకులకు దక్షిణలు
నేనుమణుంగుల హేమంబులొసగి,
మానుగా జనులసమ్మానంబుచేసి,
పరలోకమున కేఁగి పర్జన్యుసభను
బరమానురాగుఁడై ప్రఖ్యాతినుండె.
దండపాణిపురంబుదరిని మీతండ్రి
పాండుభూపతి నాకుఁ బరఁగనిట్లనియె :
"అధిపులు రాజసూయంబులు చేసి
బుధపూజ్య, యింద్రునిపురినున్న వారు ;
ఏనిందునుండుట యెఱుఁగుదుగాన
నానందనుఁడు ధర్మనందనునకును

వినుపించి, త్రిభువనవిఖ్యాతముగను
ఘనరాజసూయమఖంబు గావింపు."
మనివూని పుత్తెంచె; నదిగాన, మీర
లనుపమరాజసూయాధ్వరంబొప్పఁ
జేయుఁడు ; పాండుస్సృష్టితలేశ్వరుఁడు
వేయికన్నులవానివీటనే యుండుఁ ;
గావున నీపరాక్రమసహోదరుల
లావునఁజేసి చాలఁగ రాజసూయ
యాగంబుగావించి, యఖిలార్థములును
ఆగమోక్తులను బ్రాహ్మణులకునిచ్చి
జనులఁబాలించిన, శక్రునిపురము
గొనకొని గలుగు మీగురుఁడుపాండునకు.
ఇందుకు విఘ్నంబు లెన్నేనిగలవు ;
అందుకు వెఱవకుండది మీకుజయము."
అనిచెప్పి నారదుండరిగె నాక్షణము.
యనఘుండు ధర్మజుండంతఁ దమ్ములను
ధౌమ్య వేదవ్యాస ధరణీసురేంద్ర
[1] సౌమ్య సజ్జన సమక్షమ్మునఁబలికె :

రాజసూయ సంకల్పము

" గణుతింపఁ దనయుఁడు గలిగినఫలము
క్షణములోపలఁ బితృజనులకోరికలు
తీర్చఁగల్గుటయె యీత్రిజగంబులెఱుఁగఁ ;
బేర్చినారదుఁడు చెప్పెనుసకలంబు.
రాజసూయమహాధ్వరంబు చేసినను
దేజంబులోఁ బితృదేవతలెల్ల

---

1. స్వామ్య......క్షమమున. (మా)

స్వర్గస్థులగుదురు సత్తుగా ; నిట్టి
మార్గంబునను జనమర్దనంబగును ;
ఏమి సేయుదు !" నని యుచ్చఁజింతింప
నామౌని ధౌమ్యాదులప్పుడిట్లనిరి :
" రాజితంబుగఁ జేయు రాజసూయంబు ;
నాజన్మముగఁజేయు నఘములుంద్రోలఁగు ;
లోనుమీఱగు రాజలోకమంతయును ;
మానుషంబున రాజగణులను గెలిచి
కావింపవే వేగ క్రతు." వనుటయును,
నావేళ ధర్మజుం డాత్మఁజింతించి
యిందుకు నిర్విఘ్నమెంతయుఁగాను
గందర్పజనకుండు కరివరదుండు
పుండరీకాక్షుండు పురుషోత్తముండు
అండజపతివాహుఁ డట కర్తయనుచుఁ
జారునిఁబిలిపించి సద్భక్తిఁబలికెఁ :
" చేరుగొంచును బోయి తేజంబుతోడ
శ్రీకృష్ణుఁదో తెమ్ము శీఘ్రమ్మునందుఁ
బ్రాకటమ్ముగ." నంచుఁ బనిచిన వాఁడు
ననిలవేగములైన హయములుపూను
ఘనరథంబెక్కి యాకమలాక్షుకడకుఁ

కృష్ణుఁ డింద్రప్రస్థమునకు వచ్చుట

బోయిన, నెఱిఁగి యాపుండరీకాక్షుఁ
డామెడ రథము నెయ్యంబున నెక్కి
తత్ క్షణంబునను నింద్రప్రస్థపురికి
రక్షణంబునవచ్చి, రమణికుంతికిని
ధర్మజునకు మ్రొక్కి తరువాత భీము
నర్మిలిఁ గౌఁగిట నందందచేర్చి,

నరుని మాద్రేయుల నయమార్గమునను
గరుణ మన్నించినఁ, గమలాక్షుఁ జూచి
భయభక్తితో నర్ఘ్యపాద్యాదివిధులఁ
బ్రియమునఁ బూజించి పీఠస్థుఁ జేసి,
కలయు లోకముల యోగక్షేమమెల్లఁ
జెలువుగా నరసి రక్షించు శ్రీకృష్ణు
నేమమంతయును బ్రసిద్ధిగా నడిగి,
యామహాత్మునితోడ నప్పుడిట్లనియె :
“ మాకు లోకములకు మఱివిధేయుఁడవు ;
నీకుఁగాన్పింపవే నిఖిలకార్యములు !
ఐనను నీకు నేనటు విన్నవింతు ;
మానుగా నారదమౌని యేతెంచి
పలికెను నాతోడఁ : ‘ పాండుభూవిభుఁడు
చలనంబుతో [1] యమసభ నున్నవాఁడు ;
అతనికిఁ బుణ్యలోకావాస [2] మబ్బ
రతిపతిగురుకృప రాజసూయంబు
సేయునీ. ’ వనుచును జెప్పి తాఁబోయెఁ ;
దోయజనేత్ర, యిందుకుఁ గార్యసిద్ధి
గావింపు.” మనవుడుఁ గమలలోచనుఁడు
భూవల్లభునకు విస్ఫురణ నిట్లనియెఁ :
“ గులశీలముల సర్వగుణవిశేషముల
ననఘచరిత్రుండవైనట్టి నీకు
రాజసూయమహాధ్వరము సేయఁదగును
ఆజులగెలుచునీయనుజులబలిమి ;
నీకోర్కి సఫలంబు నెఱయఁ గావింతు ;
నేకచిత్తంబున నెంతయు నుండు.

---

1. రాజ. 2, మంబు. (మూ)

విను నీకు నెఱిఁగింతు వృత్తాంతమెల్ల;
మును జమదగ్నిరామునిచేతఁదెగిన
[1] రాజులనుండి ధరాతలంబునను
రాజన్యాయాన్వయ రాజాగ్రణులకుఁ
[2] దక్కఁ దక్కినమహీధవయూథములకు
నెక్కుడైనను జెల్ల నిట్లుసేయంగ;
నీరాజన్యాయంబు నిలఁ జేయునపుడు
వైరులులేకుండ వలయు నిచ్చటను;
ఇపుడు జరాసంధుఁడేచియున్నాఁడు
నృపులనుగెలిచి యున్నిద్రశౌర్యమున;
నతనిఁగూడి యా [3] యొడఁ జేదివిభుఁడు
ప్రతిపక్షియై శిశుపాలుఁడున్నాఁడు;
అతిమాయలనుబెట్టు [4] హంసుండు డిచికుఁ
డతనినే సేవించి యర్థినున్నారు;
చిత్రంబు! వారు కౌశిక చిత్రసేన
పాత్రనామంబులఁ బరఁగినవారు;
బహుసేనలనుగూడి పస జరాసంధ
సహితులై సాధనసన్నద్ధులగుచు
వర్తింపుచున్నారు వారు మువ్వురును.
స్ఫూర్తితో వరుణునిభుజశక్తిగలిగి
భగదత్తుఁడనురాజు పశ్చిమభూమి
మగఁటిమినేలుచు, మఱి జరాసంధుఁ
బొదివియున్నాఁడు భూభువనమెఱుంగ.
పదిలమై యాచేదిపతులలోపలను

1. మూలమును అవ్యక్తముగా ననుకరించినాఁడు. చూ. నన్నయ. సభా. ప్ర. ఆ. 110. గ. 2. అమూలకము. 3. ఆయొడ ఈయొడ వెం. పదములను వ్యవహారమందలి ఉచ్చారణచేఁగలిగిన భ్రాంతివలన, అకారమధ్యములుగా ప్రయోగించినాఁడు. తిమ్మయ రచనయగు ఆదిపర్వములోఁగూడ నిట్టివి గలవు. 4. హంసడిభకులు. — అని నన్నయ. సభా. ప. డిచికులనియు. పా. అం. ఇందంతట డిచికులనియే గలదు.

పురుషోత్తముండును, భూమీతలేశ-
వరులలోపలఁ బౌండ్రవాసు దేవుఁడును,
నానామములు దాల్చి నడుఁకక క్రొవ్వి
పూనివైరంబు దుర్బుద్ధులై యిపుడు
శౌరి జరాసంధుఁ గొలిచియుండుదురు.
దారుణశక్తిఁ బ్రాగ్దక్షిణదిశల-
సృష్టీశ్వరులు పురుజిత్తు కరూశ
దుష్టపౌండ్ర కిరాత దుర్మార్గసాల్వ
యవనులు వానినే యులమియుండుదురు ;
ప్రవిమలయశులైన పాంచాల మత్స్య
శూరసేన పుళింద సుంహాక కుంతి
కేరళ పుష్కర క్షితిపాలతతులు
నెఱి నాజరాసంధునికి నోడి పాఱి,
యుఱిముఱిఁ దమభూములన్నియు విడిచి
తిరుగుచున్నారు దిగ్భ్రమఁగొనుచు.
సరభసంబున జరాసంధుండు నెపుడు
కంసుని సేనాజి ఖండించుటకును
హింసగావింపంగ నెప్పుడుఁగోరు ;
ఆకంసుఁడును దనకల్లుండుగాన
భీకరశౌర్యుఁడై పేర్చి యీనునను
నాతోడ వడిఁ బ్రథనము సేయు నెపుడు ;
నాతతజయశాలు రాహంసడిభకు
లిరువురుతోడుగా నేడుదీవులను
దివిఱి రాజులను సాధింపంగఁగలఁడు.
అటువంటిడిభకుని హంసునిఁగూడి
తటుకున సేనాకదంబంబుతోడఁ

జలము[1]నందును జరాసంధుండు పేర్చి
మలయుచు శూరుఁడై మధురపై బడియు
నేను సేనలుఁగూడి యెదిరిపోరాడఁ
బూనుచో, నంతయు బుద్ధిఁజింతించి
యాహంసడిభికుల యాయుధంబులును
వ్యూహంబులును జాచికొండుట యెఱిఁగి
హతుఁడయ్యె హంసుఁ డుగ్రాజిలోఁ ననుహి
తబుద్ధి డిభికున కెఱిఁగించి పనుప,
నతఁడు హంసునిమృతి యంతటఁ దెలిసి
మతిలోనఁ గడుశోకమగ్నుఁడై యపుడు
పలికె: ‘హంసుఁడు లేని బ్రదుకు నాకేల!
యిలమీఁద.’ ననుచును నెంతయు వగచి
డిభికుండు గ్రక్కున దేహంబువిడిచె.
అచలధైర్యుండగు హంసుండు డిభికు
మృతివార్తవిని వేగ మృతియును బొందె.
మతి హంసడిభికుల మరణంబువినియు
నసహాయుఁడై మాగధాధీశ్వరుండు
కొసరుచుఁబురికేఁగెఁ గోపంబునిగుడ.
ఏమును వారితో నెక్కటిపోర
నేమియుననలేక యెఱిఁగియు మధుర
విడిచి ద్వారావతి వేగనిర్మించి
కడిమి రైవతము దుర్గంబుగఁ జేసి
యందున్నవారము హర్షంబుతోడ;
నిందుకు వెఱపక నిష్ఠురత్వమున
నవనిరాజులను బృహద్రథాత్మజుఁడు
తివిఱి పట్టుకవచ్చి దీర్ఘరాత్రమున

1. ‘అందు’ ప్రత్యయమును తృతీయార్థములో నితఁడు చాలచోట్ల ప్రయోగించి నాఁడు.

మొనసి గిరివ్రజంబునఁ జెఱఁబెట్టి
దినమునొక్కొక్కని వధించి నేర్పునను
భైరవపూజలు పాటించి సేయుఁ.
క్రూరాత్ముఁడగువానిఁ గువలయాధీశ,
యణఁచిన నీకును నఖిలరాజ్యములు
క్షణములోపలఁ జాలసమకూరు ; మఱియు
రాజసూయమహామధ్వరము సేయవచ్చు ;
రాజేంద్ర, మును భగీరథనరేంద్రుఁడును,
. . . .
. . . .
దోర్విక్రముఁడు మరుత్తుండును, నాజి-
గర్వితాహితులను గ్రక్కునఁ ద్రుంచి
సకలసామ్రాజ్యాది సర్వసంపదలు
ప్రకటంబుగాఁ గాంచి ప్రబలిరి ; గాన,
నిఖిలసద్గుణములు నీయందుఁగలవు ;
అఖిలార్థవేదివి ; యరివిజయుఁడవు ;
ఏమిదుర్లభము నీకీజరాసంధు
భీమవిక్రమమునఁ బోర్చి త్రుంపఁగను ! ”
అని కృష్ణుఁడాడినయట్టిమాటలను
విని ధర్మజునితోడ వెస భీముఁడనియె :

భీమార్జునులు ధర్మజునకుత్సాహము గలిగించుట

“ ఉద్యోగహీనున కుర్విలోపలను
సద్యఃఫలంబులు సమకూరవెందు ;
బాహాబలాఢ్యుతోఁ బ్రతినదలిర్ప
నాహవంబొనరింప నతికీర్తి గలుగు ;
హీనుతోఁ బోరంగ నేకీర్తి గలదు !
మానవునకు మహీమండలంబునను.

అటుగాన నీతోయజాత్మునికృపను,
స్ఫుటశౌర్యుఁడైన యర్జునుసహాయమునఁ,
నిత్యమైయొప్పెడు నీప్రసాదమునఁ,
సత్యసన్నుతుండైన యాజరాసంధు
నఖిలజగద్ద్రోహి నాజిఁ ద్రుంచెదను.
నిఖిలంబెఱుంగంగ నేము మువ్వురముఁ
త్రేతాగ్నులునుబోలెఁ దేజంబుతోడ
ఖ్యాతిగా నీయజ్ఞకార్యమంతయును
నిర్వహింతుము ; దుర్వినీతు మాగధుని
దుర్వారపశువుఁ గ్రతుక్రమంబునను
ఆహుతులుగ వ్రేల్చి దోఃలరియుండుదుము
సాహసంబున." నన్న శక్రనందనుఁడు
ననిలజుమాటల కనుకూలముగను
జననాథుతోడ సద్భక్తిని బలికె :
" ఆజిలో రిపురాజినడఁచి, [1] లక్ష్ములను
రాజసూయమహాధ్వరమ్ము గావింపు
నాభుజబలమున నాధనుర్విద్యా-
ప్రాభవంబున జగత్ప్రఖ్యాతముగను.
ఈసభాలాభంబు నీప్రతాపంబు
నీసమస్తశ్రీలు నిటనీకుఁగలుగ,
నేవిచారములేల యిలనాథచంద్ర !
కోవిదస్తుతమునై కులశీలరూప
గుణములకును ననుకూలమైయొప్పి
ప్రణుతికెక్కిన నీప్రభావంబునందు
సమరంబునను జరాసంధునిఁ ద్రుంచి,
క్రమమునఁ జెఱనున్నరాజులనెల్ల

1. ఈపదమును వైభవపర్యాయముగా పదింపదిగా వాడును.

రక్షించి సత్కీర్తిరమణిఁ గైకొనిన
సత్క్రియసుకృతంబు లనిశంబుఁ గలుగు."
ననిపల్క భీముని యాపార్థుమాట
విని కృష్ణుఁడప్పుడు వేడ్కనిట్లనియె :
"శౌర్యంబుగలిగినజగదీశ్వరులకుఁ
గార్యంబులివి వివేకమునఁ జింతింపఁ ;
గాన మువ్వురమును ఘను జరాసంధుఁ
బూని వాహినిదరిభూజంబుమొదలు
పెకలించుకైవడిఁ బేర్చి త్రుంచెదము ;
అకలంకమతిఁజని యాదురాత్ముని
నంతరంబెఱుఁగనియట్టిదుర్మదుని
హంతను సర్వలోకాపకారకునిఁ
జంపుద." మనవుడు సంతోషమంది
తెంపుతో హరికి యుధిష్ఠిరుండనియె :
"నీకోపవహ్నిలో నెఱయుంగ మిడుత
యై కడువడిఁబడు నామాగధుండు.
అనఘ, శూరుండైన యాజరాసంధు
జననంబు నాకును సర్వంబుఁదెలుపు."
మనియడిగినయట్టి యమతనూజునకు
వనజాతనేత్రుండు వర [1]భక్తిఁబలికె :

జరాసంధు నుత్పత్తికథనము

"మగధదేశంబేలు మానవేశ్వరుఁడు
అగణితశక్తి బృహద్రథుండొప్పు ;
నక్షౌహిణీత్రితయంబైనసేన
దాక్షిణ్యమునఁ గొల్వఁ దగనున్నవాఁడు.

1. భక్తిపదము ప్రేమవాత్సల్యపర్యాయముగా నిందుఁ గానఁగును.

కాశిరాజనువాని గాదిలిసుతలఁ
గాశసన్నిభకీర్తి గౌరవాన్వితలఁ
గవలవారల నతికాంతి [1] సమ్మితల
నవిరళమతిఁ బెండ్లియాడి, సొంపుగను
భోగింపుచును, దుదిఁ బుత్త్రులులేమి
నాగమోక్తులయందు నఖిలదానములఁ
బుత్త్రకామేష్టియుఁ బొందుగాఁ జేసి
పుత్త్రులఁగనలేక పొలఁతులుఁ దాను
వనమున కేఁగి, యువ్వల సహకార
ఘనమహీజము క్రిందఁ గైకొని తపము
చేయుచున్న కౌశికమునిఁ గాంచి
యాయతభక్తితో నర్ఘ్యపాద్యములఁ
బూజింప నమ్మునిపుంగవుండనియె :
'రాజశేఖర, బృహద్రథ, నీకు నెద్ది
యిష్టంబు? వేడుము యిచ్చెద.' ననిన
దృష్టించి యతనికి ధృతి మ్రొక్కి పలికె :
'నెంతసంపదగల్గ నేమిఫలంబు!
సంతానములులేక సన్మునినాథ!
తనయులుగలుగంగ దయసేయు.' మనిన
ముని కౌశికుఁడు యోగమునఁ జింతసేయ
మామిడిపండు గ్రమ్మన నేలఁబడిన,
నాముని దానిని నభి [2] మంత్రితంబు
చేసి బృహద్రథుచేతికి నిచ్చి,
భాసురభక్తితోఁ బలికె నెయ్యమున :
'నీఫలంబున నీకు నిట నొక్కకొడుకు
సాఫల్యమున వేగజనియించు.' ననిన

1. సన్మతుల. 2. మంత్రకంబు. (పా)

నా మగధేశుండు నమ్మునివరాజ్ఞ
నేమంబుతోడను నిజపురంబునకు
నేతెంచి యాఫలం బిలను భాగించి
చాతుర్యమునఁ దనసతులకిద్దఱకుఁ
బెట్టిన, వారు తత్ప్రభుఫలప్రాప్తి
గట్టిగా నప్పుడు గర్భిణులగుచుఁ
బదిమాసములు మోచి, పసనొక్కరాత్రి
విదితంబుగా వారు వెసఁ గాంచిరంత
నొక్కొక్కకన్నును నొక్కొక్కచెవియు
నొక్కొక్కచెక్కును నొక్కొక్కమూపు
నొక్కొక్కచను బొడ్డు నొక్కొక్కచెయ్యి
యొక్కొక్కచరణంబు నుదయంబుగాఁగఁ ;
గాంచి యంతటఁ బుణ్యకామినీమణులు
వంచనతోడ నావ్రయ్యలుచూపఁ
బతికిఁజెప్పఁగరోసి, [1] పరిఖపంకమునఁ
దతితప్పకుండంగ దాదులచేత
వేయించినను, నంత వెస దైత్యభామ
యామోదఁజూచి వ్రయ్యలు రెండుఁగూర్ప
రెండును నేకమారీతి శోభిల్లఁ
జండశరీరుఁడై జయమునొందుటయు,
నాదైత్యభామిని యావజ్రదేహు
నాదట నెత్తంగ నలవిగాకుండె.
ఆబాలకుండు మహారవంబునను
బ్రాబల్యచిత్తుఁడై వలవరించుచును
అకుమారుండేడ్వ, నంతఃపురంబు-
రాకేందుముఖులు గారామునఁ బంప

1. చదుకమందు వైచినట్లు. నన్నయ. భా. 'తే చతుష్పథ నిక్షిప్తే' అని వ్యా. భా

ముసలియవ్వలువచ్చి ముదముతో వాని
నెసఁగినభక్తితో నెత్తుకయుండ,
నట్టిసంభ్రమమున నాబృహద్రథుఁడు
తొట్టినభక్తితోఁ దోలుతనే తెంచి
యతిరోదనము సేయు నాత్మసంభవుని
జతురతఁగనుఁగొని సంభ్రమంబెసఁగ.
ఆవేళ రాక్షసి యబలరూపమున
భూవిభుమణితోడ బుద్ధిసిల్లనిటు :
'జరయనురాక్షసి జననాథ, యేను ;
బరికింప నీపురీ పరిఖచదుకమునఁ
బాయకయుండుదుఁ బ్రతిదివసంబు ;
నేయెడ నీకు నేనిష్టంబు సేయఁ
గోరుచునుండుదుఁ గొంకకయెపుడు ;
నేరుపుతోఁ జేయు నేఁడు సిద్ధించె.
నీయిరువురు తరుణీమణులకును
శ్రీయుతంబుగ జనించినయట్టి మనుజ
శకలంబులివి రెండు చర్చించిచూడ ;
నకలంకగతిఁదెచ్చి యట నిందువ్రేయ
నీరెండుశకలంబు లేను గూర్చినను
ఘోరన మనుజుఁడై భూరిసత్వమున
ఘనవజ్రకాయుఁడై కడఁగి కుమారుఁ
డనిమిషగిరివోలె నమరి యున్నాఁడు ;
ఈకుమారకుని నీ వెత్తుకొ.' మ్మనుచుఁ
జేకొని జర భక్తిఁ జెప్పిన, వినుచు
నామగధేశుండు నాజరకనిటు :
'ఆమహాత్ముండు విశ్వామిత్రమౌని
నాకు వేడుకనిచ్చె నందను మునుపు ;
చేకొని నీవునిచ్చితివి నాకిపుడు ;

నాకులంబెల్ల నున్నతిని రక్షింప
నాకల్పమునఁ బుట్టినట్టి దేవతవు.'
అని దానిఁబూజించి యాత్మనందనుని
గొనిపోయి దేవులకును సిద్ధులకును
సరభసంబుననిచ్చె సంతోషమునను.
జర వాని సంధింపఁజాలుటఁజేసి
జననాథ, మఱి జరాసంధుఁడై యొప్పె.
మనుజేశుఁడేఁటేఁట మనుజాళినికిని
నుత్సవంబొనరించుచుండె ; నందనుని
నుత్సాహమునఁ బెంచుచుండె ; నంతటను
జండకౌశికుఁడు ప్రచండమునీంద్ర-
మండలేశ్వరుఁడు నిర్మలబుద్ధి వచ్చె.
అంతట నెదురేఁగి యామగధేశుఁ
డెంతయు మ్రొక్కి తా నెలమితోఁదెచ్చి
కనకాసనంబున ఘనతతో నునిచి
వినతుఁడై పదములు వేడుకఁగడిగి
యర్చించి రాజ్యంబు నఖిలార్థములును
ఛేర్చి నందనుఁజూపఁ, బ్రియమున మౌని
యామగధేశుతో నప్పుడిట్లనియె :
"సామర్థ్యముగలట్టి జర దైత్యవనిత
నీకుపకారంబు నేర్పునఁజేసె ;
నేక తపోదృష్టి నిప్పుడుగంటి ;
నీకుమారుఁడు ధారుణీనాథచంద్ర,
యాకుమారునిశక్తి నలరినవాఁడు.
హరినిఁగైకొనఁడు ; కాలాంతకాంతకుని
హరునిమెప్పించు దానవులమర్దించు ;
వీనితోఁ [1] బోరిలో వీరాధివరులు
మానితోత్సాహులై మార్కొనుటన్న,

1. బోరను. (మా)

శలభంబువహ్నితోఁ సద్విహంగములు
బలుగరుత్మంతుతోఁ బ్రతిఘటించుటలు ;
ఎల్లవారలు వీనియేఁచిన దాడి
హల్లకల్లోలమై హతులౌదురిట్లు ;
బల్లిదుండగు వీనిపటుశౌర్యవహ్ని
నెల్లరాజులపగ నెల్ల మాయించు ;
నేఁడుదీవులవారి నిట్టట్టుచేయు
దాడియొనర్చి [1] యుద్ధండితవృత్తి ;
శతమఖుశౌర్యంబు శమనుధైర్యంబుఁ
బ్రతిఘటించెడి బాహుబల పరాక్రముఁడు ;
నందివాహనుకృపనందినయట్టి
పొందైన మణిమయ పుష్పకంబెక్కి
యాదిత్యసమతేజుఁడౌనట్టి వీని
మేదినిలోపల మీఱంగరాదు ;
దివ్యాస్త్రముల వీనిదివ్యదేహంబు
దివ్యులకైన భేదింపంగరాదు ;
[2] నదుల సముద్రుఁడున్నతిఁ జేకొనెడు
పొదుపున ఘనమహీభుజులసంపదలు
సర్వంబు నిజరాసంధుండు గొనును
సర్వభంగుల." అని చండకౌశికుఁడు
చెప్పి గ్రక్కునఁబోయెఁ జిత్రంబుగాను.
అప్పుడు తనయుని నాబృహద్రథుఁడు
భద్రాసనంబునఁ బట్టంబుగట్టి
భద్రేభగమనలఁ బరఁగఁదోడ్కొనుచు
దపముసేయఁగ వనస్థలమున కరిగె.
నుపమ జరాసంధుఁ డురుశత్రువిజితి

---

1. యుద్ధాడిత. 2. నదులు సముద్రుండున్నతను జేకొనును. (మూ)

[1] యణఁపఁగ హంసుని నాఁడె డిభకుని
గణుతికెక్కిన కార్యకర్తలుగాఁగఁ
జేకొని యరులనిర్జించుచునుండు ;
నాకాలువురికిని హంసుండు డిభకుఁ
డరిగినపిమ్మట, నతిగర్వముడిగి
నరవినిప్పుడు జరాసంధుఁడున్నాఁడు [2].
పరయాయుధంబుల నీల్గకుండఁగ
నాయిందుధరునిచే నటువరంబందెఁ ;
గావున, వానిని క్రమముతోడుతను
బావనిచే నణంపఁగఁజేయవలయు ;
మల్లయుద్ధంబున మానుషంబునను
దెల్లమిగాను వర్తింపఁగవలయుఁ ;
బవమానతనయుని బాహాబలమును
దివిజేంద్రనందను దివ్యాస్త్రబలిమి
నాకీర్తిబలమునున్నతి సహాయముగ
నీకసాధ్యంబెద్ది నిఖిలలోకముల !
నాకునిల్లడయిమ్ము నరుని భీముని
జేకొని మగధునిర్జించెద." నని
హరి భీము నర్జును నప్పుడుచూచి
సరసిజాక్షుఁడితోడ శమనజుండనియె :
"నీసహాయముగల్గ నిఖిలశాత్రవుల
వేసమయంబున విజయవాయుజులు
విదలించి త్రుంతురు వివిధభంగులను ;
దుది రాజసూయంబు దొరయ సిద్ధించు ;
నీకృపగలుగంగ నిఖిలార్థవితతి
కైకొనరానివి గలవె లోకముల !

1. నడఁగను. (మూ) 2. నిజసంక్షయశంకితాత్ముఁడై అను విషయమధ్యాహార్యము.

అక్షులునాకు వాయుజధనంజయులు; (?)
పక్షీంద్రగమన, నాభావంబు నీవు;
మిముఁ జూచి నిముషంబు మేముండలేము;
కమలాక్ష, నీదివ్యకారుణ్యమునను
భీమునకును జంభభేదిసూనునకు
నేమియుఁ దలపోయ నివ్వాడునలదు."

కృష్ణుఁడు భీమార్జునులతో జరాసంధుఁ జంపింపఁబోవుట

అని వారినిచ్చి నెయ్యమున దీవించి
యనిపిన, వారలు నాత్మనుప్పొంగి
నదులయందును గృతస్నానులై గిరులు
విదితాటవులు దాటి వివిధదేశములు
గనుఁగొంచు మగధేశుమనభూమిఁ జొచ్చి,
యనుపమ గోరథంబను గిరియెక్కి,
యాలోకనముచేసి యాగిరివ్రజము,
మేలైన రత్నపుమేడలదాని,
నమరావతీపురి కలకాపురికిని
సమమైనదానిని, సకలసంపదలఁ
జెలువొందుదాని వీక్షించి మిక్కిలిని,
జలజాక్షుఁ డనిలజశక్రసూనులకు
నరుదంద భక్తితో నప్పుడిట్లనియె:
"పరికింప గో [1] రథపర్వతాగ్రంబు,
వైహారి, [2] ఋషిగిరి, వరచైత్యకాద్రి
యూహింప నివినాల్గు నొసరఁజుట్టులను
గాచియుండును త్రిలోకములు నుతింప;
నేచందములఁజూడ నిది గిరివ్రజము;

1. వధ. 2. సిరిగిరివరచైత్ర. (మూ)

గౌతమమునిచేతఁ గడురమ్యమైన
పూతదుర్గంబిది భువినసాధ్యంబు.
తెరల మాగధుని సాధింపంగలేరు
దురములో." నని చెప్పి తుదిఁజైత్యనగము
దండకుఁజేరి మోదముననిట్లనియెఁ :
"జండభేరులు మూఁడు చాలనొప్పారు ;
మగధాది [1] నాథులు మానుషాదమను
అగణితవృషభంబు నణఁగించి, దాని
చర్మంబు భేరుల సరవిమూయింప,
నర్మిలినీపురి నటు వింతవారు
చొచ్చినప్పుడుమ్రోయుచును మునిశక్తి
నిచ్చలోనెఱిఁగించు నిట మగధునకు."
అనిన వారలుచూచి హస్తదండముల
ననువార భేరీత్రయంబును జించి,
వారకుద్ధతి గిరివ్రజమద్రిఁజొచ్చి,
బోరన నప్పుడు పుష్పలావికల
సదనంబునకుఁబోయి సకలపుష్పములు
ముదముతో నిష్ఠుల ముడిచి, గంధములు
మేననిండుగఁబూసి, మేటిగంధమున
మానుషంబున రాజమార్గంబుచేరి,
గుహలుచొచ్చుమృగేంద్రకులముచందమున
మహానీయులైచొచ్చి మఱియు వచ్చుటయు,
నాజరాసంధుండు నర్ఘ్యపాద్యములు
తేజంబుతోఁగొంచు ధృతినదురేఁగి

---

1. నాథునిమాషదంబనెడి. (మూ) చాలవఱకుఁ గవిత్రయభారతమునను సరించి యీద్విపదభారతము వ్రాయఁబడుటచే, లేఖకప్రమాదాదులవలనిదోసఁగులు సవరించుటలోఁ నదియే ఆధారముగాఁ దీసికొనఁబడెను.

భూదేవముఖులని పూజసేయంగ
నాఁటఁగదిసి, వారు విఱ్ఱొల్లకునికిఁ
జూచి యామాగధరాజును వారికనియె :
'మీ చందములు చూడ మేదినిఁ గ్రొత్త!
ధరణిదేవతలైనఁ దర్కింప మీరు
సురభిపుష్పంబులు శోభింపఁబైన
గంధంబులును దూర్తగతిఁ గొనుటేమి?
బంధురభేరు లుద్భటవృత్తి వ్రచ్చి
సాలయుక్తి నాపురిఁ జొచ్చుటయెట్లు!
అలఘుసద్భక్తితో నట నిచ్చినట్టి
సాధుపర్కమొల్లక పాటి యుండుటెట్లు!
పృథివీశ్వరులుగాని పెంపున మీరు
ధరణీసురులుగారు తర్కించి చూడ
గురుబాహుసత్వ లక్షుద్రవిక్రములు."
అనుటయు వారికి నచ్యుతుండనియె :
" జననాథులము మేము సత్యగా వినుము ;
నీపురిఁజొచ్చుట నీతి మాకెందు ;
నేపారు గంధంబు నెల్లపుష్పములుఁ
గైకొనుటది జయకారణంబనుచుఁ
జేకొంటి మిప్పుడు సిద్ధంబుగాను.
కార్యంబు నీయందుఁ గలుగుటఁజేసి
యార్యమతంబున నర్ఘ్యంబు గొనము."
అనిన జరాసంధుఁ డప్పుడిట్లనియె :
" మును మీకు మాకునిమ్ములఁబగలేదు ;
సురలకు ధారుణీసురులకు మునుల
కరుదారభక్తుండ నాదిభూవిభుఁడ."
ననుటయు నచ్యుతుం డతనికిట్లనియెఁ :
" జెనసి రాజులనెల్లఁ జెఱఁబెట్టి తీవు ;

వారిరక్షింపను వరుస నీవొకఁడ
బోరాడఁగా నేను భుజబలంబునను
వచ్చితి ; మీయందు వాయునందనుఁడు ;
సచ్చరిత్రుఁడు వీఁడు శక్రనందనుఁడు ;
ఏను శ్రీకృష్ణుఁడ ; నెల్లదుర్జనులఁ
బూనిశిక్షింపంగఁ బుట్టినవాఁడ.
నిన్నాజిఁదెగటార్చి నృపతులనెల్ల
నెస్సికెక్కంగ నిక్కంబునను
విడిపింతు మము దేవ యిసరంబుపోఁగఁ
గడిమితోఁ జనవుగఁ గడువశీకరిగ
యాజరాసంధుండు నాగ్రహంబునను
రాజసంబున మృగరాజచందమునఁ
గుటిలసద్భ్రుకుటీ [1] నిగుర్వాణఘటిత
నిటలుఁడై పటుకార్య నిర్భరత్వమున
వారితోఁ బలికె దుర్వారవైరమున :
" ధారుణీశులగెల్చి తఱిఁబట్టి తెచ్చి
కారాగృహంబులఁ గడిమితోఁ బెట్టి
భైరవపూజలు పరఁగఁజేయుచును
ఇలలోపలను గ్రొవ్వి యేచియుండుటలు
తలపోయఁగా వీరధర్మంబుగాదె !
నాకుదోషము లేదు నవరణస్థలుఁ
జేకొని పట్టితెచ్చినమహీపతుల
దేవహితార్థంబు తెగవ్రేయువాఁడ ;
నీవేళ వారల నేనేలవిడుతు !
భావింప నాప్రతాపము లోకములను
నీవెఱుంగవె ధారుణీధర, యెవుడు !

1. నికుర్వాణ. (మా)

ఎన్నిమాఱులు పాఱవెఱగింపవలెఁ !
మున్నుగా ; నీవు సముద్రంబులోన
దుర్గంబుగట్టుక తలఁగి జరించితివి ;
దోర్గర్వమున మిమ్ముఁ దూలఁద్రోలెదను.
మొక్కలంబున మీరు మువ్వురుఁగూడి
యొక్కటికయ్యాన కెత్తివచ్చినను,
రయమున మీతోడ రణమొనర్చెదను
నియమింపఁ ; గా దేని నిఖిలసైన్యములఁ
గూడుక రమ్మన్నఁ గొనరక వత్తు
నోడక ; యటుగాక, యొక్కండవీవు
రమ్మన్న రణము తీవ్రముగఁ జేసెదను ;
ఇమ్ముల మీతోడ నేయాయుధములఁ
జెనకంగవలసినఁ జెండివైచెదను."
అనవుడు శ్రీకృష్ణుఁ డప్పుడిట్లనియె :
"పలువురొక్కనితోడఁ [1] బ్రధనంబు సేయ
నిలనధర్మము ; గాన నిపుడు మాయందు
నొక్కనితో రణము సేయుము ప్రతాపమున ;
నకలంకగతియందు నతిధర్మమునను
మల్లయుద్ధంబు సమంబుగావునను
దెల్లముగాఁ బోరు ధీరత్వమునను.
సృష్టివారికిఁ గీడుసేయ నేనంటి ;
దృష్టమిప్పాటు ధరిత్రీపాలతతులఁ
జెఱఁబెట్టితివి ; సదా శివహితార్థముగ
వెఱవక చంపంగ వేగఁబూనితివి ;
ఎవ్వారు మారునకు నిల జీవహింస
యివ్విధంబునఁ జేయ రేయుగంబునను ;
ఇది యధర్మముగాదె యిల నీదుచేత !
తుది మహాశౌర్యవంతుఁడనని క్రొవ్వి

1. బ్రదరము. (మా)

పలికితి దుర్బుద్ధి, పాపఁబునఁడు ;
మలసి పుణ్యుఁ నవమానంబు చేయు-
చుండితి నీకంటె మూఢులుఁ లేరె !
మండలంబున ; మహామదగర్వమునను
గార్తవీర్యుండు భార్గవునిచేఁ దెగియె ;
ధూర్తవిద్యలయందుఁ దుది నింకనీవు
చెడక నావచనంబు చేసి రాజులను
విడిచిపుచ్చుము జగద్విఖ్యాతముగను ;
విడువకుండెదవేని, వేగ నీతనువు
విడిపింపుదుము బలువిడితోడ." ననుడు

భీమజరాసంధుల మల్లయుద్ధము

రౌద్రంబుతోడ జరాసంధుఁ డవుడు
భద్రేభవరదుని బహుభాషలాడి
బిరుదు ప్రతాపించి భీమునితోడ
దురము సేయఁదలంచి, దుదిఁ దనపుత్త్రుఁ
ద్రిభువనస్తుతు సహదేవు నుత్తముని
నభిషిక్తుఁ జేసి, నిజాప్తభూసురుల
దీవనల్ గైకొని, దిక్కులల్లాడ
లావునఁ బొంగి, లీలను గాసెగట్టి,
పాటల [1] చౌల్లెంబు బాగుగాఁ దీర్చి
చూపట్టినగ్గలి ; చూడ భీముఁడును
సర్వ [2] సారగ్రంథు సతతమదాంధు
నుర్వీశనిర్బంధు యుక్తిసంబంధు
గాంభీర్యగుణసింధు గతసత్యసంధు
జంభారిరిపుబంధు జయుజరాసంధుఁ

1. సుల్లెంబు. 2. సర్వ. (మూ)

గనుఁగొని, మల్లసంగ్రామంబు సేయ
ననిలతనూభవుం డతిసాహసుండయ్యు,
సురుచిరోజ్జ్వలభాసు శుచివిభ్రమాభాసు
వరకాంతిహాసభాసు ...
బుధవిబుధోత్తంసుఁ బుణ్యాభిధానుఁ
బ్రధనజయస్థానుఁ బార్థసన్మాను
శౌర్యపవిత్రైకసు సత్యనిధానుఁ
ధైర్యసన్మానసాను ధర్మసంధాను
సలఘుపిష్టాను భద్రాసనాసీను
బలపవమానుఁ దోర్బలభీమసేనుఁ
గని జరాసంధుండు గర్వాంధుఁడై
ననిసేయ డగ్గఱి యనిఁ జాఁబొడిచె.
భీమసేనుండును భీమశౌర్యమునఁ
నామాగధేశుని నదరంటఁ బొడిచె.
హిమకరదోర్దండ హేలాప్రచండ (?)
సమరభీకర వరచరణ ఘట్టనల
బ్రహ్మాండమెల్లఁ గంపము చాలనొందె;
బ్రహ్మసంస్తుతుఁడైన పరమేశ్వరుండు
మెచ్చిన వేళను; మెఱసి వారిద్దఱు
చుచ్చర నొడిసియుఁ జెనసి పట్టియును
వేసియుఁ దాసియు వీఁగ నొత్తియును
జేసేఁత నొడిసియుఁ జెలఁగి పట్టియును
బ్రబలి సింహంబును భద్రసామజము
విబుధేశ్వరుండును వృత్రాసురుండుఁ
గులిశంబు గిరియును గొనకొని పోరు
చెలువంబునను భీమసేనమాగధులు
మగఁటిమిఁ గార్తికమాసశుద్ధమున
నగణితంబైన పాడ్యమిదివసంబు

మొదలుగా నుద్దండముష్టిఘట్టనలఁ
బదివేలభంగులఁ బ్రధనంబు చేసి,
పడిఁ ద్రయోదశినాఁడు పరసత్త్వములను
బెడిదంబుగాఁ బోరి పెనఁగి, వెండియును
ఆచతుర్దశినాఁటి యర్ధరాత్రమున
వైచిత్రి మగధభూవరుఁడలసినను,
ఆవేళ భీమున కచ్యుతుండనియె :
"లావుదొలంగెఁ జాలఁ గమాగధునకు ;
పవమానుబలిమి నీపటుభుజాబలిమి
బవరంబులో వీనిభంజింపు." మనిన
ననిలసుతుండు నయ్యనిలుపఁ దలఁచి
ఘనసత్త్వుఁడై బాహుగర్వంబునందు
నాజరాసంధుని నాజిరంగమున
గాజువాఱఁగఁ జేసి, కడుపడిఁ బట్టి
ముక్కున వాతను మొగిఁ జాలరక్త
మొక్కటియై కాఱ నొగినూఱుమాఱ్లు
విసరి నేలను వైచి, వెస వానితనువు
కొసరక [1] చీల్చి గ్రక్కున రెండుకడలఁ
బాఱవైచుటయు, సహాంవైచిత్రి-
తో రయంబునను దోడ్తోన నారెండు
బద్దలవ్వాను నెడఁబాయకుండఁ గూను
'అద్దిరా! వీనినే'ర్పని కొనియాడ
నంతేర్పడకయుండ నంటిన, లేచి
తొంటియట్లనె వాఁడు దురమున నెదిరె.
అదిగని భీముఁడత్యాశ్చర్యమంది
కదిసి కన్నుల నగ్నికణములుదొరఁగ,

1. నిలిచి. (మా)

నాగిరివ్రజపట్టణాధీశుఁ బట్టి
లాగించి త్రేసి తా లఘుగతి వానిఁ
గాలను నేలను గాయంబునొంచి
చీలిచివైచి హెచ్చినసాహసమున
మారుతి వానిఁ బల్మియు చీల్చిపిసిగి
యేరీతిఁ దెగటార్తు నీనీచు ! ననుచు
జింతింపుచుండ, నాశ్రితవత్సలుండు
కంతునితండ్రి శ్రీకలితగాత్రుండు
వనజోదరుండప్డు వడముడిఁ జూచి
ఘనవృక్షశాఖ చొక్కంబుగాఁ జీల్చి
తాయుమాయగవైనఁ, దనమదిఁదెలిసి
ధీరుఁడై యమ్మగధేశునిఁ జూచి
పిడికిట భుజసంధి బెడిదంబుగాఁగఁ
బొడిచియు నడిచియుఁ బొరలించి నొంచి,
యొకకాలు నొకకాల నొకకాలుఁ గేలఁ
బ్రకటంబుగా మెట్టి పట్టి యమ్మేను
పటపటమనఁ జీల్చి పవమానుపట్టి
తటుకునఁ బడవైచెఁ దాయుమాయగను.
ఆవేళ శ్రీకృష్ణుఁ డతిమోదమందె;
నావేళ దేవతలార్చిరి మింట;
భీమునియుద్దండభీమశక్తికిని
భూమికంపించె; నంబుధులెల్లఁ గలఁగె;
హిమగిరియొఱగెనో హేమాచలంబు
కమనీయశక్తి భగ్నంబయ్యెనొక్కొ!
యిదియేమియుత్పాత మిప్పుడటంచు
వదలక పురివారు వడఁకిరి కడఁగి.
మగధేశుమానినీమణులగర్భములు
తెగివిచ్చె; వానియుద్దీప్తసైన్యములు

పోదివిచ్చి ; వానివిస్ఫుటకళేబరము
ఛిదితంబుగా రాజవిపులసద్గృహము
తోరణాం[1]తరమునఁ దొడరివేయుటయు,
నారూఢి సూర్యోదయంబయ్యె నంత,
గరుడధ్వజుండు సత్కరుణ మాగధుల
నరుదారరక్షించె సభయంబువేడ.
ఆగిరివ్రజమున నటుచెఱనున్న
సాగరవేష్టిత క్ష్మాతలేశ్వరుల
విడిచి, జరాసంధవిభునిసూభవుని
నుడురాజనిభుని సత్యోత్తమోత్తముని
నాసహదేవుఁ గృపార్ద్రచిత్తమున
భాసురయుక్తితోఁ బట్టంబుగట్టి
....
....
"ఆజరాసంధు మహాదివ్యరథము
భ్రాజిత నవరత్నరాజి నొప్పారు ;
నాయింద్రుఁడును దాని నర్థిఁబ్రార్థింపఁ
బాయక వసువను పార్థివుకిచ్చె ;
నావసువొసగె జయద్రథునకును ;
ఆవసుధేశుండు నట జరాసంధ
విభునకునిచ్చెను వేడుకదీనిఁ.
త్రిభువనస్తుతమైన దివ్యరథంబు
మనమెక్కిపోదము మానుషంబునను."
అని విహగేంద్రుని హరిదలంచినను,
అతఁడేఁగుదెంచిన నారథంబునకు
జతనంబుతోడను సారథిఁజేసి

1. తంబున. (మా)

హరియును భీముండు నమరేంద్రసుతుండు
నరదంబు నెక్కి ధరాధీశకోటి
కొలువంగ వచ్చిరి గురువేగమునను
దలఁపులోఁ బొంగి యింద్రప్రస్థమునకు.
ఆపట్టణపు జను లప్పుడిట్లనిరి :
"భూపాలవినుతుండు భుజబలాన్వితుఁడు
భీముండు సంగ్రామభీముండు గనిని
యా[illegible] ధీశ్వరున[illegible] గావునను
జతురబ్ధి వేష్టిత జగతీతలంబు
చతురంబుగా నేలు శమననందనుఁడు.
సమధికబలు జరాసంధునిఁ జంప
నమర భీముఁడె కాక యన్యులకొప్పునె!"
అని రాజనివహంబు సప్పౌరజనులుఁ
జనుదెంచి చూచిరి జలజలోచనుని
భీము నర్జునుని గంభీరంబుతోడ.
ఆమేయిఁ గృష్ణభీమార్జును లంత
ధర్మరాజునకును దగుభక్తి మ్రొక్కి,
పేర్మి జరాసంధుఁ బెనఁచి యుగ్రాజి
నగాంచినక్రమ మెల్ల నంతయుఁ జెప్పి,
గణుతింప నతనిచేఁ గారాగృహముల
నున్న రాజులనెల్ల నొగిఁ దెచ్చి చూప,
సన్నాహమున వారు శమనసూనునకు
దండప్రణామంబు దగఁ జేయుటయును,
దండిమై వారినందఱ నాదరించి
నిజదేశములకంపె నెయ్యంబుతోడ.
భుజగేంద్రశయనుఁ డప్పుడు పాండుసుతుల
వీడ్కొని రథమెక్కి వెసఁ బురంబునకు
వేడ్కతో నరిగె వివేకంబునందు.

అంతట ధర్మజుం డనిలజున కనియె:
'కొంతయుఁ గడఁక మీరెల్ల సైన్యములు
సేవింపఁ బూర్వదక్షిణపశ్చిమముల
కా [1] యుత్తరంబునకు నరిగి రాజులను
గెలిచి కప్పంబులఁ గీర్తితోఁ గొనుచు
బలిమి నేతెం.' డని పనుప నాక్షణమె
నాల్గువారధులపై నడచెడు క్రొత్త
నాల్గువారిధులట్లు నలుగురుఁ గదలి
చనిరి నా." రనవుడు జనమేజయుండు
జననుతుం డైన వైశంపాయనునకు:
"నే దేశములకు వారేఁగిరి? ధనము
లే దెసఁ దెచ్చిరి? యెఱిఁగింపు." మనినఁ
జతురాత్ముఁ డైన వైశంపాయనుండు
నుతి జనమేజయ క్ష్మానాథున కనియె:

విజయు నుత్తరదిగ్విజయము

"వర్ణనకెక్కు పావకదత్తమైన
స్వర్ణదివ్యరథంబు జయముతో నెక్కి,
. . . .
. . . .
మత్తక్షాత్రవరాజమణుల మర్దించి,
యుత్తరభూమికి నురువడి నేఁగి
రణరంగమున సుమారమణునిఁ బ్రమథ-
గణముల గెలిచి, భీకరశౌర్యమునను
ధనదు నోడించి యర్థము చాలఁ గొనుచు,
ననిమిషేశ్వరుని చే హాటకంబంది,

1. వుత్తరంబున. (మూ) వ్యావహారికోచ్చారణ ననుసరించి కవి యీపదమును వకారాదిగాఁ బ్రయోగించియుండును.

క్రమ్మఱ పూర్వభాగమునకే తెంచి
సమ్మదమ్మున బాహుసత్త్వుఁడై మెఱసి
వరపుళిందావనీశ్వరు నోర్చి పేర్చి,
దురములోఁ బ్రతివింధ్యుఁ ద్రుళ్లడఁగించి,
సకలమహాద్వీప జగదీశ్వరులను
బ్రకటంబుగా గెల్చి పౌరుషంబునను,
రాజులుగొలువంగ రాజసంబునను
రాజశేఖరకృపా రమణీయుఁడగుచు
శూరతవచ్చెఁ బ్రాగ్జ్యోతిషంబునకు.
నారూఢిఁ దత్పట్టణాధీశుఁడైన
భగదత్తుఁడే తెంచి పార్థునితోడఁ
దెగి రణంబొనరించెఁ దివిజపోనీక.
ఎనిమిదిదివసంబు లెదిరి పోరాడి
యనిమిషేంద్రకుమారు నఖిలాస్త్రములను
వడి భగ్నమగుచుఁ గవ్వడికినిట్లనియె :
"నెడపనికడఁకతో నే నింద్రసఖుఁడ ;
నీవింద్రసుతుఁడవు ; నీకును నాకు
వావిరిఁబగలేదు ; వలసినర్థముల
నడుగుమిచ్చెద." నన్న నతఁడాహవంబు
తడవక [1] కార్యసంధానుఁడై మించి
భగదత్తు సంతతప్రముదితచిత్తు
....
బాహాబలోద్వృత్తు బహుదానవృత్తు
నాహవస్థాయత్తు నతిపుణ్యసత్త్వుఁ
గని వానికినిభక్తి గలిగి యిట్లనియె :
"ననఘాత్మకుఁడు భరతాన్వయుండైన

1. కార్యవాదియని కవియూహగాఁబోలు !

రాజు ధర్మజుఁడు సంరంభంబుతోడ
రాజసూయమహాధ్వరంబొనర్చెడిని ;
అరిపెట్టెనీ." నన్న నఖిలహేమములు
వరరత్నములు గజవాజియూథములు
నిచ్చినఁ గొని భక్తినిట్లనిపలికె :
" మచ్చిక ధర్మజు మఖమునకీవు
రమ్ము వేగమున వీరశ్రేష్ఠ !" యనుచు
నిమ్ములఁ దమభూమికేఁగె శౌర్యమున.

భీముని పూర్వదిగ్విజయము

చతురంగబలములసంఖ్యలుగొలువఁ
బ్రతిపక్షులనుగెల్చి, పవననందనుఁడు
నానార్థములుగొని నడచి ముందటను
బూని కులూతభూభుజు బృహద్బలుని
గెలిచి, యుత్తరభూమికిని జని యందుఁ
దెలివితోడను వామదేవ గౌతముల
వసునామములుగల వసుధేశ్వరులను
బొసఁగఁగ గెలిచి, యాపూర్వదిక్కునకుఁ
జని భక్తిఁ బాంచాలచక్రేశుచేతఁ
గనకాంబరంబులు గాంచి, విదేహ
రాజుజయించి, ఘోరదశార్ణవిభుని
యాజి [1] సుధన్వుని యతిశౌర్యమునకు
వెస మెచ్చి తనసైన్యవిభునిఁగాఁ జేసి,
యసమానయశుఁడైన యశ్వమేధేశుఁ
డగురోచమానుని ననుజయుక్తముగ
మగఁటిమిగెలిచి, సమ్మదచిత్తమునను

1. సుధర్మని. (మా) సుధన్వుఁడని నన్నయ. అధిసేనాపతిం చక్రే సుధర్మాణం మహాబలం. అని వ్యాస. భా.

చేదిభూమికివచ్చి శిశుపాలుచేతఁ
బ్రోదిమీఱంగను బూజితుండగుచు
నతనిచే శమనసుతాధ్వరంబునకు
నతులితంబైనట్టి యర్థంబు గాంచి,
చేదిదేశము వెళ్లి చిత్రునిఁగాంచి
[1] మేదినీశు సుపార్శ్వ మేటిసత్త్వమున
ననిగెల్చి, గజపతి నామత్స్యనృపతి
ఘనవరాళవులను మాగధకాశీశ్వరుల
దండించి, మగధభూధవతనూభవుని
నండజపతిజవు నాసహదేవు
మన్నించి వానిచే మణిశ్రీ పూజవడసి,
యొన్నంగ హిమగిరికేఁగి తేజమున
నాగిరీంద్రునిచేత ననుమతిఁబడసి,
వేగంబె నిర్జరవిభుపర్వతమున
బహుకిరాతావళీపతుల నేద్యాగను
సహజశౌర్యుల [2] నుదంచజ్జయాధికుల
ధర్మయుక్తులను సుధర్మధార్మికుల
నర్మిలిఁ జంద్రసేనాధీశ్వరులను
మురహారహితుల సముద్రసేనులను
వాశిక్రములఁ గర్ణవత్సపతులను
వైరి [3] భంజన పౌండ్రవాసుదేవులను
గౌరవంబున [4] వశంకరులుగాఁజేసి
ధరణీశ్వరులగెల్చి ధనము రత్నములు
గురుతరంబగుశతకోటి సంఖ్యములు

1. మేదినీశుని పార్శ్వమేటిసత్త్వమున. 2. నుదంజభవకాశుకులను. 3. జంభన.
4. వశీకరులు. (మూ)

సహదేవుని దక్షిణదిగ్విజయము

గొని యేఁగె భీముఁ డత్యుద్రశౌర్యమున ;
ననఘుఁడుత్తముఁడు [1] సహదేవుఁడంత
ధీరత దక్షిణదిక్కునకరిగి
శూరసుమిత్రుని శూరసేనులను
దంతవక్త్రుని సాళ్వధరణీశ్వరులను
సంతత ప్రతిపక్షజగదీశవరుల
శృంగారయుతుల గోశృంగగిరీంద్ర
సంగుల నృపుల నిస్సంగులఁ జేసి,
కుంతిభోజునిచేతఁ గోరి యర్థములు
సంతసమునఁ గాంచి, జయమురెట్టించి
జలజాక్షుపగవాని జంభకునొడిచి,
తలకొని వానినందనునిచే సమద
గజ హయరత్నసంఘంబులఁ గొనుచు
విజయుఁడై నర్మద వేడుకఁ జేరి,
యందు నవంతిదేశాధీశ్వరులను
విందానువిందుల వేడుక గెలిచి
పోయి మాహిష్మతీపురమున విడియ,
నాయెడ వడి నీలుఁడను మహారాజు
దీకొనియెను సహదేవునితోడ.
ఢాక మాద్రేయుఁ డడ్డముచొచ్చి పోర,
నతనిపై నీలుండు ననలంబుఁ బఱప
నతివేగమున వహ్ని యాసహదేవు
సకలసేనలమీఁద సరవితోఁ జుట్టెఁ
బ్రకటితగతి." నన్నఁ బారీక్షితుండు

---

1. ఈపదమును దీర్ఘమధ్యముగాఁ బ్రయోగించుట ఇతనికే గాక, ఆదిపర్వకర్తయగు తిమ్మయకును బరిపాటియే.

చతురోక్తిఁ బలికె వైశంపాయనుఁడు:
"ప్రతిభటుండై వచ్చి పావకుం డేల
యాసహదేవుని నప్పుడు డగ్గఱెను?
ఈసమయంబున నింతయుఁ దెలుపు."
మనిన నమ్మునివరుం డతని కిట్లనియె:
"జననాథకులవార్ధిచంద్రుఁడై నట్టి
నీలువంశంబున నిషధుండు ధాత్రి
యేలంగ, వహ్ని మహీదేవుఁడగుచు
వేదంబుచదువుచు వేడ్కఁ దత్పురము
సాదరంబునఁజొచ్చి, చక్కనియువతిఁ
బరసతిఁ బట్టుక భావజకేళి
సరసతసలుపంగ, జనపతిహితులు
పట్టుకవచ్చి భూపతిమ్రోలఁబెట్టి
పెట్టిన [1] శాస్త్రసంప్రీతితో నతని
దండింపఁబోయిన, దహనుఁడై మిగుల
మండుచునుండిన, మానవేశ్వరుఁడు
వెఱచి పావకునకు వెస మ్రొక్కి పలికె:
"నెఱుఁగక యజ్ఞాన మిపుడుచేసితిని
మన్నించు." మనవుడు మఱి పావకుండు
సన్నిధియై మహీశ్వరునకిట్లనియె:
"నడుగు నీకోరినయట్టివరంబు
తడయకిచ్చెద." నన్న దహనునకనియె:
"నాపురిమీఁద నేనరపతులైన
నేపారవచ్చిన నెంతయు నీవు
కదియు వారలమీఁద గ్రక్కున." ననిన
వదలక యగ్నియు వరమిచ్చిపలికె:

1. శాస్త్రసమ్మతముతో నని యర్థము కాఁబోలు!

"నీపురిఁగల మానినీరత్నములకుఁ
బాపంబుపొందదు పరపతులందు
రతిసల్పినను ; మహీరమణ, నీవిపుడు
హితబుద్ధినుండుము యెంతయు." ననుచుఁ
జెప్పిన నృపుఁడును జేయుచునుండె.
నెప్పుడు పరధరణీశులవీట
విడిసిన నీలుండు విదళింపుచుండుఁ
గడువడితో ; నది కారణంబునను
అనలదేవుండు సహదేవుమీఁదఁ
గనలుచుఁ గదిసినం గరసరోజములు
మొగిచి మాద్రేయుండు మును శుచియగుచు
మిగులంగ దర్భపై మెలకువనుండి
యగ్నిసూక్తంబు లయ్యెడఁబఠింపుచును (?)
అగ్నిదేవుని ఘను నభినుతిచేసె :
[1] "నీతదర్థంబులు నిఖిలవేదములు ;
వ్రాతంబులకునెల్లఁ బూతయుక్తుఁడవు ;
ధర్మజాక్రతువు కిత్తఱిని విఘ్నంబు
పేర్మితోఁ జేయకు పెరిమ మన్నింపు" :
మనవుడు ప్రీతుఁడై యగ్నిదేవుండు
జననుతుఁడైన యాసహదేవునకును
వరదుఁడై యుండెను ; వడిని నీలుండుఁ
గరిహయరత్నముల్ కనకాంబరములుఁ
దెచ్చి వేడుక సహదేవున కప్పు
డిచ్చి సద్భక్తితో నిట్లనిపలికె :
" అమితప్రభావ, ధైర్యామరగ్రావ,
విమలకంబుగ్రీవ, విజితారిరావ,

1. నిత్యత్వమైయుండు. (మూ)

భూతిసీఁగ్రీన, శోషితజీవ,
నీతిసద్మజసేవ, నిత్యస్వభావ, (?)
నుతమహీదేవ, మానుషబలదేవ,
చతురగిళాదేవసమ సహదేవ, (?)
శరణులఁగాన ప్రజ్ఞులను బ్రోవఁ
బరఁగ విష్ణుని సేవఁ బరఁగితి వీవ;
నీకు నెవ్వరుసరి నృపులులోకముల!
రాకాసుధాకరారవి తారకముగ
మన్నింపు; నిలుపుము మము రాజ్యములను
ఉన్నతి." సనవుడు నుప్పొంగి వేడ్క
నాసహదేవుండు నారాజుకనియె :
"భాసురప్రౌఢితోఁ బరఁగ రాజ్యంబు
సేయుము; నేఁగల్గఁ జింతనీకేల?
ఏయెడ నీకునాకెంతయుఁ బొందు."
అని వానివీడ్కొని యట దక్షిణమునఁ
జని మహారాష్ట్రరాజన్యులచేత
సకలార్థములుగొని, సాగరద్వీప
నికటనిషాదులు, [1] నిజకాలముఖులు,
కర్ణసత్ప్రభులు, రాక్షసయోధవరులు,
స్వర్ణవర్ణులు రామశైల సుతామ్ర
పతులు, ద్వీపజయంతి పట్టణాధిపులు,
నతులిత వశవర్తులై తన్నుగొలువఁ
బోయి కేరళ పాండ్య పుండ్ర కాళింగ
నాయకులను [2] ప్రధనంబున గెలిచి,
ద్రావిడ యవన గాంధారభూపతుల
లావుననోర్చి, చాలఁగ లక్ష్మిఁగొనుచు

---

1. ఇట్టిపదములను వ్యర్థముగాఁ బ్రయోగించుట యీతనిపరిపాటి.
2. ప్రదరము. (మూ)

దక్షిణభాగమునకుఁ గద్దయు నేఁగి
రాక్షసేంద్రుఁడు రఘురామభృత్యుండు
శ్రీవిభీషణునకుఁ జెప్పి పంపినను,
భావించి యతఁడును భక్తితోడుతను
[1] శ్రీరామమాడలుఁ జింతితార్థములు
వారణ హయ రథ వ్రాత రత్నగములు
నెసఁగఁ జతుర్దశ హేమతాళములు
నసమాంబరంబులు నఖిలార్థములను
బంపెను సహదేవపార్థివేంద్రునకు.
సొంపొంద నదిగొని చూచి మాద్రేయుఁ
డంతన పౌలస్త్యునధిపులచేత
నెంతయుఁ గప్పంబు లింపుగాఁ గొనుచు
సహదేవుఁడేతెంచె జనలోకనాథ,
విహితప్రతాపుఁడై విశ్వంబు పొగడ.

నకులుని పశ్చిమదిగ్విజయము

నకులుండు నతులితోన్నతపరాక్రముఁడు
వకుళప్రసూనోరు వరకచభరుఁడు
బలములు గొలువంగఁ బ్రఖ్యాతముగను
దెలివితోఁ బశ్చిమదిక్కున కేఁగి
కరి తురంగ భటప్రకరఘట్టనలను
శరధులు ఘూర్ణిల్ల, సంభ్రమంబునను
మాద్రేయుఁ డత్యుగ్రమానుషంబునను
భద్రసైన్యంబులు బహుముఖంబులుగ
నరుదేర [2] మాహితకావనీశ్వరులఁ
దెఱఁగొప్పఁగా లాటదేశాధిపతుల

1. రామనామాంకితములగు నాణెములు గాఁబోలు. 2. మహితఉద్యావనీశ్వరుల. (మా)

నాభీరగణముల సులీలఁ గెలిచి
యాభారతీసింధువందునఁ ద్రిమ్మంచు
[1] ద్రావణేయుల సముద్దండవిక్రములఁ
బావన గాంధార పర్వతాధిపుల
వశవర్తులనుజేసి, వాసుదేవునకుఁ
గుశలంబెఱింగించి కోరికతోడ
శాకల్యపురమున శల్యుని [2] మద్రేశు
భీకరశౌర్యునిఁ బృథుబాహుబలునిఁ
దమమేనమామ నుత్తమగుణాంభోధి
రమణీయుఁడై కాంచి, రత్నరాసులను
హేమవాహనములు నీప్సితార్థములుఁ
బ్రేమతోఁ గొంచును బిరుదుఁడై యరిగి
యక్షయ శ్రీపశ్చిమాంబుధిఁ జూచి
కుక్షినివాసులఁ గ్రూరకర్ములను
బహుకిరాతులఁ బ్రతాపంబున గెలిచి,
విహిత సద్వారుణేంద్ర విశదసంపద
నరనాయకులచేత నానాధనములు
పరమానురాగుఁడై పడసి యవ్వాని
దశసహ [3] స్రోష్ట్రకదంబంబు చేత
వశముగాఁ బెట్టికి రా వైరిభీకరుఁడు
నకులుండు వోయె ననంతశౌర్యమున.
అకలంకులైనట్టి యనిలజ పార్థ
నకులసహదేవ నరవరోత్తములు
ప్రకటిత గుణధైర్య బాహువిక్రములు
విశ్వభూతలము దిగ్విజయంబుచేసి
శాశ్వతశ్రీ లెల్ల శమననూనునకు

---

1. గ్రామణీయులని నన్నయ. సింధుకూలాశ్రితా యేచ గ్రామణీయా మహాబలాః. అని. వ్యా. భా. 2. మాద్రేయు. 3. ప్రాష్ట......చేత. (మా)

వేడుకతోఁగ వేర్వేఱనిచ్చినను,
బ్రోడలుపొగడ నప్పుడు ధర్మసుతుఁడు
సంతోషమునఁబొంది సద్వారుణేశు
కంతుభంజనమిత్త్రు కైవడి లక్ష్మి
చాలంగఁబ్రబలి సోత్సాహుఁడై యుండె.
ఓలి ధరాపాలుఁ డూర్జితశ్రీల
రాజసూయమహాధ్వరము సేయఁబూన
రాజిత నిజమంత్రిరత్నంబులనిరి :
" ధనధాన్యములును రత్నములు గోధనము
ఘనదంతివాజులుఁ గలిగెఁజాలఁగను ;
నవనిధానంబులు నానా [1] ధనములఁ
బ్రవిమలంబై నట్టి బండారమిండ్లఁ
బరిపూర్ణమైయుండుఁ బ్రఖ్యాతముగను ;
అరుదుగా రాజసూయాధ్వరంబిపుడు
గావింపు." మనునంతఁ గమలలోచనుఁడు
వేవేగమునవచ్చి వెస ధర్మజునకు
వందనంబొనరించి వలయురత్నములు
పొందుగానిచ్చినఁ, బుండరీకాక్షుఁ
బూజించి యా యమపుత్త్రుఁడిట్లనియె :
" రాజీవనాభ, ధరాధరవర్ణ,
నీయనుగ్రహమున నిఖిలరాజులును
ఈరొడనరివెట్టి రెంతయునాకు ;
నపరిమితంబైన యర్థంబుగలిగె ;
నుపమ విప్రులకును నుచితదక్షిణలు
దానంబులును బ్రసిద్ధముగఁజేయించి
మానుగా మఖము సమ్మతముగావింపు."
మనిన నారాయణుం డధిపతికనియె :
" నెనయంగఁ బూజ్యుండ వెల్లయంశముల ;

1. విధ. (మా)

రాజులలోనెల్ల రాజసంబునను
రాజితధర్మ నిర్మలయశోనిధివి ;
సకలసామ్రాజ్య ప్రశస్తలక్ష్ములను
నకలంకగతిఁ గర్త వశంబునీవు ;
ఇదితగుఁ దగదన కేపనికైన
ముదమునఁ బనిపంపు మాసుజ్ఞు చేసెదను ;”
అనిన సంతోషించె నప్పుడు ధర్మజుఁడు.

రాజసూయాధ్వర ప్రారంభము

వనజాక్షు ధౌమ్య సద్వ్యాసానుమతిని
ఘనరాజసూయయాగము సేయఁ బూని
యనుజన్ము సహదేవు సత్ప్రభావాధి
పలికె ధర్మజుఁడు : “భూపతులఁ బందఱను
బిలువంగఁ బంపుము పెద్దతీకమున ;
రప్పింపు భూదేవరాజులనెల్ల ;
నొప్పుగా వారికి నుచితగేహముల
కట్టింపు ; యాగోపకరణంబులెల్ల
గట్టిగాఁ దెప్పింపు గడఁకనీ.” వనిన
నగుఁగాక యనుచు సహదేవుఁడపుడు
నిగమోక్తిగాఁగ నన్నియు సమకూర్చి,
యుర్వీదేవతల రాజులను రప్పించి,
సర్వసౌఖ్యములను సంతోషములను
నుండుచోఁ ; ధర్మజుండొగి నకులునకు
నిండినభక్తితో నెఱయనిట్లనియె :
“గాంగేయుఁడాదిగాఁగల బాంధవులను
సంగతిఁదో తెమ్ము చయ్యన.” యనిన
నతఁడును గరిపురికరిగి భీష్మునకు
ధృతరాష్ట్రునకును యుధిష్ఠిరుముఖము

క్రమమొల్లఁజెప్పి వేగముఁబరఁడుసనఁగ,
ప్రముదితంబుగను గుంభజ భీష్మ విదుర
ధృతరాష్ట్ర కృప కర్ణ ధృతిసోమదత్త
చతురభూరిశ్రవ శ్శల్య సైంధవులు
దుర్యోధనుండును దుశ్శాసనుండు
[1] నార్యనిగ్రహుఁడైన యాశకునియును
వచ్చిన, నవ్వేళ వరుసతోడుతను
మెచ్చికఁబూజించి మనుజేంద్రుఁడనియె :
" మీయనుగ్రహమున మెఱసి యీక్రతువు
సేయంగఁబూనితిఁ జిత్రంబుగాను ;
ఇదినిర్వహింప మీరెంతయు వలయు
విదితంబుగా. " నని వెస వారియాజ్ఞఁ
బడసి ధర్మజుఁడు ప్రభావంబునందుఁ
గడఁగి హాటకరత్నఘనదానతతులు
పెట్టంగ [2] నియమించెఁ బేర్మిలోఁ గృపుని ;
గట్టిగా నాఁగామికార్యముల్ దెలియ
గాంగేయ ద్రోణులఁ [3] గర్తలఁజేసె ;
సంగతి మీఱంగ సకలార్థములకుఁ
గలయురాజులుదెచ్చు కప్పంబులకును
గొలఁదితో నీఁబుచ్చుకొనఁ గర్తఁజేసె
విదురుని బహునీతివిదుని నుత్తముని ;
ముదమున నిష్టాన్నములు భక్తిఁబెట్టఁ
దుదిని గట్టడచేసె దుశ్శాసనునిని ;
బదవితో మణిహేమభండారములకుఁ
గురురాజుఁ గర్తగాఁ గొనకొనిచేసె.
నిరుపమాలంకార నీతిశోభితుఁడు

1. ఆర్యాది. 2. నిర్మించె. 3. కర్తగా. (మా)

ప్రాజ్ఞుఁడు నయశాలి పాండవాగ్రజుఁడు
యజ్ఞదీక్షితుఁడయ్యె నాగమోక్తులను.
రాజతేజము విప్రరాజతేజమును
రాజిత నవరత్నరాజి తేజమును
గల ధర్మసుతుని లోకములవారెల్ల
నలరుచుఁ జూచిరి యద్భుతంబంది.
బ్రాహ్మణోత్తమ మణిప్రకరంబునడుమ
బ్రహ్మతేజంబున బ్రహ్మయుఁబోలి
యుండంగ నవ్వేళ యురువినోదముల
మండలేశ్వర..................
భూసురాశీర్వాద పుణ్యనాదములు
భాసిల్లఁజేయుచో బహువిధంబులను
బంచమహాశబ్ద పటునినాదములు
సంచితంబై మ్రోసె; నాసమయమున
ధౌమ్యుండుఁ బైలుండుఁ దగినహోతలుగ,
సౌమ్యుండు నిగమార్థచతురుండు ఘనుఁడు
యాజ్ఞవల్క్యమునీంద్రుఁ డధ్వర్యుఁడుగను,
సుజ్ఞానుఁడైన వ్యాసుండు బ్రహ్మగను,
....
పూతనారదముఖ్య పుణ్యమానులును
రాజిత భీష్మాది రాజశేఖరులు
నోజతో సభ్యులై యున్నతిఁగొలువ,
నభిరామ సర్వక్రియా సమగ్రముగ
శుభకరంబుగ రాజసూయయాగంబు
సువ్రతంబుగఁజేసి, సొంపుమీరంగఁ
దీవ్రార్కతేజుఁడై త్రిజగంబుఁబొగడ
వేదవిప్రులకును వివిధదానములు
మోదంబుతోఁ జేసి, మునివరేణ్యులకు

ధరణీసురులకు భూకాంచనాయుతంబులు
మఱియును వర్ణాశ్రమముల వారికిన్
నమితదానంబులు నన్నదానములుఁ
గ్రమముతోఁ జేసెను ఘనధర్మసుతుఁడు."
అనుచు సభాపర్వమందలికథలు
జనమేజయునకు వైశంపాయనుండు
వినిపించె శాస్త్రోక్తివిఖ్యాతముగను
మునిసమూహంబు లిమ్ములఁ బ్రస్తుతింప.
భానుకులాంభోధి పావనచంద్ర,
భానుకోటిప్రభా భాభాసమాన,
యంజనాత్మజలోల, యతికృపాశీల,
మంజీరయుతపాద, మధురప్రసాద,
శరముఖాకర్షిత జలధికల్లోల,
ధరణిజాలింగన తాత్పర్యశీల,
బాణాసనాంకిత పటుభుజాదండ,
బాణభీకర శత్రుపటలసంహార,
అసమసాహిత్య విద్యాచతుర్ముఖుఁడు
రసికుఁడు బాలసరస్వతీశ్వరుఁడు
పసనొనర్చిన సభాపర్వంబునందు
నసదృశంబుగఁ బ్రథమాశ్వాసమయ్యె.

ద్వితీయాశ్వాసము

శ్రీభోగసంపన్న, శివచాపభిన్న,
సౌభాగ్యసుత్రామ, సాకేతరామ,
శరణాగతత్రాణ జయాభిరామగుణ
ధన నెగడినమాహాత్మ్యా, చిత్తగింపు;
అగ్రకథకుండు శౌనకాదిమునులకు
కలికథాసూత్ర మిట్లను చెప్పఁదొడఁగె.
దానధర్మాచార తత్పరుండైన
భూనాథకులశిరోభూషణుం డధిక
వైభవసురరాజు వాశ్యాహిరాజు
. . . .
సత్కాంతిరాజు [1] నిశ్చలగిరిరాజు
సత్కీర్తిరఘురాజు సద్ధర్మరాజు
రాజసూయ మహాధ్వరంబొప్పఁజేసి
తేజంబుతోడ సుస్థిరలక్ష్మినుండ,
నతనిని నారదుం డఖిలభంగులను
స్తుతియించి, శ్రీకృష్ణుసొంపుతోఁబొగడె
రాజులువినఁగ సంరంభంబుతోడ:
" రాజీవనేత్రుండు రవికోటితేజుఁ
డతఁడు కేవలుఁడె మహానుభావుండు!
సితపద్మభవ మునిశ్రేష్ఠులయాజ్ఞ
నాదినారాయణుం డబ్జనాభుండు
వేదాంతవేద్యుండు విమలాత్మకుండు

1. ధైర్యమునకు హిమవంతునివంటివాఁడని కవియూహ కాఁబోలు !

యదువంశమునఁ బుట్టి నఖిలంబు నేలుఁగ ;
మధువైరిపటువున ననుజేంద్రులెల్ల
యక్షగంధర్వ విద్యాధర సిద్ధ
రాక్షసాంశంబులఁ బ్రభవించిరిద్దె.”
ననుచు నానారదుండరుగ, వారలకు

ధర్మజుఁడు శ్రీకృష్ణుఁ బూజించుట

ననఘుండు భీష్ముఁడిట్లనియె : “ ఋత్విజుఁడు
గురుఁడు స్నాతకుఁడు సత్కావలయోశ్వరుఁడు
వరసంయమియు మునివర్ణితయశుఁడు
పూజనీయులు వీరు పుణ్యచరిత్ర !
రాజితంబునను వీరలలోనఁ బెద్ద
యగువానిఁబూజింపు.” మనిచెప్పటయును,
దగ ముదంబంది యాధర్మనందనుఁడు
గాంగేయుతోడను గడఁగి యిట్లనియె :
“ 1 అంగికు లుత్తములగు వీరిలోన
నెవ్వనిఁబూజింతు నెఱిఁగింపు.” మనిన
నవ్వసుధీశుతో నాతఁడిట్లనియె :
“ సర్వలోకములను సర్వతేజములఁ
బర్వెడి సూర్యునిభాతి, సుధాంశుఁ
డేపారఁగా ధాత్రినెల్ల కాంతులను
జూపట్టుభంగిని. శోభితంబుగను
దనదీప్తి జగములఁ దగ వెలిఁగించు
ఘనుఁడచ్యుతుండు పంకజలోచనుండు
పరికింప నర్హుండు పసనర్ఘ్యమునకు ;
నొరులరువాలుగారు యుక్తిభావింప.

---

1. ఈపదమునీతఁడు పదింపదిగాఁ బ్రయోగించును ; సభ్యులనియూహాయా !

హరిపూజసేయుట యజ్ఞఫలంబు
సరసత్వమున నీకు సమకూరు." ననిన
నొగి నా సహదేవుఁ డకలంకుఁ డోయు
నిగమవేద్యుండైన నీరజాక్షునకుఁ
బూని యర్ఘ్యం బిచ్చి పూజసేయుటయు,
దాని సహింపక తత్తఱిఁ గోపించి
శ్రీకృష్ణుదూషించి శిశుపాలుఁ డుష్టుఁడు
శ్రీకరుండగు యుధిష్ఠిరున కిట్లనియెఁ :

శిశుపాలుఁడు ధర్మజునధిక్షేపించుట

"పట్టాభిషిక్తులు బలసియుండఁగను
నెట్టణంబుగ ధర్మ[1]నియతులుండఁగను
అతివిశిష్టాచార్యులార్యులుండఁగను
మతిదప్పి భీష్మునిమాటలు నమ్మి
యేల దాశార్హుని నిల నర్హుఁడనుచుఁ
జాలఁ బూజించితి సద్భక్తితోడ ?
కురువృద్ధుఁడగు భీష్మకువలయేశ్వరుఁడు
పరధర్మమెఱుఁగక వాసుదేవునకు
జడునకు నేల పూజలు సేయఁబనిచె ?
[2]వెడగుఁదనంబిది ; వృద్ధునకేల
బుద్ధులుగలుగును భువనంబునందు !
సిద్ధతేజులు విప్రులెల్ల భూపతులు
[3]నుండంగ, నర్ఘ్యంబు నుచితోక్తి నిచ్చి
పుండరీకాక్షునిఁ బూజింపఁదగునె !
అతనికిఁ గూర్తురే నఖిలసంపదలు
నతివేగమున నిచ్చుటదితగుఁగాని ;

1. నీతు. 2. ఊడుగు. 3. చూడంగ. (మూ)

యితనికి బహుమాన మిటు సేయఁదగునె!
క్షితిఁ బెద్దయనుచుఁ బూజించితే కృష్ణు!
వసుదేవుఁడుండంగ వసుమతీనాథ!
అసమాన ఋత్విజుండసవిచారించి
వరుసఁబూజించితే వ్యాసుఁడుండఁగను!
హరిని నీవాచార్యుఁడని కొల్చితెల్లు?
ద్రోణుండు కృపుఁడును [1] ద్రౌణియుండఁగను;
క్షోణీశుఁడని పూజ సొరిదిఁ జేసితివా!
యాదవు లెచ్చోట నవనినాయకులె!
మేదినిలోన నమితధర్మపరుల
పూజనీయులు గుణాంభోనిధులుండఁ,
బూజించితేలయ్య పుష్కరనయను!
బాలిశుండగు భీష్ముపలుకులునమ్మి
బేలవై తేలయ్య పృథివీశతిలక!
నీవధికుఁడవని నిఖిలభూపతులు
వే వేగవచ్చిరి వేడుకతోడ
నీముఖంబునకును నెఱివచ్చినట్టి
యామహాత్ముల నెల్ల యవమానమేల
చేసి కృష్ణునిఁ బూజచేసితివీవు!
ఈసమస్తధరిత్రి నిటధర్మతనయ,
ధర్మమే నీకును! ధర్మాత్మ, వినుము
ధర్మంబెఱుంగకిత్తఱిని నీవిడిన
భావంబునకు సిగ్గుపడక యర్ఘ్యంబు
గోవిందునకు నందుకొన నుచితంబె!
భువి నపుంసకునకుఁ బూర్ణేందుముఖయుఁ,
జెవిటికి గీతంబుఁ, జీకు కద్దంబు,

---

1. ద్రోణుండుండంగను. (మా)

హారంబుతఱుచగు, నఖిలగంధములు
గౌరవోన్నతి నాసికాహీనునకును,
వేదురునకుఁజీర, విరసగాత్రునకు
వేదంబు, లోభికి నిరర్గళగుణముగాఁ
జేయుట విష్ణుఁబూజించుట ; మఱియు
నీయవనీశ్వరు లిందఱు [1]ండంగ
నర్చింతురే కృష్ణు ?" అని యొగ్గులాడి
పేర్చినయలుకతోఁ బోమ నేఁగుటయును,
నతనిసిఱుందనే యమసుతుండరిగి
యతులితప్రియభాష నప్పుడిట్లనియె :

ధర్మజాదులు శిశుపాలు ననునయించుట

"ధీమంతులకుఁ గృపాదృష్టియుక్తులకుఁ
గోమలయశులకు గుణవిశాలురకుఁ
జారునిర్మల ధర్మచరితులైనట్టి
భూరితేజులకు నెప్పుడుఁ గోపమేల ?
క్రూరంబు శిఖికంటెఁ గులిశంబుకంటె
దారుణంబై యుండు ధారుణిలోన.
ఆదినారాయణుండైనట్టివాఁడు
వేదాంతవేద్యుఁడై వెలసినవాఁడు
ప్రల్లదులను ద్రుంపఁ గాల్పడ్డవాఁడు
. . . .
శరణాగతులఁ బ్రోవఁ జాలెడువాఁడు
పరమాత్ముఁడై లక్ష్మిప్రబలినవాఁడు
నాతఁడర్చ్యుండని యాభీష్ముఁడెఱిఁగి
సతతంబుఁ బూజింప సరవితోఁ బనుప,

1. నరంగ. (మూ)

నేనుబూజించితి ; నిది యొగ్గుగాదు ;
మానసంబున నీవు మానుకోపంబు.
గురుఁడు దైవంబని కుంభినీశ్వరులు
వరుసతోఁ గృష్ణుని నదలఁ గొల్వ,
నిందింపఁదగునయ్య నీ కనసూయతుని !
నెందును బగమాను హితబుద్ధి." మను
శిశుపాలు రమ్మని చేరఁ బిల్చుచును
విశదోక్తులందును వేడ్కమనిష్కంప,
నంత భీష్ముఁడు పాండవాగ్రజుకనియె :
" నంతరంబెఱుఁగని యట్టివిని కిటు
బ్రియము చెప్పంగను బేలవె నీవు !
నయవిహీనుఁడు జగన్నాథదూషకుఁడు
శిశువు క్రూరాత్ముఁ డీశిశుపాలుఁ ; డితని
వశవర్తిఁ జేయంగ వలదు నీ ధీర ! "
అని ధర్మసూనున కంతయుఁ జెప్పి
జననాథచంద్రుండు జాహ్నవీసుతుఁడు
బాలుఁడయిన శిశుపాలున కనియె :
" నేలరోషంబు లక్ష్మీశ్వరావిరాగ !
తగదంటివర్ష్యంబు ధరణీశగణముఁ ;
దగవెఱుంగవు మహాధర్మబాహ్యుఁడవు ;
క్రూరచిత్తుండవు కుంభినిలోన ;
పెరుమెఱుంగవు నీతిదూరుఁడవు ;
హరితోడఁ బోరినయట్టివారెల్ల
[1] మరణంబులగుదురు ; మఱి కైటభారి
శరణన్నవారెల్ల జయమునొందుదురు ;
సరసిజాక్షునితోడ శత్రుత్వమేల !

1. మృతులగుదురనునర్థములో నిట్టిప్రయోగము శ్రీనాథునిరచనయందును గలదు. 'మాటనాల్కనయుండంగ మరణమయ్యె.' కాశీ. 5 అ. 154 ప.

బాలుఁడై యున్నను బ్రాహ్మణోత్తముఁడు
చాలంగఁ బూజ్యుండు జగములయందు ;
అతులవిక్రమశాలియగు మహీవిభుఁడు
నుతికిఁ బాత్రుండౌను నూతనస్త్రీల ;
ఈరెండువిధముల నెలమిఁ గృష్ణుండె
పూతయు [1] సర్వాఁ డర్ఘ్యంబునకిలను.
సచరాచరంబైన జగములకెల్లఁ
బ్రచురంబుగాఁ గర్త పద్మలోచనుఁడు.
వృద్ధులై యుండియు విశ్వంబులోన
బుద్ధులు లేనట్టి పురుషులేమిటికి !
పరమాత్ముఁ డాద్యుండు భక్తవత్సలుఁడు
. . . .
కర్తగావునఁ బూజ కడఁగిచేసితిమి.
మూర్తిత్రయాత్మకు మురవైరి భక్తిఁ
బూజించినను మహాభువనంబులెల్లఁ
బూజితంబులయగు భూరితేజమున.
బుద్ధియు మనమును బుండరీకాక్షుఁ
డిద్ధతేజుఁడు పరమేశుఁ డవ్యయుఁడు ;
చెలువొందు ప్రకృతియుఁ బరపరంజ్యోతి
జలజారి సూర్యులు జగతియు గాడ్పుఁ
బావకుండును నభోభాగంబు యముఁడు
దేవేంద్రుఁడును మునుదిక్పతితతియు
సకలభూతంబులు సచరాచరములు
వికచాబ్జనేత్రుండు వెలయుంగఁ దాన.
యిట్టిమహా [2] త్మకుఁ డిందిరాధిపుఁడు
నెట్టణంబుగ యోగినివహంబులకును

1. సర్వాంబులవనిలోపలను. 2. త్ముని యిందిరాధీశు. (మూ)

గానంగఁబడుఁగాక ; కష్టజీవులకు
నేనాఁటఁ గనఁబడు నిందిరాధిపుఁడు ?"
అని భీష్ముఁ డాడినయవసరంబునను
అనఘుఁడైనట్టి సహదేవుఁ డప్పుడు
పలికె : " శ్రీకృష్ణునిఁ బద్మలోచనునిఁ
గలుషుఁడై దూషించు కపటాత్ములను
జరణంబుఁ బెట్టెదఁ జయ్యన." ననుచు
నరుగుదెంచినఁ, జూచి యాసభ వారు
భయమందియుండిరి ; బ్రహ్మాదిసురలు
రయమున దివినుండి రాజితంబైన
పుష్పవర్షంబులు పొలుపుమీఱంగ
నిష్పత్తిఁగురిపించి నిగుడిరి ; యంతఁ
గలహాబంధుండైన ఘనుఁడు నారదుఁడు
పలుమాఱు నృత్యంబు పలుభంగి నాడె.
అంతట శిశుపాలు నాత్మసైనికుఁడు
దంతివైరిబలుండు దగు [1] సునీథుండు
కోపించి సేనలఁగూడి తానుండ,
నేపార శిశుపాలు నెల్లసైన్యముల
రవమున కప్పుడు రాజసైన్యాబ్ధి
వివిధభంగుల నందు వేగంబె కలఁగె.
అతులభయంకరంబైన యారవము
నతిచిత్రముగ విని యమనందనుండు
గాంగేయునకు భక్తిగలిగి యిట్లనియె :
" సంగరవిజయులు జగదీశులెల్ల
మొరయుచున్నారు సముద్రములట్లు ;
గరిమ నామఖము విఘ్నము నొందకుండ

1. సునాముండు. (మూ)

. . . .

అత్తఱి భీష్ముఁ డా యుధిష్ఠిరునితో :
“ నారాయణాంశుఁడు జగన్నాథుఁ డచ్యుతుండు
నాగపర్యంకమున [illegible] దాననగను
పూర్వము విష్ణువుగా నేయు నెపుడుండెనయ్యా !
మాగిమీఁద గూడిన ద్రోహుల సేనలను
ఈశిశుపాలునను నీచులంబును
నాశంబు గావించి నాఁడు కాపాడెను జనుల.
కూర్మ [illegible] మగ [illegible] స్థలములు
ప్రకాశింపఁగను వసుధలోఁ గలిగె !
[illegible] పరాక్రమశాలి యగు హరిమహత్త్వంబు
నీకుఁ గొంత తెలియఁగను తత్త్వసారముగ.”
అని భీష్ముఁ డాడిన, నాగ్రహంబునను
మును శిశుపాలుండు మొనసి యిట్లనియె :

శిశుపాలుఁడు శ్రీకృష్ణు నధిక్షేపించుట

“ నీముసలివెఱ్ఱియు నీపాండవులును
దామోదరునిఁ బరతత్త్వమటంచు
భ్రామికంబులయందుఁ బలుకుచున్నారు ;
భూమిలో నెవ్వరుఁ బూజింపఁదగని ;
నిన్ను ధర్మజుఁడు మన్నింపుచున్నాఁడు ;
చెన్నలరఁగ యుధిష్ఠిరుఁడును నీవు
నోడగట్టినదూఁట మొగపున నిగులఁ
గూడియున్నారు దిక్కులు సంచలింప.
కృష్ణుఁ జేపట్టి కిల్బిషంబునను
[1] నైష్ఠికంబున నొందినాఁడవు నీవు.

1. ‘ ఛాందస ’ మను వ్యావహారిక పదానుసరణముగా నైష్ఠికత్వమను నర్థములో నీయపశబ్దమును బ్రయోగించియుండును.

అవని నీయట్టి దురాత్ముఁడు గలఁడె!
విసరింపు మున్ను గోవిందునిచేఁత;
[1] పూతకిఁజంపి యాపూజ్యశకటుసు
రీతిభేధించి గిరిన్ గేలనెత్తి,
వృషభంబువధియించి విగ్రహంబునను
విషచిత్తుఁడైన గోవిందునిపేరు
పొగడ నీకొకజివ్వ పొందుగా ; దదియుఁ
బగిలి వ్రక్కలునూఱు పరఁగునుగాక.
అతివల, గోసమూహంబు, బ్రాహ్మణుల,
నతులితాన్నములిడినట్టివారలను,
విశ్వసించినవారి వేగఁద్రుంచినను
విశ్వధారుణియందు వే పాపమంద్రు ;
వసజనేత్రుండు గోవధయు స్త్రీవధయుఁ
జెనసిచేసెను భూప్రసిద్ధంబుగాను ;
అట్టిగోవిందున కర్ఘ్యంబు నీవు
గట్టిగా నిప్పించి ఘనతనుండితివి.
అడియునుగాక, పరాంగననాక
కదిసి యంబికయనుకన్యకామణిని
నీవుదెచ్చుటెఱింగి నీసహోదరుఁడు
శ్రీవిలాసుండు విచిత్రవీర్యుండు
ధర్మజ్ఞుఁడై దానిఁ దగవిడ్చిపుచ్చె.
దుర్మదాంధుండవు దురితదేహుఁడవు
జననిందితుండవు సంతానహీనుఁ
డన నున్న నినునమ్మ నగునె లోకులకు!

1. ‘పూతకింజంపిన పూజ్యసంఘముల–రీతిభేదించి గిరికేలనెత్తి’. అని యీపాదము లిట అనన్వితములుగా మూలమునఁగలవు. “పూతనాఘాతంబు చేతనేతరమైన...” అనుపద్యము పైరచనకాధారమైయుండును. చూ.నన్నయ.భా.సభా. 2 ఆ. 41. ప.

తలపోయ మును సముద్రంబుతీరమున
నివసించుఁ బుగ నొక్క వృద్ధహంసంబు
క్రమము దప్పక ధర్మకథలు చెప్పుచును,
క్రమము దప్పఁ యట్టి ఖగములనెల్ల
శిక్షింపుచును ధర్మశీలుఁడై ప్రాణి
రక్షకుండై విహారము సేయుచుండు;
విహగంబులును దాని విశ్వాసమంది
సహజపాథోరాశి జలచరంబులగు
పక్షుల మాధుర్యభక్ష్య భోజ్యముల
దక్షతఁ దెచ్చి నిత్యముఁ బెట్టుచుండె
తమయండ షండముల్ దత్సమీపమున
నమర నిక్షేపించి యతిదూరమరుగ,
నా సమయంబున నాహంసరాజు
గ్రాసంబుగా సర్వఖగకులాండములు
భక్షించియుండినఁ, బఱతెంచి యొక్క
పక్షి వీక్షించి తప్పక పక్షితతికి
వృత్తాంతమంతయు వేగఁ జెప్పినను,
చిత్తంబులందును చింతించి వగచి
యామువిహంసను నడగించె నవుడు.
భీమవిక్రమమునఁ బేర్చి మిక్కిలిని
ధర్మచిత్తుండవై ధర్మసత్కథలు
కూర్మిఁ బాండవులకుఁ గురుకుమారులకుఁ
దెలుపుచుఁ గలహంస వృత్తి నొనర్చెదవు.
బలియురఁ బెక్కండ్రఁ బద్మలోచనుఁడు
దండించె నని సంస్తుతం బొనర్చెదవు;
పుండరీకాక్షుని భూరిబలంబు
నే నెఱుంగనిదియే నిఖిలంబునందు!
మానుషంబునఁ బొంగు మాగధునకును

విఱుగఁడే పదిమార్లు విక్రమంబెడలి!
మెఱసి జరాసంధు మేటిసాహసుని
భీమార్జునులఁ దోడువెట్టుక పోయి
భూమీసురాకృతిఁ బొంగణఁగించె;
నిది విక్రమంబె మహీమండలమున!
మదదైత్యహరు నేల మాటిమాటికిని
బొగడుచున్నాఁడవు [1] బూతుచందమున!
పొగడక నీకును బొద్దు [2] పోదేని
సుగుణాకరులు రణశూరులైనట్టి
జగదీశ్వరులు కర్ణశల్యులాదిగను
యోధులఁ బొగడు మత్యున్నతితోడ.
సాధునిందయు నన్యజనకీర్తనంబుఁ
జేయరు గాంగేయ, సృష్టినుత్తములు
ఏయెడ నని మునులెంతయు ననిరి."
అనుచును దుర్భాషలాడుట చూచి
యనిలతనూభవుండలిగి రౌద్రమునఁ
బ్రళయకాలమునాఁటి ఫాలాక్షుపగిదిఁ
గలనను శిశుపాలు ఖండింపఁజూడ,
భీముని వారించి భీష్ముఁడిట్లనియె :

శిశుపాలుని జన్మవృత్తాంతము

" ఈదురాత్ముండు మహీస్థలిఁ దొల్లి
చేదివంశమునఁ బ్రసిద్ధుఁడైనట్టి
యాదవఘోషున కాసాత్వతికిని
బుట్టెను ఘనచతుర్భుజములతోడ,
నట్టనంబుగ ఫాలనేత్రంబుతోడ,

1. పూత. 2. పోదందు. (మా)

బంధుర దైతేయభావంబుతోడ;
సంధిల్లుటయుఁ, జూచి జననియు గురుఁడు
నరుదంది భయమంది యట్లున్నఁ, జూచి
వరుస నక్కడ నభోవాణి యిట్లనియె:
'నారులు వీనినిజంప నోపరెవ్వరును;
దొరయంగ వీనినెత్తుకయుండువేళ
నెవ్వరిచేత నీయెక్కుడుకన్ను
నివ్వాశాలభుజంబు లివి రెండు నణఁగు,
నతనిచే శిశుపాలుఁడణఁగు గ్రక్కునను
జతురంబుగా;' నని సర్వంబుఁ దెలిపె.
అదినిమిత్తంబుగా నాకుమారకుని
వదలక చూడంగవచ్చువారలకు:
'బాలుండువీఁడె నాపట్టి; ముద్దాడుఁ
డోలిమై.' నన వార లాదవినప్రీతి
నెత్తుక ముద్దాడి యింపుసొంపలర
బత్తితోఁ జేతికి ఫలములనొసగి
వారి [1] యూరికిఁజన, వసుధ నీవార్త
బోరనవిని యదుపుంగవులైన
భీమవిక్రములు గంభీరనాయకులు
రామకృష్ణులు నిందురవితేజు లపుడు
అమరంగ జయశీలు నాశిశుపాలు
సుముఖులై వేడుకఁజూడంగఁ గోరి
పోయిరి బుధబంధుపుంజంబుతోడ.
ఆయెడఁ దన మేనయత్త సాత్వతియు
బాలకుండగు శిశుపాలునిఁదెచ్చి
చాలంగ సంతోషజనితయై యపుడు

1. వారికి. (మూ)

బలభద్రుకిచ్చినఁ, బరఁగంగ సత్యఁడు
జలజాక్షుచేతికిఁ జయ్యన నిడిన,
శిశుపాలు మిక్కిలిచేతులుఁగన్న
దిశయొఱుంగక పోయెఁ దెల్లమిగాను.
దానిఁదలంచి సాత్వతి యశరీర
మానితవాక్యంబు మదిలోన నెఱిఁగి,
హరిచేత శిశుపాలుఁ డణఁగు గ్రక్కునను
బరమార్థమని నైలభ ద్వేషికనియె :
'మకరాంకజనక, నీమఱఁదిని వీనిఁ
బ్రకటితబలు శిశుపాలునివలన
నూఱుతప్పులుగావు నూతనంబుగను ;
మాఱుమాటాడక మన్నించు నన్ను.'
అని వానిజనని పద్మాక్షుఁ బ్రార్థింప,
వనజనేత్రుండును వరమిచ్చెఁ ; గాన
నపరాధములునూఱు నటు సింహుదనుక
నుపమ యూరకయుండుటుచితంబు మనకు.
కనకాంబరునిచేతఁగాని యీదుష్టు
మనచేత నాజిలో మరణంబుగాఁడు.
ఇతరమానవులు నన్నెగ్గులాడినను
హతముసేయుదు మదీయాస్త్రములందు."
అనెడుభీష్మునిమాట లాలించి, భీము
మునుపుగై కొనక, యమ్మురవైరికనియె :
"అవమాన్యుఁడగు నిన్ను నాస్థానమునను
అవిరళమతి మాన్యుఁడని పాండుసుతులు
గాంగేయుఁడును నిష్ఠ గడఁగిపూజించి ;
రాంగిక మెఱుఁగక యధికదుర్బుద్ధి,
నీవునుగై కొంటి నెఱయఁగాఁ బూజ ;
యీవసుమతి నీకు నిటు చెల్లునోటు !

నాతోడ వడిఁ బ్రథనము సేయు నిలిచి
యీతఁడె." యనుచును నెగ్గులు పలుకు
శిశుపాలుఁ గనుఁగొని శ్రీకృష్ణుఁ డనియె
విశదోక్తులను మహీవిభులు వినంగ :
"అమరఁ బ్రాగ్జ్యోతిషంబను పురంబునకుఁ
బ్రముదితంబుగ వచ్చి భగదత్తుతోడఁ
బోరాడ నీచేదిభూపతి పోయి
ద్వారకానగరంబు దగ్ధంబు చేసెఁ
గ్రూరుఁడై యన్యాయ [1] కులశీలుఁ జేర్చి ;
భూరివిక్రములగు భోజరాజాది
ధారుణీశులు [2] రైవతకగంబునందుఁ
జారుతరంబగు స్మరపరవశతఁ
బొలఁతులతోఁ గూడి భోగింపుచుండఁ
దెలిసి వారలను వధించె నీకతము ;
దేవాభుఁ డగు వసుదేవుండు సేయు
పావన హయమేధ పటుమఖంబునకు
నర్పితంబైనట్టి హయమును గొనియెఁ ;
జేర్చి యామఖముకుఁ జేసిన విఘ్నంబు
చేసె వీఁడతిపాపశీలుఁడై పూని ;
భాసురమతియైన బభ్రుని భార్యఁ
దనకు భార్యను జేసె దర్పంబుతోడ ;
ననురక్తి మామేనయత్త తాఁబలుకు
మాటకునై నూఱుమాఱులు వీని
మాటలకోర్చితి మఱి వీనిఁ ద్రుంతు."
ననుటయు శిశుపాలుఁ డబ్జాక్షుకనియె :
"నానరంగ నీకూర్మియును నీదుపలుకు

---

1. కులశత. 2. రైవతానగంబునను. (మూ)

నాకడియేటికి నయమార్గదూర !
నాకునిచ్చినయట్టి నళినలోచనను
నీవుపగించితి నఖిలంబు నెఱుఁగఁ ;
గావున మఱి సిగ్గుగలదె నీకెందు ? ”
ననుచు దుర్భాషల నాడుచునుండ
విని కృష్ణుఁడప్పుడు వేగఁ గోపించి
తలఁచినంతటిలోనఁ దద్దయు వచ్చెఁ
గలితనిర్వక్ర విక్రమము చక్రమును.

శి శు పా ల వ ధ

అది శతకోటిబాలార్కప్రకాశ
విదితమై శతకోటివిస్ఫూర్తియగుచు
వచ్చినఁ, జక్రంబు వాసుదేవుండు
చెచ్చెఱ నుగ్రుఁడై చేతసంధింపఁ
గులగిరులూటాడెఁ ; గూర్మమల్లాడె ;
జలధులుగలఁగె ; నాశాచక్రమగలె ;
రవితప్పఁదిరిగెఁ ; దారకములు దుల్లె ;
దివికంపమందెను ; దేవేంద్రుఁడడలె ;
నుడుగక యొకమ్రోఁత యూఁటక మ్రోసె ;
నడరి రసాతలంబద్భుతంబందె ;
బ్రహ్మాండములు భయభ్రాంతివహించె ;
బ్రహ్మాది సన్మునిప్రణుతాంఘ్రుఁడైన
హరి యట్టివేళ మహారౌద్రమునను
బిరబిరమని త్రిప్పి బిట్టువ్రేయుటయు,
గురుతర నిర్ఘాత ఘోషంబుతోడఁ
బరిపూర్ణ విలయోగ్ర పావకశిఖలు
భూమండలమున నభోమండలమున
భీమమై పర్వంగ బెట్టునవచ్చి

చేదిభూమిభు శిరశ్ఛేదంబు చేసి ;
నాఁడటు నారాయణుని శేఖరము
ఘనకోశంబుచేఁ బద్దెగొండ్రు చెలంగ నమున
నిలువరించెఁబెడి గర్వమెంతయుఁ ద్రొగగ
జగతీతలేశులు సంచలింపంగఁ
దగ శిశుపాలుని తేజువు నున్న
తేజంబు వెడలి నడి దిశలెల్ల వెలుఁగ
రాజకోటులు చూడ రాజార్జునయును
దేహంబుసొచ్చె సందేహంబులేక.
యాహాపు నమ్యోడు సుర్వీశులనిరి :
“ జయపుండరీకాక్ష, జయచక్రపాణి,
జయరమాధీశ్వర, జయహృషీకేశ,
ఖగరాజగమన, రాక్షసరాజదమన,
నగరాజహస్త, పన్నగరాజశయన,
రక్షించు సర్వేశ, రాజీవనాభ,
యీక్షింగా మముఁ గృప నిభరాజవరద !”
అనుచు సన్నుతిచేసి యందఱు మ్రొక్కి
మనమున సంతోషమగ్నులై యంత
ననురక్తి రాజసూయాధ్వరంబొప్ప
ఘనత సంపూర్ణంబుగా నొనరించి
యాధర్మనందను నధికపుణ్యాత్ము
నాఘాగ్రవర్యు నత్యుత్తమోత్తమునిఁ
గని మోదమునుబొంది కమలాక్షుఁడాది
యనిమిషావళి గొనియాడిరి ; మఱియుఁ
గురువీరులెల్లఁ జేరిరి వేర్వేఱ.
వరుసతో నంత నైశ్వర్యుఁడై యున్న
ధర్మజుకడకు భూధవులేఁగుదెంచి
యర్మిలి సద్భక్తి నప్పుడిట్లనిరి :

“ సకలరాజన్యవంశములలో నెల్లఁ
బ్రకటమై యొప్పె నీ భరతవంశంబు ;
రంజిల్లఁజేసితి రాజసూయంబు ;
మంజులవాక్య, నీమహనీయకృపను
ఇలఁ గృతార్థులమైతి ; మేము భూములకు
నేమింబోనొద. ” మన్న నెఱిఁగి ధర్మజుఁడు
ఆనతియొసఁగింప, నపుడు భీముండు
ననిచె భీష్ముని ధృతరాష్ట్రు ; నర్జునుఁడు
ననిచెను యజ్ఞసేనాదుల ; సుబలు
వెనువెంటనరిగి వావిరి భక్తిననిచె
నకులుండు ; కృపు ద్రోణు నయభక్తిఁ బంచె
నకలంకమూర్తి సహదేవుఁడంతఁ ;
బరగ విరాటుని భగదత్తుఁబనిచె
సరసచిత్తమున ధృష్టద్యుమ్నుఁడపుడు ;
పార్వతేయుల మహీపతులను ననిపె
సర్వసామ్ములునిచ్చి సౌభద్రుఁడెలమి ;
ధరణీసురులఁబంచెఁ దమగృహంబులకుఁ
గరుణవాటిల్లంగ గౌఁగిళ్లఁజేర్చి ;
పాండునందనులను బద్మలోచనుఁడు
నిండువేడుకల మన్నించి యిట్లనియె :
“ సకలభూతములు పర్జన్యునిఁ బక్షి
నికరంబు [1] ఫలధారుణీజంబు నెపుడు
భజియించుకైవడి బంధువులెల్ల
భజియింపుదురు నిన్ను భక్తియుక్తముగ. ”
అనిన శ్రీకృష్ణున కనియె ధర్మజుఁడు :
“ అనఘాత్మ, నీకృపయందు నామఖము

1. లోధారుణీజంబునందు (మూ) చూ. నన్నయ. సభా. ద్వి. ఆ. 79 ప.

సఫలమైయుండును జగమెల్ల నెఱుఁగ ;
సభికసంస్తుతుఁ నేఁజతురుండనైతి ; (?)
ద్వారకానగరీపురిస్థలినుండి నీవు
దూరంబుగానుండఁ దోఁచు నామదికి ;
శుభములుగలఁచు నెచ్చోటను నాకు ;
నిభరాజవరద, నిన్నుంజయుఁ బాసి
నిమషమాత్రంబును నిలువనోపుదుము
క్రమముతో." ననవుడు పంకజనాభుండు
నాధర్మనందను నట్లూఱడించి
సాధులు నుతియింప సంతోషమునను
అనిలవేగములైన హయములపూను
కనకరథంబెక్కి కదలిపోవుటయు,
ధర్మతనూజుండు తమ్ములుఁ దానుఁ
బేర్మిఁ గృష్ణునిసంపి పెరిమ నేలించి
యుండంగ, మేటిసుయోధనుండంత

మయసభాసందర్శనమున దుర్యోధనుఁడు లజ్జితుఁడగుట

దండితో శకునియుఁ దానును గూడి
సమధికంబైన యాసభఁ జూచువేడ్కఁ
గోమరొప్ప నక్కడ కొన్ని దినములు
నిలిచి యాసభరమణీయతఁ జూచి,
లలిత నిరంతరాలంకారమహిమఁ
దేజంబుతోఁ దప్పి దేశంబునందు
రాజితంబైన ద్వారమున నెయ్యమున [1]
....
....

1. గ్రంథపాతమైయుండును. చూ. నన్నయ. భా.

నీలరశ్మిచ్ఛటాసిచయంబుపర్వ,
నాలోనసని జలంబని సంశయించి
రమణీయ దివ్యాంబరమ్ములెత్తియును
క్రమమున నెగఁద్రోసి కడురభసమునఁ
జొచ్చిన, నది నీలశోభితమణుల
నచ్చుగాఁ జూపట్టునాస్థలంబయ్యె.
అటుమీఁద నేఁగంగ నంబుజాకరము
పటుతరంబుగఁ జూచి బహునీలరుచుల
మణితలంబనుచుఁ గ్రమ్మనఁ జొచ్చుటయును,
బ్రణుతికెక్కిన భవ్యాంబరములు
తడిసినఁ గమ్మఱ తడయకే తేర
నడరి పాండుకుమారులయ్యెడ నగిన,
ధర్మంబుదలపోసి ధర్మనందనుఁడు
కూర్మి రెట్టింప నాకురుమహీపతికి
దివ్యవస్త్రములును దివ్యగంధములు
దివ్యభూషణములుఁ దెలిఁగొప్పఁ బనిచె
ననిలసూనునిచేత నానందమునను ;
బనిచినఁ గురుమహీపతియును గట్టి
చాలంగ ధర్మజసభఁ జూచి లజ్జ
నోలి పాండవులను నొగివీడుకొనుచు
నిజపురంబునకును నేర్పునవచ్చె,
భజనలేకతలంచి బహుభంగి వగచి
రాజచంద్రుఁడు ధర్మరాజశేఖరుని
రాజసూయమహాధ్వరంబు మానవుల
నయనోత్పలముల కానందమై యొప్ప
నియమింపఁగాఁ దన నేత్రంబులకును
బావకనిచయమై పరఁగుచునుండె.
భావింపఁగాఁ దగు పసిఁడిగాచినను

గందినకై వడి కౌరవేశ్వరుఁడు
కుంది మనోవ్యథఁ గొసగి ఖిన్న
దేహుఁడై యుండె ధాత్రీరాజ్యభార
మోహంబుదక్కి యిమ్ముల సుహృజ్జనుల-
తోడ మాటాడక తుది రహస్యముగ
నోడక యుండె యధోచితంబుగను.
వేదనఁ బొరలుచు విముఖుఁడై యున్న
యాదుర్యోధను నప్పుడు చూచి
శకుని యిట్లనియె నాశ్చర్యంబుతోడ :

దుర్యోధను దురాలోచన

"వికలుండవై రోషవేషంబునొంది
యేల నాతోడ నీ [1] పిన్నిన్నినాళ్ల-
వోలెను బలుకవు భూమీశతిలక !
ఇంతచింతింపంగ నేటికినీకు ?
నెంతటికార్య మిట్లెఱిఁగింపవలయు.
నేనుండఁగా నీకు నేటికిఁ దలఁక !
గానఁగఁబడు నెంతకార్యంబుదీర్తు ;
వ్యాకులపడకుండు వసుధేశతిలక !
లోకంబులో నృపలోకసంసేవ్య ! "
అనిన సుయోధనుం డాశకునితోడ
వినుపింపఁబూని వివేకంబుతోడ :
"నీవునుజూచితి నేనుఁజూచితిని
భూవలయంబున బురణించిచూడ
నీయుగంబునఁగల్గ దీసభమహిమ
శ్రీయుతంబై భూప్రసిద్ధమైయొప్పె.

1. పెన్నునినాళ్ల. (మూ)

అతిమనోహరమైన యాసభయందు
నతులితభద్రసింహాసనాసీనుఁ
డంతకతనయుఁ డత్యంతసంపన్నుఁ
డెంతపుణ్యంబు చానిలఁ జేసెనొకో!
సకలభూపతులు నసంఖ్యంబులైన
ప్రకటితార్థములు దప్పక తెచ్చిపెట్టి
కొలుచుచునుండిరి కొంకక కదిసి;
బలవంతులై ప్రతాపమున శోభిల్లి
భూసురోత్తములకు భూరిదానములు
చేసి దిగ్విజయలక్ష్మీసమగ్రమున
నున్నారు రాజులై యుర్విఁ దేలుచును
సన్నాహమునఁ బాండుజగదీశసుతులు.
వారికెవ్వరుసాటి వసుధీశకోటి;
వారికి వరదుఁడై వాసుదేవుండు
హితమాచరింపుచు నెల్లకాలంబుఁ
జతురత్వమునయందు; శౌర్యంబునందుఁ
జేదిభూపతి శిరశ్ఛేదంబుఁ జేసె
మేదినీనాథులుమిక్కిలి బెగడ;
యాదవోత్తముఁ గృష్ణు నందఱుఁజూచి
భేదింపఁగాలేక పెంపుతోడుతను
బొగడుచునుండిరి భుజశక్తిదఱిగి;
తెగువతోఁ బాండుధాత్రీనాథసుతుల
సంపదలెల్ల నీక్షణములోపలను
సొంపుతోఁగొనుబుద్ధి చొనుపంగవలయు."
ననుకురురాజు భవ్యాలాపములను
మనమునఁ దలపోసి మామయిట్లనియె:
"మీతండ్రి ధృతరాష్ట్ర మేదినీశ్వరుని
నీతివిచారించి నెఱయఁ గావింపు."

పిదప శకునియును వేగ సూనుసుయోధనుఁ
గొనిపోయి ధృతరాష్ట్రకురుకులేశ్వరుని
సన్నిధిఁ జొనిపి నిశ్చలప్రవృత్తిఁ బలికె :
“ నెన్నికకెక్కిన యీసుయోధనుఁడు
నీకుమారుఁడు భూరమణీనాథుఁ డాత్మ
వైకల్యమునను వివర్ణమై యుండెఁ
బొందియున్నాఁడు వెంపున విచారింపు
ముచితంబుగా.” యన్న నాధృతరాష్ట్ర
ధరణీశుఁ డాసుయోధనుశరీరంబు
పరికించినిమిరి తత్పరబుద్ధిఁబలికె :
“ శాశ్వతైశ్వర్యంబు సకలాత్ములను
విశ్వంబులోపల వెలయుంగఁగలవు ;
అనుజులు మిత్రులు నఖిలబాంధవులు
ననుకూలురై యుందు రనిశంబునీకు ;
నింద్రునికంటెను నెక్కుడై నట్టి
సాంద్రభోగము నీకుఁ జాలంగఁగలదు ;
సకలభూపతులును సతతంబు భక్తి
ప్రకటంబుగాఁగ నీపంపు సేయుదురు.
ఏమితక్కువనీకు నెల్లసౌఖ్యముల !
నీమేనుడస్సినవిర్ణయం బేమి ?
నిజదేహకాంతులు నీకేలదఱిగె ?
. . . .
[1] పరసత్వమున నీవు సకలసామ్రాజ్య
పరభారకముదప్పి పరఁగియుండితివి.”
అనవుడు ధృతరాష్ట్రకాతఁడిట్లనియె :

1. ‘సకలధరణిరాజ్య భోగసుఖపరాఙ్ముఖత్వముఁ బొందనేల.’ అని నన్నయ. సభా. ద్వి. ఆ. 102. ప. నన్నయభారతమునను కరించియు, నీరసిల్లఁజేసిన రచనాభాగము లిట్టివింకను గలవు.

పాండవాభ్యుదయమునకు దుర్యోధనుఁ డసూయపడుట

" జననాథ, పాండుపుత్త్రాత్మజేశ్వరుల
భాగ్యభోగంబులు పర్జన్యుకంటె
సౌభాగ్యమైయున్నవి యున్నతంబగుచు ;
సకలదిక్కుల వారిసత్ప్రతాపములు
వికటమై చూపట్టి వెలసెను పేర్మి ;
నరుఁడు విక్రమశాలి నయగుణోన్నతుఁడు
పరరాజ్యవిజయుండు బలసమగ్రుండు
కామరూప్య నుత్తరకురుభూములాది
యమరదేశములెల్ల నర్థి సాధించె ;
శక్రుండు ద్రుపదరాజన్యశేఖరుఁడు
చక్రధరుండును జగతిలోఁ దక్కఁ
దక్కినరాజులందఱుఁ బాండవులకు
మ్రొక్కి యప్పనము లిమ్ములఁ బెట్టువారె ;
కాసి, కొల్వని వారిఁగానము జగతిఁ
గానన శైలసంఘ ద్వీపములను.
వనధివేష్టిత చక్రవాళమధ్యంబు
ననురక్తితో నేలె నఖిలంబుఁ బొగడ.
నేనొకరాజనా యీమహీస్థలికి !
దీనిఁజూడఁగఁజాల ; దిక్కులెఱుంగ
ధర్మనందనుఁడు రత్నపరిగ్రహంబు
పేర్మిసేయఁగ నన్ను బెద్దయుఁ బనిచె.
నేనునుజూచితి నెనగ నమ్మణుల
భూనాథ, యేజగంబులఁగాన నెందు.
యజ్ఞదీక్షితుఁడైన యమనందనునకు
విజ్ఞానవంతులు విశ్వభూవిభులు

కాంభోజపతులు నుత్కటరథంబులును
జృంభితహయములు సింధురావళులుఁ
దెచ్చియిచ్చిరి మహాతేజంబుతోడ ;
మెచ్చి శ్రీకృష్ణుండు మొలఁకువతోడఁ
దరుణార్కరుచులు రథవ్రాతములును
మరకతరత్నములు బంధురరత్నములును
పదునాల్గు వేలు సింధురగజేంద్రములు
మోదముతోఁ బాండవముఖ్యులకొసగె.
నవరత్నములు సువర్ణములు గంధములు
వివిధాంబరంబులు వేడ్కతోడుతను
గేరళ సింహళ కేకయ చోళ
శూరసేన సుపాండ్య శోభితనృపులు
ధర్మరాజునకు మోదమ్ముతోడుతను
అర్మిలినిచ్చిరి యధికలక్ష్ములను ;
నరుఁడు నాద్యుండైన నారాయణుండు
నిరువురు సుఖగోష్ఠి నేకతంబునను
వర్తింపుదురు మహావైభవంబునను ;
మూర్తితో ధర్మజామూర్ధాభిషిక్త
కాపిరాటుండు పరాక్రమోన్నతుఁడు
వేవేగమున రెండు వేలదంతులను,
వేడుక ద్రుపదుఁడు వెయ్యేనుఁగులను,
జూడనొప్పిన తనుసురుచిరాశ్వములఁ
బదునాల్గు వేలనుబటువిలాసినులఁ
బదివేలదాసులఁ బసనిచ్చిరపుడు.
గాంధార కేకయ కాంభోజ మద్ర
బంధురకాశ్మీర బహ్లికులాత
కురు మరు మాళవ కుంతల మగధ
కరహాట వంగాంగ కాళింగ నృపులు

భగదత్తుఁడాదిగాఁ బార్థివోత్తములు
నగణిత గోమహిషాశ్వటంకములను
అజముల రథముల సంబరంబులను
నిజభూషణంబుల సింహాసనఁ
దెచ్చియిచ్చిరి యాయుధిష్ఠిరునకును.
అచ్చుగా మఱియును నపరిమితంబు
రత్నకాంచనముల రాజీవముఖుఁ
రత్నసాను ధరాధరశ్రేష్ఠ తుహిన
గిరి మందరాచలక్షితితలేశ్వరులు
కిరు కుసుమాసవ కోమలపాత్ర
దివ్యౌషధంబులు దివ్యాంబరములు
[1] దివ్యేంద్రనీల సుస్థిరచంద్రకీర
మరకతవర్ణసమానితహారులు,
వరమౌక్తికచ్ఛత్ర వర్ణితతల్ప
చామర దివ్యాస్త్ర సముదయంబులును,
గోమలంబగుపట్టు గొల్లెనగములు
నిచ్చిరి ధర్మజు కింపుసొంపారఁ ;
దెచ్చిరి గంధర్వచిత్రరథుండుఁ
దుంబురుండునుగూడి దొరసి నూతేసి
కంబువర్ణములైన గంధర్వహారుల
మహిమతోనొసగిరి మహనీయముగను ;
బహుభంగి నందుకై పరఁగఁజిక్కితిని.
ఒకలక్షభూసురు లొగి భుజియింప
సకలయత్నములందు శంఖంబుమ్రోయుఁ
దనకుఁదాన సముంచితంబుగానెపుడు ;
మునుమీఁడి యాగంబు ముగియునన్నాళ్లు

---

1. దివ్యపీతేంద్ర సుస్థిర చంద్రకీర్ణ–మరకతవస్త్ర సమానితహారులు. (మూ) 'ఇంద్ర నీల...పీత చంద్ర...కీరవర్ణతురంగంబులను.' అని. నన్నయ. సభా. ద్వి. ఆ. 113 గ.

నుడుగక వ్రాసెఁ బెంపొదవి శంఖంబు.
అడరి జన్మము చూడ నరుదెంచినట్టి
సర్వభూములమహీశ్వరుల భూసురుల
దుర్వారవైశ్య శూద్రుల నాప్తజనులఁ
బ్రాణబంధువులను బ్రాణిసంఘముల
క్షోణిపైఁ బేదల సుజనుల నరసి
ప్రతిదివసంబును భాసురాన్నములు
చతురత్వమునఁ బెట్టి సంతోషమునను
అర్ధరాత్రంబున నన్నంబు గొనును
అర్ధేందుధరుకృప నా ద్రౌపదియును.
అధికుఁడా ధర్మజు నధ్వరంబునను
అధమాధముం డను నధికపూజ్యతను
బొందుఁ; [1] గాన ప్రియంబును బొందఁ డెందు.
ముందు హరిశ్చంద్రు మూర్ధాభిషిక్తుఁ
డరుదుగా రాజసూయాధ్వరంబొప్ప
సరవిఁ జేసెను; గాని, చర్చించి చూడ
ధర్మనందనుమహాధ్వరముతో నదియుఁ
జేర్మితో సరిగాదు పృథివిఁ దర్కింప.
ఆయాగదీక్షితుండై ధర్మసుతుఁడు
పాయక ధారుణీపతులు భూసురులుఁ
[2] దిరుగువాటి భజింప దిక్పతిశ్రేణి
వరుసఁ గొల్వఁగనున్న వాసవుఁ బోలె.
ధర్మనందనుఁడు మోదముఁ బొందియుండ,
ధర్మమూర్తులు మునీంద్రసమూహంబుఁ
గొనియాడ, ధౌమ్యుఁడు గోచరతీర్థ
ఘనజలంబులను యోగ్యంబుగాఁ బూని

1. కాని+అప్రియము. 2. తిరుగ. (మూ)

యభిషేక మొనరించె నతివిచిత్రముగఁ.
బ్రభ నభిషిక్తుఁడై పరఁగినయట్టి
సత్యసంధుఁడు ధర్మజమహీశునకును
సాత్యకి మౌక్తికచ్ఛత్రంబుపట్టె,
భీముండుఁ బార్థుండుఁ బ్రేమంబుతోడఁ
జామరంబులు విశేషంబుగా నిడిరి ;
కమలనాభుండును గవలును ద్రుపదు
కొమరుండు వేర్వేఱ కుసలయేశ్వరుల
మ్రొక్కింపుచుండిరి మోదంబునందు ;
దిక్కులరాజులుఁ దెఱఁగొప్ప నేను
జిన్నఁబోయున్నను చేష్టలెఱింగి
వెన్నుండు పాండుభూవిభుతనూజులును
ద్రౌపది సాత్యకి దగుసంతసమునఁ
జూపట్టియుండి ; రచ్చో యుధిష్ఠిరుఁడు
నెనయంగ నెనుబదియెనిమిదివేలు
ఘనమహీసురులకుఁ గల్యాణ మొప్పఁ
జేసి, ప్రత్యేకంబు చెలఁగి ముప్పండ్రు
దాసుల వేర్వేఱ తడయక యిచ్చి,
పదివేలు వేదవిప్రవ్రాతములను
బదవికెక్కిన హేమపాత్రంబులందు
భుజియింపఁగాఁ జేసి, భూషణవ్రజము
నిజవస్త్రములు గంధనివహంబు నొసఁగి
[1] మన్నించియుండును మహానీయరుచుల.
కన్నంగ నాజన్మమేమిఫలంబు !
పాండునందనుల సంపదలుచూడంగ
మండలంబుననోర్వమఱి." యనుటయును
శకునియిట్లనియె నిశ్చలవృత్తితోడ :
" సకలంకమగుచున్న యయ్యక్షవిద్య

1. మన్నింపుచుండును. (మా)

నేర్పరిసగుణాను నిఖిలంబునాఁగ ;
దర్పంబులణఁతో దుర్యోధనుఁడు పాండవులఁ
దూఱొనియాడ నాతో నొసఁగూర్పు ;
శోకింపకుండుమను సుఖక్షేమములఁ
జాలంగ. ” నని యాడు శకునివాక్యమ్ము
లాలించి కురుపతి పొంగుచునుండి,
చతురత ధృతరాష్ట్రుచరణాబ్జములకు
నతిభక్తితో మ్రొక్కి యాపుడిట్లనియె :
“ జననాథ శేఖర, శకునిమాటలకు
ననుకూలమైయుండ ననిశంబువలయు ;
శకునియు నను సర్వసామ్రాజ్యమునకుఁ
బ్రకటితకర్తగాఁ బరఁగంగఁ జేయు ;
నాడఁబడు మతనికార్యోక్తుల. ” కనినఁ
గడువిచారముచేసి గౌరవంబునను
బలికెను గురుమహీపాలచంద్రుండు :
“ కులగిరిస్థైర్యుండు గుణసముద్రుండు
విదురుండు సత్కళావిదుఁ డుత్తముండు
సదమలచరితుండు శాస్త్రార్థవేది
నీతిమార్గంబున నిర్జరగురుని
బ్రాఁతిగేల్వఁగఁజాలు భావంబువాఁడు
సమచిత్తుఁ డుభయపక్షములవారికిని
క్రమమొప్ప నతనితోఁ గడువిచారించి
చేయుదమీపని సిద్ధంబుగాను ;
పాయక భీష్మునిబాహాబలమున
విదురునిమతమున విశ్రుతంబుగను
వదలక మనమహీవలయంబునిలిచె. ”
ననవుడు ధృతరాష్ట్రు కాసుయోధనుఁడు
మనమునదుఃఖించి మఱియునిట్లనియె :

" పాండుపుత్త్రులయినఁ బొత్తుగాఁ గలిగి
యుండుమనువిదురుండు యుక్తంబుగాను ;
అతఁడేల శకునికార్యములకు లీల
క్షితిలోన నొడఁబడుఁ జింతించిచూడ ?
నుర్వీశ, యిందులకొడఁబడ నేని,
సర్వభక్షకుఁ జేతఁ జత్తునిక్కముగను ;
విదురుండు నీవును వేడ్కనుండుండు
హృదయంబులుప్పొంగి యెల్లకాలంబు. "
అని యడలుగ మాటలాడినఁ జూచి
మనుజేశ్వరుండు కుమారునకనియె :
" నీకు విచారింప నెఱయంగ వలదు
చేకొని యొకరీతి చేసెదనింక ;
శిల్పకాచార్యులఁ జెలఁగి రప్పించి
కల్పింతు నొకసభ గౌరవంబునను."
అని ధృతరాష్ట్రుండు నాక్షణంబునను
అనఘాత్ములను శిల్పకాచార్యవరుల
రప్పించి, హాటకరత్నహర్మ్యముల
నొప్పుగాఁ దెప్పించి యొగి నెరచిత్ర
సన్మణిద్వారదేశములు నిర్మించి
సమ్మోదమున నుండు సమయంబునందు,
ధృతరాష్ట్రుఁడొకనాఁడు తెల్లమిగాను
మతిమంతు విదురుఁ బ్రమ్మనఁ బిలిపించి
యేకాంతమున భక్తి నెల్లను బలికి,
కైకొని శకునియుఁ గౌరవేశ్వరుఁడు
పలికినపలుకులు పరఁగఁ జెప్పినను,
కలఁగి వే వివశుఁడై కడువడిఁ దెలిసి

తగఁ [1]గలిద్వారసందర్భంబునగుట
జగడంబు జూదంబు సత్ప్రజాక్షయముఁ
గాఁగలవని మదిఁ గడిమితో నెఱిఁగి,
లోఁగుచు నృపునకాలోన నిట్లనియె:

జూదమాడఁదగదని విదురునుపదేశము

"ఇట్టికార్యమునకు నేనోడఁబడను;
బుట్టును మీఁదను భూరివైరంబు.
పుత్త్రులకెల్లను బోరాటమేల
ధాత్రిఁ జేసెదవు చిత్తంబున నెఱిఁగి!
ఇదిమీఁద నొప్పదు ఎన్నిభంగులను;
వదలక జూదమేపలన నాడినను
ఎట్టిశాంతులకైన నీసులుపుట్టు;
గట్టిగా నీనేర్పుకలిమి నీశకుని
కురుమహీపతుల దుర్గుణములువాపి
కురువంశమెల్లను గోరి రక్షింపు."
మన విదురునిఁజూచి యారాజుపలికెఁ:
"దనయులకేల యుద్ధముసంభవించు?
నీవును నేనును నీతి [2]మంతులగు
పావన భీష్మకుంభజులుండఁగాను;
అటుగాన యిందుల కనుకూలమొందుఁ;
దటుకున నీవు రథంబెక్కిపోయి
ధర్మనందనుని మోదముసఁ దోతెమ్ము
పేర్మితో." నని పంపఁ బెద్దయు నతఁడు
నేకాంతమున భీష్ముకెఱిఁగించియుండె.
ప్రాకటంబుగ ధృతరాష్ట్రుఁడంతటను

1. కలిప్రవేశసమయమని కాఁబోలు కవియూహ! ‘కలి ద్వాపరసమీపంబగుటయు’. అని. నన్నయ. 2. వంతుండు. (మూ)

ఘనతమీఱంగఁ దాఁగట్టించినట్టి
కనకసన్మణిసభ కౌరవేంద్రునకుఁ
జూపి యాతనితోడ సౌలవకిట్లనియె :
“ నాపదయగుజూద మాడంగవలదు ;
కలహంబు మీలోనఁ గలయుంగఁబుట్టు ;
నిలఁ బ్రజాక్షయమగు నింతమీఁదటను ;
నీవుఁ బాండవులును [1] నెయ్యంబుగలిగి
వావిరి సుఖలీల వర్తించుటొప్పు ;
వలదుజూదంబాడ ; వారిలక్ష్ములకు
నిల నసహింపంగ నేటికినీకు ?
పాపంబుగట్టుకోఁ బాఁడియే నీకు !
నోపికగలిగుండు ముచితయత్నముల ;
వేదార్థవిదుఁడైన విదురున కిదియు
యేదియు సమ్మతంబెంతయుఁ గాదు ;
ధర్మనందనుసంపదకు నెక్కుడైన
భర్మంబు నీకును బసఁ జాలఁగలదు ;
అతఁడుచేసినయట్టి యజ్ఞంబుకంటె
నతివిశేషంబుగా యజ్ఞంబు సేయు ;
భూలోకమునఁగలభూపతులెల్లఁ
జాలంగ సంపద చయ్యనఁదెచ్చి
యిత్తురునీ. ” కన్న నిలనాయకునకు
నత్తఱిఁ గురుపతి యుల్లసఁబలికె :
“ ధర్మజుతోడ జూదంబులాడుటయె
ధర్మయజ్ఞము నాకు ధరణీశలేశ !
అందుమూలంబున నఖిలసంపదలుఁ
జెందుననునాకుఁ బ్రసిద్ధంబుగాను.

1. స్నేహంబులకును. (మూ)

ఇందుఁ గాను మీరాగ తేఁ గాఁ జేరంగ
పొందుగా నేఁ గాంచి మయసభ మహిమ
1 చూచినపుడు, నచటి సంశోభితరత్న
వైచిత్రి భావించి వదలక మిగుల
మానిత ఫలకాల స్ఫటికాలంబులను
గానక యేఁ జేరఁ గలశాలే జడియు,
నదిఁ జూచి భీముండు నగియె మిక్కిలిని.
కని ధర్మజుఁడు నాఁడు గని కౌంబరములు
పుత్తెంచినను మోదంబున ధరియించి
తత్తరంబున మణిద్వారదేశ నాఁట
దేశంబు వీక్షించి ధృతి లోనికరుగ,
నాశశికాంత శిలాగ్రంబుదాఁకి
నాలలాటము నొవ్వ, నను బిట్టునవ్వ
బాలాజనంబు లపారంబుగొల్వ
ద్రౌపది రూపసౌందర్యగర్వమున.
ఆపట్టునను ద్రోవయరయంగలేక
భ్రమసి యేనుండంగఁ, బలితెంచి కవలు
కమనీయ రాజమార్గంబిది యనుచుఁ
దోకొనిపోయిరి; దోరయంగ నట్టి
శ్రీకరసభఁజూచి సృష్టిలోపలను
బ్రాణంబుతోడను బ్రదుకంగఁజాలఁ.
ద్రోణతోఁ బెద్దలు తద్దయు మిగుల
నవమానమొందిరి; యధములందఱును
బ్రవిమలశ్రీలతో బహుమానములను
బొందిరి యేను భూభువనమెఱుంగఁ;
గుందుచున్నాఁడను గురుతరంబుగను.
....
....

1. చూచునప్పటికి. (మా)

చేకొనుకంటెను సృష్టిలోపలను
శ్రీకరంబెయ్యది సృష్టీశ్వరులకు ?
నముచిదానవుండు కానఁ దపంబుచేసి
యమితప్రతాపుండై యలరుటచూచి
ధరణీధరారి యుధర్మంబునందు
దురమున వాని నుద్ధురశక్తిఁద్రుంచె ;
నలరినగతి శత్రులగునాగినెల్ల
నిలనాశనము సేయ నెంతయువలయు.
నధముండైయుండెను నధికుండైయుండె
నధికత పరమార్థులగువారు మెచ్చఁ
బెట్టుచుట్టును జనించినయట్టి మేటి
పుట్టుచందంబునఁ బొదలుశాత్రవుల
నణఁచంగవలయు బాహుశక్తితోడ.
గణుతింప వ్యాధినిఁగలితౌషధములఁ
జక్కఁబెట్టకయున్న జనులబాధించు
నిక్కువం ; బటుగాన, నెఱయఁ బాండవుల
లక్ష్మి సర్వంబుఁజాలంగఁ గైకొందు
సూక్ష్మమార్గంబునఁ జోద్యంబుగాను.
పాండవేయులలక్ష్మి బహుభంగిఁ గొనక-
యుండిననాఁడు నాయుదరరోగంబు
మానదు పదివేలమార్గంబులందుఁ ;
గాన దీనికి నుపక్రమము గావింపు."
మనఁ గురుపతితోడ నాడెనాశకుని :
" అనుపమంబగు నాగజాశ్వసన్నాహ
మొనరింప, కాజిలో నుభయసైన్యములు
చెనకకమున్నె ప్రసిద్ధంబుగాను
నాయక్షవిద్యను నైపుణంబునను
పేరొడఁ బరధరిత్రీశులలక్ష్మి

నీకొననెప్పుడు చూచిన ; నెఱయు ధర్మజుని
జోకతో రప్పించుము ; సుఖంబుగ నుండు
జూదంబునన్ గాని సొలయక తెలియ
మేదినీరాజ్యంబు మొఱసి నీకొదవు ;
నూరక పాండవేయులతోడఁ గదిసి
పోరాడి గెలువ వేల్పులకశక్యంబు."
అను వేళ ధృతరాష్ట్రుఁ డావాక్యములకు
నొనరంగ నొడఁబడక యొదవియిట్లనియె :
"విదురుని మతమున విశ్వభూభాగము
వదలక సేయుదు వ్రతముగా నేఁడు.
జూదంబు లాడంగఁ జూచిన విగ్రహము
వాదంబుఁ బుట్టును ; వలవదీ పనులు.
పాండవేయులతోడఁ బగ నీకు వలదు ;
నిండిన వేడ్కతో సిరులంబు నుండుము ;
నా మాట ద్రోవక పడవు నీతులను
వేమఱు." ననవుడు విని సుయోధనుఁడు
తుది ధృతరాష్ట్రునితోడ నిట్లనియె :
"విదురుండు పాండుభూపతిసూనులకు
హితముగా విహరించు నెప్పుడు ; నతని
మతము సేయఁగ నేను సమ్మదచిత్తమునను ;
దలపోయ నెన్నఁడు జూదము పురాణములఁ
గలదు దోషము లేదు గౌరవంబందు ;
దేవలుండటు చెప్పె దిక్కులెఱుంగ ;
దేవతాధర్మంబు ధృతిఁ బడయుదురు ;
కావున శకునికిం గను నానతిమ్ము ;
రావించు వడి ధర్మరాజు నిచ్చటికి."
ననుటయు ధృతరాష్ట్రుఁ డాత్మఁ జింతించి
యొనయంగ నొడఁబడె నెట్టకేలకును.

ఒడఁబడి విదురుని నొప్పరావించి
తడయకిట్లనియెఁ దత్ప్రియయుక్తి :
" సౌవర్ణ నవరత్నసభ యొనర్చాఁడ
భావనాతీతమైన పాండవాగ్రజుని
దమ్ములఁ దోతెమ్ము తగిలి చూచుటకై ;
నిమ్ములఁ జూదంబు నీకురురాజ-
లోడ నాడంగ బంధురముగా మనము
వేడుక." ననవుడు విని విదురుండు
చకితాత్ముఁడై మదిఁ జాలఁ జింతించి :
" యకట యిట్లేల ! యీ దుర్వ్యాప్తమాత్ర
నుభయపక్షమువారికి గ్రవైరంబు
త్రిభువనంబెఱుఁగంగఁ దెల్లమౌనగును. "

....

విదురుఁడు ధర్మజుఁదోడ్తెచ్చుట

అని పెక్కుమాటలు నతిఁ బ్రార్థించి
చెప్పిన, వినకున్నఁ జేసి యావిదురుఁ
డప్పుడు ధృతరాష్ట్రననుమతంబునను
బోయె నింద్రప్రస్థపురవరంబునకు.
నాయెడ ధర్మజు [1] హరిని భీముని
విజయునిఁ గవలను వేడుకఁ జూచి,
నిజమతిఁ జింతించి నెఱిధర్మజునకు
భయభక్తియుక్తితోఁ బగఁగనిట్లనియె :
" జయమొసఁగును సర్వేశ్వర, యిక్కలియును
పుణ్యాత్ముఁడవు గుణాంబుధివి లోకమున
గణ్యయశుండవు కారుణ్యనిధివి

1. ద్యూతాహ్వానమునకై విదురుఁడుపోయినపుడు, పాండవులయొద్ద కృష్ణుఁడున్నట్లు వ్రాయుట, వ్యాస నన్నయ భారతవిరుద్ధము.

నీకును సేమంబు నెఱయ నెయ్యెడను
ఆకల్పముగ." నన్న నాధర్మజుండు
విదురునిఁబూజించి వేడ్కనిట్లనియె :
"పదవినున్నారము పరఁగినందఱము ;
నీవువచ్చినపని యెఱిఁగింపు నాకు
నీవేళ." యన నతండిట్లనిపలికె :
"తనసభఁజూడ జూదంబాడ నీవు
చనుదేరఁ బుత్తెంచెఁ జయ్యన నన్ను."
అనుటయు ధర్మజుండటువిచారించి
పనివడి ధృతరాష్ట్రుపంపు మాఱుకొను
చేయకపోఁగాదు చెనసియుంకనుచు
నాయతవిధియుక్తుఁడై తృణంబునను
అనుజులుఁ దానును ఆద్రౌపదియును
ఘనుఁడు ధౌమ్యుండాదిగా బుధశ్రేణి
యుఁ దేర నిభపురికేఁగె నెయ్యమున.
నాతఁడు భీష్మ ద్రోణాచార్య శల్యుఁ
గృపుని నశ్వత్థామఁ గీర్తిభానుజునిఁ
దపనతేజుని సుయోధను భక్తిఁజూచి,
యాసభాస్థలియందు నాధృతరాష్ట్రు
భాసురయశునిఁ [1] బ్రతాపవర్తనుని
గనుఁగొనెఁ దారకాగణములలోన
నొనరిన రోహిణీయుత సుధాకిరణుఁ
డుండినకైవడి నొప్పు గాంధారి
పుండరీకాక్షి సంపూర్ణేందువదన
తోడుగ సుఖలీలదొరయుంగనున్న
ప్రోడను రాజన్యపుంగవుఁ జూచి

1. భాత. (మూ)

దండప్రమాణంబు తగనాచరించి
నిండినభక్తితో నెఱినుండుతఱిని
. . . .
. . . .
ఇందీవరాక్షిని నిభరాజగమనఁ
గుందేందురుచిని సద్గుణగణశీల
నలినీలవేణిని నబ్జసంభవుఁడు
చెలువుగా జగములఁ జిత్రంబుగాను
శృంగారలక్ష్మిగాఁ జేసె నేరుపున ;
నాంగిరమైన యాయంగనఁబోల
సతులులేరని చాలసన్నుతిసేయు
చతురతనొప్పు నాసమయంబునందు.
అంతఁ బాండవులును నాదినంబునను
సంతోషచిత్తులై సంభ్రమంబునను
ఆసీనులైయున్న యాసమయమున
నాసుయోధనుఁడు దా నప్పుడిట్లనియె :
"ధర్మనందన, నీకు దాక్షిణ్యనిధికి
ధర్మవర్తన వినోదంబు జూదంబు ;
ఆడుద" మనవుడు నతఁడునిట్లనియె :
"నోడక జూదమిట్లోగి నాడవలదు ;
జూదంబు వాదంబు సుజనఖేదంబు ;
. . . .
ఇదిదోషమాడంగ నేపారవినుము
పదహీనులగుదురు బహుళదుఃఖములఁ
బొందుచుండుదురు భూభువనంబునందు.
నందందు ధరణి మాయాద్యూతమునను
అడరంగఁ బాతకంబంద్రు మానవులు ;
ఎడర ధర్మద్యూత మిరవొందఁజేయు

ధర్మంబు గెలుచును దా వ్యర్థమగును
నిర్మలమతి! నని నొత్తి చెప్పలుకు
చెప్పినాఁ." యన యుధిష్ఠిరునకు శకుని
యుప్పొంగి యిట్లనియె నాహ్లాదంబుతోడ :
"సింహాసనంబునఁ గూర్చున్న, నీకు జూదంబు!
తెంపును బలవంతుఁ డెవ్వరుం గెలుతు-
రయ్యా, జూదంబున నోడ లేవేని
చయ్యన గెలువుము సామ్రాజ్యంబునను."
నన ధర్మజుండును నతనికిట్లనియె :

ధర్మరాజు శకునితోఁ జూదమాడుట

"మునుకొని బలవంతు మనుసభాస్థలిని
జూదమాడంగను సొంపవే పిలువ
నాదట నాడక యుటుచనునగునె!"
యనుచుఁ గర్మము దన్నునటుచుట్టుకొనఁగ
వినయోక్తులందును వేడ్కనిట్లనియె :
"ఎవ్వరు నాతోడ నిటు జూదమాడ
నివ్వేళఁ బూనుదు రిట జెప్పవే?" యనిన
రాజరాజకిరీటరత్నంబు ధర్మ
రాజునకును గురురాజు లాఁబలికె :
"మామామ శకుని ప్రేమమున నీతోడ
నేమంబులందును, నెత్తంబులాడు ;
నొడ్డినధనమెల్ల నొసర నేనిత్తు
దొడ్డగా నాడుము దురితవిదూర."
అని తనచేతిరత్నాభరణంబు
గొని యొడ్డినను జంద్రకులధర్మజుండు
దివ్యభూషణము వార్ధిసముద్భవంబు
భవ్యంబుగానొడ్డి పరఁగ యుండఁగను,

గురు భీష్మ కృప శల్య కుంభజపుత్త్ర
సరసిజహితసూను సౌబలాదులును
ధృతరాష్ట్రవిదురులు తేజంబునందు
ధృతిఁజూచుచుండిరి తెరలక యచట.
బద్ధమత్సరుఁడై ప్రభావంబునందు
సిద్ధంబుగా యుధిష్ఠిరుఁడు నయ్యెడను
గనకనిష్కంబులు, ఘనపురంబులును,
అనుపమ దివ్యవస్త్రానీకములును,
మరకత హరినీలమణి పద్మరాగ
వరవజ్ర మౌక్తిక వైడూర్య పుష్య-
రాగ గోమేధక రత్న ప్రవాళ
నాగేంద్రమణులు, భాండాగారములును,
గలిత పంచద్రోణ కాంచనసహిత
[1] సలిలమందిరపూర్ణ సవనిధానములు,
మాణిక్య కింకిణీమాలికానేక
బాణ తనుత్రాణ బహురూపములును,
ధన్యవరూథయూథములు, సువర్ణ
మాన్యఘంటాధ్వాన మదసింధురములు,
నమిత వినూత్న రత్నాభరణములుఁ,
గమనీయ నిజసభాగ్ర సమగ్ర పాత్ర
పాణులై యొప్పెడు పరిచారకులును,
క్షోణీధరారాతి సుతునకు చిత్ర
....
....
అజ మేష గో మహిషానీకములును,
రజతపాత్రంబులు, రత్నాంబరములు,

1. పద్మాదినవనిధానములని కాఁబోలు కవియూహ.

నొక్కొక్కరెయొద్దున నోడిసెఁ, జూచి
తక్కక విదురుండు ధర్మసూనునకు
వగచి యాధృతరాష్ట్రవసుధేశుకనిటు :
" జగతియందును గురుక్ష్మాతలేశ్వరుఁడు
దోషంబులకుఁబుట్టు దుర్నిమిత్తములు
ఘోషతోఁబుట్టెను గోచరంబుగను.
దశదిశలను సుకృతమునొందినట్టి
శశివంశజుండైన శంతనుచక్ర-
వర్తికులంబున వసుమతియందుఁ
గీర్తిపొందని కురుక్షితిపతిపుట్టె
సకలపాపంబులు సంభవంబొందెఁ ;
బ్రకటితముగ మీఁద ప్రళయంబుతోఁచుఁ ;
గులమునకును నెగ్గు గొనకొనిపుట్టె
సిలలోన నిప్పుడే యాతనికతన.
కులనాశకుఁడగు దుర్గుణుని దుర్మదుని
వలదనివారించి వంశరక్షణము
చేయుఁగానగు నంచుఁ జెప్పెశుక్రుండు.
పాయక యటుగాన, పాలించుకులము ;
యదు వృష్ణివీరులు వారి నియోగించి
ముదమునఁ దమకులంబునకును మిగుల
దూషకుండగు కంసుఁ దునిమించి శౌర్య
భూషణులైరి భూభువనమెఱుంగ.
వాసవసుతు ధర్మవర్తనుఁ బనిచి
రాశి జూదము నివారణముగావింపు ;
జనవిగ్రహము మాన్చి సత్ప్రధానులకు
ననుకూలమొనరించు మద్భుతంబుగను ;
మనుజాధముని దుష్టమానసు శకుని .
ఘనబహిష్కృతుఁ గావకలితు దుర్మార్గు

నీతిదూరుని లోకనిందితుఁ గుజను
జాతరోషుని దురాచారుఁ గ్రూరాత్ము
దుర్యోధనుని దుర్మదుని నివారించి
యాస్యసమ్మతమున నన్వయం బెల్ల
రక్షించు ; నగఁ బాండురాజనందనుల
లక్షణజ్ఞుల సముల్లాసచిత్తులను
ధీరుల మన్నించి ధృతరాష్ట్ర, నీవు
ధారుణిఁ బాలించు ధర్మమార్గమున.
వినుము శృంగారంబు పెనఁగొనియున్న
ఘనసభాస్థలిగ ప్రగల్భదుష్టులు
సంగరమునకై రయంబునఁ గొల్వ
వెంగలికై వడి వీఁగ కింతయును
సమకట్టి లోభవశంబునఁ జాల
కుమతి నీతనయుండు కురుకులేశ్వరుఁడు
పాండునందనులను బరఁగఁగల్మషము
నొందొండ.....................
అసమసాహసులతో నాజి సేయంగ
మసలుచునున్నాఁడు మదమునఁగదిసి.
తరమెఱుంగక ప్రల్లదంబున వీఁడు
మొఱయుచునున్నాఁడు మొక్కలంబునను.
కురుకులక్షయకారి గుణవిహీనుండు
దురితాత్ముఁ డితనిఁ దొలుత వారించి
సృష్టీశ, యిఁకనుపేక్షింపక నీవు
దృష్టంబుగా మాన్పు తెలివి జూదంబు
బుద్ధిగా." దనవుడుఁ బుత్రమోహమున
సిద్ధంబుగా నొండు సేయంగలేక
యూరక ధృతరాష్ట్రుఁడుండెఁ జిత్తమున ;
నారయ విదురుండు నాసుయోధనుని-

విదురుఁడు దుర్యోధనుని దూషించుట

తోడనే పలికె నుద్ధురరౌద్రమునను :
“ ఓడక మూర్ఖ రిక్కొండికట్టిసట్టి
పాతకుండవు ; గుణప్రకటశూన్యుఁడవు ;
నీతిదూరుండవు నిందితాత్ముఁడవు ;
అన్యాయమున జూదమాడెద వేల !
మాన్యులు బుధశిరోమణులును దూషింప.
ప్రకటసౌబలుని మాయాద్యూతమునను
సకలభూపాలైకచక్రేశులైన
పాండుకుమారుల బహుళసంపదలు
దుండగంబున నీవు తొలుత గైకొనిన
నవ్వరా నిన్ను నాశాజనంబులును !
మవ్వానిగా.” నన్న మఱి సుయోధనుఁడు
విదురునకలిగి యావేళ నిట్లనియె :
“ ఎదిరితలంపు నీ వెఱుఁగ వేనియును ;
బరులగుణంబులు పలుకుమాఱు నీవు
వరుసఁ గీర్తింతువు వాచానురక్తిఁ ;
బరఁగ పాండవపక్షపాతివి ; కపట
నిరతుండవై మహానిష్ఠురత్వమునఁ
గుడిచినయింటికే కీడుచదలంచి
యొడపక ద్రోహంబు లెపుడుఁ జేసెదవు ;
[1] క్రూరోరగముభంగిఁ గొసరక నీవు
ఆరయఁగా విఘ్నమాచరించెదవు ;
పరులసంపద సుఖోపాయంబునందు
వైరమారఁ గొనుట భూవిభులకునెల్ల

---

1. ఉత్సంగతలమునం దుగ్రవిషోరగంబున్నట్లు నీవు మాయొద్దనునికి. అని నన్నయ.

నైజంబుగాదె నానాప్రకారమున !
భూజనసుత, నాకు బుద్ధి తెలియుఁగా
జెప్పకుండుము మతిచేసెద నిప్డు ;
నెప్పుడు ధర్మజహితము గోరుచుండువు. ”
అనిన సుయోధనునకు నా విదురుండు
కనలి యిట్లను దోసగతి నాకత్తుండు :
“ చెడుబుద్ధి నీకును జెప్పెడివారి
చెడమాటలే మనవే యరయక,
మాయట్టివారలమాటలు వినక
నీయట్టివారలు నేర్తురే తెలియఁగ !
కొంకక నీయట్టిగుణహీనమనుజుల
బింకపుమాటలే ప్రియము లై యుండు ;
నీకుఁ బ్రియంబుగా నెరవైనమాట
నాకునాడఁగ రాదు న్యాయంబుమాని.
పగగొని శౌర్యతోడ బలములఁగూర్చి
తెగి తేజమునఁ బోరి ధీరులసరులు
రాజ్యంబు జయమున రప్పింతురెందుఁ
దేజంబుఁ గీర్తియు ధృతియును మించ.
నాతలనెవ్వరు నగకుండ రాజ,
నీతిచెప్పితి నిరసింపుగాదు ;
పథ్యంబుగాఁగొనరు పాపమానసులు
తథ్యంబుగా సభ్యహితులు పల్కినను.
ప్రియభాషణములఁ బ్రియము నేయుదురు
నయవివర్జితులు [1] వినాశకాయువులు.
కాన సజ్జనులు దుష్కార్యవంతులకు
నేనాఁటఁ జెప్పరు హితబుద్ధులెల్ల.

---

1. క్షీణాయుష్కులనునర్థములో నపశబ్దముఁ బ్రయోగించియుండును.

మొనల నప్రియములై మునుగాసితోఁచి
తుదిఁ [1] బ్రియంబులగు హితభాషణములు.
తరువులెక్కంగను దారులు వాలయుఁ;
దెరలక నడులేదఁ దెప్పలుగారు;
నమరులకైన నప్రియంబు వలయు
రమణనొండొరులకు [2] రాజపుత్రులు.
ఎంతబుద్ధులు నీకు నేఁడునుఁ జెప్పినను
నంతయు నీకును నప్రియంబయ్యె.
చిత్రయశుండు నా విచిత్రవీర్యునకుఁ
బుత్రుండవు నీతివిస్ఫురితశీలుఁడవు;
సన్నాదిరము మిన్నక చేసి కినిసి
యెన్నిదుర్భావముల తెగినియాడితివి!
తరమెఱుంగక పాండుతనయులతోడ
దొరయుచు జగడంబు తుదిఁ జేసుకొంటి.
బ్రదుకుదుగాకేమి ప్రాణంబుతోడఁ;
గొదలేదు నీబుద్ధి కుంభినియందు."
అనివిదురుఁడు పికలాడసుండగుచు
జననాయకుని సభాస్థలిను మెచ్చిని,
శకుని ధర్మజునితో సరిసిగ్గులనియె:
"సకలసంపదలును నరపి నోడితివి;
రాజశేఖర, ధర్మరాజ, రాజాధి
రాజ, రాజశశాంక, రాజానురేశ,
యింక నేమిటినొడ్డి యిప్పుడు జూదంబు
శంకింపకాడుదు సంభ్రమంబునను?"
అనిన ధర్మతనూజుఁ డపనీతలంబు
ననరంగనొడ్డి యాతనితోడ ననియె:

1. ప్రియంబై యుండు మాషభాషణలు. 2. రాజతతులు. (మా)

ధర్మజుఁడు సర్వస్వము నోడుట

" దేవతాసీమలు దీపించువిప్ర
భూవలయంబును బుధపురంబులును
గుడ్డవృత్తులుఁదక్కఁ గుంభిని యెల్ల
దొడ్డగాఁగైకొను దొరంబుగాను
ఈజూదమాడి నేనిప్పుడోడినను
రాజితంబుగ. " నన్న రయమున శకుని
ధర్మజుతోడ జూదంబాడి గెలిచి
పేర్మితోఁ గైకొనెఁ బృథివీతలంబు.
పెండియు నొడ్డిన, విపులార్థములను
మండలాధిపుల సామంతభృత్యులను
దమ్ముల నత్యంతధర్మవర్తనుల
సమ్మదచిత్తుల సాహసాధికుల
నభిమానపురుషుల సర్కతేజులను
బ్రభుశేఖరుల జగత్ప్రఖ్యాతయశుల
సత్యవాక్యుల నాదిజగదీశనిభుల
సత్యోత్తముల సుగుణాంబురాసులను
బవమాననందనుఁ బర్జన్యసుతునిఁ
గవలను నోడెఁ దక్కకధర్మసుతుఁడు.
వివరింపఁ దన్నును వేగంబ యోడెఁ
దవిలి యుండంద ద్యూతవ్యసనమున.
ఆవేళ శకునియు యమనందనునకు
భావించి పలికెను బటుశఠత్వమున :
" ఓ రాజశేఖర, యో ధర్మతనయ,
వారక యోడితి పలయునర్థములు ;
కమలాక్షి పాంచాలకన్యక రూప
రమణీయ సంపూర్ణ రాజబింబాస్య

సలుపవొప్పు నీదు ధనంబు గావునను
దలకొని యొడ్డి జూదంబాడు." మనిన
'సవుఁగాక' యని జూదమాడి ధర్మజుఁడు
ధవళలోచన సాధ్వి ద్రౌపదినోడె.
వెసనోడి మిక్కిలి [1] వికలాత్ముఁడగుచు
నసహాయుఁడై దుఃఖమగ్నుఁడై యొందవ
వాని జనసాంభోరుహాననుఁగా నిలిపి
తెఱఁగిరి సర్వంబుఁ ద్యూతమునఁ గాంచి
పాండవాగ్రజుఁడంతఁ బరతత్త్వబుద్ధి
నుండఁగఁ, గృపుఁడును నోగిఁ గుంభజుండు
గాంగేయుఁడును గుణాకరు ధర్మసూతుని
నాంగిరసుఁ గనుఁగొని యధిక శోకమునఁ
దద్దయుఁ బొగులుచు దగనుండి రంత
నెద్దియు ననలేక హీనస్వరములు.
విదురుఁడు మిక్కిలి విముఖుఁడై కలఁగి
మదిలోన శోకాగ్నిమగ్నుఁడై యుండె.
ఆసభ వారు బాష్పాంబుపూరములు
వే సముద్రము భంగి వెల్లియై నిగుడఁ
గుపితదుఃఖముల నెక్కొని యుండిరపుడు.
అపుడు భూతాక్రోశ మయ్యె నయ్యెడను;
అగుటయుఁ గర్ణుండు నాశకునియును
అగణితదుర్గుణుండా సైంధవుండు
దురితశరీరుండు దుశ్శాసనుండుఁ
బరమానురాగులై బలసి యొండొరుల
మొగములు చూచుచు ముచ్చటలాడి
నగుచుండి రచట నానాప్రకారములు.

---

1. వికలచిత్తుండగుచు. (మూ)

ధృతరాష్ట్రుఁడును సభ డిక్కిన యవము
నతిభంగి విదురుని నడిగె గ్రక్కునను:
"ఎవ్వరేమివిధంబు లిటయోడి పినప
నెవ్వరోడిరి? నాకు నెఱిఁగింపు." మనిన
నన్నరపతితోడ నతఁడిట్టులనియె:
"నన్న, యీశకుని మాయాద్యూతమునను
సకలార్థములునోడె శమనసందనుఁడు.
[1] వికలులై పాండుభూవిభుతనూభవులు
దీనతనున్నారు తెలియలేకిపుడు
మానుగా." ననుచుఁ గ్రమ్మఱఁ జెప్పుచుండ
నావేళఁ గురుపతి హర్షంబుతోడఁ
బావనమతులైన పాండు[2]నిసుతుల
దాసులఁగాఁగెల్చి తారతమ్యంబు
వాసి దలంచక విదురునిట్లనియె:
"వరవుళ్లఁగలిసి నివాసంబుదుమవఁ
దరళాక్షిఁ దన్వంగి ద్రౌపదినిపుడు
వేగంబె తోతెమ్ము విదుర, నీ." వనిన
నాగుణాంభోరాశి యుతనికిట్లనియె:
"నీనిష్ఠురతకును నీపాపమునకుఁ
గానంగఁజాలుదు కష్టవర్తనము;
దుర్జనుండవు మహాదురితదేహుఁడవు
వర్జించు నిన్ను నైశ్వర్యంబు; మీఁదఁ
జెడుదువు నీవును సిద్ధంబుగాను.
పుడమియేలెడు పాండుపుత్త్రుల సాధ్వి
యగుద్రౌపదిని నేలయవమానమిపుడు
తెగువఁ జేసెదవు ధాత్రీశులుదిట్ట!

1. వికలవ్యులై. 2. భూపతుల. (మూ)

పాండవేయులు నాత్మఁ బగఁగాఁ గైకొంటి
దుండగంబున నృపస్తోమంబు నగఁగ.
ప్రకటంబుగా నిట్టిపాపస్వభావు
శకుని మాటలు వినఁజను నె నీకెందు!
ఈజూదమున నీకు నెగ్గుం బుట్టు
నిజకంబునం." అన్న నేచి యంతటను
దుర్యోధనుఁడు సహాయు గర్వాంధుండు
కార్యజ్ఞుఁడగు ప్రాతికామికిట్లనియె:

ద్రౌపదినిఁదోడ్తేర దుర్యోధనుఁడు ప్రాతికామినంపుట

"విదురుఁడెప్పుడు పాండవేయుల మెచ్చి
మొదలనుండియుఁ బక్షమునఁ జరియించు;
వెఱచు; నీవేఁగి యావెలఁది ద్రౌపదినిఁ
దఱిఁబోడఁ దోతెమ్ము తడయక." యనినఁ
బ్రాతికామేఁగి ద్రౌపదికినిట్లనియె:
"నాతి, నీపతి ధర్మనందనుఁ డిపుడు
ధార్తరాష్ట్రునకు జూదంబాడి మిగుల
మూర్తిశోపిల్లఁ దమ్ములఁ దన్ను నిన్ను
సర్వార్థముల నోడె జగమెల్ల నెఱుఁగ.
దుర్వివేకమున నా దుర్యోధనుండు
నిన్ను దోడ్తెమ్మని నిష్ఠురత్వమున
నన్ను బుత్తెంచెను [1] నడుమఁగికి రమ్ము."
అనుటయుఁ బాంచాలి యతనికిట్లనియె:
"మునుకొని యేయుగంబులయందునైన
భార్యనోడినయట్టిభర్త దాఁగలఁడె!
యార్యోక్తిగానియీయాలాపమిపుడు

1. నడుమక. (మూ)

వినవపూర్వంబగుదొప్ప విశ్వధారుణిలోఁ ;
జెనసి ధర్మజుఁడిట్లు సేయుఁగాఁబోలు !
ఇంకను నమనోఁడి ధర్మప్రవృత్తి గాడ (?)
పనాసోఁగుపనుటు మొన్నఁగ సిగ్గుసజము !
కల్ల యో ! ” యనుచును కడుసంశయమున
నెల్లగానికి మతియుట్లనపలికె : (?)
“ ధర్మనందనుని మానసంబున నడిగి
పిర్తిఁ సత్సభకును రెంపు దీపింపఁ
ద్రోణాని పో. ” మన్న ప్రతి వాఁడునరిగి
ప్రాకటంబైన ద్రౌపదిపల్కులెల్ల
ధర్మనందనున కంతయు నెఱిఁగింప,
ధర్మదేవతను జిత్తమునందు దలిపి
యధిక చింతాక్రాంతుఁడై యుండుటయును,
అధముండు దుర్మార్గుఁడగు సుయోధనుఁడు
ప్రాతికామికి నతిత్వరత నిట్లనియె :
“ నీకేటి సభవారలిందఱు నెఱుఁగ
ద్రౌపదిఁదోడ్కొని కడయుక రమ్ము
నైపుణ్యమున. ” నన్న నతి వాఁడునరిగి
పాంచాలితోడఁ దప్పక యిట్లనియెఁ :
“ జంచలలోచన, శమననందనుని
నడిగితి ; సభవారు నటవిచారించి
నడి నిన్నుఁదోడ్కొని వరుస రమ్మనుచు
నన్నుఁబుత్తెంచిరి నలినాక్షి ! ” యనిన
నున్న యా ద్రౌపదియును దలపోసి
దుర్మార్గుఁడైనట్టి దుర్యోధనుండు
ధర్మంబుదప్పినతలఁపునకపుడు
ధర్మనందను సమ్మతమునకు వెఱచి,
ధర్మస్వరూప యా ద్రౌపది కడఁగి

యేకవస్త్రముఁగట్టి యొంటియుఁ జాల
శోకాకులతనొంది సుఱుచుఱుమనుచుఁ
గబరీభరముజాఱఁ గన్నీరుగాఱ
సొబగుదేహముగంద శూన్యతపొంద
వాతెఱయెండ భావముదూలియుండ
భీతిమిక్కిలిపట్టఁ బెనుదగదొట్టఁ
జెమటమేనునఁబుట్టఁ జింతదాఁబుట్ట
భ్రమచుట్టుముట్ట నాపద్మాక్షి తాల్మి
యరిగి యాకురువృద్ధునాస్థానమునను
దరలత్వముననుండె ద్రౌపది; యంతఁ
బాండునందనులు ద్రౌపదిఁజూడలేక
నిండినలజ్జతో నిబిడదుఃఖముల
మోముదమ్ములు వాంచి ముఖముద్రలు పడ
నేమియు ననలేక యిట్లున్నయెడను,
బాండవేయుల దైన్యభావంబు చూచి
నిండినమదిఁ గురునృపకులోత్తముఁడు
సహజన్ముఁడైన దుశ్శాసనుఁ బిలిచి
బహుమానమొనరించి భక్తినిట్లనియె:
"ఎఱుక యించుకలేక యీప్రాతికామి
వెఱచు భీమునకును; నేడ్కనీవేఁగి
ద్రౌపదిఁ దోతెమ్ము తత్క్షణంబునను

దుశ్శాసనుఁడు ద్రౌపదినిఁ దలపట్టి యీడ్చుకొనివచ్చుట

ఏపార." ననవుడు నంతయు నతఁడు
చనియెను మదమున సంభ్రమంబునను.
మునుకొని యంతట మొగిద్రౌపదియును
దురితాత్ముఁడైపట్టి దుశ్శాసనుండు
విరసుఁడై కొనిపోవ వే వచ్చుటెఱఁగి

గాంధారికడ కేఁగఁ గడుభయంబునను,
బంధుర సద్గుణాభరణయైనట్టి
యాకృష్ణపిలుఁదున నరిగియిట్లనియె :
"నేకచిత్తమున నీవెచటికేఁగెదవు ?
కొంకక చనుదెమ్ము కురురాజసభకు
శంకింప ; కున్నతి శకునిజూదమున
ధర్మనందనుఁడును దను నిన్నుఁ దనదు
కూర్మిసోదరులను గొనకొని యోడె ;
నలివేణి, కురుపతియర్థంబవైతి ;
వలయుకి యేతెమ్ము హర్షంబుతోడ."
ననుచు డాయఁగవచ్చుటంతయుఁ జూచి
వనజాక్షి ద్రౌపది వానితోననియె :
"నేనురజస్వల ; నేకవస్త్రంబు
పూని కట్టినదానఁ ; బుణ్యాచరిత్ర ;
ననుముట్టఁగా నీకు న్యాయంబుగాదు ;
గొనకొని యొక్కింతగుణము గ్రహించు ;
మానాభిమానంబు మదిలోన విడిచి
మానిత కురువృద్ధమండలేశ్వరుల
ఘనసభాస్థలికెట్లు కడఁగిరానేర్తు ?"
ననిన ద్రౌపదితోడ నతఁడిట్టులనియె :
"ఏకవస్త్రంబు నీ విఁకఁగట్టితేమి !
యేకవస్త్రముఁ గట్ట కిఁకనుండితేమి !
యేకాత్మతోడ నీవేఁగుదెమ్మిపుడు ;
రాకున్న నిన్ను సంరంభంబుతోడ
బలవంతమునఁ దత్సభాస్థలంబునకు
నెలమిఁ గొంచునుబోదు నిదినిశ్చయంబు."
అనవుడు ద్రౌపది యతనితోఁబలికె :
"విను, ధర్మమార్గంబు వివరింపు ; నన్ను

మును [1] బలాత్కారముచేనను గొనిపోవఁ
జనునె నీకును రాజసభలోఁ బలికిసి ! ”
అంచును బలికిన, నాగ్రహంబునను
నంచనలేని దురాత్మ దుర్యోధనుని
దురితశరీరుండు దుశ్శాసనుండు
తరుణి నుత్తమసాధ్వి ద్రౌపదీ దేవి
సతిరాజసూయమహాధ్వరాంతమున
జతురావభృథమున జగతీసురేంద్ర
వేదమంత్ర పవిత్ర పసుపాలు సెసి పసులు
బ్రోదఁ బానసములైఁ ప్రోలు పొమినట్టి
యసమానఘనశిరోరుహంబుల దాని
దలపట్టి యీడ్చి యుద్దండతఁ దెచ్చి
నీడక సభకు నార్యులు చింతనొందఁ
జూడంగ నధకనిష్ఠురవృత్తి మూఢుఁ
గాలిఁదూలినయట్టి కలితపత్రాక
వోలె దుశ్శాసనుభూరిహస్తమునఁ
బట్టంగఁబడి కృష్ణ [2] పటుకీరవాణి
నెట్టన భీతితో నెఱిఁ గర్ణశకుని
సైంధవ కురురాజ సభకు నేతెంచి
బంధురకోప నిర్భరలజ్జలందు
నాసభవారికి నప్పుడిట్లనియె :
“ రాశికెక్కిన ధర్మరాజు ధన్యుండు
దైవయోగమున జూదంబున [3] నోడి
భావింప నటమీఁదటుపడియుండుఁగాక ;
ధర్మంబుదప్పనే తనువుపోయినను !
ధర్మాత్ములార, సత్యవ్రతులార,

1. బలవత్కారమున. 2. పటికీర్ణవాణి. 3. నోడి. (మూ)

సాహసాధికులార, సభవారు వినుఁడు;
ద్రోహియైనట్టి యీదుశ్శాసనుండు
పాతకుఁడై రోషభాషణాలాడి
నీతిదప్పి త్రిలోకనిందితుఁడగుచుఁ
దలవట్టి యీడ్చుక తద్దయువచ్చెఁ;
దలఁపంగ నిది యుచితంబు గాదని
యూరకయుండుట యుర్విధర్మంబె!
యూరయు నోకరుణాంబోధులార!"
అని 'భరతాన్వయుం బతిసన్నిధియందు
ననువమాన మింతలే;' దనికృష్ణుఁ దలఁచు,
భయమందె ద్రౌపది పర్వెందువదన.
రయమున నపుడు నీరజలోచనుండు
కరుణించి ద్రౌపదిఁ గనుసంభ్రమమున
నరసి రక్షింపంగ నాత్మఁ దలఁచె.
అపుడు త్రిలోకజయప్రతాపముల
నుపమవర్తింపుచునుండెడు పాండు-
రాజనందనుల పరాజయంబెల్ల
రాజతారుణనేత్ర రాజీవములను
వీక్షింపుచుండిన వెలఁదిఁ బద్మాక్షి
నీక్షించి దుఃఖించి యెంతయుఁగనలి
పాండవాగ్రజునితోఁ బవనజుండనియె:
"కొండలఁబోలిన కుంజరంబులను
జవహయంబుల రత్నసముదయంబులను
వివిధభూషణ వస్త్రవిసరంబు ధనము
సర్వసామ్రాజ్యంబు సకలార్థములను
బర్వెందువదనల బాణాయుధముల
నొగి మమ్ము నోడిన నోడితిగాక,
యగణితంబైన మాయాద్యూతమునను

అంచితశుభవాణి నలసిల నేఁడి
పాంచాలి నోడంగఁ బాడియే నీకు !
శకుని కైతవమూర్తిఁ జాలంగ నెఱిఁగి
ప్రకటితంబైన మహాద్యూతమాడి
నేఁగ నధర్మప్రవృత్తుండవైతి
వాగి మాకత్తలెఱింగి యుధిష్ఠిర, నీ బావాలు
నాపాపంబు సేయుంగఁదగు నీకుంబు
యూహించి." యనుచు నాగ్ర భీమునకు
సజ్జనుల బెసఁగెయు ప్రియాలాపములను :
" సజ్జనారాతి సునీతిమానసుఁడు
ధర్మతనూజుండు ధర్మమార్గుండు
ధర్మంబుదప్పిన, ధరణీతలంబు
తల్లడిల్లును ; రసాతలంబు గ్రుంగుఁ ;
బెల్లగిల్లును మహాపృథివీధరములు ;
కమఠతలంబు ముణుఁగు ; దిగ్గజములు వ్రాఁగుఁ ;
గమలాప్తచంద్రులగతులు గీడ్వడును.
తగిలి సుహృద్ద్యూతధర్మయుద్ధములఁ
బగతునిచే నోటువడిరేఁ గావునను,
గురుల ధర్మాత్ములఁ గోపింపఁదగునె !
ధరణి శూరులకును దర్కించి చూడ ;
దైవికమునను జూదంబాడి యోడెఁ
బ్రావీణ్యమతియైన పాండవాగ్రజుఁడు."
అనిన శోకాక్రాంతులగు పాండవులను,
వనితద్రౌపదిఁ జూచి వగచి మిక్కిలిని

వికర్ణనార్య వచనములు

అనియె భక్తి వికర్ణుఁడార్యులతోడ :
" ఘనజగద్ద్రోహి దుష్కర్మతత్పరుఁడు

దుశ్శాసనుఁడు, దురాత్ముఁడును సుయోధనుఁడు
దుశ్శాస [1]నస్థులై దుష్ట [2]వర్తనలఁ
బాండవేయులను ద్రౌపదిని నీచంగ
నొండొండయవమాన మొనరింపుచుండఁ
బెంపుతో మీరు లుపేక్షింపఁదగునె!
సంపూర్ణచిత్తులు సభికు లుత్తములు
గాంగేయ ధృతరాష్ట్ర కలశజ కృపులు
నింగితజ్ఞులు లోకహితదయాపరులు
పలుకకయుండంగ [3]భావ్యమా మీకుఁ!
దలఁపఁ దక్కినసభాస్థలిలోనివారు
మహిత కామక్రోధ మదలోభములను
మహిలోనఁదక్క నిర్మలచిత్తులగుచు
నధికధర్మము పల్కుఁ డఖిలంబునెఱుఁగ ;
బుధనుతులార, సత్పుణ్యాత్ములార,
మీరూరకుండిన మెఱసి యేనొకటి
కోరి ధర్మంబుగాఁ గొసి యొఱింగింతు ;
'పరికింప జూదంబుఁ పానంబు వేఁట
పరుషోక్తులును బహుభక్షణాసక్తి
....
....
ధారుణి ధర్మంబుదప్పి వర్తిల్లు
వారికృత్యంబులు వర్ణింపఁదగదు ;
మాయజూదంబున మఱియొడ్డినట్టి
యాయుధిష్ఠిరునకు ననిలజపార్థ
నకుల సహదేవ నరవరేణ్యులకుఁ
బ్రకటిత సత్కులభామయైనట్టి

1. నస్థులు. 2. వర్తనులు. 3. బాధ్య. (మా)

పాంచాలిఁ గాంచియుఁ బాపముగానోడ్డె
నంచితంబుగ[1] నాడఁ ; జక్కద్రౌపదిని
ధర్మవర్తనఁ బతివ్రతాశీలాంగనను
నిర్మలాకారను నిజభామినిని
బింబాధరోష్ఠిఁ బుష్పిణి నేకవస్త్రఁ
గంబుకంఠిని సభకుఁ గ్రోధమూనను
దగదు తెమ్మనుచు సభాస్థలంబులకి
నగునె ! తోడ్తెచ్చు సత్వమా ? " యనిన
నావికర్ణుని మాటలందఱు నయి వినఁగ
నోపక కర్ణుఁడు కోపోగ్రుఁడై పలికె :

కర్ణుఁడు వికర్ణునిఁ గినియుట

" కురువృద్ధులు బుద్ధిశాలురు గురుబంధులుండఁ,
పరుసమాడుటఁ బిన్నవానికి నీకు
నిట్టిమాటలువల్క నేమికారణము !
నెట్టణంబుగ దయానిష్ఠురత్వమునను.
ద్రౌపది[2] యత్యంతధర్మచరిత్ర
యోపాగ ననిపల్కి. తీవు నెయ్యమున ;
శమనతనూజుండు సకలలక్ష్ములను
గ్రమమున నోడుచోఁ గాంతఁ బాంచాలి
నేటికినోడఁడె మహీస్థలంబెఱుఁగ !
మాటికి నిటువంటిమాటలు మాను ;
'యేకవస్త్రముతోడి యోషాక్షిఁ దీసి
నీకొలువునకుఁ దా మోభంగులందు
రప్పించినా ! రిదికార్యంబుతోడఁ
దప్పుఁజేసితి.' రని తడయకాడితివి ;

1. గానద్రౌపదియును. (మూ) 2. అధర్మవిజితయని. నన్నయ. సభా. ద్వి. ఆ. 229. గ.

లోకంబులో నొక్కలోలలోచనకు
నేకభర్తయె కాక, యీపాపభామినికి
నేవురుభర్తలు! ఇది దూషితంబు ;
భావింప దీనిని బంధకి యండ్రు ;
అట్టిదానిని విగతాంబరఁ జేసి
గట్టిగాఁ దెచ్చినఁ గలుషంబు లేదు. ”
అనుచుఁ గర్ణుండు దా నావికర్ణునకు
ననుపమప్రతిభాషలాడు నావేళ
పెరిమ దుశ్శాసనుఁ బిలిచి [1] యిట్లనియె :
“ పరవీరవిజయుల పాండునందనుల
పలువలు, ద్రౌపదీవస్త్రసంఘమును
బలువుగను భయమంద నుగ్రంబుతోడ. ”
ననిపంచినను వాఁడు నట్లకాకనుచుఁ
జనుదెంచినను, బాండుజననాథసుతులు
అలఘు మాయాద్యూతమందున నోడి
బలిమి యేమియు లేక పైవస్త్రతతులు
మును బెట్టి యాసభప్రోల నుండుటయుఁ,
జెనసి యుద్ధతి దుస్ససేనుండు ద్రుపద-
రాజతనూభవ రాజితాంబరము
రాజసంబున నొల్వ రమణ డగ్గఱిన,

ద్రౌపదీమానసంరక్షణము

నావేళ ద్రౌపది యతిభీతినొంది
భావజజనకునిఁ బద్మలోచనునిఁ
గరిరాజవరదునిఁ గారుణ్యనిధిని
బరమాత్ము నచ్యుతు భక్తవత్సలుని

1. దుర్యోధనుఁడు కర్తఅధ్యాహార్యము.

వేదాంతవేద్యుని విమలాబ్ధిశయను
నాదినారాయణు నాద్యంతరహితు
సర్వభూతాత్మకు సర్వలోకేశు
సర్వగీర్వాణాబ్జసంభవ వినుతు
శరణాగతత్రాణు సకలకల్యాణు
మురదైత్యహరణుఁ బ్రమోదవిస్ఫురణు
ద్వారకాపురివాసుఁ [1] దరళితోల్లాసు
ధీరుని రవికోటితేజిష్ణుఁ గృష్ణుఁ
జిత్తాంబుజంబునఁ జింతించిపలికె :
"సత్తుగా నిన్ను నే శరణువేఁడితిని
ఘన మనోవాక్కాయకర్మంబులందు ;
ననిశంబునిన్నకా కన్యమెఱుంగ ;
నీమహాదాపద కిటనీవెదిక్కు ;
స్వామి, సర్వేశ్వర, సత్కృపాంభోధి,
కావంగఁ బ్రోవంగఁ గర్తవునీవు ;
ఈవేళ నను బ్రియంబెసగ రక్షింపు ;
భద్రేభవరద, ఘోప్రహ్లాదవరద,
యద్రీంద్రధర, రావణానుజవరద,
మానుగా నాయభిమానంబు గావు
మానితంబుగ ననుమానంబులేక."
అని సన్నుతించిన, హరియు సత్కృపను
వనజాక్షి ద్రుపదభూవరతనూజకును
అక్షయవస్త్రంబు లఖిలంబు నెఱుఁగఁ
దత్క్షణంబున నిచ్చెఁ దాత్పర్యమునను.
అట దుస్ససేనుండు నాగ్రహంబునను
దటుకునఁ గదిసి యాద్రౌపదిచేల

1, దరళ. (పా)

పట్టెయొల్వంగ, నా భామినీమణికిఁ
బట్టుచీరలు వెలిపట్టుచీరలును
దట్టపుఁబులిగోరుతరముచీరలును
జుట్టుభవంతులుసారిదిచీరలును
చెల్లాకువన్నెలుజిలుగుచీరలును
నల్లగంటుకులు సన్నంపువస్త్రములు
కస్తూరిమల్లును గందుచీరలును
విస్తారమగు తమ్మివిరులచీరలును
రుద్రాక్షవన్నెలు రూఢిమైనొప్పు
భద్రాక్షవన్నెలుఁ బవడంపువన్నె
గలరాసులాదిగాఁగలిగినయట్టి
లలితవస్త్రంబులెల్లను జాలఁగలిగి
కొండలపాడవులై కుంభినిఁబడఁగ
నొండొండ వస్త్రంబులొలువంగ నలసి
యధికలజ్జాపరుండై మాని పోయె
శిథిలంబుతో దుస్ససేనుండు కణఁగి.
ఆవేళ ద్రుపదరాజాత్మనందనను
వావిరిఁ గురుమహీవరునిసోదరుఁడు
దుస్ససేనుఁడు మహాదురితవర్తనుఁడు
నిస్సంశయంబున నెఱి వల్వలొలువఁ,
గనుఁగొని భీముఁడాగ్రహమున నొదవి
వనధిపైఁగినిసిన వనజాప్తకులుని
చెలువునఁ బురములు చెనకిననాఁటి
జలజాక్షు బాణంబుచందంబునందు
నతిభయంకరలీల నరుణాక్షుఁడగుచుఁ
బ్రతిభట భయదండపాణియుఁ బోలె
దంతసందష్ట దారుణముఖుండగుచు (?)
నంతట సభవారలందఱు వినఁగఁ

బలికె మారుతి ప్రతాపమున నుప్పొంగి:
"కులబాంధవులు చూడఁగ ద్రౌపతి చూడ
సమరరంగమున దుశ్శాసనుఁ బట్టి
క్రమముతో వాని వక్షస్స్థలి చించి
రాజిత రుధిరధారలు గ్రోలి గ్రోలి
తేజంబుతో వాని దేహాంతరంబు
ప్రేవులుఁ జీరెద భీషణంబుగాను
దేవకోటులు ప్రస్తుతింప రౌద్రముగ;
చెనసి వానిని చిల్లుసేయుకొండెదను,
దనరంగఁ బితృప్రపితామహులకును
దప్పినయాదురితము నొందుదు నేఁడు;
నిప్పుడు తత్త్వార్థ మొనాదు మాట
సందేహమును లేదు జగతీతలమునఁ
బొందుగా." యని మహాద్భుతశౌర్యమునను
మిగులుటయును జూచి మించి యాసభను
మగఁటిమిగల కురుమండలేశ్వరుఁడు
సమితభయభ్రాంతుఁడై యుండె; సంత
రమణాతో నాధృతరాష్ట్రునిందంచి
పెరిమఁ బాంచాలి నుపేక్షించుచున్న
వరయోధులనుజూచి వైళంబునందు
నెల్లవారు నెఱుంగ నెసఁగుహస్తములు
మొల్లముగావించి యును విదురుండు
పెద్దయెలుంగునఁ బెరసి యిట్లనియె:

విదురుని ధర్మప్రసంగము

"పెద్దలకెల్లను బృథివిలోపలను
ధర్మంబు సత్తుగాఁ దగఁ జెప్పుచున్నఁ,
జేర్మి భావంబులు పెక్కులుపుట్టు;

సీవికర్ణుఁడు నిర్జరేశ్వరగురుని
భావంబులను బోలఁ బహుళనీతులను
బాలుఁడై యుండియుఁ బరమధర్మంబు
చాలంగ బలికెఁ బాంచాలిపట్టునను ;
[1] అతులితంబైనట్టి న్యాయంబు గాన
నతని వాక్యంబు మీఱటు సేయఁదగును ;
ధర్మజ్ఞులై సభాస్థలికిని వచ్చి
ధర్మసందేహ మత్త్రతి నడిగినపుడు,
నిజము చెప్పక యున్న నిఖిలభూస్థలిని
భజనతో ననృతసద్భయముల నెపుడు
పొందుచుండుదురు సత్పురుషులై మిగుల
నిందయేమియు లేక నెయ్యంబునందు ;
ధనలోభమునను సంతతము సభను
ననృతవాక్యములాడినట్టి సభ్యులకు
సిద్ధించుఁ బాపంబు శీఘ్రంబు గాను ;
ఇద్ధర నీయర్థ మితిహాసములను
వినఁబడెఁ ; బ్రహ్లాదవిబుధారిసుతుఁడు
జననుతుండగు విరోచనుఁడును, ధన్యుఁ
డగు సుధన్వుఁడు, నొక్కయువతి కేశినికొఱకుఁ
దగఁ బ్రతిగ్రహము వాదంబునఁ జేయ
నేమె పెద్దలమని యిద్దఱుఁగూడి
మోమోటమాని యిమ్ములఁ బోరుచుండి
ప్రహ్లాదుకడ కేఁగి పస సుధన్వుండు
నాహ్లాదచిత్తుఁడై యప్పుడిట్లనియె :
" ధర్మవిదుండవు తలఁపంగ నీవు
అర్థిలి మావాదమటు దీర్పవలయు ;

1. తతు.....ధర్మంబు ? (మూ)

నిజము చెప్పకయున్న నీమస్తకంబు
త్రిజగము లెఱుఁగఁగ దివిజాధినాథు
కులిశంబు వ్రచ్చు [1] నంకురితంబుగను
నలవుమై." అనినఁ బ్రహ్లాదుండు వెఱచి
కశ్యపుకడ కేఁగి కనుఁగొని యాగిం
జాన్యుఁడై పల్కె యథార్థంబు గాను.
తగ విరోచనుని సుధన్వుని పంతము
లాగఁ జెప్పఁ గశ్యపుఁ డాదితిపట్టిఁ బలికె:
" సాక్షి దప్పఁగఁ జెప్పఁజాలిన వాఁడు
తత్క్షణంబున మహీస్థలిలోన వరుణ
పాశబద్ధులనంగఁ బరఁగు నాఁడెంతు ;
దేశంబులందును దృఢముగా నాఱియు
నన్యాయసభలోన నతులధర్మంబు (?)
విన్యాసస్థయందు వెలయదు గాన,
ధర్మంబు సభ్యులు దప్పకుండంగ
నిర్మలమతి నెందు నెఱిఁ జెప్పవలయు."
అనినఁ బ్రహ్లాదుండు నతనికిట్లనియెఁ :
" దనర సుధన్వుండు నాతనయునికంటె
నుత్తముం." డని చెప్పియుండి మెప్పించె.
నత్తఱిఁ గశ్యపుఁ డా సుధన్వుండు
నరిగిరి ప్రహ్లాదు నభినుతింపుచును
బరమవిజ్ఞానులై పాటించి మించి.
మీరు ద్రౌపదియందు మొఱయు ధర్మంబు
గోరి [2] సెప్పుఁడు." డటన్నఁ గొలువువారెల్లఁ
బలుకకుండిరి ; యంతఁ బాంచాలి పలికె :
" నలఘుమదీయస్వయంవరవేళఁ

---

1. నంకురితంబుగాంగ. 2. సేయు. (మూ)

దెలుఁగొప్ప ధప్పన్న దేశాధిపతులు
వరుసతోఁ గములుగావచ్చియున్నపుడు,
పెనుఁగొని విల్లెక్కుపెట్టి బాణంబు
గొనకొనితొడుగంగ గుఱియేయఁబూన
ననమర్థులై తేజమఱఁగి యుండఱును
వెస మఱ్ఱిచూడంగ, వృత్రారిసుతుఁడు
నలవోక నావిల్లు సవలీలనెత్తి
యెలమితోఁ గుత గుణమెక్కించి మించి
యలఘుఁడై బాణంబులైదు సంధించి
తలకొని మత్స్యయంత్రము పడనేసి
నన్నుఁ గైకొనిపోవ, నరనాథులెల్లఁ
బన్నుగాఁ బైకొని పర్జన్యసుతుని
బాణజాలములను భరియింపలేక
యేణులగతిఁ బాఱి రేపెల్లఁ బొలిసి.
నాఁటిరోషంబు మనంబుననుంచి
పాటించకిపుడు నెపంబు సంధించి
సకల తేజంబులుఁ జదురొప్పునన్ను
నకలంకగతి నీదురాత్ముఁడైనట్టి
దుస్ససేనుండతిదోషవర్తనుఁడు
దుస్సంగి [1] చండాలమర్త్యుఁ డిట్టు
లవమానమొనరించె నాగ్రహంబునను.
ప్రవిమలయశులైన పాండునందనుల
చెలువనై గోవిందుచెల్లెలనంగ
వెలసియుండిననన్ను విరసంబునందు
నింత సేయుదురయ్య యీసభచూడ !
నెంతయు." నని దుఃఖమీఁదుచుండఁగను

1. చాండాలి. (మా)

ద్రౌపదిం జూచి యా శాంతనవుఁ డిట్లనియె :
“ ఓ పుణ్యసాధ్వి, నీలోత్పలనేత్ర,
నీవు తెల్పిన ధర్మవాక్యమ్ములను
దైవజ్ఞుఁడగు ధర్మసుతుండె యెఱుఁగుఁ ;
నితరులెఱుంగరే యెన్ని భంగులను.
అతిపాపచిత్తులై యనపాయమిపుడు
వచ్చిన నను జేయు వారలందఱును
గాంచి తేరి మీఁదఁ ద్రుంగుదురు గ్రక్కునను. ”
అనుచున్న సమయంబునందు నా సుదతిఁ
గనుఁగొని రోషించి కర్ణుఁడిట్లనియె :
“ ఏవురుపతులును సిగ్గు జూదమునను
వాపిరి విడిచిరి ; వరుసనొక్కరుని
గైకొను” మనుటయుఁ గౌరవేశ్వరుఁడా
నా కంజనేత్రతో నవ్వుచిట్లనియె :
“ అంకంబునకు హరిణాంకబింబాస్య,
శంకింప కేతెమ్ము సంభ్రమంబునను. ”
అనుటయు భీముండు నధిక సాహసుఁడు
ఘనుఁడు కోపకురంగమృగేశ్వరుండు
ప్రళయకాలమునాఁటి ఫాలాక్షుఁడగుచుఁ
బలికెను సభవారు భయమందిచూడ :

భీమ ప్రతిజ్ఞ

“ అధిక రాజ్యమదంబునందును గ్రొవ్వి
యధముండవో రోరి ! యతిదుష్టచరిత,
‘ వావివర్తన ’ లేనివాఁడవు సర్వ
కోవిదనిందిత క్రోధచిత్తుఁడవు
దుర్మదుండవు జగద్ద్రోహివి పాప-
కర్ముండవగు నిన్ను ఖండింతుమీఁద.

పరమపతివ్రతఁ బాంచాలి నెట్లు
సరవి యెఱుంగక సభికులుదిట్టఁ
'తొడలమీఁదికిరమ్ము తొయ్యలి!' యనుచుఁ
గడుపాతకములైన కష్టభాషణలు
పలికియుండితి; గానఁ బరమార్థముగను
గలనను నీయూరుకాండద్వయంబు
బలిమి నాగదచేత భగ్నంబుచేతుఁ;
దెలియంగ నిది నాప్రతిజ్ఞ లోకమున;
నిక్షత్త్రమొనరింతు నిన్ను నీవారిఁ
దత్క్షణంబున." నని దర్పితప్రౌఢి
విలయకాలమునాఁటి వికలకృతాంతు
వడువున రుద్రుఁడై పటుగదా ఖడ్గ
కాండాసనములున్నకడ చూచుటయును,
దండపాణి చలించె; ధాత భీతిల్లె;
జగములు భయమందె; జలధులు కలఁగె;
నగములు వణఁకె; పన్నగములు మునిఁగె.
అపుడుశంకింపుచు నాసభవారు
నిపుణోక్తులరుదు వర్ణించిరిభీము;
తమయన్నయైనట్టి ధర్మజువదన
కమలంబుఁజూచి యాఘనునాజ్ఞ వేచి
యుండుచో భీముఁగుంభోద్భవ విదురు
లొండొండ భయభక్తియుక్తి నిట్లనిరి:
'శౌర్యంబుచూపెడిసమయంబుగాదు
కార్యంబుగావించు గతి యిదిగాని.'
యనుచు శాంతునిఁజేసి యట్లున్నయెడను,
దినకర తేజుని ధృతరాష్ట్రవిభుని
యనలహోత్రములాఱె నద్భుతంబుగను;
గనుఁగొనఁ గౌరవాంగనలచిత్తముల

కురువీరులెల్ల [1] సంకోచంబులేక ;
పరమార్థమిదియుఁ దప్పదు చిత్తగింపు."
మనవిని ధృతరాష్ట్రుఁ డంతరంగమున
వినిచినభీతితో నిట్టూర్పుపుచ్చి
తతితోడ నట సుయోధనుని రప్పించి
చతురోక్తి నిట్లను సభ యెల్ల వినఁగ :
"సతతంబుఁ బాండురాజాత్మనందనుల
మతివిచారింపక మఱచితి తప్ప ;
పరమపతివ్రతఁ బాండవసతిని
వరతపస్విని సత్యవతిఁ బుణ్యసాధ్వి
నిజగుణాకర నయోనిజఁ గంబుకంఠి
రజనీకరానన రాజీవనయన
మానవభామగా మదిలోనఁదలఁచి
మానవ, నీవవమాన మీసభను
జేసితి ; దోషంబుఁజేసితివీవు ;
చేసితి దప్పంగఁ ; జేసితికీడు ;
పాపాత్ములనుగూడి బాల్యంబునాఁటి
[2] చాపల్యమును మానఁజాలవు నీవు.
నీవుపుట్టఁగఁ బాండునృపతనూభవులు
ఏవెంట దుఃఖితులెంతయునయిరి ;
వారితోఁ బగగొనవల." దనిబుద్ధి
నేరుపుతోఁజెప్పి నెఱి సుయోధనుని
శాంతునిఁగావించి సకలాప్తనీతి
వంతులమాటలు వదలకవినుచు

---

1. సంకోచంబుతోడ. 2. చాపలత్వము. (మా)

ధృతరాష్ట్రుఁడు ద్రౌపదికి వరములొసఁగుట

ద్రౌపదిరావించి తనరనిట్లనియె :
"ఓపుణ్యవతి, సాధ్వి, యోగసత్త్వరత,
కౌరవారుచున్న మాకోడండ్రలోన
సమితి [1] పతివ్రత వతిప్రఖ్యాతనైతివి ;
వరమిచ్చెదను నీకు వనజాక్షి, నేఁడు
పరఁగంగ." ననిన ద్రౌపదియును నిట్లనియెను :
"ఇలనాథ, వరమునాకిఁజాలుదేని,
దలఁపంగ ధర్మజుదాస్యంబు మాన్పఁ
గృపసేయు." మనిన నాక్షితిపతి యిచ్చె
యుపమ నెంచియుఁ బెక్కు నుతభంగులను :
'ఇంకొక్కవరము నీకిచ్చితి నడుగు
శంకింప.' ననినఁ బాంచాలి యిట్లనియె :
"ధర్మజునలువురుతమ్ములు నెల్లఁ
బేర్మి దాస్యముమానఁ బెద్దయు నిచ్చి
హయ రథ గజ వివిధాంబరావళులు
ప్రియమున నొసగుము ప్రేమ వారలకు."
ననుటయు ధృతరాష్ట్రుఁ డావరంబొసగి :
'వనజాక్షి, యింకొక్కవరము నీవడుగు
పరమార్థముగ.' నన్నఁ బాంచాలిపలికె :
"వరవైశ్యసతికిని వరముదా నొకటి,
క్షత్త్రియసతికిని జర్చింపరెండు,
ధాత్రి శూద్రస్త్రీకిఁ దలఁపంగ మూఁడు,
పరమపవిత్ర సద్బ్రాహ్మణస్త్రీకి
వరములునూఱైన వడి వేఁడనగును ;
కాన నాకిఁక వేఁడఁగారాదు వరము ;
భూనాథ, యీవరంబులురెండు చాలు."

1. పాతివ్రత్యమతి. (మూ)

అనవిని ధృతరాష్ట్రుఁ డతివ పాంచాలి
ఘనగుణంబులకును గడుసంతసిల్లి
పాండవాగ్రణిఁజూచి భక్తిసిల్ల నిట్లనెను :
" దండితో నీవు నీతమ్ములుఁ గూడఁ
లాలిత సామ్రాజ్యలక్ష్ముల [illegible]
జాలభోగింపుఁడు సంతోషమునను ;
మునుపటియట్ల భూముల నెల్లఁ గొలిచి
దనరంగ నేలుఁ డింద్రప్రస్థపురము.
ఎఱుఁగుదు ధర్మంబులెల్లను నీవు ;
కఱటి నాతనయుండు కలుషాత్ముఁడగుచు
నీకుఁ జేసిన యొగ్గు నెఱయంగ మఱవు ;
లోకంబులో గుణశ్లోకులు ఘనులు
కైకొన రథములకష్టభావములు ;
చేకొని మన్నింపు చెనఁటి నాసుతుని.
ఏను బుద్ధులుదప్పి యిట్టిజూదంబు
పూనికావించితిఁ బుణ్యహీనుఁడను ;
గావున, నను వింతగాఁ జూడవలదు ;
పావనాచార, సౌభాగ్యసంభరిత,
మీతల్లి గాంధారి మిక్కిలి వలఁచి
[1] మాతలంపులెఱింగి మన్ననల్ చేసి,
దుర్యోధనాదుల దుర్గుణావళులఁ
గార్యముల్ గావని కైకొనవలదు.
విదురుఁడు మంత్రిగా వెలసిధర్మములఁ
బొదలినయట్టిసత్ప్రజ్ఞాధికుఁడవు.
కురుకులనిజరక్షకుండవుగాఁగ
సరవి మేలుగను రాజ్యము సేయఁదగుదు. "

1. మాతలంపెఱింగి మన్ననలసేవించి. (మా)

అని ధర్మజునినంప, హర్షంబుతోడఁ
గనకలతాతన్వి కాంత ద్రౌపదియుఁ
బురుషసింహముల నప్పాండవపతుల
నరుదుగా శాంతుల నంపఁడచేసె.
ఆవేళ భీముండు నన్నకిట్లనియె :
“ వావిరి ద్రుపదభూపాలతనూభవను
అవమానమొనరించినట్టిశాత్రవుల
బవరంబులోపల భంజించి నిన్ను
నేలింతు ధర [1] యుద్ధియెల్లఁగా. ” యనుచు
ఫాలాక్షశౌర్యసంపద మించియుండె.
మృగమధ్యమమున నమ్మృగరాజుభంగిఁ
దగసహోదరుల మధ్యంబుననున్న
యనిలతనూభవు నపుడు వారించి
ఘనుఁడు ధర్మజుఁడు వేడ్కనునిట్టులనియె :
“ ఎంతతప్పైనకైన నీవేళ నోర్చి
యెంతయు మీఁదటనేచి శాత్రవులఁ
దునుముద. ” మనుచు బుద్ధులు చాలఁజెప్పె.
కనకరథములెక్కి కౌంతేయుఁ దారుఁ
బోయి యింద్రప్రస్థపురవరంబునను
బాయక సకలసంపదల నుండుటయు,
నాతటిఁ గురురాజు నాఁడున్న సేన-
చేత వృత్తాంతంబు చెనసి తా వినుచుఁ
దపనజ శకునిసైంధవులతోడుతను
నిపుణతఁదలపోసి నిశ్చయంబుగను
ధృతరాష్ట్రుకడకేఁగి తెలివినిట్లనియె :
“[2] ప్రతిభటావళి నెన్ని భంగులనైన

1. యెల్ల. 2. ధృతి. (మూ)

నణఁచుటయే నీతియని దేవమంత్రి
ప్రణుతికెక్కఁగఁజెప్పెఁ బర్జన్యసకును ;
సంతసంబునఁ బాండుజననాథసుతుల
కెంతమేలొనరింప హితులమా మనము !
పాములనలిగించి పటుకంఠమునను
సోమించి విడిచినచొప్పున మనము
నాసమయంబున నటువోవవిడిచి
మోసపోయితిమి భూమిపవారలెఱుఁగ.
వాసవి విల్లు తీవ్రముగఁబట్టినను,
భీముఁడుగదగొన్న, బిరుదులై కవలు
భీమాయుధంబులఁ బెరిమఁబట్టినను
హరిహరబ్రహ్మాదులైనను వారి
నరుదుగా సాధింప నసిమొనలేరు ;
కావున వారి వేగమునరప్పించి
ప్రావీణ్యమునను [1] బాపద్యూతమునను
గెలిచి పాండవులను క్షితివెడలంగ
నలుకతోఁ ద్రోవంగ నారూఢివలయు."
ననుటయు ధృతరాష్ట్రుఁ డటుసమ్మతించి
మొనసి పునర్ద్యూతమును నాడఁదలఁచి

పునర్ద్యూతము ; అరణ్యగమనము

ప్రాతికామినిబంచెఁ బాండునందనులు
ఏతేర సభకును హితవాక్యములను (?)
వాఁడుఁ బాండవులను వరుసతోఁ బిలువఁ,
బోఁడిమి ధృతరాష్ట్రభూవరునాజ్ఞ
నరుగుదెంచిరి లీల హస్తినాపురికి ;
సరవిఁ దొల్లిటియట్ల సభపెద్దలెఱుఁగ

1. అనుద్యూతమని. నన్నయ. పునర్దీవ్యాయభద్రంతే. అని. వ్యాస. భా.

శకుని ధర్మజునితో నిట్లనఁ బలికె :
"సకలసామ్రాజ్యంబు సంపద లన్నియును
ధృతరాష్ట్రభూపతి కృపను మీకొసఁగె
నతులితభంగిఁ బణ మొడ్డవలదు ;
శ్రోత్రసుఖాపహము దిక్కులయందు వినఁగ ;
సత్తుగా జూదంబు సరవి నాడంగ
నోడినవారలు నొసఁగి శక్తిఁ-
గూడి సఖ్యమున సంచితమార్గమున
ద్వాదశాబ్దములు కాంతారమధ్యమున
మోదంబుతోఁ గందమూలఫలములు
భక్షింపుచును మహాబ్రహ్మచర్యమున
దక్షతవర్తించి, తదుపరి నొక-
వర్షంబు నజ్ఞాతవాసంబుఁ జేసి,
మార్గజ్ఞులగు లోకు లట యెఱింగినను
వనమునఁ బండ్రెండువత్సరంబులును
మనుజరింపుచుఁ బదుమూఁడవయేఁట
నజ్ఞాతవాసంబు నటుసల్పువారు ;
తదజ్ఞతనొడ్డి జూదంబు నీవాఁడ
నోపితివేనియు యుక్తితో నాడు
దీపించి." యనిన విధిప్రేరణమున
ధర్మనందనుఁడు జూదంబాడి యోడె
ధార్మికులును సభాస్థలివారు నెఱుఁగ.
పటుశుభాశుభకర్మఫలము లెవ్వారికి
నటనుభవింపక యరుగంగరాదు ;
కావునఁ బాండవాగ్రజుఁడు జూదంబు
దైవికంబుగనోడి తమ్ములుఁ దాను
నడవికేఁగఁదలంచి యఖిలరాజ్యమును
విడిచి సుహృద్బంధువిప్రులతోడఁ

బాదివి భీష్మద్రోణభూరికృపాది
విదురాంబికేయుల వీడ్కొని పోవ,
నెదుట ధర్మజుఁజూచి యెంతయుఁబొగిలి
విదురుండువలికె వివేకంబుతోడ :
“ కాంతారములకు నేఁగఁగ లేదు కుంతి
సంతతవ్రతశీల సాధ్వీ కల్యాణి ;
అగసి పూజించెద నతిభక్తియుక్తి
సరసత మద్గృహస్థలియందు నిలుపు ;
ధర్మవర్తనుఁడవు తర్కింపనీవు ;
దుర్మదారాతి సింధురమృగేంద్రుండు
భీముండు సంగ్రామభీషణుండు ఘనుఁడు ;
భీమానుజుఁడు రిపుపృథివీతలేశ
నికరవిదారుండు నీతిసాహసుఁడు ;
నకులుఁడు శత్రుభూనాథభంజనుఁడు
కారుణ్యనిధి బంధుకల్ప [1] భూరుహము ;
ధీరుండు మఱి సహదేవుఁడుత్తముఁడు
పరమవిజ్ఞానసంపన్నుండు ఘనుఁడు ;
తరుణిద్రౌపది దయాధర్మంబులందు
వెలసినసతి ; గాన విశ్వభూస్థలిని
బలియురు మీరలు భాగ్యవర్తనులు ;
ఇతరులు మిముగెల్వనెవ్వరులేరు ;
వ్రతయుక్తులనఘులు వ్యాసశిక్షితులు
విక్రమక్రములు గోవిందరక్షితులు ;
శక్రునిగురువుతో సరియైనవాఁడు
ధౌమ్యుండు మీకు నుత్తమపురోహితుఁడు ;
సౌమ్యులఁ మీరు రాజశ్రేణిలోన

---

1. భూజనుండు. (మూ)

దైవమానుషములఁ దర్కింప నధిప
లీవసుంధరలోన నెన్నిభంగులను;
చంద్రసూర్యులు గాంచు శమనుండు వహ్ని
యింద్రాదిదివిజులు నీశుండు హరియు

....

మిమ్ము నెవ్వరును బేర్మిని గెల్వలేరు
ఇమ్మహిఁ గలరాజులెల్లఁ; గ్రమ్మఱను
వైళమే తెంచి భూవలయ మేలుండు
వాలాయముగ." నన్న నరుస ధర్మజుండు
విదురుని సద్భక్తి వినుతించి పలికె:
"విదితకీర్తివి శాస్త్రవిజ్ఞుఁడవు నీవు;
నీకృపగలుగంగ నేము లక్ష్ములను
బ్రాకటవిజయసంపదల నుండుదుము.
నీకడనుండును నెఱయంగఁ గుంతి
[1] శ్రీకర, యేమువచ్చెడియంతదాఁక."
అని విదురునియింట నటు కుంతినునిచి
యనఘులు కురువృద్ధులాజ్ఞ గైకొనుచుఁ
బోవంగఁ దలఁచి యప్పుడు భక్తిఁ గుంతి-
దేవిపాదములకు దృఢభక్తి మ్రొక్క,
నా [2] గొంతిదేవియు నాత్మనందనుల
వేగంబె గనుఁగొని వేదనఁ బొంది
పలికెను: "వల్కలాంబరములు గట్టి,
నలువొప్పఁ గృష్ణాజినములు ధరించి,
మునివేషధారులై మునుకొని మీరు
చనియెదరా! వనస్థలమున." కనుచుఁ
గన్నుల బాష్పాంబుకణములు దొరఁగ
విన్నఁదనంబున వెచ్చనూర్పుచును

1. శ్రీకలి. 2. కుంతి. (మూ)

అతులశోకాక్రాంతయగుచు నిట్లనియె :
" సుతులార, భానుతేజోమూర్తులార,
కదిసి మీ తేజంబు గాంచక ముందె
సద[1] యాత్ముఁడైన మీ జనకుఁడుత్తముఁడు
పాండుభూవిభుఁడేఁగెఁ బర్జన్యపురికి ;
నుండితి నేటికి నుర్విలోపలను !
భర్తతోడనె గూడి పరలోకమునకు
స్ఫూర్తి నేఁగఁగనైతిఁ బుణ్యంబులేక ;
మీ మనోవ్యథలు పెర్గిసి చూడవలసె
నేమి చేయుదు ! " అని యేడ్చుచుండ
యెల్లవారు నెఱుంగ నిట్లని పలికె :
" బల్లిదులై ప్రతాపమున శోభిల్లు
పాండవేయులకునే బహుళదైన్యమున
నొండొండ వర్తింపుచుండంగవలసె ;
ఓ పుండరీకాక్ష, ఘోరమాధీశ,
ఘోపుణ్యమూర్తి, నీలోత్పలవర్ణ,
కరుణించు వీరలగౌరవంబునను ;
నిరతంబు నీపాదనీరజాతములు
గొలుచుచున్నారు కైకొని ప్రోవఁదగును
విలసితంబుగ." నని వేఁడియు మఱియు
" గాంగేయకుంభజ గౌతమ విదురు
లాంగికులుండంగ నక్కట ! యిపుడు
పాండుసూనులకు నాపదపొందవలసె
మండలంబునను సన్మానంబులేక ;
యురుదోషములకెల్ల నొడిగట్టినాఁడు
కురురాజు ; సభవారు గొంకిరిమిగుల."

---

1. యాంగు. (మూ)

ననుచు దుఃఖింపుచు నా కుంతిదేవి
ఘనుని సహదేవుఁ గనుఁగొని పలికె:
"అన్నలతో నీవు సరిగాదవయ్య!
యున్నత శైలమహోగ్రాటవులఁ బు.
ఒక్కఁడ వీవైన నుండితి నేను,
తక్కక తనయులందఱు నుండినట్లు
నాకు నెమ్మదిని మానసముండదు." ననుచు
శోకించి ద్రౌపదిఁ జూచి నేత్రముల
వారిధారలు గ్రమ్మ వగచుచు నిట్లనియె:
"సారసనేత్ర, పాంచాలవంశమును
బాండుకులంబును బ్రబల నీనిలను
దండిఁబుట్టుటను మోదమునఁ జొచ్చుటను.
పురుషగోరాజులు భూనుతపుణ్య
పురుషులు ఘనులు నీపురుషులు; వీరి
చిత్తముల్ రాగిల్ల సేవలు చేయు
సత్తుగా భయభక్తిశక్తియుక్తులను."
అని కుంతిదేవియు నావేళయందుఁ
దనకు మ్రొక్కినయట్టి ద్రౌపది సాధ్వి
నాలింగనముచేసి యలర దీవించి,
చాలను బుత్త్రుల నరసి దీవించి,
సదయాత్మయైయుండె సాధ్వీలలామ
విదురుమందిరమున వెసవారు వినఁగ.

పాండవుల ప్రతిజ్ఞలు

అమితపరాక్రమాభ్యధికుఁడై యున్న
యమసూతితో భీముఁడపుడిట్లు పలికె:
"సాహసంబున రణస్థలమున నాదు
బాహుగదాహతిఁ బగఱఁ జంపుదును

దుర్యోధనాదుల దుర్మదాంధులను
క్రౌర్యచిత్తులఁ బాపకర్ముల శఠుల
నతుల కృతద్రోహులైన దుర్జనుల
మతిహీనులను మహామర్త్యనిందితుల."
అనుచు భీముఁడు పల్క; నా వేళయందుఁ
గనలి యర్జునుఁడును గడు వడిఁ బలికె:
"అంగజారికిని బాణాసనంబైన
బంగారుకొండ నిర్భరరుచిమించును
కమనీయ మత్కరకాండాసనంబున
సమరరంగంబునఁ జంపుదు నేను
కర్ణాది దుర్జనాగ్రణుల నందఱను
నిర్ణయంబుగ దేవసహాయంబు వొంగడ."
అనుటయు నకులుండు నధికరోషమున
గొనకొని పలికె: "నాకుంతంబు మొనను
సకలకౌరవసేనఁ జంపుదు నేను
నకలంకవృత్తి సుగ్రాహవంబునను."
అనిన సహదేవుఁ డలిగి యిట్లనియె:
"మును కపటద్యూతమున మమ్ము నోడ్చు
పాపాత్ము శకుని నా బాణజాలమున
నేపారఁ దునుముదు నిందఱు నెఱుఁగ."
అనుచు నతిప్రతిజ్ఞారూఢులగుచు
ఘన కరిపురము వేగంబున వెడలి
పాండవేయులు పోవఁ, బటుధృతరాష్ట్ర
మండలాధీశ్వరు మందిరంబునను
సుదురుచు గోమాయువులు పట్టపగలు (?)
బెదరుచు నఱచెను భీషణంబుగను;
అప్రదక్షిణముగా నగ్నులు వెలిగె;
నప్రియంబుగఁ బల్కె నాకాశవాణి;

మొనసి గెనుల్కాపాతమెంతయు దనరు ;
అనకారణము విద్యుత్ప్రహారంబు దోఁచె ;
పరివేషంబుతోఁ దోచె సహస్రభానుండు
దుర్వారశక్తిఁ గదలె నంబుధులు ;
భూకంపమయ్యె ; నష్టాంగ సంఘములు
నాకంపమునఁ బొరలె నడలుచు నలఁగె,
బలికె నాగదుఁడు సభాస్థలి నెసఁగె
ఓఘము వాక్కేళులు సత్యవ్రతులుగను :
“ పదునాలుగగు నేఁడు భ్రాంతిరహితము
త్రిదశులెఱుంగఁగ ధీగతిసగును ;
పాండవేయులు ప్రతాపంబు రెట్టించి
చెందుమురతిశక్తి[1] గాంచి కౌరవుల ;
విజయలక్ష్ములయందు వెలసియుందురు
భజనకెక్కినయట్టి పాండునందనులు
ఇది యథార్థం.” బని యోఁగినపిదప :
‘ మదచిత్తుఁడగు కురుక్ష్మాపతికి తన
నేయరిష్టము పుట్ట నిటమీఁదఁగలదొ !
పాయక.’ యనుచుఁ గంపమునొంది కుంది
మదిలోన శంకించి మంత్రరక్షకుని
విదురునిఁబిలిచి భావించి యాలోన
ధృతరాష్ట్రుఁడంతటఁదెలిసి యిట్లనియె :
“ నతిపుణ్యులైన ధౌమ్యాదులు గొలువఁ
బాండునందనులు ద్రౌపదిఁగూడి యెచట
నుండంగఁబోయిరి ? యుచితమార్గమున.”
అనుటయు విదురుండు నాధృతరాష్ట్ర
మనుజేశ్వరునిఁజూచి మహిమనిట్లనియె :

1. చెడి. (మూ)

పాండవులరణ్యమున కేఁగిన విధమును విదురుఁడు ధృతరాష్ట్రున కెఱిఁగించుట

"వదనసరోజంబు వస్త్రాం[1]తమునను
బొదువుగాఁ గప్పుక పోయె ధర్మజుఁడు;
బాహులయుగ్మము చాచి పవననందనుఁడు
సాహసంబున నేఁగె జగమెల్ల నెఱుఁగ;
నిసుము చల్లుచు నమరేంద్రసుతుండు
కొసరక చనియె సంకుచితమార్గమున;
భూరేణుపుంజంబు పొదిగిన మేన
నారయ నకులుండు నరిగె శీఘ్రమునఁ;
దోడరినలజ్జ నధోవక్త్రుఁడగుచు
నడరి సహదేవుఁ డవలీలఁబోయె;
వెన్నుపైఁ గ్రమ్ముడి వెడలంగ నేఁగు
మిన్నక ద్రుపదభూమీనాథతనయ;
కోమలకీర్తియై గురు రౌద్రయామ్య
సామగానము రూఢిఁ జదువుచు నేఁగె
ధౌమ్యుండు జనులద్భుతంబంది చూడ
సౌమ్యవర్తనమున సత్యవాక్యముల."
అనవుడు ధృతరాష్ట్రుఁ డావిదురునకు
మనమున వెఱఁగంది మఱియు నిట్లనియె:
"ఈవిధంబున వారలేటికిఁ జనిరి?
భావజ్ఞ, నాకుఁ దప్పక యెఱిఁగించు."
అనవిని విదురుండు నా ధృతరాష్ట్ర
జననాథుతోడను సరవి నిట్లనియె:
"నీతనూభవులును నెఱయ దుఃఖముల
నీ తెఱఁగున బోదు రెంతయు ననుచు.

1. ర్ధ. (మా)

యమసుతుఁ డరిగెఁ జింతాక్రాంతుఁ డగుచు ;
పవను భీముఁడు ‘సంగరస్థలమునను
జేతులుకసివోవఁ జెనసి శాత్రవుల
శాతాయుధంబులఁ జంపఁగఁగలను’
అనుచు బాహులుచాచి యరిగె వేగమున ;
‘అని నింతకునదలచైన బాణముల
వెసనేసి రిపుల నావిరిఁద్రుంతు’ ననుచు
ఇసుముచల్లుచుఁ బోయె నింద్రనందనుఁడు ;
‘తనరూపుచూచి భూతలమువారెల్ల
నొసర దుఃఖంబులనొందుదు’ రనుచు
ధూళిగప్పిన మేన దోఁగయుంగ నేఁగె
నోలి నానకులుఁ డత్యుగ్రపరాక్రముఁడు ;
‘తనదీనవదనపద్మము విలోకించు-
జనులకు నెగ్గులు చాలంగఁబుట్టు’
నని యాననమువంచి యాసహదేవు
చనియె గూఢాచారసన్మార్గమునను ;
తడిసిన యేకవస్త్రంబుతోడుతను
గడువడి వీడినకచభరంబునను
శోకంబుతో నేఁగె సొలసి ద్రౌపదియు
‘నాకౌరవస్త్రీలు నధికదుఃఖములఁ
బొందుదు రిటమీఁదఁ బో’ మ్మనునట్టి
చందంబునందును ; సమరంబునందుఁ
బాండవేయులచేతఁబడు కౌరవులకుఁ
బాండిత్యమహిమను బరలోకగతులు
చేయింప సూచించుచందంబుదోప
నాధౌమ్యు నతిరౌద్ర [1] యామ్యాగమోక్తి

1. యాయాగ. (మూ)

దగఁ బఠింపుచు నేఁగె ధౌమ్యుండు వడిని
దెగువతో." ననవుడు ధృతరాష్ట్రవిభుఁడు
శోకించి విదురునిఁజూచి యిట్లనియె:
"భీకరశౌర్యులు పృథివీశసుతులు
పాండవేయులు జగత్ప్రఖ్యాతయుతులు
చండాంశుతేజులు సజ్జనోత్తములు;
వారలతోడ దుర్వారవైరంబు
కౌరవేశ్వరునకుఁ గడుసమకూరె ;
ఎంత చెప్పిననైన నెఱుఁగఁడు ; బుద్ధి
మంతుఁడుగాఁడు దుర్మదుఁడునాకొడుకు ;
కడఁగి మీఁదను బ్రజాక్షయముగాఁగలదు
పుడమిపై." నని భయంబునుబొంది మిగుల
వెచ్చనూర్పుచు మనోవికలుఁడై యుండ,
నచ్చట సంజయుఁ డారాజుకనియె :
'పాండవేయులు ధర్మపరులనియెఱిఁగి-
యుండియుఁ దోలించితుర్వి[1]ఁ గానలకు ;
చేకొంటివివ యీసృష్టితలంబు ;
నీకును వగవంగ నిరతంబునేల !
కలశజ విదుర గంగాతనూభవుల
పలుకులు వినవైతి పరమార్థముగను ;
కర్ణ గాంధారులకఱపులు వినుచు
దుర్ణీతివంతుఁడై దుర్యోధనుండు
పగయయ్యెఁ గలశజ[2] ప్రముఖసాధులకు ;
మగఁటిమిఁ బాండుకుమారులతోడఁ
దొడరుఁగాకేమి పొందుగ నీసుతుండు,
తగయుక యింక నీతనయుండు దక్క—

1. వారలను. 2. ప్రకర. (మూ)

గురుభీష్మవిదురులఁగూడి నీవగిగి
కరమర్థిఁ దోతెమ్ము కడఁగి పాండవుల.
వెరవొప్ప నీవింక విచ్చేయకున్న,
నెఱుఁగుదురే యొరు లీకార్యమునకు
నతిముఖ్య." నవుడు నావిదురుండు
తతితోడ నప్పుడట దగ్గఱవచ్చి
ధృతరాష్ట్రుతోడను దెలియనిట్లనియె :
“ క్షితినాథ, నీకిఁక చింతింపనేల !
పటుకృప నీయెడఁ బాండునందనులఁ
దటుకాన రప్పించి ధారుణీతలము
పంచిమ్ము సగఁబాలు ప్రఖ్యాతముగను ;
వంచించి వారికి వసుధయీకున్న,
మెత్తురే ! నిన్నును మేదినిలోన
నుత్తములెల్ల నత్యుచితోక్తి. ” యనిన
జనపతి విదురుభాషణములు వినియు
వినకుండి, కపినప్రవేశులైనట్టి
పాండవేయుల ధర్మపరుల రావింప
కుండె నుపేక్షించి యొగిఁ గిల్బిషమున.
ద్రోణుండు పాండుపుత్త్రులకు నందఱకుఁ
బ్రాణపదంబయ్యుఁ బస వారివెంట
నరుగఁడ ; ద్రుపదరాజాత్మసంభవుని
దురమున మీఁదట దునిమెడికొఱకుఁ
గలశజుఁడుండెను ఘనతరప్రీతి
వెలయంగ ధృతరాష్ట్రవిభునిసన్నిధిని.
తదనంతరంబ యింద్రప్రస్థపురము
ముదమున నిరువదిమూఁడేండ్లునిండఁ
జెలఁగి రాజ్యమ్మును జేసి, జూదమున
నలమితోనోడి, యయ్యెడ పాండుసుతులు

అడవికేఁజనిరి బ్రాహ్మణసహస్రములు
కడువడి నేతేర గౌరవంబునను.
అనుచు సభాపర్వమందలికథలు
జనమేజయునకు వైశంపాయనుండు
వినిపించె శాస్త్రోక్తివిఖ్యాతముగను
మునిసహస్రంబు లిమ్ములఁ బ్రస్తుతింప.
పంచఘంటానాద, పాండవాహ్లాద,
పంచాస్త్రసమశౌర్య, భర్మాద్రిధైర్య,
శ్రీరంగయామాత్యశేఖరపుత్త్ర,
కారుణ్యనిధి, దానకర్ణావతార,
శ్రీయనంతామాత్యశేఖరోత్తంస,
కాయజసమమూర్తి, కమనీయకీర్తి,
ధర్మసమగ్రంబు తలకొన్నయదియుఁ
బేర్మిఁ బుణ్యంబులఁ బెనుపొందునదియు
నసమసాహిత్యవిద్యాచతుర్ముఖుఁడు
రసికుండు బాలసరస్వతీశ్వరుఁడు
వసనొనర్చిన సభాపర్వంబునందు
నసదృశంబుగ ద్వితీయాశ్వాసమయ్యె.

ఇది సభాపర్వము.

శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి నాయఁడు గారిచే
రాజమండ్రి సరస్వతీ పవర్ ప్రెస్ నందు ముద్రింపఁబడినది—1942.

తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
10	21	ద్రౌణిఁయపాండవ	ద్రౌణియపాండవ
11	18	వర్థిలు	వర్ధిలు
11	20	కరమర్థి	కరమర్థి
13	16	మొగిఁగనన్ శల్యాఖ్యమును	మొగిఁగర్ణ శల్యాఖ్యములు
16	21	తపోన్నతిబ్రాభవ	తపోన్నతిఁబ్రాభవ
17	19	దనయులఁబెలయ	దనయులబెలయ
17	23	యిద్దఱికోర్కి—	యిద్దఱకోర్కి—
18	12	చిట్టముల్	చిట్టుముల్
20	9	బుద్థి	బుద్ధి
22	25	యనుచుఁగొనకొని	యనుచుగొనకొని
23	18	పరచి	పఱచి
24	3	దూర్వాసుఁడు	దుర్వాసుఁడు (ఇట్లే తక్కిన చోట్లను)
24	21	నిడితివి; యే	నిడితివి; నే
25	28	పరిచ్ఛేద	పరిచ్ఛద
30	23	అర్ధపతి	అర్థపతి
31	14	మొఱమొఱ	మెరమెర
31	17	మానవుఁడు	మానసుఁడు
32	19	ప్రాణంబలుఁండ	ప్రాణంబులఁగడ
36	20	అనిరుద్థ	అనిరుద్ధ
37	19	వెన్నడచి	వెన్నడఁచి
40	20	అందఱితోడ	అందఱతోడ (ఇట్లే తక్కిన చోట్లను)
54	12	నేఁపుదూలించి	నేపుదూలించి
58	14	మాటలునుగా వోడఁబాటు	మాటలనుగా దోడఁబాటు
58	28	వాఁడి	వాడి
60	11	నేప్రొద్దు	నేపొందు
61	8	జొప్పదుగాన	జొప్పదుఁగాన
61	25	నల్లనైయుండెఁగా! నవుఁగా	నల్లనైయుండెఁ గానవుగా
62	2	కంటిఁదెలివి	కంటి తెలివి
62	22	చూడ—జామరొ	చూడఁ—జామరొ
64	7	బాయకపుత్త్రులకును	బాయక కుమారులకు
64	15	యనుపఁ గొనకొని	యనుప గొనకొని
70	22	వారిథి	వారిధి
70	26	తె వెస	తేవెస
72	28	భగ్గించి	బగ్గించి
77	8	గరుఁడండు	గరుడండు
77	18	బెనచి	బెనఁచి
80	23	గరుఁడని	గరుడని
84	4	ధారమై	ధామమై
85	3	వత్సస్థలము	వత్సస్స్థలము
87	13	చిన్నబుచ్చి	చిన్నఁబుచ్చి
91	23	తలచి	తలఁచి
105	11	వారిథి	వారిధి
127	10	మెఱ్ఱచేసె	మెఱ్ఱఁజేసె
128	19	బందులఁగ్రుచ్చి	బందులగ్రుచ్చి
131	1	కాఁగాఁడు	కాఁగాదు
151	25	ప్రానుదు నే	ప్రానుతు నే
152	4	రాజానకుఁదక్కి—	రాజానకుదక్కి—
158	24	శత్త్రు	శత్రు (ఇట్లే తక్కిన చోట్లను)
173	8	నింకచెప్పక	నింకఁజెప్పక
173	27	హేలప్రయాణమై	హేలఁ బ్రయాణమై

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
176	1	సౌంజ్ఞ	సంజ్ఞ
177	13	నొక్రాంత	నొక్క్రాంతి
183	14	పతిపోవఁగా	పతివోవఁగా
198	17	నేకాతపత్త్రము	నేకాతపత్రము
199	10	లంపచిప్ప	లంపచిప్పల
200	18	శేషునకు	శేషునకు
201	7	మడుఁగు	మడుఁగు
212	16	నాకికిగొట్ల	నాకికి నెట్ల
212	17	క్షేత్రజ	క్షేత్రజ
215	25	తోడరిఁ	తోడు
219	1	తనుబాసె	తనుఁబాసె
227	13	దుర్గ	దుర్గ
228	7	ననయులచేతఁ	ననయులచేత
230	5	పిల్లుఁ	పిల్లు
234	7	యుములు	యములు
235	7	హైవార	హైవాలు
237	7	శిఖల	శిఖలు
240	23	లన్నియుఁ	లన్నియు
251	10	బలియులు	బలియురు
252	20	బల్లు	బల్లు
256	18	చిత్రపుఁదోనలు	చిత్రపుదోనలు
259	9	వివరంబుఁ	వివరంబు
263	6	కృత్య్యమేలింక	కృత్యమేమింక
269	1	దారిద్ర్యునకును	దారిద్రునకును
272	7	గర్వంపుఁజాలు	గర్వంబుచాల
272	8	నెతేదీర్ప	నెతేఁదీర్ప
272	11	నమ్మక	నవ్వక
273	22	భూపాలఁబుత్త్రుల	భూపాలపుత్త్రుల
282	13	చందములఁ	చందముల
288	22	ననుచుఁదోనల	ననుచుదోనల
289	6	బ్రాతి	బ్రాఁతి
289	21	పింజఁపింజ	పింజపింజ
310	27	జతుశ్శాల	చతుశ్శాల
311	1	దర్పింపఁజేజేయ	దర్పింపఁజేయ
314	7	జతుశాల (?)	జతుశాల
317	1	ఖలన చె	శాఖలన్ చే
320	27	ఇంద్రాదిసు	ఇంద్రాదిసురుల
340	1	మధుకైరినేత్ర	మధుకైరినేత్ర
340	F. N. 1	నేత్ర	omit
354	5	చిత్తురువు	చిత్తరువు
355	21	వేదిఁజలు వగ	వేదిఁజలు వగా
369	5	ధాత	ధాత్రి
371	9	[illegible]	జ్వలనంబు
371	F. N. 2	జ్వలనంబు	omit
375	15	పీఁట	పీట
390	20	యోగిఁగువోలె	యోగియుఁబోలె
413	1	దాక్షాయణిప్రాబోణి	దాక్షాయణిఁ బూఁబోణి
414	6	ధ్రువకీర్తి	ధ్రువకీర్తి
414	10	బనులుఁ	బనులు
415	2	ముగ్ధ	ముగ్ధ
423	23	వేసరి	వేసరి
428	6	వసుధేశ	వసుధేశ
442	12	స్తనవోలు	స్తనఁబోలు
450	11	జెరవ ?	జెరవ
465	13	దేవతుల	దేవతల
472	F. N. 2	విస్పష్టము	విస్పష్టము
474	20	మిడుఁగురుఁగాడ్పు	మిడుఁగురుగాడ్పు
476	3	ననిచినఁ	ననిచిన
493	11	ధర్మరాజాని పరిపాలనా	ధర్మరాజును పరిపాలనా
499	F. N. 2	మూర్తివంతములు	మూర్తిమంతములు
518	3	నిముషంబు	నిముసంబు
539	20	ధరాధర	ధారాధర
541	8	మచ్చిక	మచ్చిక
551	9	బ్రహ్మాదిసురలు	బ్రహ్మాదిసురులు
560	8	రాజకోటలు	రాజకోటులు
562	7	నిమషమాత్రము	నిమిషమాత్రము
606	9	చెప్పుజాలిన	చెప్పఁజాలిన
625	5	యతులు	యశులు

Foot Notes

పుట	సంఖ్య	ఉన్నవి	ఉండవలసినవి
66	2	నిఘ్ను	మాఘ్ను
83	1	ప్రసవ	ప్రసతి
120	1	ప్రచితంపు	ప్రచిరంపు
190	2	ఉచితానుభాగ	ఉచితాసుభాగ
197	4	యుల్లంబురానుండి	యుల్లసంబు రానుండి
243	1	మనసుఁబోదనుచు	మనసుంబందనుచు
250	1	సంభ్రమమున	నింభ్రమమున
294	2	దొరసిన	దొరసైన
300	1	సార	సాను
301	1	విఱిగినతగు	విఱిగినటతగు
336	1	జఱచి	బారచి
623	1	ర్ధ	వస్త్రాంధ

ఇంకేవేని పొరపాటులుండవచ్చును. పాఠకులు మన్నింతురుగాక.